

శైవప్రచారిణి:

వ్యాసములు





సంపాదకులు

కొడిమేల రాజలింగారాధ్యులు:

శైవప్రచారిణీ ముద్రాక్షరశాల

వరంగల్.

శ్రీ శివాయనమః.

శైవప్రచారిణి.

సంపుటము. ౧. రుధిరోద్గారి నామ సంవత్సరము. ఆశ్వయుజ మాసము. సంచిక ౧.

శ్రీ రాజేశ్వర స్తోత్రము.

C. M. V. Sharma
Nalgonda

విజ్ఞప్తి.

పాఠకమహాశయులారా!

మాపత్త్రిక ఇదివరలోనే బయలుదేరవలసి యుండెను. సరియైన పనివారలు దొరకకపోవుటచేతను, మొదటి సంచిక యగుటచేతను, నింతయాలస్యమైనది. ప్రతిసంచిక యందును సుమారు నలువది పేజీలుండును. ఇందలి లోపముల మన్నింపఁగోరెదము. ప్రస్తుతము ఏలూరు మున్నగు గ్రామములనుండి మంచి పనివారలఁ బిలిపించితిమి. సక్రమముగాఁ బనులఁ జేయించి సకాలమునకే పత్త్రిక బంపఁబడును. ఈ మొదటిసంచిక పంపినవారికి రెండవసంచిక వి. పీ. గా బంపుదుము. అవసరము లేనివారలు దయయుంచి, తెలియఁ జేయఁ బ్రార్థితులు.

29-10-23.

పత్త్రికాధిపతి.

శా. శ్రీవాణీధవ వ్యాసజైమిని ముఖుల్, చేట్పాటులన్నెంచలే
దా! వేదంబులుఁ జెప్పఁజాలక త్వదీ, యాకారమున్నెన్నలే
దా! విశ్వాత్మక! నాకుఁ స్వగ్నవశం, జానాదయన్దీనుస
న్గావన్వేడెద నిన్నుదీనజనమున్ దారా! రాజరాజేశ్వరా

శా. అయ్యా బాల్యమునందుఁ బా...

నయ్యా ...

శైవప్రచారిణి.

జయ్యా! యెట్లొభవాబ్ధి నుండిదరిఁజే, ర్పన్నిదెభారంబు గా
దయ్యా! యన్యునివేడ బోనుగదయ్యా! రాజరాజేశ్వరా.

సంపాదకులు.

పత్రికా ప్రశంస.

శ్లో॥ శ్రీనగజా మధురా ధర । పానా నవధాన చిత్త సంకోచః ।
ఆనందాత్మా వ్యాదీ । శాన శైవ ప్రచారిణీ మేతాం ॥ ౧
శ్లో॥ చేటీ కృత ఖేటీ వన । వాటీ కృత నీప పాదప కదంబా ।
ఘోటీకృత మృగరాజా । ధాటీ మస్యా స్తనోతు చిరమంబా ॥ ౨
శ్లో॥ ప్రాచీ నార్వాచీ నసు । వాచా మృత మాధురీ ధురీ నైషా ।
అచమితా వాచకదు । శ్చ్యావిత నిచ యామపాస్తు సర్వత్ర ॥ 3
శ్లో॥ నవరసభావా లంకా । ఽవిసర సుకుమారపద సముస్మేషా । భువిస
హృదయహృదయానా । మవిరలమానంద సంతతింతినుయాత్ ॥ ౪
శ్లో॥ యాజన మానస చారీ । భూజన కామ ప్రదాన మందారుః ।
భజయాతీ శివధర్మా । న్విజయతె శైవ ప్రచారిణీ సేయం ॥ ౫
శ్లో॥ యాకథితా స్వార్యస్యాం । పాకారిసమః ప్రతాపరుద్రేశః ।
లోకావిబు ధాస్త్రస్యా । మేకశిలాయాం ప్రతిష్ఠితవతీయం ॥ ౬.
శ్లో॥ రమణీయ పత్రశోభా । కమనీయ సువర్ణ కాంతి సందీప్తా ।
కమలాసిత లలితాంగీ । విమలా హంసీవ రాజతె విశ్వే ॥ ౭
శ్లో॥ భాషా ప్రమదా రామే । యోషా వివిధా శ్చరంతి సుకుమారాః ।
మోషిత సరస స్వాంతా । యోషా స్వేషాతి సుందరీతాసు ॥ ౮
శ్లో॥ మర్యాదా నాదృతమా । ధుర్యా సార ప్రవర్షిణీ రమ్యా ।
ఆర్యాపతి సత్కరుణా । దార్యైషా చంద్ర తారకం జీయాత్ ॥ ౯

సంపాదకులు.

స్వవిషయము

కాల చక్రము గిఱ్ఱున తిరిగి పోవుచున్నది. సర్వ వేగముల కంటె కాల వేగ మతి శీఘ్రమైనది. సర్వము కాలగర్భమునం దేయిమిడియున్నది. "సర్వాధారః కాలః" యను నైయాయిక న్యాయము పై యాశయమునే ధృవపఱచుచున్నది. కాల దేవతా చరణారవింద ధ్యానాసక్తుడుగాని మానవు డెప్పటను, మచ్చునకైన నొక్కడు లేడు. ఘనశకటముల నాపవచ్చును. నదీ ప్రవాహముల నడ్డగింపవచ్చును. బాణవేగము నిరోధింపవచ్చును. అశ్వవేగ ముల్లంఘింపవచ్చును. మనోవేగము మాన్పవచ్చును. పవనవేగము బంధింప వచ్చును కాని, కాలవేగము నాప నా బ్రహ్మకైనం దరముగాదు. అట్టిశక్తి సచ్చిదానంద స్వరూపుడగు నా సదాశివునికొకనికే కలదు.

రేపు సేయ దలంచిన కార్య మీరోజునసే యొనరించుట యుత్తమము. ఈ రోజునం జేయ దలంచిన కార్యము తలంచినపుడే చేయుట యత్యుత్తమ మనియార్యులు వచించుదురు. "ఆలస్య మమృతం విషం" "శుభస్యశీఘ్రం" మ్మను వాక్యములు వేదవాక్యములు. అవి యసత్యములుగావు. సత్యములు. ముమ్మాటికి సత్యములే.

శైవమత మతి ప్రాచీనము. శైవసిద్ధాంతము లనాది సిద్ధములు. శైవగ్రంథము లనంతములు. కొన్ని గ్రంథములు నశించినవి. కొన్ని క్రిమిసమూహమున కాత్మత్యాగ మొనరించినవి. కొన్ని జీర్ణప్రాయములై యున్నవి. కొన్ని తాళపత్రగ్రంథములు ద్వారబంధములమీదను, దడికలమీదను, దలుపుల మీదను, ప్రాణావశిష్టములై శిథిలీభూత పత్రశకలములను నశ్రుబిందువుల వర్షించుచుం దమ దుఃఖమును దెలియపఱచు చున్నవి.

ఇట్టి దయనీయావస్థ ననుభవించు గ్రంథ రాజంబుల నుద్ధరించుటకై నేను నా సోదరులును గలసి గత వత్సరమున శ్రీరామలింగేశ్వరాలయమున బద్ధకంకణుల మైతిమి. "శైవప్రచారిణీ ముద్రాక్షరశాల" యను పేరుతో నొక ముద్రాక్షరశాల స్థాపింపం దలచితిమి. "శైవప్రచారిణి" యను నామముతో నొక పత్రికారత్నముం బ్రచురింపం దలచితిమి. ఇందుకై మూలధనము ౨౫౦౦౦ లు గూర్ప నెంచితిమి. అందు రు ౨౦౦౦౦ లు బ్యాంకున వేయుటకును, రు ౩౦౦౦ లు ముద్రాక్షర శాలకును, రు ౧౦౦౦ లు ప్రస్తుతపు ఖర్చులకును, ౧౦౦౦ లు బ్యాంకరు యొద్ద [illegible] చుటకును, దీర్ఘాలోచనకొన్ని నోట్లను ముద్రించి పత్రిక [illegible] కు గడువు పెట్టితిమి. [illegible]

లేనిచో రూపాయిలు దిరిగి యిచ్చుటకును, నిశ్చయించితిమి. వాటా ౧ కి రు ౨౫. లు చొప్పున నిర్ణయించుకొంటిమి. నేనును నా సోదరులును గలసి వాటాల వేయించితిమి. గ్రామాంతరముల కేగితిమి. కనవిసరాని కడగండ్లకు లో బడితిమి. కార్యసిద్ధినే ప్రధాన లక్ష్యముగ భావించితిమి. మొత్తము మూలధనము రు ౮౦౦౦ లవఱకు వాటాదారులను జేర్చితిమి. చేర్చుటయెగాక సిద్ధిపేట నుండి కొంత ద్రవ్యమును, వసూలు చేసి తీసికొని వచ్చితిమి. ఈ విషయమై నా సోదరులే నాకంటె నెన్నియో మడుంగులు కృషిసల్పి యుండిరి.

మేము నిర్ణయించుకొనిన గడువు సమీపించు చుండెను. కార్యము నారంభింప వలసి యుండెను. అనివార్యములగు కారణాంతరములచే నా సోదరులలో ముగ్గురు నలువురు దప్ప నందఱు తమ చందా ధనమును జెల్లింపరైరి. పైకము చెల్లించుటకై రెండు మూడు గడువుల నేర్పరచుకొంటిమి. అవి నిరర్థకము లాయెను. మఱియొక యుపాయము నాలోచించితిమి. అదియు దానికి బాసట యాయెను.

గడువు గతించినది. కానలసిన కార్యమును గుఱించి, నా యంతరంగము నందే విచారించుకొంటిని. నా సోదరులు విరమించుకొనినను, నేనైనను కొంతవఱకు నిర్వహించిన బాగుండు నేమోయని యూహించితిని. తుట్టతుదకుఁ బలు విధములగు పాటులుబడి మైనను, ముద్రాక్షరశాలఁ దెచ్చి శైవప్రచారిణి యను పేరుతోఁ బత్రికఁ బ్రకటించుటయే మేలని నిర్ణయించుకొంటిని.

ఇంతకుఁ బూర్వమే నా సోదరుల సమ్మతిమీద శ్రీశ్రీ నిజాం సర్కారువారి దయకుఁ బాత్రుఁడనై నా పేరుతో హుకుము దెచ్చుకొంటిని. ప్రస్తుతము ముద్రాక్షరశాలయుఁ దానికిఁ దగిన సాధనములను దెచ్చితిని. గాని దీననగు కార్యమేమి నాబోటి యలసు డీకార్యమును నిర్వహింపఁ గలఁడా!

ధనవంతులు ధన సహాయము సేయవలయును. విద్యావంతులు విద్యాధనమును వెదఁజల్లవలయును. మతాభిమానులు మత విషయకవ్యాసములు వ్రాయవలయును. తాలపత్ర గ్రంథములు గలవారలు తమ గ్రంథ కుసుమముల భాషాదేవిని బూజించుటకై పంపవలయును. పలువురు పలు విధముల సహాయ మాచరించినఁ గా
... కార్యము నిర్వహింపఁ దరముగాదు. వివాదాంశము లింకఁ బ్రచురింపఁ బడ
... విషయములు మాత్రము ప్రకటింపఁబడును. పురాతనా ధునాతన కవి
... క్షములు - పురాణములు - రమణీయములగు వ్యా
... వ్యములగు పద్యములు - మున్నగునవి

ప్రచురించి భాషాసేవఁ జేయుటయే మాపని. భాషాజనని పాద పద్మముల నారాధించి ధన్యతఁ గాంచుటయే మాయుద్దేశము భాషాసేవకులందఱు చందాదారులుగను పోషకులుగను ప్రధాన పోషకులుగను. రాజపోషకులుగను జేరి తగిన ప్రోత్సాహమిచ్చెదరని నమ్ముచు, నా సోదరులను నాయందేవేని లోపములున్న యెడల మన్నించి యీ కార్యమును నిర్విఘ్నముగఁ గొనసాగింపఁ గోరుచున్నాఁడ.

మేము, ప్రభువులకును, గొంతమంది పండితులకును, "శైవమత గ్రంథములు- వ్యాసములు- మొదలగునవి పంపుచు, (మాపత్రికకుఁ) ప్రధాన వ్యాస కర్తలుగనుండఁ గోరుచున్నామని "యుత్తరములు" వ్రాసియుంటిమి. ఇందులకు, శైవమతాభిమానులు - దేవిడీ వుర్లాం సంస్థానాధీశ్వరులు - ఇజ్జతాసార్ ఇత్యాది బిరుదాంకితులునగు శ్రీ. రాజా కందుకూరి బాలసూర్య ప్రసాదరావు బహద్దరుగారును - శ్రీ. రాజా కందుకూరి లక్ష్మీప్రసాదరావు బహద్దరుగారును - దమతమ యానందముల వెలిఁబుచ్చుచు మాకుఁ బ్రోత్సాహముగ వ్యాసములఁ బ్రాసియుఁ బంపుద మనియు సెలవిచ్చియున్నారు.

శైవమత భూషణులు- అసాధారణ ప్రతిభా సమేతులు నగు శ్రీ. పం. శ్రీ. లో. శివానంద శాస్త్రిగారును- వుర్లాం సంస్థానాస్థాన పండితులగు శ్రీ. లో. చాగంటి సీతయ్య శాస్త్రిగారును - తెనాలి సంస్కృత కలాశాలా సాహిత్యోపాధ్యాయులగు శ్రీ. లో. ముదిగొండ నాగలింగశాస్త్రిగారును- దేవిడీ సంస్థానపు శైవగ్రంథ కార్యాలయమున శైవమత విషయమై మిక్కిలి కృషిచేయుచున్న శ్రీ. లో. రొంటాల శరభయ్య శాస్త్రిగారును- శ్రీ. లో. పులిపాక మహానంది శాస్త్రిగారును- మ. శ్రీ. ఆరికరేవుల వీరభద్రరావుగారు మున్నగు సుజనవతంసులు మా పత్రికకు- వ్యాసములఁ బ్రాసియుఁ బంపుదు మనియు వాగ్దానము లొనరించియున్నారు.

శ్రీ. లో. శివపురపు రాజయ్యగారు- (శికిందరాబాద్) శ్రీ. లో. ముదిగొండ విశ్వనాథంగారు- (నవాబుపేట) శ్రీ. లో. ముదిగొండ రాజమల్లయ్యగారు (కరీమాబాద) శ్రీ. లో. ముదిగొండ పాపయారాధ్యులవారు- (ఈమని) మొదలగు కొందఱు మహనీయులు మా ప్రయత్నముల నాలకించి యమూల్యములగు తాలపత్ర గ్రంథములు- వ్రాత గ్రంథముల నిచ్చి తమ శైవ మతాభిమానమును వెల్లడించి యున్నారు.

జగ్గయ్యపేట (హైస్కూలులో) తెలుఁగు పండితులు [illegible] ములగు వీరభద్రశాస్త్రి [illegible]

కార్యముగ దలంచి, బ్ర. శ్రీ. తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారిని, బ్రీ. శ్రీ. పల్లా పిచ్చయ్యశాస్త్రిగారిని, శ్రీ. లో. ముదిగొండ బసవయ్య శాస్త్రిగారిని, ప్రోత్సాహపఱచి భద్రాయురుపాఖ్యానము- వాగీశ్వరీస్తుతి- రసికాష్టకమును- బంపుటయగాక వైయాకరణ శిరోమణులును సరసకవితా ధురీణులునగు శ్రీ. లో. ముఱుగు పాపయారాధ్యుల వారిచే రచింపఁబడిన సరసహృదయానురంజనము నొసంగి తత్కవీంద్రకృతములగు నన్య గ్రంథములఁ గ్రమ క్రమముగఁ బంపుదుమని వచించి యున్నారు.

నాప్రాణ మిత్రులగు శ్రీ. లో. అన్నదేవర బాలలింగారాధ్యుల వారు- నా యందలి వాత్సల్యమునఁ బ్రస్తుత కార్యమున నాకుఁ దగిన యాలోచనల నొసంగుచుఁ బలు విధములఁ గృషి సల్పుచుఁ దమ సుహృద్భావమును వ్యక్తీకరించు చున్నారు.

మాపురమున సంస్కృత పాఠశాలోపాధ్యాయులుగా నున్న శ్రీ. లో. విద్వాన్. ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు మా యాహ్వానమును ద్రోసిపుచ్చక పత్రికా కార్య నిర్వహణమున కభయమిచ్చి మాకు కుడిభుజమై ప్రస్తుత కార్యమునఁ దమ సహాయ శక్తుల నుపయోగించుచు- స్కాందాదిమహాపురాణములు- పండిత పామరులకు సుబోధక మగు నటుల వ్రాయుటయ గాక వ్యాసములు- పద్యములు- మున్నగునవి వ్రాసి మాకత్యంతానందమును గలిగించుచు, మా కార్యమును దమకార్యముగ భావించి రేయింబవలు నిరంతర పరిశ్రమ మొనర్చి పత్రికా కార్యమును నిర్వహించుచున్నందులకు వారికిని, మాకార్య భారమునువహించిన పై పండితోత్తములకును, సంస్థానాధీశ్వరులకును నా మిత్రసత్తమునకును, గ్రంథదాతలకును, కృతజ్ఞతా సూచక మనఃపూర్వక వందన శతంబుల నర్పించుచు, చిరకాల మీ పత్రికా మతల్లినిఁ బోషింపఁ భక్తజన మందారుండగు నా పరమేశ్వరుని కనేక ధన్యవాదముల నొసంగుచు నింతటితోఁ విరమించు చున్నాడ.

ఇట్లు

మ. ష. కొడిమెల బసవయ్యగారి, కొ. రాజలింగారాధ్యులు.

గాయత్రీస్తోత్రము.

శ్లో॥ అద్రాదా పుత్తమ వంశజో వనిసురో నోపాస్యయాం దేవతా,
మన్యాం దైవతమీడితుం సహిపరాం మంతుంమనుం శక్నుయాత్,
నేష్టం పూర్త మనుష్ఠితుం చపఠితుం వేదాన శేషా నహో,
గాయత్రీం మనసా మనామి రుచిర బ్రహ్మాత్వ యోగాయతాం. ౧
శ్లో॥ చూడా భాగ విరాజతా సమశిరో రత్నాయితాబ్జాం పరాం,
ఫాలో ద్భాసి కురంగనాభ తిలక ప్రాయానలాం సర్వదాం,
కంఠాభ్యంతర నూత్నరత్న ఖచితో ద్యద్దివ్య హారావలీం,
గాయత్రీం పరదేతాం హృదిభ జే బ్రహ్మత్వ యోగాయతాం. ౨
శ్లో॥ యత్కారుణ్య కటాక్ష వీక్షణ వశా ల్లోకత్ర యస్యా భవ,
స్సర్గస్థి త్యవసాన రూపక దశా స్తిస్రో మహత్యః క్షణే,
భోగో భోక్తృ జనోథ భోగ్య నిచయ స్తత్రాంతరే భూదశాః,
గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మత్వ యోగాయతాం. ౩
శ్లో॥ ఆనందప్రద నాటకం విరచితం దేవ్యాయ యారంగభూః,
కైలాసో గణనాథ షణ్ముఖ నటా లోకౌఘ నేపథ్యతః,
గౌర్యా సాకముపైతి శంకరవిభు స్సామాజికాః కింకరాః,
గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మత్వ యోగాయతాం. ౪
శ్లో॥ ఓంకా రాహ్వయ పంజరా దతిజవాన్నిర్గత్య వేదప్రథా,
నోద్యా నాని భ్రమత్యథ శ్రుతిశిరో వీరుచ్చిర స్సుస్థితా,
ఈశానం శరణం వ్రజధ్వ మితియా కీరీభవం త్యబ్రవీ,
ద్గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మత్వ యోగాయతాం. ౫
శ్లో॥ ధాతా సర్గ మసర్గలం రచయితుం యామంత రేణస్వయం,
నాలం నీల పయోద సుందరవపు శ్శ్రీశోపి సంరక్షితుం,
సాంబ శ్శంబర శాబ కోజ్జ్వలకర స్సంహర్తు మప్యం హసా,
గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మత్వ యోగాయతాం.
శ్లో॥ వేదానాం ప్రథమం బభూవ జననీ పశ్చాచ్చ [illegible]
మాతా [illegible]

మంతాౢర్థాభిధ దేవతా హృతి మహాః చిక్షేప భక్తాంజలౌ,
గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మాత్మ యోగాయతాం. ౭
శ్లో॥ అచ్ఛ స్ఫాటిక రత్నసుందర తనుం చంద్రార్థ చూడా మణిం,
సూర్యాగ్న్యానల లోచనాం జలభవం చక్రాదికం బిభ్రతీం,
యాందేవీం శివరూపిణీంచ వయమ ప్యావేదయా మోధునా,
గాయత్రీం పరదేవతాం హృదిభజే బ్రహ్మాత్మ యోగాయతాం. ౮
శ్రీ. లో. పులిపాక మహానందిశాస్త్రిగారు.

శ్రీవాగీశ్వరీ.

శా. అవ్యక్త ప్రమదాబ్ధి కేసురస వాహంబాదు దోగాడి శ
క్తిన్యుత్పత్తులు తూగి కొల్వ ననురక్తిం గాంతిజాల్వాలుగా
గావ్యశ్రీ పుటభేదనమ్ము నను వేడ్కన్భావ సౌధంబున
న్నువ్యక్తం బగు నిన్ను గన్గొనిన చో జూపోపు వాగీశ్వరీ. ౧
మ. శరదారంభ నదీజలంబు వలె స్వచ్ఛంబై స్ఫురత్సూచికాం
కురముం బోలె నిశాతమై విషయ పంక్తుల్ మెచ్చి యానందము
దరహిం జెందు మనీషయే మధుర చంద్రజ్యోతి రుస్మేమ భా
స్వరమై నీరుచి నున్న దున్నటులఁ గాంచు జాలు వాగీశ్వరీ. ౨
శా. రాగంబుల్ పది పాడనచ్చు గళ సారస్యమ్ము తోనాదటుల్
త్యాగయ్యం బలె గోలిగాఁ గలరె నాదానంద మాధుర్యముల్
ప్రాగల్భ్యమ్మునఁ జూడవచ్చు బహుళ గ్రంథమ్ములన్ దద్ధ్వని
శ్రీగర్భో గవి వోలె నేర తరుల్ సిద్ధంబు వాగీశ్వరీ. 3
శా. భక్తిం బాదయి యొప్పి పూర్వము కవి బ్రహ్మల్ మహాభాగు లా
సక్తిం గొల్చిరి నీస్వరూప మును విశ్వాసమ్ము తో నేటికిన్
వక్తల్ శ్రోతలు దైవ తంబులని కొల్వన్ నిల్చి రవ్వారి ధీ
శక్తిం భేత్కొన నెవ్వ రోపుదురు విశ్వ ధ్యేయి వాగీశ్వరీ. ౪
...సింహాసన మందు నిల్పిన నృపుల్ నీమంగళాకారము

డును గ్రంథా కృతి దోచు చుండిరి విరాట్టుం బోలి బోధామృత
ప్రణయ ప్రస్ఫురణ ప్రపోషిత సమగ్రశ్రీక వాగీశ్వరీ. ౫

చల్లా పిచ్చయ్య శాస్త్రిగారు.

రసికాష్టకము.

శా. బ్బాలా నీకుచకుంభ యుగ్మ మెదలేసల్ గుల్కె నేత్రద్వయి
న్నీలేందీవర కాంతి చెన్నలరె నీనిండారు లేబ్రాయ మీ
లీల న్నిల్చునె మెర్పువోలె జను, నేలేవ్యర్థము న్జేయ, నీ
కాలంబందు రసజ్ఞు నన్ను గని వేడ్కన్ దేహ మర్పింపుమా. ౧

మ. తరువుల్ నూత్న రుచిం దనర్చె పికసంతానం బనంగాయుధో
త్కర ముద్దీప్తిం జెలుగం గూసె నొలసెన్ గంధానిలం బొయ్యనన్
దరుణీ యివ్వని నామనిన్ గనుమ వింతన్ గూర్చు నీ వేళనన్
సరసుం గాంచి భవ చ్ఛరీరమును దానంబిచ్చి రక్షింపుమా. ౨

మ. చెలియా గ్రీష్మపు రాత్రి యిందురుచితో జెల్వొందె నందమ్ములై
జలసంపూర్ణములై కొలంకులు భవత్సంప్రీతి మచ్చిత్తని
ర్మల విస్ఫూర్తిం జెలంగె నిట్టితఱి మర్మం బేల మోహాల నీ
కులుకుం గుబ్బలురంబు నాటి మదిగోర్కుల్ దీర్చు మన్నించుమా. ౩

ఉ. నల్లని మబ్బు లెల్లెడగ నందగె, సాంకురమై ధరిత్రి శో
భిల్లె, తటిద్వ్యతుల్ మెఱసెం, బ్రీతి నెమళ్ళొగి గూసెం గాంతయీ
చల్లని వానకాలము వెసన్ బ్రియమై తమి రేపు, బింకముల్
సెల్లవు కాలమింక వృథసేయక నన్నుం గృతార్థుం జేయుమా. ౪

మ. నవలా నీరము తేటపాఱె నభమా యందమ్ము మైగాంచెం గా
ముది నెగ్గెం బరిశుభ్రమై విరిసె నంభోజాకరమ్ముల్ శుభ
ప్రదమై యీశరదాగమం బవని నైర్మల్యంబు నొందించె నీ
మదియు న్నాపయి నట్ల జేసినను సంభావింపు మో...

శా. హేమంత... ...

వ్యామోహమ్ములు పెంచ్చె యామిను లతివ్యాప్తంబులై మించెనో
భామా యే సుకృతంబో నీకుచ పర్వంగంబు నిల్లజ్బునే
ప్రేమ స్నీయధరా మృతంబు నిడి గోర్కెందీర్చి రక్షింపుమా. ౬


మ. తరుణీయా శిశిరంబుఁ జూడు మమిత్రో త్సాహంబు దీపించు నీ
సురత్రో త్సాహము దక్క యేరతము సంక్షోభించు? నిప్పాట నీ
వరకారుణ్య విలోలదృష్టి నను సంభావింపుమీ పాపియముక్
స్థిరమా? కాదికనాల సింపక కటాక్షింపం గదే కామినీ. ౭

మ. యువతీ పద్మిని యందుఁ బ్రీతి మధుపానో న్మత్త భృంగంబటుల్
భవదా సక్తమతిన్ త్వదస్య లలనా వ్యాపార నిష్ఠాముని
న్నవయస్సు న్నుగణా న్వితు న్సరస వాక్చాతుర్య ధుర్యున్నను
న్నవలా చల్లని చూపుఁజూచి తమదానం బిచ్చి రక్షింపుమా. ౮

ఉ. ఈరసి కాష్టకంబు ధర నేదు పఠించిన విన్న వారి కె
వ్వారి పఠంతు రెల్ల వ . . ర్తనులై పొలయల్క వీగి యా
పారప్రసన్న దృష్టు లోలయు స్వాల యింతురు స్వప్రసజ్ఞు లీ
సారము గాంచి. సంతస మెసంగ గ్రహింతురు గాల నిచ్చలున్. ౯

— మునిగొండ బసవయ్య శాస్త్రిగారు.

శైవమహాజనసభ - దానియావశ్యకత.



నేటికి శైవ సంఘ మెంత బలహీనతకు వచ్చుచున్న స్థితి యందున్నది, ఈపత్రికా చదువరు లెరుంగనిది కాదు. తొల్లి యెంతబల వంతమై యుండెనో ఎఱింగిన వృద్ధులకు, నేటిస్థితిగాంచిన, నిరాశయు, దీనతయు, మనస్సునకుఁ దోపక మానవు. . . లమునకు నేటిబలహీనతకుఁ గారణములంగూర్చి కొంత యోచింతము.

. . . ను శైవులన నెవ్వరో మనమెరుంగ దగును. వీరిని వీరశైవులని వా . . . రంజకు శైవులగుదురు; గాని, వేధా మను

క్రియా దీక్షల నంది షట్స్థలజ్ఞాన పురస్సరముగ, శిష్టప్రాణ భావలింగార్చనల సలుపు శరణులను వీరశైవులు లేక వీరమాహేశ్వరు లనుటయే యుక్తము. దీనిగూర్చి శైవసిద్ధాంత శిఖామణి యందిట్లు వివరింపఁబడినది.

శ్లో॥ విశబ్దేనోచ్యతేవిద్యా । శివజీవైక్యబోధికా । తస్యాంర
మన్తేయేశైవాః । వీరశైవాస్తుతేమతాః ॥

శివజీవైక్య బోధకమగు విద్యా శబ్దము నుండి, " వి " అను అక్షరమును, అట్టి విద్యయందు రమించువారె వీరశైవులుగాన " ఆ రమించుట " యను శబ్దమునుండి " ర " అను అక్షరమును గుర్తులుగ చేర్ప వీరశైవ శబ్ద మేర్పడె ననియుఁ దెలుచున్నది; గాన వీరశైవులను నామమే వీరికిందగియున్నది.

ఇంకను నీ సంగతి యేయా శైవసిద్ధాంత శిఖామణి యందలి మఱియొక శ్లోకము వలన దృఢపరుపఁబడినది. దానినిఁ గనుడు.

శ్లో॥ వేదాంతజన్యంయద్జ్ఞానం । విద్యేతిపరిగీయతె । విద్యా
యాంరమతేయస్స । వీరఇత్యభిధీయతే॥

ఇంకను నా గ్రంథమునందలి మఱియొక శ్లోకమును దిట్లుగలదు.

శ్లో॥ విద్యాయాంశివరూపాయాం । విశేషాద్రమణం యతః ।
తస్మాదేతేమహాభాగ । వీరశైవాఇతిస్మృతాః ॥

ఈ వీరశైవులనే వీర మహేశ్వరులని వాకుట కా గ్రంథము నుండియే యీ క్రింది శ్లోకమును మాత్రము వివరించి ముందుకు జనెదము.

శ్లో ॥ విద్యాయాంరమతేయస్మాత్ । మాయాంహేయాం
స్వప్నవద్వహేత్ । అనేనైవనిరుక్తేన। వీరమాహేశ్వరస్మృతః॥

ఇంక నిట్టి శైవసంఘమిీ మతమును నేఁడు నా డవలంబించినది కాదు. శ్రీకర భాష్యమున, బాక్షిత దేశికుండు.

శ్లో॥ శ్రీమచ్ఛివాచారవిచారదీక్షం । స్వశిష్యసత్త్రాణసపూర్వ
పక్షం । దుర్వారకామాదివిదారదక్షం । భజామ్యహంశ్రే
వణకల్పవృక్షం ॥

అని నుతించుటం జేసియు నా రేవణాచార్యులు కృతయుగమున శైవమత స్థాపనాచార్యుండగుటం దలంపఁ నీ మతము కృతయుగము నాటనుండి కలదని చున్నది.

ఈసిద్ధాంతము... [illegible]

రమున వామదేవుండును, కలియుగంబునఁ బండితదేశికులు సిద్ధాంతమును, బసవేశ్వరు లు భక్తిని బోధించిరి.

తొల్లి మహోన్నత దశ లనుభవించిన యీ శైవసంఘము గత యిరువది సంవత్సరముల క్రిందటివరకు బలవంతమై యుండుటయు నీ మధ్యకాలమున బలహీన మగుటయుం దలంచిన నామతస్థుల యందు మతాభిమానము తగ్గుటయో, ఐకమత్య ము చెడుటయో సంభవించియుండెనని స్ఫురింపగలదు.

ఇందు మొదటి కారణ మాంగ్ల పరిపాలన యందున్న ప్రదేశ ములలోని యువకులగు నారాధ్యుల యందు గాన బడుచునే యున్నది. ఇంక రెండవ కారణముఁ క లిగినను కలుగకున్నను దానియందంత ప్రాముఖ్యము నీయనవసరములేదు యువకుల యందు మతాభిమానము తిరుగ గల్గింప గలిగితిమేని రెండవ దోషము సవరింప య సాధ్యము కానేరదు.

నిజామురాష్ట్రము నందలి శైవయువకులఁ గూర్చి నేనంతగా నాతురత చె లుప సాహసింపను. ఏలయన వారికుండవలసిన మతాభిమానమంతగా తగ్గ లేదనియే నాతలంపు.

ఇంక నాంగ్ల పాలన యందున్న యాంధ్ర దేశము నందలి శైవయువకులకీ మధ్యకాలమున గల్గిన యాంగ్ల విద్యావ్యామోహమిందు కుత్తరవాదియై యున్నది. మరి యు, నీ ప్రాంతముల నాంగ్ల పాఠశాలలలో సంస్కృత భాష గరపుట, లోపించుటం జేసి, మతాభిమానము, తగ్గు దుర్దశ ద్విగుణీకృతమయ్యెను.

ఎట్లనిన:- సంస్కృత భాష లేశముఁ దెలియుమింజేసి సంస్కృత భాషయం దేయున్న శైవమత గ్రంథముల చింతనయే లేక శైవ బాలు రాంగ్ల విద్యావ్యామోహము నఁబడి మత విద్య నభ్యసింప కుండుటయు, నందుమూలమున మతాభిమానము తగ్గుట యు, సంభవించెను. మతము, తమ తాత తండ్రుల నాటినుండి యను క్రుతముగ వచ్చు చుండుటఁజేసి యది యేదోయొక యనుల్లంఘ నీయమని తలంచుటయు సంభ వించెను.

దీనికిందోడు, మతము నందలి, పెద్దలును ఈపరిస్థితుల వలన గలుగనై యుండిన మహాఘోరమగు ఫలితమును నెఱుంగఁ జాలక మతయువకుల కాంగ్ల విద్య [illegible]శిన మాత్రమున గొప్ప యుద్యోగములు లభించునని సంతసించు చుండిరేగాని [illegible]గాంచరైరి. ఇట్లు కొలదికాలము జరుగగనే యాదుర్దశయుఁ ప్రబ [illegible] వారికి మతాభిమానము తగ్గియుండుట సహ

జమేకదా?

తోడనే మతవిద్య, యువకులకుం గఱపు సాధనాంతరముల నేర్పరుపఁ బడమింజేసి సంఘబలము తగ్గ మొదలిడెను.

ఇట్లనుట వలన, నాంగ్ల విద్య చదువ వలదని నా యభిప్రాయ మెంతమాత్రముఁగాదు. రాజభాషయగు నాంగ్ల భాష తప్పక చదువనిదీ అర్థపౌరత్వముల నెరుంగఁజాలము. గాన ప్రతిశైవుఁడును దనకు వీలగు నంతవరకు నాంగ్ల విద్యాభ్యాస మొనరించి పెక్కు కళారహస్యముల నెఱింగి యాంగ్ల సామ్రాజ్యమందలి పౌరుఁడగుటకుఁ దగిన యర్హత సంపాదింప వలయును. ఇందుకుఁదోడు యింతకన్న ముఖ్యావసరముగ మతవిద్య నభ్యసించి యోగ్యుండగు శైవుండైనగాని జన్మమునకు సాఫల్యము గలుగనేరదు. మఱియును మతాభిమానమున గాని సంఘబలము యేర్పడదు. సంఘము నుద్ధరించుకొనుటకు మతాభిమానము కన్న వేరు మార్గము లేదు. ఈ స్థితిగతుల నారసి గత సౌమ్య సం॥ర చైత్ర బ ౭ మీ సోమవారమున మత ధర్మములను బోధించుట మొదలగు పనులంజేయ సమకట్టి యొక సభను స్థాపింప తలంపుకలిగి.

౧. ముదిగొండ నాగలింగ శాస్త్రిగారు.
౨. కొంపల్లి కోటిలింగం పంతులుగారు.
౩. ముదిగొండ నందికేశ్వర శాస్త్రిగారు.
౪. ముదిగొండ వీరభద్రయ్య అయ్యవార్లంగారు.
౫. శింగరాజు సుబ్బారావు పంతులుగారు.
౬. ముదిగొండ చంద్రమౌళి శాస్త్రిగారు.
౭. కాశీనాథుని బ్రహ్మయలింగ శాస్త్రిగారు.

ఒక యుద్దేశ పత్రమును బ్రకటించిరి. అట్లే క్రీస్తుశకము, ౧౯౦౯ సం॥రం జూన్ తే ౨ ది దినమున బెజవాడ పురమున నొక సభ కూడి యేయేట శైవసభజరుపు చుండుటకు నిశ్చయింప బడినది. ఈ సభకు ౧౦౩ గ్గురు సభ్యులేతెంచిరి. మఱియు నుత్తరముల ద్వారా ౧౪ సభ్యులు తమ యంగీకారమును దెలుపుచు వ్రాసిరి.

అట్లే శ్రీనిజాం రాష్ట్రమందలి ఓరుగల్లు (వరంగల్) నందు. ౧౯౦౯ స రం డిశంబరు తే ౨౫ దిని ప్రథమ శైవమహాజన సభ జరిగినది. ఈ సభ
శ్విత నిబంధనలు తీర్మానింపఁబడినవి. శైవులగు క్షత్రియ వై
జేరవచ్చునని నిబంధన గలదు. ఈ మహాసభ
ప్రముఖులీ సభ యందు సభ్యులు

మఱియు నీ సభయందే ౧౫ గురు వైశ్య ప్రముఖులు సభ్యులుగ జేరిరి. కాని అప్పటికే ర్పడిన పద్ధతుల వలన నీసభయందు పురుషులుమాత్రమే, సభ్యులుగ నుండ నిర్ణయింప బడినది. ఈ సభకు బ్ర. శ్రీ. ముదిగొండ శంకరారాధ్యులవా రగ్రాసనాధి పతులు.

రెండవ సభ ౧౯౧౧ సం॥ రం మెయి మాసమున పెడన గ్రామమునందు కూడినది. ఈ సభను కృష్ణ జిల్లా పెడన వాస్తవ్యులగు బ్ర. శ్రీ. అన్నావఝ్ఝుల రామయ్య గారు ఆహ్వానించి జరిపిరి. ఈ మహాశయుడు శైవమతాభిమాని. శ్రీ. లో. శంకరారాధ్యులవా రగ్రాసనాధిపత్యము వహింప సభ జయప్రదముగ జరిగినది. బ్ర. శ్రీ. పులిపాక మహానంది శాస్త్రిగారు శైవ బాలురకు పాఠశాల లను స్థాపింప నవసరమును గుఱించి యుపన్యసింప బ్రహ్మశ్రీ. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారట్టి పాఠశాల లను స్థాపించుతరి వాటి పోషణనిమిత్తము నెల ౧ కి ౧౦-౦-౦ లు చొప్పున నిచ్చుచుండెద మనిరి.

తర్వాత మూడవ శైవమహాజన సభ ౧౯౧౨ సం॥ రం య్యేప్రెల్ నెలలో కృష్ణా మండలము నందలి కొత్తపల్లి అగ్రహారమున జరుపబడినది. ముదిగొండ శంకరారాధ్యులవా రగ్రాసనాధిపతులు. ఈ సభయందు తీర్మానింపబడిన ముఖ్యాంశము లు. ౧. బీద శైవ బాలుర విద్యకొరకు రు. ౩౦౦-౦-౦ లు మూడు వందలరూప్యములు వ్యయపరుపబడుటయు, చందామూల్యము సం॥ రమునకు రు ౩-౦-౦ లుండ రెండు రూపాయిల నిచ్చువారు గూడ సభ్యులుగ నుండవచ్చునని యేర్పరుప బడుటయు, నింకను సభా ముఖ్యోద్దేశముల నెరవేర్చుట కొరకు మాస పత్రిక ప్రారంభింప తీర్మానించుట నై యున్నది; గాని యీ పత్రిక ప్రారంభించు టకు సావకాశ ములు కలుగ లేదు.

పిదప నాల్గవ సభ గుంటూరు మండల మందలి "ఈమని" గ్రామమున ౧౯౧౩ సం॥ రం మే, మాసమున ముదిగొండ యల్లమందయ్య అయ్యవార్లంగారి యాహ్వానమున జరుపబడినది. శంకరారాధ్యులవా రగ్రాసనాధిపతులుగ నుండిరి.

ఈ కాలపు ముఖ్యాంశము లేమన; శైవ విద్యార్థులకు నాలుగు వందల రూప్యములు ద్రవ్యసహాయ మొనర్పబడుటయును, వేదము, షోడశ కర్మలు గరపు పాఠశాల "ఈమని" లో స్థాపింప బడుటయు, అందు శైవ పంచకము (శివా ... పంచకము) పఠనీయ గ్రంథముగ నియమింప బడుట యును

[illegible]

...ముున ౧౯౧౪ సం॥ రం మెయి మాస

మున గూడినది. శివభక్తికిని, దానధర్మములకును, జగద్విఖ్యాతివడసిన "దారావా" యను వైశ్యశిఖామణు లాహ్వానించి సభ జరిపిరి. శంకరారాధ్యులవా రగ్రాసనాధిప తులుగ నుండిరి. ఈ సభయం దుర్లాం సంస్థానాధిపతులు వేదశాస్త్ర విద్యాభివృద్ధి కొఱకు వేయి రూప్యములును, నొక పుస్తకభాండాగారమును స్థాపింప రెండు వంద ల రూప్యములును, దానమొసంగిరి.

పిమ్మట నాఱవ సభ కృష్ణా మండలములో నర్సాపురమున ౧౯౧౫ సం॥ రం జూన్ మాసమున జరుపబడినది. శ్రీ రాజా కందుకూరి శివప్రసాద భూషణరావు బహద్దరు వారు సభ నాహ్వానించి జరిపిరి. తదుపరి యేడవ సభ బెజవాడ యందు మృత్యుంజయుడు గారను నొక వైశ్యశిఖామణి యాహ్వానము మేరకు శంకరారాధ్యు లవారి యాధిపత్యమున ౧౯౧౬ సం॥ రం మే నెలలో జరిగి రెండు వందల నలువది రూప్యములు వేదపాఠశాలల కొరకై వ్యయపరుప బడెను.

ఆవల యెనిమిదవ సభ "మినిమించనపాడు" అను గ్రామమున శైవ మ తాభిమాని యగు అయ్యవారి నీలకంఠలింగముగారి యాహ్వానమున జరుపబడి ముదిగొం డ శంకరారాధ్యులవారు శాశ్వతాగ్రాస నాధిపతిగ, బరిగణింప బడిరి.

పిదప తొమ్మిదవ సభ దేవిడీ సంస్థానాధి పతుల యాహ్వానమున గంజాం మండల మందలి దేవిడీపురమున జరుపబడినది. మామూలు ప్రకారము శంకరారాధ్యు లవారే యగ్రాసనాధిపత్యము వహించిరి. ఈ సభ యందు జరిగిన సంగతులలో ము ఖ్యాంశములు స్త్రీలు సభ్యు రాండ్రుగా జేర్చుకొన బడుటకు తీర్మానములు జరుగుట యు, తోడనే దేవిడీ రాణీగారగు ఇజ్జతాసాన్ శ్రీ కందుకూరి యంకాయమ్మారావు బ హాద్దరువారు సభ్యులుగ జేరుటయు, శైవులు నివసించుచున్న ప్రతి మండలమున కును నొక్కొక్క యుపసంఘ మేర్పరుపబడి యా యుపసంఘోద్యోగస్థులు శైవమహాజన సభ కార్యనిర్వాహక సభ్యులుగ నుండుటకును దీర్మానములు జరిగినవి.

తరువాత పదియవ సభ రాజమహేంద్ర పరమున చాగంటి మల్లికార్జున రావు పండితులవారి యాహ్వానమున జరిగినది. ఈ సభకు నన్నగ్రాసనాధిపతిగ నెన్నుకొనిరి; గాని నేనంగీకరింపక నాకన్నవిద్యాధికులగు మఱియొక రీస్థానము నలంక రించి శైవసభా కార్యము లందలి బాధ్యత వహించిన శైవ సంఘమున కెక్కువ ... యోజనకారిగ నుండుననీ, నా కృతజ్ఞతా పూర్వక వందనములతో నిరా... త్రులును, మహా విద్వాంసులు నగు బ్ర. శ్రీ. ముది... లిమూలుకొని వారిసం గీకరింప జేసి వారియగ్రా...

దేవిడీ సంస్థానపు శైవగ్రంథ



కొలది కాలము క్రిందట మాదేవిడీ సంస్థానాధిపతులు! శైవసభాగ్రాసనాధిపత్యము వహించి ఎలకుర్తి సభయందుఁ బదివేల రూప్యములు తా మొసంగుదుమనియు, నామూల్యమును నప్పుడు సభలో చర్చయందున్న భాష్యనిర్ణయము తీర్మానమైనపిదప ఆగ్రంథముఁగూర్చి వ్రయపర్తుమనియు, వచించియుండుట శైవమహాజనులెల్లరును నెఱింగియేయున్నారు. పిదప మఱికొలదికాలమునకే శ్రీవారు మైసూరునకేగి యచటి పుస్తక భాండాగారములనున్న కొన్ని శైవగ్రంథములను విశేష ధనవ్యయమున నకళ్లు వ్రాయించి తెప్పించుచున్న సంగతియు నాంధ్ర పత్రిక యందు జదివియేయుందురు. ఇతర పండితులును, తమ వద్దనుండు పెక్కు తాటియాకు ప్రతులను పంపి శైవమహాజనుల కృతజ్ఞతకుం బాత్రులైరి. అందు ముఖ్యముగ విశాఖపట్టణ మండల నిడిఘట్టు అగ్రహారపు వాస్తవ్యులును లింగధారణ చంద్రికా కారులగు శ్రీ. చాగంటి నందికేశ్వరావతారము గారి సంతతివారును, భూస్వాములును నగు చాగంటి నందికేశ్వరరావుగారు తమ పుస్తక సంచయమునుండి పెక్కు శైవగ్రంథముల నంపి తమ మతాభిమానమును వెల్లడించిరి.

ప్రస్తుతము బ్ర, శ్రీ. వేమూరి రామగోవింద శాస్త్రిగారును, శ్రీ. లో. రెంటాల శరభయ్య శాస్త్రిగారును, విద్వాన్ వడ్లమాని లక్ష్మీనరసింహ శాస్త్రిగారును, నింక మఱికొందరును గ్రంథముల కాంధ్రటీకా తాత్పర్యములు వ్రాయుట, భాష్యపరిశీలనము మున్నగుపనులఁ జేయుట జేయుచున్నారు. ఇవటూరి అఘోరపతి పండితులవారు కార్యనిర్వహణ (మేనేజరు) భారమును వహించిరి. శైవ గ్రంథములకు తేటతెల్లముగ, నాంధ్రటీకా తాత్పర్యములు వ్రాయించి సులభముగ శైవమహాజను లందరును చదువుకొని, గ్రంథములలోని సారాంశ మెఱుంగునట్లు వీలుకల్గించుటయె మా దేవిడీ జమీందారువారి తలంపు. వారిందులకై ముప్పదివేల రూప్యముల వఱకు వ్రయపరుప నెంచిరనియు, శ్రీ దేవిడీరాణీవారు ప్రత్యేకముగా మఱి పదివే లీకార్యమునకై యొసంగెదరనియు, విందుము. ఈ శైవగ్రంథ కార్యాలయమును, శ్రీ జమీందారువారి పవిత్రోద్యమమును, పరమేశ్వరుఁడు రక్షించుగాక.

ఇట్లు

[illegible] - [illegible] వీరభద్రరావు.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.




మాసపత్త్రిక.

సంపుటము ౧. { రుధిరోద్గారి సం॥ కార్త్తిక మాసము. } సంచిక ౨.

ఓమ్.

హెచ్చరిక.



శ్లో. జీయాస్మహీరాజ్య మనంతకల్పంకుర్యాచ్చసృష్టేః ప్రతిసృష్టిమన్యాం
తథాపికాలస్య గతిం నవేత్తుం శక్నోతికోవాశివమంతరేణ.

మ. గణనాతీతము పత్రికావితతి యొక్కండైన నిర్దీనియ
ట్లణుమాత్రంబు ఫలంబొసంగఁ గలదే యంచార్యభాషావిదుల్
ప్రణుతింపం దగునస్మదీయ మతసంభావ్యంబు శైవప్రచా
రిణి రాజేశ్వరుసత్కృపావశత వర్ధిల్లున్న యోపేతమై.

సముద్రతరంగములవలెఁ బ్రతిక్షణమును గాలచక్రమనేకవిధములమారు చున్నది. మనుష్యజాతియందుఁ బుట్టిన ప్రతివాఁడును నగ్రపదము నభిలషించు చున్నాఁడు. నిరంతరమతాభిమానులగుఁ బెద్దలుపేక్షాభావమును వహించు చున్నారు. మతధర్మంబులు మారుచున్నవి. కులాచారములు నశించుచున్నవి. దుష్కార్యాచరణ మంకురించుచున్నది. హృదయము పరిపరివిధములఁ బా చున్నది. కన్నులు గలవాఁడును గ్రుడ్డియగుచున్నాడు. కాళ్ళుగలి...

నేరకున్నాఁడు. న్యాయస్థుఁడు పనికిరాక పోవుచున్నాఁడు. ఆహా కాలవైపరీత్యము. ఇప్పుడు గతియేమి. ఓసోదరులారా! మీరొకసారి కన్నులఁ దెఱచి చూడుఁడు. ప్రాణికోటిలోని కెల్ల నుత్తమమైనకులమునం దేల జన్మించితిమో యూహింపుఁడు. ఈమనుష్యజన్మమెందులకుఁ గల్గినదో యోజింపుఁడు. మన కౌన్నత్యమువలదా? శ్రేయస్కాములము గాకూడదా? మతవిద్యలభ్యసించుట దూష్యమా? కీర్తిప్రతిష్ఠలఁ గోరుట సేగియా? మీరిప్పుడేమిచేయుచుంటిరి? నావిన్నపము నాలింపుఁడు. నాయనలారా! ప్రతివాఁడును నిన్నటి దినమునకన్న నేఁడు సరివారిలో గొప్పవాడనని పిలిపించుకొనఁ బ్రయత్నించుట నెఱుఁగమా? తనకులమునఁ దనమతమునఁ దనశరీరమున నెవనికి నభిమానముండదు? అది యెట్లుచేకూరును? లోకమెల్ల విద్యాధనమునకుఁ బ్రాముఖ్యమునిచ్చుచున్నది. ధనమువలన విద్యలభించునా? విద్యవలన ధనములభించునా? అనియాలోచింతము. విద్యవలన ధనములభించుటయే సర్వసమ్మతము. న్యాయము కాని యాధునిక కాలపరిస్థితులఁ బట్టిచూడ ధనమువలననే విద్య లభించుచున్నట్లు దోఁచుచున్నది. ప్రతిభూతము ధనికునకు లోఁబడుచున్నది. "కాసులుగలవాఁడె రాజు" అనిచెప్పిరి. ఇదిన్యాయముగాదు. ధనమును సాధకముగఁ జేసికొనిన విద్యయుత్తరక్షణముననే నశించుననుమాట నిశ్చయము. "అన్యాయమార్గమున లభించిన సామ్రాజ్యమేని తృణప్రాయ" మని యజాతశత్రువు చెప్పెను.

అది యకాల మేఘమువంటిది. మీరు మతోద్ధారకులను బ్రతిష్ఠనొందఁ దలఁతురేని? ధర్మసంచారులను గౌరవము జెందఁ గోరుదురేని? యుత్తమ కులీనులను సార్థకనామము నొందనిశ్చయింతురేని? పూర్వాచార పరాయణులని పిలిపించుకొనఁ గుతూహలు లగుదురేని? మత ధర్మముల గౌరవింపుఁడు. మత విద్యల నభ్యసింపుఁడు. విద్యలేనిచో కన్నులతోఁ జూడలేము. కాళ్ళతో నడువలేము. నోటితో మాట్లాడలేము. "మాతుః కేవలమేవయౌవన వనచ్ఛేదే కుఠాపయం" అన్నట్లగుదుము. విషయాసక్తిఁ గన్నుఁగానక విద్యాధనము నుద్యజింతుమేని వేదములు శాసించును. మహర్షులుకోపింతురు. ధర్మదేవతపారిపోవును. అజ్ఞానాంభోనిధి నిర్మగ్నులమై కన్నుగానక దుఃఖించుమనపురోభివృద్ధిఁ గోరకుందురేని? సంసారాటవిఁ దెరవుగానక విలపించు మనను ద్ధరింపఁదలంపరేని? యనంతములగు వేదముల నసంఖ్యాకములగు ధర్మశాస్త్రముల నపారములగు దర్శనములఁ బరశ్రేయోభిలాషులు పరాభివృద్ధికాములు పరోద్ధరణపరిష్ఠులగు [illegible]ల మహర్షులు శాస్త్రకర్తలు మనకేల నొసఁగుదురు. అయ్యో! ఆవిద్యల

కేమిగతి? మనమింతకన్న నెక్కువ దేని నార్జింపఁగలము. సంసార తాపత్రయము గలుగక ధనాభిలాషఁ జెందక దేశసంచారముతోఁ బనిలేక నిశ్చలమై నిర్మలమై బలిష్ఠమై మనఇంద్రియము ప్రవర్తించు నీబాల్యమునఁగాక వేరొకప్పుడు విద్యావ్యాసంగము లభించునా? మతగ్రంథావలోకనదీపికయగు సంస్కృతము, సకలభాషామ తల్లియగు సంస్కృతము, పాణిన్యాది మహామునులచే సంస్కరింపఁబడిన సంస్కృతము, నిఖిల శాస్త్ర పురాణేతిహాస భూయిష్ఠమగు సంస్కృతము నేలఁజదువరాదు? ఎందువలనగౌరవింపరాదు. అజ్ఞానమున నెంత కాలము కడగండ్లఁబడఁగలము? విమతదూషణ మెన్నిరోజులని యోర్వఁగలము? శైవ వైష్ణవ శాక్తేయగాణాపత్యాది మతములలో నగ్రగణ్యమై నుతిగాంచిన మనమతమింక నెన్ని పుష్కరము లధోగతిఁ బడి యుండ వలయును? చరాచర ప్రపంచనిర్మాతయగుఁ బరమేశ్వరునిచే గల్పింపఁబడిన భూతసంతానమున జ్ఞానముతోఁగూడినది మనుష్యజాతియేకదా? జ్ఞానసాధకమగు విద్య లేనిచో నేమిలాభము. కావున మతాభివృద్ధికై మతగ్రంథములఁ జదువుఁడు. దానికై సంస్కృతము నభ్యసించుఁడు. దానిచే భగవంతుని మెప్పింపుఁడు. ధర్మప్రతిష్ఠాపనము జేయుఁడు. సరివారిలో నవ్వనిపించుకొనుఁడు. ఇదియే మంచితరుణము. తలిదండ్రులకు బోధింపుఁడు. మీరు విద్యావిహీనులనికాదు. మతాభిమాన శూన్యులని కాదు. మీ రెఱుఁగరనికాదు. "అధికస్య అధికఫలం" అని ప్రార్థించెదను. మీయెడల నిట్టిస్వాతంత్ర్యము వహించినందులకుఁ గోపింపకుఁడు. ముందు జూడుఁడు.

ఇట్లు,

విద్వాన్ ములుగు చంద్రమౌళి శాస్త్రి.

ఆంధ్రమాతృస్తవము

—:o:—

సీ. కుసుమకోమలకాంతి గురియు నెమ్మేనిపై జనిమేలిపట్టుపు ట్టంబుఁదాల్చి
మొలకచిర్నగవు వెన్నెలగాయు మోమునఁ గరుగనిశుభతిలకంబు దిద్ది
నీలమేఘశ్యామ లాలకమ్ములయందు వాడనిధర్మపు ప్వుంబు నుజెమి
కమలపీఠికయయిన గళసీమ మాయని మహితనాయకమణి మాలనిలిపి
సత్సభామండపములసాక్షాత్కరించి తరతరమ్ములఁదామరతంపరైన
కన్నకానుపుఁగనిపొంగికరుణనించు నాంధ్రమాతజగన్మాతనాత్మఁగొల్తు

సీ. ఏతల్లి సంతతి కెసఁగు సద్వృత్తియే నిగ్గుచేఁగూర్చెడు నుగ్గుబాలు
ఏయమ్మ కాన్పునకీశ్వర సేవయే ప్రతినిమేషంబునఁ బ్రాణరక్ష
ఏమాతసుతులకు భూమప్రతిష్ఠయే సతతంబు సర్వార్థసాధనంబు
ఏపూజ్యబిడ్డల కాపూతచరితమే సన్నిజాళువా చలువవలువ
అట్టి శ్రీరత్నగర్భది వ్యప్రభాఢ్య సర్వతంత్రస్వతంత్రవి శాలహృదయ
నాంధ్రమాతనుగొలువనియ ర్భకునకుఁ దక్కు-సేయాప్సితార్థమేదిక్కు-జనిన.

సీ. అనుపమబహుళకా ర్యాలోచనాచణ చాణక్యముఖనయ శాస్త్రవిదులు
చక్రదారిద్ర్యనా శక్రమోపక్రముల్ విక్రమాదిత్యాది విబుధనృపులు
అంతర్ముఖాలోకి తాశేషవాసకుల్ వ్యాసవల్మీకజ న్మాదికవులు
ధర్మేతరప్రవ ర్తక శత్రుభీష్మకుల్ భీష్మాద్యలౌకిక వీరవరులు
అమలమగునీదుగర్భరత్నాకరమున జననమందినవారుయశస్సుధామ
రీచిరింఛోళిజగతికాసేచనమ్ముగూర్చిరో భారతాంబ!నీ కుసమమేది.

సీ. నియతివిన్త్రోవకు బయలుదేరెడుభాను మండలంబడ్డగె మతియొకర్తు
ఇనుపగుగ్గిళ్లెస్మయించివచ్చిన త్రిమూర్తులకుగ్గుబెట్టెనసూయయొకర్తు
మృత్యుదంష్ట్రాంతరా కృష్టుఁడైనని జేశు బ్రదికించుకొనె గుణవతియొకర్తు
కొలువుచిత్తర్వుగా నిలనాత్మమానంబుర క్షించుకొనెభక్త రాలొకర్తు
దేవతలెయబ్బురంపడు తేజుగలుగు సాధ్వులంతటివారు నీశక్తిచాట
నెల్లకడలను బేర్గన్న యిద్ధచరిత వరయనీకేది సమత యోభరతమాత!.

సీ. అంతఃకరణశుద్ధి నలవరింపఁగఁజేయు నుత్తమధర్మంబు నుగ్గుబెట్టి
అలసత్వముడిపిని త్యారోగ్యమిడు నిర్మ లజ్ఞానరసమును లాలబోసి
పండువెన్నెలకన్నఁ బరిశుద్ధమైనట్టి సత్యమ్ముపొత్తున సంతరించి
ధైర్యోపబృంహకతత్వమహాజోలతో నెదహాయియుయ్యాలనిదురపుచ్చి
కనులు తెఱచుటయాదిగాఁ గన్నకాన్పు బెంచిరక్షించిదెసలకుఁబంచివీర
మాతయనిపేరుగాంచినమహితచరిత వరయనీకేది సమత యోయాంధ్రమాత.

ఇట్లు,
చల్లా పిచ్చయ్య శాస్త్రి.



భువనేశ్వరము.

——:o:——

త్రిభువనేశ్వరమని తొల్లిటఁ బేరందిన యిప్పటిభువనేశ్వర ముత్కళదేశ మందలి పూరీమండలములోని యొక పెద్దగ్రామము.

ఇచ్చట ప్రధానదేవాలయమునందలి శివలింగమును "త్రిభువనేశ్వర" (లింగరాజ) స్వామి యనివాడుదురు. జగన్నాధమెట్టివిష్ణుస్థలమోయిదియునట్టి శివస్థలమె. ఇచట దేవదేవున కర్పింపఁబడిన, యన్నము, మొదలగు భోజనపదార్థ ములను మహాప్రసాదముగనెంచి పూర్వాచార పరాయణులుకూడ జాతిమత వివక్షతలఁ బాటింపక గ్రహించుచుందురు. శ్రీ జగన్నాథమునందువలెనే నిచ టను భోగములు (నైవేద్యములు) విశేషముగజరుగుచుండును. (పూర్వకాలము నజగన్నాధస్వామికి నీభువనేశ్వరము నుండియే యంచల మీదఁ బ్రతి దినమును భువనేశ్వరుని ప్రసాదమును బంపుచుండు వాఁడుక కలదనియు, ఈప్రసాదము వచ్చినతరువాతనే జగన్నాధునికి నచ్చట పూజాదికము జరుగు చుండెననియు, గొందరుపెద్దలు వచించుచున్నారు.)

దేవాలయములు.

ఇచట దేవళము లెక్కువభాగ మూరికి మధ్యగనున్న బిందుసరోవరము చుట్టునుగలవు. కొన్ని కొంతదూరముగను జెదరియున్నవి. ప్రధాన దేవాలయ మగు లింగరాజస్వామి యాలయము బిందుసరోవరమునకుదక్షిణ దిశనుసు మా రు నూట ఏఁబదిగజముల దూరమున నున్నది. ఇంకనాలాబుకేశ్వరము, మేఘే శ్వరము, రామేశ్వరము, సిద్ధేశ్వరము, ముక్తేశ్వరము, కేదారేశ్వరము, మొద లగునవి కొంత కొంత దూరముగనె యున్నవి. ఇచట నొక సంగతి వివరింప వలసియున్నది. "కేదారేశ్వరము" అనునపుడు అది యొకే దేవాలయముగ మాత్రము గ్రహింపఁదగదు. అదికొన్ని దేవళముల సముదాయము. అందుబ్రధాన దేవాలయము కేదారేశ్వరునిది. కాన ఆదేవాలయసముదాయమంతయుఁ గేదా రేశ్వరమని పిలువఁబడుచున్నది.

ఇట్లే కపిలేశ్వరము మొదలగు పెక్కు దేవాలయ సముదాయములు కలవు. బిందుసరోవరము తొల్లి దేవతులచేఁద్రవ్వఁబడి యన్నినదులనుండియుఁ బుష్క రము (అజమీరునకు సమీపముననున్న పుష్కరతీర్థము) నుండియు నీరా

బిందువు (నీటిచుక్క) చొప్పునఁజేర్చి యీసరోవరమును నింపుటజేసి యిది బిందు సరోవరమని పేరందెనట. ఇట్టిపవిత్రోదక పూరితమగు బిందుసరోవర మిప్పు డజ్ఞాగతవలనఁ బసరుపట్టి నీరాకు పచ్చగ గన్పించుచుఁ గుండమెంకులును విస్తరాకులునుగల్గి స్నానమునకనర్హముగ దోచుచుండును.

ఇట్టి బిందుసరోవరము చుట్టునుం దొల్లిట నీక్షేత్రము చ్ఛదశలో నుండు తరి నేనువేల దేవళములు విరాజిల్లు చుండెనట. కానియిప్పుడందనేకములుపాడై నేలగూలి, రాళ్లు అంతరించి, శివ లింగములు కొన్ని భూమిపై, గను పించుచు, కొన్ని భూగతములై భూమిత్రవ్వినచో బయల్పడుచుఁ జెక్కు చెరంగులైయున్నవి. ఇచట నుయ్యిత్రవ్వ నొకలింగమందుబయల్పడును. కొన్ని లింగములు శిథిలములై పైకి గనబడుచుండును. కొన్నితావులనుపానువట్టములే. కొన్నిలింగములుకానరావు. ఇప్పటికినిదేవళములని పోల్పఁదగినవి రమారమి అయిదువందలవరకునుగలవు. అందుకొంత మంచిస్థితి యందున్న దేవళములు నూరుగలవు. మొత్తముపై బిందు సరోవరము చుట్టు లింగములు తరుచుగ గాన వచ్చు చుండును. వీటిలో కొన్ని దేవళములందుదక్క తక్కినవన్నియు వదలి వేయబడినవి. పూజా నైవేద్యములు లేనే లేవు.

ఇట్టి దేవళముల నిర్మాణముంగూర్చి కొంతవివరింప వలసియున్నది. పురాతన దేవళములన్నియు సున్నములేకుండ నిర్మించఁ బడినవి. ఇట్లనుటఁ జూచి యుండని మాచదువరులకు వింతగఁ దోచకమానదు. అందరెఱిగిన రీతిని రాతిపై సున్నము పరచి తిరుగ రాయివైచి యంటించుచు నిటులనే దేవళమును నిర్మించుటకు బదులుగ నొకరాతియందొక గాడియును మరియొకరాతియందందు సరిపోవునొక యంచును జెక్కి వాట్లలో వాటింజొప్పించి బిగించుచు నిట్లే దేవళ మంతయు నిర్మించుదురు. ఒక్కొక్క తావున యీబిగింపులను వీడకుండ పైనొక్కొక్క పెద్దరాతినిబలువుగనిలిపి తిరుగ నిర్మాణమును నడిపించుచుఁగొట్టకొనకుకొంచము సన్నమగునటుల పనిని బిగించి మెడవలెఁజేసి పైననొక పెద్దరాతిచక్రమును బరువునకై చేసిబిగించి పైనిశిఖర మెత్తుదురు. ఇందొక్కొక్క దేవళముపైని చెక్కఁబడిన పని యనిర్వాచ్యము.

విగ్రహములు, పుష్పలు, హారములు, మృగములు, తోరణములు మొదలగు వాట్లు బరిశీలింప నేనుగదంతము పయిననో లేక లోహముల పయిననో చెక్కబడిన జిలుగుపనివలె బహు నాజూకుగను సుందరముగనుఁ జక్కని హరి ... లతో సరియైన కొలతలతోఁ జెక్కబడియున్నవి. (సశేషము.)

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.



మాసపత్త్రిక.

సంపుటము ౧. { రుధిరోద్గారి సం॥ మార్గశిర పుష్యమాసములు. } సంచిక ౩. ౪.

మల్లనారాధ్యగురుస్తవము.



సీ. శ్రీమత్త్రిలోక దేశిక చెన్న మల్లికార్జునపండితారాధ్య ఘనపవిత్ర
వంశసుధాబ్ధి జైనాత్మక ప్రియతాద్యైకోత్తరశత స్థలైక వేద్య
షట్స్థల విజ్ఞాన సమరస జ్ఞాతగురు చరలింగ పూజనోత్సవప్రదపగుట
నానేర్చుభంగిని నవరత్నమాలికా పద్యముల్ సద్భక్తహృద్యముగను
గీ. నీపదాంభోజయుగ్మ సన్నిధిని కవితఁ జెప్పియర్పణ మొనరింతు చిత్తగింపు
మల్లికార్జున పండిత మహితవంశ మల్లనారాధ్య గురువర్యమాన్యచర్య. ౧
సీ. శ్రీరస్తు రాజకర స్థితలింగ లీనసర్వహృషీక సంయుతస్వాంతనీకు
దీర్ఘాయురస్తు విధివదనుష్ఠిత కాలషట్క-లింగార్చన స్వాంతనీకు
నారోగ్యమస్తు హరహరా మాచరిత భక్తి జంగమ వ్రత సదాచారనీకు
శివమస్తు ప్రతిమాస శివరాత్రి నిశ్చలచరపద జలసుధా ధారణనీకు
గీ. యనెడి గణవర్యు లాశీర్వచనము లొప్ప వసుధ జన్మించితివి చెన్నబసవపదగ
మల్లి * * * * * * ౨

పులిపాక సిద్ధవీరనారాధ్యులవారు.

వీరితండ్రి శైవమూర్తి గారు. తల్లి భాగీరధి. తాత శ్రీశైలపతి. వీరిగోత్రము హారితస గోత్రము. శాఖయు ఋశ్శాఖ. వీరికి లింగధారణ చేసినగురువులు తెల్లపాటి గ్రామవాస్తవ్యులగు ముదిగొండ రాజమల్లనారాధ్యులు. వీరుభయభాషా కవితాధురంధురులు. నల్లగొండ సీమలోని నారాయణ పురమునవీరు విద్యాభ్యాసమొనరించిరి. వ్యాకరణ శాస్త్రమందును వేదాంత శాస్త్రమందునను సాధారణ పాండిత్యము నార్జించిరి. వీరితండ్రిగారునారాయణ పురమునందే నశివ సాయుజ్య మొందుటచేత నప్పటినుండి సిద్ధవీరనారాధ్యులు తనజననితో స్వగ్రామమగు శివపురమునకు బయలుదేరి వచ్చుచుండ మార్గమధ్య

సీ. ఆధారముఖ సహస్రారాంత దళగత హంసమై యేను వెలికేయిల్లు
బ్రహ్మముఖ స్తంబ పర్యంత మందను స్యూతమై యేకళ యాశయిచ్చు
జాగ్ర త్స్వప్న సుషుప్త్యవస్థా త్రితయస్థమై యేబోధ మెపుడురా జిల్లుచుండు
నఘటిత ఘటనాసమర్థ నియగు మాయయే తల్పమూ దాశ్రయించియుండు
గీ. నట్టి సచ్చి త్సుఖాత్మికమైన తేజమీవనుచు నిర్ణయించితి భావమునను
మల్లి * * * * * * 3

సీ. ఏమహా మహుమనం బిష్టలింగాయత్తమై శరీర జ్ఞప్తి నంటకుండు
నేధీరునిశరీర మెల్లకాలము గురుసేవాభరంబుచే జీర్ణమగును
యేధన్యుధనము గంగాధరసద్భక్త గణభోగ తృప్తత గలగఁజేయు
నేదేశికేంద్ర పాదోదక ప్రాప్తి యంతేనాసి పుట్టువు తెవులణంచు
గీ. నతడె గురువర్యుడని భవదంఘ్రి వనజ సేవగోరుదు రనిశంబు శిష్యజనులు
మల్లి * * * * * * ౪

సీ. కరతలలింగ వీక్షానంద రతిచేత జిహ్వ-శ్లోకనస్థితినిమరచి
భక్త కథామృత పాటనంబున దశరవముల వినుచింతన వలబుచ్చి
త్రివిధపరి సాదాను భవముచే చిచ్చంద్ర మండల సుధగ్రోలు మమతవదలి
మహితషడక్షరీ మంత్రపిండజ్ఞత షట్చక్ర కర్ణికా సంఖ్యనదలి
గీ. సంతత ధ్యానయోగంబు జాడమూని ప్రబలభక్తి క్రియాజ్ఞాన వహుఁడవరయ
మల్లి * * * * * * ౫

మున నొకదుష్టుడా తని నీడ్చుకొని పోవుచుండెనట! బాలకునును దల్లియు పాక్రూరునితో నేడ్చు చుయరణ్య మధ్యమున బోవుచుండ నొకజంగముదేవర యెదురుపడగనే యాదురాత్ము డాతని వదిలి పోయెనట! ఆజంగమా బాలకుని జననిని చూచి, అమ్మా! మీరీద్రోవ నెందుకువచ్చిరి "మొహమ్మాయి,, చే యువారిచ్చట దొరకిన మానవుల పట్టుకొని పోవుదని వినలేదా! యనినచింపు దుసమీపగ్రామమునకుఁ జేర్చి యదృశ్యుడయ్యెనట! వీరువట్కూల శివపూజారంధరు లైనైనర మాన్యముల నెల్లగడు బోధించు చుండెడువారట! వీరనేక పర్యాయములు శ్రీశైల పర్వతమున దపమునలుపఁ బ్రయత్నింప బంధువులు వలదని నిర్బంధించగా రానని చెప్పి యచ్చటనే యుండెనట! ఆరాత్రి భ్రమరాంబా మల్లికార్జునులు స్వప్నమునఁ బ్రత్యక్షమై నీయింటికిజని ముదుసలివాడు నీజనని పరిచర్యయందు మగ్నుడవై శివపూజ నాచరించు చుండుమని యానతీయగా నాటను తరువాత నింటికి వెళ్ళెనట! వీరు రెర పర్యాయములు శ్రీశైలయాత్రచేసిరి. వట్కూల శివపూజాధురంధరులను మల్లికార్జున పండిత వంశోద్భవుల గు (గుడిపాటి) మల్లనారాధ్యులవారు సిద్ధవీరయ్యగారి గృహమున నొకనాడు శివపూజ నాచరింప గావారియఖండ శివపూజాధురంధరత్వమును గాంచి తాపుట్టులే శివపూజ నవలంబించి వారిమీద నే పైనుదహరించిన నవరత్నములు రచించెను. వీరుచేసిన గ్రంథములు గలవందురుగాని గానరావు జగ్గయ్యపేట వాస్తవ్యులగు శ్రీపతి పండితారాధ్యుల వీరేశలింగారాధ్యుల వారు హైద్రాబాదున గణార్చన చేయుచుండగా సిద్ధవీరనారాధ్యు లచ్చటికేతెంచి యద్భుతమగువారిగణార్చనజూచి

సీ. శివపూజఁ జేయుచో శృంగార రసమునద్భుత రసమునుమదిదోపుచుండ
జంగమపూజా వసరమున శాంత భయానకర సములుగానుపింప
సంసారసుఖ భోగసమయంబునను హాస్య బీభత్సర సములు బెనయుచుండ
నుష్టహృషీక సందోహంబుఁ ద్రోయుచో రౌద్రవీరాభి ధరసములొప్ప
గీ. సర్వ భూతావలోకన సమయమునకృ పారసం బొప్ప నవరస భరుడవరయ
మల్లి * * * * * * ౬
సీ. కామంబు సద్భక్తి కన్యకయందున క్రోధంబు దుర్గుణయూథమందు
లోభంబు శివస పర్యాభర మందున మోహంబు భక్తసమూహమందు
మదములింగా నంద మగ్నత యెడల మత్సరము శీల్రనాశన మితియందు
వినియోగ పరచిసం విద్వివేకత సరివర్గ షట్కమునుహృ ద్వర్గముగ ర
గీ. చించు నృపశక్తి చేతను మించినీవుజ్ఞాన మార్గంబునను భక్తిఁ గానినావు
మల్లి * * * * * * ౭
సీ. పరవాది దుర్మద భంజకుండొక్కయ్య చారిత్రి పఠనంబు సేఁ పుచుండ
భక్తస భాస్ఫూర్తి పారీణుడొక్కయ్య బసవపురాణంబు పఠనజేయ
జీవశివైక్య సద్భావ కుండొక్కయ్య ప్రభులింగలీలను బల్కుచుండ
వీరశైవ మతప్రచార కుండొక్కయ్య శైవపంచక మర్మసరణిదెలుప
గీ. కార్తికీశ సహస్ర జంగమ సపర్య కాలముననిన్ను గనినంత గలుగుముక్తి
మల్లి * * * * * * ౮
సీ. సమయము త్రైకవింశతి భేద గర్భిత వేధామను క్రియావిశ్వతప్రి
ధానదీక్షాత్ర యానూనఫల ప్రదయగు గురువర దర్శనాప్తి చేశి
వత్వమొందించి జీవత్వము నెడఁజేయ గలుగు వేధాదీక్ష వలనశిష్య
కోటినిముక్తి మత్కోటిగా నొసరింపనీవె కాకితరుండు నిపుణుడెట్లు
గీ. యనుచు వేదాంత విద్గురుల భినుతింప విశ్వగురు పట్టభద్రత వెలసితౌర
మల్లి * * * * * ౯

పులిపాక సిద్ధవీరనారాధ్యుల వారు.

నంది మానంద మాయ నేడే శివాత్మైక్య సిద్ధి నేడు గల్గెనే,, యను నుంగళారతిని చెప్పెనట. ఈమంగళారతి శైవులలో మిక్కిలి ప్రసిద్ధి గలిగియున్నది. కార్తికమాసపు గణార్చనలలోనిది యగ్రస్థాన మలంకరించుచున్నది. వీరుతమ కూతురని పిలచినేనని లింగైక్యమగు సమయమున నెత్వవద్దనియు, నేడ్చినచో దనయోగ దృష్టిదప్పునని యు చెప్పిరట! దహరాకాశోపాసకులును శైవాగ్రేసరులు నగుసిద్ధవీరనారాధ్యులవా A.D. ౧౯ వ శతాబ్దమున శివసాయుజ్య మొందిరి.

సంపాదకులు.

శైవమతము.

సనాతనములగు వైదికమతములయందు శైవమతమనునది సుప్రసిద్ధము. ఇట్టి మతమునకు లింగధారణయుండుట యత్యావశ్యకము. లింగధారణ లేకున్నను శైవులనియే చెప్పవచ్చును. శైవము రెండు విధములు. ౧ పూర్వశైవము. ౨ ఉత్తరశైవము భూతి రుద్రాక్ష పంచాక్షరీ మంత్రములుగలది పూర్వశైవము. ఇవిగాక లింగధారణ యుతమగునది యుత్తరశైవము. మఱియు నేవిధముగానైనను శివోపాసన గలవారు శైవమతస్థులని లోకప్రసిద్ధము. ఇట్టిశైవమతము (కలౌ శైవమరోచకం)యనువచనము ననుసరి[illegible]లియుగమునందు శైవమతము రుచింపక పోవచ్చును. ఏలయన సనాతనమతములన్నియు కలికాలమందు వెనుకబడి పో చుచున్నవి; కాబట్టియిక్కాలమునందన్నిమతములు సమాన గౌరవమునేననుభవించుచున్నవి.

అందు (దశావధాన పూర్వకంలింగ నిరీక్షణం కుర్యాత్) యనువచనముచే నీలింగధారిమతమునకు యోగవిద్య యవసరము. ఈవిద్య లింగధారణ మాత్రమున లభించునదిగాక శ్రద్ధాపూర్వకుడై నిశ్చలమగు మనస్సుగల లింగధారిచేనభ్యసింపదగినది. లోలుపుల కలవియగునదిగాదు. మతమునకు విద్యలకన్నను ప్రధానము మతప్రచారణయని యెఱుగవలయును. ఇపుడు మన మతమునందు చరవిశిపించనివారు లింగకాయలు పరిత్యజించినవారు మతాచారముల నిరసించువారు నుండుట కలిప్రభావమని తలంచవలయును.

మన లింగధారి మతమునందు గొన్ని వత్సరముల నుండి ప్రతి వత్సరము సభలు జరుగుట సంభవించున్నది; కాని యన్ని సభల యందును మతాచార ప్రచారములు మఱియు సిద్ధాంతములును ప్రబలములుగావయ్యె. ౧౧ వ శైవమహాసభను సికింద్రాబాదు పురమునందు బ్ర. శివపురప్ప రాజయ్యగారాహ్వానసంఘాధ్యక్షులై ప్రయత్నప్రయాసలకోర్చి చక్కగా నెరవేర్చిరి. ఆట్టిసభకా సం॥ ము లచ్చుపేట కాపురస్థులగు ముత్యంపేట గంగాధరారాధ్యుల వారధ్యక్షత వహించిరి. సభయందు విషయనిర్ధారణలే గాని పునర్విచారణ గానరాదయ్యె. ఇట్టి సభలెన్ని వత్సరములు జరిగినను మతప్రచారమగుట కష్టముగా దోచుచున్నది ఇంతమాత్రమున సభలను విద్యలను మతమును మతప్రచారకులను మతబోధక పత్రికలను నిరసించుచుంటినని తలంపకుడు.

శైవ మతమున కత్యావసరమగునవి.

౧ లింగధారి మతావలంబకులు ౧౬ వత్సరములు సమీపించినతోడనే యిష్ట లింగ మజ్జనాదులనిచ్చుచు ౨౦ వత్సములు లోపల శివపూజా పరాయణులుగా

వలయును. ౨ మతసభలయందు చర్చించు బహు విషయముల యందలి సిద్ధాంతాంశములను నాచరణయం దుంచవలయును. 3 మనమతపత్రికలయందుగాని గ్రంథరూపకముగాగాని మనలింగధారి మతమందలి యగ్రహారీకులు జమీందారులు ఋగ్యజుశ్శాఖాధికారులు సంచార పరాయణులు గణార్చనారాధనపరులు గ్రంథకర్తలు మతవ్యాపకులుమతాచార పరాయణులునగువారలచరిత్రములు సాకల్యముగా నుంచిన మతమునకు శ్రేయోదాయకము మతమునకు పురోవృద్ధియును గలుగును గాన నటులాచరించుట.

మఱియు ప్రతి విషయమునందును యుగాది సంచికలుగలవు. మనలింగధారి మతమునకును నొక యుగాది సంచిక యవసరముగా నుండ వలయును ఈ విషయమై శైవ ప్రచారిణీ సంపాదకులను అధిపతులగు బ్ర. కొడిమేల రాజలింగారాధ్యులవారిని ప్రోత్సాహ పరచుచున్నాడ. రాజలింగారాధ్యుల వారు పండిత సహాయమును వడసి శైవప్రచారమునకు సమకట్టి యున్నారు గాన మనసుందరము నీకార్యమునకు వెనుదీయక శైవమతాభివృద్ధికై యీసంవత్సరాదినుండియు మహేశ్వరుల సచ్చరిత్రములతో చరిత్రలనువ్రాయవలయును. ఇట్లు జేయుటచేమతమునందుసదాచారపరాయణులు విద్యావంతులు న్యాసరచనాకుశలులు యశస్కాములు బయలువెడలి శైవమతోద్ధారకు లగుదురు అనేకపత్రికలు భాషనుగురించి కవిత్వమును గురించి మహాపురుషుల జీవితములను గురించివ్రాయుచున్నవి. ఇట్టిసమయమునందు 'గురుత్వాంశగం' మనము మతమునకై ప్రయత్నించవలయును.

నేనును నీ సంవత్సరపు నూతన సంచిక కొఱకై చరిత్రలను న్యాసములను వ్రాయుటకు నిశ్చయించుకొంటిని నాలుగు వర్ణముల యందు లింగధారులెవ్వరైనను తప్పకవారల సచ్చరిత్ర వ్రాసితీరవలయును. ఇదిమత పత్రికయనిపలువుర భిలషించరని యనుకొనగూడదు. ఇపుడుప్రతి చరిత్రను ప్రతి వారును విశ్వసించుచున్నారు కాబట్టియతిశీఘ్రముగా శైవమత యుగాదిసంచిక యనిబయలుదేరి తీరవలయును. ఈనాన్యాసమును జదువుకొని శైవులందఱు తమపూర్వచరిత్రలను న్యాసములను బ్ర. రాజలింగారాధ్యులవారికి పంపిమతాభివృద్ధినిగావించవలయును.

మఱియు మతములు క్షీణించుచున్నవనుసీ చోక్తినిసేపలుకజాలను. ప్రపంచమ సభి వృద్ధియని యగ్రహము. ఇంత వక్కని ప్రపంచమునందు తమమతమ్మనుసేములొకఁపురోవృద్ధి నరయుక పోవుట వారల దురదృష్టము. మన శైవ మతమునకు పా

సనీయును సదాశివుడు అమ్మహామహుని నిమేషమాత్రమునఁ లోకంబులుమారు ను. యుగంబులుమారును. అట్టిజగదీశ్వరుని యారాధకులమగుమనము క్షణభంగు గులమగు మనము సరియైనగురుకృప సంపాదించనిమనము అశ్వరమగు ద్రవ్యము నకై కాలము గడుపుమనము లింగధారణ కారణము దెలియనిమనము కర్మలని భక్తి మాను మనము పరస్పర విరోధములుగలమనము కలహము లేగాని నిజమును పు ల్కనిమనము పూర్వచరిత్రల గుర్తెరుగని మనమువ్యర్థముగా కాలముగడుపు మనము మతమును మతాచరణలను మఱచియుండుటచే మనకునష్టముగాని సదా శివునకే కష్టము లేదు.

మనముపుడమియందు జన్మించినది భోగములననుభవించుటకేనా? పురాకృ త సుకృతపరిపాక వశమునసన్ని ప్రాణులకన్న నుత్తమమగు మానవజన్మమెత్తి యందును సత్కృత్తమమగు శైవమతమున జన్మించినమీరు, నిరంతర శివపూ జాపరాకాష్ఠగలమీరు జగత్ప్రసిద్ధిఁ బొంది రాజాధిరాజులకు గురుత్వమువహించి నమీరు మీపూర్వీకుల చరిత్రలందొక్కింత కటాక్ష ప్రసారమొనరించుట దోష మా? నాయనల్లారా మనగౌరవములు- మనబహుమానములు- మన తెలివి తే టలు మనపూర్వపురుషుల యనుగ్రహార్జితములని భావింపుడు. వారితపోబలమే యని దలంపుడు వారియాశీర్వాద ప్రభావమేయని గుర్తింపుడు. అట్లుదలచి నేడే వారిసచ్చరిత్రాన్వేషణమునకై నడుముగట్టుడు. వారిప్రతిబింబములకై ప్రయత్నింపుడు వారిమహిమాన్యముల పరిజ్ఞానమునకై బద్ధకంకణులుగండు. వారి చరిత్ర బోధక శాసనాదులకు నుత్తరమ్మునాయుడు. సోదరులారా నేడే మీరీ కార్యయాగమునందుదీక్షితులుగైకొనుడు. శైవప్రచారిణీపత్రికకునయిదువందలచం దాదారులనైనను జేర్చుట మీవిధియని మనస్సాక్షి ప్రమాణము జేసికొనుడు అట్లుమీరు ప్రయత్నమొనర్చినగాని మీపూర్వీకుల చరిత్రచే ప్రకాశించునది, అపరరూపమొందిన మీతాతముత్తాతలను సయితము కరతలామలకము సేయు నది మీరుకనివినియెరుగని తపస్సంపన్నులగు నారాధ్యశిరోమణులచిత్రపటముల చే నలరారు రక్తాక్షిసంవత్సర యుగాదిసంచికను మీకోమల కరకమలములందు మీమిత్రబృందముచెంత మీసేవకులముందఱ గాంచఁజాలరు. రక్తాక్షి యిప్పు డెక్కడని యనకుడు. చాలరోజులున్నవి గదాయని యశ్రద్ధచేయకుడు. ఇప్పుడే మిత్రొందఱయని చప్పరించకుడు సోదరులారా. కాలము గతి దెలియుట దుష్క రము. మనము గుడ్లుతెరచుకొని చూచుచుండగనే కాలముగడిచిపోవుచున్నది. కల్పములుగడిచినవి. యుగములుగడిచినవి. ఏండ్లుగడిచినవి. పూండ్లుగడిచినవి. రో

జులనయొుత? చందాదారుల జేర్చుటయో మీపనికాలేని సాహసతథాభిమానులై ప్రాచీనుల చరిత్రాన్వేషణ తత్పరులుగండు. చిత్రపటములం బంపుడు. లేనిచో జిత్తరువుల వ్రాయించి బ్లాకులదయారుచేయింపుడు. అన్నిటికిం బ్రధానమైనది యుగాదిసంచిక. దానికిం బ్రధానస్థాన మలంకరించినది పత్రిక. అట్టిశైవప్రచారిణీ పత్రికకు జందాదారులం జేర్చి రక్తాక్షిసంవత్సరమున రాబోవు యుగాదిసంచిక నందు భాగ్యము బొందుడు.

డక్కన్ ఇట్లు,

హైదరాబాద్. ముదిగొండ బుచ్చయ్యలింగశాస్త్రి

భువనేశ్వరము.

చెదరి యదృశ్యములై మెత్తగు పాడుదిబ్బలు మాత్రము మిగిలియున్నవి. ఇవిలింగరాజస్వామి దేవళప్రాకారమునకు నైఋతిదిశగ నిప్పటి సంతకోట (GHANDY పశ్చిమదిశయందుం గాననగును. ఈవంశముంగూర్చిన యితరచరిత్ర మీకు నమ్మందగినది యలవది యుండ లేదు గానం బ్రస్తుతమా యంశము వ్రాయనెల్లక ముమ్మందు సంపాదింపనెంచి యూరకుంటిని కానియీ రాజవంశస్థ లాఱువందలసంవత్సరములకుంబైగా నవిచ్ఛిన్నముగనిటరాజ్య మేలిరనుటకుసందియములగపడవు. ఏదియెట్లు నిర్ధారణచేసినను నొక్కసంగతిమాత్రము నిస్సంశయము. తిరుగుచక్రములుPERLLIES లేని ఆతొల్లింటి రోజులలో దేవాలయములయందెత్తైనస్థలముల లోనచ్చటచ్చటి బరువు నకై మోపి బిగించుట కుప యోగించిన పెద్దపెద్దరాళ్లనచటికెత్తబడిన శిల్పవిద్యావిధాన కౌశలములను సున్నముపయోగించక కేవలము శిలాబంధనోపాయమున రాళ్లు బిగించుచు నింతటిమహానిర్మాణ మొనర్చినశిల్పకళాచతురతయు నన్నిటికన్న నెక్కువగ నందంగ బ్రదర్శింపంబడినచక్కనివిగ్రహములు లతలు మొదలగునాని. పవిత్రనమునకు వలసిన శిల్పకళాప్రౌఢిమయు విశారదత్వమును జాగ్రతగం బరిశీలించిన వారికిం బశ్చిమశిల్పవిద్యా క్రాంతమై గౌరవముం గోల్పోవు పెక్కుభూములు. నామమాత్రావశిష్టమై తొల్లింటిభారతశిల్పకళా ప్రపూర్ణతకు నేనేసాక్ష్యమునిమౌన భాషచే నెలుగెత్తి చాటుచున్నదో యనునట్లుదోచకమానదు ఇట్లనుటవలన నీభూమియందుం బదునేను వందల సంవత్సరములకుం బూర్వము భారతదేశపు శిల్పకళ యీభూమియందెట్టిమహోన్నతిదశయందుండెనో తెలియనగును జాలిబొమ్మలు మొదలగుపనులుకాలము గడచుటవలన నరగినను నెండవానతుపాను లెంత ప్రతాపములం జూపినను బ్రచండనా

యున్న లెంకవేధించినను సున్నపుపట్టెలుగని రాళ్ళరీతి నేకదలక నిలచియుండుట యాశ్చర్యముఁ గొలుపకపోదు.

ఇట్లనుటవలన మాచదువరులు శిల్పశాస్త్రి మహిమా విశేషమున నన్ని దేవళములు నేలనేరీతిని బాగుండరాదని ప్రశ్నింపవచ్చును కొన్ని దేవళములకు బునాదులబలము చాలక కృశించుటం జేసి రాళ్ళమధ్య సందులేర్పడి నానాటికిం కనెడమై నేలగూలుచుండుటయుఁ గొన్నిచోట్ల నట్లేర్పడిన సందులలో రావి, జువ్వి మొదలగు చెట్లుమొలచి పగుల దీయుటకు సహాయపడి త్వరపెట్టి నేలగూల్చి జాగ్రతచేయువారు లేనిలోపమునఁ గొన్నిరాళ్ళంతరించి యంతరించుచు, నంతరించనైయుండుట గాంచ నగును కొన్ని దేవళములను ప్రభుత్వమువారు, బాగు చేయించినిలుపుటజరుగుచున్నదని వ్రాయుటకు నాకతిమోదమగుచున్నది.

ఇంకనొక్కసంగతి వివరించి యీప్రస్తుతమును విరమింతును. ఏశిల్పకళాప్రౌఢిమ సున్నమక్కరలేక రాళ్ళం బిగించెనో యాప్రౌఢిమ పునాదులు చాలనిచోటపనికిరాదయ్యె తర్వాత కారణ మీదేవాలయముల ధర్మకర్తలు స్వార్థపరాయణులై బాగున్నంతవఱకునే దేవళములమూలమున యాత్రస్థులనుండి ద్రవ్యమును బీడించి లాగుచు నుబాత్రప్రయుక్తులకై వెచ్చించుట యేగాని, వానిమరమ్మతునకై వినియోగించకుండుటమైయున్నట్లు స్ఫురించకమానదు కొంతకాలము క్రిందట గొందఱుసత్పురుషులు దేవస్థాన పరిపాల నాధికారులుగ నేర్పరుపఁబడిరి గాని వీరికి పటేల్ హుండా లెవ్వరు దగుసహాయ మొనర్పకుండుటను వీరుచేయుపని ద్రవ్యలోపసంయుక్తమునుగునట్లు తోచెడిని. ఎంతవఱకు నిజమోనాకు ఇదమిత్థ మని తెలియలేదు గాని యీదేవస్థానపుబండాల యంతఃకలహములచే మరమ్మతు దుస్థితియందుండుట నెల్లరకుం దెలియగలదు.

ఇచటిదేవాలయములన్నిఁటిలో గడుపురాతనమైనది పరశురామేశ్వర దేవళమఁట! దీనిపై నేమంత పనితనముగానరాదు. గాని యిదియే మొట్టమొదట నిర్ణయింపఁబడిన దేవళమఁట! ఇంకను నిటకునాల్గుమైళ్లు దూరమున ధవళియనుకొండపైనున్నగణపతివిగ్రహము యీయుత్కళ భూమియందు మొట్టమొదట చెక్కఁబడినవిగ్రహమఁట! ఈకొండపై నశోకచక్రవర్తి ప్రియదాశి మొదలగు రారాజులచేఁ జెక్కింపబడిన శాసనములు కలవు.

ఈశిల్పకళాభ్యుదయము, పరశురామేశ్వరమున ప్రారంభమై లింగరాజ, జగన్నాథ (పూరీలోనిది) దేవళ నిర్మాణముల నుచ్ఛదశంగాంచి కోనార్కపూరీకి 24 మైళ్లు దూరమున సముద్రపుటొడ్డున శిథిలమగుచున్న దేవాలయములో

నాగినదని కొందఱు శిల్పకళావిశారదులు నుడివియున్నారు. సర్వసాధారణపు నిర్మాణము మొదలు బహుచక్కని శిల్పనైపుణివఱకు నన్నిరకముల పరిణతముల బ్రదర్శించు నీదేవళ సముదాయములు గాంచిన నివియేడు మొదలు పన్నెండవ శతాబ్దముల నడుమ నిర్మింపఁబడినట్లు శాస్త్రజ్ఞులు నిర్ధారణచేయుచున్నారు.

ఇంకనిచట దేవస్థానముల పేర్లు వివరించియీయాయంశమును విడచెదను.ఇచటయరణ్యము నేకామ్రవనమందురు ప్రస్తుతములింగరాజస్వామిదేవాలయావరణమున నే యొక చిన్న దేవళమున నున్న నేకాంబ రేశ్వరలింగమును, నిచటిలింగసముదాయమున మిగులబురాతన ప్రథమమని యందురు. లింగరాజ స్వామి యావరణమున నున్న దేవళములు. అమ్మవార్లు ౧ భువనేశ్వరి ౨ పార్వతి విఘ్నేశ్వరుఁడు కుమారస్వామి వృషభేశుఁడు గణాధిపుఁడు చంద్రుఁడు కల్పవృక్షముసావిత్రి విశ్వకర్మలింగము చిత్రగుప్త లవణేశ్వరుఁడు యమధర్మ వైద్యనాధ ఏకాంబరేశ్వర సాక్షిశంకర కోటి లింగము ద్వారపాలము నంది మహాకాళ లింగములు ను నింకను నష్టమూర్తులు నేకాదశ మహాశంభు లింగములు డెబ్బది శంభులింగములు పాతాళేశ్వరలింగము స్వర్ణేశ్వరలింగము మొదలగు లింగములు కలవు గాని యిచటి పండాలు సరిగాగుర్తెఱుంగమి జూపింపఁజాలరు.

పైగానున్న దేవళసముదాయములు జంబుకేశ్వరము పాప మోచనేశ్వరము గంగాయమున గోకర్ణేశ్వరము కోటితీర్థము కేదారేశ్వరము గౌరీకుండతీర్థము, అలాబుకేశ్వరము పరశురామేశ్వరము ముక్తేశ్వరము సిద్ధేశ్వరము బ్రహ్మేశ్వరము భాస్కరేశ్వరము, మేఘేశ్వరము కపిలేశ్వరము, వైద్యనాధము పశ్చిమేశ్వరము, మార్కండేశ్వరము, విశ్వామిత్రేశ్వరము, ఉత్తరేశ్వరము, అనంతవాసుదేవము భవానీశంకరము మైత్రేశ్వరము (పంజాకచ్చేరీ) రామేశ్వరము (రైలుస్టేషన్ దారిలో) శ్యామేశ్వరము కుండలేశ్వరము లేక భావ కుండలేశ్వరము మొదలగు దేవళ సముదాయములు కలవు. ఇవియన్నియు గొద్దిగనో గొప్పగనో పాడుపడి పడుచు బడనైయున్నవి. వీలయినచోట్ల బండాలు ద్రవ్యమునకై దారినడచువారినిసైతము వేధించుటకన్న పూజానైవేద్య ములు తలచుగానరావు. దురాశ పాతకులగు పండాలమాయలల్లోఁబడి ద్రవ్యము దుబారాగా వ్రయముచేయకుండ నాసోదరాంధ్రులను హెచ్చరింపుచు నీసంగతిని వదలుచున్నాను.

గౌరీకేదారకుండము, ఇచట ముఖ్యముగ వివరింప వలయు నదిగౌరీకుండము, కేదారేశ్వరమున గౌరీదేవి యాలయముగలదు. దానికెదురుగ గౌరీకుండము కలదు

పుష్పమంజరి నుండి - మందగ్రహము.

శా. లాభప్రాప్తిని గంటివింక శుభము ల్లాసంబునం గూర్తువం
చాభీతి న్విడనాడి నమ్మితిని హే యంబైన నీపాప భా
వా భీలత్వము మానవైతివి కదా ! హానుష్ట నీవింక సం
క్షోభం బెన్నఁడు గల్గు! మేలు గనవాకో! నీచ మందగ్రహా!. ౧
మ. గ్రహ యుద్ధంబులు గల్గవాకో! నిను నీఁ కం దాఁకి పీడించు స
ద్గ్రహ మొండొక్కటి గల్గదాకో! యిటుకద్దా! పాప మెచ్చో సురా
గ్రహ మే సాగునటంచు నెంచెదవు లే రా దేనత; ల్యంభుఁడా
గ్రహమొప్ప స్వవదగ్రజు న్బదహతి న్గారించె మందగ్రహా!. ౨
శా. నీచాతుర్యము నేలపాలయినఁ గా నీయంచు నీక్షేత్రము
న్నీచా! నీరము వారి పాలికిడఁగా నీలోన వేనీల సం
కోచం బాదక పొంగెదేమి కలదాకో! లాభ విహానా నుడిం
దూచా తప్పకగల్గు గృధ్రగతిఁ దోస్తో నీకు మందగ్రహా. ౩
శా. మీచాల్మించిది మేలుగోరి రెపును స్మీతండ్రియు న్దాతయు
న్నీచారంభణ మిట్లు నేఁడొదవె హా నీపాప కత్వంబు మీ
కాచండాతుఁడు గాంచెఁ గాక జనన వ్యాపార మాసంజ్ఞ నీ
వేచాయం జని యించి నాఁడవాకా! పక్షీశాన మందగ్రహా!. ౪
శా. ఉచ్చస్థానము దానభాగకళ నత్యుచ్చంబు నీకే, తరా
జచ్చో నెక్కని పీడ లేకలుగఁ జేయం జాలితా హెచ్చుగా
నెచ్చో నిల్చిన వానలుం దలఁగు నిన్నేమం చుపేక్షించె నో
యచ్చర్మాంబరుఁ డింక నెక్కనినుఁ బొంగారంగ మందగ్రహా!. ౫
శా. శ్రేయం బందఁగఁ గోరదేని నీకనీ క్షేత్రంబు మేలొందఁగాఁ
జేయం జూడుము మీఁద నిన్దలఁతుఁ జే జెఁ జెట్టవై బ్రాహ్మణో
పాయంబు ల్వ్యానగించెదేని దొసఁగు ల్రాపించు సద్వంశమా
హాయం బౌ ను సు రెంఢలజ్జైఖుప లే దేనాఁడు! మందగ్రహా!. ౬

ఇట్లు,

తాఁడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రిగారు.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౧ { రుధిరోద్గారి నామ సం॥ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౬.

గురువులు.

శ్లో॥ గురవో నిర్మలా శ్శాంతా స్సాధవో మిత భాషిణః
కామ క్రోధ వినిర్ముక్తా స్సదా చారా జితేంద్రియాః. గురుగీత

లోకమునందు గురుత్వమనునది పూజనీయము. గురువు లేని మతముండనేరదు. ప్రతిమతమునకును గురువులుండి తీరవలయును. గురువులవలన అజ్ఞానమునశించియుత్తమజ్ఞానము గలుగును. గురువులలో భేదముగలదు. విద్యజెప్పినవారు బుద్ధిచెప్పివారు తననుగనినవారు పిల్లనిచ్చినవారు కులగురువులు తనకంటె పెద్దలగువారు ఈ మొదలగువారు గురుకోటిలో జేరుదురు. ఈగురువులలో బ్రహ్మోపదేశము చేసినవారు పరమగురువు లనబడుదురు. బ్రహ్మోపదేశమనిన గాయత్రీమంత్రము తత్త్వమస్యాది వాక్యములు పంచాక్షరి అష్టాక్షరి మొదలగు మంత్రముల యొక్క యుపదేశము. ఈమంత్రములు సద్గురువుల వలనను కులగురువుల వలనను ఉపదేశములు గావలయును. కులగురువులను విత్తాపహారకులని పరిహసింతురు. గురువులయొక్క ప్రాకృతగుణములు రుచించకపోవచ్చును; కానిగురువులవలన వచ్చు పంచాక్షర్యాది మహామంత్రముల వలన గలుగులాభమును గాంచ నేరరు. లోకమునందు గురుత్వమనునది సామాన్యముగాదు. కాబట్టిగురువులు అనుమానమును పోగొట్టు వారుగాను విద్యావంతులుగాను తపోవంతులుగాను నుండవలయును. గురువులగు వారలకు కామక్రోధాదులు స్వాధీనము నందుండవలయును. గురువుశిష్యులడిగిన విషయములను స్పష్టముగా బోధపడునట్లుగానుపదేశించవలయును. తాముబోధించు ప్రతివిషయమును మొదలు తామాచరించవలయును. అటుపిదప నాచరింప జేయ వలయును. శిష్యోవాపుత్రో వా యనున్యాయమున ననుసరించిశిష్యునిపుత్రునిగాజూడవలయును. రాజులుధర్మశాస్త్రప్రకారముగా రాజ్యపాలనము జేయుదురు. ధర్మశాస్త్రప్రకారమే ప్రజలును చేదరు. కానిధర్మవిరుద్ధకార్యముల నాచరించినశిక్షింపబడరు.

కేదారేశ్వరాలయమున కెడమప్రక్క నొకచిన్న పల్లమునందు భూమినుండియుదకధారలుద్భవించి ప్రవహించి యొక రాతికాలువగుండ గౌరీకుండమునంబడి ప్రవహించుచు మఱి యొక మార్గమున వెలుపలకుఁ బోవుచుండును, ఈనిర్మలజలము బహు ఆరోగ్యకరమైనది.

ఇందు నేవో వస్తువులు భూమి యందుండ నీనిగుండఁ బ్రవహించుటం జేసి బహురుచికరముగ నుండికొన్ని రోగములపై నౌషధమువలెఁ బనిచేయుచుండును సాధారణముగ ననారోగ్యశరీరములను శుభ్రపరచుటకుఁ జేర్వడసినదిఇందుస్నానము లాచరింతురు.

మఱియుఁ గేదారేశుని దేవళమునకుఁ గుడివైపుననున్న మఱియొక చిన్నపల్లమున నుద్భవించు జలమింతకన్న నారోగ్యవంత మందురు మొత్తముపైని రెండుచోట్లజలములును రంగునుబట్టి ఒలచిన తాటిముంజవలె పైకినిలి యాదారంగుననాకాశపు వర్ణమును కొంచెము కలసినటులఁ దోచు చుండును ఈయుదకము నుపయోగము నాంధ్రదేశమెఱుంగుఁగాక యని కోరుచున్నాను.

ఈయూరు భువనేశ్వరము స్టేషనునకు(బెంగాల్ నాగపూర్ రైల్వే) రెండుమైళ్లదూరముండును చక్కని (రోడు) బాటగలదు బండ్లువారకును సర్వసాధారణముగ బడి యారణాలకు గుదురును.

పండాలద్వారా నయినచో వారికి కమీషను మఱిరెండణా లెక్కువయై యుండుచేరకమానరు.

ఈయూరబిందు సరోవరతీరముననే రాయబహదర్ సేట్ విశ్వేశ్వరలాల్ హరిగోవిందు మార్వాడిగారను నొకకలకత్తా పురవాసి సుమారొక లక్షరూప్యముల వ్రయమున నిర్మించిన యొకసత్రముకలదు ఆదిమూడంతస్థులమేడయై సకలసౌకర్యముల నొప్పుచున్నది బసలకై పండాలప్రార్థేయ మక్కరలేదు వారైననుఁజూపించునది ధర్మశాలయె.

జగన్నాథములోవలె నిచటఁగూడ శాశ్వతభోగములకై ధనమేమయిన నీయుమని యిచటి పండాలు మిక్కిలిపీడింతురు. ఈశాశ్వత భోగమెంతవఱకు నిజముగజరుగుచున్నదీ నిజముస్పష్టముగ నారసి మఱియుధనమును వెచ్చింపదగునని నాసోదరాంధ్రులకు హెచ్చరించుచు భువనేశ్వరముగూర్చి విరమించుచున్నాను.

ఆరికరేపులవీరభద్రరావు.

దేవిడిసంస్థానపు ఆంతరంగి కోద్యోగి.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౧ { రుధిరోద్గారి నామ సం॥ మాఘ శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౫.

విమర్శా విమర్శల వలనగలుగు లాభాలాభములు.

శ్లో. సహసా విదధీత నక్రియా మవివేకః పరమా పదాం పదం
వృణుతే హి విమృశ్య కారిణం గుణలుబ్ధాః స్వయ మేవ సంపదః.

ఆ. వె. చేయకుండ వలయు, శీఘ్రంబ యేకార్యమటులగాక యున్న నరయుఁగీడు
సంపదాళి పొందు, సవిమర్శ మనుజుని గుణవిలుబ్ధ, లక్ష్మి, కూడ గాదె.

ప్రపంచమున మనమెన్నియో కార్యంబుల, స్వార్థ పరాయణుల మయి గాని, పరార్థ పరాయణుల మయిగాని, ప్రస్తుతము చేయుటకును చేయఁబోవుటకును సంతతముద్యుక్తుల మగుచుంటిమి. కాని, యుద్ధమున కరుగుదెంచిన మనుజుని బోలె సందిగ్ధావస్థ ననుభవించు చుంటిమి. కారణ మూహించి తిరా? చేయ దలంచిన కార్య, మసాధ్యమగుట చే తయని యూహించుదు రేమో! అట్లుమెన్నటికి సంభవింపదు. మనుజుని కసాధ్య మయిన దొకటి ప్రపంచమున గలదా? కొండల సహితము పిండికావించు నప్పుడు - అచేతనములగు పదార్థములచే, చేతనులకన్న మిన్నగ, కృత్యముల చేయించు చున్నపుడు ఇక చెప్ప వలసిన దేమి? ఇక కార్య విఫలతగురించి విచారించు దము. మన మేకార్య మయి నను, చేయుటకుఁ దలంపు గలిగి నంతమాత్రముననే, చేయుట యనుచితంబు. ఎవరు తాము చేయదలంచిన కార్యమందు యుక్తా యుక్తముల విమర్శించక, వెంటనే చే[illegible] రో, వారు మిక్కిలి యాపత్తులకు పుట్టి నిల్లగుదురు. సంపద లెస[illegible]

కేదారేశ్వరాలయమున కెడమప్రక్క నొకచిన్న పల్లమునందు భూమినుండియుదకధారలుద్భవించి ప్రవహించి యొక రాతికాలువగుండ గౌరీకుండమునంబడిప్రవహించుచు మఱి యొక మార్గమున వెలుపలకుఁ బోవుచుండును, ఈనిర్మలజలము బహు ఆరోగ్యకరమైనది.

ఇందు నేవేవో వస్తువులు భూమి యందుండ నానిగుండఁ బ్రవహించుటచే నీ బహురుచికరముగ నుండికొన్ని రోగములపై నౌషధమువలెఁ బనిచేయుచుండును సాధారణముగ ననారోగ్యశరీరములను శుభ్రపరచుటకుఁ జేర్పడసినదిఇందుస్నానము లాచరింతురు.

మఱియుఁ కేదారేశుని దేవళమునకుఁ గుడివైపుననున్న మఱియొక చిన్నపల్లమున నుద్భవించు జలమింతకన్న నారోగ్యవంత మైనదియు మొత్తముపైన రెండుచోట్లజలములును రంగునుబట్టి ఒలచిన తాటిముంజవలె పైకితెలి యూదారంగుననాకాశపు వర్ణమును కొంచెము కలసినటులఁ దోచుచుండును ఈయుదకము నుపయోగము నాంధ్రదేశమెఱుగుఁగాక యని కోరుచున్నాను.

ఈయూరు భువనేశ్వరము స్టేషనునకు(బెంగాల్ నాగపూర్ రైల్వే) రెండుమైళ్లదూరముండును చక్కని (రోడు) బాటగలదు బండ్లువారకును సర్వసాధారణముగ బండి యారణాలకు గుదురును.

పండాలద్వారా నయినచో వారికికమీషను మఱిరెండణాలెక్కువమై యిందుచేరకమానరు.

ఈయూరబిందు సరోవరతీరముననే రాయబహదర్ సేట్ విశ్వేశ్వరలాల్ హరిగోవిందు మార్వాడిగారను నొకకలకత్తా పురవాసి సుమారొక లక్షరూప్యముల వ్యయమున నిర్మించిన యొకసత్రముకలదు అదిమూడంతస్థులమేడమై సకలసౌకర్యముల నొప్పుచున్నది బసలకై పండాలప్రాథేయ మక్కఱలేదు వారైననుఁజూపించునది ధర్మశాలయె.

జగన్నాథములోవలె నిచటఁగూడ శాశ్వతభోగములకై ధనమేమయిన నీయుమని యిచటి పండాలు మిక్కిలిపీడింతురు. ఈశాశ్వత భోగమెంత వఱకు నిజముగజరుగుచున్నదీ నిజముస్పష్టముగ నారసి మఱియుధనమును వెచ్చింపఁదగునని నాసోదరాంధ్రులకు హెచ్చరించుచు భువనేశ్వరముంగూర్చి విరమించుచున్నాను.

ఆరికరేవులవీరభద్రరావు.

దేవిడిసంస్థానపు అంతరంగికోద్యోగి.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్త్రిక.

సంపుటము. ౧ { రుధిరోద్గారి నామ సం॥ మాఘ శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౫.

విమర్శా విమర్శల వలనగలుగు లాభాలాభములు.

శ్లో. సహసా విదధీత న క్రియా మవివేకః పరమా పదాం పదం
వృణుతే హి విమృశ్యకారిణం గుణలుబ్ధాః స్వయమేవ సంపదః.

ఆ. వె. చేయకుండవలయు, శీఘ్రంబ యేకార్యమటులగాక యున్న నరయుఁగీడు
సంపదాళి పొందు, సవిమర్శ మనుజుని గుణవిలుబ్ధ, లక్ష్మి, కూడగాదె.

ప్రపంచమున మనమెన్నియో కార్యంబుల, స్వార్థ పరాయణుల మయిగాని, పరార్థ పరాయణుల మయిగాని, ప్రస్తుతము చేయుటకును చేయఁబోవుటకును సంతతముద్యుక్తుల మగుచుంటిమి. కాని, యుద్ధమున కరుగుదెంచిన మనుజుని బోలె సందిగ్ధావస్థ ననుభవించు చుంటిమి. కారణ మూహించితిరా? చేయదలంచిన కార్య, మసాధ్యమగుట చే తయని యూహించుదు రేమో! అట్లయినట్టికి సంభవింపదు. మనుజుని కసాధ్య మయిన దొకటి ప్రపంచమున గలదా? కొండల సహితము పిండికావించు నపుడు - అచేతనములగు పదార్థములచే, చేతనులకన్న మిన్నగ, కృత్యముల చేయించు చున్నపుడు ఇక చెప్ప వలసిన దేమి? ఇక కార్య విఫలతగురించి విచారించుదము. మన మేకార్య మయి నను, చేయుటకుఁ దలంపు గలిగి నంతమాత్రముననే, చేయుట యనుచితంబు. ఎవరు తాము చేయదలంచిన కార్యమందు యుక్తా యుక్తముల విమర్శించక, వెంటనే చే[illegible]రో, వారు మిక్కిలి యాపత్తులకు పుట్టినిల్లగుదురు. సంపద లెన[illegible]

ర్శించి చేయువానినే యాశ్రయించి యుండును. కాన యెవరు విమర్శన కార్యము చేయుదురో, వారు సంపదలతోం దులతూగుచుందు రనుటకు సందేహ మేమి? కొన్నికొన్ని విషయములు, మనము వినుటచేతను, కొన్ని చూచుటచేతను, మరి కొన్ని యితరుల ప్రోత్సాహము చేతను నాసమయంబునసే యమితంబగు యుత్సాహంబు జనించి, యంతరించుచుండును. ఇంతయేల? పురాణ శ్రవణసమయమునను స్మశాన దర్శన సమయమునను వైరాగ్యము జనించి తత్క్షణంబ నశించుట మనము గాంచుటలేదా? ఈ యంతరించుటకేమి హేతువో విచారించి చూచిన, మనము, చేయదగిన దేదో విమర్శించక, సర్వము చేయవలయుననితో చేసి తలంచే మూలకారణ మని తేలుచున్నది. మనకు యుక్తాయుక్త విషయమయిన జ్ఞాన మెటుల దెలియును? ఎవరిని విచారింపవలె? నని సందేహ మణుమాత్రంబయిన హృదయంబున తలంచ బోకుడు. చేయ దలంచిన కార్యంబును మీరు మీ హృదయ ఫలకమందు చిత్రింపుకొనుడు. నిర్జనప్రదేశ మునందు, యేకాంతముగ నావిషయమును మనస్సనే మిత్రుని, లెస్సగా విచారింపుడు. అప్పుడు మీరు చేయదలంచిన కార్యమునందు యుక్తాయుక్తమును, గోచరమగును. అంతట చేయదలంచిన కార్యము యుక్తమని తేలుచో నెంటనే చేయుడు. లేదా, యా కార్యమును కన్నెత్తి యయినా కానకుడు

చిరకారి కథనొకసారి గమనింపుడు. ఇతని తండ్రి, తనయుడగు చిరకారిని క్రోధంబుచే కన్ను మిన్ను గానక, తల్లిని చంపుమని యాజ్ఞ యిచ్చెను. అంతట చిరకారి ఖడ్గమును ధరించి, పదును పెట్టుచూ- తండ్రి యాజ్ఞను విమర్శించుచూ పితృవాక్య పరిపాలన నెట్లు గావింపదగు? చిన్న తనంబు నుండి కని పెంచి పెద్ద వాని చేసి, సమస్త యుపచారంబుల గావించిన తల్లినెటుల చేతులార చంపుదు? ఏమి చేయుదు? అర్హంబగు కృత్యంబేమి? యని యాలోచింపుచుండె. అంత తండ్రి, తన యవాంతర కోపంబు చల్లార, కుమారున కిడిన నాజ్ఞ దలంచి యా దుర్వార్తతో యరిగి యతనిగాంచి, యతని యాలోచన కెంతయు సంతసంబొందె. సోదరులారా! చూచితిరా, చిరకారి యొక్క విమర్శ వలనయిన ఫలము. చిరకారి, తనతండ్రి యాజ్ఞగదా, చేయవలసిన విధిగదా, యని విమర్శించక చేసి యుండెనేని, గణనాతీతమగు యశఃఖ్యాతిని పొందుటయే గాక, మాతృవిహీనుడయి తండ్రికి స్కారకుడయి జీవితము నధోగతి పాలు గావించుకొని చిరకారి యను సా

ర్థక నామపమును గోల్పోయి యుండి యుండుటకు సందేహ మేమి గలదు? ఇందు కు తార్కాణంబుగ నొక యితిహాసము గలదు. ఆలకింపుడు.

ఒకపట్టణ రాజంబున సత్కులీనుడగు బ్రాహ్మణుడు స్నాన సంధ్యా జపతప హోమముల యథా శాస్త్రముగ జేయుచూ సుఖంబుగ భార్యతోడ కాపురంబు చేయుచుండె. కాని వారు సంతాన విహీనతచే దుఃఖా క్రాంతు లయి పిల్లలనిన నధిక యాదరంబును చూపుచుండిరి అందుచే వారు సంతాన దుఃఖము ను తొలగించు కొనుటకయి ముంగి నొకదాని పెంచి పుత్రునివలె గాంచుచుతమ దుఃఖమును శమింప జేసుకొనుచుండిరి. ఇట్టులుండ ముంగిని దెచ్చిన కొలది మాసములకే యామె గర్భవతియయి నవమాసములు మోసినవమోహనసుందరా కారుడగు తనయునింగాంచెను. అంతట వారు పెన్నిధి గన్న పేదవలె పిల్లవానిని పెంచుచూ ముంగి యందుననూ యెప్పటి ప్రేమయే జూపుచుండిరి. ఇట్టులుండ నొకనాడు భార్యా భర్తలు పిల్లవానిని నుయ్యాలయందు నిడి కార్యార్థమయి యెటులో వెళ్లిపోయిరి. అంత నొక కృష్ణసర్పమా యుయ్యాల యుండలి పిల్లవానిని గాంచి బుసల గొట్టుచూవచ్చుచుండె. అంత సర్పములకు సహజవైరియగు నాముంగి తక్షణంబ యాసర్పమును తునాతునకలు చేసి సంతసము చేతతనను పెంచిన తల్లిదండ్రులకు విన్నవించ బోవుతరి యాదంపతులు దాని రక్త సిక్తమగు వదనంబు గాంచి భీతిల్లిప్రియ కుమారుని మరణకారకునిగా శంకించి విచారించకయే దుడ్డుకఱ్ఱచే చావమోదిరి. అంతట వారధికంబుగ నాతురతతో తొట్టి దగ్గఱకేగి ముసుగుపట్టిన చూచుసరికి వారి యానందమునకు మేరలేదు. కాని వారి యానందము నిమిషమాత్రముననే ప్రియ తమమగుముంగిని చంపినహేతువుచే నధికంబగు దుఃఖంబుగమారెను. కాని వారప్పుడేమి చేయగలరు. చూచితిరా విమర్శించని హేతువు వలనయిన నష్టములు ప్రియంబగు ముంగిని నవిమర్శచే చంపి యధిక దుఃఖముల కాస్పదులయిరి.

కొందఱు వేదికల యందునూ యితర స్థలముల యందునూ తీరికవేళల యందు కూరుచుండి తమ వాగ్ధోరణిచే గాలియందు భవనంబులు నిర్మించు చుందురు. కానియింటికేగు సరికి నావాయువునందే యాభావములు యంతరించు చున్నవి. హేతు వేమి వారు నోటికి వచ్చినటుల నర్లుటయే గాని యాచరింప దగిన యర్థాకృత్యముల నరయ రయిరి. ఇదియేకారణము. కావున నోసో దరులారా! మన మే కార్యము నయినను విమర్శించి యాచరించుట నుచిత మని వచించు చున్నాను.

ఇట్లు,

ముదిగొండ రామలి

పుష్పమంజరి నుండి - మందగ్రహము

శా. లాభప్రాప్తిని గంటివింక శుభముల్లాసంబునం గూర్తువం
చాభీతి న్విడనాడి నమ్మితిని హే యంబైన నీపాప భా
వాభీలత్వము మానవైతివి కదా! హా నుష్ట నీవింక సం
క్షోభం బెన్నఁడు గల్గు! మేలు గనవో కో! నీచ మందగ్రహా!. ౧

మ. గ్రహ యుద్ధంబులు గల్గవో కో! నిను నీఁ కం దాఁకి పీడించు స
ద్గ్రహ మొక్కొక్కటి గల్గదో కో! యిటు కద్దా! పాప మెచ్చో పురా
గ్రహ మే సాగునటంచు నెంచెదవు లే రా దేనత; ల్కంభుఁడా
గ్రహ మొప్ప స్వపదగ్రజు న్వదహతి న్గారించె మందగ్రహా!. ౨

శా. నీచాతుల్యము నేలపాలయినఁ గా నీయంచు నీక్షేత్రము
న్నీచా! నీరము వారి పాలికిడఁగా నీలోన వేసీల సం
కోచం బందక పొంగెదేమి కలదో కో! లాభ మీనా నుడిం
దూచా తప్పకగల్గు గృధ్రగతిఁ దోక్త్రో నీకు మందగ్రహా. ౩

శా. మీచాల్మించిది మేలుగోరి రేపున న్మీతండ్రియు న్దాతయు
న్నీచారంభణ మిట్లు నేఁడొదవె హా నీపాపకత్వంబు మీ
కాచండాళుఁడు గాంచెఁ గాక జనన వ్యాపార మాసంజ్ఞ నీ
వేచాయం జని యించి నాఁడవో కో! పక్షీశాన మందగ్రహా!. ౪

శా. ఉచ్చస్థానము దానభాగకళ నత్యుచ్చంబు నీకే, తరా
జచ్చో నెక్కొని పీడ లేకలుగఁ జేయం జాలితో హెచ్చుగా
నెచ్చో నిల్చిన వానలుం దలఁగు నిన్నేమం చుపేక్షించె నో
యచ్చర్మాంబరుఁ డింక నెక్కునినుఁ బొంగారంగ మందగ్రహా!. ౫

శా. శ్రేయం బందఁగఁ గోరదేసి నీకనీ క్షేత్రంబు మేలొందఁగాఁ
జేయం జూడుము మీఁద నిన్దలఁతుఁ జే జేఁ జెట్టవై బ్రాహ్మణా
పాయంబు ల్వొనరించెదేని దొసఁగు ల్ప్రాపించు సద్వంశమా
హేయం బౌను సు రోదఋజ్ఞైఋష లే దేనాఁడు! మందగ్రహా!. ౬

ఇట్లు,

తాఁడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారు.

శైవప్రచారిణి.



మాసపత్రిక.

సంపుటము. ౧ | విరోధికృన్నామ సం॥ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ. | సంచిక. ౬.

గురువులు.

శ్లో॥ గురవో నిర్మలా శ్శాంతా స్సాధవో మిత భాషిణః
కామ క్రోధ వినిర్ముక్తా స్సదా చారా జితేంద్రియాః. గురుగీత

లోకమునందు గురుత్వమనునది పూజనీయము. గురువులేని మతముండనేరదు. ప్రతిమతమునకును గురువులుండి తీరవలయును. గురువులవలన అజ్ఞానము నశించియుత్తమజ్ఞానము గలుగును. గురువులలో భేదముగలదు. విద్యజెప్పినవారు బుద్ధిజెప్పినవారు తననుగనినవారు పిల్లనిచ్చినవారు కులగురువులు తనకంటె పెద్దలగువారు ఈ మొదలగువారు గురుకోటిలో జేరుదురు. ఈగురువులలో బ్రహ్మోపదేశము చేసినవారు పరమగురువు లనబడుదురు. బ్రహ్మోపదేశమనిన గాయత్రీమంత్రము తత్వమస్యాది వాక్యములు పంచాక్షరి అష్టాక్షరి మొదలగు మంత్రముల యొక్క యుపదేశము. ఈమంత్రములు సద్గురువుల వలనను కులగురువుల వలనను ఉపదేశములు గావలయును. కులగురువులను విత్తాపహారకులని పరిహాసింతురు. గురువులయొక్క ప్రాకృతగుణములు గుణించకపోవచ్చును; కానిగురువులవలన వచ్చు పంచాక్షర్యాది మహామంత్రముల వలన గలుగు లాభమును గాంచనేరరు. లోకమునందు గురుత్వమనునది సామాన్యముగాదు. కాబట్టిగురువులు అనుమానమును పోగొట్టు వారుగాను విద్యావంతులుగాను తపోవంతులుగాను నుండవలయును. గురువులగు వారలకు కామక్రోధాదులు స్వాధీనములై యుండవలయును. గురువుశిష్యులడిగిన విషయములను స్పష్టముగా బోధయుక్తముగానుపదేశించవలయును. తాముబోధించు ప్రతివిషయమును మొదలు తామాచరించవలయును. అటుపిదప నాచరింప జేయవలయును. శిష్యోవాపుత్రోవా యను న్యాయమున ననుసరించిశిష్యునిపుత్రునిగాజూడవలయును. రాజులుధర్మశాస్త్రప్రకారముగా రాజ్యపాలనము జేయుదురు. ధర్మశాస్త్రప్రకారమే ప్రజలు చెడరు. కానిధర్మవిరుద్ధకార్యముల నాచరించినశిక్షింపబడుదురు.

ధర్మములు నాచరింపు జేయుట కధికారులను నియమించెదరు. అట్టియధికారుల నాజ్ఞలను మన్నించుటచే ప్రజలు తమదేశమునందు ధన్యకోటిలోఁ జేరుదురు. రాజులెటుల బాహ్య ప్రపంచమునందు మనుజులబాగు నాలోచించెదరోనటులనేగురువులగువారు ఆంతరిక ప్రపంచమునకు నియామకులగుదురు. పరమస్వాతంత్ర్యములగు ఇంద్రియములని రోధించుధర్మముల నుపదేశించెదరు. జపతపహోమధ్యానా పశివపూజ శివధ్యానాదులనె యుద్యోగములను జూపి తత్సాహాయ్యమున శాశ్వతమగు జీవనోపాధి నిగల్పింతురు.

అది యెట్టులన బాహ్య ప్రపంచ మునకు ప్రధానివలె ఆంతరిక ప్రపంచమునకు జపమట్టిది. తపస్సనునది రాజ్యమునకు విద్యాగరపు గురువువంటిది. హోమమనునది దండనాధ్యుని వంటిది. శివపూజ యనునది శత్రువులను శిక్షించు సేనానివలె అంతరింద్రియ ములను పరిశుద్ధ పరచి ఆత్మస్వరాజ్యము నొసంగునట్టిది. భూతిరుద్రాక్షాదులు రాజ్యమున కంగరక్షకులవలె అజ్ఞానాదులు రాకుండునటుల ఆత్మనుగాపాడు నవి. రాజ్యమును సకల విధముల కాపాడు మంత్రాంగము వలె గురూత్తముని చే శివ జీవైక్యాను సంధాన మును చేయు పంచాక్షరీ మంత్రము నొసగం బడినది. యిట్లు రాజు బాహ్య ప్రపంచ మును గాపాడి నటుల సద్గురువు ఆంతరిక ప్రపంచ మును కాపాడ గలడు. కాబట్టి (నగురోరధికం) యను వాక్యమే విచారించగా సత్యమని తోచినది. సద్గురువులగువారు మార్జాల కిశోరన్యాయము ననుసరించి అనగా పిల్లిపిల్ల ప్రయత్న మునకంటె తల్లి ప్రయత్నమే గొప్పది. అటులనే శిష్య ప్రయత్నమున కన్నను గురువుల ప్రయత్నమే గొప్పది యని యెరుంగ వలయును. ఇట్టి గురువులు! పరమ కారుణికోత్తములు! ఈశ్వరా పరావతారులు. మఱియు! మర్కట కిశోరన్యాయ మొకటికలదు. కోతి పిల్లస్వ ప్రయత్నముచే బాగు పడును గాని తల్లిప్రయత్న మేమియులేదు. అటులనే గురువుల యందు భక్తిగల మానవులు స్వకీయమైన ప్రయత్నము చేగురువులనానందింప చేసి తాము ధన్యులగుదురు. ఇట్టి గురువులు భక్తుల పాలిటి చింతామణి యగుదురు. మఱియు! భ్రమర కీటన్యాయ మొకటి కలదు. తుమ్మెదచే గూటిలో నుంచ బడిన పురుగు తుమ్మెద యొక్క ఝుంకార ధ్వనిచే భయ గ్రస్తమై భ్రమర మగును. యిచ్చట గురుశిష్య ప్రయత్నములు కలవు. కాబట్టి గురువులు! అప్రయత్నులను ప్రయత్నవంతులను! భయగ్రస్తులను కాపాడు సామర్థ్యము కలవారు. కాన నోమహా జనులార మీరందరు గురువులనిన నన్యులుగా భావింపక, గురుత్వ మహిమను దెలిసి కొని, గురు బోధల నాలకించి, వారిచే నుపదేశింపఁ బడు మంత్రోపదేశాది మార్గముల తరింతురుగాత.

మడిగొండ బుచ్చయ్యలింగ శాస్త్రీగారు.

శ్రీ నాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాస పత్రిక.

సంపుటము. ౧ { రక్తాక్షి నామ సం॥ చైత్ర శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౨

శ్రీశివ భక్తాగ్ర గణ్యుఁడగు నందికేశ్వరుఁడు.

శ్రీశంకరా పరావ తారుఁడగు, నందీశ్వరుఁడు, శివునకు భక్తాగ్ర గణ్యతను బొంది, ప్రమథ గణములలో ముఖ్యుఁడై బ్రహ్మవిష్ణ్వాదులకుఁ బాశుపతమును బోధించి, శంకరునిచే బ్రహ్మాండ మండపము నందుఁ బట్టాభి షేకము గావింప బడి, నమస్కార విహీన మగు శివ స్మరణము వలన, బ్రహ్మ హత్యాది మహా పాపములు ఘటించు నని యెల్లరకు బోధించిన మహాను భావుఁడు. మఱియు నీశ్వరుని యొక్క చిత్త చలనమును గావింపఁ దలచిన మన్మథుని సామాన్య పురుషుని వలెఁ జూచి నాముందరగా పోవలదని మరలించెను. శివతత్త్వ వేత్త యగు కుమారస్వామి వారి కన్నను, మహా దేవునకు నందీశ్వరుఁ డనుగ్రహ పాత్రుఁ డయ్యెను. గర్వ ప్రధానుఁడగు రావణుని శపియించెను. అతి క్రూరులగు రాక్షసుల మధ్య వర్తి యగు గురు స్వరూపుఁడగు శుక్రుని పట్టుకొని పోయి, సాంబమూర్తి కర్పించెను. ఇట్టి దివ్య మంగళ విగ్రహుని కొని యాడ నెవరి తరము. ఇట్టి సద్గుణ పరంపరల కాల వాలమగు నంది కేశ్వరుని చరిత్ర, చతుర్విధ పురుషార్థములకు మూలాధార మైవి రాజిల్లు చున్నది.

ఈనందీశ్వరుఁడు శిలాద పుత్రుఁడు. శివానుగ్ర హముచే జనన మంది ౧౨ వ వత్సరమున మృత్యువును జయించి శివ సాన్నిధ్యమును పొందెను. ఇమ్మహా మహుని చిత్తము స్వాయత్త మని తలంచి పరమకారుణి కోత్తముఁడగు శంకరుఁడు మహదానందముచేఁ బార్వతి నిట్లుల నుడలించెను. "మానిని, మన నందికి బ్రహ్మాణ్డ మండపము నందు పట్టాభి షిక్తుని జేయ దలంచితి. నీమానసంబు దెలుపు" మన పార్వతీ దేవి, దేవ దేవునకు స్వామీ ! తమ యాజ్ఞాను సారముగా నీ నాపుత్త్రిల కన్నను నంది యందు నాకు దయగలదు. నంది యెవరి

యకుండు గానేరడు. కావున తక్షణ మంచే పట్టాభిషిక్తుని జేయుమనియె. గణపతి, వీరభద్ర, భైరవ కుమారుల కన్నను శ్రీజగదంబ భక్తిపరశుడగు నందీశ్వరుని యందే దయారసమును జూపినందున మనము తప్పక నందీశ్వర స్మరణ చేయవలయును. మొదలు వారికి భక్తులము గావలయును. ప్రపంచమునకు తలిదండ్రులైన పార్వతీ పరమేశ్వరుల వలన మెప్పు వడసిన నంది మన కందరికి వందనీయుడు. స్మరణీయుడు. దర్శనీయుడు. శివానుగ్రహమును పొందదలచిన వారు ముందుగా నందికి వందనము లర్పించ వలయును. జగదీశ్వరి యిష్టమును జగదీశ్వరుడు గ్రహించి, స్మరణ మాత్రమున బ్రహ్మాదులను రావించి విరించి విష్ణువుల నిరుప్రక్కల నియమించి, బ్రహ్మాండ మండపము నందు పట్టాభిషిక్తుం గావించె. ఆసన యంబున లక్ష్మీదేవి నంది నలంకరించె గిరిజతన మెడయందలి నవరత్నమయ హారంబును నంది మెడయందు కృపారస ముప్పతిల, జయజయ ధ్వానంబులు మ్రోగుచుండ, కంఠంబున వైచె. సప్త మరుత్తులు తమకూతుల నిచ్చి వివాహము గావించిరి.

బ్రహ్మవిష్ణ్వాదులు శిరస్సుయందు చేతులనిడుకొని, మాదేవ కోటికియోగపతివని నుతించిరి.

ఈసౌభాగ్యము, ఈఘనత ఈశివానుగ్రహము పురాణముల యందుగాని తదితర గ్రంథముల యందు గాని యితరులకెవరికిని విని కనియుండము.

మఱియు, ఉపమన్యు మహర్షి సాంబుని కొఱకు సాంబమూర్తిని గూర్చి తపంబు జేయుటకు హిమవత్తటంబున కరిగిన, సమయ మందును, శ్రీకృష్ణులవారికి శివమాహాత్మ్యస్వరూపంబువర్ణించు సమయము నందును, ప్రమథగణములన్ను ఆయుధములను వర్ణన జేయు సమయము నందును, శ్రీనందికేశ్వరుని (సాక్షాద పరశంకరః) యపరశంకరునిగా భారతము నందుంజెప్పి యున్నాడు. కాబట్టిఋష్యాదులచే స్తవనీయుడగువాడునందీశ్వరుడు దప్ప మరియొకనిశివజ్ఞాన సంపత్తి గల వాడని వచింప వీలగునా? ఏలయన్నగా(సర్వవిజ్ఞాన రత్నానాం ఆకరః కరుణాలయః) సర్వ విజ్ఞానములకు స్థానభూతుడు గావున అమ్మహామహుని దర్శనముచే శివస్తుతి సంభవించును. శివస్తుతి వలన శివభక్తిగలుగును. భక్తి వలన మోక్షము గలుగును. కాబట్టి యిన్నిటికి కారణ భూతుడు నందికేశ్వరుడని తెలియ వలయును.

మఱియు, శివలింగమును జూచి శివత్వమును బొందిన నందికేశ్వరుడు [illegible] ముఖుండుట లోకోపదేశమునకని యెరుంగ వలయును. లోకప

సంపత్త్ములగు వారు తమ కార్యములు నెర వేరనవని యుపేక్షించక పరకార్యములకు సాధకు లగుదురు. అట్టి పరోపకార పారీణులలో అగ్రస్థానము వహించిన వాడు నంది కేశ్వరుడు. శివలింగము నందు దృష్టి నిలిపిన వారు మహా ధన్యులు.

నంది కేశ్వరుఁడు ధర్మ స్వరూపుడు. వారియందు భక్తి గలవారికి వారు నాలుగు పాదములు ధర్మము నడిపించు దురు. అతడు వృషభస్వ రూపుఁడై పరమేశ్వరునకు వాహనమై యుండును. విలాసార్థముగా బ్రహ్మాండ ములను భరించిన సదాశివుని ధరించు నందీశ్వరుని కొనియాడ నెవరి తరము.

నందీశ్వరుఁడ సూయాది గుణంబుల తన నుధ్యానించు వారల చెంతజేరనీయడు. కట్టాభిషిక్తుడగు నందీశ్వరుఁడు సుందర రూపాదుల వదిలి వృషభస్వరూపుఁడై స్వామివారి సేవ యందుండుటచేవారి శమదమాది గుణంబులులోకంబునకు పదేశంబులని తలంచ వలయును.

నందీశ్వరుఁగు ప్రతాపము నందుత్తముఁడు. బ్రహ్మ విష్ణ్వాదుల కలవి గాని రాక్షస కోటిని బరి మార్చి నటుల మత్స్య పురాణము నందు గలదు. ఈచరిత్రను జదివిన నందీశ్వరుఁడు వీరులలో వీరాగ్రేసరుడని బోధ పడక మానదు.

నందీశ్వరుఁడు శివుఁడు తక్కువయను వారలను జూచి సహించకశిక్షించును. అష్టాదశ పురాణములను వ్రాసిన వేద వ్యాసుఁడొక పర్యాయము ఋషులకు బోధించుచు (ఏకఏవ హరిస్సాక్షా) దని విష్ణుమూర్తి గొప్ప వాఁడని బోధించెను. ఆఋషులందఱు కాశీ విశ్వనాధుని యెదుట చేతులెత్తి చెప్పుమనిరి. అటులనే చేతులెత్తి విష్ణుమూర్తి గొప్ప యని చెప్పెను. అంతట నందీశ్వరుఁడు కుపితుడై చూచినంత మాత్రమున భుజము లెత్తినవి యెత్తినటుల నిలచి పోయెను. అపుడు వ్యాసుఁడు క్షమాపణముగోరి శివుని స్తుతియించి స్వాధీన భుజములు గల వాఁడయ్యెను. కాబట్టి యెంత వానినైనను శివదూషణ యొనర్చిన శిక్షించకమానఁడు. వ్యాసుఁడు గ్రంధకర్త గాని నందీశ్వరుని వలె శివభక్తి యుక్తుఁడుగాఁడు.

సదాశివు డెచట నున్నను వెదకి దెచ్చి యిచ్చువాఁడు నంది కేశ్వరుఁడు. ఒకపర్యాయము గజాసుర్డుఁడు తపం బొనరించి శివునిగర్భ మందుంచు కొనియె. దేవతలు శివ దర్శనము లేదని పరి తపించిరి. అపుడు నందీశ్వరుఁడు గంగి రెద్దు వేషమును ధరించి శ్రీమహా విష్ణువును వెంబడింపఁ కొని ఆటలచే నానందింపఁజేసి నిమ్మళముగా సమీపించి గజాసురుని పొట్ట జీల్చి శివుని మూపున నెక్కి

కోసమె. ఇప్పటికి గంగి రెద్దుల నాడించు వారు వైష్ణవ సాంప్రదాయ కులు కాబట్టి గర్భ గతమగు జగ దీశ్వరుని వెలుపలకు దీసిన నందీశ్వర విష్ణు మూర్తులు మనకు వంద నీయులు. వారుమన కొనగించిన మేలుకై గంగి రెద్దుల వారిని గంగి రెద్దులను గౌర వించ వలయును. ఇప్పటికిని గంగి రెద్దుల వారు నాడించు నాట పాటలు మనో హరములుగా నుండును.

శివ భక్తులలో నందీశ్వరుఁడు ముఖ్య భక్తుఁడని పేరు వడ సెను. కైలాసము నందు సదా శివుఁడు బ్రహ్మాదులు, ప్రమథ గణంబులు, గొలువ నిండు సభ యందు శివభక్తు లెవరను ప్రశ్న జనించెను. నంది కేశ్వరుఁడు నేనే భక్తుఁడననియె. బ్రహ్మాదు లకు గోపము జనించెను. శివపూజాది ధ్యానము వలన సృష్టి సాల నాదులు సంపాదించిన బ్రహ్మ విష్ణ్వాదులము మేముండ, నీవెటుల శివ భక్తుఁడవని ధిక్క రించిరి. అంతట నందీశ్వరుఁడు సురలారా ! మీకు దెలియదు. మీరందఱు శివ భక్తులు, నేను శివ భక్తు లకు భక్తుఁడనని జెప్పెను. దేవత లందఱు వనత శిరస్కులై సిగ్గును పొందిరి. కాబట్టి భక్తు లెవరన శివ తత్వ మును దెలిసిన నందీశ్వరుఁడే పరమ భక్తుఁడు గాని, వేరొకరు గారని దృఢ మైనది.

నందీశ్వరుఁడు శివ తత్వ వేత్త బ్రహ్మాదుల సృష్టి యొంతయుఁ దెలిసి సమహాను భావుఁడు. కైలాసము నందు శివ సాన్నిధ్య మందుండు నందికి వంద నము సేయక బృందార కులతోడ చతుర్ముఖ బ్రహ్మ శివ సాన్నిధ్య మునకు బోయెను. నే సృష్టికర్తనను యహంకారము స్రష్టకు గలిగెను. సదా శివుఁడు బ్రహ్మ భావము నెఱింగి నంది సామాన్యుఁడు గాఁడు ఆనంది యొక్క యుచ్ఛ్వాస నిశ్వాసములు జూడు మనియెను. అంతట స్రష్ట నంది యొక్క యుచ్ఛ్వాసము వలనజనించి నశించు బ్రహ్మాండ ములను జూచి నిర్విణ్ణుఁడై నందికి వంద నము లర్పించెను. శివ తత్వము దెలిసిన నందీశ్వ రునకు సృష్టి యనునది గొప్పగా నేరదు. కాబట్టి సృష్టియందున నందీశ్వరునితో సమానులు లేరు.

శివ భక్తుల నైనను గర్వము జనించిన శిక్షించు శక్తి నందీశ్వ రునకు గలదు. స్వర్ణాలింగా రాధన పరుఁడగు రావణుఁడు దిగ్వి జయము గావించి కైలాసంబునకు పుష్పకముపైఁ జని యెను. నందీశుఁడు కైలాసంబునకు దూర ముగా నుండెను. నంది పైనుండి పోవు రావణుని పుష్ప కము కదలక పోయెను. అపుడు రావణుడు క్రిందనుండు నందిని జూచి నవ్వెను. అపుడు నంది కుపితుఁడై కోతుల వలన భంగపడుదు వని శపియించెను. మఱియు నందిని జూచి నవ్వి నందున శివ దర్శనము గాదయ్యె. ఈచరిత్ర వాల్మీకి రామాయణ మందు గలదు. కాబట్టిగర్వితులగు శివభక్తుల శిక్షించు స్వభావము నందికేశ్వ రునకే గలదనిపురాణము.

శ్రీ శైవప్రచారిణీ పత్రిక



మాసపత్రిక.

సంపుటము [illegible] | రక్తాక్షి నామ సంవత్సర వైశాఖ శుద్ధ పూర్ణిమ | సంచిక [illegible]

మహాశివ, ముఖలింగ, పాద మాహాత్మ్యములు

[illegible] !

[illegible]

శ్రీనసుతే కాశసితే, పాతచ్ఛేదిని మహాంతరాయా ఘోరాయుక్.
౭. ఖాట్కీకృతచర్మాణా, ఘోటీకృతనిగమ మానసుకర్మాణామ్
కోటీరదమృతసూతిః, పాటీకవిసంగభూతి మూర్తికీ.

ఆహల్యా సంక్రందన విలాసమున.

౧. మధుర మధు రస ధోరణీ, మహిత మహిత,
లఘున గము లగునళుల రా, గములగముల
మలయమలయానిలచలకీ, సలయసలయ,
రటన నటనలఁ జెలఁగె నా, రామసీమ.

శ్రీవేమనారాధ్య చరిత్రమున.

౨. ఘనతర చంద్రకాంతమణి, ఘట్టిత సౌధములన్ స్వనాయికా
ఘనఘనవేణికల్లని ని, కామ సురద్రుమ చరద్ద్విరేఫములల్
మునుకొని శాంధవస్ఫురణ, ముట్టినచో మధుపాళి యున్నవా
మిను లని మానునే తదను, మేళన ముదురు పీటినాయికల్.

సరస హృదయానురంజనము.

౩. నను విద్వజ్జన జాల లాలిత వచో, నైపుణ్య వష్టంభ గుం
భన ధారాళ కవిత్వలిత్వ కలనా, పారంపరీ పారగుల్
ఘనులై విజ్ఞకలా విచక్షణ మనో,నాళీకుఁ జేరంగ ర
మ్మని రావించి వచించె వందిత రస, వ్యాపార మేపారఁగన్.

శ్రీమద్దేవీ భాగవతమున.

౪. తలఁచె న్విష్ణుఁ డవక్ర విక్రమ కలా, ధౌరేయుఁడై తేయ దో
ర్బల విధ్వంసన కార్య నిర్వహణ మం, భత్రైపొధిమాచక్రముల్
బలయాంభోధర చంచలాశత సహస్రప్రౌఢ గాఢప్రభా
విలయాభానకర స్వదీధితి కృశాం, స్వచక్రము జక్రిమన్.

ఇట్టివి యనేకగ్రంథముల ననేకవిధములనీ ప్రకల్పించి వచోగుంభనలఁ బాడ కట్టుచున్నను.
అన్య తెలుఁగు కబ్బములలోఁ గూడ సర్వమధురము సర్వవిధములచేరస ప్రవాహాపరీవాహము
జనపదుల నోలలాడ్పక పోదు దానికి సహృదయుల హృదయములే ప్రమాణ మని విన్న
వించుచు నింతటి నీప్రస్తావనము విరమింపఁ జూచు చున్నాఁడను.

శా. ౧౮౪౬.	విజ్ఞప్తి.
రక్తాక్షి సం॥ చైత్ర	తాఁడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి.
బ ౧౦ సోమవారము.	చందవోలు విద్యా నగరము.

కామక్రోధాదులకు లోబడని మహానుభావుఁడు నందయ్య గారు. పార్వతీ రమణునకుఁ జిత్తవైకల్యమును గలిగించుటకు బయలు దేరిన మన్మథుఁడు బైటవెడలి కైలాసమున కరిగెను. ద్వారము నందు గల నందీశ్వరుఁడు కాముని జూచి నా ముందుగా వెళ్ళుఁజనను. కైలాసగిరి దిరిగి వెళ్లుము మని యెను. మాహాని కరమగు శంకరుని చిత్తము చలింపఁ జేసి నది గాని నంది గారికే వికారమును గలిగింపఁ జేసి నది గాదు. కాముని యొక్క ప్రభావము లోకనాథులకు జిక్కకు పరచినది గాని నందీశ్వరుని యేమియుం జాల దయ్యె. అరిషడ్వర్గము నందు ప్రథమ స్థానమలంకరించిన కామమును సృష్టికర్తయగు నీశ్వరుఁడు మన్నించిన మన్నించుగాక; గాని శివభక్తాగ్రేసరుఁడగు నందీశ్వరుఁడు మన్నించు వాఁడుగు, లోబడు వాఁడును గాఁడు. ప్రతాపౌదార్యాది గుణములు గల నాడు శివభక్తాగ్రగణ్యులు గాని తదితరులుగా నేరరు. నందీశ్వర వాక్యము వినుఁడు.

శ్లో. ఆకాశం ధారయే ద్దోర్భ్యాం పాతయేద్వా దివాకరం
సోపిమాం శక్నుయా న్నైవ చక్షుర్భ్యా మపీక్షితుం.

మత్స్య పురాణము నందు భుజములచే ఆకాశమును ధరించెదను. సూర్యుని పడ గొడుదును. ఆరాక్షసుఁడు నన్ను నేత్రములచేఁ జూచుట కైనను సమర్థుఁడు గాఁడు. అనుటచే నందికేశ్వర ప్రతాపము స్పష్టమగు చున్నది.

శివతుల్యుఁడగు నందీశ్వరుని గుణములు శివుని గుణముల వలె వర్ణనాతీతములు. అమ్మహా మహుని గుణములు, బ్రహ్మాదుల కలవి గావని దలంచవలయును. నందీశ్వరుని యవతారము భారతము నందు జూడుడు.

శ్లో. పురస్తా చ్చైవ దేవస్య నందిం పశ్యా మ్యవస్థితం
శూలం విష్టభ్య తిష్ఠంతం ద్వితీయమివశంకరం.

శ్రీకృష్ణుల వారికి నుపమన్యు మహర్షి శివావతారమును వర్ణించు సందర్భమున శివసన్నిహితుఁడగు నందీశ్వరుని మనంబునఁ దలంచి ఓకృష్ణా! దేవ దేవుఁడగు శంకరునియొక్క ముందట శూలమునుధరించియపరశంకరుని వలె యున్నట్టి నందిని జూచి నానని జెప్పెను. అట్టిశివ తుల్యుఁడగు మహాను భావుని వర్ణించ సమర్థు లెవరు ? ప్రత్యక్షముగాఁజూచిన నుపమన్యు ఋషి వాక్యములు వేద తుల్యములని దలంచ వలయును. ఏలయన ప్రమథ గణములలో శంకరుని వలె నందికేశ్వరుని జూచి యున్న నాఁడు మఱి యెవరినిశంకరాప రావ తారముగాఁ జెప్పి యుండలేను.

బ్రహ్మాదులచే మఱియుఋషులు దేవతలు ఈ మొదలగు వారిచే కొనియాడఁ దగిన నందీశ్వరుని మీద బుద్ధి గలనేను వారి చరిత్ర వ్రాయుట

స్పదము. ఐనను నాశక్తి కొలదియు వారి స్మరణ గావించి స్వల్ప ముగా శ్రీవారి చరిత్ర వ్రాసి కృతార్థుఁడ నయ్యెదను.

శాపముని జయించిన శంకర భక్తు డగుఁ నందీశ్వరుఁడు పార్వతీ పరమేశ్వరుల క్రీడా గృహమందలి ద్వారము నందు ద్వార పాలకుఁడై కుమార స్వామి జననమున కైలాసకు వచ్చు దేవతల క్రీడా గృహ సమీపమునకు రాకుండునటుల నిరాకరించెను. దేవతలు నిరాకరించినను రాక్షస బాధా పరితప్తులగు వాయ్వగ్నులు క్రీడా గృహ సమీపమును పొంది పార్వతీ దేవి వలన, దేవతలకు సంతానము లేక పోవును గాకయను శాపమును బొందిరి.

జగద్వ్యాపకులగు వాయ్వగ్నులు శాపదగ్ధులైరి గాని,నందీశ్వరున కేలాంటి నిరోధము లేదయ్యె. ఈ చరిత్రను బట్టి దేవతల కన్నను నందీశ్వరుఁడే లాంటి భక్తాగ్ర గణ్యుడో యాలోచించి నందీశ్వర భక్తుల మగుదము. నందీశ్వర భక్తి కుపరి నది శివభక్తియే జన్మ యందైనను కుసుదునను సమ్మానము లేదు. కాబట్టి మనకు భక్తాగ్ర గణ్యులే శరణ్యము.

ఈశ్వరు డున్నచోట భక్తు లుందు రేమో యాదిమనకు గోచరము గాదు. భక్తులున్నచోట శంకరుఁ డవశ్యముగా నుండును. ఇందుకు మనకు దృష్టాంతము చూచుడు. ఆసేతుహిమాచల పర్యంతము. దేవాల యమునైపై జూడగా నే నందీశ్వరుఁ డుండిన శంకరు డుండి తీరును.

గుడిలో ప్రవేశించగానే నందీశ్వరుఁడు గనపడిన పరమేశ్వరుఁ డుండితీరును. కాబట్టి మనము శంకరుని వెదకి కొన నవసరము లేదు. భక్తుని వెదకి కొన్న శంకరుని వెదక నవసరము లేదు. కాబట్టి నందీశ్వర స్మరణ, ధ్యానము - భక్తి - చరిత్ర యున్న చోట తప్పక శంకర సాక్షాత్కార ముండును. ఈవిషయమును భక్తులుదెలిసి కొనుట కగ్గాలు. అందుకొరకుఁ బురాణములయందు (నాభక్తాయ కదాచన) భక్తులు గాని వారల కీధర్మ యుపదేశింప కూడదని జెప్పి యున్నది - కాబట్టి మన పూర్వులు - ఈశ్వరుని - మహా భక్తుడగునందికెలిపియే శివాలయములను నిర్మించి యున్నవారు - మనపూర్వుల యాశయములు చులకనగా బోధ పడునవి గావు - (గీతావాక్యము) ఉపదేక్ష్యంతి తేజ్ఞానం పరిప్రశ్నేనసేవయా) మనకు తెలించు నట్టి విషయములను బోధించు వారు సామాన్యులు గారు - వారు నిర్నిమిత్తముగా సద్విష యముల బోధించరు -అర్జునా! పెద్దలగువారు ప్రశ్నల వలన సేవవలన జ్ఞాన మును బోధించెద రని చెప్పి యున్నాడు - కావున మన శివభక్తుల సేవజేసి రహస్యములం దెలిసికొనిన పిద [illegible] శైవ భక్తుల మగుదుము.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౧ { రక్తాక్షి నామ సం॥ జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ } సంచిక. ౫

శైవమతము.

మహాశయులారా!

ప్రపంచమున మతము లనేకములు గలవు. ఆయా మతముల కాయా కాలముల యందు మత సిద్ధాంత కర్తలగు మూల గ్రంథములఁ బ్రకటించియు, మత రహస్యముల వెల్లడించియు, మతోపన్యాసము లిచ్చియు, మున్నగు విధముల మతోపకారకులయి గురుపీఠముల నధిష్ఠించు చుండురు. శృంగేరీ విరూపాక్షాది పీఠములీ విషయము నేవ్యక్త పఱచు చున్నవి.

మఱియుఁబూర్వమున నొకప్పుడు మహా వైభవము నందులఁదూఁగిన ఉద్భట పండితారాధ్యాది పీఠములు సయితమీవిషయమునే దృఢ పఱచు చున్నవి.

మతమన నేమి ?

ఇష్టమని యర్థము. ఐహికాముష్మికము లందు సాధు సమ్మత ధర్మముల ననుష్ఠించు భావమే మతమని కొందఱి యాశయము. పలువురు గూడి కార్యనిర్ణయముఁజేసికొని యారీతిగ నాచరించుటయే మతమని మఱి కొందఱు. గాని,నాయాశయము మాత్రము కేవల మదిగాదు. లోకమున మనము చెప్పిన వాక్యమువిని వానిని గూర్చి, యది, వాని మతమని పలుకు చుంటిమి. ఈ యాశయమునే "జిహ్వా కొకరుచి పుఱ్ఱె కొకబుద్ధి" యనులోకోక్తి సహృదయ హృదయంబులకుఁ జాటుచున్నది. బ్రహ్మజ్ఞాన తేజస్సంపన్నుఁడగు నొక్కొక్క మహాత్ముని[illegible]త్సంకల్పమునకే మతమని చెప్పఁ దగియున్నది. ఆమహాత్ముఁడు

చిన యాశయమును బయలు పఱచి తన్మార్గాను సారులనుగ సర్వజనులననిపిం చుటకుఁ బ్రయత్నము సేయు చుండును.

శ్రీమజ్జ గద్గురుఁడును శైవసిద్ధాంత వ్యాపకుండు నగు నీల కంఠా చార్యుల వారు దమమతము నిట్లే వ్యాపింపఁ జేసిరి. మఱియు, A D 7 వ శతా బ్దమున శంకరా చార్యులు నద్వైత మతము నిటులే వ్యాపింపఁ జేసెను. శంక రాచార్య భాష్యమునకు మూలము గౌడపాదుని కారిక. ఈగౌడపాదుఁడు సాం ఖ్య మతస్థుఁడు. సాంఖ్య మతస్థుఁడగు గౌడపాదుని సిద్ధాంతములనే శంకరుఁడువి శద పఱచెను. రామానుజ బుద్ధవి వేకానందులీ మార్గమునే త్రొక్కిరి. సహగ మన నిరోధమునకయి స్వదేశ విదేశములం దనంతములగు కడగండ్లం బడిన రా మమోహనుఁడే కేశ్వరోపాసకుఁడై బ్రహ్మ సమాజ మును స్థాపించెను. ఇవి యవియననేల? సర్వ మతములు తత్తన్మ తాధికారుల యభి ప్రాయములతోనిం డి యున్నవి. గాన యొక్క మహాత్ముని యభి ప్రాయమే మత మని నాతలంపు.

మతావశ్యకము.

ప్రతి మానవునికి మత మావశ్యకము. మతా చారముల నతిక్ర మించువా డు సాధారణముగ నుభయ భ్రష్టుఁడగు చున్నాఁడు. మతా తిక్రమణము మా నవంతునికి శ్రేయస్కరము కాదు.

పూర్వ కాలమున నట్టి వానిని మతము నుండి బహిష్క రించు వారు. ప్రస్తు తమీపూర్వా చారము తక్కువజాతులలో సంపూర్తిగ గాన్పించు చున్నది. మ తమైక మత్యమును సమ కూర్చును. స్వమతస్థులకుఁ గామ ధేనువు. ఒక్కఁడు చే యఁ జాలని కార్య మును సంఘము వలన నెర వేర్చి కొన వచ్చును. ప్రత్యే క సాంఘిక సభలు స్వసాంఘికాభి వృద్ధికి మూలములు. మధ్వాని యోగి వైష్ణ వా ది సభలిందుకు దార్కాణములు. మనము తీర్మాన ములఁ జేయ వచ్చును. సభ లఁజరుప వచ్చును. ఉపన్యాసము లీయ వచ్చును. ఆతీర్మానముల వెంట నేయా చరణములోఁ బెట్టుట మాత్రము దుర్లభము.

శైవ మతము.

సర్వ మతములలోఁ శైవ మత ముత్కృష్ట మైనది. శైవ సిద్ధాంతము లతిప్రా [illegible]ములు. శైవులకు భుక్తి ముక్తులు కరతలామలకములు. ప్రమాణములు నిగ [illegible]ఎనిమిది వేల యేండ్లకుఁ బూర్వము ఈ జప్తు దేశమున శివారాధ

కాబట్టి నందీశ్వరుఁడు చూపు వలన శివత్వము పొందిన వాఁడు- చూపు నందు సర్వము గలదు- మోక్షమునకు చూపు ప్రధానమని భగవద్గీత- భాగవతము- పురాణము లన్నియుఁ జెప్పు చున్నవి- శైవ శాస్త్రము లన్నియుఁ జూపు నందు ముక్తి గలదని చెప్పు చున్నవి-

ఏ గ్రంథము లెట్లు వ్రాసినను మన యనుభవ మందు దేవాలయములో శివునకు నెదురుగా నుండు నందీశ్వరుఁడు చూపు నట్టి దృష్టి యోగము సర్వజనాదరణీయమే గాక సర్వ జనాచరణీయము- నందీశ్వరుని వలె మనకు లింగము నందు దృష్టి నిలిపిన శివసన్నిధానము నందుండ గలము- విషమ దృష్టిగల రుద్రుని యెదుట సమ దృష్టిగల నందీశ్వరుఁ డుండుట యసమంజస మైనను సమ దృష్టిగల మహానుభావు లెచట యున్నను ధన్యు లగుదురు- కాబట్టి సదాశివుఁడు నంది వలె దృష్టి సమ భావము గల వారలఁ దరింప జేయును- తత్వమును దెలిసిన వారిలో నందికేశ్వరుఁ డగ్రగణ్యుఁడు- (శివస్య తత్వం శివ ఏవ వేత్తి నందీచ విష్ణుర్నగ జాకుమారః) శివ తత్వము శివునికే తెలియును. మఱియు నంది- విష్ణు- పార్వతి- కుమార స్వామి- వీరలు శివ తత్వ వేత్తలు. వీరిలో నందికేశ్వరుని ముఖ్యునిగా భావించ వలయును- నందికేశ్వరావతార మగు బసవేశ్వర చరిత్రను ముందు వ్రాయఁబడును-గ్రంథవిస్తరభీతిచే. విశేషములు వ్రాయఁ బడ లేదు.

ఇట్లు.

ముడిగొండ బుచ్చయ్య లింగశాస్త్రి.

సర్వమధుర ప్రశంస.

చ. లలి నునుఁబూప్రదేనియ కొ, లంకు కెలంకుల మేలి చల్వదు
వ్వలువ చెఱఁగుఁ గేలఁగొని, పయ్యరకై మొగిసాగు కైతయు
గ్మలిమన ముద్దుపాపయ జ, గాజిగి యల్లికకాని కప్రపుం
బలుకులు వీనుదోయి నెగు, బాటుగొనన్ .మరలెం గదా తమిన్. ౧

సీ. తీరుగా సీసప, ద్దెమ్ము సాగించుచో, శ్రీనాథ కవిరాజు సిరులుగురియు
జిలుగుపూఁ బొదలమచ్చికలనల్లించుచో, నలసాని పెద్దనయనువు నెనయు
ఎడఁద లోతులనెల్ల, యెడలను ఖాఱుచో, జక్కఁగాఁ దిక్కనచక్కిఁ జొక్కు
క్రొందేనెయూటఁపల్కులఁ వాకదోఁగుచో, ముకుతిమ్మనార్యుని ముద్దు నెఱపు

గీ. అరరె యభినవకాళిదాసాంకితుని మ, హాకవిని ముద్దుపాపయ ప్రాజ్ఞవరుని
మధుర మాధవవేళల మరఁగినట్టి, ప్రౌఢకవితాలతాంగి ధీ, ప్రౌఢి [illegible]

ప్రకటనపత్రిక.

మీావర్తకవ్యాపారాదులను ప్రకటన పత్రికయందు ప్రకటించుకొనుడు. ఈ పత్రిక తెనుగులో ఇంగ్లీషులో ప్రచురింపఁ బడుమాస పత్రిక. వర్తకవ్యాపారాదులకు సంబధించి యుండు సర్వవిషయములు యిదిచదివినవారికి తెలియగలవు. ఇండియా, బర్మా, సిలోన్ దేశములలో దిట్టమైన ప్రచారముగలదు. దీనిలోవారివారి వర్తకవ్యాపారాదులను ప్రకటించుకొను వారికి దప్పక లాభము కలుగును. ప్రకటన ధరలు కావలసిన వారు యీాక్రింది చిరునామాకువ్రాసినఁ బడయగలరు. దీనికిచందాసంవత్సరమునకు రు 3 - 0 - 0 మూడురూపాయలుమాత్రమే

ప్రకటన పత్రికాకార్యస్థానము. గుంటూరు.

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపఁబడుచున్న చక్కని తెలుఁగు వార్తాపత్రిక. నల్లగొండనుండి ప్రతి గురువారము వెలువడును. విదేశ - స్వదేశ - నిజాము దేశవృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయవ్యావహారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధకవ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్తచట్టములు, అంగడిధరలు, సాహిత్యసంబాధమైనవ్యాసములు, పద్యములు, జాతీయగీతము లిందు ప్రకటింపఁ బడుచున్నవి. సంవత్సరము చందా 4 - 8 - 0 విడిపత్రిక 0 - 2 - 0 స్థానికులకు 4 - 0 - 0 మాత్రమే బ్రిటీషు యిలాకావారుముందుగామనిఆర్డర్ పంపవలెను.

పత్రికా కార్యస్థానము. నల్లగొండ (నిజాం)

సర్వమధురము.

[అచ్చ తెలుఁగు కావ్యము.]

శ్రీరాజావాసిరెడ్డి, వెంకటాద్రి ప్రభువర్యునినాస్థానవిద్వత్కవీంద్రులగు ములుగుపాపయారాధ్య ప్రణీతము. రసభరితము, వెల ౧-౦-౦ పోష్టుఖర్చువేఱు.

దొరకు స్థలములు:

వలయువారు, ...స్త్రప్రచారిణీ పత్రికా ...స్థానము. వరంగల్.

ములుగు వీరభద్రశాస్త్రి. ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు శ్రీకృష్ణా హైస్కూల్. జగ్గయ్యపేట.

శ్రీశివాయ గురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౧ | రక్తాక్షి నామ సం॥ ఆషాఢ శుద్ధ పూర్ణిమ. | సంచిక. ౧౦

శుభవార్త.

ఈనెల (జులై) 2-3- తేదీలలో శైవమహా సభాధ్యక్షులు, దేవిడీ సంస్థానాధీశులు- ఇజ్జతాసార్ ఇత్యాది బిరుదాంకితులు నగు శ్రీ. శ్రీ. శ్రీరాజా కందుకూరి బాలసూర్య ప్రసాదరావు జమీందారు గారు మాపురమునకు విచ్చేసి, మ. రా. కొమరవెల్లి కాశయ్యగారి తోటయందు "చిన్మయదీక్షా- శివపూజా-విధానములఁగూర్చి చక్కని రెండు పన్యాసము లొసఁగి, మాపత్రికకు రాజపోషకుల గానుండుట యగాక, యితర విధముల సహాయమును జేయుదు మని సెలవిచ్చి నారను శుభవార్తను మాపత్రికా పాఠకులకు విన్నవించు చున్నారము-

పత్రికాధిపతి

ఒక సభాధ్యక్షుని యాగమనము.

మధ్యాహ్నము సమీపించెను. ప్రభాకరుఁడు తన ప్రచండ కిరణ సందోహమున గగన మధ్యము నందుఁ బ్రకాశింపఁ దొడఁగెను. నాటియాతప తీక్ష్ణత, చైత్ర వైశాఖ మాసముల స్మృతికిఁ దెచ్చు చుండెను. "జ్యేష్ఠ మాస మంతయు గడచినదే! నేఁడ మావాస్యగదా! ఇంకను నెండవేఁడిమి తగ్గక పోవుటకుఁ గాల మహిమయే కారణమని" నామిత్రుఁ డొకఁడు పలుకనారంభించెను. ఆనాఁడు వరంగల్లు నగరమున, రైలునకుఁ బోవు రాజ వీధియం దచ్చట నారాధ్యులును- వర్తకులును- గుంపులు గుంపు లుగాఁ గూడి యుండిరి. ఆనాఁడేదైన సమారాధనయో, లేక, నిజాం రాష్ట్రమునందలి యున్న తోద్యోగులలో నెవరైన వచ్చునరేమో! యని యెంచి నామిత్రు నొకని యడుగ, నాతఁడ" దది యేదియుఁ గాదనియు, శైవ మహా సభా ధ్యక్షులగు దేవిడీ సంస్థానా ధీశులు వచ్చుచు రనియు వచించెను. అంత నేను" ఓహో! శ్రీరాజా కందుకూరి బాల సూర్య
దరావు జమీందారు గారా యని యంటిని " అవును" నియ

మాయ, వెంటనే నేనాతనితోఁ గలిసి రైలు స్టేషను కేగితిని. అప్పుడే "ఫస్టు బెల్"ఆయెను. అంత నేను తత్తర పాటుతో ప్లాటు ఫారముటికెట్టుకై పెనుగు లాడితిని; గాని, బెజవాడకు నేగురైలు వచ్చుటచే, నాయాత్రికుల త్రొక్కిడితో టికెట్టు దొరకినది గాదు. అనంతర మొక మిత్రుని ద్వారా టికెట్టు దెప్పిచ్చు కొని, వెనుకకుఁ దిరిగి చూచు నప్పటికి, మోటారు కారులతో, జట్కాలతో, బగ్గీలతో, బండ్లతో, వెనుక నేజూచిన భక్త మాహేశ్వర బృంద మంతయు వచ్చి, యది వరకే తమ మిత్రులచేఁ దెప్పించు కొనిన టికెట్లతో ప్లాటు ఫారము నలంకరించి యుండిరి. అందులోఁ గొందఱు రాని వారిని గూర్చి విచారించు చుండిరి. కొందఱు పాదరక్షలు లేక పోవుటచే పదములు కాలుచుండ, నా చెట్టు క్రిదను, నీరేకు క్రిందను, ఆగొడుగు క్రిందను, ఈగొడుగు క్రిందను దల దాచు కొనుచుండిరి. కొందఱపుడే భోజనము చేయుటచేఁ గాఁబోలు! నిద్రావుచు, కూర్చొనుచు, లేచుచు, "భుక్తాయాస"ము ననుభవించు చుండిరి. ఇంతలో "అదిగో! రైలు- రైలు- జమీందారుగారెచ్చటనుండిరో, వెతకండి వెతకండి" అని కొందఱిటు నిటు పరువు లెత్త సాగిరి. సికింద్రాబాదునకు నేగురైలు కూడ "స్టేషన్"కు నపుడే వచ్చిచేరెను. కొందఱు "ఫర్డుక్లాస్" బండ్లలో వెదకు చుండ, నా మిత్రుఁడు " వీరికేమి! యదిపిచ్చా!" రాజాగారు మొదటి తరగతిలో గాని, రెండవ తరగతి బండిలో, గాని యుండుదురు గాని, మూడవ తరగతి బండిలో నుండుదురా?యని పకపకనవ్వుచునాతోఁగూడ వెదక నారంభించెను. ఇంతలో "ఏమండోయ్, రండి. రండి.రాజా గారిచ్చటనే యున్నారను" యొక ధ్వనివినఁబడెను. నేను వెనుక దిరిగి చూచు నప్పటికి, జమీందారు గారొక "ఫస్టు క్లాసు" బండినుండి క్రిందికిఁ దిగు చుండిరి. ఆతఁడా జానుబాహు విగ్రహుఁడై చూపరుల కమందానందము గలిగించు చుండెను. ఆతని వదన కమలము వీక్షించిన ప్రతి మానవునకును, నిష్పక్ష పాతిత్వము- దయార్ద్ర హృదయత్వము - మొదలగు కొన్నిసుగుణము లాతని యందున్నటుల దోచు చుండెను. అంత నది వరకే సిద్ధ పరచిన బ్యాండు వాయిద్యముతో రాజాగారిని మోటారు మీద నెక్కించు కొని భక్త మాహేశ్వరులు తమతమ శకటముల నధిష్ఠించి మహా వైభవమున శంకరారాధ్యులవారి సత్రము యొద్దనున్న నాకారపు వారి బంగ్లాయొద్ద దింపిరి. శ్రీవారి విడిదిగా నేర్పరచిన నాబంగ్లా మీదకి భక్త మాహేశ్వరు లందఱు రాగా, శ్రీవారు "నేనీ శైవ మతోద్ధరణమునకై దిగుటకు శ్రీశంకరారాధ్యుల వారే కారణము, నాదేవిడీ సంస్థానమున జరిగిన శైవసభ కధ్యక్షులు గావచ్చినప్పుడు వారు, నన్నే కాంతముగా గూర్చుండ బెట్టికొని, "నాయనా!

నాపని యయినది. ఈశైవ సభా నిర్వహణమేమి? శైవ మతోద్ధరణ మే మి? యంతయు నీతలపై యున్నది. "నీట ముంచినను పాలముంచినను నీదే భార మని" వచించి రనియు, నేనపుడు తూష్ణీం భావము వహించి యుంటి నని యున్న ది. మొదలు శంకరారాధ్యుల వారే నాయంత రంగమునఁ బ్రవేశించి శైవమతవి షయక కార్యములకుఁ బ్రోత్సాహించు చున్నటుల నాకు దోచు చున్నదనియు, వచించి సాయంకాలమున సభయందు పన్యసించుదుమనిరి. అప్పటికి నొంటిగం ట యగుటచే, శైవప్రచారిణీపత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ కొడిమేల రాజలిం గారాధ్యులవారి యాహ్వానముపై శ్రీవారు వారి గృహమునకు శివపూజఁ జేయుట కై చనిరి. నేనును నామిత్రునితో, నీరెండు రోజులు నేమి విషయము జరుగునో చూతమని, యచ్చటనే పీటవేసి కొని కూర్చుంటిని.

తరువాత శ్రీవారుతమ శివపూజఁ జేసికొని, తిరిగి తమ బసలో బ్రవేశించి రి. నిద్రించుదురేమో, యనియనుకొంటిని గాని,నాతలంపుగ గనకు సుమమయ్యె ను. వారచటి భక్త మాహేశ్వరులతో " నీలకంఠ భాష్యము దొరకినదియు, అ ద్రిక్రియాసార భాష్యమున కను గుణముగా నున్నదనియు, దాక్షిణాత్యులు శై వగ్రంథంబుల నీయక గప్తపెట్టి రనియు, నుడివి తమశైవగ్రంథ కార్యాలయము న జరుగు చున్న పనిని, గూర్చియు, మైసూరు ప్రాంతము నుండి తాను తెచ్చిన గ్రంథపట్టి కను గూర్చియు వచించిరి.

అంత సభా కాలము సమీపింప శ్రీవారు బయలు దేరి, కొమరవెల్లి కా శయ్య గారి తోటయందంతకు ముందే యుపన్యాస శ్రవణము నకై వచ్చి యుం డిన సభికుల చెంత నుపన్యసింపలేవగా నేబ్ర. ముదిగొండ రామలింగం గారు వారి నిపుష్ప మాలికాలంకృతులుగ జేయ,వారు"చిన్మయ దీక్షయనగా నేమి? అది యెందు కొఱకు ధరింపఁబడు చున్నది? దానివిధాన మేమి? అను విషయ మును గూర్చి మధురముగ నుపన్యసించిరి. ఆనాడమావాస్య యగుటచే గాబో లు చాల మంది వచ్చి యుండిరి. అనంతరము బ్ర. శ్రీ. విద్వాన్. ముదిగొండ, వీ రేశలింగ శాస్త్రిగారు, శ్రీవారినిగూర్చి క్లుప్తముగా వచించి శైవసంఘము తరఫు న కృతజ్ఞతా పూర్వక నమస్కృతు లొనర్ప శ్రీవారు లేచి, నేనిట్టి స్తోత్రము ల కు పాత్రుఁడ గానను చు, సభను ముగింపు చేసి బసకు జనిరి.

ఆనాడు రాత్రి ౧౨ గంటల వరకు మత విషయమునే మాట లాడు చుండి రి. నేనంత గృహమునకు జనుచుండ నిరువురు రైలుదిగి వచ్చుచుండిరి. అంత నా ప్రక్కనున్న మిత్రుఁ డొకడు " ఓహో! బుచ్చయ్య లింగశాస్త్రిగా

కహో! రాజయ్యా బావ గారా? యని యనెను. నేనింత రాత్రివేళ వచ్చుటకుగా రణమేమా? యనితలంచు చుండ "వారు" మేము హైదరాబాదు నుండి వచ్చుచుంటి మనియు, రాజాగారు వచ్చినారు గాన గావలసె నటుల టెలిగ్రాము వచ్చినదనియు వచించి వారి బసకు జనిరి. నేమనాగృహము నకు వెళ్లి శయనించితిని.

మరునాడు, నేనులేచి, నానిత్య కృత్యముల దీర్చికొని నామిత్రునితో గలిసి వచ్చు నప్పటికి "రాజా గారొక నాటకము నారాత్ర్య పుంగవుల ముందఱ చదువు చుండిరి. అది యేదోనాటక మని యను కొంటిని గాని, యదియట్లుగాక, శివపూజా విషయక మగు నొక చక్కని నాటకమై యుండెను. వారది యంతయు వినిపించి శ్రీశంకరారాధ్యులవారి సత్రమున బ॥ శ్రీ॥ శివపురపు వీరయారాధ్యుల వారి యాహ్వానముమీద శివపూజకై చనిరి. నేనాసత్రమునకు మిత్రునితోనేగి యొక చిరిచాపమీద గూర్చుంటిని. నిద్రచాలమిచె నానెచ్చెలి యందే శయనించెను. అనంతరము మాహేశ్వరు లందఱు చెవులు గ్రింగురు మను నటుల నొక్కసారిగంటలుశంఖములుమ్రోగించిరి. అధ్వనికినులికిపడినామిత్రుండు లేచువరకు"శాస్త్రిగారూ! శాస్త్రిగారూ!"యనియొకరుపిలుచుచుండిరి. ఆతడు"అయ్యో! ఇదేమిగ్రహచారము నేనుచతుర్వేద పారంగతుడనే? నాపేర వధానియై యుండ నిట్లు పిల్చుటకేమి? యనియడుగ నేనాతనితో నిన్ను గాదనియు, జమీందారు గారితోనొకశాస్త్రిగారు వచ్చి నారనియు వారిని పిల్చు చున్నారనియునే చెప్పి వప్పించు చుండుటచే లేచి నామిత్రునితో నచ్చట భుజించితిని.

అనంతర మందరము బుగ్గా మీదం జేరితిమి. బ్ర॥శ్రీ॥ శివపురపు వీరయ్యగారు, ముద్రితాముద్రిత శైవగ్రంథంబుల నొక్కొక్క ప్రతి చొప్పున శైవ గ్రంథ కార్యాలయమునకు నిచ్చుటయగాక సోమనాథ భాష్యముల నూటిని తూర్పుదేశమున బంచిపెట్టమని రాజాగారికి నొసంగిరి.

జమీందారు గారు శైవ సంఘ మునకై కమత్య మవసరమని, దానికి కొన్ని గాథలచెప్పుచుశైవమహాసభా విషయమైనుచ్చటించిరి. ఇంతలోనెచ్చటికోవెళ్లిననామిత్రుడు "గబాగబా" పరుగెత్తుకొనివచ్చినాచెవికొరక మొదలిడెను.ఏమీ! యింత రహస్యము. భయమేమి? వచింపుమన, నాతండు"జమీందారు గారుశైవప్రచారిణికి రాజపోషకులు గనుండుమనిరని యా పత్రికా సంపాదకుడు నాతోం జెప్పెనని వచించెను. దీనికింతరహస్య మేమి? అట్టి వారు దీనినుద్ధరించక పోతె మరెవరని నేనను చుండగానే, నలుదెసల గారు చీకటులు గ్రమ్మనారంభించెను. అంత నామిత్రుడదరి పడునటుల నొక పెద్ద యురుముతో, ఝంఝామారుతముతో వర్ష మారంభించి యొకగంటకు వెలసి పోయెను.

చివర గి వపేజీమాడుము.

న మొందెను. గ్రీకులు లింగార్చనాపర తంత్రులు. గ్రీకులే హిందూ దేశమున లింగార్చనమును బ్రతిష్ఠించిరని కొందఱి సిద్ధాంతము. ఇది వట్టి బూటకము. సర్వ మతాలయమగు భరత ఖండము నుండియే వారభ్యసించిరనుటకుఁ గొన్ని శాసనములు గలవు. జ్యోతిశ్శాస్త్ర మొక్కటి దక్కఁ దక్కిన శాస్త్రములు గాని, కళలుగాని, యాచారములు గాని పరదేశీయు లీ దేశము నుండియే సభ్యసించిరనుటకుఁ జరిత్రములు. దృష్టాంతములు.

శైవమత మతి ప్రాచీనము.

శ్లో. బ్రహ్మాదయోపి దేవాశ్చ మునయో గౌతమాదయః
ధారయంతి సదాలింగ ముత్తమాంగేషు సర్వదా. — లింగ.
ముఖేమంత్రం హృదిధ్యానం మస్తకే లింగధారణం
శిఖాసూత్రం తథాభస్మ హ్యేత ద్బ్రాహ్మణ లక్షణం.

ఇత్యాది శ్లోకములు వేద కాలము నుండియు శైవ మతము గలదని ఋజువు చేయుచున్నవి. రామానుజుఁడు నీలకంఠ భాష్యము యొక్క పంక్తులే తలలు మార్చి వ్రాసెనట! ఉభయ భాష్య విశారదులకుఁగాని, యీవిషయము బోధపడను. ఇంతయేల? రామానుజులు వైష్ణవ మతమును సిద్ధాంతీకరించి వ్యాపింపఁ జేయుచున్నను, నాతని పినతల్లి లింగమును దీసివేయక యుండ, నాతఁడు కాళ్లు వ్రేళ్లఁబట్టుకొనుచుండఁగను బలవంతముగ దీసివైచెనను ప్రవాదము దక్షిణదేశమున నొకటి గలదు. అందుచే పూర్వమున సర్వమతస్థులు లింగధారులను విషయము సత్యముగగాన్పించుచున్నది. విష్ణ్వాలయములకంటె శివాలయములు ప్రాచీనములగుటకు బ్రబలాధారములు గలవు. రామానుజుల యనంతరము వైష్ణవ మత వ్యాపనకై పాటలు పద్యములు నాటకములు మున్నగునవి వ్రాయఁబడినవి. బంగాళీ భాషయందు "చరిత్రలు" యను నాటకము శ్రీకృష్ణుని ప్రాముఖ్యమునే బోధించుచున్నది. ప్రప్రథమమున మతవ్యాపనకయి క్రైస్తవులు గూడ నాటకముల రచించిరని మేక్డొనెల్డు యను పాశ్చాత్య విపశ్చిద్వరేణ్యుఁడు పల్కుచున్నాఁడు. కాబట్ట మొదట విశేష వ్యాప్తి గలదగుట చేతనే మతస్థులు విముఖులయి యున్నను శుక్లపక్షపు తారల వలె నచ్చటచ్చట మత విషయములు గన్పట్టుచున్నవి.

శైవ మతాభి వృద్ధి.

శైవ మతాభి వృద్ధికిఁ గాని, శైవమత మునకుఁగాని, శైవమత గ్రంథ...

పాండిత్యము రంధములకు కవిరాజ్ఞి కాయముగకుం గాని, కాశ్మీరము కన్నతల్లి. ఆర్యమాతృగుప్తాది మహా పండితులు, శైవ మతాభిమానులగుటయ గాక శైవమతావలంబకులై శైవ గ్రంథంబుల రచించి శైవ మతమునకు వన్నె దెచ్చిరి. సచ్చిదానంద స్వరూపమగు పరమేశ్వర తత్త్వమును నిరూపించి, సంసార బంధము దెగఁగోసి కైవల్య మార్గాధిరోహణమునకు నిశ్రేణి యయిన శివసూత్ర సముదాయమును రచించినవసుగుప్తుడు శైవ మతస్థులలో నొక్కఁడని వక్కాణించిన, ఏశైవుని హృదయ మానంద సాగరమున దేలాయితము గాదు. ఇప్పటికిని శైవ గ్రంథము లధికముగ గానవలయు ననిన కాశ్మీరమున దొరకఁ గలవని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఇంతయేల కాశ్మీరము శైవమున కాటపట్టు. శైవమతాభిమానులకు నికపట్టు. శైవ గ్రంథంబులకు కొంగు బంగారము. మఱియు దక్షిణ దేశమందును, నాంధ్ర రాష్ట్రమందును శైవ గ్రంథములనంతములు గలవు. శైవ మతాభిమానులనేకులు గలరు. పూర్వము మన రేవణసిద్ధాది ద్వాదశాచార్యులీ శైవ మతమును వ్యాపింపఁ జేసిరి. పిమ్మట భాష్య రాజము రచించి మతముద్ధరించిన మహానుభావుఁడు, నీలకంఠాచార్యుల వారు. శైవభక్తాగ్రగణ్యుఁడగు నప్పయ దీక్షితుల వంతములగు శైవ గ్రంథంబుల రచించుటయగాక, శ్రీకంఠ భాష్యమునకు శివార్కమణి దీపికయను వ్యాఖ్యానమును రచించితనకుం గలయనన్య సాధారణమగు శైవపక్షపాతిత్వమును వెల్లడిఁ జేసెను. హరదత్తాచార్యులు చతుర్వేద తాత్పర్య గ్రంథముల రచించి శైవ మతమునకుపవన్నె దెచ్చెను. లింగధారణ చంద్రికాది మత గ్రంథకర్తలగు చాగంటి నందికేశ్వర శాస్త్రి గారును, లింగధారణ దీపిక మున్నగు మతగ్రంథంబుల రచించిన భవానీ శంకరారాధ్యులును_ చిన్మయదీక్ష- ఆహ్నికాంత్యేష్ట్యాది గ్రంథకర్తలగు వీరభద్రారాధ్యులు మున్నగు విబుధులీమతలతను బెంచి తమ జన్మలను సఫలములు గంజేసికొనిరి.

మతాభివృద్ధికి రాజావలంబనమే ముఖ్య కారణము.

మతాభివృద్ధికి రాజావలంబనము మూలకారణము. ఏమతమయినను రాజాశ్రయము లేనిది యభివృద్ధి గాంచ నేరదు. రాజాశ్రయరహితమైన మతము, చంద్రరహితమైన రాత్రివంటిది. గౌతమ బుద్ధుఁడు బింబిసారాది రాజసత్తముల స్వాధీనము [illegible]రాజ శాసనముచే యించితన మతమును వ్యాపింపఁ జేసెను. శంకరుఁడు

సుధన్వుఁడను రాజు శాసనమున బౌద్ధులను నిర్మూలముఁ జేయించి యద్వైత మతమును వ్యాప్తి నొందించెను. రామానుజుఁడు రాజుల సాధించి వారికి వైష్ణవ మిచ్చి తన గురుత్వమునఁ బెక్కండ్ర స్వాధీనముఁ జేసికొనెను. క్రైస్తవ మతము తొలుదొల్త రాజ దండనము వలన నే వ్యాపించెను. మహమ్మదీయులు తమమతమును ఖడ్గహస్తులయి వ్యాపింపఁ జేసిరి. ఆక్లైచోళుఁడు మన్నగురాజ చంద్రులీ శైవమతమును నభివృద్ధి లోనికిఁ దెచ్చిరి. ఆయా కాలముల యందు శైవమతము తోడిమతములకుఁ గన్నెత్తి యగు రీతి ప్రకాశించిన దనుటలో వింత లేదు. ఈ మతమును బహువిధముల నాదరించి పోషించిన మతప్రభువులలో నాంధ్ర భోజుఁడని పేరెన్నికగన్న రాజరాజ నరేంద్రుఁడొక్కఁడని నుడివిన నేమానవుని శరీరము పులకాంకితము గాదు? చోళచాళుక్య వంశముల కనల్పమగు యశోవైభవ మొనగూర్చి కాంచీపుర వేంగిదేశముల రెంటిపై ప్రభుత్వము వహించిన రాజనరేంద్ర తనూజుఁడగు శ్రీకులోత్తుంగ చోళుఁడు శైవమతస్థుఁడై శైవమతమును బోషించెనని విన్న, నేశైవుఁడ ముబ్బానంద కందళిత హృదయారవిందుఁడు గాఁడు? శైవమత కుమారీమణి తన యొక్క నెల్లెప్రాయపు సమున్నత శాలికల కింతెఁ బూర్వము మహాదశ ననుభవించెననుటలో నతిశయోక్తి లేదు.

* శివోత్కృష్టత *

విద్యలలో వేద ముత్కృష్ట మయినది. "ఋగ్యజుస్సామ వేదానాం శత రుద్రీయ ముత్తమ" మని వేద త్రయము నందు శతరుద్రీయ సహిత మైన యజుర్వేదము నాయకమణి వోలెవి భాసిల్లుచున్నది. ఇందు నాలుగవ యష్టకమున నష్టమానువాకంబున "నమశ్శివాయ చశివతరాయచ" యను సప్తకోటి మహామంత్ర రాజంబగు పంచాక్షరీ మంత్రము ప్రకాశించుచున్నది. కావున నేయప్పయ దీక్షితులవారు శైవభక్త శిఖామణి "ఆంధ్రత్వ మాంధ్ర భాషాచ ప్రాభాకర పరిశ్రమః। తత్రాపి యాజుషీ శాఖా నాల్పస్య తపసః ఫల" మని చింతించెను. ఆంధ్రభాషయు దానిమహనీయుఁడొక నూతన మార్గమును గనుఁగొనెను. [illegible] యను "ఓసి" యనుశబ్ద మాంధ్రి సారస్వతమున స్త్రీసంబోధనము. భర్త భార్యను "ఓసి ఓసి" యని పిల్చుట యాంధ్ర దేశమున నలవాటుగ నుండెడిది. ఎన్నఁడును శివనామ స్మరణము చేయని మూఢుఁడైనను భార్యను బలుమారు పిలుచుటచే వాల్మీకికిఁ బోలె ముక్తి కరతలామలకమగు చున్నది. త్రిలింగ మధ్యమగుటచేత నాంధ్రదేశమును, ఓసి యను పిల్చుటచే నాంధ్ర భాషను, పంచాక్షరీ మంత్రమున యజు[illegible]ఖను నాతఁడు ఘనముగ స్తుతించెను.

మహాశయులారా!

మనము పవిత్రులము - పూజ్యులము - శివలోక వాసులము గాఁ దలచినయెడల నీశ్వర భక్తుల చరిత్రలను జదువవలయును. మన మల్లిగాక బంధువులయొక్కయు దుగుహారుసువారల యొక్కయు చరిత్రలవలన సుఖ దుఃఖముల పాలగుచుందుము. వీరలు పరమార్థము నిచ్చువారలు గారు. కాబట్టి సంసార మగ్నుల చరిత్రల కన్నను సంసారార్ణవ తరణ మొనరించిన శివభక్తుల చరిత్రములు - పాపాపనోదకములు - పుణ్యదాయకములు - శివభక్త చరిత్రల మనకుఁ జేయఁ దగినవి బోధపడును - దుర్మార్గ వృత్తి దూరమగును. లోకము నందు సంసారమగ్నుల ముచ్చటవలనను మిద్దెలు మేడలు సొమ్ములు వస్త్రములు నభివృద్ధి చేయవలయు నను కోరికలే జనించును గాని, మోక్షదాయక మగు భక్త చరిత్రలను జదివి యనుభవించు సుఖము కలలోని వార్త యగును. మనకు దినమునకు ౨౪ గంటలు. సగము నిద్రవలన నశించును - అందు సగము కుక్షి పోషణకు తీర్చుకొనుట - సంపాదించుట. అపరమార్థ దాయక మగు మాటలచే ప్రొద్దు బుచ్చుట సరిపోవుచున్నది. ఇది లోకానుభవము - కాబట్టి మనము సద్భక్త చరిత్రలచే దినమునకు పావుగంట కాలమైనను గడుపవలయును. ఘన సంసారము నందు సాంసారికుల దృష్టాంతము పయోగపడి నటుల పరమార్థమునకుఁ, బరలోక భక్త చరిత్ర లత్యావశ్యకములు. బుద్ధిమంతులే రెంటిని గాపాడుకొందురు. చక్కని బుద్ధిలేనివారు సంసార సముద్రంబునఁ బడి మునిఁగితేలువానివలె జన్మపరంపరలఁ బొందుచుందురు. బుద్ధి లేనివాఁడు బద్ధుఁడైయుండి ప్రపంచమును విడువఁజాలఁడు. ఇట్టివాఁడు సుగతిని బొందుట దుస్తరము. సుగతిని బొందనివాఁడే జన్మలోను గడతేరఁజాలఁడు. కాబట్టి సుగతులకు పాటుపడువాఁడు పురుష శ్రేష్ఠులలోఁ జేరఁగలఁడు. సుగతి ప్రాప్తికి ప్రధాన కారణములు శివానుగ్రహ పాత్రులగు శివభక్త చరిత్రలు - అందు - భృంగీశ్వరుని చరిత్ర శ్రద్ధగాఁ జదివి సుఫలముల నందుదము.

భృంగీశ్వరుఁడు.

భృంగీశ్వరుఁడు - ప్రమథ గణములలో - ముఖ్యుఁడు. ఈతఁడనుభావుఁడు, శివుని యొక్క పార్శ్వము నందుండువాఁడు. నాట్యము నందు వికట నాట్యమునఁ ...ము - శివునకత్యంత ప్రియుఁడు - నందీశ్వర భృంగీశ్వర చండీశ్వర ప్రమ

థ ముఖ్యులలో రెండవ వారు. ఈ భృంగీశ్వరుడను సిద్ధునకు వలెనే జనపదుం దీశ్వర శబ్దము గలదు. ఈశ్వర శబ్ద వాచ్యులౌటచే నీశ్వర తుల్యు లని మనము నమ్మ వలయును. వీరల చరిత్ర లత్యద్భుతములు.

గొప్ప పట్టుదలగల భృంగీశ్వరుడు సదాశివ సాన్నిధ్యమును బొందిఁ యథార్థాం గియగు శ్రీపార్వతీ యమ్మవారు లేని సమయము నందు శివునకుఁ బ్రదక్షిణము చేయు చుండును. శివునిదృష్టియే శివపద ప్రాప్తికిఁ గారణ మగు నాదీశ్వరుండాచ రించినటుల భృంగీశ్వరుఁడు శివునకుఁ జేయు ప్రదక్షిణము శివపద ప్రాప్తికిఁ బర మకారణమని లోకమునకు బోధపరచిన మహానుభావుఁడు. భృంగీశ్వరుఁడే. నుతి యు(శివాపన్నా నకించిన)శివుని కంటె వేరుపదార్థము లేదని తలఁచువాఁడు. భృంగీశ్వర చరిత్రను బట్టి చూచిన యెడలశివ మాహాత్మ్యము బోధపడ గలదు. వీరి చరిత్ర స్కాంద పురాణము నందిట్లు గలదు. యోగ్యు లగు వారు తమ కు టుంబము లను జూతురు. ఉత్తమమైన భృత్యుఁడు, యజమానిగృహ మందలికూ ర కృత్యముల సహింపఁడు. భార్యా పుత్రాదుల దుర్మార్గములఁ బోగొట్టఁ బ్ర యత్నించును. అది యుత్తమ లక్షణము. పిండము కొఱకై పనియొనరు భృత్యు లు, యజమాని కుటుంబము నందలిమతి మరపుఁ దూరముఁ జేసియజమానిప్ర తిష్ఠలను గాపాడుదురు.

అటులనే భక్తాగ్రగణ్యుఁడగు భృంగీశ్వరుఁడు జగజ్జనని యగు పార్వతీయమ్మ వారికిఁ దనవలె దృఢభక్తిని గలుగఁ జేసెను. ఇదియె పరమ రహస్యము. ఈరహ స్యముల నరయువారు లోక పూజ్యు లగుదురు. భక్తి విషయము వచ్చి నపుడు. కుల జాత్యాదులు. చిన్న పెద్ద తారతమ్యములు. స్త్రీబాలాదులు. పశు పక్షి మృగాదులు. యను భేద ముండదు. అయ్యదియె భక్తి. అట్టిభక్తి గలుగుటకుఁగో టి జన్మార్జిత పుణ్య ముండ వల యును.

భృంగీశ్వరుఁడు శివునకుఁబ్రదక్షిణ మొనర్చిన ప్రమాణము స్కాంద పురాణ ము నందు గలదు.

శ్లో. హరం ప్రదక్షిణీకుర్వ న్ వినా దేవీం స మాహితః.

పార్వతీ దేవిని విడిచిశివునకు బ్రదక్షిణ నమస్కారములు భృంగీశ్వరుఁ డొన రించినదేవదేవికుపితురాలై శంకరునిగూర్చి "స్వామీ నన్ను వదిలిమీకు ప్ర...

గావించుటకుఁ గారణ మేమియని యడిగెను. స్వామివారు" దేవీ! పరమ యోగుల గు తత్త్వజ్ఞులకు నీతోఁ బనిలేదనియు భృంగి నన్నుదప్ప మఱియెవ్వని మన్నించఁడని యు చెప్పెను. అంతట దేవి కోపగించుకొని కైలాసము వదిలి యరణ్యమునందు తపం బాచరించు చుండెను. గౌతముఁ డొక పర్యాయము దేవిని జూచి నమస్కరించెను. తల్లీ! నీవిట్టుల శంకరుని వదలి తపం బాచరించుటకు గారణం బెద్ది యనడిగిన వృత్తాంత మంతయుఁ జెప్పి శంకరుఁ డిట్టుల స్వాధీనుఁడగు ననిప్రశ్నించెను. అపుడు గౌతమ మహర్షి కేదార నామక వ్రతం బాచరించ వలయును. ఆ వ్రతముచే శంకరార్ధాంగి మనస్స్వాంతాల వగుదువని కేదారవ్రతమును సాకల్యముగా నుపదేశించెను. ఈవ్రతము లోకమునందు సుప్రసిద్ధము. భృంగీశ్వరుని భక్తి ప్రభావ మాలోచింపుడు. శంకరుఁడు దేవి వియోగమునకైనను నోర్చుకొనియెనుగాని, భృంగీశ్వరుని వియోగమునను సహించ లేఁడు. కాబట్టి జగదీశ్వరునకు భక్తులే గొప్ప వారు గాని తన కుటుంబము నైనను ఘనతగాఁ జూడఁడు. కాబట్టి మనము సర్వ ధర్మములను వదిలి శంకరు నొకనినే భజించిన లోక పాలకులు కింకరు లగుదురు. భృంగీశ్వరుఁడు మనకు సదా స్మరణీయుఁడు. ఆయన స్మరణ వలన వారి చర్యలన్నియు మన కబ్బును. (శివ ఏకో ధ్యేయః) శివుఁ డొకఁడే ధ్యానము చేయ దగిన వాఁడను వేద వాక్య ప్రకార మాచరించిన భృంగీశ్వరాదిభక్తులు చిర స్మరణీయులు అట్టివారు శంకరుని పార్శ్వము నందున్నట్లు భావించ వలయును. ధ్యానించ వలయును. భృంగీశ్వరునకిట్లు చేయుటచే శివునియొక్క సాన్నిధ్య మబ్బినది. కాబట్టి నిరతిశయానంద సుఖమును గోరు నెడల భృంగీశ్వర చరిత్రను జదువుచు వారి చర్యలు లోకమునకు బోధించు చున్నచో, తనయులమైన మనయెడల శంకరానుగ్రహము నకుఁ గొదువ లేదు. కాబట్టి శైవభక్తాగ్ర గణ్యుల మగుటకు భృంగీశ్వరాదిభక్త చరిత్ర పఠనమే శ్రేయోదాయకమని చెప్పుచు నింతటితో విరమించు చున్నాఁడ.

ముదిగొండ బుచ్చయ్య లింగ శాస్త్రి.

మిత్రమా!

నీవు శైవప్రచారిణికి చందా దారుగాఁ జేరఁదలఁచిన నీవే దేశమువాఁడవో ముందు నిశ్చయించుకొనుము. నీవు ప్రాగ్దేశస్థుఁడ వైనచో, నీక్రింది యడ్రెసుకు ముందుగా చందాపంపుచు, గార్యాలయమునకు నుత్తరము వ్రాయుము.

బ్రా॥ శ్రీ శిరిపురపు వియ్యన్న గారు.
సికినీబజారు సికింద్రాబాద.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౧ | రక్తాక్షి నామ సం॥ శ్రావణ శుద్ధ పూర్ణిమ. | సంచిక. ౧౧

సంవత్సరాదిసంచిక.

శైవప్రచారిణీ సంవత్సరాది సంచిక తయారగుచున్నది. కావున శైవమతా జనులెల్లరును కృపయుంచి పూర్వుల మహిమాతిశయములఁ దెలుపు చరిత్రలను_ వ్యాసములను- మఠాధిపతులను, అగ్రహారములు- సంస్థానములు_ శాసనములు మున్నగువాటి విషయములను వ్రాయుటయే గాక, సాంచీ నాథుని కుల ప్రతిబింబములను ఫొటోలను_ బ్లాకులను భాద్రపద శు౧౫ లోపలనే పంపించి శైవమతాభిమానమును వెల్లడింతురు గాక.

భాద్రపద శు ౧౫ లపైన పంపించునవి ప్రకటింపఁబడవు.

శైవప్రచారిణీ గ్రంథభాండాగారము.

ఇది శ్రావణ శు ౧౧ సోమవారమున స్థాపింపఁబడినది. ప్రాచీన తాళపత్రగ్రంథములను- శైవమత గ్రంథములను దయయుంచి భాషాభిమానులును మతాభిమానులును, బంపవేడుచున్నారము పంపుచేసిన వెంటనే, గ్రంథములయొక్కయు గ్రంథదాతల యొక్కయు నామములు పత్రికయందు ప్రకటింపఁబడును. మాసమీపమునందుండిన గ్రంథనామములు రాఁబోవు పత్రికయందు ప్రకటించుచుము.

పత్రికాధిపతి.

చందాదారులకొకమనవి.

మాపత్రిక సకాలమునకే వెలువడుచున్నది. మేము, పత్రికలు చేరలేదని పౌర్ణమి వెళ్ళినపిదప పదునైదు దినములలోఁ దెలియఁజేయవలసినదని, 1-2 సంచికలయందుఁ బ్రకటించి యుంటిమి. కానికొందఱు రెండుమూడు మాసములు గడచిన తరువాత పత్రికలు చేరుచుండుట లేదని వ్రాయుచున్నారు. ఇట్లువ్రాసినఁ బంపఁబడవు. —

చండీశ్వరుఁడు.

ఈశ్వరుఁడు పుట్టించుటలో నందరిని సమము గాని పుట్టించును. కాని, సుగుణదుర్గుణంబులను మాత్రము వారియోగ్యత కొలఁది యిచ్చుచుండును. లోకము నసందరు మనుజులైనను, సత్పురుష గుణంబులు వేరు- దుర్మార్గుల గుణంబులు వేరు- సత్పురుషుల గుణంబులు లోకోపకారకములు- దుర్మార్గుల గుణంబులు లోకంబునకు ననుకుదు ననిష్ట దాయకములు- కాఁబట్టి సత్పురుషులే మనకు ముక్తి దాయకులు- ఏలనన (సతాం కే నాపి మార్గేణ లోకస్యానుగ్రహః స్మృతం) సత్పురుషు లగు వారికి యే విధముగానైనను లోకోపకారము జేయుట సహజ ధర్మము- తమ కార్యముల నైనను లక్ష్యము చేయుక పరుల కార్యముల కొరకు విసుకుఁ జెందక పనిచేయుదురు- ఇత్యాదియే వారినైజము. మరి యొక విశేషము వినుఁడు- (సత్సంగజాని నిధనాన్యపి తారయంతి) సత్పురుష సహవాసములు మరణ దాయకము లైనను శ్రేయో దాయకములని రామాయణము చెప్పుచున్నది- కాఁబట్టి సత్పురుషుల సహవాసము నే కోర వలయును- వారు తమ వలె నన్యులను జూచెదరు- ఇదియే సత్పురుషులకు గల యుదార భావము- యయాతి మహారాజు స్వర్గము నుండి క్రింద బడు సమయము నందు ఇంద్రుని వలన సత్పురుషుల మధ్యన పడుటకు (సతాం మధ్యే పతామ్యహం) కోరు కొని సత్పురుషుల సహవాసముచే దిరిగి స్వర్గమునకుఁ జేరెను- కాఁబట్టి సత్పురుషులే మనకు మోక్ష దాయకులు-

సత్పురుషులగు వారికి ఔషధ సేవయనునది గలదు- అది యెద్దియనఁగోప మనునది యొక కషాయము - దానిని నసత్పురుషులు ద్రాగనేరరు - సత్పురుషులు కోపమను కషాయమును ద్రాగి యరోగులై సుఖములను బొందెదరు. అందు వలన సత్పురుషులు, వారి సేవవలన కోపమను కషాయమును ద్రావించి, శాంతచిత్తులను జేయుదురు. సత్పురుషుల సహవాసము చేసినవారు మరణముల నుండి తప్పించుకొని యెదరు. సావిత్రి పూర్వకాలమున నందు భర్త చనిపోవు యముని వెంటఁబడి యిట్లు జెప్పినది.

(సతాం మధ్యే నావసీదంతి సంతః) సత్పురుషుల యొక్క మధ్యమున నుం[...]సత్పురుషులు చెడిపోవు వారు కారని జెప్పిన మాటకు సంతసించి, యముఁ[...] లేచ్చి పోయెను, కాఁబట్టి యమార్యులారా? సత్పురుషులు

తాము శివప్రసాదమును గ్రహించనిది ముక్తి లేదని వేదాగమ పురాణములు చెప్పుచుండ తానొకఁడు, శివప్రసాదమును గోరుట, లోకమునకు విపరీతముగదా? ఇట్టి విపరీతమును గావించు వారు సత్పురుషు,లగుదురా యనుట సహజము- కాని విచారింతము- సత్పురుషుఁడు గానివాఁడు శివభక్తుఁడు కానేరఁడు- కాబట్టి సత్పురుషుఁడే శివభక్తుఁడు- ఇచ్చట విపరీతమున్నదని యడల చండీశ్వరుఁడుకోరిన వరమునకు శంకరుఁడు తథాస్తు యనుట ఒకవిశేషమును జెప్పి యున్నవాఁడు- స్వయంభువాది లింగములు సిద్ధప్రతిష్ఠితములు. రసబాణ స్వర్ణ లింగములు- పార్థివములు స్వయం పూజిత లింగములు- వీటి యొక్క ప్రసాదము దప్ప నితరప్రసాదములు నీకని చెప్పెను- ఇందు వలననే చెడు ఇతరులకు జెడకొట్టను - ఇందుకు, నిదర్శనముగా చండీశ్వరుఁడను మహాశివభక్తుని చరిత్రము సత్పురుష కర్తవ్యము నాలోచించి తెలిపెదను.

నందీశ్వర భృంగీశ్వర చండీశ్వర ప్రమథ మహాముఖ్యులు గలరు - అందు చండీశ్వర చరిత్రను వినుము.

చండీశ్వరుఁడు శివానుగ్రహము కొఱకు ఘోర తపమాచరించెను అందువలన శంకరుఁడు ప్రత్యక్షమై నీకు వలయు వరమును గోరుకొనుమనెను-

అంతట చండీశ్వరుఁడు శంకరమూర్తిని జూచి యానంద భరితుఁడై స్తోత్రపాఠములను గావించి స్వామీ - తమప్రసాద మంతయు నాకే గావలయునని వరంబును గోరుకొనెను.

దేవాలయముల యందలి ప్రసాదములు (చండీశ్వ రాయ నమః నిర్మాల్యం విసృజ్య) చండీశ్వరునకు నమస్కారము- అని శివనిర్మాల్యమును విసర్జించవలయునని యున్నది గాని స్వయం పూజితేష్టలింగములకా నియమము లేదు.

కాబట్టి స్వయముగా ప్రతి వారును పూజించు విధానమును లోకమునకు ప్రసాదించిన చండీశ్వరుఁడు, సత్పురుషుల కోటిలోనే చేరిన వాఁడగుచున్నాఁడు- కాబట్టి చండీశ్వరానుగ్రహము చేతనే మనము లింగార్చనా ఫలములను గావలసి వచ్చినది- లేక పోయిన మారిదేవాలయములు చాలును- ఇందువలననే నైవేద్యాదుల నర్పింతురు- ఇట్టి ఘోర దుర్మార్గమునకు హేతువు లేకుండఁ జేసిన చండీశ్వరుఁడే సత్పురుషాగ్రగణ్యుఁడు- ఆయన ముఖ్యమైన శివభక్తుఁడు-

మఱియు పరకీయ లింగార్చనలు చేయ ప్రారంభించిన, దొరక... నము శివారాధన విహీనము- అట్టి దినమునందు ఉన్నట్టి...

లమేధ్యములని పురాణముల యందు వేదము లందును చెప్పఁబడినది.

కాబట్టి యిట్టి పాపములకు లోఁబడకుండ నుండుటకే చండీశ్వరుఁడు ప్రపంచము నందలి దేవాలయముల ప్రసాదములను తనకుఁ జెందునట్లు శంకరుని వలన వరమును బొందెను.

ఈ రహస్యములను బరమతస్థులు దెలియక శివ ప్రసాదమే పరిహరణీయమని వాదనలు ప్రారంభింతురు. వారు తమ గ్రంథములను జూచి కొనినచో సవరణలు గావించుకొనిరి. ఎటులనగా, విష్ణు ప్రసాదము గ్రహణమునకు యోగ్యము గాదని విష్ణుపురాణమునందుఁ గలదు. (తతో నైవేద్య ముద్ధృత్య విష్వక్సేనాయదాపయేత్) యను వచనము గలదు. ఈ వచనముఁ జూచి యేవారి యాలయముల యందు గురు విగ్రహము నుంచుకొని నివేదన చేసి పుచ్చుకుందురు. ఈవిధముగ నాలోచించియె గుంటూరు పురవరము నందు శివాలయములో శ్రీశంకరాచార్యులవారి విగ్రహము నుంచి తీర్థ ప్రసాదములు గ్రహించు చున్నారు.

లింగధారి శైవులును తమ లింగము నందు గురుచరేశ్వరుల నుంచుకొని తీర్థ ప్రసాదములను గ్రహించు చున్నారు.

కాబట్టి చండీశ్వరానుగ్రహముచే ఇష్టలింగ ధారుల తీర్థప్రసాదములయందు చండీశ్వరాధికారము లేదు.

మన పూర్వులు వేదశాస్త్రములఁ జూచియే బాధారహితమైన యాచారములను నాచరణ యందుంచి యున్నారు.

ఇట్టి విషయముల నాలోచించక శివ ప్రసాదములను దూరుట చే పాపము దప్ప వేరే ఫల మొండు చేరదు. మన పూర్వుల యాశయములు సదాశయములని నమ్మిన వారు కృతార్థు లగుదురు.

ముఖ్యాంశము - చండీశ్వరుఁడు ప్రమథగణములలో ముఖ్యుఁడు - శివాలయముల యందలి ప్రసాదమంతయుఁ జండి కారమునందే చేరియున్నది - స్వేష్టలింగ ధారణ పరాయణులకే శివప్రసాదార్హత గలదు - కాబట్టి యుత్కృష్టధర్మము నుపదేశించిన చండీశ్వరుఁడు సత్పురుషుఁడు - మనకు స్మరణీయుఁడు - పూజనీయుఁడు - ఇట్టి మహాత్ముని చరిత్రను వర్ణింప నేరికిని దరముగాదు - ఈ మహానుభావుని స్మరణ వలన శివభక్తి గుదిరి - యంతమునందు శివసాయుజ్యమును జండీశ్వరునితోఁ బాటు యనుభవింతురు గాత యని కోరుచు నింతటి [illegible]చు చున్నాఁడ,

ఇట్లు,

ముదిగొండ బుచ్చయ్య లింగశాస్త్రి.

దక్షిణామూర్తి సంహిత యందు (౩౨ పటలమున) సర్వాసామపి విద్యానా ముత్కృష్టా శ్రుతిరుచ్యతే । చతుర్ణా మపి వేదానాం యజుర్వేదో విశేష్యతే । యజుర్వేదే చతుష్కాండ శ్రీరుద్రస్తత్ర ప్రోచ్యతే । నమస్సో మాయ చేత్ర్తపరా పంచాక్షరీ మతా । తస్మాద్ధ్యై జీవరత్నం స్యాత్ శివ ఇత్యక్షరద్వయం॥

అని పూర్వమున నుదహరించిన శివనామ మహిమయే బోధింపఁ బడినది. ఉపనిషత్తులయందుఁగూడ ననేక స్థలములశివతత్త్వము విస్తరింపఁబడి యున్నది. వానిలోఁ గైవల్యోపనిషత్తు సంపూర్ణముగా శివమాహాత్మ్యమును వర్ణించుచున్నది. శ్వేతాశ్వతరోపనిషత్తు సర్వశ్రుతుల సమన్వయము చేయుచున్నది. బ్రహ్మహత్యాపాతకనివృత్త్యర్థమై రాముఁడు లంకయందు లింగమును బ్రతిష్ఠించి పాపవిముక్తుఁడైనట్లు సంస్కృతరామాయణాదిగ్రంథములఁ జెప్పఁబడియున్నది. శైవభక్తాగ్రేసరుఁడగు హరదత్తాచార్యులు హరిహరతారతమ్యవిషయమై చర్చరాగా చండనశాస్త్రములఁజితిపేర్చి, అగ్నిని రగుల్కొల్పి, దానిమీఁద కూర్చుండి ("ఏకః పపౌ భువన భీకరకాలకూటమన్యః పపౌ స్తనవిషంఖలు పూతనాయాః। కోవానయోరధికఇ త్యనుచింత్యవృద్ధా స్సత్యంబ్రువంతు తమిమం వయమాశ్రయామః" అనఁగా నొకఁడు త్రిలోక భయంకరమగు విషమును భక్షించినాఁడు. మఱి యొకఁడు పూతనయను స్త్రీయొక్క స్తనవిషమును భక్షించినాఁడు. వీరిద్దరిలో నెవ్వరధికులోఁ జెప్పండి. ఓవృద్ధులారా! మీకు, నేనునాతని నేయాశ్రయించుద మని నాఱు ప్రశ్నల నిచ్చెను. కాని యెవ్వరును హరి యధికుఁడని నుడువ జాలరైరి. శివ ప్రభావము వలన నీతి శాస్త్రతుఁడు చల్లఁబడి పోయెను. అంత నాతఁడు శివమహిమను కొని యాడి గృహములకేగెను. మఱియు పూర్వ మీమాంసాసూత్ర కర్త లగు జైమిన్యాచార్యులు కర్మమె జగత్తునకుఁ గారణ మనియు, కర్మచేతనే సృష్టిస్థితిలయములు జరుగుచున్న వనియు కర్మమే బ్రహ్మస్వరూపమనియుఁ జెప్పినందువలన నాతని రెండు నేత్రములు పోయెను. తత్కారణమును దెలిసికొని, యనన్య సాధారణమగు భక్తితోఁ బరమేశ్వరుని గూర్చి నాలుగవ పాదము శ్రుతియుక్తముగ వేదపాదస్తవమను నొక స్తోత్రము రచించెను. మచ్చున కొక శ్లోకము నుదహరించెద "ఈశ్వరంత మహం వందే యస్యలింగమ హర్నిశం। యజంతే సహ భార్యా భి రింద్రజ్యేష్ఠామరుద్గణాః" యీవిధముగ చరాచరసృష్టిస్థితిలయకారుఁడగు పరమేశ్వరునుతింపనంధత్వము పోయెను. ఇంతయేల? యజ్ఞమాచరించుచు దక్షుఁడు గర్వించి కర్మకాండవిషయమై కర్మాధిపతియగు శివుని నాహ్వానింపక పోయినందువలన గదా! ఎంతమంది దేవతలున్నను, మానభంగమును బొందుట గాక మేషశిరస్సును గూడ ధరింప వలసి వచ్చినది. సనత్కుమార

క్యముప సోహంభావన బుద్ధిగలవాఁడై దాఁపకావనమున, శివుని నిరసించి నేనే
బ్రహ్మ నని మునీంద్రులకు బోధించుచు శిష్యుఁడగ పడిన నమస్కరించ నొయువల
సగదా? జ్ఞానహీనుఁడై ఒంటె తలకాయను ధరింప వలసె వచ్చి నది. భక్త శిఖా
మణియగు వ్యాసమ హర్షి మునులకు భక్తిని బోధించుచు, ఒకతడవ శివుఁడు దై
వమనియు, మఱి యొకసారి విష్ణువనియు బోధింపఁ దాపసోత్తములు"ఏక మేవా
ద్వితీయం బ్రహ్మ"యను శ్రుతిచొప్పున దేవుఁడు శివుఁడా విష్ణువా యని యడుగ
వ్యాసులు మణికర్ణిక యందు స్నాన మాచరించి యూర్ధ్వ బాహుఁడై విశ్వేశ్వ
ర సన్నిధానమున"సదైవం కేశవాత్పర"మని నుడువుట వలననాతని వాగ్భుజాస్తం
భన మాయెను. పాండురంగ విఠ్ఠ లేశ్వరుడు దనశిరస్సున లింగము ధరించి నట్లు
అప్పయ దీక్షితులు బ్రహ్మతర్క వివ రణమున "గోపాల శిశ్శిరసి లింగము వా
హాభక్త్యా లింగస్యధారణ మహాలోకముసం శయస్థు। భోపాండురంగ మమ్మృతస్య
మనః ప్రభావాత్పశ్యంతు తేవిమత నిర్మిత భావబోధాః" యని వచించిరి. భక్తా
గ్రేసరులారా!గన్పబుపఁ దలచిన నిట్టివి యనేకములు గలవు. గాన యింకొక చి
న్న యుదాహరణముతో నీవిషయము నుండి విరమించు చున్నాడ. అద్వైత మత
స్థు లెవ్వని నద్వైత మత స్థాప కునిగ దలంపు చుండిరో, ఎవ్వడు చంద్ర శేఖర
పూజా పరతంత్రుడో, అట్టి మహా యోగీంద్రు డగు శంకరుఁడు హర భక్తుఁడా
లేక హరి భక్తుఁడా యని సందియ మొంది కొంత మంది దురా లోచన పరులు
శంకరుని ఉన్మత్త కాయలనుదినుపించి రట! ఏలయన, ఉన్మత్తుఁడు, జ్వర పీడితుఁ
డు, వాతరోగి, సు రాపాన ప్రమత్తుఁడు, వీరు సమాన భాగులు. వీరినోద్ద రహస్య
ములు బయలు పడునని లోక ప్రతీతి. కాఁబట్టియే యీకు తంత్రముసు బన్నిరి.
అంత నాశంకరుని మధుర కంఠము నుండి కిన్నెర స్వరమున"సహస్రం వర్తంతాం
జగతివిబుధాః క్షుద్రఫలదాః। నమన్యేస్వప్నే వాతదను సరణం తత్కృత ఫలం।హ
రి బ్రహ్మ దీనామపినికట భాజామ సులభం। చిరంయాచే శంభోహర తవ పదాం
భోజ భజనమ్మని"శివానందలహరిని గానము చేసెనట. అంతనా కుతంత్రి కాపు
లపన్ను గడలు వినాశనముబొందెను. ఈయాఖ్యాయిక దాక్షిణాత్యులలో మిక్కి
లి ప్రచారములో నున్నది. పైచరిత్రల వలన శివుఁ డధికుఁడని తెలియుట లేదా?

శైవమతమను పేరెట్లు వచ్చెను?

"శివేన సహ సంబంధం శైవ మిత్యు డితంబుధైః" యనగా శివునితో సం
బాధము గల మతము గాన శైవ మత మని నామ ధేయ మని కొందఱు వచిం
[illegible] శివ భక్తులకే శైవు లని నామ మనియు, వారి మతము గాన శైవ మత
[illegible] కొందఱు చెప్పు చున్నారు. స్మృతి ప్రధాన ప్రమాణ మను

ట చే స్మార్తు లనియు, పంచ రాత్రాగ మములు ప్రమాణము లగుట చే పాం చరాత్రు లనియు, విఖన సన్మత్రి ప్రమాణ మగు టచే వైఖానసు లనియు నా మములు జగత్ప్ర సిద్ధము లైనట్లు తత్త్వస్మత తత్త్వ వేత్తల కనుభవ సిద్ధము. అట్లే శివాగమములు ప్రధాన ప్రమాణము లగుటచే శైవమతమను పేరురా వచ్చును.

ప్రకృతస్థితి.

పరోపదిష్ట వేలాయాంజ నాస్సర్వేపి పండితాః। క్రియానుష్ఠాన వేలాయాం మునయోపి నపండితాః॥ యనగా పరుల కుపదేశించుట కందఱు పెద్ద మనుష్యు లేగాని యాచరణము మాత్రము మునులకును సాధ్యము గాదు. అట్టి దుష్కర క్రియా చరణము శైవమునందే గలదు. మనపూర్వులు శివపూజాప రాయణత్వ మువలననో, మంత్రశాస్త్రి పారంగ తత్వము వలననో, మహిమావిర్భావము వ లననో, శాస్త్రపారంగతత్వమువలననో, తమయాత్మ గౌరవమును గాపాడి కొనిరి ఆకులలములు దిని వన వాసము చేయు మౌనీంద్రుల కంటెను, దమ స్వగృహ ముల యందుండియే జపానుష్ఠానతత్పరులయి ఐహిక భోగములఁదృణముల వలెఁ దిరస్కరించి యాముష్మిక భోగములఁ జూఱగొనిరి. శైవు లకు యోగముగాని, భోగములేమ అందువలననే "ఆరాధ్య" బిరుదము జగత్ప్రసిద్ధమైనది. విద్వచ్ఛి ఖా మణియగు ఇవటూరి నందికేశ్వరశాస్త్రి విరచిత లింగ ధారణ చంద్రికను నితరులు తమ కనుకూలముగ శివ దత్తకుమార పండితునిచే వ్యాఖ్యానము చేయించి నాగ రలిపిలో ముద్రించు కొనిరి. ఉత్తర దక్షిణ దేశము లందలి శైవ పీఠముల న్యాక్రాంతములయినవి. నాగరలిపియందు ప్రకటించిన లింగ పురాణము లో లిం గధారణ విష యములగు శ్లోకములు దీసివేయఁ బడినవి.

లక్ష శ్లోకములు, ఏబదిఖండములుగల స్కాందము ప్రస్తుతమున ఎనుబది నా ల్వెయ్యి శ్లోకములు యేడుఖండములుగా నాగరలిపిలో గనుపట్టుచున్నది. చూప దలచిన నిట్టివనేక ములు గలవుగాని, ప్రయోజన మేమి?

ప్రస్తుత కర్తవ్యము.

మనము పూర్వులకుఁ బోలె మహిమాతి శయములు చూపజాలము. ప్రపం చమంతయు వ్యాప్త మైనదగుట చేతనే శైవమతము తనగ్రంథములఁ గోల్పోయి నను, నెందరెన్నిన్ని విధముల సంస్కరించు చున్నను, నింకను నచ్చటచ్చట మ తచీజములు కొన్ని గాన్పించు చున్నవి.

రామాయణమున రాముడు లింగప్రతిష్ఠ చేసిన విషయము దీసివేసినను, పద్మ రపురాణమున ఏబదెనిమిదవ యధ్యాయమున పరిస్ఫుటముగ గా...

ది. అట్టియుత్తర గ్రంథము లన్నియు గాలించి ప్రాచీన గ్రంథముల నన్వేషించిన తత్వజ్ఞానము లన్నియు నొక్కొక గ్రంథముగా కూర్పబడియున్నది. ఈ భారము పండితుల మీదను, ధనసాహాయ్యము మాహేశ్వరుల మీదను నిలచియున్నది.

గ్రంథము లనవసరములని కొందరు మహాత్ములు వచించుచున్నారు. ఇట్లేకొంతకాలము గడచిన మతభ్రష్టులమై యన్యమతములలోఁ జేరవలసి యున్నదనుటకు సందియము లేదు. వర్ణసాంకర్యము సంభవింపఁగలదు. ప్రతి మానవుని కాత్మస్వాతంత్ర్యము గావలయును. అన్యజాతిపైగాని, అన్యుల గ్రంథ నిచయముమీఁదగాని, ఆధారపడియుండుట మానవునకు మర్యాదగాదు. ఆధారపడుజనుడాత్మ వినాశనమును బొందును. ఆత్మస్వాతంత్ర్యవిహీనుఁడగు పురుషుఁడేకార్యమును నిర్వర్తింపఁజాలఁడు. ఆత్మస్వాతంత్ర్యము ఆత్మవికాసమునకుఁ గారణము. ఆత్మవికాసము లేనిది ముక్తి దుర్లభము. శైవమతమున, నాత్మవికాసమునకయి లింగధారణ మేర్పడినది. దానియందు మన కిప్పుడు నిరుత్సాహ మేర్పడెనో, అప్పటినుండియు ప్రాపంచికవస్తు సంబాధము మనలఁ బీడించుచున్నది. శైవమతమునకుఁ బూర్వపు దినములు మరలనే నాటికయిన సంప్రాప్తములగునా? కృషితో నాస్తి దుర్భిక్షమ్మను న్యాయము ననుసరించిన గమ్యస్థానము జేరఁగల్గుదుము. పండితులు విద్యాధనమును వెదజల్లవలెను. ధనవంతులు తమ ధనమును బట్టి సత్కార్యములకయి వినియోగింపవలయును. మతాభిమానులు శ్రమననుభవించవలయును. మతస్థులైకమత్యమున మెలంగవలయును. అందఱును యథాశక్తిగఁ జేయూతనిచ్చి శైవసభాకుమారీమణి ముద్దుమురిపెములఁ దీర్చి ప్రోవవలయును. అట్లనుసరించినగాని మనమతమభివృద్ధి గాంచనేరదు. సాటివారలలో మతస్థులకు గౌరవము రానేరదు.

శంకరాచార్యుఁడు మండన మిశ్రునితో నహోరాత్రములు వివాదించిన దెందులకు? మతము కొఱకే గదా? రామానుజ మధ్వాచార్యాదులు కాయకష్టమేగాక పలువిధములగు కడగండ్లంబడిన దెందులకు? మతము కొఱకే గదా? వివేకానంద రామమోహనులు విదేశయాత్రచేసిన దెందులకు? మతము కొఱకే గదా? సంసార సౌఖ్యమును తుచ్ఛముగ దలచి, పచ్చి పళ్లారని పసుపువంటి సతీతిలకమును సంయుతము విడిచి పోఁజాలక, మాటిమాటికి వచ్చి, తనముద్దుకుమారుని ముఖకమలమును ముద్దిడికొని, పతివ్రతాలలామయగు తనయర్ధాంగిని ముద్దిడ బోయి, నిద్దుర లేచిన కార్యభంగమగునే మోయని భీతిల్లి, రెండడుగులు [illegible] వేసి, మరలవచ్చి, ప్రాణేశ్వరి వదన కమలమును మెల్లగ ముద్దిడి, ఆ [illegible] జనసంచార శూన్యసమయమున ఆనగర రక్షకా రావ

ఘోషిత దిఙ్ముఖ సమయమున - భయంకరాకారమగు నాచిమ్మ చీకటిలో
క్షేమసూత్రము, దొంపివేసికొని, మనస్సు రాయిచేసికొని, గౌతమ బుద్ధుఁడు విదే
శములకుఁ బోయిన దెందులకు ? తన మత వ్యాపన కొఱకే గదా ? కాననో శై
వ భక్తాగ్రేసరులారా! మతవిషయ మయి వివాద వచ్చి నప్పుడు మనపూర్వు
లు కంఠ నాళములనుండి రక్తప్రవాహములు ప్రవహించు చున్నను, ప్రాణములు
పోయినను, నన్య లజయించిరిగాని, యన్యమతా చారము లవలంబింపక పోయిరి.
ప్రస్తుతము పాశ్చాత్య నాగరికతా వ్యామోహమునఁ జిక్కుకొని కొందఱుమతభ
ష్టులగుటయగాక నేకజాతీయులను సయితము బోధింపమొదలిడిరి. మనపూర్వపుణ్య
వశమున సనాతన ధర్మబోధకములగు కొన్ని పత్త్రికారత్నములు బయలుదేరినవి.
బయలుదేరుచున్నవి. కాననో వీర శైవులారా! శైవమతము యొక్కయు, శైవు
ల యొక్కయు, పూర్వపు గౌరవములను -మహిమలను- సింహావలోకమునచే
సి యార్జించితిరింతురు గాత యని కోరుచు సర్వేశ్వరుని కనేకధన్యవాద శతంబు
లనాచరింపుచు నింతటితో విరమింపు చున్నాఁడ.

ఇట్లు.
విద్వాన్ ముతిగొండ వీరేశలింగ శాస్త్రి.

శబ్దానుశాసనాంధ్ర భాషానిలయము.

ఈభాషా నిలయముయొక్క షష్ఠవార్షికోత్సవము ఆషాఢ బ ౯-౧౦ ల
యందు శ్రీమాన్. మౌల్వీఅల్తాఫ్ హుసేన్ సాహెబ్ బి. సి. ఒ ఎ. (బర్మింగ్
హాం) గారి యధ్యక్షత క్రింద మిడిల్ స్కూల్ నందు జయప్రదముగ జరిగిన
ది. చాలమంది ప్రముఖులు- పత్రికాధిపతులు- సంపాదకులు- ఉద్యోగస్థులు-
న్యాయవాదులునచ్చేసిరి. పలువురుపలువిషయములఁగూర్చిమనోహరముగనుపన్య
సించిరి. అధ్యక్షులు, ప్రారంభోపన్యాసమున గ్రంథాలయములు- వాని లాభ
ములు- వాటి పరిస్థితులు- అను విషయముల కడురమ్యముగాఁ జర్చించిగ్రంథా
లయముల యందుఁ దమకుగల యత్యంతమ సౌహార్ద్రమును వెల్లడించిరి.
అంత్యోపన్యాసమున హైందవుల యైకమత్యము- తదభివృద్ధిని గూర్చి సహృ
దయహృదయానందకరముగ ముచ్చటించిరి. సభ నిర్విఘ్నముగ శంకరానుగ్ర
హమున నెరవేరినది. ఇట్టి సభ లాంధ్రుల పురోభివృద్ధికి మార్గదర్శకములు.
కేవల సభల సాగించుటయగాక, నిర్ణీతవిషయాచరణమును వెను వెంటనే సా
గించినప్రయోజన కారిగ నుండునని మాయభిప్రాయము.

సంపాదకులు.

ఆంధ్రాభ్యుదయము.

(సర్వవిషయిక సచిత్ర మాసపత్రిక.)

ఇందు నీతి, మత, సాంఘిక, జ్యోతిష, సంగీత, వైద్య సంబంధములగు వ్యాసములు— పారిశ్రామిక, ఆర్థిక సమస్యలు— చారిత్రిక చరిత్రలు— ఆర్యుల విద్యలు— కళలు— శాస్త్రములు— మహాపురుషుల జీవితములు— చరిత్రాంశ ములు— భాషాంతరీ కరణములు— సంఘాభివృద్ధికర చారిత్రిక, పరిశోధక, నవరస భరితప్రాచీ నాధునిక గాథల, నాటక, వచన రూపమున హృదయ మధుర శైలిని సమర్థుల గు విద్యా వంతులు వ్రాయు చుందురు.

మఱియునపూర్వ, అముద్రితతాళపత్ర గ్రంథ రాజములను నూతనచరిత్రసహాయ సంబంధ తామ్ర, శిలా, శాసనదాన పత్రములును క్రమముగ బ్రకటింపఁ బడును.

రాయల్ సైజు గ్లేజు కాగితము దాదాపు ౧౦౦ పుట లుండును.

సంవత్సరము చందా రు. ౬ లు. } తపాల ఖర్చులతో సహా.
౬ సంవత్సరము చందారు. ౪ లు. }

మాదిరిప్రతి ఆ. ౧౦ లు. వలయు వారు.

కోకిలసీతారామశర్మ. ఆంధ్రాభ్యుదయ పత్రికాధిపతి హనుమ కొండ (నైజాం)

తెనుఁగుపత్రిక.

ఇందు పారిశ్రామికము, వ్యవసాయము, నైతికము, వైజ్ఞానికము, వైద్యము, ప్రహసనము సంఘసంస్కరణము,మున్నగువాటికిసంబంధించినవిషయములు చక్కని శైలిలో వ్రాయఁబడును. ప్రతిఆదివారమున వెలువడును. మాదిరిపత్రికఉచితము.

చందా స॥ ౧కి రు ౩— ౧౨— ౦ లు
ఆరుమాసములకు రు ౨- ౯— ౦ లు
మూఁడు మాసములకు రు ౧— ౪— ౯ లు వలయు వారు

తెనుగు పత్రికా సంపాదకులు. ఇనుగుర్తి. నైజాము.

స్వధర్మ ప్రకాశిని.

ఇది యొక మాస పత్త్రిక, ఇందు సనా తన ధర్మ ములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభ వములతోఁ జర్చింపఁ బడుచుండును. ప్రతిసంచికయు ౩౨ పుటలుగలిగి యుండును, సంవత్సరము చందా పోస్టేజితో సహా రు. 2— 0— 0 వలయువారు,

ఎడిటర్— స్వధర్మ ప్రకాశిని,
బృందావనం, కీలుపాక పోష్టు, మదరాసు,

ప్రకటనపత్రిక.

మీ వర్తకవ్యాపారాదులను ప్రకటన పత్రికయందు ప్రకటించుకొనుడు. ఈ పత్రిక తెనుగులో నింగ్లీషులోం బ్రచురింపం బడుమాస పత్రిక. వర్తకవ్యాపారాదులకు సంబంధించియుండు సర్వవిషయములు యిదిచదివినవారికి తెలియగలవు. ఇండియా, బర్మా, సిలోను దేశములలో దిట్టమైన ప్రచారముగలది దీనిలోవారివారి వర్తకవ్యాపారాదులను ప్రకటించుకొను వారికి దప్పక లాభము కలుగును, ప్రకటన ధరలు కావలసిన వారు యీక్రింది చిరునామాకు వ్రాసిన బడయగలరు, దీనికి చందా సంవత్సరమునకు రు 3 - 0 - 0 మూడురూపాయలుమాత్రమే

ప్రకటన పత్రికా కార్యస్థానము, గుంటూరు,

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపబడుచున్న చక్కని తెలుంగు వార్తాపత్రిక. నల్లగొండనుండి ప్రతి గురువారము వెలువడును విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయవ్యాపారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధకవ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్తచట్టములు, అంగడిధరలు, సాహిత్యసంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయ గీతము లిందు ప్రకటింపం బడుచున్నవి. సంవత్సరము చందా 4- 8- 0 విడి పత్రిక. 0- 2- 0 స్థానికులకు 4- 0- 0 మాత్రమే బ్రిటీషు యిలాకా వారు ముందుగా మనిఆర్డర్ పంపవలెను.

పత్రికా కార్యస్థానము. నల్లగొండ (నిజాం)

ఈ మాసములో మాకుంజేరిన చందాదారులు. ౫

౨౮౩ మ, రా, పొద్దుటూరి రామయ్యగారు, కామేపల్లి
౨౮౪ మ, రా, బండారు లక్ష్మయ్యగారు, తిరుమల
౨౮౫ మ, రా, కలుబర్గా వీరయ్యగారు, విద్యార్థి కుంచవారము
౨౮౬ మ, రా, కే- రామ చంద్రయ్యగారు, ముత్యాలపల్లి అగ్రహారము
౨౮౭ మ, రా, బెలిదె రామన్నగారు, జమ్మిగాసు బజారు సికింద్రాబాద
౨౮౮ మ, రా, అమ్మనబోలు వీరన్నగారు, సికింద్రాబాద
౨౮౯ మ, రా, బుస్సు వీరన్నగారు, సికింద్రాబాద
౨౯౦ మ, రా, రుమాల్ల కుమారస్వామిగారు, పొగాకుబజారు సికింద్రాబాద
౨౯౧ మ, రా, పొద్దుటూరి వీరన్నగారు, జమ్మిగాసుబజారు సికింద్రాబాద
౨౯౨ మ, రా, కైలాస శరభయ్యగారు, పొగాకుబజారు సికింద్రాబాద
౨౯౩ మ, రా, వంగపల్లి నీలకంఠముగారు, సుబ్రికురోడ్డు సికింద్రా...
౨౯౪ మ, రా, కొత్త విశ్వనాధముగారు, క్రిస్టాట్రోడ్డు సి...

౨౯౫ మ, రా, తాడిపల్లి మంగయ్యగారు, పోగాకుబజారు సికింద్రాబాద
౨౯౬ మ, రా, పబ్బా బాలకిష్టయ్యగారు, సోమసుందరంవీధి సికింద్రాబాద
౨౯౭ మ, రా, బాడా వెంకన్నగారు, జనరల్ బజారు సికింద్రాబాద
౨౯౮ మ, రా, కలబర్గు వీరయ్య గారు, అఫ్జల్యబజారు హైదరాబాదదక్కను
౨౯౯ మ, రా, శివునూరి శివ్వయ్యగారు, అఫ్జల్య బజారుహైదరాబాద
౩౦౦ మ, రా, పుష్పాల గంగన్నగారు, మహారాజుగంజుహైదరాబాద
౩౦౧ మ, రా, విశ్వనాథుని రాఘవులుగారు, అఫ్జల్య బజారుహైదరాబాద
౩౦౨ మ, రా, బిజ్జాల. లక్ష్మయ్య పద్మా రామయ్య గారు, పుస్మార్ గంజు
౩౦౩ మ, రా, కొడారపు లక్ష్మయ్య గారు, అఫ్జల్య బజారు హైదరాబాద
౩౦౪ మ, రా, మిరియాల రామలింగంగారు, పుస్మార్ గంజు హైదరాబాద
౩౦౫ మ, రా, వావిలాల రాజమల్లన్నగారు, పచ్చబావిడీ హైదరాబాద
౩౦౬ మ, రా, శేవణుగారు హేస్త్రాం ఆత్మారాంచారు మనారు, హైదరాబాద
౩౦౭ మ, రా, హకీం రాజప్పగారు, అబ్జల్ గంజు గోలుబంగళా హైదరాబాద
౩౦౮ బ్ర, శ్రీ, శివపురం రాజయ్యగారు, సికీనీబజారు సికింద్రాబాద
౩౦౯ మ, రా, బున్నా అంజయ్యగారు, తారుకానిపేట
౩౧౦ మ, రా, రావికంటి హనుమయ్యగారు, బూరుగుచెట్టుబజారుసికింద్రాబాద
౩౧౧ మ, రా, వద్దెబోయిన అప్పయ్యగారు, రిక్కాబజారు ఖమ్మంమెట్టు
౩౧౨ బ్ర, శ్రీ, బి వి, యల్ నారాయణశాస్త్రిగారు, గౌరీనిలయం బాపట్ల
౩౧౩ మ, రా, వరుఘల సాంబయ్యగారు, యండపల్లి
౩౧౪ మ, రా, పోదు బసవలింగముగారు, హనుమకొండ
౩౧౫ మ, రా, గోరెంటల విశ్వనాథముగారు, హనుమకొండ
౩౧౬ మ, రా, గోరెంటల వెంకయ్యగారు, హనుమకొండ
౩౧౭ మ, రా, కొత్త పుల్లయ్యగారి నాగభూషణంగారు, హనుమకొండ
౩౧౮ మ, రా, కొత్త చంద్రమౌళిగారు, హనుమకొండ
౩౧౯ మ, రా, నిడిగొండ సంగన బసవయ్యగారు, హనుమకొండ
౩౨౦ మ, రా, పెండేల శివలింగంగారు, హనుమకొండ
౩౨౧ మ, రా, రామిణి లచ్చయ్యగారు, బైరాన్ పల్లె
౩౨౨ మ, రా, గోరెంటల సత్యనారాయణగారు, హనుమకొండ
౩౨౩ మ, రా, గుండా వీరయ్యగారు, యింతెసారుగంజు వరంగల్
౩౨౪ మ, రా, పుప్పాల చంద్రయ్యగారి మల్లయ్యగారు, గిరిమాజిపేట
౩౨౫ మ, రా, పడిశాల గురుచరణముగారు, రామన్నపేట
మ, రా, కొడకండ్ల శ్రీశైలముగారు, కొత్తబజారు

శ్రీ [illegible]

శైవప్రచారిణి.



మాసపత్రిక.

సంపుటము. ౧	రక్తాక్షి నామ సం॥ భాద్రపద శుద్ధ పూర్ణిమ.	సంచిక. ౧౨

* శైవమతభాగధేయము. *

లోకమంతయు, నవనవోన్మేషమునఁ బ్రకాశింపనారంభించినది. ప్రజలు, తమధర్మములేవియో; తామాచరింపఁదగినకార్యములేవియో; వానినెఱిఁగికొన నుత్సాహపూరితులగుచున్నారు. పూర్వాచారములు - పూర్వధర్మములు - పూర్వపుబోధలు - ఆచరణీయములనియు, నత్యంతశ్రేయస్కరములనియు, సిద్ధాంతవాక్యములచ్చటచ్చట వినవచ్చుచున్నవి. పూర్వాచార పరాయణులు, ప్రజావిహితధర్మముల బోధించుచున్నారు. పురాతనధర్మబోధకములగు కొన్ని పత్రికారత్నములు బయలుదేరి కొంతకాలమునుండి పనిచేయుచున్నవి. తదనుకూలముగ కొన్ని మతసభలు ప్రతిసంవత్సరమందును సమావేశములగుచున్నవి. అందులో శైవమహాజనసభయొకటి. అది గతవైశాఖ మాసమునందే నెరవేఱవలసియుండెను. కాని, యాసభాసమావేశమునకుముందు జరుగవలసిన కార్యనిర్వాహకసభ యింతవఱకును జరిగియుండలేదు. "[illegible]" యను నార్యోక్తి, యింకమహాసభవిషయమై వేఱుగనేల? అట్టి మహాసభతోఁ దుల్యమగు నొకశైవసభ సికింద్రాబాదునందలి శంకరభాగములోఁ, గార్తీక మాసమున సమావేశముకానున్నది. శైవమహాసభ సమావేశమునకవకాశములేని యీతరుణ కాలములో, నట్టిప్రత్యేక సభలైనను తత్ప్రభావమును గ్రహింప గలవని యాశయము.

ఈసభయున్న సభలవలె 1 - 2 - 3 రోజులు సమావేశమగుటలేదు. శైవమతగురువులచే నిర్ణయింపఁబడిన షట్త్రింశత్త్వస్ఫారకముగా 36- దినములు దేదీప్యమానముగ జరుగగలదు. ప్రాక్పశ్చిమదేశములందలి భక్తమాహేశ్వరబృందమంతయు విచ్చేయు మేమును వేచుచున్నారము. కార్తీకమాసమని సంశయింపఁబనిలేదు. గణార్చనపరులందఱు, తమపాదపూజామాహేశ్వరులతో, పురాణమాహేశ్వరులతో, శరణమాహేశ్వరులతోఁ దప్పకరమ్మని యాసూయాయ కులాహ్వానించుచున్నారు. పండితులకును - తదితరులకుఁ గొండక్కిని రైలు చార్జీ లీయబడును. మతసంశయములఁదీర్చికొనుటకిది మంచిసమయము. కులవృద్ధులగు ననేక మాహేశ్వరుల సందర్శనము లభించును. వారి యాచారములు- ధర్మములు దృష్టిగోచరములు కాఁగలవు. పెద్దల వలన కొన్ని సంగతులు వినఁగలము. ప్రాతఃకాలమునఁ జర్చాసమావేశములును, మధ్యాహ్నమున నుపన్యాసములు జరుగఁగలవు. శైవమత విషయక - సందిగ్ధ - అసందిగ్ధ విషయములఁ గూర్చి, వృద్ధులు - పండితులు - బాలురు - ఉపన్యాసముల వ్రాసికొని వచ్చిన సముచితముగా నుండును. అట్లు వ్రాయఁ దలచిన వారు, తామే యేవిషయములచర్చింపదలఁతురో, ఏయే విషయములనుపన్యసింపనెంచిరో, వాని, నాశ్వయుజశుగగలలో. బ్ర॥ శ్రీ॥ శివపురపు రాజయ్యగారు- సికిన్ బజారు సికింద్రాబాద" యను యాడ్రెసునకుఁ దెలియఁజేసిన, యనంతరకార్యక్రమము నిర్ణయింపఁ బడఁగలదు. మఱియు, 9 వ శైవమహాసభ యందలి 3 వ తీర్మానానుసారముగా నిజామురాష్ట్రీయ శైవసభ గూడనందే సమావేశముకాగలదు. అధ్యక్షుకొఱకు నిర్ణయము రాబోవు సంచికలలోఁ దెల్పుదుము. ఈ షట్త్రింశద్దివస సత్రయుక్త శైవసభను, నిజాము రాష్ట్రీయ శైవ సభను, నాహ్వానించిన శివపురం రాజయ్యగారు వందనీయులు. వారి వంశము పునీతము వారి పూర్వులు ధన్యులు. శివపురం రాజయ్యగారే యీకార్య భారమంతయు నిర్వహింప దక్షులు. వారికీ సామర్థ్యము యుగ్గుపాలతోఁ బెట్టినది. వారు సంపూర్ణ శైవమతాభిమానులు, పూర్వాచారపరాయణులు; కాఁబట్టియే యిట్టిసభ నాహ్వానించి యైహికాముష్మిక సుఖంబుల నందఁ దలఁచిరి. నిజాము రాష్ట్రీయ సభకును గుంటూరు- గంజాం. గోదావరి, విశాఖపట్నం, గంజాం మండల శైవమహాజనులును- నిజాము దేశవా[illegible]ములు (అనఁగా సిద్దిపేట- లచ్చుపేట- వేములవాడ వరంగల్ - వెలగపాప- [illegible] వాసవ్యులు) తప్పక సకాలమునకు సభకు విచ్చేసి, స

భా త్రిగ్మాన ములలో చాలు గొని తమ సభను జయప్రదముగా జరుపు కొనఁగ రు గాత. ఇంత మంది భక్త మాహేశ్వరు లాదఱు నొక్కచో గాంచుట, ఇంత మంది మృదు మధుర వాక్కుల నొక్కమాటు వినుట, యెన్నటికిఁ దటస్థింపదు. కాన నిది యెంతయు శైవ మత భాగ ధేయము గాక మఱేమి?

పూజ్యులగు నో శైవులారా! మీరందఱీ సభలోఁ బాల్గొనఁ గోరెదము. మీ వాక్చాతుర్యములు- మీ యుపన్యాస వైభవములు- మీరింత వరకు సంపాదించిన శైవమత గ్రంథములు - మీరాడఁ గోరిన శైవమత విషయక సంశయములు - మీరిదివరకు వానికి నాలోచించిన సమాధానములు, భక్త మాహేశ్వరుల చాల - శంకరాపరావతారుఁడగు శంకరారాధ్యుల వారి సమ్ముఖమున- ఆనంద కాననతుల్యమగు నానందోద్యానమున- మీ సహోదరులకు విప్పించి యానందింపఁ జేయరా? మీవిజ్ఞాన ధనమును మీ సోదరులకు సమానముగాఁ బంచి పెట్టరా? శైవ మత మాత, మిమ్ము గనినట్లు వారిని గనలేదా?

ధనము కోసము వెనుక ముందాలోచింపకుఁడు. పోవునది భాగ్యవతీ నగరమని పేరు ప్రతిష్ఠల గాంచిన హైదరాబాద నగరము. అందును రాజధాని. నేత్రము లున్నందుకు దాని నైనను జూడ వలదా? అంత కన్నను నత్యంత రమణీయమై శాంతి భక్తుల నెలకొల్పు శంకరుని నానందోద్యానము నైనను గాంచి యానందింప వలదా?

సోదరులారా!

ఆలస్యము చేయకుఁడు. తగు సన్నాహముతోఁ బ్రమాణపు ఋక్కు మూట గట్టుఁడు. ప్రమాణ గ్రంథములఁ జంక బెట్టుఁడు. ప్రయాణము గండు. ఈ సభయు నింతకు బూర్వము జరుగు సభలకు బోసట యగునో; లేక యిదియే సత్కార్య మాచరించి లోక ప్రసిద్ధి గాంచునో; చూడ వలసి యున్నది.

మహాత్ము లాదఱు శంకరుని ప్రసాదమున, శాంత చిత్తులరై, మనస్సునందలి కాలుష్య ముల వదిలి, తమ పూర్వీకుల పట్టు దలల విడిచి, విషయ చర్చలఁ గావించి, దక్షాధ్వరధ్వంస మను పేరు తెచ్చిపెట్టుమతుల ధ్వాసము చేయక, శైవమతమున జన్మించి నందులకుఁ జేయ వలసిన కృత్య మేమిటో యాలోచింపు గాత. ఈ మహా కార్యమును, సక్రమముగ- సంతోషముగ నిర్వహింపఁ గలవారలకు బ్ర॥ శ్రీ॥ శివ పుర రాజయ్య గారికి నాశంకరుఁడు తోడునీడై యుండు

శంకర మహా రాజన్నశై.

న్యాయవాదము.

మే ఘం శ్రీ పెదమాళ్ల నాయుడుగారు.

చక్రధరరావు నందు బాల్యమునగల ప్రతిష్ఠావాంఛ, యుత్తరోత్తరము పత్రికా విశేషిక రూపమును దాల్చినది. విద్యాభ్యసన కాలముననే పత్రికలకు వ్యాసములు వ్రాయ నారంభించెను. సదా నూతన విషయసంగ్రహచింతా మగ్నుఁడగుచుండెను. పత్రికలలో తనపేరు ప్రకటింపఁబడుట చూచి, పరీక్షలలో నుత్తీర్ణుఁడైనప్పుడును, విద్యార్థివేతనములు లభించినపుడును, పొందని యానందమాతఁడు పొందుచుండె. అతఁడు తన కాలేజి విద్యార్థులలో నగ్రగణ్యుఁడు. పరీక్షాసమయములందు ప్రొఫెసరుల నిర్దాక్షిణ్యత, ప్రశ్నపత్రముల కాఠిన్యము, మొదలగు విషయ విమర్శనా భాగమాతని తలపైననే యుండుచుండెను. ఏతత్కారణమున గళాశాలయందాతని గౌరవింపని వారులేకుండిరి. ఆతని ప్రశంసరాని సమావేశ మేదియునుండదు. ఈ సంకుచితవలయమునుండి వీడి విశాల ప్రపంచమున నపారమైన కీర్తి నార్జింపగలనను దృఢ విశ్వాసమాతనికి గలదు. ప్రజాహిత జీవనము తన విధియని తలంచుచుండెను. ఇంకను ఎం. ఏ. పరీక్షయందు కృతార్థుడైనటుల గజెట్టున ప్రకటింపఁబడుటకు పూర్వమే "సంఘసేవ" పత్రికాధిపతి, వానప్రస్థాశ్రమ స్వీకార మొనర్ప నిశ్చయించెను. అతఁడు పత్రికా నిర్వహణమునకు చక్రధరరావు సర్వవిధముల సమర్థుఁడని కోరెను. రావుగారికీ జాబుచేరిన తోడనే యమితాహ్లాదపరవశుఁడయ్యెను. నేనిట్టి గౌరవమునకు పాత్రుఁడననిపించుకొనుట కేవల మదృష్ట మహిమయే యని భావించెను. పత్రికా నిర్వహణమన్న సుసాధ్యము కాదు. అయినను కోరిక లీ కష్టతరంగముల నెదుర్కొనసిద్ధమైనవి. అతని మనమున నెన్నియో యూహాలు పుట్టుచు గిట్టుచుండినవి.

స్వాతంత్ర్యము, అపారలోకజ్ఞానము, పలుకుబడిగల మరియొక వృత్తి లేదని యాతని తలంపు. హైందవవార్తా పత్రికలను పాశ్చాత్య పత్రికా దర్శమునకుఁ జేర్పఁదలచుచుండెను. ఈ యుద్దేశములను బూర్తిగావించుకొను సమయమాసన్నమైనది. పుట్టెడు కోరికలతో నాశా సముద్రమున దుమికెను.

(2)

చక్రధరరావు భార్య జానకమ్మ. మర్యాదగల యొక సంపన్న గృహస్థుని తనయ. ఇట్టి గృహస్థులకు సహజములగు గుణములన్నియు నామెయందు మూర్తీభవించి యుండెను. ఈ పిచ్చి భ్రమలకులోనై భర్త న్యాయశాస్త్ర పఠన మెక్కడ వీడనోయని భయపడినది. కాని, రావుగారి కార్య నిర్వహణమున న్యాయశాస్త్ర పఠనమునకు భంగము గలుగదని నచ్చఁజెప్పిన పిమ్మట, ఆమె యూరకుండ వలసినదయ్యెను.

చక్రధరరావు, పత్రికా నిర్వహణమును కొనసాగించుట సుకరము గాదని కొలఁది కాలముననే తెలి[illegible]గ్గలిగెను. మనోబంధువులు తన్మయత్వమునొందును. అతఁడీ వృత్తి విలాసయుక్తమైనదనియు, [illegible]నను, దేశసేవ యొనర్చుటకును, మార్గమని యూహించెను. ఇతరవృత్తులవలె సుదర [illegible]లేదు. నౌకారోహణానంతరము ప్రయాణమంత [illegible]

గాదని యనుభవమున దెలియగలిగెను. వ్యాసముల దిద్ది వ్రక్కికరించుట, విలేఖకులతో సమస్త ప్రత్యుత్తరములనుజరుపుట, నూతనాంశములనెసకుట, తోడి పత్రికలను మించవలయునను కుతూహలము, మొదలగు వాని వలన నాతనికి న్యాయ శాస్త్ర పఠనము నకు వ్యవధియే దొరక కుండెను. ఉదయ మొక నూరుపుటలు చదివి లేచెద నని కూర్చుండును. లేఖా వాహకుడు వచ్చుటతోడనే నింకుమాతురతతో జాబుల నందు కొని వానిని జూచుట యందు మగ్నుడగు చుండెను. తెరచి యుంచిన పుస్తకము తెరచి నట్లే యుండెడిది. అనేక తడవలు క్రమముగా పట్టు విడువక చదివెద నని స్థిరీకరించు కొనును. నిర్ణీత కాలముల యందు దప్ప నితర వేళల పత్రికా విషయమై శ్రద్ధ పుచ్చు కొన నని దృఢ పరచు కొనును. కాని జాబుల కట్ట వచ్చుట తోడనే యన్నియు మరచు చుండెను. పత్రికల విమర్శనలు, వ్యాఖ్యానములు, దేశాభిమాన, భాషాభిమాన, మతాభిమానములు, విలేఖకుల యభిప్రాయము లాతని కొక మంత్రముల వలె పనిజేయు చుండెను. ఇంతియగాక సకాల మునకు ముద్రణ గావలయు నను చింత, విరివిగా ప్రచురింప వలయు నను కాంక్ష, పత్రికను నయనానందకరముగా నొనర్చ వలయు నను కోరిక, మాతనిమనో వేదనకు ముఖ్య కారణములైనవి. కొన్ని సమయము లందాతడు "నిష్కారణముగ ఈ జంఝాట మున తగులు కొంటినే" అని చింతించు చుండెను. ఇట్టి చింతలలో బడి యుండుట వలన న్యాయ శాస్త్ర పఠన మావంతయు గాలేదు. పరీక్షా కాలము సమీపించినది. పరీక్షకు పోలేదు. ఇట్లు మనస్సమాధానము చేసి కొనెను. "ఇది మొదటి సంవత్సరము గావున ననేక యిబ్బందుల పాలు గావలసి వచ్చెను. రాబోవు సంవత్సరమునకీ పను లన్నియు క్రమ పద్ధతికి వచ్చును అప్పుడు నిశ్చింత గలుగును. నాలుగు పంక్తులైనను సరిగా వ్రాయజాలని జడులు సునాయాసముగా గెలుపొందు చుండ నేను కృతార్థుడగాజాలనా! తప్పక జయముగాంచెదనని." జానకమ్మ యీవార్త విని మిమ్ముల నిది పాడు చేయునని నే నారంభ మున నే చెప్పితిని. నావాక్యము లప్పుడు ములుకుల వలె దోచినవి. వీరు నుగుటయె గాక నన్నును మంచితి రని పలు విధముల తనకున్న వ్యసన మంతయు వెల్లడించినది. పెద్దవాడైన తండ్రి సహిత మసంతుష్టుడయ్యెను. బంధువులు గూడ ప్రస్తుతమీ పని మాను కొనమని హితమొసంగిరి. న్యాయవాద పరీక్ష నిచ్చిన పిమ్మట యిట్టి దేశోపకర కార్యములు జేయ వచ్చుననిరి. కాని మన కథా నాయకుడొక పర్యాయము మీ రంగమున కాలుంచి వెను దీయుట ధీర పురుష లక్షణము గాదని తలంచెను మరు సంవత్సరము న్యాయ వాద పరీక్ష నిచ్చి తీరెదనని మాత్రము కృతనిశ్చయుడయ్యెను.

రెండవ సంవత్సర మారంభ మగుట తోడనే విరివిగా ॥ లా ॥ గ్రంథములను బ్రోగు చేసెను. కాల నిర్ణయ పత్రిక నేర్పరచెను. దినచర్య వ్రాయ నారంభించెను. నిమిత్తము లనయు చంచలచిత్తమును పలు విధముల నిర్బంధించెను. కాని చిరుదిండి దిన నేర్చిన నాలుకకు నిత్యాహారము ఎట్లు రుచించును. ॥ లా ॥ గ్రంథములలో, ఆపద లాలిత్యము, ఆ మాధుర్యము, ఆయుక్తి చమత్కారములు, తగవులు నామ మాత్రమునకైన నుండవు. వక్రధర రావునకు ॥ లా ॥ పఠనమున నిరుత్సాహము గలుగు చుండెను. పత్రికా విషయక చింత యున్నంత వరకాతడు . తా[illegible] రియుడుగ కన్పడు చుండెను. ॥ లా ॥ గ్రంథముల యందాతని మనసు జొచ్చుట [illegible] ము గలుగు చుండెను. తాను న్యాయ వాద పరీక్షకు బైన [illegible]

మొఁగినది "అభావే శాక్తి," యను న్యాయము నడిపోయెను.

ఒక దినము జానకమ్మయిట్లనినది. "ఇదేమి ఘోరము. మగల లాగ్రంథముల యందు యిష్టముగ కలిగినట్లున్న దే!

చ. అవును. నా మనస్సటు దిరుగ కున్నది.

జా. చాల కష్టము" ని యూరకుండెను.

చ. కష్టమా! కాదు. అయినను నేను భయపడువాడను గాను. కాని నాకు న్యాయవాదవృ న్యాయయుక్తమైన దను నమ్మకము లేదు. వకీళ్లు పనుపాట్లు జూచిన కొలది నాకీ వృత్తి యందు విముఖత్వము గలుగుచున్నది. ఈపట్టణమున నెందరో వకీళ్లు బారిష్టరులు గలరు. వీరిలో నొక్కనికి ని దయా దాక్షిణ్యము లున్నటుల గానరాదు. ఏదో వ్యసనము లేని వాడొక్కడును లేడు. గర్వ ము, ఆడంబరము, నీవృత్తికి ప్రాణ సమము. వీనిని వీడిన నాడు, గడచుటయే కష్టము. వీరిలో కొం దరైనను జాతీయాపసరములలో పాల్గొని నమకీర్తి కాముకులై, స్వలాభాపేక్షతో దాని జీవింతురు. వీరి జీవిత మంతయు స్వోదర పోషణముననే గడచిపోవును. మన దేశమున గల మేధావు లందరి దేవాలయపు పూజారులే యగుచున్నారు. అందువలన మన జాతీయతాభివృద్ధి కాటంకము గలుగుచున్నది. సర్వ కార్యముల యందు మనస్సు ప్రధానము. సక్కవిన చూమ. స్వలాభచింత గలిగి జాతీయ వాదులలో నొక్కడుగ నున్న మాత్రమున దేశాభివృద్ధి కాజాలదు. వస్తువులను, కూ లీలను హరతాళములఁ జేయ ప్రోత్సహించు నాయకులే వేళ తప్పక సకాలమునకు న్యాయస్థాన ములకు వెళ్లుచుండుట మనము చూచుచున్నాము. ఇట్టి వార లెన్ని తీర్మానము లొనర్చి నను ఫ లవంతములు గావు. ఈ మహానుభావులే తమయాదాయ భంగము గాకుండునటుల దేశీయ మ హాసభ ఈస్టరు డిశంబరు సెలవులలో జరుప నిశ్చయించినవారలు. ఇదియే వర్తమాన కాలపు నుగడ. ఇందుకై మనము పాశ్చాత్య నాగరికతకు గృతజ్ఞతాబద్ధులమై యున్నారము. మనవిద్యా వంతులలో నధిక భాగము ధనాశాపిశాచబద్ధులై పరుల యార్జనముపై నాధారపడి యున్నారు. మధుమక్షికములు గాక పిపీలికములై వరలుట యీకాలపు మర్యాద.

ఈ విధమున చక్రధర రావు ప్లీడరు వృత్తి ననేక తీరుల దూషించెను. జానకమ్మ వినఁజాలకపో యినది. ఇట్లనినది పూర్వము మీకిట్టి యభిప్రాయము లేకుండెను.

చ. అప్పుడా వృత్తి సమ్మోహనము పాలు చేసినది. అనుభవము చాలదు.

జా. పత్రికలపై మీకింత యభిమాన మెందుకుఁ గలిగినదో! తెలియ జాలకున్నాను. నేనుజూచినం త వరకు మొఱ్ఱోయని యేడువని పత్రికాధిపతులు లేరు. ఒకఁడు క్రొత్త చందాదారుల జేర్చిపె ట్టవేడుకొనుచుండును. మరొకఁడు చందా నివ్వని ప్రాత చందాదారులఁ బ్రతిమాలు కొనుచుం డును. వేరొకఁడు కాగితములు కరవని యేకరువు పెట్టుచుండును. విద్యాసంపత్తి గలవాడెవ్వఁడు నిట్టి పనికి బూనుకొనఁడు. డిగ్రీని పొందజాలని వాఁడును యేమియు తోచని వాఁడును మాత్రమే పత్రికను వెల్లడించి కడుపు గాలి చచ్చుట కన్న గంజి మెతుకులైన దొరకు నని నానా పాట్లు ప డు చుండును. అనేకులు దేశాంతరముల కేగి బారిష్టరులు, డాక్టరులు, ఇంజనీర్లు, సివిలు సర్వీసు [illegible]యి వచ్చుట జూచుచున్నాము. కానియెడిటరులై వచ్చుటకు విదేశములకు పో [illegible] లేదు. [illegible] ప్రయాసల కోర్చి విద్య నార్జించిన పిమ్మట సుఖముల న

సుఖ జీవనమునకే దారిద్ర్య దేవత వారి యింటను కేవలు యిచ్చి గింపుచుండుట వారి ప్రభువుగల వారి సంగతి మాత్రము నేను చెప్పఁజాలను.
చ. జీవితంలో దారిద్ర్యము ధనార్జనముగాదు.
జా. మీరీ మాట మనసున నుంచు కొని న్యాయ వాదులు పరధనా పేక్ష పరులని నిందింపఁదొడ గిరి. పత్రికాధి పతు లెవరి సొమ్ము దిని బ్రతుకు చున్నారు?
చ. పత్రికాధి పతులు పరార్జితమును దిను చున్నవా రైనను వారు తమ జీవిత మును ధారవోయుదురు. దేశ, జాతి, మతాధి మానములు గలిగి తత్సేవ యందు లీనమై పోవుదురు. వకీళ్లవలె వేషములు వేయరు. అబద్ధములు పలుకరు.
జా. మీ వాదము యుక్తి యుక్తముగ లేదు. వకీలు తన పార్టీ పక్షమున సాహాయ్యకముగ వాదము లు సలిపి వారిని రానున్న కష్టముల నుండి తప్పించుట లేదా? పత్రికాధి పతుల గడన యెంతె న్యాయ సమ్మత మైనదో వకీళ్ల సంపాదనయంతె న్యాయ యుక్తమైనది. న్యాయ వాది లక్ష్మీ కటా క్షము గలిగి పంచ భక్ష్య పరమాన్నములు గుడిచిన, పత్రికాధి పతి పెద్దిసమ్మయనుగ్ర హామునకు పా త్రుడై గంజి త్రాగి సంతోషించును. ఇంతియ భేదము.
చ. న్యాయ వాదుల గడన న్యాయ యుక్తమైన దని నేనెన్నడును నొప్పుకొనఁజాలను. ఒప్పు కొనినను వకీళ్ళందరు సుస్థితి యందున్నారని నమ్మఁజాలను. మన దేశమున పత్రికా ప్రచార మంతగా లేదు. ఇందు చేతనే పత్రికాధి పతులు నిర్భాగ్యు లగు చున్నారు. యూరపు అమెరికా దేశము లం దు పత్రికాధి పతులు కోటీశ్వరులు గలరు. ఈ కాలమున దేశ నాయకు లనిపించు కొన దగిన వారు సహితము పత్రికాధి పతులే. ఎందరో పత్రికల నాధారము జేసి కొని ధనాఢ్యులైన వారుగలరు.

ఇట్లనేక విధముల చక్రధర రావు తర్కించెను. తలసి నంత విద్యా సంపత్తి లేని కారణమున పత్రికాధి పతు లిట్టి హీనదశ ననుభవించు చున్నారని నిర్ణయించెను. ధనము, గౌరవము కీర్తి సంపా దించుటకు కింతకు మించిన మరియొక వృత్తి లేదని ధృవపరచెను. మన దేశమున సత్య ప్రకటనము గావించు టకును, న్యాయ నిర్ణయము చేయుటకును ననేక మార్గములుగలవని వాదించెను కానిజా నకమ్మ దృక్పథమున జయ శీలుడైన పత్రికాధి పతి యొక్కడును లేడు. దృష్టి మాంద్యము గల వా రికి మార్పు వస్తువు లెట్లు గన్పించును?

(౩)

పదియారు సంవత్సరము లైనది. చక్రధర రావు పత్రికా ప్రపంచమున నపారమైన కీర్తి నా ర్జించెను. జాతీయ కార్యముల యందు వలయు నంత శ్రద్ధ పుచ్చు కొనెను. పుస్తకముల వ్రాసెను. ది న పత్రిక నొకటి వెల్ల డించెను. అధి కారులతో మంచి పరిచయము సంపా దించెను. బిడ్డలు గలిగి రి. పెద్ద కుమారుడు బి. ఏ. చదువు చుండెను. తదితరులు చిన్న తరగతుల యందుండిరి. పై దృష్టికి వారి సంసారయాత్ర సౌఖ్యప్రదము గా నున్నటులఁదోచు చుండెను. కాని, యాదాయము వ్యయము ను కష్టముగా భరించు చుండెను. పిత్రార్జిత మగు నాస్తి యంతయు మాయ మైనది. ఋణము స హితము లేక పోలేదు. చింత గలుగు చుండెను. న్యాయాన్యాయ విచారణ లేక దోచు ...
పరు కాన్లకు, వకీళ్లకు గలుగు గౌరవ మాపనికి గలుగుట లేదని తో...

ఎంత విచారము గ్రస్తు పడు చుండెను. పుర వాసులు ప్రజా హిత కార్య ముల యందిపనికి సహాయ ఉ లేని నమ్మి యుండిరే గాని ప్రత్యక్షముగా పత్రిక కటనము గావించు యాభి ప్రాయము వారి కి ష్ణమును గలుగ లేదు. తానెంత కష్ట పడు చుండినను మంచి చెడ్డలు విచారించు వారు లేరని పత్రికా నిర్వహణమున విముఖత్వము జూప నారంభించెను; గాని పూర్తిగా వదల జాల కుండెను. ఆతనిలో నిప్పుడా పట్టు దల లేదు. ఆతని లేఖిని యందా యుత్సాహమును లేదు. "సంఘ సేవ" యందిప్పుడా వ్యాసములు కానరావు. పాఠకులకు వెగటు గలుగు చుండెను. కార్య భార మంతయు అసిస్టెంటు ఎడిటరుల పై విడచెను స్వతః పని తక్కువ చేయు చుండెను. ఆరంభమునందే సక్రమ పద్ధతులపై నడుప బడినది గావున పత్రిక సకాలమునకు వెలువడుట కే యాటంకమును గలుగ కుండెను. అది తన పూర్వపు ప్రతిష్ఠపై నమ్మకము పోవుచుండెను.

"సంఘసేవ" ప్రథమమున దేశము ప్రబోధము గావించినది. నూతన పత్రిక లెన్నియో వెలువడినవి. ఆ పత్రికల తీవ్ర ప్రయత్నములు "సంఘసేవ"ను వెనుక త్రొక్కినవి. దీనికి గల పలుకు బడి సంట గలసినది. "క్రొత్త పత్రికల సమ్మానింప సాగిరి. చక్రధరరావు, మరల నొక పర్యాయము ఈ శకటమునకు బల మొసగ నూహించెను. కాని తనలో పూర్వపు ధైర్యము లేదు. సహాయకులు లేరు. నిరాశతో నలువైపుల దృక్కుల సారించి యూరక కుండు చుండెను. తనలో నిట్లు తలపోయు చుండెను. "నాజీవిత మంతయు ప్రజాహిత కార్యములందు గడపితిని. నష్టముల నొందితిని. ఋణ భారమున క్రుంగితిని, ఇన్నియేండ్లు బడి పండించిన పంట పూర్వమునాడు మాత్రా సంతృప్తులుగ నున్న వారలు నన్ను గావని కోసి కుప్పలు వేయు చున్నారు. నేనున్నన్నో కొడవలి పట్టుకొను శక్తిగూడను లేక వారి ముఖావలోకన జేయుచు నూరకుండ వలసిన వాడ నైతిని." "సంఘసేవ" పలుకు బడి గలపత్రిక. నూతనోత్సాహము గల నవయువ్వను డొకడు తనకు సహాయార్థము నిలచిన చాలును. తక్కినవానిని మించి పోగలనను దృఢ విశ్వాస మాతనికి గలదు. "నా పెద్ద కుమారునికి ఈ వృత్తి యందభిమానము గలదు. నిర్వహింప సమర్థుడు కూడ" అని తలపోసెను. వెంటనే భార్యకు యిట్లనుగు నని మౌనముగు దాల్చెను. ఇట్టి చింతలలో రెండు సంవత్సరములు గడచినవి "సంఘసేవ" దివాలాతీయ సిద్ధమైనది. చక్రధరరావునకు నన్యముద్రోచమికి కడసారి ప్రయత్నము చేయ కృత నిశ్చయు డయ్యెను. ఆతని జీవితఫలితమున దగినదీ పత్రిక యొక్కటే. దీని బ్రతుకు చావులపై దేశముయొక్క మంచిచెడ్డ లాధారపడి యున్నవి. ఆతనియారోగ్యము చెడుచుండినను సరకు చేయక పనిచేయ నారంభించెను. ప్రాణములు పోయినను పోవుగాకయని గట్టి పట్టు బట్టెను. దివా రాత్రములు విరామము లేక వ్యాసములు వ్రాయ దొడగెను. "సంఘసేవ" జీవ కళలతో నగల ప్రజాను గ్రహము వడసినది. సమ కాలికులు దాని వ్యాసములను తమ పత్రికలలో నెత్తి వ్రాయ సాగిరి. దుందుభి నాదము దిగంతముల వరకు వ్యాపించినది.

పత్రిక యెట్లెట్లభివృద్ధి గాంచుచుండెనో; అట్లట్లే చక్రధర రావున కారోగ్యము చెడు చుండెను. బలహీనము సువ్యక్త మగుచుండెను, రక్త పటుత్వము తగ్గుటచే ముఖవర్ణము మారు చుండె[illegible]యిట్లుండియు నర్ధ రాత్రము వరకు పనిజేయుచునే యుండెను. దేశమందంతటను కార్మిక[illegible] సంచలనము జరుగుచుండెను. ఒకనాటి పులాహార్చు దుందగను లీకనినూరకుండనివ్వని గాథ సాగెను.

శ్రీ సాంబ సదాశివాయ నమః.

శైవప్రచారిణి.

మాసపత్త్రిక.

సంపుటము. ౨	రక్తాక్షి నామ సం॥ ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ.	సంచిక. ౧

విజ్ఞాపనము.

పాఠక మహాశయులారా!

తా మత్యంత దయార్ద్ర హృదయమునఁ బ్రేమించి పోషించు తమ శైవ ప్రచారిణీ పత్రికా పుత్త్రికా రత్నము, బాలారిష్ట భాజనము గాక, ప్రతిపచ్చంద్ర కళవలె దిన దినాభివృద్ధినొంది భవద్వార సహాయ మపేక్షించక, పరమేశ్వరానుగ్రహమున సంవత్సరము గడపినది. జన్మదినోత్సవముచేయఁ దలంచితిమి గాని, కొన్ని గ్రహములు వక్రించి యుండుటచే, సుముహూర్తము ఏర్పడమికి కుదరక ప్రస్తుతము విరమించితిమి. ద్వితీయ వత్సర మీ పత్త్రికతో నారంభమగుచున్నది. మతాభిమానులు - భాషాభిమానులునగు మా రాజపోషకులు - ప్రధాన పోషకులు - అభిమానులు - చందాదారులు - తమ ముద్దు బిడ్డను - అల్లారుముద్దుగా నిత్యము కర కమలముల నాడించుకొను తమ బాలికా రత్నమును - విద్యాపాన సమయము లందుఁ జల్లని పల్కులచే, తత్త్వామృత పానమునందు యుక్తమై మొదించు తమ పత్త్రికా పుత్త్రికను, గతవత్సరము మాదిరి యుండనీయక మరియు ముద్దుముద్దుగా నాదరించి పోషింపఁ గలందులకు గోరుచున్నారము.

సిద్ధాంతోత్తర కౌముది.

౧

మహాత్ముల హృదయములు నిర్మలములు- వారివాక్కుల మృతోపమానములు. వారి యుపదేశములు హితబోధకములు-వారి యాచారములాచరణీయములు- వారు గతించినను, వారిధర్మములు- వారి భావములు- ఆదర్శప్రాయములగుచుండును. వారి గ్రంథరత్నములే వారిప్రతిబింబములై ప్రతిమానవుని మానసపద్మములఁ జిత్రించుచుండును. వారు తమ శక్తికొలఁది మాతృసేవఁ జేసిధన్యాత్ములలో నగ్రాసనమునలంకరించుచుందురు.

అట్టి మాతృసేవాధర్మ నిర్వహణపరతంత్రులలో, నగ్రేసరు లుద్భటారాధ్యుల [ముదిగొండ] వీరభద్రారాధ్యులవారు. వీరు, పురాతనశైవాగ్రేసరుల గ్రంథ సందోహమును, నిగమాగములను సవిమర్శముగాఁ గాంచి 'ఆహ్నికము - అంత్యేష్టి- చిన్మయదీక్ష." అను గ్రంథత్రయమును విరచించిరనియు మఱియుఁగొన్ని గ్రంథరత్నములు రచించిరనియు నందురు. కాని, పైనుదహరించిన- ఆహ్నికము- అంత్యేష్టి చిన్మయదీక్షయను నవి ప్రత్యేక పుస్తకములు గాక యొక పుస్తకములోని భాగములైయున్నవి. ఆ పుస్తకనామమే "సిద్ధాంతోత్తరకౌముది" ఈవిషయమై తద్విరచితాహ్నిక ప్రకరణమున నిటులనఁబడినది.

శ్లో. సంవీక్ష్య శైవశాస్త్రాణి సారముద్ధృత్య సర్వదా
వీరశైవోచిత శ్రీమత్సిద్ధాంతోత్తర కౌముదీం
వక్ష్యే సంక్షేపత శ్శ్రీమద్గణేంద్రాన్ హృది భావయన్.

శైవ శాస్త్రములఁజూచి గణేంద్రుల హృదయమునఁ దలంచి సంక్షేపముగా, వీరశైవోచితమగుసిద్ధాంతోత్తర కౌముదిని వచింతు ననుటచే నీగ్రంథమునకుసిద్ధాంతోత్తర కౌముది యనియే పేరని తేలుచున్నది. మా కార్యాలయమున రెండు- ఆహ్నిక గ్రంథములు గలవు. ఒకటి నవాబుపేట- విశ్వనాథారాధ్యుల వారిచ్చినది. రెండవది. ఈమని గ్రామ వాస్తవ్యులగు తాటికొండపూర్ణయ్య శాస్త్రిగారొసగినది. రెండవ ప్రతియందుఁజట్టచివర "ఇతివీరశైవ సిద్ధాంతోత్తర కౌముద్యాం శివపూజా విధి స్సమాప్తః" యని యుండుటచే గ్రంథనామ మదియేమో యని సందేహము గలుగుచున్నది. మొదటి ప్రతియందు. శ్రీమత్సిద్ధాంతోత్తర కౌముద్యాం" యని యుండుటచేదీనికి సిద్ధాంతోత్తరకౌముదియని "శ్రీవీరశైవ సిద్ధాంతోత్తర కౌముది" యనియు రెండు పేరులను వాడుచు న్నట్లు.

[illegible] ప్లేగు మహమ్మారి తలవంపు.

బ్ర॥ శ్రీ॥ శివపురపు రాజయ్యగారి యాహ్వానము పై మేము కార్తీక మాసమున షట్త్రింశత్తత్త్వ స్ఫోరకముగా 36 దినములు సభ జరుగునని వ్రాసియుంటిమి. వారును సేవకార్య నిర్వహణ పరతంత్రులైరి. అనంతరము సికింద్రాబాదు నగరమున ప్లేగు వ్యాపించినది. అతిభయంకర మగు ప్లేగు వ్యాధి నామశ్రవణ మాత్రముననే చాలమంది దిగులొందు చుందురు. సికింద్రాబాద నగరవాస్తవ్యులు, చాలమంది గృహములు వీడిపను చున్నటుల సర్వాకర్ణికగా వినుచుంటిమి. కాన, నట్టి ప్రదేశమునకు మాహేశ్వర బృందము వచ్చుటులు దోసదు. నాగరకులే యొండెడి సనుచుండ నితరదేశస్థులెట్లు రాగలుగుదురు? ప్రస్తుతము సభలు జరుగు సూచనలు గాన్పింపవు. ఆహా? కానొకటి తలచిన దైవమొకటి తలచునను లోకోక్తి సూనృతోక్తియే గదా?

వదంతి.

కృష్ణా మండలములోని "వేములపల్లి" యను యగ్రహారమున కార్తీక మాసమున నొకసభ సమావేశము చేయుటకై భండారు వారొక వేయి రూప్యములు మూలధనము సంచి తీసినదియు, శ్రీ. లో. శ్రీపతి పండితారాధ్యుల శివానంద శాస్త్రిగారు, ఆసభా కార్య నిర్వహణ యాగదీక్షితులైరనియు వదంతి కలిగినది. అగ్రామ వాస్తవ్యులు యథార్థమును ప్రకటించి శైవమహాజనుల సంశయము తొలగ జేయుదురు గాక.

గ్రంథస్వీకారము

శారీరక ధర్మబోధిని.

ఈగ్రంథమును జిరకాలము క్రిందటనే బ్రహ్మశ్రీలగు విశ్వనాథ శాస్త్రిగారు (గ్రంథప్రచర కార్యభారము) మాయభిప్రాయ మునకై యొకప్రతిని బంపియుండిరి. మేము కార్య గౌరవమున, వెంటనే మాయభిప్రాయమును దెలుపజాలమికి విచారపడుచు నిపుడు దెలుపు చున్నారము.

ఈగ్రంథమును బ్ర॥ చిపురుపల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు రచించిరి. ఇందు కూనేత్రభృతుల- ముఖవైఖరీ విద్య- అభినవ వైద్య శాస్త్రము- మున్నగు వానియందలి. వివస్త్రి స్నానము దివా మైథునము మొదలగు విషయముల ఖండించి వానిచే నష్టమేగాక నష్టపెట్టి పడిరని తలచు కటిలింగస్నానము- ఉపవాసము మొదలగు నవి మన పూర్వులే కనిపెట్టి యున్నారని సాధించ బడినది. ప్రకృత కాలమున నిట్టి గ్రంథములు లేమిచే చాలమంది దురాచార పరులగు చున్నారు. శాస్త్రిగారీ చిన్ని గ్రంథమున సత్యవసగము లగు - అవబోధము- శౌచము- గండూషము- ఆహారము- బ్రహ్మచర్యము మొదలగు విషయముల బాల బోధకముగా వ్రాసి వైరొఖంతి ద్విజాంధ్రుల కృతజ్ఞతకు పాత్రులైరనియే మాయభిప్రాయము. వలయువారు చిపురుపల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు- మాకీస పేట- తెనాలి- అగ్రహారమునకు వ్రాయవలెను. వెల. 0

ఉగాది సంచిక.

ఇది నీలగిరి పత్రికాధిపతులచే నియుక్త నాథమై మాకు బంపఁబడిన ప్రథమ సంవత్సరాది సంచిక. మనోహరంగులు గల ముఖపత్రముతో ముద్దులొల్కుచున్నది. ఇందు నాల్గు గ్రంథ మానసములు ... "గా స్త్రైకభక్తిని - రాజభక్తిని - బురికొల్పుటకై మొదట శ్రీకృష్ణుని చతుర్విధ లీలలను, తరువాత "గా ... ప్రజాకం జనలబ్ధ ..." అను మహాకవి కాళిదాస సూక్తికి నిలయమగు నిజాం ప్రభువుగారి చిత్ర పటమును, పదంపడి వారి మంత్రి పుంగవులును చిత్రింపబడి యున్నారు. మొత్తము ప్రముఖుల చిత్ర పటములిందు 47 గలవు. ఆంధ్ర మహాశయులచే వ్రాయఁబడిన వివిధ విషయక వ్యాసములు గలవు. పత్రి... నాధిపతులు - పత్రికా కార్య నిర్వహణమున ఋణ గ్రస్తులయ్యు ... మానవగు నిట్టి యమూల్యమగు సంచికను ప్రసాదించుట, నిరుపమానమగు వారి దేశభక్తిని సూచించు చున్నది. " యావత్తు మందలి విద్యాధిపుల కందఱు కవ కాళె మొసంగ నెంచి వారి వారి కథనము దేశాది ... జాలు సహితము వ్రాసి విన్నవించు కొంటిమి. కాని, మహా ఆంధ్ర విద్యాధికులు చూపిన యాదర ... నెంతవరకో యీ సంచిక యోగ్యక్త పరచు చున్నది. " అను వచనములు, విద్యాధికుల మనముల మందైనను కరగించి సకాలమునకు వ్యాసముల బంపించు గాక. సంచిక సర్వాంగ సుందరి యనియే, మా యభిప్రాయము.

తెలియవలయువారు. నీలగిరి పత్రికా కార్యస్థానము- నల్లగొండ (నైజాం) అని వ్రాయవలెను. నీలగిరి చందా దారులకు 1—0—0 ఇతరులకు 1—8—0—

సంపాదకుఁడు

శైవప్రచారిణీ గ్రంథభాండాగారము.

నెం॥ గ్రంథనామము. సంస్కృతము. తాళపత్రగ్రంథము. గ్రంథకర్త. గ్రంథప్రదాతలు
" " " " " లేక తెలుగు " లేక వ్రాతప్రతి " " " " " " గ్రామము "
" " " " " " " " " లేక ముద్రితగ్రంథము. " " " " " "
౩ " ఆహ్నికము. " సం॥ " " తాళ...ము మునిగొండ మునిగొండ,, విశ్వనాథా
" " " " " " " " " " " " వీరభద్రారాధ్యులు,, రాధ్యులు
... ... నవాబుపేట
౪ ... ... ఆహ్నికము ... ... తాడికొండ,, పూర్ణయ్య
... ... శాస్త్రిగారు యీమని

(సశేషము)

ప్రతిపాట భయంకరునిగాఁ జేసి వైచినవి. ఈతని వాక్యములలో నున్న కఠినము లన్నియు నాతని ఈకఠణములే కేంద్రాన్నిని చింపర వందర చేయుటకు సహాయకారు లైనవి.

రాత్రి పదిగంట లైనది. జానకమ్మ నిశ్శబ్దముగా గదిలోఁ బ్రవేశించినది. నీవును వెనుకటివా లేని ముఖము కాంతి హీనముగ గన్పడు చుండెను. ఆతనినేత్రాని దొక వ్యాసమును వ్రాయుచుండె ను. చక్రధర రావు దీర్ఘాలోచన పరవశుఁడై యుండెను. భార్య వచ్చినసంగతి యాతనికే మాత్రము తెలియదు. జానకమ్మ జాలి గొలుపు మాటలలో నిట్లనినది. “ ఇకనైన చాలించుడు. అర్ధ రాత్రము కావచ్చి నది. అన్నము నీరగు చున్నది. ”

చక్రధర రావు, ఉలికిపడి భార్యను జూచి యిట్లనెను. “ అర్ధ రాత్రము కావచ్చినదా! లే దు. ఇప్పుడు గదా తొమ్మిది గంటలు కొట్టినది. నాకిప్పు డాకలి యగుట లేదు. ”

జా. ఆకలి లేకున్నను కొంచ మేదైన దినుట మంచిది.

చ. ఒక కబళ మైనను దినను. నాకీ వ్యాసము నిప్పుడే పూర్తి గావింప వలసి యున్నది.

జా. లేన్ని మానిన ధర్మము, మొదలు చెడ్డ బేరము గలదా? పూర్తిగా శరీరారోగ్యము చెడిన పి మ్మటనిరాకేమి సాధింపఁ గలరు. ఔషధ మైనను బుచ్చు కొనరు.

చ. దేశమంతటను ప్రబలి యున్న యీ నరక యమున నాశరీర సౌఖ్యము నేజూచు కొందునా లేక ఈయందర గోళము జూతునా? లేక వేల జనులు తల్లడిల్లు చుండ నాతను వొక్కటి యుండిన నేమి యుండకున్న నేమి. లోక కళ్యాణ మగుట ముఖ్యము గదా?

జా. తెలివి గల వాని నొకని సహాయముగా నుంచుకొన గూడదా?

చ. (నిట్టూర్పు విడచి) చాల వెదకు చున్నాను. సమర్థు డెవ్వడు దొరకుట లేదు. నాఁడి నముల నుండినా మనస్సున నొక యాలోచన గలుగు చున్నది. నీవు శ్రద్ధ తో విన దలచినచెప్పెదను

జా. ఏదైన నైన వినుటకు నాకే యభ్యంతరము లేదు. చెప్పుడు.

చ. మన సూర్య ప్రకాశరావు సంవత్సరము ఎం. ఏ. పరీక్ష యందుత్తీర్ణుఁ డైనాడు. ఈ వృత్తి యందాతనికి నభి మానము గూడ గలదు. ఈ ఘన కార్య నిర్వహణమునకై మాత్రమె యాతఁడు జ న్మించి యుండవచ్చునని నాకు తోచు చున్నది. ఆతని సహాయకునిగాఁ దీసి కొన్నచో.

జా. (అర్ధోక్తి యందే) తాఁ జెడ్డకోతి వనమెల్ల చెరచె నన్నట్లు మీరు చెడినది గాక వానిని గూడ చెరుప నూహించితిరా? చాలు చాలు ఇంటనుండు వారంతయు దేశసేవయే చేయుచున్న గృహభా ర మెవరు వహించెదరు.

చ. దీనికి మించిన మరియొక వృత్తి లేదు.

జా. క్షమింపుడు, మరల నిట్టి మాట లనకుడు. వాడు నాలుగు డబ్బులు దొరకు పని నేదైన జూ చుకొనును. ఇల్లు గుల్లఁజేయు నీ యుద్యోగము మీకే తగును.

చ. మన ప్రకాశము, న్యాయ వాద వృత్తి నవలంబించిన పిమ్మట పశ్చాత్తాప పడెదవు. ఆలోచింపుము తగదు.

జా. వానిచే కూలియైనఁ జేయించెదను. గాని యీపనికి మాలిన పనిని జేయ నివ్వను.

చ. నీవు నన్నొక్కడను పామ్యముగా గొని యీవృత్తి కొరగాని దని తలంచు చున్నావు. మునుపే పత్రికాధిపతు లనేకులు ధనాఢ్యులుగ నున్న వారు కలరు.

జా. ఈపనిలో బంగారు ముద్దలే సంపా దింప గలిగి నను నాప్రాణ మున్నంతవరకు వాని నీవృత్తి
లోఁ జేర నివ్వను. నా వయస్సంతయు వైరాగ్యమున గడచినది. భూలోక సౌఖ్యముల ననుభ వింప
మనస్సు వ్విళ్ళూరు చున్నది.

(4)

మన యీప్రజాహిత నాడి జాతీయా వేశమున శరీర భాగమును భరింపఁ జాలక పోయెను.
ఇంకను నారు మాసము లైనను గడువ లేదు. చక్రధర రావుపాపభూ యిష్టమగు యిబ్బాధిని వీ
డ వలసిన వాఁడయ్యెను. అతని జీవిత మంతయు సత్యా సత్య విమర్శనము నందును, పశుబల నిరో
ధనము నందును గడచినది. హేతు వాదమున ననేక తడవ లాతఁడు ద్యోగుల నిరంకుశత్వ మున
కు గురి కావలసి వచ్చెను. ప్రజలయవిశ్వాస మునకుపాత్రుఁ డయ్యెను. స్నేహితులు సహితము శ
త్రువులుగాఁ బరిణ మించిరి. అయినను నతఁడుతాను సత్యమని నమ్మిన యుద్దేశమును మార్చు కొనిన
వాఁడు గాఁడు. సౌఖ్య ప్రదమగు నైశ్వర్యమున కంటెఁ నరక తుల్యమగు దారిద్ర్యము నే సర్వవిధముల
శ్రేష్టమని తలంచెను.

ఈవార్త పట్టణ మంతయు వ్యాపించి పోయినది. గొప్ప కలకల మున్నన్న మైనది. దుకా
ణములు మూయఁ బడినవి. సమాశ్వాసక సభలు సమా వేశమైనవి. పత్రికలు పతుపాలిము వీడివేయి
నోరుల విలపింప సాగినవి. పత్రికాధి పతి, జాతీయాభి మాని, స్వతంత్ర వ్యక్తి, నిర్భయుఁడు వీగిపో
యె ననిసలు వైపుల నుండివిసాద వార్తలు రాఁజొచ్చినవి. చాలకాలము వరకు నాస్థానము మరియొ
కరిచే నాక్రమింపఁ బడ జాలక పోయినది. చక్రధర రావువ కింతటి పలుకు బడి గలడను కొనిన వా
రెవ్వరును లేరు. శవవహాన సమయమున జల్లిన నిసుకరాల సంకటి జన సమ్మర్ద ముండెను. అతని పే
రిట విద్యార్థి వేతనము లేర్పడఁ జొచ్చినవి. గ్రంథాల యములందుఁ బాఠ శాలలయందు, ప్రజలాతని
చిత్ర పటములను వ్రేలాడ గట్ట సాగిరి. పుర పాలక సంఘము వారిచే మానవ పరిమాణము గలచంద్ర
కాంత శిలానిర్మితమగు చక్రధర రావు విగ్రహ మొకటి నిర్మింపఁ బడెను

(5)

జానకమ్మకు దన కెనిమిటి సర్వజన పూజ్యుఁడని తెలసిన పిమ్మట యాశ్చర్యము గలుగక
పోలేదు. ఆమె కిప్పు డాతని దివ్య గుణ ములు, ఉన్న తాశయములు, వెల్లడి కాఁజొచ్చినవి.
వారి యుద్దేశ ములను నేనప్పు డెఱుగ నైతిని. వారికై దుఃఖింపని పురవాసులు లేరు. అనేకుల
కు వారి లేఖిని మార్గదర్శిని యైనది. వారి యుపదేశములు జ్ఞానదాయకము లైనవి. వారొనర్చి
న యుపకృతి నెవ్వరుమరువ జాలరు. నేను వారి జీవితమున కంటకము వలె నుంటిని. నామానసప్ర
వృత్తుల దగుల్కొని వారికి మనోవ్యథ గలిగించితిని. వారు నన్ను సువర్ణ మయాలంకృతగా జేసినను, ది
వ్య సౌధములలో నివసింపఁ జేసినను, కుబేరునంతటి యాస్తి సంపాదించి పెట్టినను యీయాశాగాన
ము కలిగి యుండునా? ఇందరు వారికై దుఃఖించి యుందురా? ధనాఢ్యు లెందరు లేరు. వీరు
జచ్చినను ఒరులకు తెలియు చున్నదా? వారి పేరిట విద్యార్థి వేతనము లివ్వఁబడు చున్నవట! ఈ
వేతనముల పొందుచు విద్యనభ్యసించు వారలామరణాంతము వారి యాత్మశాంతికై యీశ్వరుని వే
డకుందురా? ఛీ. నేనెంత బుద్ధిహీనురాలను. వారి యున్న తాశయములను గ్రహింపఁ జాలక పో
యితిని. ఆశాపిశాచము నాకన్నుల గప్పి వైచినదని చింతింపఁ సాగినది.
ర్తను గురించి పైవిధమున యోచించిన కొలఁది జానకమ్మకు భక్తి యధికము కాఁజొచ్చె
లతావ్యాప నముచు గాంచి సగర్వమైనది.

సశేషము.

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.



మాసపత్రిక.

సంపుటము ౧ { రక్తాక్షి నామ సం॥ కార్తిక శుద్ధ పూర్ణిమ. } సంచిక ౧

గతసంచి కానుబంధము.

సూర్యప్రకాశరావు ఎడతెగని ప్రయత్నము సలిపి కొలది కాలముననే సుప్రసిద్ధ న్యాయవాది యయ్యెను. ఆర్థిక స్థితి పూర్వముకంటె వేయి మడుగు లధికమైనది. ఈతండు జాతీయ సమరములందును పాల్గొనుచుండెను. పత్రికలకు వ్యాసములు వ్రాయుచుండెను. జానకమ్మ యిది సహింపదు. ఈ చింతలలో బడి ప్రాక్టీసు సరిగా జరుపజాలడని ఆమె యభిప్రాయము. తల్లిమనసు నొప్పింపగూడదని సూర్యప్రకాశరావు తన ఉత్సాహము నాపుకొను చుండెను.

చక్రధరరావు గతించి సంవత్సరమైనది. తద్దినమున, బంధువర్గమునకు, బ్రాహ్మణులకు భోజనములు చేసిరి. అర్థరాత్రి వరకు నిరుపేదల కన్నదానము చేయబడినది. ప్రాతఃకాలముననే జానకమ్మ బండి నెక్కినది. స్నానమునకు వెడలినది. స్నానానంతరము ఆమె పరులు నలుగురు బ్యాండు మొదలగు వాయిద్యములతో నూరేగుచు పెద్ద గుంపొకటి తనవైపునకు వచ్చుచున్నట్లు గాంచినది. ఆ గుంపునందు ముందుభాగమున సుప్రసిద్ధ స్వాములు, వారివెనుక స్థానిక సేవాసమితి యొక్క స్వచ్ఛంద సేవకులు బారులు దీసి నడుచుచుండిరి. ఆవెనుక లెక్కకు మిక్కుటముగా గుఱ్ఱపుబండ్లు, మోటారులు నడుచుచుండినవి. మధ్యభాగమున అలంకరింపబడిన సుందరమైన రథమొకటి నడచుచుండినది. దానిపైనొక దేవతా విగ్రహ ముండినది. స్వచ్ఛంద సేవకులు రథమును నీడ్చుచుండిరి. శ్రీరామనవమి గాదు. దేవుని పెండ్లియు గాదు. మరి యే దేవతా విగ్రహ మాయని జానకమ్మ యోచించుచు రథముపై దృష్టి సారించినది. వెంటనే ఆమె గుండె దడదడ కొట్టుకొన సాగినది. రథముపైనున్న విగ్రహము దేవతా మూర్తి గాదు. చక్రధరరావు ఆకృతి, పరిమాణము, రూపము, దుస్తులు, వస్త్రము అన్నియు చక్రధరరావువే. ఆశ్చర్యమైనది రథము సమీపించినది. రహస్యము వెల్లడియైనది. అది పురపాలక సంఘము వారిచే స్మారక చిహ్నముగా జేయించబడిన విగ్రహము. సర్వజనాలోకనీయముగా [illegible] విశాలమధ్యప్రదేశమున స్థాపింపబోవుచున్నారు. [illegible] శక్తి పరవశమై పోయినది. ఆమె మనసున [illegible] ప్రవహించి [illegible] శరీర[illegible] దముపై బడ వలయునని తలంచినది. అంత నామె హృదయము [illegible]

న్యాయవాదము.

[illegible] కమలవలె నుండెను. వారికి [illegible] మిత్రులైన [illegible] తరువాత [illegible] యుండిన ఇతరు లెంతటి ప్రతిష్ఠ సంపాదించి [illegible] అనుకూలమైన [illegible] [illegible] పెరవారి ముఖస్తుతుల కన్న [illegible] [illegible] లేదు. ఇప్పు డేముఖముతో వారిని [illegible] పశ్చాత్తాపముతో [illegible] [illegible] నేనపరాధిని, తమ పత్రికలో [illegible] క్లేశములను [illegible] దినములను [illegible] బాల నైతిని.

జానకమ్మ దిన మంతయు నీ చింతలలో బడి సంగ్రహించిరి [illegible] నిలువ [illegible] పోయిన [illegible] [illegible] వెకలిది

ది. సాయంకాల మొక మనిషి వెంటపెట్టుకొని [illegible] స్వామి [illegible] నాగారు [illegible] వెడలిరి

ఆకసము అరుణ కాంతుల నీనుచు డెను. సూర్యుడు [illegible] [illegible]

[illegible] చూచెను. ఇట్టి [illegible] [illegible] [illegible] [illegible] చూచెను. [illegible] సాయం [illegible] వలె [illegible] యుక్తము [illegible] [illegible] సహించినదే కాని [illegible] పోయినది. [illegible] [illegible] చుండెను. [illegible] నిద్రించు [illegible] దోసు చుండెను. జానకమ్మ [illegible] [illegible] కలిపి [illegible] [illegible] పైబడి పోయినది. ముఖాచ్ఛాదనము [illegible] కలిపి [illegible] [illegible] ఆవేశము [illegible] కలుగ లేదు.

రాత్రి తొమ్మిది గంటలవేళ్లు చేరినది. సూర్య ప్రకాశరావు భోజనమునకు [illegible]

ను. జానకమ్మను జూచుట తోడనే అమ్మా ! నేను మీ కింత వరకు ఏమి చెప్పి యుండలే. [illegible] ప్రశ్నించెను.

జా. ([illegible]) మీనాన్న గారి ప్రతినను జూచి బోయితిని. అదని [illegible]

[illegible] గాని వారే అను కొనుచున్నది.

సూ. చెన్నపట్టణము నుండి [illegible] వచ్చినదే.

జా. ఆశ్చర్యమును ప్రకటించెను.

సూ. వారు [illegible] జీవితము నంతయు న్యాయ వాదమున గడపిరి.

జా. వకీలు పని వారెంతవరకు [illegible] జేసిరి.

సూ. లేదు వారొనర్చిన వాదము [illegible] [illegible] న్యాయ వాదము [illegible]

[illegible] మావాదము న్యాయమునకు [illegible] నుండును.

జా. [illegible] నీవును అట్టి వాదమే జేయుట [illegible] కాదా ?

సూ. [illegible] లోకాప వాదమును సహించి లోక కల్యాణము [illegible] ప్రాణత్యాగము

జేయ గలను. [illegible] కారాగారమున [illegible] వలయును. వా అనుగ్రహములను [illegible] గాకలయు

ను. [illegible] సహించియు ఏకాదశీ వ్రతములు సలుప వలయును.

జా. యశము కలుగును కదా?

సూ. [illegible] కలుగును.

జా. మనము వారి [illegible] చేయ జాలకున్నను వారి జీవిత ఫలిత మనదగిన ఈ ప

త్రికను నిర్వహించిన వేని వారి ఆత్మకు శాంతి కలుగును.

సూ. [illegible] ఏకాదశి [illegible] పూర్వపు రీతినే ఉపవాసములు చేయ వలయును.

[illegible] పట్టణమున [illegible] పట్టవా [illegible]) యనునట్లు పురుషార్థము లేని బ్రతుకు బ్రతుకట

[illegible]?

[illegible] సమాప్తము.

సిద్ధాంతోత్తర కౌముది.

రెండు విధములుగా వ్యవహారము నుండినను, గ్రంథ నామము "సిద్ధాంతోత్తర కౌముది" యనియే కాని, వీరశైవ సిద్ధాంతోత్తర కౌముది యని కాదు. "వీరశైవోత్తర" యనుచోట, అ కిత- చక్రాంత- సహితాది పదములు లేక పోవుటయు, 'వీరశైవులకుం దగిన" యను యర్థము వచ్చుట ఒతకబ్బ ప్రయోగ..., ముఖ్యముగ సిద్ధాంతోత్తర కౌముది" యను వాదము సమర్థింపబడు చున్నది.

మఱియు, చిన్నయదీక్షాతాళపత్ర గ్రంథములందలి "సిద్ధాంతోత్తర కౌముద్యాం చిన్మయ దీక్షావిధిస్సమాప్తః" అను వచనము వైశేష్యమును దృఢపరచెను. ఆ శాఖవారి ముఖ్యులగు పాపయారాధ్యుల వారును సిద్ధాంతోత్తర కౌముది యనియే వాక్యములను వచించి యున్నారు.

సిద్ధాంతోత్తర కౌముది యందే యే విషయములు వదింపబడినవో, వాని నిన్నటి వరకైన అన్ని ప్రకరణములు గలయొక గ్రంథము లభించకున్నను, లభ్యములైన ప్రతులను బట్టి కౌముదీ విషయ నిర్ణయము ఘంటాఘోషముగా చేయవచ్చును. లోకారాధ్యులగు వీరభద్రారాధ్యులవారే తమ గ్రంథమునందలి విషయమును ఈ క్రింది విధముగా గన్నడించి యున్నారు.

శ్లో॥ దీక్షాం వక్ష్య కృత్స్నాం చిన్మయాఖ్యాం విహాయ్యతే, లింగధారణమాఖ్యాయ తంపశ్చాత్ప్రభృతి ...
శ్రీ లింగార్చన ప్రోక్తం దినకర్మ సమాయుతం। తేషాం సమాధి ... కాలాగ్ని భువనేశు ...
... సిద్ధా. అ.

కృత్యములనగా జన్మ మొదలుకొని, అనంతరము దినకర్మ సహితమగు శివపూజావిధానమును (లింగార్చనము) పిమ్మట సమాధివిధి (అంత్యేష్టి) యను క్రమముగ నీసిద్ధాంతోత్తర కౌముదియందు నిగమాగమ ప్రమాణముల నిరూపింపబడినదని పై శ్లోకముల వలన తెలియు చున్నది. కావున సిద్ధాంతోత్తర కౌముది యొక్క పుస్తకము నాశము లేక పోయినను, ప్రత్యేక భాగములుగా నైనను సంపూర్ణముగా నున్నదని మనము చెప్పుటలో సంశయము లేదు.

ఆ భాగములే చిన్మయదీక్ష- ఆహ్నికము- అంత్యేష్టి" యనునవి. చిన్మయదీక్ష "శ్రీమల్లికార్జున దయా లబ్ధ చెన్నసంజ్ఞకం" యని యారంభింపబడినది. కాని, అంతకు పూర్వమున్న కొంతభాగము ప్రకటింపబడలేదు. ఆ విషయము గల ప్రతి మఠ పాఠకులకు లభింప కుండవచ్చును. తాడికొండ పూర్ణయ్య శాస్త్రి గారొసంగిన మాహిష్మకమఠ- శ్రీ చింతామణి మందిరాంతర ...
ప్రస్థిత శ్రీమల్లేశ" యని గ్రంథకర్త యుపోద్ఘాతమున ...

ణం" అని చిన్నయసూరి టీకను ప్రకటించ వలసినదిగా సూచించుచు, "శ్రీపర్వతము సశ్శీర్ష పద్మసంస్థ శివాతనుః" అని ద్వితీయ ప్రకారణ మగు నాహ్నికము ప్రారంభింపఁ బడినది. కావున నిక ముందైనను ముద్రింపఁ దలచిన నీ గ్రంథము లన్నియుఁ గలిపి సిద్ధాంతోత్తర కౌముది యను పేరున ముద్రింపఁ బ్రార్థితులు.

స. శే.

ఆత్మదేవుఁడు.

ఆత్మ దేవుఁడను నొక భక్తుఁడు గలఁడు. అతఁడు బీద వాఁడు. నిత్యము కూలి నాలిచేసికొని జీవించు వాఁడు. సత్యవాది. త్రికాల మీశ్వర పూజ చేయువాఁడే, కాని, అది మానసికము. ఆతని తల్లిదండ్రులు, ఆత్మయందు మహా దేవుని నారాధించు వాఁడగుటచేఁ గాబోలు! "ఆత్మదేవుఁడ"ని పేరు పెట్టిరి.

ఆతఁడొక దినమున నొకక్షేత్ర కేగెను. తనతోటివారందఱుత్సాహముగా వరికోయుచుండిరి. ఆత్మ దేవుఁడును తన సహచరులతోఁ బాటు వరికోయుచుండెను.

సూర్య భగవానుఁ డాకాశ మధ్యమున దనతీక్ష్ణ కిరణములచేఁ బ్రకాశించుచుండెను. ఆత్మదేవుఁ డాకాశము వంకఁజూచెను. రెండుజాములైనది. తనశివపూజా సమయ మతిక్రమించుచున్నదని తలంచెను. అచ్చటనే యొక దిక్కునఁ గూర్చుండి తనచేతి కొడవలిని క్రిందఁబార వైచెను. తననీటి ముంతను దగ్గఱనుంచుకొని, కన్నులు మూసికొని ఆత్మయందు శివపూజ చేయుచుండెను.

తక్కిన కూలీలందఱు నతనిఁగాంచి పలువిధములఁ దిట్ట సాగిరి. కొందఱు "వీఁడువరి కోయఁడే" యనిరి. మఱికొందఱు "మనము ముందుకోసికొని పోయిన వీఁడు మనలో నెట్లు కలియు" ననిరి. వేరొకరు వీని కింత గర్వమే మనిరి. ఇంకొకరు "తెల్లవారినుండి వీనిని మనము పిలవక పోవుటయే గాక, యెవరిని పిల్వ వద్దని చెప్పుదము లెమ్మ"నిరి. కొందఱు "రాత్రి యన్నము లేక పోవుట చేతనో, వచ్చిన దబ్బును, దేనికైన నిచ్చి దానితో కూడియుండుట చేతనో కునికిపాటు పడుచు నిద్రించుచున్నాఁడ"నిరి. మఱియొకఁడు 'వీని కింతపొగ రేమి? మనము కోయుట యేమి? వాఁడూరకుండుట యేమి? కూలి మన కెక్కువ యిచ్చి, వీనికి దక్కువ యిచ్చునా? నేలాగికొని వచ్చెదనని పోయి యాత్మదేవుని చెయిబట్టి యొకలాగు లాగెను.

ఆత్మదేవుఁ డుగ్రుఁడై మండిపడెను. కన్నులెఱ్ఱబడినవి. పండ్లు పటపట కొరుకుచు, ఓరీ! దుర్మార్గా! యని తటాలున నేలమీదనున్న కొడవలిని తీసికొని ...వరికి వేసెను. కూలీలందఱు ఘోర కృత్యమును జూచి పసుగెత్తి, రా

రాజు నాత్మదేవుని బిలువ ఁ బంపెను. ఆత్మదేవుఁడు నిర్భయముగా వచ్చెను. అతనిఁజూచిన రాజున కెక్కడ లేని కోపము వచ్చినది. కన్నుల నిప్పుల గ్రక్కుచుండెను. "ఓరీ! నీవెందుల కక్రమముగా గూలి వానిని జంపితివ"నెను. అంత నాత్మదేవుఁడు "అయ్యా! అక్రమమేమియు లేదు. అపరాధిని మీరు మాత్రము వదలెదరా? యనెను. ప్రభుఁడు, తలనరక దగినంత తప్పువాఁడేమి చేసెనన్నెను. కూలీలందఱు "రాజా, తప్పేమియు లేదు. కూర్చొనికి కునికిపాటు వచ్చుచు కన్నులు మూసికొను చుండ మావాఁడు నిద్రఁ బోయెదవేమి? కోతకోయ వమ్మనుచు చెయి పట్టుకొని లాగినాఁడండి. అంత నాత్మదేవుఁడు, "రాజా! జరిగిన వృత్తాంతము వినుము. నేను ప్రతిదినము శివపూజ మనస్సునఁ జేసి కొనెడి వాఁడను. శివపూజ చేయనిది భుజింపను. రెండు జాము లగుటచే నియథా ప్రకారముగా నాత్మయందు శివపూజ చేసికొని దధి భాండము (పెరుగు కుండ) నైవేద్యము పెట్టుచుండగా వీఁడు నన్ను లాగినాఁడు. పెరుగుకుండ బోర్ల పడిపోయినది. కావున శివాపచారము చేయుటచే వీని తల నఱికితి ననెను.

రాజు పకపక నవ్వసాగెను. ఏమీ! పెరుగుకుండ బోర్ల పడెనా? ఇది యంతయు నబద్ధము. కాదు. కాదు. నిజము. నిజము. నీవు మంచినీరు ద్రావుము. తబోర్ల బడియుండ వచ్చునని యెగతాళి చేయ నారంభించెను. కూలీలందఱు పెరుగు లేదు గిరుగు లేదనిరి.

ఆత్మదేవుని కిక సాక్ష్యము లేదు. కూలీ లందఱు శత్రువులు. రాజు "జూటా కోరు" క్రింద నాతని గట్టివేసెను. ఆతనివాక్కుల వ్యర్థ వాక్కు లయినవి. ఆతనిమనస్సు యీయపకీర్తి నంగీకరింప నిచ్చయించ లేదు. ఆతనికి యురిశిక్షయే యనుభవించ వలసి యుండెను. అయినను నాతఁడు ధైర్యమును విడువ లేదు. మోమున చిరునవ్వును బాయ లేదు. ఆతని కంఠమున దీనస్వరము లేదు. ఆతని కాళ్లు కంపింపలేదు. అంత నాతఁడు "శంకరా మహాదేవ" యని పరమేశ్వర స్మరణఁ జేయుచు, తనచేతి యందలి కొడవలితో బొమ్మను రెండు భాగములుగాఁ జీల్చివేసెను. అందుమన కున్నటుల కేవలము మాంసమే లేదు. నరములు లేవు. మాంసమ్యము లేదు. కాని, ఆతని హృదయ పద్మమున నొక లింగమూర్తి వెలుఁగుచుండెను. ఆమూర్తి గంధ పుష్పాక్షతాదులచే పూజింపఁ బడియుండెను. తుమ్మిపూలు- మారేడుదళము లాలింగమూర్తి శిరస్సున నుండెను. ఆమూర్తికి ముందు. పంచభక్ష్య పరమాన్నాదులతో ప్రసాద మొక పళ్లెమున యుండెను. దాని దగ్గరనే యొక పెరుగు గిన్నె బోర్ల పడి యుండెను. అదియంతయు నా డాత్మయందు జేసినపూజ. నివేదించిన పదార్థము. ఆమత్కార

మున లాగుటచే మనస్సు చలించి బోర్ల పడిన పెరుగు గిన్నెయాగినై. రాజును తక్కినవారును నాత్మదేవుని నాత్మపూజను, పెరుగు గిన్నె బోర్లుటయును గాంచి విభ్రమము చెందిరి. తా మొనరించిన తప్పునకు లెంపకాయలు వేసికొనిరి. ఆత్మదేవుని యాత్మయందు వెలుంగు శివ్వాగుని నానావిధముల నుతించిరి. అపరాధము క్షమింపుమని మొఱలిడ కొనిరి. ఆత్మదేవుని హృదయము పూర్వపురీతి కలసికొని పోయినది. ఆత్మదేవుని కండలు తప్పు క్షమింపుమని నమస్కరించిరి. ఆతనినందఱు కొనియాడిరి. ఆత్మదేవుడు తానుజంపిన మనుష్యుని తిరిగి బ్రదికించెను. అందఱాతని మహిమ కచ్చెరు వొందుచు నాతని బోధలవినుచు, సత్యాంత భక్తి శ్రద్ధలతో శివపూజ నాచరించుచుండిరి. కావున నో భక్తాగ్రేసరులారా! శివపూజనే మరకుడు. శివభక్తుల నిందింపకుడు శివపురాణముల నాలకింపుడు. (శివాదన్యా నకించన) శివునికంటె వేరేమియు లేదనితలంచి, నిరంతము శివపూజ జేసి, తరించుడు. స॥

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుప బడుచున్న చక్కని తెలుగు వార్తాపత్రిక. నల్లగొండనుండి ప్రతి గురువారము వెలువడును. విదేశ స్వదేశ నిజాము దేశ వృత్తాంతములు, విశేషములు, వ్యవసాయ వ్యాపారిక విషయములు, చారిత్రాత్మక, పరిశోధక వ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అంగడిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయ గీతములిందు ప్రకటింపబడుచున్నవి సంవత్సరము చందా 4 0 – 0 విడిపత్రిక. 0 – 2 – 0 స్టాంపులకు 4 – 0 – 0 మాత్రమే బ్రిటీషు ఖిలాకావారు ముందుగా మనిఆర్డర్ పంపవలెను

పత్రికా కార్యస్థానము. నల్లగొండ (నిజాం)

* శ్రీదేవాంగ సేవ. *

ఇది ప్రతి పౌర్ణమికి ప్రచురింపబడు మాసపత్రిక. ఇందలి వ్యాసములు దేవాంగ కులజులకే గాక, జనోపయుక్తములై యుండును. ఆగమ. మత, సాంఘిక, నైతిక, విద్యా, వాణిజ్యాది విషయములు ప్రచురింపబడును. సంవత్సర చందా రూ 1 - 8 - 0 మాత్రమే. వలయువారు యీదిగువ చిరునామాకు వ్రాసినబడయగలరు.

శ్రీదేవాంగసేవా సంపాదకులు.
పీఠాపురము గోదావరి జిల్లా.

శైవప్రచారిణీ.



మాసపత్రిక.

సంపుటము ౧ { రక్తాక్షి నామ సం॥ మార్గశిర శుద్ధ పూర్ణిమ. } సంచిక 3

కుసుమాంజలి.

(శ్రీశేషాద్రి రమణ కవులు.)

శా. దాశీభూతనిరర్గళాంధ్ర కవితా, రాజ్యంబుఁ బాలించి వి
ద్యాశాలీనతఁ జూపినట్టి సుకవి, వ్యాపాశకుల్ శైవులా
వేశంబొప్ప రచించినట్టి కృతులన్, వేవేగ ముద్రింపని
న్నాశీర్వాద మొనర్తుఁ గైకొనఁ గదమ్మా శైవ సర్వస్వమా. ౧

మ. జననంబందిరి వాంధ్రరాజ నగర, స్థానంబు నందు, స్మరాలో
పశాస్త్రార రహస్యవేదులగు విద్వద్రాజులా గొల్చి, త
ద్ఘన కావ్యాను విభూషణాది కములే, గైసేతఁ గైకొంటివే
మని సంసేవుపు లెంతుఁ జేబుకొను కొమ్మా! దేశ మధ్యంబునన్. ౨

సీ. పలుకుఁబోణియు చాలు, పదముల నెలకొల్పి, కైతలల్లిన శైవ, కవులకృతులు
శివుఁడె దైవంబని, చిత్తగించిన భక్తి, యుక్తుఁడౌ కాకతీ, యుల చరిత్ర
మత సంగరములనా, త్మీయత్యాగు లైచన, పేరుశైవుల మహాత్ముల,దారి చరిత
ఆత్మనుత్సాహ, నార్థమై పఠియించ, సలిపిన తీవ్రభావముల ప్రశంస

తే. గీ. జెన్నమైపోవుచున్న ప్రాచీన కావ్య భాగములనుండి విడఁదీసి,పదిల పరచి
తీయనగు భాష లోన జిత్రించుకొనుచుఁ, గైకొనుమిదే సువర్ణపత్రి,శాకుపూర్ణి 3

మ. రసవద్వాక్యవ్యాసు లెన్ని ప్రవాసిని కళా, రంభ ప్రియా భావుకా
ప్రసకుల శైవప్రియాను లాంధ్ర మునఁ ధా, రాసిద్ధి దీపింపఁగా
నసమానబుధు తత్కృతుల్ చదివిచ్చి, కైపోక మున్నుద్ధరిం
చినయత్నము రాగలీనశుభ దృష్టిగొమ్మా సత్పత్రికా.

సీ. శేముషీ సింధుండు, శివదేవక వివర్యు, కావ్య రత్నంబులు, కానరావు
సూరిశిరోమణి, సోమనాథ కవీంద్రు, కృతి సమూహము గోచ, రింపఁ బోదు
సల్లాపవారాశి, మల్లికార్జునదేవు, గ్రంథసంచయ మవ, గతము కాదు
పాండితీ విభ్రాజి, పాప యారాధ్యుల, దివ్య కావ్యంబులు, తెలియ రావు
తే. గీ. తాళపత్రమహాగ్రంథ, తతులలోన, బడి నశించుచు నుండెఁ, బ్రింపసమితి
తల్లి! శైవప్రచారిణీ,దయదలంచి, పూర్వకృతులుద్ధరింపఁగాఁ,బూనుకొమ్ము.

ఉపమన్యు చరిత్ర.

వ్యాఘ్ర పాదుఁడను మునీంద్రుఁ డొకఁడు గలఁడు. అతఁడు తనతపో మహిమ చే శివుని మెప్పించి సుగుణాల వాలుఁడగు నొక కుమార రత్నమును గాంచెను. ఆ బాలకుని పేరు, ఉప మన్యుఁడు. ఉప మన్యుఁడు శుక్లపక్ష సుధాంశుని పగిదిది నదినము స్వగృహమునఁ బెరుగు చుండెను.

ఉప మన్యునికి మూఁడవ వత్సరము వచ్చినది. అతఁడు తన మేనమామయగు వసిష్ఠుని కుమారులతో నాడుకొను చుండెడి వాఁడు. ఒక దినమున నుప మన్యుఁడు మాతులాశ్రమమునఁ దియ్యని గోక్షీరమును ద్రాగి కొంత సేపు యాడుకొని యింటికిఁ జనెను.

ఉపమన్యుఁ డొక దినమునఁ దల్లిని “ నాకు గోక్షీర మీయుమనియడిగెను. అంత నాతని జనని నాయనా ? మనకు గోవు లెక్కడివి. ఇంటి యందుఁ బాలున్నచో నీకీయక యితరుల కొసగుదునే ? యని” చెప్పి గృహ కృత్య పరతంత్రు రాలాయెను.

వసిష్ఠుని కుమారుఁ డపు డచ్చటికి నాడుకొనవచ్చెను. అతఁడు నేనిపుడే పాలు ద్రాగితిని. నీకు పాలేవీ? యని పలికి పకపక నవ్వ నారంభించెను.

ఉప మన్యుని కెక్కడలేని దుఃఖమువచ్చినది. వెక్కి వెక్కి యెట్టయెవరకుఁ బెద్దగా నేడ్వ నారంభించెను. తనముద్దు పట్టి యేడుపు ధ్వనిని యుప మన్యుని జనయిత్రి వంటయింటి నుండి పరుగెత్తు కొనుచు నేగు దెంచెను. పయిట చెరగున తన కుమారుని కన్నీరును దుడుచుచు “ నాయనా? ఏల దుఃఖించు చుంటివి. ఎవరైనను గొట్టినారా? ఎక్కడ నైనను పడితివా? ఏమైనను గావలయునా? యని పలు విధముల బుజ్జగించి యడిగెను. ఎట్టకేలకు నుప మన్యుఁడు తన దుఃఖమునుఁగొంచెమాపుకొని, గద్గద స్వరమున, పాలీయక పోతివిగదా! యనెను

కుమారా! దీనికే నీవింతశోకింప వలెనా? నీకుఁ గావలసినన్ని పాలు తెచ్చెద్ధువకు మని యాతని జనని పలికెను. “ నాకిప్పుడే తెచ్చి పెట్టుమని యా[illegible]సాగెను. అంతఁదల్లి లోనికేగి ఉంఛ వృత్తిచే నార్జింపఁ బడిన బి.

య్యపు గింజలను మెత్తగా పిండి యగునటుల నూరి, ఆపిండిని మంచినీటి యందుం గలిపి, తీసికొని పోయి "కుమారా? ఇదుగో పాలు త్రాగుమని యొసగెను. అంత నా బాలకుండు కొంచెము త్రాగి" అమ్మా! ఇవిపాలుగావు. బియ్యపు పిండి కలిపి తెచ్చితివా? యని యా కలశము నవతల పారవైచి యచేత నగు లకుసు జాలి గొలుపు నట్లు దుఃఖింప నారంభించె.

అప్పుడా బాలకుని కందోయి నూడిగారు నశ్రు బిందువులం దనకరకమలమునం దుడుచుచుం, దానును, నత్యంత దుఃఖార్తయై, "పుత్ర రత్నమా! రాజ్యము గాని, స్వర్గముగాని, క్షీర సంపత్తిగాని, యేది యైనను, శివభక్తి లేనిది-శివారాధన చేయునిది సంభవింపదు. నీమేనమామ గృహమున నీవొకనాడు పాలు ద్రావుటచే నన్నిట్లు బాధింప నారంభించితివి. ఆతండు శివునారాధించి కామ ధేనువును జైకొనెను. పూర్వ జన్మమున మనము శివారాధనము చేయమిచే నీ జన్మమున గుక్కెడు పాల కైనను నోచుకొన నంత దరిద్ర మనుభవించు చుంటిమి. "అని విలపించు జనని వచనముల నాలించి, ఉప మన్యుండు "జననీ! అదియా? గోక్షీరము నాకు లేమికిం గారణము. అయినచో, నేంపుడే మహాదేవుని గూర్చి, ఘోరతపం బాచరించి, కావలసినన్ని పాలు తెచ్చెదను; శోకింపకుము. అనుజ్ఞ నిమ్మని తల్లి యానతి శిరసా వహించి తపస్సున కేగెను. ఆహా! ఆ బాలకుని-దృఢ ప్రతిజ్ఞ. ఆపసిపాపని యుత్సాహము- ఆతనికి దపస్సు- అనిన నొక లెక్కగాం గాన్పింప లేదు. వ్యాఘ్రపాదుని సతీ తిలకము నాకుబ్బవాసికి దపః కరణమున కనుజ్ఞ నొసగెనో గదా? పులికడుపున పులియే బుట్టునుగాని మేకపిల్ల జన్మించునా?

ఉప మన్యుండు హిమాలయమున వాయు భక్షకుండై యుగ్రతప మాచరింపం దొడంగెను. ఆతని తపోగ్ని చతుర్దశ భువనములను దహింపం జొచ్చెను. విష్ణ్వాది దేవత లది గాంచి శంకరుని చెంతకేగి " శంకరా! నీవా బాలకునికి సాక్షాత్కరించి రక్షింపకున్న నీఘోర దావానలమున మేము మ్రగ్గ వలసినదే యని మొఱలిడిరి. అంత శంకరుం డుప మన్యుని భక్తి పరీక్షకై దేవేంద్రుని రూపము ధరించి, శచీ సహితుండై యైరావతము నెక్కి యుప మన్యుని యాశ్రమమున కేతెంచెను.

ఉప మన్యుండు దేవేంద్రుని నర్ఘ్య పాద్యాది విధులం బూజించి నుతించెను. ఆతని స్తుతుల కలరి ఇంద్రుండు "వత్సా! నీతపంబు నకు నేమెచ్చితిని. కావలసిన వరము గోరుకొనుము. ఒసంగెద న"ని వ్రాక్కువ్వ, నుపమన్యుం డీశ్వరుని యందు దృఢభక్తి కలుగు నటుల ననుగ్రహింపు మనెను.

సమేతు "వత్సా! నన్ను గుర్తెఱుఁగుదువా? నేను త్రిలోకాధిపతిని- సర్వదేవ నమస్కృతుఁడను. కాన నన్నే ధ్యానింపుము. నిర్గుణుఁడగు పరశివునియందు భక్తి వీడుమని యనేక విధముల బోధించెను.

అంత నుపమన్యుఁడు "శివశివా" యని చెవులు మూసికొనెను. తన తపోవిఘ్నము మాచరించుటకై దానవుఁ డెవఁడో, యింద్రరూపము ధరించి వచ్చినాఁడని తలంచెను. ఆతనికిక శాంతము లేదు. ఆతని లోచనములు - క్రోధారుణితము లయినవి. ఆతని జిహ్వ యందును - మనస్సు నందును - బంచాక్షరీ మంత్రము నృత్యము సేయుచుండెను. అయ్యో! పూర్వ జన్మమున నేనేమి పాపము చేసితినో, యిట్టి శివనింద విననలసి వచ్చెనని తలంచెను. శివనిందకుని నాలుక - పెఱికి వేయవలెను. లేదా? వెంటనే తన దేహమును బరిత్యజించ వలెను. ఈ రెండు కార్యములలో నేదో యొకటి చేసినగాని, శివ లోకము సంభవించదని మనస్సురాయి చేసికొనెను. తల్లి చెప్పినది నిజమని భావించెను.

పిదప మంత్రవేత్తయగు నాతఁ డథర్వాస్త్రమును మంత్రించి బిడౌజునిమీద బ్రయోగించెను. యోగాగ్నిచేఁ దన శరీరమును దహింపఁ నుద్యుక్తుఁ డయ్యెను. అప్పుడైరావతరూపముననున్న మహానుభావుఁడగు నందికేశ్వరుఁడా యస్త్రమును గ్రహించెను. శక్ర రూపమున నున్న శంకరుఁ డాతని భక్తికి మెచ్చి పార్వతీ సహితుఁడై ప్రత్యక్షమై వత్సా! ఇవిగో క్షీర సముద్రములు- అపూప పర్వతములు- భక్ష్యాన్న వనములు - ఆజ్యోదన సాగరములు - స్వేచ్ఛగా భుజింపుము. లోకములు ముందుఁబోవుచున్నవి. తపస్సుచాలింపుము నీకమరత్వము- గాణాపత్యము సంగితి నని యుపమన్యుని దగ్గఱఁ దీసికొని పార్వతీ కర పంకజమున సమర్పించెను.

పార్వతియు నాబాలకుని తన దొడ యందుఁ గూర్చుండఁ బెట్టికొని ముద్దిడికొనెను. ఉపమన్యుఁడు పార్వతీ పరమేశుల ననేక విధముల నుతించి నమస్కరించెను. ఆతని యంతరాత్మ యిపుడు పాల సముద్రమును గోరుటలేదు. పెరుగు సముద్రముల నభిలషించుట లేదు మహాత్మా! నాకెల్లపుడు నీభక్తియుండు నటుల వర మిమ్మనెను. అట్లేయని వారంతర్హితులైరి. ఉపమన్యుని జననీ జనకులును సత్పుత్రుని వలన ముక్తి నొందిరి. ఉపమన్యుఁడు గాణాపత్యము వహించి తాపస తిలకమై శివలింగ పూజారతుఁ డయ్యెను.

కాలనో భక్తాగ్రేసరులారా! ఉపమన్యుని భక్తి దీక్షించితిరా? ఆతఁడు పాలకై పసి తనమునందే పరశివునిపట్లభక్తిచే మెప్పించి శివలోకము చెందెను. త... ద్య మునకు- శివనిందాశ్రవణమునకుఁ బురాతన సుకృతమే కారణ... శివలింగ ధారియై శివారాధన మొనరించి ముక్తిఁ జెందినమహాశయు

లలో సుబ్రహ్మణ్యమహర్షి యోగసర్వస్వ-జ్ఞానమీమాంసను విస్తృతము నాతని ధ్యానించి శివారాధనము చేసి యుల్లోత్తరింతురు గాత.

గ్రంథస్వీకృతి.

కైవల్య నవనీతము

ఈ గ్రంథ రత్నము శ్రీ కనుపర్తి వెంకట రామ శ్రీనిత్యానంద నాథ విరచితము పద్య కావ్యము. ముముక్షువుల కిది కొంగు బంగారము. అద్వైత సిద్ధాంత మిందు బాగుగ బోధింపబడినది. బ్ర॥ కనుపర్తి మార్కండేయేశ్వర శర్మగారు, దీనికి నమూల్యమగు వ్యాఖ్యానిని సులభ శైలిని అర్థతాత్పర్య విశేషార్థములు వ్రాసి యున్నారు. తత్త్వబోధప్రకరణము- సందేహప్రకరణమను ద్విప్రకరణము లిందున్నవి. ప్రథమ ప్రకరణ మందును లక్ష్యార్థ సంజ్ఞికములు- ద్వితీయ ప్రకరణమున శిష్యునికిం గల్గిన సందేహము లన్నియు సహేతుకముగ నివర్తింపబడినవి. బ్రహ్మ ప్రణవ క్రమము- త్రిగుణములు పుట్టు క్రమములు- సౌదాహరణములు- శ్రీచక్ర నగర వివరణము- జీవచేతన వివరణము రాగ ద్వేషాదులు- శాస్త్రీయము- తత్త్వ నిర్ణయము- పంచభూత వివరము- జీవేశ్వర జగ దుత్పత్తి- పంచీ కరణము- ప్రారబ్ధ ప్రయాణము- చిచ్ఛక్తి- చరిత్ర మొదలగు విషయములు శర్మగారు యద్వైతమ తాను భవమునే గాక శాస్త్రాంతర జ్ఞానమును గూడ వ్యక్తీకరించు చున్నవి. మోక్షేచ్ఛకుల ప్రతిమానవున కిది యత్యంత సహాయకారియని మాయభిప్రాయము. 2 భాగములు. వెల 4-0-0

స్నాన మంత్రములు.

ఇది యాంధ్ర టీకాతాత్పర్య సహితముగ బ్ర. కనుపర్తి మార్కండేయేశ్వర శర్మ గారిచే వ్రాయబడినది. మొదలు గంగా ధ్యానమును, గంగకు దశవిధ నామములు వచ్చుటకు గారణమును నిరూపింపబడినది. ద్విజుల కందరికీ గ్రంథ మత్యంతోప యుక్తమని మా యభిప్రాయము. వెల 0-1-0

వలయు వారు ఎడిటర్ - స్వధర్మ ప్రకాశిని బృందావనం, కీల్పాక పోస్టు, మదరాసు.

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునందే మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపబడుచున్న చక్కని తెలుగు వారపత్రిక. నల్లగొండ నుండి ప్రతి గురు వారము వెలువడును. విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయ వ్యాపారాది విషయములు, పారిశ్రామిక, పరిశోధక వ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అంగడిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయగీతము లిందు ప్రకటింపబడుచున్నవి. సంవత్సరమునకు చందా 4-8-0 విడి ప్రతిక. 0-2-0 స్థానికులకు 4-0-0 మాత్రమే బ్రిటీషు ఇలాకా వారు ముందుగా మనిఆర్డర్ పంపవలెను.

పత్రికా కార్యస్థానము నల్లగొండ (నిజాం.)

* శ్రీ దేవాంగసేవ. *

ఇది ప్రతి పౌర్ణమికి ప్రకటింపబడు మాసపత్రిక. ఇందలి వ్యాసములు దేవాంగ కులజులకే గాక, సర్వోప యుక్తములుగ నుండును. ఇందు మత సాంఘిక, నైతిక, విద్యా, వాణిజ్యాది విషయములు ప్రకటింపబడును. సంవత్సరము చందా రూ 1-8-0 మాత్రమే. వలయు వారు యీ దిగువ చిరునామాకు వ్రాసిన ... డను గలరు. శ్రీ దేవాంగ సేవా సంపాదకులు, పీఠాపురము, గోదా...

సిద్ధాంతోత్తర కౌముది.

3

ఇట్టి గ్రంథరత్నమును రచించిన ఉద్భటారాధ్యుల (ముదిగొండ) వీరభద్రారాధ్యుల వారిని గురించి తెలిసికొనుట యత్యవసరము. ఈమహాత్ముని జన్మస్థానము, గుంటూరి మండలము నందలి తెల్లపాడ నుగ్రహారము. ఇదిగుండికానది (గుండ్లకమ్మ) చెంత గలదు.

శ్లో. ఉద్భటారాధ్య సంభోగ్ధ చంద్రశేఖర నందనః। అన్నపూర్ణాసుతో వీరభద్రారాధ్యశ్చతంత్రవిత్
కార ణాగ్రణీ దేహేషు లింగత్రయ సమన్వితః। భారద్వాజస గోత్రశ్చ మల్లేశారాధ్య పూర్వజః.

సిద్ధాం. తో. అహ్నిక.

ఈ మహనీయుడు, ఉద్భటారాధ్య వంశమున జన్మించెను. వీరి జననీ జనకులు, అన్నపూర్ణా చంద్ర శేఖరులు. గోత్రము భారద్వాజ సగోత్రము సోదరులు మల్లేశారాధ్యులు. వీరు దేహత్రయమున లింగత్రయమును ధరించిన లింగధారి బ్రాహ్మణ సత్తములు. వీరికిఁగల నిగమాగమాది నిరర్గళ పాండితీ వైభవమును, నీ సిద్ధాంతోత్తర కౌముదియే వాకొను చున్నది. సిద్ధాంతము లనఁగా ఆగమములు. ఈయర్థమునే యీక్రింది శ్లోకములు బోధించు చున్నవి.

శ్లో. కామికాద్యావాతులాంతా శ్శివనోక్తా శ్శివాదమాః। సిద్ధాంతాఇతి జ్ఞేయాః ఉపభేదసమన్వితాః.

సి. శి.

కామికాద్యాగమము లన్నియుఁ బూర్వోత్తర భేదముల ద్వివిధము పూర్వ భాగమున కంటె నుత్తర భాగమునందే వీరశైవుల విధానము లెక్కువగ లవు. మహాదేవ ప్రోక్తము లగు నాగమోత్తర విషయములఁ బ్రకాశింపఁ జేయు నను నభిప్రాయముచే మతతత్వవేత్త యగు ఉద్భటారాధ్యుల వీర భద్రారాధ్యుల వారు సిద్ధాంతోత్తర "ఆగమోత్తరములకు- కౌముది- వెన్నెల" అనగాఁ బ్రకాశింపఁ జేయునదిగా నసిద్ధాంతోత్తర కౌముదియను నామమిడిరి. వీరిశివపూజా విధయే, శివునియందు వీరికిఁగలయు నిర్వచనీయమగు భక్తి పారవశ్యమును, వెల్లడించు చున్నది. శివానుగ్రహ పాత్రులగు వీరి శివపూజా విశేషములఁ బ్రత్యేకముగా నొక వ్యాసమున గాని వ్రాయ వలను పడదు.

వీరభద్రారాధ్యులవారు పలు చోటుల దిగ్విజయమును గాంచి నటు పెద్దలు చెప్పుకొన్ని కథల వలనఁ దెలియు చున్నది. అందునొక చిన్నకథ నట ...టిని.

5 శైవోప యుక్త శ్లోకములు· మంత్రశాస్త్రము· సం॥ తా॥ ఘట్టేపల్లినాగపల్లయ్యగారు, సిద్ధిపేట

6 పూర్వశైవ దీక్షావిధానము చిన్మయదీక్ష-

సోమవార వ్రతకల్పము- రంగవల్లీలక్షణము- సం॥ తా

7 చిన్మయ దీక్ష- సం॥ " వీరభద్రారాధ్యులు.

8 ఉపదేశ కాండ - తె " కోమటి వెంకటాచలపతి.

9 సిద్ధాంత శిఖామణి బ్రహ్మోత్తర స్తవము- సం ము రేవణారాధ్యుల అప్పయదీక్షితులు.

10 లలితా సహస్ర నామావళి- సం॥ ము

11 ఒడయనంబి విలాసము బ్రహ్మోత్తరఖండము- తె. తా. అజ్ఞాతపుపేరయలింగ కవి సోమ నాధ సోమయాజి

12 కాశీ ఖండము - తె. ము· శ్రీనాథుడు.

13 సమాస చక్రం- వేదాంత సారసహస్రం-

రుద్రకవచం శివ సహస్రం- సం· తా.

14 అమరం- సం· ముద్రి· అమరుడు.

15 శివధర్మ శాస్త్రము- సం· తా. సంవేశ్వరుడు.

దక్ష కాండము- తె. " కో॥ వెంకటాచలపతి.

16 సంధ్యావందన భాష్యము- సం. ముద్రి. కృష్ణ పండితుడు.

17 భావనాఋషి మాహాత్మ్యము- సం. తా· మార్కండేయ పురాణము.

18 శ్రీగిరి చరిత్ర ద్విపద- తె. తా. శేవ నాథుడు.

19 శృంగార నైషధము- తె. ముద్రి· శ్రీనాథుడు.

20 వాసిష్ఠ రామాయణము- " సింగన.

21 సీమంతినీ విలాసము- తె. ముద్రి· ఫణి కుండలుడు.

22 శైవమత శ్లోకములు- ప్రాస్తావికములు- లింగాష్టక- సం. తా.

23 బ్రహ్మోత్తర ఖండము- తె. తా. సోమనాథ సోమయాజి.

24 కాళహస్తీశఖండము- తె. ము· ధూర్జటి.

బ్రహ్మోత్తర ఖండము- తె. " శేవ నాథుడు.

25 వీరభద్ర విజయము- తె. ము. బమ్మెర పోతన.

26 ఉజ్జ్వల వృత్తి - సం· తా. హరదత్త మిశ్రుడు-

27 శ్రీశైల ఖండము- తె. ము· శేవ నాథుడు.

28 నానార్థ నిఘంటువు- తె. తా.

29 ధర్మ ప్రవృత్తి - సం· ము. "ఆస్తబూరిసాంబయ్య శాస్త్రులవారు

30 అయోధ్య కాండము- సం. ము. వాల్మీకి. ఘ॥ నాగమల్లయ్య సిద్ధిపేట.

31 విష్ణు పురాణము- తె. తా. వెన్నెలకంటి సూరన్న.

32 కన్యకా పురాణము- తె. ము. భాస్కరాచార్యుడు.

33 వాసిష్ఠ రామాయణము- " " సింగన.

34 వట్టల విధానము- "

35 అగ్నిముఖం- నిరామయ భాష్యం అపలం- శివపూజావిధి- తా.

36 మూడో అర్థం- సం. ము.

37 ఉపనిషత్తులు

	గాయత్రీ విధానము-	సం	తా.	
38	ఆది పర్వము-	తె.	ము.	నన్నయ భట్టు.
39	అహోబల పండితీయము-	తె.	ము.	అహోబలుడు
40	కొక్కోకం	తె.	తా.	ఎఱ్ఱన
41	వీర శైవాచార సంగ్రహము-	సం.	తా.	నీలకంఠ నాగనాథాచార్యులు.
42	కిరాతార్జునీయము-	తె.	తా.	కోటిచింతల కృష్ణ నామాత్యుడు.
43	స్కాంద మహా పురాణము-	సం.		
44	మహిమ్నము-	సం.	ము.	పుష్ప దంతుడు.
45	అనుభవ సూత్రము- విశేషార్థప్రకాశిక	సం.	ము.	
46	శంకరసంహిత సిద్ధాంత శిఖామణి-	సం.	ము.	
47	ఏకావళి వ్యాఖ్య-	"	తా.	కోలచెలమల్లి నాథసూరి.
48	నలరాజ చరిత్ర ద్విపద-	తె.	తా.	చంద్ర శేఖరుడు.
49	కర్ణ పర్వము-	తె.	ము.	తిక్కన.
50	షడ్లింగ వివేకము నాగరత్నము-	సం.	తా.	నారాయణ భట్టు.
51	సోమవార వ్రత కల్పము-	సం.	తా.	"
52	[illegible]- వాతూలం శైవోపయుక్తము-	సం	ము.	వీరభద్రాచార్యులు.
53	శివనామ సహస్రం-	సం.	ము.	పద్మ పురాణాంతర్గతము.
54	మల్లికార్జున పండితారాధ్య చరిత్ర ద్విపద-	తె.	"	పాల్కురికి సోమనాథుడు.
55	ఏకావళి- అలంకార శాస్త్రము-	సం.	తా.	విద్యాధరుడు.
56	సోమవార వ్రత కల్పము-	"	"	లింగ పురాణాంతర్గతము.
57	సంభవ కాండము-	తె.	ము.	కోడూరు వెంకటాచలపతి.
58	శివ సహస్ర నామావళి-	సం.	తా.	భవిష్యోత్తర పురాణాంతర్గతము.
59	అష్టకం.	తె.	తా.	
60	ఉజ్జ్వల వృత్తి.	సం.	తా.	వాచస్పతి మిశ్రుడు.
61	సోమవార వ్రతకల్పము.	సం.		లింగపురాణాంతర్గతము. కుదికొండ సాపన్న అయ్యవారు
62	వీర మాహేశ్వరాచార సంగ్రహము.	"	"	నీలకంఠ నాగనాథాచార్యులు కుదికొండ విశ్వనాథుడు గారు నవాబుపేట.
63	పర్వతి పురాణము.	తె.	ము.	శేషనాథుడు
64	శివ దర్పణము.	సం.	తె.	బ్రహ్మవిద్యాధ్వర్యులు ము॥ రాజలింగయ్యగారు కరీమాబాద.

స్వధర్మప్రకాశిని:

ఇది యొక మాస పత్త్రిక, ఇందు సనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవములతో జర్చింపబడు చుండును. ప్రతి సంచికయు 3౨ పుటలు గలిగి యుండును. సంవత్సరము చందా పోస్టేజితో సహా రు 2 – 0 – 0

వలయు వారు, ఎడిటర్ - స్వధర్మ ప్రకాశిని,
బృందావనము, కీలుపాక పోష్టు, మదరాసు

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౨ { రక్తాక్షి నామసం॥ పుష్య శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౪

మహాదేవ స్తోత్రము.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేతి వాదినం
వత్సంగౌరివ గౌరీశో ధావంత మనుధావతి. ౧

పరుగెత్తెడి లేగ వెంటనావెటుల వెంబడించి పరుగెత్తునో, అటుల, "మహాదేవ మహాదేవ యని" స్మరణ చేయు తనభక్తునికిఁ జింతాకంతయు నాపద రాకుండు నటుల శంకరుఁడు వెంబడించి కాచు చుండును.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేతి వాదినం
నరంముంచంతి పాపాని దరిద్ర మివయోషితః. ౨

స్త్రీలెటుల దరిద్రుని వదిలి పెట్టుదురో, అటులే మహాదేవ స్మరణ చేయు మానవుని పాపము లన్నియు విడిచిపెట్టి పోవును.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేత్యహర్నిశం
శృణ్వాం తాంభువి జంతూనాం నైవరోయమ కింకరః. ౩

రాత్రింబవ లెవరు మహాదేవ నామము వినుచుండురో వారిని యమకింకరు లేమియుఁ జేయఁ జాలరు.

శ్లో. మహా మహాదేవ మహాదేవేత్యయంధ్వనిః
సుధరోమాముక్తి కాంతాయాః పాణిగ్రహణ డిండిమః.

"మహాదేవ" యని యుచ్చరింపఁ బడి నపుడే ధ్వని బయలు దేరుచున్నదో, అదిముక్తి కాంతా పాణిగ్రహణసమయమున వాయింపఁ బడెడు"ఢంకా" నాదము సుమా!

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేత్యహర్నిశం
పుంసాంచ వదతా మ్రగేస్వర్గంతి షతి [illegible]

మహాదేవుని స్మరించు పురుషుని యగ్రభాగమున సకలకార్య సంపూర్తికై శంకరుఁడు స్వయముగా వచ్చి నిలచి యుండును.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేత్య యంధ్వనిః
మోక్షలక్ష్మీ గృహద్వారక వాటోద్ఘాట సధ్వనిః. ౬

మహాదేవ శబ్దోచ్చారణము వలన జనించునాదము మోక్షలక్ష్మి తనయింటి తలుపు తెరచు నపుడు గలిగిన ధ్వనిసుమీ?

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేతి సంస్మృతిః
మజ్జతాంభవ ఘోరాబ్ధౌ రజ్జు వస్తారణే నృణాం. ౭

తా. మహాదేవుని నామస్మరణము సంసార సాగరమున
మునుంగు నరుల దరిచేర్చుటలో త్రాడువంటిది సుమీ?

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేత్యు దీరణాత్
బ్రహ్మహత్యాది పాపాని నశ్యంత్యేవ నసంశయః. ౮

తా. మహాదేవ" యనియెవరు ముమ్మారుచ్చరించుచుందురో బ్రహ్మహత్యాదిపాపము లన్నియు వారికి నశించును. సంశయ మేమియు లేదు.

శ్లో. మహాదేవేతి వాగ్వల్లీ చతురక్షర పల్లవీ
భక్తి సిక్తాఫల త్యేకా చతుర్వర్గ ఫలప్రదా. ౯

మహాదేవ యను నాలుగు యక్షరములఁ జిగురుటాకులు గల వాక్కనెడి లత భక్తియను నీరుచే తడపబడినదై ధర్మార్థ కామ మోక్షములను నాలుగు ఫలముల స్మరణ మాత్రమున నీయ గలదు.

శ్లో. మహాదేవే మహానందే మహాకారుణి కోత్తమే
ప్రసన్నే నలిదేవేశే వలి తోపి విముచ్యతే. ౧౦

దయామయుఁడు- మహానందస్వరూపుఁడు నగు మహాదేవుఁడు ప్రసన్నుఁడయినచోఁ బలితుఁడును ముక్తుఁడగు చున్నాఁడు.

శ్లో. మహాదేవేతి వక్తారం దృష్ట్వైవ యమకింకరః
పలాయంతే మహాభీత్యా స్మరం తోయ మశాసనం. ౧౧

"మహాదేవ" యని పలుకుమానవుని గాంచి, యమకింకరులు యమశాసనము స్మరించుచు మహాభయమునఁ బరుగెత్తుదురు.

శ్లో. మహాదేవేతి శబ్దస్య వాగస్తి న శేవర్తిని
తదాతే నరకే ఘోరే న పతంత్యేవ నిశ్చయః. ౧౨

[illegible] నిరంతరము "మహాదేవ" యని పలుకుచున్నారో వారలు భయంకర [illegible] నరకమున బడరు. ఇది నిశ్చయము.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేతి సంస్మృతేః
తస్మాద్విజ్ఞాన సంపన్నః కైవల్యం లభతే నరః. ౧౩

మహాదేవుని స్మరించుట వలన నరులు విజ్ఞాన సంపన్నులై నిశ్చయముగా మోక్షమును జెంద గలరు.

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవేతి శబ్దతః
ప్రథమేనైవ ముక్తి స్స్యాదితరేణరుణీ భవేత్. ౧౪

మహాదేవ మహాదేవ మహాదేవ అనెడి శబ్దములలో మొదటి మహాదేవ శబ్దమును వినినంతనే ముక్తి గలుగును. తక్కిన శబ్దఫలము బాకీపడి యున్నది

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవ దయానిధే (మహేశ్వర)
భవానేవ భవానేవ భవనేవ గతిర్మమ. ౧౫

ఓమహాదేవ! ఓమహేశ్వర నీవేనాకు గతియగుదుమా? ముమ్మాటికి నీవే నాకు గతి సుమీ?

శ్లో. మహాదేవ మహాదేవ మహాదేవ మహేశ్వర
ఇత్యుచ్చారే తాంశంభోః పదంకర తలస్థితం. ౧౬

మహాదేవ నామోచ్చారణము చేయువారికి శంకరుని స్థానము అరచేతిలో, నుండును.

శ్లో. కోటయో బ్రహ్మహత్యా నామగమ్యా గమకోటయః
సద్యః ప్రలయ మాయాంతి మహాదేవేతి కీర్తనాత్. ౧౭

మహాదేవ యని కీర్తించుట వలన కోటి బ్రహ్మహత్యలును,అగమ్యా గమనాదిపాపములు నపుడే నశించు చున్నవి.

శ్లో. మహాదేవ పరంమంత్రం మహాదేవ పరంతపః
మహాదేవ పరావిద్యా మహాదేవ పరాగతిః. ౧౮

మహాదేవ నామస్మరణము కంటె నుత్తమమైన మంత్రము గాని, ఉత్తమమైనతపస్సుగాని, ఉత్తమమైనవిద్యగాని, ఉత్తమమగు గతిగాని, లేదని భావము.

శ్లో. మహాదేవం మహేశానం మహేశ్వరము మాపతిం
మహాసేన గురుం వందే మహాభయ నివారణం. ౧౯

ఉమాపతి, మహేశ్వరుడు, మహాసేన జనకుడు, మహాభయ నివారకుడగు మహాదేవుని నమస్కరించు చున్నాను.

శ్లో. మహాదేవ స్తవం దైవ తత్సంధ్యాయామయః పఠేన్నరః
సంప్రాప్య సకలాభీష్టా న్శివ సాయుజ్య మ...

ఏనరుడీ మహాదేవ స్తవమును ...

సకలాభీష్ట పరంపరల నొంది యంతమున శివ సాయుజ్యము నొంద గలఁడు.

ఇతి శ్రీబ్రహ్మాండ పురాణే నారద నంది కేశ్వర సంవాదే
మహాదేవ స్తోత్రం సంపూర్ణం.

(బ్రహ్మాండ పురాణము నందలి నారద నంది కేశ్వర సంవాదము నందు
మహాదేవ స్తోత్రము సంపూర్ణము.

విద్వాన్ ముదిగొండ వీరేశ లింగశాస్త్రి).

బధిర కుటుంబము.

ఒక బధిరున కొక భార్య యుండెను. ఆమె బధిర. ఆబధిర దంపతుల కొక కుమారుఁడు గలిగెను. వాఁడును చెవిటివాఁడయ్యెను. వానికి వివాహ మయ్యెను. దైవవశమున వచ్చిన కోడలుకూడఁ జెవిటిది. ఒకనాఁడు కొడుకు మడక దున్నుచుండెను. బాటసారులు కొందఱా మార్గమునఁబోవుచు "నీమార్గమేయూరికిఁ బోవు" నని యడిగిరి. వెంటనే యాతఁడు "ఎఱ్ఱెద్దు ఏడు వరాలు నల్లెద్దు నాలుగు వరాలు దమ్మిడి తక్కువైతే సాద్దెపడ" దని కచ్చితముగఁ బలికెను. వారిలోవారు నవ్వుకొనుచు మఱు మాటాడక తెరు వరులు తరలిరి. పిదపఁ గొంత సేపటికిఁ దన భార్య చలిదిఁ గొనితెచ్చి త్రాగుమని చేతఁ బోయుచుండెను. కొంత చల్దిఁ గుడుచు నప్పటికిఁ దెప్పున నెద్దుల బేరము జ్ఞప్తికి వచ్చినది. రాఁగా నిల్లాలిం జూచి "ఏమే! మనయెద్దులకు బేరగాండ్రు వచ్చిరి. ఎఱ్ఱెద్దేడు వరాలు, నల్లెద్దు నాలుగు వరాలు. దమ్మిడి తక్కువైతే సాద్దె పడదంటిని. వచ్చిన దారిని చెప్పక పోకిరి." అనఁగానే నామె యులికిపడి భర్తను గొంతకోపదప్పిలతోఁ జూచిమిగిలిన చలిదిని భర్త చేతఁ బోయక యింటికిఁ దీసికొనిపోయి యత్తనుజూచి "నీవు చేసిన అన్నమేగదా యిది. నీకొడుకు "ఉప్పుకప్పులన్ని పడిపాఁగ నున్న" దని నన్ను తిట్టుచున్నాఁడుగదా! యిది సరియా?" యను నంతలో నామెకన్నుల నిప్పులు రాల్చుచుఁ గోడలి నుఱిమిచూచి పండ్లు పటపట గొఱికి "ఓసీ నిన్న లేక మొన్న వచ్చినదానవు. నీకింత యుద్ధి కారమా? నేనెచ్చటికిఁ బోయిన నీకేమి? ముట్లుడిగిమూల నుండిన నామీఁద జాఁకు కత వల్లెదవా?" అని కొన్ని చీవాట్లు పెట్టి పరుగుపరుగునఁ దనభర్తయొద్ద కరుగుదెంచి "చూచితివా! నీకోడలి పోతరము! నేను కోమటి నుంచుకొన్న దీనికేమి? దాసరి నుంచుకొన్న దీనికేమి? దానినాలుక... సి యుప్పులో వేసెదఁ జూడు" మని మేఘగర్జ నాభవినాదముతోఁ బలికెను. ... నగముసమలిన నోరు తెరచి బిక్కమొగము వైచికొనియాబిడం జూ... ... ఇచ్చిన యుబవలే వినుచున్నానే! మళ్ళీ ఎత్తు కోలే ... నెను.

(రెడ్డిరా. రె)

పంచ రత్నములు

సీ. ఎంతవేడిన నీకు, నింతైన దయరేద, పంతంబు వలదిక సుంతబోధ్ప
భక్తిమార్గముచేత, భజనఁ జేయఁగ క్రోధ, మెందుకుఁ జలంతువో నందివాహ
రవి చంద్రులు లికనీదు, రథము గిరలుగాఁగ, త్రిపుర దైత్యులసంహరింపలేదె
ననుబోధ్పన కున్ననూ, వదెనిక మర్యాద, శత్రునాశన మునుసలుపు బాధ
గీ. పెట్టు కామాదులనుజంపి ప్రేమతోడ, గురువయను వేగ రక్షించ గురుతురాద
కుజన గణభంగయిల్లంద కుంటఁసంగ, రాజధృతగంగ శుభ్రాంగ రామలింగా.
సీ. అలుకకు జేరితి నయ్యరో నీయండనుండుదు వీడప్ప, వెండికొండ
భక్తులపాపంబుఁ బారదోలుము తండ్రి, వరుసగఁ గొలువని, వాడెరంత
పార్వతి చంకలో బాగనొప్పుచునుండ, పలురీతి శాస్త్రముల్ పలుకుచుండ,
ధరియించితివి గంగ తలమీద శశియుండ, పూసితిరీనంబు భూతినిండ
గీ. వరుసమరి బేవి శెట్టి సద్వంశజాత, గురవయాఖ్యుని రక్షించు గురువరుండ
కుజన గుణభంగ యిల్లందకుంటసంగ, రాజధృతగంగ శుభ్రాంగ రామలింగా.
సీ. మునులుసగఁ దలచిరి వరదుగ ముక్కంటి, రక్షించ ప్రభువనీ లావువింటి
సనికమునను బోధ్పన నడువాలవ యొంటి, కాళ్లమువిగ యున్న, కడలవంటి
ఘనమయిన నీరూపు గ్రక్కున నేగంటి, రాకుస్త్రోత్పాటి గాజులంటి
భక్తుడనయి నేను భజనసేయుచు నుంటి, నినుదప్ప నెవరిని నెపుగనంటి
గీ. యింతపంతంబు గురువయతో నెందుకంటి, మరుచుటయు నన్ను న్యాయ
మా మరవకంటె
కుజనగణభంగ యిల్లంద కుంటసంగ, రాజధృతగంగ శుభ్రాంగ రామలింగా.
సీ. వరశివ భక్తులకు, వట్టినిందెలుగట్టు, నట్టివారల యముడు నణగగొట్టి
కండలన్నియుఁ గాకి గద్దలకును బెట్టు, గటుదన మంతయు గట్టిపెట్టు
కుటిలుల దానరక, కూపంబులో నెట్టు, బాధజేయును నగ్ని బాడపెట్టు
తాగించుమలమూత్ర ధారలుండెడి చట్టి, వరగ దిప్పురు దవపురము చుట్టు
గీ. దిట్టముగవాండ్ల వధియించుదీనవరద, మించెగురుమూర్తి కెపుతునిమీదిగుట్టు
కుజనగణభంగ యిల్లందకుంట సంగ, రాజధృతగంగ శుభ్రాంగ రామలింగా.
సీ. మిముగొని యాడెడి, మేటిభక్తునిమెప్పు, తలుచడే దక్షజామాతుఁడు, దండిముప్పు
బొందించి చుట్టి నీవందఁబు గాఁ గొప్పు, తలమీద శశిగంగ తళుకులొప్ప
వరగ నాగేంద్రుండు, ఫణములు వయిగప్ప, పార్వతిమీచంక బాగనొప్ప
పొసగ భక్తుల కెపుడు, బోధలు మరిచెప్పి, పూజించు విష్ణుని పువ్వులగుప్పి
గీ. మేలిమిగ జూచి తివిగమ మ్మేలుమెప్పు, డన్నగురువయ్యనిక నేల కున
కుజ వగభంగ యిల్లంద కుంటసంగ, రాజధృతగంగ శు...

సిద్ధాంతోద్ధార కౌముది.

౮

వీరభద్రారాధ్యు లత్యంత తపశ్శాలులు. శాస్త్రజ్ఞులు. తత్త్వజ్ఞులు. వీరికి ష్టదైవములు శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునులు. వీరిచే రచియింపఁబడిన ప్రబంధారంభమందును భ్రమరాంబా మల్లికార్జునులు నుతింపఁబడిరి.

వీరు శ్రీశైలయాత్ర జరుపు మార్గ మధ్యమున రాత్రి యగుటచే నొక గ్రామమున బస చేసిరి.

ప్రాతః కాలమున నిత్యకృత్యములఁ దీర్చికొని, బజారునకుఁ జనినపుడు వారొక వైష్ణవ పండితునితో మతవిషయిక మైన వివాద సంభవించెను. ఆవైష్ణవ పండితునియొద్ద నలువది మంది విద్యార్థులు చదువుకొను చుండిరి. వారందరు బుద్ధిమంతులు- శాస్త్రాభ్యాసపరాయణులు. ఆవైష్ణవ పండితుని నామధేయము సీతారామాచార్యులు. వీరభద్రారాధ్యులును, సీతారామాచార్యులును, వాదమున పందెము వేసికొనిరి. ఆచార్యులు వాదోడిన, పంగనామములు తుడిచి వేసికొని, ప్రాయశ్చిత్త మనుష్ఠించి భస్మత్రిపుండ్ర మాలాలంకృతుఁడై లింగమును ధరించి, వీర శైవుఁడగు నట్లును, వీరభద్రారాధ్యులు ఓడిన, త్రిపుండ్రమును దుడిచి యూర్ధ్వపుండ్రధారులై చక్రాంకితములఁ గైకొని, వీర వైష్ణవుఁడగు నట్లును నిర్ణయించి కొనిరి.

ఈసంగతి విని జనులు గుంపులు గుంపులుగాఁ గూడఁ జొచ్చిరి. వివాదస్థల మేర్పరచఁబడినది. వైష్ణవ పండితుఁ డటులుండ, మొదలు విద్యార్థులకును ఆరాధ్యుల వారికిని వివాద జరిగెను.

తరువాత వైష్ణవుఁడు డీకొనెను. అప్రతిహతముగా ౩౯ రోజులు వాదన జరిగినది. వీరభద్రారాధ్యులు శ్రీశైలమునకేగ వలసిన సమయము సమీపించినది. ఆతఁడా రాత్రి యందు "శంకరా! ఇంక నన్నెంత కాలము పరీక్షింతువు. నీ సన్నిధమునకు రాఁజనదా? శివరాత్రి సమీపించినదే. ఈ వివాదము తెగలేదే? యని విచార పడుచు శంకరుని స్మరించి పరుండెను. మల్లికార్జున స్వామి స్వప్నమున సాక్షాత్కరించి రేపు నీకు జయమగును. విచార పడకుము. సాయంత్రమునుండి శ్రీశైలమునకుఁ బ్రయాణము చేయుమని వచించి యదృశ్యుఁడయ్యెను.

వీరభద్రారాధ్యులు మేల్కాంచి శంకరానుగ్రహము నేటికి దన [illegible]స్వప్నములకు సంతసించి నిత్యకృత్యములఁ దీర్చి మల్లికార్జుని స్మరించి [illegible] [illegible] వ దినము శాస్త్రార్థము ప్రారంభింపఁ

బడినవి. ఆతనివాదమునుజూచిపండితసాహసులువిస్మయపడజొచ్చిరి. వైష్ణవవిద్యార్థుల మొగములు తెల్లబడినవి. కొంతసేపటికినావైష్ణవపండితుఁడునిరుత్తరుఁడయ్యెను. వీరభద్రుని కంఠమున విజయలక్ష్మి పుష్పమాలిక నలంకరించెను.

సీతా రామాచార్యులు పరాజయమునకు కుంద లేదు. వీర భద్రారాధ్యులు పందెమేమైనదని యడుగలేదు. అంతనాచార్యుల వారూర్ధ్వపుండ్రములఁదుడిచి వేసికొని లింగధారణ దీక్షన నుగ్రహింపు మనెను. వీరభద్రుని యాననమున మందస్మిత మురిందులు ద్రొక్క చుండెను. ఆమహాత్ముఁడంత సాహసము వల దని బోధించెను. కానియాచార్యులవారావాక్యములఁ జెవిని బెట్టెను. మేమే గట్టిన మీలింగమును ద్రెంచివేసి చక్రాంకితునిగా మిమ్ము చేయక విడిచెటి వారమా? యనెను. దీక్షకై బలాత్కరించెను.

వీరభద్రారాధ్యులకిక గత్యంతరము లేకపోయెను. ప్రాయశ్చిత్తమాచరించి చిన్నయదీక్ష నొసగెను. ఆహా కాలమహిమ! వీర వైష్ణవుఁడు వీర శైవుఁడాయెను గదా?

న్యాయ వాదియు శాస్త్రి పారంగతుఁడును నగు సీతా రామారాధ్యుల వారికి సుకుమారియు, సుందరియు నగు నొక బాలకారత్నము మాత్రమును పు[illegible]లేదు. ఆబాలిక పేరు తిరువెంగళాంబ, సీతా రామారాధ్యులాబాలికకు లింగధారణ దీక్ష యిప్పించి వీరభద్రారాధ్యులవారి పాదములకు పర్వతయ్యగారి కొమారుని కిచ్చి పరిణయ మొనర్చెనట! ఆబాలిక పేరిపుడు తిరువెంగళాంబ కాదు. సర్వమంగళ. ఆనూతన దంపతుల వివాహము వీరభద్రారాధ్యులవారు, యాత్ర చేసికొని వచ్చిన తరువాత జరిగెనట!

తరువాత కొంత కాలమునకు, వీరభద్రారాధ్యులవారు, శ్రీగిరి ప్రదక్షిణము చేయ సంకల్పించి కొనియనుజుఁడగు పర్వతయ్యగారి చెంతకేగెను. అతఁడు లింగ దర్పణమున గాంచి భూతభవిష్య ద్వర్తమాన వృత్తాంతములు వచింపువాఁడట. వీరభద్రారాధ్యులతో నాతఁడు "అన్నయ్యా! నీకు శ్రీగిరి ప్రదక్షిణము సాంతము కాదు. ఎందుకు ప్రయత్నింతు వనెనఁట! "ఎటులయిన సరే! చేసెదనని" వీరభద్రారాధ్యులు శ్రీగిరి ప్రదక్షిణ మొనర్చుచు నొక గ్రామమునకు బంధు వర్గమును బిలిపించి కొని యొక మాసు చూచి ప్రదక్షిణము సమాప్తము కాకమునుపే లింగైక్యము చెందెనట.

శైవమహాశయులారా! నేనీగాథల పెద్దల వలన విని లిఖించితిని. వీని సత్యాసత్యములు నిర్ణయించుకొనుట మీపని. తామునునీమ

తులచరిత్రముల వ్రాసియు, మత గ్రంథముల నన్వేషించియు, ముద్రిత గ్రంథము
ల నవలోక పరీక్ష చేసియు, పెద్దల సలస సంశయనములఁ బోగొట్టు కొనియు, తొల్లిం
టి శైవమత శార వనమును విల్ప వేసు చున్నాను. సం॥

శైవప్రచారిణీ గ్రంథ భాండాగారము.

66 శంకర సంహిత విశేషార్థ ప్ర
కాశిక శీలసంపాదన అఖలం- సం. తా. ముదిగొండ విశ్వనాథం గారునవాబు పేట.
67 బసవ పురాణము- సం. ము. వ్యాసులు. ము॥ రాజమల్లయ్య గారుకరీమబాద.
68 వీరభద్ర విజయము- తె. ము. పోతన. ము॥ విశ్వనాథారాధ్యులునవాబు పేట.
69 సోమవార వ్రతకల్పము- సం. తె. లింగపురాణాంతర్గతము. ము॥ పాపయ్య అయ్య
వారు యీమని.
70 సంభవ కాండము- తె. ము. స్కాందమహాపురాణాంతర్గతము బదిరిసెట్టిపాప
య్య వరంగల్.
71 శివాధిక్య చింతామణి- సం. తా. రేణుకులు. వం॥ శరభసోల్వమయ్య గారి
కో॥ లింగమూర్తి గారు యీమని.
72 సంభవకాండ- సం. తా. వ్యాసులు. ము॥ విశ్వనాథారాధ్యులు నవాబుపేట.
73 ఉపదేశ కాండము- తె. తా. బాలసరస్వతి. ము॥ పాపయ్యఅయ్యవారుయీమని
74 ఖనన విధానాదులకు శ్లోకములు- సం. తా. " "
75 జ్యోతిషము- బహువేళ హోహామం
అను అతు రాంశములు సాముద్రికం- తా. " అత్తలూరి సాంబయ్య గారుశేహరు.
76 దక్ష కాండము- సం తా వ్యాసులు ము॥ రాజమల్లయ్య గారుకరీమబాద.
77 బసవ పురాణము- సం తా " "
78 జ్యోతిషము- సం తా " ము॥ విశ్వనాథారాధ్యులునవాబు పేట.
79 దక్షాసురాది కాండలు- సం తా వ్యాసులు "
80 ఉపదేశ కాండము- సం తా " "
81 ఉపదేశ కాండము- తె తా బాలసరస్వతి బదిరిసెట్టిపాపయ్యవరంగల్
82 శివప్రతిష్ఠావిధి- సం " మహేశ్వరుడు ము॥ నాగమల్లయ్యగారుసిద్దిపేట
83 షట్స్థల విధానం- సం తా " "
84 వైజయంతీ విలాసము- తె ము " "
85 ధర్మప్రవృత్తి- సం " అత్తలూరిసాంబయ్యగారుశేహరు
86 లింగధారణ దీపిక- " తా భవానీ శంక రాధ్యులు
87 అప్పక వీయము- తె ము అప్పకవి ము॥ విశ్వనాథా రాధ్యులవారు
నవాబు పేట
88 ఉపదేశ కాండము- తె తా బాలసరస్వతి
89 కాశీఖండము- తె ము శ్రీనాథుడు "
వీరభద్ర విజయము- తె ము పోతన "
...వీర శైవదీక్షావిధానము- సం తా " ము॥ పాపయ్య అయ్యవారు యీమని
...కల్పము- తె తా " ము॥ రాజమల్లయ్య గారుకరీమబాద
... సం ము నీలకంఠ శివాచార్యులు "

93 సిద్ధాంత శిఖామణి-	సం	ము		అత్తలూరి సాంబయ్య గారు తెనాలి
94 సోమవార వ్రతకల్పము-	సం	ము	వ్యాసులు	ఘు॥ నాగమల్లయ్యగారు సిద్ధిపేట
95 నీలకంఠ భాష్యము-	సం	తా	నీలకంఠుడు	శిరిపురపు రాజయ్య గారు సికింద్రాబాద
96 బసవేశ పాహిమాంయను స్తోత్రము	సం	తా	,,	,,
97 శ్రీశైల ఖండము- సనత్కుమార సంహితలోనిది-	సం	తా	వ్యాసులు	బడిరి సెట్టి పాపయ్య వరంగల్
98 హాలాయుధాది స్తోత్రములు-	సం	తా	,,	,,
99 భర్తృహరి-సవ్యాఖ్యానము-	సం	ము	భర్తృహరి	ఘు॥ నాగమల్లయ్య గారు సిద్ధిపేట
100 శరభాంక లింగశతకం-	తె	తా		అత్తలూరి సాంబయ్య గారు తెనాలి
101 చిన్మయదీక్షు- సోమవార వ్రతకల్పము-				
102 బ్రహ్మతర్కస్తవము-	సం	ము	అప్పయ దీక్షితులు	
103 సిద్ధాంతశిఖామణి వ్యాఖ్యానము-	సం	తా		
104 ఉపదేశ కాండము-	తె	తా	,, బాలసరస్వతి	స్వంతము
105 విజయ విలాసము- సారంగధర చరిత్ర-	తె	ము	చేమకూర వెంకటకవి	ఘు॥ నాగమల్లయ్య గారు సిద్ధిపేట
106 వేదాంతము-	కర్ణాటకం	తె	,,	,,
107 నాయలక్షణ విలాసం-	తె	తా	,,	అత్తలూరి సాంబయ్య గారు తెనాలి
పంచీకరణము	సం	తా	,,	,,
108 సప్తాష్టకంబము-	తె	,,	,,	ఘు॥ నాగమల్లయ్య గారు
109 స్కాందమహాపురాణాం సేతుమహాత్మ్యఖండము. శివజ్ఞాన శేఖరం,	,, సం	,, తా	కుంటనామాత్యుడు	ఘు॥ నాగమల్లయ్య గారు సిద్ధిపేట
110 ప్రబోధచంద్రోదయము నానార్థరత్నమాల	సం	ము	,,	,,
111 బసవపురాణము. ద్విపద.	తె	ము	సోమనాథుడు	,,
112 రుక్మాంగద చరిత్ర.	తె	తా	పుల్లకవి	
113 శివయోగసారము-	,,	,,	గణపతి దేవుడు	
114 పరాయితం-	సం	,,	పరమేశ్వరుడు	
115 శ్యామలాదండకం-	సం	,,	కాళిదాసు	
116 బ్రహ్మోత్తర ఖండము-	తె	తా	పుల్లకవి	
117 హరిశ్చంద్రోపాఖ్యానము-	తె	తా	శీరశరభకవి	
118 మంత్రశాస్త్రము-	సం	తా	...	
119 ఆదిత్య పురాణము-	సం	తా		
120 బ్రహ్మోత్తర ఖండము-	తె	తా	ప్రాతకోటి పుల్లయ్య	వెలగదేవ మల్లయ్య అయ్యవారు నే...
121 భానుమతి పరిణయము-	తె	తా	చేటూరి రంగరాజు	
122 సోమనాథ భాష్యం-	సం	తా	పాల్కు... సో...	

123 శివయోగ సారము-	తె	తా	గణపతి దేవుడు	
లలితాసహస్ర నామావళి	సం	ము	వ్యాసులు	
124 రతిమన్మథ విలాసము-	తె	తా	లంబాలబాలాంజ నేయులు	
125 గంగాగౌరీశ విలాసము-	తె	వ్రాత	వీరనారాధ్యులు	
126 శివ గీతలు-	సం	ము	వ్యాసులు	
127 రాజేశ్వర శతకము.	తె	వ్రాత	చేతపూరి సాంబశివుడు	
128 కేదార ఖండము-	సం	వ్రాత	స్కాందమహా పురాణాంతర్గతము	
129 శివానుభవసూత్రవ్యాఖ్యానము హైమవంగవీనము.	తె	తా	మాసందల వీరభద్రకవి	
130 సంభవకాండ దేవకాండసహితము.	తె	వ్రాత	వెంకటాచలకవి	అత్తలూరి లింగయ్య అయ్యవారు లేములవాడ
134 భద్రాభ్యుదయము,	తె	తా	రాపాక లక్ష్మీపతి	
135 బ్రహ్మోత్తర ఖండము.	తె	తా	ప్రాణకోటి పుల్లయకవి	
136 కర్మవిపాకప్రాయశ్చిత్త సుధానిధి	సం	తా	సాయనాచార్యులు	
137 బ్రహ్మోత్తర ఖండము.	సం	తా	వ్యాసులు	
138 పండితారాధ్యచరిత్ర ద్విపద.	తె	ము	సోమనాథుడు	
139 బ్రహ్మోత్తర ఖండము.	తె	తా	సోమనాథ సోమయాజి	
140 కిరాతార్జునీయము చోరపంచాశిక.	తె	తా	కోటిచింతల కృష్ణమాచార్యులు	
ధనాభిరామం	తె	తా	కొత్తపల్లి లింగాచార్యులు	
హ్లాదోపాఖ్యానము అహల్యాసంక్రందనం.	తె	తా	వేంకటకవి	
141 అంత్యేష్టి.	సం	ము	వీరభద్రారాధ్యులు	
142 శివపూజావిధి	సం	తా	„	
షట్స్థలవిధి.	తె	తా	„	
143 బసవ విజయము.	తె	తా	పేరిసేపల్లి శంకరయ్యగారు లేములవాడ	
144 శివధర్మ శాస్త్రము.	సం	తా	నంది కేశ్వరులు	
145 వీరశైవాచార విజయము.	తె	తా	మునిగొండ వీరభద్రారాధ్యులు	
146 వసువంశ పురాణము పద్యం.	తె	ము	వీర నామాత్యుడు	
147 అనుశాసనిక పర్వము.	తె	ము	తిక్కన	
148 వాసిష్ఠలైంగం ఉపపురాణం	సం	ము	తిక్కన	
149 చిత్రవిచిత్రోపాఖ్యానము.	తె	తా	పల్లకిల్లకవి	
150 మైరావణ చరిత్ర..	తె	తా	పూదయకవి	
151 భద్రాభ్యుదయము.	తె	తా	రాపాక లక్ష్మీపతి	అ॥ లింగయ్యగారు లేములవాడ
152 శృంగార మంజరి.	తె	తా	పూర్ణానందావధూత	పేరిసేపల్లి శంకరయ్యగారు లేమల వాడ
153 భగవద్గీత.	సం	ము	వ్యాసులు	మూసగోటి నరహరి శాస్త్రి లేమల వాడ
[illegible] ఖండం	సం	ము	„	
[illegible]ము				పేరిసేపల్లి శంకరయ్యగారు లేములవాడ

157 శంకర సంహితస్కాందము				అ॥ లింగయ్యగారు శేషులవాడ
158 సదానందాచార్య నివృత్తులు.	సం	ము		
159 గురుచరవ్రాజ.				,, పెరిసేపల్లి శంకరయ్య
160 అష్ట విధార్చనము.				...
161 శంకర సంహితస్కాందము.				వెలగపప మల్లయ్యగారు
162 శ్రౌత సిద్ధాంతము.	సం	ము	ఉదంపరాముకు	సంకేపల్లి రామశాస్త్రిగారు శేషులవాడ
167 శివమాహాత్మ్య ఖండము.	సం	వ్రాత		వెలగపప మల్లయ్యగారు
168 ఉపదేశ కాండము.	సం	వ్రాత	స్కాందమహాపురాణాంతర్గతము	...
169 శివానందలహరి.	సం	వ్రాత	శంకరాచార్యులు	అ॥ లింగయ్యగారు
170 బ్రహ్మోత్తర ఖండము.	తె	వ్రాత	పుల్లయకవి	...
171 రుద్రాక్ష ధారణవిధి.				
172 శివమంత్ర చంద్రిక.	సం	వ్రాత	సాంబారాధ్యులు	...
173 శివకైలాసపాశుపతం.				వె॥ మల్లయ్య గారు
174 గంగాగౌరీ విలాసం.	తె	వ్రాత	మల్లికార్జునపండిత వీరనారాధ్యులు	అ॥ లింగయ్య గారు
175 శివక వచము.	సం	వ్రాత		
176 [illegible]	సం	వ్రాత		...
177 వైశ్యసంగ్రహ పంచకం	సం	వ్రాత		అ॥ లింగయ్య గారు శేషులవాడ
178 శనిప్రదోష కల్పం.	సం	...		వె॥ మల్లయ్యగారు ...
179 కాళహస్తి దీక్షితీయము				...
180 లింగధారణ చంద్రిక.	,,		నందికేశ్వరారాధ్యులు	అ॥ లింగయ్యగారు
181 బ్రహ్మోత్తర ఖండం				వె॥ మల్లయ్య గారు
182 శివ రహస్యం.				...
183 విద్యా విలాసము.	సం	వ్రాత	ము॥ వీరనారాధ్యులు	...
184 పంచదశి.	సం	...	శంకరాచార్యులు.	అ॥ లింగయ్యగారు
185 భేతాళపంచవింశతి.	సం	...		వె॥ మల్లయ్య గారు
186 శైవాపామార్జన వ్రతము.	సం	...		అ॥ లింగయ్య గారు
187 సోమవార వ్రతకల్పము.	సం	...		వె॥ మల్లయ్య గారు
188 నీతిశాస్త్రము.	సం	...		...
189 అసురకాండము.	సం	...		...
190 స్థలక్షేత్రసిద్ధ గ్రంథము	సం		,,	
ఉత్తర గీతలు.	సం	...		...
191 ఉపదేశ కాండము.	సం	...	వ్యాసులు	ము॥ విశ్వనాథారాధ్యులు నవాబుపేట
192 అపోవారాయణ.				
193 శివరాత్రి వ్రతోద్యాపన విధి.	సం	...		
194 సిద్ధాంత శిఖామణి.	సం	...		
195 గంగావిచారః.	సం	...		

శైవప్రచారిణి.

శ్రీ

శివాయ గురవే నమః.

ఇది రాయల్ సైజున వెలువడెడి యొకచక్కని మాసపత్రిక. ప్రతిమాసమందును పూర్ణిమయందీ పత్రిక వెలువడును. ప్రతిసంచికయందు పలుబడిన్ని పుటలకు దక్కువ యుండదు. ఇట్టి సంచికలు సంవత్సరమునకు పండ్రెండు బయలు వెడలును. అందు- శైవధర్మ బోధకములగు వ్యాసములు- శైవమత గ్రంథములు- నాటకములు- చరిత్రలు- కథలు- మొదలగు సర్వవిషయములు ముద్రింపబడును.

సంవత్సరము చందాదారుల చందానిర్ణయము.

		రు. అ. పై.
1	రాజపోషకులు ప్రతి సంచికకు చందా	౧౦౦ ౦-౦-౦
2	ప్రధాన పోషకులు ప్రతి	౫౦ ౦-౦-౦
3	పోషకులు	౨౫ ౦-౦-౦
4	అభిమానులు	౧౨ ౦-౦-౦
5	చందాదారులు	౪ ౦-౦-౦

శాశ్వతపుచందాదారులచందానిర్ణయము.

		రు. అ. పై.
1	శాశ్వత రాజపోషకులు ఒకతడవ	౧౦౦ ౦-౦-౦
	... ప్రధాన పోషకులు ...	౫౦ ౦-౦-౦
	... పోషకులు ...	౨౫ ౦-౦-౦
	... అభిమానులు ...	౧౦ ౦-౦-౦
	... చందాదారులు ...	౫ ౦-౦-౦

ష రా. ఈచందా దారుల చందాలలో పోష్టుచార్జీలు చేరి యుండలేదు. చందాదారులుగ చేర దలచిన వారు ముందుగామాకు తమచందా ధనమును(౪-౦-౦) మనియార్డరు చేసిన ౦-౨-౦ లు ఖర్చుఅగును. మేము వీ.పీ. చేసిన ౦-౪-౦ [illegible]అగును. కాన, చందా దారులే ముందుగా మాకు చందాను బంపిన వారికి [illegible] మప. లేంచో పోష్టు (టప్పాఖానా) ఖర్చులు వారే భరించ

నియమములు.

1 ఈపత్రిక చందాదారులు సంవత్సరపు చందా దారు లనియు, శాశ్వతపు చందా దారులనియు రెండు విధములుగఁ బిలువ బడుదురు. సంవత్సరపు చందా దారులు ప్రతిసంవత్సరము చందా నీయవలసి యుందురు. శాశ్వత- (గ్రాహకు) చందాదారు లొక్కసారి యిచ్చిన తిరిగివారు చందా నీయవలసిన యవసరము లేదు. మాపత్రికను నెప్పుడు వారికిఁ బంపుచుందుము.

2 రాజపోషకుల యొక్కయు, ప్రధానపోషకుల యొక్కయు, పోషకులయొక్కయు, అభిమానుల యొక్కయు, శాశ్వత [గ్రాహకుల] చందా దారుల యొక్కయు, నామములు ప్రతిసంచిక యందును బ్రకటింపఁ బడును. మఱియు, చందాదారుల పేరు లొక్కసారి మాత్రము పత్రికయందు ముద్రింపఁ బడును.

3 నియమిత కాలమునకు- ౧౦ - లేక, ౧౫ రోజుల లోపల సంచిక చేరని యెడలను, తమ చిరునామములు (పైవిలాసములు) మారినప్పుడును- చందాదారులు వెంటనేమాకుఁ దెలియఁజేయ వలసి యుందురు. లేనిచో, మరలఁ బంపు సంచికల కగు వ్యయమునకు వారే బాధ్యులు కావలసి యుందురు.

4 వార్షిక మూల్యమునుగాని. ప్రకట నవ్యయము గాని, ఏప్రాంతము వారా ప్రాంతమున వాడుచున్న రూప్యములనే పంపఁ బ్రార్థితులు.

5 బ్రిటీషు యిలాకావారు తమచందా ధనమును బ్ర॥ ముదిగొండ కోటయ్య శాస్త్రిగారు. శైవప్రచారిణీ బ్రాంచి (శాఖ) యామవ చుగ్గిరాలపోష్టు గుంటూ జిల్లా. అనునడ్రెసునకుఁబంపిమాకార్యాలయమునకునుత్తరమువ్రాయవలయును.

ముఖ్యోద్దేశ్యములు

1 ప్రాచీనాంధ్ర కవిరత్న రచితంబులగు నముద్రిత గ్రంథ రత్నంబుల ముద్రించి భాషాజనని పాద పద్మముల పూజించుట.

2 భక్తి- జ్ఞాన- వైరాగ్య- నీతి- మత- సంఘ- ఆరోగ్య- హాస్యభూత దయాది బోధకములగు- కథలు- పద్యములు- మొదలగు వానిని బ్రకటించుట.

3 నామమాత్రావశిష్టములై చివికిచీకి పోవుచున్న శైవమత గ్రంథంబుల-గ్రంథాంతరంబుల సంపాదించి ప్రకటించుట.

4 శివభక్తి- విభూతి- రుద్రాక్ష- పంచాక్షర్యాది మంత్రములు- గురువు- చరము- (మహేశ్వరుడు) లింగము తీర్థప్రసాదములు- శివపూజ- దానిమహిమ శైవ సిద్ధాంత విషయములు- శివోపాసన చేసితరించిన శివభక్త చరిత్రములు- శైవమత ధర్మములు శక్తిపాతము- దశావస్థానములు - మొదలగు శైవమ[illegible] ప్రబోధకములగు విషయము లన్నియు, బాలురకు- పామరులకు దే[illegible] ల సులభ శైలిని నాంధ్రభాషయందు సంస్కృత గ్రంథంబుల [illegible] లకు- శైవమతాసక్తిని బొడమించుట.

5 కాశ్మీరము, కాశీ, బరోడా, తంజావూరు, కుంభకోణము, మదరాసు, అలహాబాదు, కొల్హాపూర్, మున్నగు ప్రదేశములఁ ముద్రింపఁబడిన శైవ గ్రంథంబులన్నిటిని వెలగు నంతవరకు తెప్పించి, ప్రత్యేకముగా- శైవ- గ్రంథ భాండాగారమున నుంచుట.

6 శైవమతమునకు "జీవగఱ్ఱ" యనిచెప్పఁదగినశివాగమములసంపాదించిముద్రించుట.

7 శిథిలములై పోవు శైవమత గ్రంథముల వ్రాయించి వ్రాత ప్రతుల నైనను భాండాగారమున నుంచుట.

8 ఉద్భటారాధ్య, వేమనారాధ్య, కోటిపల్లి యారాధ్య, శ్రీపతి పండిత, మంచన పండితమల్లికార్జునపండిత,సోమనారాధ్య,వజ్రనఖారాధ్య,వీరనారాధ్య,నందికేశ్వరారాధ్యవీరభద్రారాధ్య,నీలకంఠశివాచార్య,మాయిదేవాచార్యజ్యోతిర్నాథమల్లనారాధ్య, పాపయారాధ్య, వియ్యన్నారాధ్య, అప్పయ్య దీక్షిత, హరదత్తాచార్య, శంకరాచార్యాదులచే రచితములై శివ పరాత్పర తాబోధకము లగు పద్యములు, శ్లోకములు, మంగళారతులు, మొదలగు వాటిని, సాంధ్ర తాత్పర్యముతోగాని, లేక, కేవల సంస్కృత శ్లోకముల తోడఁగాని, చిన్నిచిన్ని పొత్తములుగా ప్రచురించుట.

9 "శైవప్రచారిణీ గ్రంథమాల" యను పేరున, పత్రికయందుగాని, ప్రత్యేకముగగాని,సంవత్సరమునకు 3-౪- గ్రంథములకుతక్కువ లేకుండునటుల ప్రకటించుట.

10 చాతుర్వర్ణ్య గురుత్వమును గాంచినట్టియు, అగ్రహారములు, మాన్యములు, జాగీరులు వగైరా, సంపాదించినట్టియు, సభల జయించి రాజ సన్మానముబొందినట్టియు, తపో మహిమల ప్రదర్శించినట్టియు, రాజ గురుత్వము చేసినట్టి, శైవమతాచార్యుల, శైవమత పండితుల, శైవకవి శిరోమణుల, చరిత్రలను, సప్రమాణముగా, సహేతుకముగా, ప్రకటించుట.

11 శైవమతగౌరవ ప్రదాయకములగునన్ని కార్యములకు సన్నద్ధులమైయుండుట.

12 చందాదారు లధికముగా చేరినచో, మాసపత్రికను, పక్ష పత్రికగా మార్చుట. ప్రతివత్సరము సంచిక యొకటి దీయుట.

ప్రియ సోదరులారా!

ఈ ౧౨ ను, మాముఖ్యోద్దేశ్యములు. ఇంక నేవియేని, తమకు మార్పుట కవసరమని తోచినచో, మీ సదుద్దేశ్యము నుగ్రహించి మార్పు చేయుటకభ్యంతరము లేదు.

ఇట్లు.

సుజన విధేయులు.

ప॥ కొడిమేల రాజలింగారాధ్యులు.

[illegible]॥ విద్వాన్. ముదిగొండ వీరేశలింగ శాస్త్రి

శ్రీ దేవాంగ సేవ.

ఇది ప్రతి పౌర్ణమికిని ప్రచురింపఁ బడు మాస పత్రిక. ఇందలి వ్యాసములు దేవాంగ కులజులకే గాక, ఒనోప యుక్తములుగ నుండును. ఇందు మత సాంఘిక, నైతిక, విద్యా, వాణిజ్యాది విషయములు ప్రచురింపఁ బడును. సంవత్సరము చందా రూ 1 - 8 - 0 మాత్రమే. వలయు వారు యీ దిగువ చిరునామాకు వ్రాసిన బడయ గలరు. శ్రీ దేవాంగ సేవా సంపాదకులు. పీఠాపురము గోదావరి జిల్లా.

రెడ్డి రాణి.

రెడ్డిసంఘము యొక్క ఔన్నత్యమును సాధించుటకు ప్రకటింపఁ బడుచున్న:-

సచిత్ర మాస పత్రిక.

ఆంధ్ర దేశమునకు సంబంధించిన సాంఘిక విషయములు, రాజకీయ విషయములు, వాఙ్మయ విషయములు, వ్యవసాయ విషయములను గూడ ఇందు చర్చింపఁ బడుచుండును. చందా రు 3-0-0లు.

నారకాంత (నాటకము) విటులయు, విటకత్తెలయు అద్భుత చర్యలు, తీవ్రవర్ణన చదివితీర వలయును. వెల రు 0-12-0

మిథునాను రాగము (తెనుఁగు నవల) వెల రు 0 - 12 - 0

గర్వ భంగము (గరుడ, బలరామ, ఆంజనేయ, సత్యభామ గర్వభంగ కథలు గల నాటకము.) వెల రు 0 - 10 - 0

వాసంతిక (చెంచు నాటకము చక్కని వర్ణనలు) వెల 0 - 10 - 0

ఆంధ్ర నామ సంగ్రహము (సటీక) వెల 0 - 4 - 0

నరసింహ కారికా వృత్తి (ఆపస్తంబ గృహ్య సూత్రములకు శ్లోక రూపమైన వ్యాఖ్యానము. ప్రతి శ్లోకమునకు సులభముగు తెనుగు తాత్పర్యము వ్రాయ బడినది. ఈ గ్రంథము చేత నున్న స్మార్తకెందు నడ్డముండదు.) వెల రు 1 - 10 - 0 లు

బొప్పన ఘటీయము ఇది స్మార్త గ్రంథము. సవ్యాఖ్యానము పండితుల కత్యంతోపయోగము) వెల రు 1 - 4 0

రెడ్డి బ్రదర్సు, రాయవరము, గోదావరి జిల్లా.

నంబి తంబళ్ళ చరిత్ర.

నంబితంబళుల దేవల కత్వము- సభాసత్కారవిహీనత్వము- చండాలత్వము- సప్రమాణముగ నిరూపింపఁ బడినది. ప్రతి మతస్థుఁడును చదువ వలసిన యత్యద్భుతమగు విమర్శన గ్రంథము.

కొలది ప్రతులే ముద్రింపఁ బడుచున్నవి. ఇప్పటికే చాల దరఖాస్తులు వచ్చియున్నవి. వలయువారు త్వరపడ వలెను. వెల ప్రతి 1కి రు 0-12-4

ఈమాసములో మాకు జేరిన చందా దాతలు.

౪౦౩ శంకరప్ప పేష్కా-రుతహసీలుజాగీరుదాగారు. దుండిగల్ మేడిచర్ల సమీపం
౪౦౪ మ. రా. శాసర్ల లింగారెడ్డి ముకద్దంగారు. కసగర్తి సిరిసిల్ల తాలూకా
౪౦౫ మ. రా. అంకూరి భూమయ్యా కీ॥ బదర్జామప్పాంగారు. సిరిసిల్ల కరీంనగరంజిల్లా
౪౦౬ మ. రా. పుల్లూరి సాంబయ్యా గారు. డిటో డిటో
౪౦౭ మ. రా. కొడిమేల భూమయ్యా వకీలుగారు. డిటో డిటో
౪౦౮ మ. రా. కాచం గణయ్యాగారు. డిటో డిటో
౪౦౯ మ. రా. దేవిసెట్టిగురువయ్యాగారు. జాగీరు శాపురుపేట సిరిసిల్ల తా॥
౪౧౦ మ. రా. పెద్దిరాజవీరుగారు. వెలగందల కరీంనగరం జిల్లా
౪౧౧ మ. రా. ఏలిమిల్ల సాంబయ్యాగారు. డిటో డిటో
౪౧౨ మ. రా. చంపాదుర్గయ్యా కొమరవెల్లి వెంకయ్యాగారు. కరీంనగరం
౪౧౩ మ. రా. పాతన నరసయ్యా గారు. డిటో
౪౧౪ మ. రా. కామరంబుక్కా-రాజమల్లయ్యాగారి సాంబయ్యాగారు. డిటో
౪౧౫ మ. రా. పంచాగ్నుల సత్యనారాయణగారు. డిటో
౪౧౬ మ. రా. బొడ్ల వీరమల్లయ్యాగారు. డిటో
౪౧౭ మ. రా. పొద్దుటూరి పాపయ్యా గారు. డిటో

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపబడుచున్న చక్కని తెలుగు వార్తాపత్రిక. నల్లగొండ నుండి ప్రతి గురు వారము వెలువడును. విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయ వ్యావహారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధక వ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అంగడిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయ గీతములిందు ప్రకటింపఁ బడుచునవి. సంవత్సరము చందా 4 - 8 - 0 విడి పత్రిక. 0 - 2 - 0 స్థానికులకు 4 0 - 0 మాత్రమే బ్రిటీషు యిలాకా వారు ముందుగా మ॥ ఆర్డర్ పంప వలెను.

ప్రతికా కార్యస్థానము నల్లగొండ (నిజాం.)

స్వధర్మ ప్రకాశిని.

ఇది యొక మాస పత్త్రిక. ఇందు సనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవములతోఁ జర్చింపఁ బడుచుండును. [illegible]ధికయు ౩౨ పుటలు గలిగి యుండును. సంవత్సరము చందా పోష్టేజితో [illegible] 0 వలయు వారు, ఎడిటర్ - స్వధర్మ ప్రకాశిని, [illegible] బృందా వనం, కీలుపాక పోష్టు, మదరాసు.

శ్రీశివాయ గురవేనమః.

శైవప్రచారిణీ.



మాసపత్త్రిక.

సంపుటము. ౨ { రక్తాక్షి నామసం॥ మాఘ శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౫

శివస్తోత్రము.

శ్లో. వందేశంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం ।
వందేపన్నగ భూషణం మృగధరం వందే పశూనాంపతిం ।
వందేసూర్య శశాంక వహ్ని నయనం వందే ముకుందప్రియం ।
వందే భక్త జనాశ్రయం చవరదం వందేశివం శంకరం. ౧

శ్లో. వందేశంకర మర్ధచంద్ర మకుటం వందేభుజంగాంగదం ।
వందే మారహరం పురత్రయజయం । వందేగణానాంపతిం ।
వందేభస్మ విలేపినం త్రిణయనం వందేసురేశప్రియం ।
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివం శంకరం. ౨

శ్లో వందేసుద్ర మనంతమత్యుపదం వందేత్వఖండాకృతిం ।
వందే భూధర కార్ముకం హరిశరం వందే కుమారాత్మజం ।
వందే దక్షహరం విజోజ్వలగళం వందే జగత్ప్రాభవం ।
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివంశంకరం.

శ్లో. వంధే ఈశ్వర మష్టమూర్తి మహులం వందే సురాణాంగురుం
వందే సిద్ధ జనాశ్రయాం చశుభదం వందేమ్మృడం శూలినం।
వందేమత్త గజేంద్ర దానపహారం వందే గణేశప్రియం
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివంశంకరం. ౪

శ్లో. వందేశర్వమ నాకృతిం మునినుతం వందే చగంగాధరం।
వందేపుష్కర కేశమంథకరిపుం వందే వృషాంకధ్వజం।
వందేవాసుకి భూషణం పరశివం వందేగిరీశం హారం
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివంశంకరం. ౫

శ్లో. వందేభర్గము సర్ప భూషణ ధరం వందే మహాత్కారణం।
వందేకంధి నిషంగ మర్జునతనుం। వందే కృతివ్యాపకం।
వందే విశ్వమయం పురందర నుతం। వందేధరిత్రీ ధరం
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివం శంకరం. ౬

శ్లో. వందేరావణ చండితార్చి తపదం వందేగురూణాం గురుం
వందేదేవరి పుప్రణాశ నకరం వందే కృపాసాగరం।
వందేకంకణ శబ్దభాసిత కరం వందే జగజ్జీవనం।
వందేభక్త జనాశ్రయం చవరదం వందే శివంశంకరం. ౭

శ్లో. వందేధూర్జటి మన్మథాప హరణం వందే క్రతుధ్వంసినం।
వందే సూక్ష్మమ నంతరూప ఫలదం వందేపరం దైవతం
వందే నీలగళం మృగాంక శిరసం వందే సురేశం విభుం।
వందే భక్త జనాశ్రయం చవరదం వందే శివంశంకరం। ౮

భక్తాగ్రేసరు లారా!

దీనిని ప్రతిదినము సాయంకాలమున శివ దర్శనముచేయు నపుడును - రాత్రి శయనించ బోవు నపుడును, నిద్రనుండి మేల్కొంచి నపుడును, జదివితరింతురుగాక. ఈయష్ట కమునందొక్క శ్లోకమే చాలమందికి వచ్చుటచే మిగిలిన శ్లోకములును నుడిన బాగుండునని ప్రకటించితిమి.

సంపాదకుడు.

ఆర్ద్రా మహోత్సవము.

రక్తాక్షి నామసం॥ర పుష్యశు ౧౯ శుక్రవారమున శ్రీమద్భావపురి (బాపట్ల) యందు వేంచేసి యుండు శ్రీగంగా పార్వతీ సమేత శ్రీసోమేశ్వర స్వామి వారికి, ఆర్ద్రా మహోత్సవమును, తత్సంబంధముగ పెక్కుమంది పండితప్రకాండులచేఁ బారమార్థిక విషయిక పురాణోపన్యాస హరికథా కాలక్షేపములును మహా వైభవముగాఁ జరుపఁ బడినవి. బ్ర॥ బ్రహ్మాండం వేంకట లక్ష్మీనారాయణ రావుగారు వంటి ధర్మస్వరూపులు ధర్మకర్తలుగ నుండుటయే యందులకుఁ గారణము. ప్రతి శివాలయ మందును ప్రతివత్సర మార్ద్రా మహోత్సవముల జరిపించి ధర్మకర్తలు నిరుపమానమగు మోక్షసామ్రాజ్యమును జూరగొందురుగాత.

సంపాదకులు.

శివాగ్ర యోగి.

ఈమహాత్ముని గూర్చి మంజుభాషిణి పత్రిక ౨౯ సంపుటము ౨౦ సంచికయందిటుల వ్రాయఁ బడినది.

"ద్రావిడ పండితుఁడగు, పి. రామనాథ మహాశయునిచే, క్రీ.1909వ సంవత్సరమున ద్రావిడ కోశమొకటి నిర్మింపఁ బడెను. అందు "శివాగ్రయోగి" యనుపదమున కర్థమీక్రింది విధముగా వివరింపఁ బడినది.

తంజా నగరమును శరభోజ మహారాజు పరిపాలించు చుండెను. ఆతని సభయందు వైష్ణవ పండితుఁడగు "మాణవాళమా" మునికిని- శైవపండితుఁడగు శివాగ్రయోగికిని పదునేడు దినములు వివాద జరిగెను. విష్ణు పరాత్పరత్వ స్థాపనకై వైష్ణవునిచే గప్పరుపఁ బడిన ప్రమాణ జాలమునంతయు ఖండించి ౧౭వ దినము సాయంత సమునకు సర్వ శాస్త్రజ్ఞుడగు శివాగ్రయోగి, శివపరాత్ప రత్వము స్థాపించి విజయము నొందెను.

అంతఁగొందఱు దుర్మార్గులు- సహనము లేక యర్ధరాత్రి సందే శివాగ్ర యోగి మఠమును తగుల బెట్టిరి. తనమఠము తగులబడి పోవుచున్నను నిశ్చల చి త్తముతో శివధ్యానము సేయుచున్న శివాగ్రయోగిని జూచి, రాజ భటు ను రాజునకును దెలియఁ జేసిరి.

అంత ధర్మాత్ముఁ డగు నాశరభోజ మహారాజు మత దాహకులగు నాత్మ చ్ఛుల నందరిని విచారించి, పిలిపించి, స్వయముగా దానా యగ్నియందే పడవై సి కాల్పించెను.

ఏతద్ర చితములగు గ్రంథరత్నములు నాలుగు గలవు.

1 శివజ్ఞాన బోధభాష్యం 2 సిద్ధాంత దీపిక 3 తత్వ దర్శనము. 4 పాంచ రాత్ర

చపేటిక. " సంపాదకుఁడు.

శ్రీగణేశాయ నమః.

ఆర్ద్రోత్సవ విధానము.

—* శివరహస్య ఖణ్డమునని ట్లు చెప్పఁబడి యున్నది. *—

సూర్య భగవానుడు ధనుర్లగ్న గతుఁడై యుండఁగా ఆర్ద్రానక్షత్రము వచ్చిన దినమున భగవద్భక్తులగు వారు మస్సమయమున నిద్రలేచి వర్ణాశ్రమోచితములైన నిత్యకృత్యములు దీర్చుకొని స్వస్వరూపాను సంధానంబునఁ గలిగినమహానందమును సూచించెడి యఖణ్డతాండవము సల్పుచుండు నటరాజుం దలంచు చు శివాల యమున కేగి పాత్రులకు యథాశక్తి దానము లొసంగి యథా శాస్త్రముగ స్వామివారికి మహాన్యాస పూర్వకమైన ఏకాదశ రుద్రాభిషేకం బొనర్చి సుగంధి ధూపముల తోడను, అఖణ్డ దీపారాధనముల తోడను, మహానైవేద్య ములతోడను, కర్పూర తాంబూలంబుల తోడను, ఆనంద నీరాజనంబులతోడను, సువర్ణ దివ్యమంత్ర పుష్పంబుల తోడను, దేవోపచార రాజోప చారంబుల తోడను, భగవత్కైంకర్య మును త్రికరణ శుద్ధితో నొనర్చి స్వగృహమునకువచ్చి యాదినమెల్ల నుపవసించిరాత్రి సత్కథా కాలక్షేపములతో జాగరణం బొనర్ప వలయును. మఱుదినమున మృడసోకేత భోజనాదులచే సాధుజన సంతర్పణముఁ జేసి పిదపఁదాము పారణ చేయునర్పందగు. ఇట్లాచరించిన వారైహికాముష్మిక సౌఖ్యము లనుభవించి శివతాండవమును కన్నులారఁగాంచి మోక్షముఁ బడయ గొందురు.

...మహిమ శివరహస్య ఖణ్డమునందే యిట్లువర్ణింపఁ బడియున్నది. *—

...మహరి గొప్ప ... నుండెను. అతఁడు నటే

శ్వరుని తాండవమును దర్శించి కృతార్థత గాంచ నెంచెను. అట్టి మహాఫలము లభించుటకు ఆర్ద్రోత్సవ మహాకైంకర్యము ముఖ్యసాధనమని శాస్త్రముల వలనఁ దెలిసికొని అది త్రికరణ శుద్ధిగా నాచరించెను. దాని మహిమచే నమ్మునికి కనుల పండువుగ శివతాండవమునుజూచి ముక్తుండయ్యెను.

షట్శాస్త్రములలో నొక్కటియగు యోగశాస్త్రమును బ్రవర్తింపఁ జేసిన పతంజలి మహర్షి ధనుర్మాసము నందీ యార్ద్రోత్సవ కైంకర్యమును శివప్రీతికై భక్తిశ్రద్ధా విశ్వాసములతో సలిపెను. ఆ మహిమచే నమ్మునీంద్రుఁడు సకు తాండవేశ్వరుని యుద్ధండ తాండవ విలాసమును దర్శించుట సమకూడెను. అణిమ మహిమ మున్నగు సకలైశ్వర్యముల కాతఁడాస్పద మయ్యెను. బహువిధములైన యోగవిభూతుల నయ్యోగి ప్రదర్శించి కైవల్యమును జూఱగొనెను.

ఈ యార్ద్రోత్సవమున కధిదేవత రుద్రుండు. ఈరుద్రారాధనమును గర్కోటకుఁడను ఫణీంద్రుం డాచరించి నటేశ్వర స్వామివారి మహానాట్యమునే త్రానందము నొసంగ గరతలామలకంబుగ సర్వాభీష్ట సిద్ధులంబడసి జరామరణ రహితంబైన శివ సాన్నిధ్యం బందఁ గలిగె.

—* ఈమహిమ శ్రీసూత సంహితయందిట్లు బోధింపఁబడి యున్నది. *—

శౌనకమహాముని తాండవేశ్వరుని లీలతాండవ వైభవమును సందర్శించి తరించవలె నను కుతూహలముతో శివభక్తాగ్రేసరుండగు నందికేశ్వరుని సన్నిధికేగి స్వామీ! నటరాజ మహానటనము సాక్షాత్కరించు భాగ్యము నాకు గలుగునట్లు కృపసేయ వలెనని యడిగెను. నందికేశ్వరుండును మిగుల పరిశీలించిదానికి ముఖ్యసాధనమని యార్ద్రోత్సవ సేవను శివభక్తుండగు శౌనకుని కుపదేశించె. శాస్త్రోక్త రీతిఁ దాని నతఁ డాచరింప నటేశ్వరుం డఖండ తాండవోత్సాహ మండితంబైన దివ్యరూపంబుతో సాక్షాత్కరించెను. శౌనకుండును తద్దర్శనానంద పారవశ్యంబున నృత్యమొనర్చి యీశ్వరుని మెప్పించి శాఖా సూత్ర ప్రవర్తకుండయ్యెను. ఈమునిశిష్యుఁ డాశ్వలాయనుఁడు సయిత మీసంప్రదాయముచేతనే కృతార్థుండై మహామహిమ లార్జించెను.

సూతుఁడు మునిసభలో నీయార్ద్రోత్సవ మహిమ నుపన్యసించు చుండ[illegible]
దాని సత్యమును నిరూపించుటకై శ్రీవ్యాస భట్టారకుండా విర్భవించి[illegible]
దములెల్ల సేవించుచుండఁ దాండవేశ్వర క్షేత్రంబుఁ జేర[illegible]
[illegible] నార్ద్రోత్సవ దీక్షనవలంబించి యున్నా[illegible]

ష జగన్నాటక సూత్రధారత్వమును బోధించు పరమేశ్వరుని దివ్యరూపమును బొడగాంచి దివ్య స్తోత్రము లొనర్చి తానుధన్యుడై ఋషులధన్యుల నొనర్చెను.

శివమ్.   ఇట్లు.

బ్రహ్మాండం వేంకటలక్ష్మీ నారాయణరావు,

ధర్మకర్త.

శైవప్రచారిణీ గ్రంథ భాండాగారము.

196 ఉపదేశ కాండము తె ... వెంకటాచల కవి
197 శివగీతా వ్యాఖ్యానము. సం ... కేవల వెంకటాద్రి నాయకుడు
198 పంచాక్షరీ కల్పము. ... ...
199 సనత్సుజాతీయము. ... ... శంకర భగవత్పాదులు
200 కాశీపంచక్రోశాంతస్థిత
లింగనామావళి. సం ... శివరహస్యాంతర్గతము
201 గోదాయాత్రా వివేకదర్పణము. సం వ్రాత షరీఫ
202 నిజలింగ చిక్కయ్య చరిత్ర. సం వ్రాత రాజలింగకవి
203 సంధ్యావందనపద్ధతి. సం వ్రాత కృష్ణపండితుడు
204 శివపంచాక్షరీమంత్ర
జపహోమార్చనాపద్ధతి. సిద్ధేశ్వరుడు
205 తీర్థప్రసాద స్వీకారము. శివధర్మోత్తరాంతర్గతము
206 అనుభవసూత్రవాతూలముల
తాత్పర్యము. ...
207 ప్రాస్తావికములు. ... శ్రీ శంకరయ్యగారు నవాబుపేట
208 చిన్మయదీక్ష. మ॥ విశ్వనాథారాధ్యులు నవాబుపేటట
209 శివధర్మసింధువు. సం వ్రాత సికిందరాబాద నాగలింగశాస్త్రి
210 సిద్ధలింగ శతకము.
212 భవిష్యవృత్తాంతము. తె ... .
213 శివకంఠ మాలికాస్తుతి. సం ... కల్లెనరసింహశాస్త్రి
124 అష్టకములుఖడ్గములు. సం ...
...షట్స్థలస్వరూపము. సం ... ...
...దీక్షావిధానం. సం ... ...
... వీరనారాధ్యులు శ్రీ శంకరయ్యగారు
...గాండ్లఫణికుంపలం ...

219 జ్యోతిష మాధవీయము. తె
220 శివజ్ఞానశేఖరము. శ్రీ భద్రయ్యగారు
ఘంటు నామాత్యుడు
221 మంగళారతులు.
శ్రీ విశ్వనాథారాధ్యులు
222 పండితస్వామిరచితపత్రి
కాగ్ధవిదారిణి.
రాజలింగమూర్తి మ॥ విశ్వనాథంగారు నవాబుపేట
223 కాలహస్తి దీక్షితీయము. సం కాళహస్తి దీక్షితులు మ॥ రాజమల్లయ్యగారు కరీమబాద
224 శైవభూషణము.
225 వీరశైవసిద్ధాంతదీపిక. పండితస్వామి ముదిగొండ పాపయ్యఅయ్యవార్లంగారుయీమని
226 వైదికేతరభంజని. తె
227 దూర్వాసీయము. సం ... తాటికొండ పూర్ణయ్యశాస్త్రి యీమని
228 యుద్ధకాండము. తె కోడూరివెంకటాచలపతి సా॥ హనుమయ్యకరీంనగరం
229 శంకరదాసువిలాసము. ...
కొ॥ రాజలింగయ్య గారు
230 బసవపురాణద్విపద. ...
231 సోమవారవ్రతకల్పము. సం
232 బసవపురాణము. సం శంకరారాధ్యులు
233 లింగధారణదీపిక. ... ... భవానీశంకరారాధ్యులు ॥ వీరభద్ర
శాస్త్రి జగ్గయ్యపేట
234 లింగధారణదీపిక. ... ... పులిపాక మహానందిశాస్త్రిగారు వరంగల్
235 శివాధిక్య చింతామణి. రేణుకులు ముదిగొండపాపయ్యఅయ్యవారు యీమని
236 విష్ణుకృతమహిమ్నవ్యాఖ్యానము. భవానీశంకరారాధ్యులు మ॥ విశ్వనాథంగారు నవాబుపేట

ఈ మాసములో మాకుఁ జేరిన చందా దారులు.

౪౧౮ మ, రా, బండా రామయ్యగారు. కరీంనగరం
౪౧౯ మ, రా, నాంపెల్లి నర్సిములు వకీలుగారు. కరీంనగరం
౪౨౦ మ, రా, శ్రీ. వెంకట సుబ్బయ్య గారు. గవర్న మెంటు పెన్షనర్,
కాకినాడ పర్వసుస్టేట్
౪౨౧ మ, రా, మాలె రాజలింగం గారు. మానుకోట
౪౨౨ బ్ర. శ్రీ, శివలంక శంభు మయ్యగారు. బెజవాడ
౪౨౩ మ, రా, నలమాచ బుచ్చిలింగముగారు. పూ...
౪౨౪ మ, రా, కంకణాల రాజిరెడ్డి మొకద్దము గారు. గట్టు...
౪౨౫ మ, రా, కటకం వీరమల్లుగారు.

ఆరోగ్యాభిలాషులారా!

శరీరారోగ్యమునకు బలము మూలము అట్టిబలమును బ్రియత్నముచే గాపాడుకొనవలయును బలాభివృద్ధి కరములగు సాధనములలో దివ్యౌషధసేవన మొకటి, అట్టి సూౌషధమును నాయుర్వేద స్థానమువారు, అనేక ప్రయత్నప్రయాసలకోర్చి, మనదేశమందుండిన యమూల్యములగు పత్రి, పుష్పఫలమూలికా సారములచే సర్వజనారోగ్య కరముగా తయారు చేసిరి.

నలువదిరోజులకు

సారస్వతమధు

వెల 1-0-0

[illegible]

ఇత్యాది యమృత, అశ్వగంధి, శతావరి మున్నగు వనమూలికలను, అంజూర, ద్రాక్ష, పిస్తా, బాదాము మొదలగు సేవా వస్తువులును, సువర్ణాది లోహములను జేర్చి మాచె నూతనముగా దయారు చేయబడిన దివ్యౌషధ రసాయనము. బాలురు, యువకులు వృద్ధులు (కఠినమగు పత్యములేక) నిత్యము సేవింపదగిన సత్యౌషధ మిదియే దీనిసేవనచే స్త్రీపురుషుల రజశ్శుక్ర దోషములు అజీర్ణము, అరుచి, అగ్నిమాంద్యము, మలబద్ధకము, మూత్రదోషములు, మెహవ్యాధులు, కాసశ్వాసలు, రక్తదోషములు, ప్రదరములు నివర్తించును. బుద్ధిమాంద్యముగల విద్యార్థులకు, న్యాయవాదులకిది సంజీవివంటిది. ప్రతియింట నుండతగినది. నిత్యము సేవించుటచే సారాయి, కల్లు, నల్లమందు, మున్నగుదురభ్యాసములు తొలగించి సర్వదోషముల నివారించి సప్తధాతువులకు బలము కలుగ జేయు. ఒకసారి తెప్పించి వాడిచూచిన దీనిసుగుణముల మీరేశ్లాఘింపగలరు. పుచ్చుకొను విధము మందుతో బంపబడును.

సగా—టీ కాఫీ వీటికిబదులుగ గంపల॥ పాలయందుగ తులము సారస్వతమధువును గలిపి పుచ్చుకొనిన పైన వివరించినవ్యాధులను నివారించుటయు గాక, టీకాఫీయభ్యాసమును క్రమముగా తొలగించి రక్తపుష్టిని, వీర్యవృద్ధిని ఆరోగ్యమును కలుగజేయును.

వలయువారు—

బ్రాంచి
ములుగు లింగయ్యశాస్త్రి
[illegible]జిల్లా, గుగ్గిరాలపోష్టు
[illegible]వాస్ ప్రసిడెన్సి

ఔషధ సంపాదకుడు.
వైద్య— ముదిగొండ,
చినవీరభద్రయ్య.
ఆయుర్వేద స్థానము,
వరంగల్ గిర్మాజిపేట.

[illegible]

శ్రీ శైవప్రచారిణీ.



మాసపత్రిక.

సంపుటము. ౧ | రక్తాక్షి నామసంవత్సర ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ. | సంచిక. [illegible]

పంచ రత్నములు.

ఉ. శ్రీలలితా మనోహరుఁడు, సింధురవక్త్రుని గన్న తండ్రి శ్రీ
శైలపు మల్లికార్జునుఁడు, శాశ్వతుఁ డభ్రధుని నమ్రక
ల్లోలజటా విరాజితుఁడు, లోకచతుర్దశ గర్భగోళుఁ డా
కాలకళాంత కాశివమన, పాలఁగలండు విరాగ మేటికిన్. ౧

ఉ. శ్రీలలనాధి నాయకుఁడు, శిష్టజనావనుఁ డిష్టదేవభూ
త్యాలయుఁ డిష్టదాయక సఖా, తాఖిల మానవ రోగ్య గణ్యుఁడు
నత్యాగవిరాజ్య హృదయుఁ, డురుముక్తి నటించుఁ డంతకాంతకా
కాలకళాంత కాశివమన, పాలఁగలండు విచార మేటికిన్. ౨

ఉ. నీలయుని ఱింగి ప్రమోగియుతి, నిష్ఠురభూమి నిక్షిప్తానల
జ్వాలల గ్రక్కుచున్నవన సర్పము కాల్చిడి కాలకూటమున్
కేలను బట్టి కంఠమున, గీల్కొనఁ జేసిన నిత్యమూర్తి యా
కాలకళాంత కాశివమన పాలఁగలండు విచార మేటికిన్, ౩

ఉ. శూలధరుండు శంకరుఁడు, శుభ్రశరీరుఁడు మంగళాకృతా
మూలియుగంబు భూతపతి, సుందరమూర్తి శివస్వరూపుడై
లాలనమొనరి జేసెడు మహాశివుడుం డాశ్రిత కల్పభూజమై

శ్రీకంఠచంద్రుని జన్మస్థానము- నల్లగొండజిల్లాలోని ప్రసిద్ధికెక్కిన శైవమగు మహాక్షేత్రము.
వీరశైవ అనావన కళయందు నాగార్జునుడు పురిటి గుంటూరు జిల్లాఖండని (కొంటె కొండ) ను
నుగార్జునుడును ప్రవేశించిరి. [illegible] నాగాభ్యాలు- వీరలింగస్వామి [illegible] నందు
కుఁ జేసినవారు. గోత్రము హారితసగోత్రము.వీరంకి వల్లంపల్లివారు. వీర ఏకోరామ[illegible]
కి సుభయ భాషలయందు నిర్గల పాండిత్యము గలరు. వీరిచే రచింపఁబడిన గ్రంథము
పి, పద్మినీశేఖరు. శివ తిరుప్పములు. [illegible]

కాలకాలాంతక మూర్తిమానసపాలకులందు విహారమేటికో. ౪

౫. కాటుననుంచి మృత్యువుకుఁ, గాలమువెన్ను నడిచిచి బ్రహ్మకపా
గాలముగుంచి శైలతపు, గర్వమునాచి సాధించి మించిలో
కాలమునుంచి ఉంచి న,గ జానువుగ్రహించి నటించి మించుమహా
కాలకాలాంతక మూర్తిమమ, పాలకులందు విహారమేటికో. ౫

౬. మల్లసముద్రపురి బుచ్చయకవి, కొల్లలుగాఁ బలుకంగ, వీరలు చెప్పుచుండ
నల్లగపులు మెచ్చఁగనని, మొల్లముపద్యములందగఁగను, విహారసౌఖ్యముల్. ౬

మల్లసముద్రం బుచ్చయ లింగకవి.

సోమవార వ్రతోద్యాపన మహోత్సవము.

మాఘ బ॥ ౧ సోమవారమున, నెల్లూరు వాస్తవ్యులును, శివభక్తులునగు రామిరెడ్డి మల్లయ్యగారిచే స్వగృహమునందు సోమవార వ్రతోద్యాపనమహోత్సవము మహావైభవముగా రెండు రోజులు జరుపఁబడినది. అందు శైవసభ యొకటి వారిచే గ్రామాదిసమూహ పేకముగా ఏర్పరచఁబడినది. ఆసభయందు సుభయభాషానిరర్గళకవితాపాండితీ చాతురీధురీణులు- అఖండ శివపూజాధురంధరులునగు బ్ర॥శ్రీ॥ కాటకొండ పూర్ణయ్యశాస్త్రిగా రగ్రాసనమలంకరించిరి. ఆసమయమున నాగయశాస్త్రిసెట్టిలను బ్ర. శ్రీ. దుద్దుకపల్లి మహాత్రయమూర్తిగారు అభ్యాగతుల పుష్పమాలాలంకృతులఁ జేసిరి. తరువాత బ్ర. శ్రీ. ముదిగొండ రామలింగ శాస్త్రిగారును, బ్ర. శ్రీ. ముదిగొండ బుచ్చయ్య లింగ శాస్త్రిగారును, శైవమత ధర్మముల గూర్చియు, బ్ర. శ్రీ. పురిపాక మహానంది శాస్త్రిగారు శైవమత ధర్మములు, శైవగ్రంథములను గూర్చియు బ్ర. శ్రీ. ముదిగొండ నాగభూషణ శాస్త్రిగారు, భక్తిని గురించియు బ్ర. శ్రీ. విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు శైవ వ్రతములను, సోమవార వ్రత మహిమను గూర్చియు సప్రమాణముగా కడు రమణీయముగా నుపన్యసించిరి. అంత రెండవ దినమునందు గ్రామనాథి పతులుపన్యాసకు లుపన్యాస సారాంశముల దెలుపుచు, కర్మకాండ, జ్ఞానకాండ, భక్తికాండ, ములను కాండత్రయమునకు, శైవగ్రంథ రత్నంబులనుండి యుదాహరణముల నొసగుచు మనోహరముగా నుపన్యసించి సభికుల హృదయము లానందసాగరమున ముంచివేసిరి. అనంతరము బ్ర॥ శ్రీ. విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు మాహేశ్వరబృందమునకును, నగరాధిపతులకును, శరణుల సమర్పించి, శైవమతధర్మాభివృద్ధికై పరమేశ్వరునకనేక ధన్యవాదములొసంగిరి. అంత సభ ముగిసెను. సమయమున మ. రా. రామిరెడ్డి మల్లయ్యగారి పరిశ్రమ మెంతయు శ్లాఘనీయము. గూర్చి శివమతబోధ జేయించిన మ. రా. రామిరెడ్డి మల్లయ్యగారికి శాస్త్రోక్త తాభివృద్ధి నొసగి సంరక్షించుగాక. పురవాసి

పురాణ మీమాంస.

సుజన శేఖరులారా!

మీరు ౧ వ సంపుటము నందలి ౧ వ సంచికయందు, స్కాంద మహాపురాణ పీఠికలో ని ౧౦ వ పేజీలో "వేదములకన్న పురాణము ప్రాచీనము" అను విషయమును గూర్చి వ్రాసి యుంటిమి. దానిం దిలకించిన మహాపాఠకోత్తము లిది యెట్లు సంభవించును! అని విచారింప మొదలిడిరి. కొందఱతిరభసమ్మై యనిరి. మఱికొందఱు సంపాదకుని నడుగ వలయునని యుద్యుక్తులైరి. కేవలము, "పురాణముల గొప్పతనము వ్రాసితిరి" అని పత్రికయొకటి ఖరీదు చేయుమని చెలిపి [illegible] యిరి. కొందఱు దండనార్హులయిరి. "అంత బాగున్నది కాని, ఇదేమి కొత్త సిద్ధాంతమని యొకరు మాతో పలికిరి. "వివాదాంశము లీవిధమ్ముగ ప్రకటింపరు గదా" అని కొందరు ఆక్షేపించిరి." ఎట్లు ప్రకటించితిరో మాచెవులు గాకయుండి మఱొకరు తెలియఁజేయ వ్రాసిరి.

ఈవిషయము లన్నింటిని వినుచుఁ జూచుచున్న మేము పూర్ణముగ సహజ కృతజ్ఞత తెలుపు విశ్వ విశేషముతోడ సంతసించుచునే యుంటిమి. ప్రతి పత్రికయందును, కొందరెందఱెందఱో కలరు కా [illegible] విమర్శకులు! కొంచెము లవణము కలిపిన చలవపాయసమునకు తాలపాక. శాస్త్రములను గురించి [illegible] యనర్థము సత్యముగను, సత్యము ననర్థముగను సిద్ధాంతించు వీరు బహుళముగ నేటి [illegible] వేసవులందును- వచ్చినను రానిమాటలు గలవై బయలు వెడలిన మాపత్రికా బాలికను, ఎవ రు గౌరవింతురా? ఎవరు ప్రేమతో నిలుపుకొందురా? అని తలపించు మాసటి వారాన్ని పుంజము నంతయుఁ, బ్రహ్మోక్త వాక్యసంప లామృత బిందుసందోహము చల్లార్చి మాకు నవ్యాహత శక్తి ని గ లుగఁ జేసినది.

లోకమున యథార్థ విషయగ్రహణ పరాయణులగు బుద్ధిమంతులు లేకపోలేదు. యథా ర్థము యథార్థముగా దోచెడి కుశాగ్ర బుద్ధులు లేక పోలేదు. కావున మేము వ్రాయు విమర్శనము సూక్ష్మబుద్ధితో నిశ్చల మనస్కులరై యాలోచించి సంతసించుదురు గాక.

విజయ దశమి సమీపించు చుండెను. పత్రిక బయలు దేరవలసి యుండెను. పత్రికలోని స్థలములు లేవు. మేము? యనాథప్రాయ దుర్భరకాలా విషయములను. అయినను, కొంచెము యథా ర్థమును నడుమ నట్టి చేయ నిశ్చయించి చేసితిమి. నూతన ప్రకటిత పఁగులు కొన్ని యున్న వని మాకు తెలిసెను. ఇంతయేల? మేమువ్రాసిన రాజేశ్వర స్తోత్రమునందే, ఎంతో శ్రద్ధగా సూక్ష్మ చున్న వాని యందు "మందారాంక రాజేశ్వరా" యనుటకు బదులు "మందారా రాజరాజేశ్వరా" యనునట్టు [illegible] నే నిరసించిన యుండెను. పొరపాటు లందువలో చాలక లోకమునకుఁ జెప్ప నవసరము లేదు. సంగతి తెలియకయుండుటకై తొలగించి, ప్రకటించు పనిలో నుంచుట [illegible] స్కాందపురాణ పీఠికను కొంతభాగమును పరిశీలించి తిమి. మేము పీఠికను "మహా పురాణములు" అను పంక్తివరకు సంస్కృత స్కాందపురాణమే కానుంటి భాషాంతరీకరించితిమి.

వేదవిద్య వలెనే గ్రంథకర్త, యాగ్రంథ ప్రాశస్త్యమును, ఆగ్రంథ రచన యొనర్పబడి నందు ప్రధాన మనియు, పురాణము పూర్వకాలికము. "ప్రథానాంగం శ్రేష్ఠం" మనుమాట లైనవా లియచునని బోధించెను. అంతమాత్రమున పురాణము ఖండింపఁబడుచున్నది కాని, యప్రమాణములని గాని, యాపద్ధతి కల్పిత మనుట లేవు నడువఁజాలదు. వేదములు, ప్రాచీనమైనందున నిరూపింపఁ బడుట యగునట్లు, నిత్యత్వము పొందు నట్టు ముఖ్యముగా సాధించ బడినది. బాహ్యసాధనములచే కల్పిత మనియు, తద్విషయ పురాణము లప్రమాణము లనియు. వారిని బుద్ధిశాలులకుఁ బ్రామాణ్య విప్రతిపత్తుల [illegible] నిద్ర పోయితి నేటికి విశేష విద్వాంసులకుఁ బ్రతిపాదింపఁబడినది. పురాణ [illegible] ను బోధించు చున్నది.

(శ్రు. ఋచస్సామాని ఛందాంసి పురాణం " (అథర్వకాండ) "ఏవం పురాణాన్య స్వరూపా"హా ఛాం- గోపథ-"ఇతిహాసం పురాణం పంచమం వేదానాం వేదం-,, ఛాందోగ్యం- ఇతి హాసం పురాణమిత్యేతి పౌరాణిక స్వాధ్యాయం [illegible] " శతపథ బ్రాహ్మణం - మున్నగు శ్రుతులయందే నీ మాటలో. పాటు పురాణ పదముండుటచే పురాణ సత్యమును, వేద తుల్యమును పురాణములను వచించుటలో నపరాధ మేమి? మఱియు,

శ్లో. యో విద్యాచ్చతురో వేదాన్ సాంగోపనిషదో ద్విజః

న చేత్పురాణం సంవిద్యాన్నైవ స స్యాద్విచక్షణః.

అని సాంగవేదాధ్యయన సమర్థుడైనను, పురాణజ్ఞాన భావమున, వాడు జ్ఞానియై యుండు టన్నాయము గాని, జ్ఞాని కానేరడని పలుకుటచేత, వేదములకన్నను పురాణముల యాధిక్యము నప్పుట లేదా? అప్పును. ఇంతియగాక, "ఇతిహాస పురాణాభ్యాం వేదార్థము పబృంహయేత్" అను నార్షోక్తియు పురాణ సహాయము లేనిది యర్థము చెప్పుట దుష్కరమని తెలుపుట లేదా? అర్వాచీనుల గ్రంథంబులు ప్రాచీన గ్రంథకర్తల నామములు లుండును గాని, ఆధునిక గ్రంథంబుల నామములు ప్రాచీన గ్రంథంబుల నెట్లుండును? పురాణములు ప్రాచీనము లగుటచే వేదములందు వాని నామములు గలవు. ఇదియే బాగున్నది. వేదనామములు మాత్రము పురాణములందు లేవా? ఉన్నవి. కావున నేది ప్రాచీనము? ఏదియర్వాచీనము? విచారింపగా పురాణములు- వేదములు పరమేశ్వరుని వలన వచ్చినవి, యగుటవలనను, పరమేశ్వరుడు లోకకల్యాణముగు టచేతను, అనాదియగు వేదముల మొదలు సృజించి యనంతరము తద్గ్రంథముల- పురాణము లందు చెప్పినదనియు ననుమానింపవచ్చును. అయినచో తమకు పురాణములు వేదములు నందరకు ప్రమాణములే యగుచున్నవా? అవును. అయినచో నిటు చూడుడు.

శ్లో. పురాణమేకమేవాసీదస్మిన్ కల్పాంతరే నృప। త్రివర్గసాధనం పుణ్యం శతకోటిప్రవిస్తరం. మాత్స్య

కల్పాంతర మను శతకోటి సంఖ్యాకమును, త్రివర్గ సాధకమును నగు పురాణ మొకటియే యుండె నని చెప్పుటచేత నిక్కమన్నియు లేవని మనకు స్ఫురించుట లేదా?

లేదా వింటేమన,

శ్లో. పురాణమేకమేవాసీదస్మిన్ కల్పాంతరే నృప! త్రివర్గసాధనం పుణ్యం శతకోటి ప్రవిస్తరం

కల్పాంతర మను పురాణ మొక్కటియే గలదని భావము.

బ్రహ్మాండపురాణమున

శ్లో. పురాణమేకమేవాసీత్సర్వకల్పేషు మానద। చతుర్వర్గస్య బీజస్య శతకోటిప్రవిస్తరం.

అన్ని కల్పములందును పురాణ మొకటియే యున్నది.

ఆగ్నేయ పురాణమున,

పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతం। అనంతరం చ వక్త్రేభ్యో వేదాస్తస్య వినిర్గతాః

సర్వ శాస్త్రము లకంటె మొదట పురాణము బ్రహ్మదేవుడు స్మరించెను, పిమ్మట యాతని ముఖముల నుండి వేదములు వెలువడినవి. ఏవిధముగాని నిటులవా[illegible] ఋషివి.

ఏతే చాన్యే చ బహవః పూర్వం పురాణస్య ధర్మ స్వోదానాం మునిభిః కృతా......అని

[illegible] శాస్త్రపురాణ సాధనము నాశ్రయించే పౌరాణిక స్తోత్ర పాఠ [illegible] వేదపాఠ సంప్రదాయమే [illegible]

[illegible] సుధీరాః.

అను విషయమును విమర్శించి "యుక్తి నాదము,, అను దానిని వ్రాసియుంటిని, "పురాణసం [illegible] ముతే ప్రథమ మనుట చెప్పుచుండుట చేతను, అనాదియగు వేదార్థ సమము వే [illegible] ప్రాచీనమని తప్పక చెప్పవలయును,

శ్లో. వేదాః ప్రతిష్ఠితాః పూర్వం పురాణే నాత్ర సంశయః.

"పూర్వమున పురాణమునందు వేదములు కూడ ప్రతిష్ఠింపఁ బడినవి, అందు చేతను పురాణములను వేదములకంటె పురాణత్వము సిద్ధించు చుండుటలేదా! యని పూర్వపక్షవాదుల ఇంతవరకే మేముపన్యసించిన యభిప్రాయమును దెలుపఁ జేసె. ఇంకను గొంత ప్రస్తావింపఁ దగిన దనిన, యుపసంహారమును మాత్రముచేసి యప్పుడు విరమించెదను. వైదిక మతము పూర్వపక్ష సిద్ధాంతము నంటలి సారమును గ్రహించి మీ సత్రికముఖముల ద్వారా ప్రకటించెదము. గాన, నా పాఠక మహాశయులారా! బాగుగా పురాణప్రాచీనతను జూపిన కారణములను దానికి నే విన్న సమస్త్రములను విమర్శన బుద్ధితోఁ బరిశీలింపుఁడు.

పురాణము వేదముల కన్న ప్రాచీనములు యనుటను 4 కారణములు చూపింపఁబడినవి.

1 కల్పాంత సమయమునొక్కఁ పురాణమే యున్నదిగాని మరేమియును లేదని చెప్పుట - (ఇది పురాణ మేకమేవాసీత్తను ముక్కఁచే బోధింపఁ బడుచున్నది)

2 పురాణం......... అనంతరంచ వక్త్రేభ్యో వేదాస్తస్య వినిర్గతాః" అను వచనముచే మొదలు పురాణమును, అనంతరము వేదములును, వచ్చినవని చెప్పుట.

3 అనుప నీతులగు బాలకులకు, పురాణములు మొదట జన్మించుటచేత స్తోత్రపాఠాదికము చెప్ప బడుచున్నది. అనంతరము వేదోత్పత్తి యగుటచే వేదములు వచింపఁ బడుచున్నవని చెప్పుట.

4 వేదాః ప్రతిష్ఠితాః...... మొదలు పురాణమున వేదములు చెప్పబడినవని చెప్పుట.

పాఠకమహాశయా! నైనుదహరించిన నాలుగు కారణములచే వేదముకన్న పురాణము ప్రాచీన మైనదని చెప్పుటకు నీయంతరంగ మంగీకరించు చున్నదియా?. అయినచో మేము వ్రాసినది యపరాధమేమి? పైవచనములు పురాతనత్వమును బోధించుట లేదా? ఆప్రశ్నాభిప్రాయమటులే యని ఒప్పుకొంటివా? ప్రాచీనత్వ మంగీకరించిరే తీరవలయును. "వ్రతానాముత్త మంవ్రత" మను నటుల పురాణము నారంభింపఁ బోవుచు నద్దాని మహిమ వర్ణించుట సముచితమే యని తలచియా చిత్తవా? నే నేమియు వ్రాయ నవసరములేదు. అట్లు కాదు. మాతాత ముత్తాతలనుండి వేదమేయన్నిటికంటె మొదలని చెప్పుచున్నారు. ఇదేమిటి. సకారణమైనను నాకు రుచించుటలేదు. వాద్వాదయును నిష్ప పడుటలేదు. అనిభావింతువా! నేవ్రాయు విమర్శనము వినుము.

1 "పురాణ మేకమేవాసీత్త"ను వాక్యమునకు ఒక్క పురాణమే యున్నదను నభిప్రాయముకాదు. వ్యాసమహర్షి వచ్చిన తరువాత పదునెనిమిది విభాగములుగాఁ జేసినాఁడనియు, నంతకుఁ బూర్వము శతకోటి ప్రవిస్తరమగు పురాణ మంతయు విడివిడిగాలేక యొకేభాగముగా కలసియున్నదనితాత్పర్యము.

2 అగ్నేయ పురాణమందలి "పురాణంసర్వ... విన్యిర్గతాః అను శ్లోకము ప్రక్షిప్త మనియే వ్రోసివేయు టయును గాని గత్యంతరము లేదు పూర్వాపరవిరుద్ధ మొదలు వేదప్రామాణ్యమును నిరూపించి తుట్టతుదకు నీయనందర్భ శ్లోక మెండుటచే నయ్యది ప్రక్షిప్తమనుట తెలుపడును.

3 అనుప నీతులకు మొదలు స్తోత్రములు చెప్పుట పురాణము మొదలు జన్మించెనను నభిప్రాయము కాదు. నిగమాగమ ప్రమాణ వాదులమగు మనకు తాపసయానము చేయు నిదపది పరమార్థకారములేదని కదా కావ శివాగమము బోధించినది కాన యట్లు వచింపఁ బడుచున్నవి

4 పూర్వమున సర్వేశ్వరుఁడు సర్వజ్ఞుఁడగుటచే వేదార్థములను బురాణమునఁ జెప్పినాఁడని గాని వేదముకంటె పురాణము పురాతనమను యభిప్రాయముకాదు

కావున సత్యాన్వేషణ పరాయణులగు పూర్వపక్షవ్యాఖ్యాతలకు పురాతన ప్రాచీన [illegible] రూపక [illegible]లయినను, ఇప్పుడు విమర్శించి వ్రాసిన సిద్ధాంతము [illegible] కావున [illegible] [illegible] నిరూపించారన్నను పరిశీలన [illegible]. సత్యశోధన చేయు మహాశయులు [illegible] సరిపడు క్రమము [illegible] పరిశీలించెదను. ఏమైన్ కాలము మారినది నీలమేఘముల గగనమంతయు [illegible] కప్పు [illegible], ప్రకృతి కాంతి తప్పి [illegible].

పాఠక మహాశయా! [illegible] ఇదివరకే [illegible] ఒప్పందములచేత కాని, యానివార్యములకు కారణాంతరములచే కలిగిన నవకాశముల [illegible] విచారపడుచు నింతటితో [illegible] విశ్రాంతి నొసంగుచున్నాము.

సంపాదకుడు.

ఈమాసములో మాకు జేరిన చందా దారులు.

౪౨౬	మ, రా, ఖంపాటి విఠలు పతులుగారు.	శిరిసిళ్ల
౪౨౭	మ, రా, వెంకలపల్లి వీరన్నగారు.	[illegible]
౪౨౮	మ, రా, ఆకుగొండ లక్ష్మయ్యగారు.	[illegible]
౪౨౯	మ, రా, మాక్యాత రామనవరెడ్డిమక్తేదారు.	[illegible]
౪౩౦	కొలిదె బుచ్చిరామయ్యగారు.	రఘునాథ పల్లి

నీలగిరి

ఇదినిజాం రాష్ట్రమునుండి మొట్టమొదటు వెలువడి క్రమముగా నడుచుచున్నచక్కని తెలుగు వార్తాపత్రిక. నల్లగొండ నుండి ప్రతి గురు వారము వెలువడును. విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయ వ్యాపారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధక వ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అగండిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయగీతములిందు ప్రకటింపఁ బడుచున్నవి. సంవత్సరము చందా 4 - 8 - 0 విడి ప్రతిక. 0 - 2 - 0 స్థానికులకు 4 - 0 - 0 మాత్రమే [illegible] పంపవలెను.

పత్రికా కార్యస్థానము నల్లగొండ (నిజాం.)

స్వధర్మప్రకాశిని

ఇదియొక మాస పత్రిక, ఇందు సనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవ ములతోఁ జర్చింపఁ బడుచుండును. ప్రతిసంచికయు 32 పుటలు గలిగి యుండును. సంవత్సరము చందా పోష్టేజితో [illegible] - 0 - 0

మరియు వివరము; ఎడిటరు - స్వధర్మ ప్రకాశిని, బృందావనం, కేటుపాళ పోష్టు, మధురాను.

శైవప్రచారిణి.



మాసపత్రిక.

సంపుటము. ౨ { రక్తాక్షి నామసం॥ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ. } సంచిక. ౬

పంచరత్నములు.

ఉ. శ్రీలలితా మనోహరుఁడు, సింధురవక్త్రుని గన్నతండ్రి శ్రీ
శైలపు మల్లికార్జునుఁడు, శాశ్వతుఁ డభ్రధుని సమగ్రక
ల్లోలజటా విరాజితుఁడు, లోకచతుర్దశ గర్భకోటిఁ దా
బాలశశాంక మౌళిమన, పాలఁగలండు విచార మేటికిన్. ౧

ఉ. శ్రీలలనాధిపాంబకుఁడు, శిష్టజనావనుఁ డష్టభైరవభూ
త్యాలయుఁ డష్టయోగ సహి, తాఖిల మౌనిపరేణ్య గణ్యుఁడు
న్వ్యాళవిరాట్స్వరూపుఁ, డురుముక్తి సతీప్రియుఁ డంతకారియౌ
బాలశశాంక మౌళిమన, పాలఁగలండు విచార మేటికిన్. ౨

ఉ. నేలయునింగి గ్రమ్మగిరుతి, నిష్ఠురధూమ్రము విభీషణానల
జ్వాలల గ్రక్కుచున్నవన వర్గముకాల్చెడి కాలకూటమున్
కేలను బట్టి కంఠమున, గీల్కొనఁ జేసిన నిత్యమూర్తి యౌ
బాలశశాంక మౌళిమన పాలఁగలండు విచార మేటికిన్. 3

ఉ. శూలధరుండు శంకరుఁడు, శుభ్రశరీరుఁడు పంచవక్త్రుఁడౌ
చూళిభుగండు భూతపతి, సుందరమందర మేరుకార్ముకై
లాలయుఁ డాది దేవుఁడు మునీనుతుఁ డాశ్రిత కల్పభూజమౌ

ఈకవిచంద్రుని జన్మస్థానము- నల్లగొండజిల్లాలోఁ బ్రసిద్ధికెక్కిన పేరూరు యను గ్రామము. వీరుతమ యౌవన దశయందు నాగారమును వదలి గుంటూరు జిల్లా మంటపలి (ఘాటి కొంప) యను గ్రామమును బ్రవేశించిరి. వీరిజనకులు సోమనారాధ్యులు- వీరలింగశారి శాస్త్ర్యులు సంపముం... లఁ జేరినవారు. గోత్రము హారీతసగోత్రము. వీరింటిపేరు మల్లంపల్లివారు. వీరపకారామకృష్ణ... ని యుభయ భాషలయందు నెక్కుల పాండిత్యము గలదు. వీరిచే రచింపఁబడిన గ్రంథములు... ని, లభింపలేదు. ఈకవీంద్రుఁడు సుమారు క్రీ1802వ సంవత్సరమున లింగైక్యను...

బాలశశాంక మౌళిమనపాలఁగలండు విచారమేటికిన్. ౪
ఉ. కాలునివంచి మృత్యువనకుం, గాలము వెన్ను నడించి బ్రహ్మతలన్
గాలమునుంచి శైలపుఁ, గర్వమణంచి వాడించి మోచిలో
కాలమునుంచి డించి నగ బాసమగ్రహించి నటించి మించునా
బాలశశాంక మౌళిమన, పాలఁగలండు విచారమేటికిన్. ౫
క. మల్లమపల్లి బుచ్చయ కవి, యుల్లంబుగఁ బాచరత్న, ములు చెప్పెసురం
కల్లఁగవులు మెచ్చఁగనివి, యెల్లరుపఠియింపఁగలుగు, నిహపరసుఖముల్. ౬

మల్లమపల్లి బుచ్చయ లింగకవి.

సోమవార వ్రతోద్యాపన మహోత్సవము.

మాఘబ ౮ సోమవారమున, నేతత్పుర వాసియు, శివభక్తాగ్రేసరుండును నగు రామిణి మల్లయ్యగారిచే స్వగృహమునందు సోమవార వ్రతోద్యాపన మహోత్సవము మహావైభవముగా ౪ రోజులు జరుపఁబడినది. అందు శైవసభ యొకటి వారిచే శ్లాఘనీయమగు సమావేశముగా వింపఁబడినది. ఆసభయందు సుభలు ఖ్యాతి పొందిన పండితోత్తములును, శాస్త్ర వాదచాతురీధురీణులు- అఖండ శివపూజాధురంధరులునగు బ్ర॥శ్రీ॥ తాటికొండ పూర్ణయ్యశాస్త్రి గారగ్రాసనమలంకరించిరి. ఆసమయమున నాగమశాస్త్రవేత్తలగు బ్ర శ్రీ. తుమ్మలపల్లి మాత్రమూర్తి గారు అధ్యక్షుల పుష్పమాలాలంకృతులఁ జేసిరి. తరువాత బ్ర. శ్రీ. ముదిగొండ రామలింగ శాస్త్రిగారును, బ్ర. శ్రీ. ముదిగొండ బుచ్చయ్య లింగ శాస్త్రిగారును, శైవమత ధర్మముల గూర్చియు, బ్ర. శ్రీ. పులిపాక మహానంది శాస్త్రిగారు శైవమత ధర్మముల, శైవగ్రంథములను గూర్చియు బ్ర శ్రీ. ముదిగొండ నాగభూషణ శాస్త్రిగారు, భక్తిని గురించియు బ్ర శ్రీ. విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రి గారు శైవ వ్రతములను, సోమవార వ్రత మహిమను గూర్చియు సప్రమాణముగా కడు రమణీయముగా నుపన్యసించిరి. అంత రెండవ దినమునంద గ్రాసనాధిపతు లుపన్యాసకుల యుపన్యాస సారాంశముల దెలుపుచు, కర్మకాండ, జ్ఞానకాండ, భక్తి కాండ, ములను కాండత్రయమునకు, శైవగ్రంథ రత్నంబులనుండి యుదాహరణము లొసంగుచు మనోహరముగానుపన్యసించి సభికుల హృదయములు లానందసాగరము నముంచివేసిరి. అనంతరము బ్ర శ్రీ. విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు మాహేశ్వరబృందమునకును, నగ్రాసనాధిపతులకును, శరణుల సమర్పించి, శైవమతశాస్త్రాభివృద్ధికై పరమేశ్వరునకనేక ధన్యవాదములొసంగిరి. అంత సభ ముగిసెను. ఈ విషయమున మ. రా. రామిణి మల్లయ్యగారి పరిశ్రమ మెంతయు శ్లాఘనీయము. ...మునుగూర్చి శైవమతబోధ జేయించిన మ. రా. రామిణి మల్లయ్యగారికా సర్వే...ప్రశ్రాభివృద్ధి నొసగి సంరక్షించుచుగాక. పురవాసి

పురాణ మీమాంస.

సుజన పాఠకులారా!

మీరు ౧ వ సంపుటము సందలి ౧ వ సంచికయందు, స్కాంద మహాపురాణ పీఠికలో ని ౧౦ వ పేజీలో " వేదములకన్న పురాణములు ప్రాచీనములు " అను విషయమును గూర్చి వ్రాసి యుంటిమి. దానిం జిలకించిన మహాపాఠకోత్తములు దీని నెట్లు సంఘటింతురు? అని విచారింప బోకయే కొంచెపుబుద్ధితో యనిరి. మరికొందరా సంపాదకుని సరసుగ వలయునని చెప్పసాగిరి. కొందరు, "పురాణములు గొప్పవనము వ్రాసినట్లు" ఆ పత్రికయొకటి ఖరీదు కీయుడని పెలకు గొని పోయిరి. కొందరు పంచెత్తి నలయునసిరి. "అంత బాగున్నది కాని, ఇదియే కోవ సంపుటమును రెంటికయు మూతి విరిచిరి. " వివాదాంశము లీసంవత్సరము ప్రకటింపరు గదా " యని కొందరు ప్రశ్నించిరి. "ఎట్లు ప్రకటించిరో చూచెదము గాక" యని మరికొందరు తలయూచ సాగిరి.

ఈ విషయము లన్నింటిని వినుచు జూచుచున్న మేము మాత్రము సహజ కృతిస్మృతి విశేష విభేదము లేక సంతసించుచునే యుంటిమి. ప్రతి పత్రికయందును, వాదోపవాదగోష్ఠులున్న గాని రచింపమగదా! కోడి పందెములవలె కలహించ వలయుననియొంచుసీ కాలమున శాస్త్రజ్ఞాతాదులవలె ప్రోత్సాహించి యసత్యము సత్యముగను, సత్యము నసత్యముగను సిద్ధాంతింప జేయుటకు దలచెదుగాని విజ్ఞులీ సమయమున వచ్చియు రానియాటలు గలదై బయట వెడలిన మాపత్రికా బాలికను, ఎవరు గౌరవింతురా? ఎవరు ప్రేమతో బిలకింతురా! యని పరితపించు మాపది తాపాన్ని ప్రాణము సంతసము, బూరోప్యాక్త శాస్త్రసంప రాష్ట్ర బింబసందేహము చల్లార్చి మాప నుత్సాహ శక్తి గలుగ్గాల్చినది.

లోకమున యథార్థ విషయగ్రహణ పరాయణులగు బుద్ధిమంతులు లేకపోలేదు. యథార్థమును యథార్థముగా దోచెడి కుశాగ్ర బుద్ధులు లేక పోలేదు. కావున మీరు వ్రాయు విమర్శనము సూక్ష్మబుద్ధితో నిశ్చల మనస్కులరై యాలోచించి సంతసించుదురు గాక.

విజయ దశమి సమీపించు చుండెను. పత్రిక బయలుదేరవలసి యుండెను. పత్రికకైన నివారకులు లేరు. మేమా? యనాథాశ్రిత ముద్రాక్షరశాలా విషయములను. అయినను, దేశీయ యాజమాన్యమును నమ్ముకొని చేయ నిశ్చయించి చేసితిమి. నూతన ప్రవేశ మగుటచే గొన్ని యపశబ్దములు పడినవి. ఇంతయేల? నేను వ్రాసిన రాజేశ్వర స్తోత్రమునందే, ఎంతో శ్రద్ధగా చూచుచున్న గాని యందే "మందారాంక రాజేశ్వరా" యనుటకు బదులు "మందారా రాజరాజేశ్వరా" యనిపడుటచే నిరసనాసంబద్ధ యంత్రమున్న పొరపాటు లుండునో పాఠక లోకమునకు జెప్ప నవసరములేదు. పంచిక వ్యాపకముగా బయలు దేరవలసి యుండుటచే, స్కాందపురాణ పీఠికను కొంతభాగమును విడిచి వేసితిమి. మేమా పీఠికను " మహాపురాణములేవి " యను వంశకరణ సంస్కృత స్కాందపురాణ పీఠికనుండి భాషాంతరీకరించితిమి.

ప్రపంచ మందలి గ్రంథకర్త, యాగ్రంథ ప్రాశస్త్యమును, ఆగ్రంథ రచన యొక్క కంటె ప్రథమ మనియు, ఇదియు స్వాభావికము. " ప్రథమానామనోత్తమం ప్రతి " మహామహులు చేయునని బోధించెడి. అంతమాత్రమున నిరసము ప్రమాణీయము లని గాని, యప్రమాణములని గాని, యాస్తికమతాన బంబును లేదు. వేదములు, ప్రామాణ్యమంతయు నిరాకరింప గాక, వివేకత్వా యస్త్వములు సాధించ బడినవి. తత్త్వనిక పురాణము లప్రమాణము లనియు వాదించు బుద్ధిశాలులకు వైనై మొదలగు వేద ప్రామాణ్యము ప్రతిపాదింపబడినది. పురాణ బోధించు-చున్నది.

శ్రు. ఋచస్సామాని ఛందాంసి పురాణం " (అథర్వకాండ) "స్వపురాణాన్స స్వరూప"సా మ- గోపథ-"ఇతిహాసం పురాణం పంచమో వేదానాం వేదం-„ ఛాందోగ్యం- ఇతి హాసం పురాణ మిత్యే వాంచవాః స్వాధ్యాయ మధీతేత ఏవం తృప్తాస్తృసగుమంతి" శతపథ బ్రాహ్మణం - మున్నగు శ్రుతులయందే వేదములతో పాటు పురాణ పదముండుటచే పురాణ సత్వమును, వేద తౌల్యమును పురాణములను వచించుటలో నపలాపమేమి? మఱియు,

శ్లో॥ యోవిద్యాచ్చతురోవేదాన్ సాంగోప నిషదోద్విజః
న చేత్పురాణం సంవిద్యాన్నైవ సస్యాద్విచక్షణః॥

అని. సాంగవేదాధ్యయన పరుడైనను, పురాణజ్ఞాన భావమున, నతండజ్ఞానియై యగు చున్నాడని గాని, జ్ఞాని కానేరడని పలుకుటచేత, వేదములకన్నను పురాణముల కాధిక్యము వచ్చుట లేదా? అవును. ఇంతియగాక, "ఇతిహాస పురాణాభ్యాంవేదార్థము పబృంహయేత్" అను సూక్తియు పురాణ సహాయము లేనిది యర్థము చెప్పుట దుష్కరమని తెలుపుట లేదా? అర్వాచీనుల గ్రంథంబుల ప్రాచీన గ్రంథకర్తల నామము లుండును గాని, ఆధునిక గ్రంథంబుల నామములు ప్రాచీన గ్రంథంబుల కెట్లుండును? పురాణములు ప్రాచీనము లగుటచే వేదములందు వాని నామము గలవు. సరియే బాగున్నది. వేదనామములు మాత్రము పురాణములందు లేవా? ఉన్నవి. కావున నేది ప్రాచీనము? ఏదియర్వాచీనము? విచారింపగా పురాణములు- వేదములు పరమేశ్వరుని వలన వచ్చినవి, యగుటచేతను, పరమేశ్వరుడు లోకకర్త యగుటచేతను, ఆమహాత్మునకు వేదములమొదలు సృజించి యనంతరము తదర్థమును-పురాణము లందు జెప్పియుండునని మనము నుడువచ్చును. అయినచో తదుక్త పురాణములు వేదములు మనకు ప్రమాణములే యగునుగదా? అవును. అయినచో నిటు చూడుడు.

శ్లో॥ పురాణమేక మేవాసీత్తదా కల్పాంతరేనఘ। త్రివర్గ సాధనం పుణ్యంశతకోటిప్రవిస్తరం.మాత్స్య

కల్పాంతరమున శతకోటి సంఖ్యాకమును, త్రివర్గ సాధకమును నగు పురాణ మొకటియేయుండెనని చెప్పుటచేత తక్కినవన్నియు లేవని మనకు స్ఫురించుట లేదా?

రేవా ఖండమున,

శ్లో॥ పురాణమేక మేవాసీ దస్మిన్కల్పాంతరే నృప! త్రివర్గసాధనం పుణ్యం శతకోటి ప్రవిస్తరం

కల్పాంతరమున పురాణమొక్కటియే గలదని భావము.

బృహన్నారదీయమున

శ్లో॥ పురాణమేక మేవాసీత్సర్వ కల్పేషు నారద। చతుర్వర్గస్యబీజస్యశతకోటిప్రవిస్తరం.

అన్ని కల్పములయందును పురాణమొకటియే యున్నది.

ఆగ్నేయ పురాణమున,

పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణాస్మృతం। అనంతరంచ వక్త్రేభ్యో వేదాస్తస్యవినిర్గతాః.

సర్వ శాస్త్రములకంటె మొదలు పురాణమును బ్రహ్మదేవుడు స్మరించెను, పిమ్మట యాతని ముఖముల నుండి వేదములు బయలువెడలినవి. దీనికనువాద మిటులవ్రాయ బడినది.

ఏతేనహ్యుపదేశః పూర్వం పురాణస్య పశ్చాద్వేదానాం మునిభ్యః కృతా......అత ఏవాను. వసిత బ్రాహ్మణాదిప్రై) వర్ణక బాలకానా మువనయ వాక్యాత్ పౌరాణికస్తోత్ర పాఠాదికము పవిత్యావశ్చాదుప నయనోత్తరం వేదవ్రతాత సంక్రియతే। తజ్జేలిచ్చి ప్లాను ఓంధానం వామప [illegible] వాపాయాస్వాకేప) పలచేతి నుడివిలేకచ పంథయామం.

[illegible] ప్తున్నిప మానము విభాగించి "యుక్తి వాదము„ అను దానిని వ్రాసియుంటిమి. పురాణసం [illegible] విష్ణులే ప్రథమమునం జెప్పబడుటచేతను, అనంతరమే వేదాఖ్య సనము వే [illegible] ఉన్నది చెప్పబడుచున్న,

శ్లో. వేదాః ప్రతిష్ఠితాః పూర్వం పురాణేనాత్ర సంశయః.

"పూర్వమున పురాణము నందు వేదములు కూడ ప్రతిష్ఠింపఁ బడినవి" అనుట చేతను పురాణములకు వేదముకంటె పురాణత్వము సిద్ధించు చుండుటలేదా? యని పూర్వ పక్షవాదమును, యుపసంహారమును మాత్రముచేసి యప్పుడు విరమించితిమి. పైనిపఱుపఁబడు పూర్వపక్షసిద్ధాంతము నందలి సారమును గ్రహించి మీ నేత్ర కమలముల దగ్గర పెట్టుచుంటిని. గాన, నో పాఠక మహాశయులారా! బాగుగావారు పురాణప్రాచీనతకు జూపిన కారణములను దానికి మే మిచ్చు సదుత్తరములను విమర్శన బుద్ధితోఁ బరిశీలింపుఁడు.

పురాణము వేదముల కన్న ప్రాచీనములు యనుటకు 4 కారణములు చూపింపఁబడినవి.

1 కల్పాంతరములందునొక్క పురాణమే యున్నదిగాని మరేమియు లేదని చెప్పుట – (ఇది పురాణ కమేవాసీత్తను మొక్కచే బోధింపఁ బడుచున్నది)

2 పురాణం......... అనంతరంచ వక్త్రేభ్యో వేదాస్తస్యవినిర్గతాః" అను వచనముచే మొదలు పురాణమును, అనంతరము వేదములును, వచ్చినవని చెప్పుట.

3 అనుప నీతులగు బాలకులకు, పురాణములు మొదట జన్మించుటచేత స్తోత్రపాఠాదికము చెప్ప బడుచున్నది. అనంతరము వేదోత్పత్తి యగుటచే వేదములు వచింపఁ బడుచున్నవని చెప్పుట.

4 వేదాః ప్రతిష్ఠితాః...... మొదలు పురాణమున వేదములు చెప్పబడినవని చెప్పుట.

పాఠకమహాశయా! పైనుదహరించిన నాలుగు కారణములచే వేదముకన్న పురాణము ప్రాచీన మైనదని చెప్పుటకు నీయంతరంగ మంగీకరించు చున్నదియా? అయినచో మేము వ్రాసినది యపరాధమేమి? పైవచనములు పురాణ సత్యమును బోధించుట లేదా? అప్రశ్నాభిప్రాయమట్లు లే యని ఒప్పుకొంటిమా? ప్రాచీనత్వ మంగీకరించియే తీరవలయును. "వశానాముత్త మంత్రవత్"మను నటుల పురాణము నారంభింపఁ బోవుచు నద్దాని మహిమ వర్ణించుట సముచితమే యని తెలియుచితివా? నేనేమియు వ్రాయ నవసరములేదు. అట్లు కాదు. మాతాత ముత్తాతలనుండి వేదమే యున్నిటికంటె మొదలని చెప్పుచున్నారు. ఇదేమిటి. సకారణ మైనను వారు రుచించుటలేదు. నాహృదయము నిష్ట పడుటలేదు. అనిభావింతువా? నేవ్రాయు విమర్శనము వినుము.

1 "పురాణ మేకమేవాసీత్తను వాక్యమునకు ఒక్క పురాణమే యున్నదను నభిప్రాయము కాదు. వ్యాసమహర్షి వచ్చిన తిరువాత పదునెనిమిది విభాగములుగాఁ జేసినాఁడనియు, నంతకుఁ బూర్వము శతకోటి ప్రవిస్తరమగు పురాణ మంతయు విడివిడిగాలేక యొకేభాగముగా కలసియున్నదని తాత్పర్యము.

2 ఆగ్నేయ పురాణమందలి "పురాణంసర్వ... వినిర్గతాః అను శ్లోకము ప్రక్షిప్తమనియే త్రోసివేయ వలయును గాని గత్యంతరము లేదు పూర్వమంతయు మొదలు వేదప్రామాణ్యమును నిరూపించి తుద్ధితు దకు నీయుసందర్భ శ్లోక ముండుటచే నయ్యది ప్రక్షిప్తమనక వీలుపడదు.

3 అనుప నీతులకు మొదలు స్తోత్రములు చెప్పుట పురాణము మొదలు జన్మించెనను నభిప్రాయము కాదు. నిగమాగమ ప్రమాణ వాదులమగు మనకు ఉపనయనము చేయు నిదివేద పఠనాధికారములేదని నే రూప శివాగమము బోధించినది కాన యట్లు వచింపఁ బడుచున్నవి

4 పూర్వమున సర్వేశ్వరుఁడు సర్వజ్ఞుఁ డగుటచే వేదార్థములను బురాణమందుఁ జెప్పి— కాని వేదముకంటె పురాణము పురాతనమను యభిప్రాయ—

కానవో సత్యాన్వేషణ పరాయణులో పూర్వాచార్యవచనములకు పురాణ ప్రాచీన సతాని రూపక పోతుజాలమును, ఇపుడు విమర్శించి వ్రాసినసిద్ధాంతముల బోధక కారణ పుంజమును నా లోచించుకొని నీవాంతరాత్మను పంతసపెట్టుకొనుము. సత్యశోధిని యగు మాలోభినికి సత్య వాదిప గునీవు క్రొనరొసగ వచ్చెదలంచెదను. ఏమో? కాలము మారినది. నీలమేఘములు గగనమండలమున ని ప్పు డావరించునో, ప్రకృతి కాంతిదప్ప నెవరుమ్ముందు నడువగలరు.

పాఠక మహాశయా! మైనిమగ్నముగాంచితివా? ఇదివరకేనీకుఁ గలసంశయమును నాకుఁదోచి నంతవఱకుఁ జెప్పఁదలచితిని కాని, యనివార్యములగు కారణాంతరములచే వచింప నవకాశము క్షింపమికి విచారపడుచు నింతటితో నాకేఖనికి నీయంత రంగమునకు విశ్రాంతి నొసంగుచున్నాఁడ.

సంపాదకుఁడు.

ఈమాసములో మాకు జేరిన చందాదారులు.

౪౨౬	మ, రా, పాంపాటి విఠలు వకీలుగారు.	శిరిసిల్ల
౪౨౭	మ, రా, శెంకలపల్లి వీరన్నగారు.	హనుమకొండ
౪౨౮	మ, రా, ఆకుగొండ లక్ష్మయ్యగారు.	లష్కరు
౪౨౯	మ, రా, మత్యాల రాఘవరెడ్డిమక్తేదారు.	ఇనాంపామియ్యాలవారు
౪౩౦	కొలిచె బుచ్చిరామయ్యగారు.	రఘునాథపల్లి

నీలగిరి.

ఇది నిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపబడుచున్న ఛక్కని తెలుఁగు వార్తాపత్రిక. నల్లగొండ నుండి ప్రతి గురు వారము వెలువడును. విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషములు, వ్యవసాయ వ్యావహారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధక వ్యాసములు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అంగడిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పద్యములు, జాతీయగీతములిందు ప్రకటింపఁ బడుచున్నవి. సంవత్సరము చందా 4 - 8 - 0 విడి పత్రిక. 0 - 2 - 0 స్థానికులకు 4 - 0 - 0 మాత్రమే. శ్రీట్రీన్సు ఖూబ్శా. వారు ముందుగా మనిఆర్డర్ పంపవలెను.

పత్రికా కార్యస్థానము నల్లగొండ. (నిజాం.)

స్వధర్మ ప్రకాశిని.

ఇది యొక మాస పత్రిక, హిందు సనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవములతోఁ జర్చింపఁ బడుచుండును. ... చికయు ౩౨ పుటలు గలిగి యుండును. సంవత్సరము చందా పోస్టేజితో

... వలయు వారు, ఎడిటర్ - స్వధర్మ ప్రకాశిని,

... బృందావనం, కేలుపాళ పోస్టు, ... రాను.

శ్రీ సాంబ గురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౨ { క్రోధన నామసం॥ చైత్ర శుద్ధ పూర్ణిమ. 9-4-25 } సంచిక. ౭

పంచరత్నములు.

* క. చండప్రదీర్ఘ బాహా, దండంబులు దండములుగఁ, దాండవమున బ్ర
హ్మాండము చలింపఁజేయక్కా, రుండగునభవునికిఁ దక్క మ్రొక్క నితరునిన్. ౧
క. నిండఁబడి జగములెల్లన, ఖండసరణిముంపఁ, గలుగు గగనధుని జటా
మండలినిలిపి భయాపహ, రుండగునభవునకుఁ దక్క, మ్రొక్క నితరునిన్. ౨
క. మండెడిచూపుల జలనిధి నుండెడితూపుం దలిర్ప, నుగ్రపులీల
నండమరయు వరదానప, రుండగునభవునకుఁ దక్క, మ్రొక్క నితరునిన్. 3
క. కొండయిలుగాఁగ మఱియు న్గొండయు విలుగాఁగ మెరసి, కుసుమశరుఁ గో
దండతను భస్మవరచా, గ్గుండగు నభవునకుఁ దక్క మ్రొక్క నితరునిన్. ౪
క. శుండాలాసుర రణమునఁ, జెండాడుచుఁ జర్మమొలచి, చిత్రజయకళా
మండనము మెఱయునతిశూ, రుండగు నభవునకుఁ దక్క మ్రొక్క నితరునిన్.

కీ॥ శే॥ వంగల రామయ్యగారు.

ఈ సత్పురుషుని జన్మస్థానము ప్రోలానపుది) పటి పాలితమై పేరు ప్రఖ్యాతుల గాంచిన యేక శిలానగరము. వీరిజనకులు రామకృష్ణయ్యగారు. జనని లక్ష్మీనరసమ్మగారు.

వీరు యజుర్వేదులు. యింటిపేరు వంగలవారు వీరధ్యయన మనుజముచే గొనిరి. వీరు సంస్కృత పాఠశాలను నెలకొల్పి కొన్నిదినములు పాటుబడిరి. వీరిగృహమునందలి వేదపాఠశాలయందు నిన్నమొన్నటి వరకనేకులు వేదమభ్యసించి యుండిరి. వీరుపరమ శివభక్తులు.

పరమసాధ్వియగు నీయనధర్మపత్ని వీరికంటెకొన్ని సంవత్సరముల క్రిందటనే మృ...

---

* ఈపద్యముల రచించిన వారెవరో తెలియదు. కాని, కొందరు నిత్యముపా రా... టచే ముద్రింపించితిమి.

యుండెను. అప్పటినుండియు రామయ్యగారికి వైరాగ్య మతిశయించినది. చిన్నప్పటి నుండియు మానసక్షేత్రమున గూఢమైదాగియున్న శివభక్తి యను బీజమునావాటికి వైరాగ్యోదకమునసంత రించి మహావృక్ష మాయెను.అంతివారు మహారుద్రాభి షేకమును రామలింగేశ్వర స్వామివారికి చేయనిశ్చయించుకొనిప్రారంభించిరి.పండ్లు పాలేగాని, ఆహారములేదు. ఇట్టుల ౨ మాసములవరకు జేసిరి. తర్పణములు హోమములు- అయినవి.

వీరొకప్పుడు రామలింగేశ్వరస్వామికి కనకాభి షేకమునుకూడ చేసిరి. నగరవాసు లందరు సువర్ణ మునుదమకు తోచినంత సమర్పించి ధన్యులైరి. వీరుశివలీలా లంకారమునకుఁ శివభక్తుల బోత్సాహ పరచుటయేగాక వారుకూడ నలంకరించెడి వారు.

ఇట్టిశివభక్తుఁడగు రామయ్యగారికి నొకదినమున మహా జ్వరముతగిలినది. దేవాలయనుండిమఠైవాడకు గొనిపోయిరి. రెండవ దినమునందే వారీలోకమునువీడి పరలోక గతులైరి.

ఆదినము రక్తాక్షిసం॥ పా బ ౧౪ సోమవారము. ఆహా! ఆసత్పురుషుఁడు-పరోప కారమునకై పాటుబడిన అపరమోపకారి- కోపమెరుంగని ఆబ్రాహ్మణోత్తముఁడు-ఆనిర్మల శివ భక్తుఁడు చనిపోయినను ఏమానవుని హృదయ ఫలకమునచిత్రింపబడియుండి యుండలేదు. అట్టిశివభక్తునికి - రామలింగేశ్వరుఁ డాత్మశాంతి యొసంగు గాత.

కీ॥ శే. వంగల రామయ్యగారి యాత్మశాంతికై యొకసభ మ॥ రా॥ కాశయ్య గారి తోటయందు బ్ర॥ శ్రీ॥ తాడికొండ పూర్ణయ్య శాస్త్రి గారి యధ్యక్షతక్రింద సమావేశ మైనది. ఆసభయందు పలువురు ప్రసంగించిరి రామయ్యగారిని గూర్చికొందఱు పద్యముల నదివిరి. వానినిట నుదహ రింపుచున్నాగము.

శా. ఆచంద్రార్కము జీవనంబుగనువా, రయ్యా! ధరన్ లేరుకా
సీ, చెడ్డో, తగ మంచియో, తలపఁగా, నెవ్వారికిన్నుండెడిన్
నీచైతంబులు నీతిబోధకములై, నిల్చెన్ని టన్నగ్రజ
న్మా చాతుర్య రతాదివింజనితె! రా! మయ్యా! !గుణ గ్రామణీ! ౧

సీ. అన్ని దైవంబుల, నాగియాదైవంబు, శివుఁడనిమెచ్చియ, ర్చించినావు
అన్నివిద్యలలోన, నాదివిద్యయటంచు, నెంచి వేదంబుప. ఠించినావు
అన్నిచిహ్నంబుల, నాదియాభస్మంబ, టంచనిమ్మైనిండ, నలదినావు
అన్నిగుణంబుల, నాదియాసత్వంబు, మేలనిమదిలోప్రే, మించినావు
గీ. కామమదలోభ మోహాది, గర్వమెల్ల, ద్రుంచి స్వాధీనముంచంగ, నెంచినావు
కాని,అక్కటా! మృత్యుముఖంబు బారి, దప్ప నేరికిశక్యంబు, ధరణియందు. ౨

సీ. బాల్యమాదిగగుండె, బ్రద్దలౌనట్టుల వర్లిన వేదంబు, వ్యర్థమాయె
నిరతంబుఁ జేసిన నీయభిషేకంబు, లైననిజీవాత్మ నాపవాయె
...ల్యమంబగు, నీశివభక్తియు, నీప్రాణమించుక, నిలుపదాయె
...మునుజేయు, ఆతపఃఫలమైన, పరగనూపిరికడ్డు, పడగ దాయె
...తబలముపైనబలముమునుక్షించు, ధరణిలోన

ననెడిప్రాజ్ఞుల వచనాళి, యర్థమెల్ల, సార్థకమునయ్యె, నేడునీ జన్మకతన. 3
గీ. భూతతృప్తిని గావించు, పుణ్యమూర్తి, వసగనీయన్న దానంపు, పట్టిసాక్షి
భక్తజనులకు గలిగించు, భవ్యమూర్తి, వనుటకునునిన్ను, శివలీల, లరయసాక్షి.
గీ. రామనామాభిరామ! గుణాభిరామ! రామ! రఘుకుల రామశ్రీ, రామకలిత
రామలింగేశ సత్కృప, రామభూమి, ఆత్మశాంతియొసికిచ్చె యలపుగాత. ౫

బ్ర॥ శ్రీ విద్వాన్ ముదిగొండ సోమశేఖలింగశాస్త్రిగారు

సీ. సిద్ధరామునిరీతి శివునిరూపంబు, ప్రేమించి ప్రత్యక్షంబు, గాంచినాడు
పరుశురామునిరీతి, బహుళధనబు సాధించి భూసురులకిప్పించి నాడు
రఘురాముపద్ధతి రామలింగేశు పూజించి, మోక్షము, తాను గాంచినాడు
బలరాముపద్ధతి, భవ్యసత్యాంబువా, వించి లోకులకు బోధించినాడు
గీ. రాములందరిపనులను రక్తిగాంచి, లీమహత్వంబుచే జేసి దివ్యరామ
నామమును దెదిసుగుణాభిరాముడగుచు, రామయార్యుండుధరనభిరాముడయ్యె. ౧
సీ. రాముసిరీతి నిష్కాముకుండను, టకుతన దేశపత్నీ వ్రతంబుసాక్షి
పద్మజువలెవేద పారగుండనుటకు, ఘనశతరుద్రీయ కలనసాక్షి
కుంభజువలె భక్తిగంభీరు, డనుటకుఫాలమందు ధరించు, భస్మసాక్షి
ధర్మాత్మజునిరీతి ధర్మజ్ఞుడనుటకు, తననిజధర్మ పా, లనము సాక్షి
గీ. ఘనకృపావంతు డనుటకు జనముసాక్షి, భక్తిగలిగించు ననుటకు భవ్యశైవ
భక్తనానాజికులమనోభజనసాక్షి, ఆశ్యసాక్ష్యంబులుండెరా, మాఖ్యునకును.
గీ. ప్రేమనెనిమిదిమాసముల్, భూమినున్న, రామలింగేశుపూజించి, రామయార్యు
డలచతుర్దశిసోమాప రాహ్ణమందు, శర్వపూజాపరగ్గైలాస సభనుజేరె. ౩

ఉభయభాషా కవితా కరణ ధురంధరులగు బ్ర॥ శ్రీ పులిపాక మహానందిశాస్త్రిగారు

స్కాంద మహాపురాణము – అందలి ఖండములు.

ఆర్యులారా!

స్కాందమహా పురాణమునందలి సంహితలును– ఏసంహితకు– ఎన్నెన్ని ఖండములు గలవో, అవియును– సనత్కుమారసంహితలోనికాలి కాఖండమున జెప్పబడినది. ఆయధ్యాయమునంతయు– నీక్రిందపొందుపరచు చున్నారము. అందు నేవియేఖండములుపమయొద్దయున్న దయ యుంచి పంప వేడుచున్నారము.

సనత్కుమార సంహితాంతర్గత కాలికాఖండము ౧ వ యధ్యాయము.

శ్లో॥ బాలసూర్య ప్రతీకాశం వందే దేవం గణాధిపం
కపిత్థ కదళీ చూత పనసేక్షుక మోదకం.

కదళీచూత ఫలాదులను హస్తమునధరించి బాలసూర్యునివలె ... చు గణాధిపతికి నమస్కారము.

శ్లో॥ పురాసరస్వతీ తీరే మునయో దీర్ఘసత్రిణః
తేపు స్తపో మహాఘోరం మన స్యజ్ఞాన హాసినః ౨
యదృచ్ఛయా గతంసూతం సంపూజ్య వినయోత్తమం
తస్మై తే విష్టరం దత్వా పప్రచ్ఛు ర్విగతకల్మషాః ౩
మునయ ఊచుః
సూత! ధన్యా వయం సర్వే త్వత్సమాగమ కాంక్షిణః
అనష్టా జ్ఞాన తమసః కించిత్ప్రచ్ఛామహే వయం. ౪
త్వం సర్వ మునివ్యాత్పద్మ వికాసన కరోరవిః
పారాశర్య ద్విపాస్యాని శ్రుతవా నసివిస్తరాత్. ౫
పురాణాని సశైవాని స్కాందాదీని వదాధునా
స్కాందం కియత్ప్రకథితం గురుణా తే మహర్షిణా. ౬
తస్మిన్ రహస్యసారంయత్ సప్రమాణం వదాధునా
యస్య ఛశ్రవణాదేవ విముక్తిర్భవబంధనాత్.

సరస్వతీనదీ తీరమున, మునీంద్రు లందఱొక యాగము ప్రారంభించిరి. అచ్చటికి పురాణార్థ విశారదుఁడగుసూతుఁడేతేర, తాపసు లాతని పూజించి "సూత పౌరాణికా? నీరాగ మనమున మాజన్మముధన్యమైనది. స్కాందాది శైవపురాణముల విన్పింపుము. మీగురువు గారిచే స్కాంద మెంత గ్రంథము. ఎన్ని ఖండములని చెప్పబడినది వచింపు మన సూతుఁ డిట్లనియె.

శ్లో. తపస్వినః పాత్రితమా భవతః పుణ్యవర్ధనా
గోప్యం భవత్సు విశేషు శ్రావయామి పురాణకం. ౮
పురాసనత్కుమార శ్చాపన్న స్సంశయ మగ్రిధీః
ప్రణిపత్య సకైలాసే కుమారం భవపుత్రకం. ౯
స్కాందం పురాణం సంప్రాప పంచాశత్ఖండమండితం
షడ్విధం సంహితాభేదై శ్శివధర్మ మహార్ణవం. ౧౦
ద్వైపాయనశ్చ శ్రుత వాన్విస్తరాత్తన్ముఖోదితం
సనత్కుమారశిష్యేణమమవ్యాసేనదర్శితం. ౧౧
తద్వదా మ్యానుపూర్వ్యేణ శృణ్వంతుపరమర్షయః

మహర్షులారా? తొల్లి సనత్కుమారుఁడు సంశయ గ్రస్తుఁడై కైలాసమునకేగి కుమారునికి నమస్కరించి షట్సాహితాత్మకము- పంచాశత్ఖండ మండితమునగు స్కాంద మహా పురాణమును గైకొనెను. అతని వలన వ్యాసుఁడు, నతని వలన నేనును వింటిని. దానిని చెప్పెదను. ఆలింపుము. సూతే

శివ లీలలు

పరమేశ్వరునిలీల లద్భుతములు. ఆనందకరములు. ఆమహామహుండపుడపుడొకలీల ధరించి లోకమునకు మహోపకారమును- దుష్టనిగ్రహమును- శిష్ట రక్షణమును- గావించుచుండును. మహాదేవుని లీలలలో నొకటియగు జ్యోతిర్లింగ ప్రాదుర్భావ లీలచేత బ్రహ్మదేవునికి- మొగలిపువ్వునకు- కామధేనువునకు, అసత్యమాడినందు వలన శాపము సంభవించినది. సత్యవంతుడగు విష్ణుమూర్తికిదేవాలయ పూజాదులు కలిగినవి. ఇట్లేపదునాలుగు లోకములను దహించు కాలకూటమును గళమందు దాల్చుటవలన లోకోపకారము స్ఫుటమగు చున్నది. కావున, శివలీలా వర్ణనము వర్ణనాతీతము.

శివునిలీలలు ౬౪ యనియొకచోటఁ జెప్పఁబడినవి. ౨౫ యని మఱొకచోట చెప్పబడినవి. ౧౦౦ యని వేరొకచోట వచింపఁబడినవి అనంతకళ్యాణ గుణలీలా సమేతుఁడగు పరమేశ్వరునికి సంఖ్యతో పనియేమి? ఇట్టిమహాద్భుత కరములు- ఆనంద కరములునగు శివలీలలు గ్రంథంబుల యందే యున్నవిగాని, ప్రతిదేవాలయమునందును బ్రదర్శింపఁబడుట లేదు. దక్షిణదేశమున శివలీలా లంకారము మనోహరముగ చేయఁబడునని ప్రసిద్ధిగలదు. ఎంతయో ధనము వ్యయ పరచుదురుగాని, ధర్మకర్తలు దేవాలయముల శివలీలాలంకారము గావింపరు.

దక్షిణామూర్తిలీల- నటేశ్వరలీల- జ్యోతిర్లింగ ప్రాదుర్భావ లీల- మొదలగు లీలల నలంకరించుటచే ప్రజలకు- దృఢమగు శివభక్తి జనించును. కాన, దేవాలయములందు, ఉత్సవ సమయములందేమి? మరియొకప్పుడేమి? ధర్మకర్తలు శివలీలల నలంకరింపఁ జేయుదురుగాత.

ఈనగరమునందలిరామలింగేశ్వ రాలయమున ౨౦ రోజులుమనోహరముగా శివభక్త సమాజమువారు శివలీలల నలంకరింపఁ జేసిరి. వారొకదర్పణ సౌధముకట్టిరి. అందులీలలు నలంకరించిరి. ఱక్కినప్రదేశ మంతయు, పందిళ్ల తోడను, చాంది నీలతోడను నలంకరించిరి. సాయంకాల మగువరకు పురజనులందఱు గిక్కిఱిసి నటుల శివాలయమున జేరుదురు. బ్ర॥ పులిపాక మహానందిశాస్త్రిగారు బ్ర॥ ముదిగొండ బుచ్చయ్యలింగ శాస్త్రిగారును, బ్ర॥ ముదిగొండ వీరేశ లింగ శాస్త్రిగారునుఆలీలలనుగూర్చిచక్కని,జనరంజకములగునుపన్యాసములనొసగిరి. ప్రతిదినమున, నుపన్యాసా నంతరము శివునికి మహాభోగములుజరుగుచున్న[illegible] వి. ప్రసాదములుగొ [illegible] వైభవము[illegible]
శివభక్త సమాజము వారు, [illegible] పండితులును, [illegible]
లది [illegible] దినములకే [illegible]

జములంకురించినవి. నానాటికా మొలకలు పెరిగి పల్లవించి, పుష్పములఫల వృద్ధి నొందుగాక.

భక్తిబోధకములు, భక్తిముక్తి ప్రదములునగు శివలీలల పలు శ్రేమలకో ర్చి, చక్కగా నలంకరింపఁ జేసిన శివభక్త సమాజమువారి కాశరమేశ్వరుఁ డాయురారోగ్యైశ్వర్యాభివృద్ధులనొసంగి సంతతము రక్షించుగాత.

రెడ్డి రాణి.

రెడ్డిసంఘము యొక్క ఔన్నత్యమును సాధించుటకు ప్రకటింప బడుచున్న :-

సచిత్ర మాస పత్రిక.

ఆంధ్ర దేశమునకు సంబంధించిన సాంఘికవిషయములు, రాజకీయ విషయములు, వాఙ్మయవిషయములు, వ్యవసాయ విషయాలును గూడ ఇందు చర్చింపఁ బడుచుండును. చందా రు 3-0-0లు.

వార కాంత (నాటకము) విటులయు, విటకత్తెలయు అద్భుత చర్యలు, బీచిపన్నిన చదివితీర వలయును. వెల రు 0-12-0

మిథునాను రాగము (పెదగన్న వల) వెల రు 0-12-0

గర్వ భంగము (గరుడ, బలరామ, ఆంజనేయ, సత్యభామ గర్వంభంక కథలు గల నాటకము) వెల రు 0-10-0

వాసంతిక (చెంచు నాటకము చక్కని వసలు) వెల 0-10-0

ఆంధ్ర నామ సంగ్రహము (సటీక) వెల 0-4-0

నరసింహ కారికా వృత్తి (ఆపస్తంబ గృహ్య సూత్రములకు శ్లోక రూపమైనవ్యాఖ్యానము. ప్రతి శ్లోకమునకు సులభమగు తెనుగు తాత్పర్యము వ్రాయ బడినది. ఈగ్రంథము చేతనున్న స్మర్త కెందు నడ్డముండదు.) వెల రు 1-10-0 లు

బొప్పన భట్టీయము ఇదిస్మార్త గ్రంథము. సవ్యాఖ్యానము పండితుల కత్యంతోపయోగము) వెల రు 1 4 0.

రెడ్డి బ్రదర్సు, రాయవరము గోదావరి జిల్లా.

శ్రీ ఆది శైవ పత్రిక.

ఇయ్యది శైవశాస్త్రములు శైవధర్మములు శైవ సంఘాభివృద్ధికి దగిన వ్యాసములు అనేకవిషయములు ఉపన్యాసములు మొదలగునవి ప్రకటించుచున్నది అందరు చందాదారులుగ చేరవచ్చును. సం ॥ చ దా రు 2-0-0 విడి ... 6-0

మానేజరు ఆదిశైవ పత్రిక

...మూరు అ.స. ఆవర. పోష్టు ... ...

ఈమాసములో మాకు జేరిన చందాదారులు

౪౩౧ మ, రా, బి. బసవారాధ్యులు గారు. రిటైర్డు సిటి ఫస్టుక్లాసు మేజస్ట్రేటు మైసూరు.
౪౩౨ మ, రా, రేగూరి కొండయ్యగారు, అనంతాపురం
౪౩౩ మ, రా, గడ్డం బాలయ్యగారు. నర్మెట బొద్దునూరు పో
౪౩౪ మ, రా, చిటిమల్లి రంగయ్యగారు. అబ్దుల్‌నాగారము చేరియాల "
౪౩౫ మ, రా, కందుకూరి అంతయ్యగారు, లింగంపల్లి పెదపెండాల "
౪౩౬ మ, రా, నరేంద్రుల జగ్గయ్యగారు. శ్రీపతిపల్లె పెదపెండాల "
౪౩౭ మ, రా, వనపర్తి మల్లయ్యగారు. అంకుశాపురం చేరియాల "
౪౩౮ మ, రా, చల్లా రామచంద్రారెడ్డిగారు. వంగపల్లి చేరియాల "
౪౩౯ మ, రా, మొగుళ్లపల్లి రామయ్యగారు. రేబర్తి చేరియాల "
౪౪౦ మ, రా, గంగిశెట్టి మల్లయ్యగారు, రేబర్తి చేరియాల "
౪౪౧ మ. రా, అర్రూరు మల్లయ్యగారు. మేల్‌దండ చేరియాల "
౪౪౨ మ. రా, కన్ననూరి బసప్పగుమాస్తా పట్వారిగారు. కొత్తకోట "
౪౪౩ మ, రా, మారము సోమయ్యగారు, చాగల్లు గణపురం "

స్వధర్మప్రకాశిని.

ఇదియొక మాస పత్రిక, ఇందు సనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవ ములతో జర్చింపఁ బడుచుండును. ప్రతిసంచికయు౩౨ పుటలు గలిగి యుండును. సంవత్సరము చందా పోస్టేజితో సహా రు2 – 0 – 0

వలయు వారు, ఎడిటర్ స్వధర్మ ప్రకాశిని,
బృందావనం, కీలుపాక పోస్టు, మదరాసు

నీలగిరి.

ఇదినిజాం రాష్ట్రమునుండి మొట్టమొదలు వెలువడి క్రమముగా నడుపబ డుచున్నచక్కని తెలుఁగు వార్తాపత్రిక. నల్లగొండ నుండి ప్రతి గురు వారము వెలువడును. విదేశ- స్వదేశ- నిజాము దేశ వృత్తాంతములు, వింతలు విశేషము లు, వ్యవసాయ వ్యావహారిక విషయములు, పారిశ్రామిక, పరిశోధక వ్యాసము లు, హైకోర్టు తీర్పులు, క్రొత్త చట్టములు, అంగడిధరలు, సాహిత్య సంబంధమైన వ్యాసములు, పదములు, జాతీయగీతములిందు ప్రకటింపఁ బడుచున్నవి. సంవత్స రము చందా 4 - 8 - 0 విడి ప్రతిక. 0- 2 - 0 స్థానికులకు 4 - 0- 0 మా[illegible] బ్రిటీషు ఇలాకా వారు ముందుగా మనిఆర్డర్ పంప వలెను.

పత్రికా కార్యస్థానము నల[illegible]

నీలకంఠ భాష్యము.

శైవమహా జనులారా!

కేఁడీ- శైవగ్రంథ కార్యాలయాధ్యక్షులగు బ్ర॥ ఆరికరేవుల వీరభద్రరావుగారు, తమకు మైసూరు ప్రాంతమున లభించిన ప్రాచీన నీలకంఠ భాష్యమునకు- శ్రీకంఠవిరచితమై ముద్రితమైన నీలకంఠ భాష్యమునకు- పరస్పర తారతమ్యము గన్పట్టుచున్నదని నీలకంఠ బ్రహ్మసూత్ర భాష్యము నందలి ४ వ అధ్యాయమునందలి ౧ వ పాదము ౧౬ వ సూత్రమునకు ౨ భాష్యములును - క్రియాసారభాష్యమును వ్రాసిమాకార్యాలయమునకు- పంపియుండిరి. దానినంతను బరిశీలింప-2 నుమారు నొక్కరేయటి యని తోచుచున్నది. కాని, యచ్చటచ్చట కొంత భేదము మాత్రముగలదు. ఆభేదము నిశేషముగాగల విషయమును నీక్రింద తెలుపుచున్నారము. శైవమహా జనులిందలి సారము గ్రహించి కర్తవ్యాంశమా నాలోచించెదరు గాత.

భేదము.

*యిచ్చటనుండినీల కంఠభాష్యము నందలి పం క్తిబరిత్యజింపబడినది.

* కొంచెము మార్పు

నీలకంఠ భాష్య పంక్తి.

అతః- పరమేశ్వరపరాణాం- వేదమన్త్రాణాం పాపతః యద్వారా, పరమజ్ఞాన హేతుత్వమోక్ష సాధనత్వావగమాత్, విద్యాభ్యాసః కర్తవ్యః విద్యావతాపి; యావజ్జీవం; * త్రివిధస్య; గురు; లింగ, జంగమాత్మక; త్రివిధస్వరూప, తాపన్నస్య, లోకోప కారార్థ మనేకసంసరత్వశు స్వరూప, సకలజన్తు పాశవిచ్ఛేద కారణ తయా, అవర్ణ్ణఅతీత, నిరాభారమహా జంగమరూపేణ, సర్వపూజ్యత్వ - సర్వకర్తృత్వ, సర్వోజ్జీవక,దీక్షాది, కారణభూత షట్స్థల పరమజ్ఞాన స్వరూపానాది, మహాజంగ మాత్మనా బహురూపేణ, అతీత, నిఖిల, సాంసారి కమలత్రయేణ, సాక్షాత్, పరమేశ్వరేణ, అత్యాశ్రమి మహా చరణ నామకేన, మహాప్రభునా, సర్వపూజ్యేన, సర్వధ్యేయేన, సదా- స్వపత్రీ గ (పాదతీర్థ) ప్రసాదాది ప్రదాన - పరిపూత స్వభావైః, సర్వైః తదారాధన సేవార్చాప్రసాదాది స్వీకరణ రూప, శివదీక్షా, మహాలింగాత్మక, మహానిరంజన; జంగమ పూజాధ్యానాది రూప క్రియాణాం,* పరమేశ్వరసమర్పితే - ఫలానామేత ద్ధానసిద్ధిద్వారా, తదారాధన రూపత్వాచ్చ అభ్యాసః కార్యః

శ్రీకంఠభాష్యపంక్తి.

అతః పరమేశ్వర పరాణాం - వేద మన్త్రాణాం, పాపతేయ ద్వారా. పరమ జ్ఞాన హేతుత్వేన, మోక్ష సాధనత్వావగమాత్. తదభ్యాసః కర్తవ్యః - విద్యావతాపి యావజ్జీవమ్. ఏవ అగ్నిహోత్రాదీనామపి. యజ్ఞానా మ*పరమేశ్వరసమర్పితే ఫలావాప్తేః. తదారాధన రూపత్వాచ్చ అభ్యాసః కార్యః

శ్రీశివాయ గురవేనమః.

శైవప్రచారిణీ.



మాసపత్రిక.

సంపుటము. ౨ | క్రోధన నామసం॥ వైశాఖ శుద్ధ పూర్ణిమ. 8.5-25 | సంచిక. ౮

గతసంచి కానుబంధము.

ఆద్యా సనత్కుమారీయా సంహితాస్మిన్పురాణకే
సా పంచాశత్సహస్రేణ కథితా విస్తరాద్ద్విజాః
పంచవింశతిఖండైశ్చ మండితా శ్రుతిసమ్మితా
క్షేత్రఖండః ప్రథమతో ద్వితీయస్తీర్థఖండకః
వర్షేస్మిన్భారతే యాని తీర్థక్షేత్రాణి సత్తమాః
శైవాని వైష్ణవాన్యేవ కథితానీహ విస్తరాత్.
కాశీఖండ స్తృతీయస్తు ఖండ స్సహ్యాద్రిసంజ్ఞకః
హిమాచలాఖ్యఖండస్తు మలయాచలఖండకః
వింధ్యాద్రిఖండో మాహాఖ్యః ప్రభాసః పుష్కరస్తథా
సాగరాఖ్య స్తతః ఖండో నర్మదాఖండ ఏవచ
శ్రీశైలఖండో విఖ్యాతో హ్యవంతీఖండ ఏవచ
గోకర్ణఖండ స్తత్రోక్తః కురుక్షేత్రాఖ్య ఖండకః
కేదారఖండ స్త్వపరో హరిద్వారాఖ్యఖండకః
సేతుమాహాత్మ్యఖండాఖ్యః కాళికాఖండ ఏవచ
తతోప్యపాఖ్యాన ఖండశ్చ నదీఖండస్తథైవచ
ధర్మఖండో దేశఖండో వర్షఖండ స్తథైవచ
ఏతే సనత్కుమారీయ సంహితాయాం ప్రకీర్తితాః

స్కాందమహా పురాణము నందు మొదటిది యగు సనత్కుమార సంహితయందు ౨౫- ఖండములు గలవు. ౫౦ వేల శ్లోకములు గలవు.

ఆఖండము లేవియన.

1 క్షేత్ర ఖండము 2 తీర్థ ఖండము 3 కాశీఖండము ...

5 హిమాచల ఖండము 6 మలయాచల ఖండము 7 వింధ్యాద్రి ఖండము 8 మోక్ష ఖండము 9 ప్రభాస ఖండము 10 పుష్కర ఖండము 11 నాగర ఖండము 12 నర్మదా ఖండము 13 శ్రీశైల ఖండము 14 అవంతీ ఖండము 15 గౌరీ ఖండము 16 కురుక్షేత్ర ఖండము 17 కేదార ఖండము 18 హరిద్వార ఖండము 19 సేతుమాహాత్మ్య ఖండము 20 కాలికా ఖండము 21 తత్త్వవ్యాఖ్యాన ఖండము22నదీ ఖండము23ధర్మ ఖండము 24 దేశ ఖండ ము25వర్ష ఖండము. ఈఖండములయందుఁ గలవిషయమిూక్రింది విధముగాఁజెప్పఁబడెను.

తీర్థఖండే తీర్థకథా వ్రతదాన తపఃక్రియాః
శివవిష్ణ్వాది క్షేత్రాణాం సేతిహాసకథానకం

తీర్థ ఖండమున నానా తీర్థముల మహిమయు, దానములు, తప ములు చేయు విధానమును, క్షేత్ర ఖండమున శివవిష్ణ్వాది క్షేత్రములను గూర్చిన కథలును వచింప బడినవి.

కాశీఖండే విముక్తస్య ప్రశంసా పరికీర్తితా
సహ్యాద్రిఖండే సహ్యాద్రేః ప్రభావః కీర్తితోద్విజాః
సేతుభూపాల మాహాత్మ్యం చంద్రిలాపీఠ వర్ణనం

కాశీ ఖండమునఁ గాశీ మహిమ యును సహ్యాద్రి ఖండమున సహ్యాద్రి మహిమ యును సేతుభూపాల మాహాత్మ్యమును, చంద్రలాపీఠ విషయము ను వర్ణింపఁ బడినవి.

హిమాచలాఖ్యే విశ్వేశ ప్రభావోమునిసత్తమాః
మలయాచలఖండేతు శివపూజోప వర్ణనం
వింధ్యాద్రిఖండే విశ్వేశ మహిమా పరికీర్తితః
మోక్షాఖ్యే మోక్షధర్మాణాం కథనం ఋషిసత్తమాః॥

హిమాచల ఖండమున విశ్వేశ ప్రభావమును, మలయాచల ఖండమున శివపూజా మహిమయు వింధ్యాద్రి ఖండమున విశ్వేశ మహిమయు మోక్ష ఖండమున మోక్ష ధర్మముల గూర్చియు నుడువ బడినని.

ప్రభాసేతు ప్రభాసస్య మహిమాకథనం పునః
నర్మదాఖ్యానకథనం నర్మదాఖండకే ద్విజాః
శ్రీశైలఖండే శ్రీశైల గుణకీర్తన వర్ణనం
అవంతిమహిమా చైవ తస్మిన్ ఖండే ప్రకీర్తితః

ప్రభాస ఖండమున ప్రభాస మహిమయు, నర్మదా ఖండమున నర్మదాఖ్యానమును, శ్రీశైల ఖండమున శ్రీశైల మాహాత్మ్య ములును,అవంతీమహిమయు వర్ణింపఁ బడినవి.

గౌర్యాస్తు తపసః ప్రాప్తిః గౌరీవ్రతవిధి క్రమః
కురుక్షేత్రప్రభావశ్చ నానాం మాహాత్మ్యకీర్తనం
కేదారఖండే చాఖ్యాతా ప్రభావాలి శూలినస్తథా
హరిద్వారే చ సేతౌ చ ప్రశంసా కథితా తయోః

గౌరీ ఖండమున గౌరీతపస్సు, గౌరీవ్రత విధానములును, కురుక్షేత్ర ఖండమున కురుక్షేత్ర మాహాత్మ్యమును, కేదార ఖండమున శూలి ప్రభావమును, హరిద్వార ఖండమున హరిద్వార ప్రశంసయు, సేతు మాహాత్మ్య ఖండమున సేతుమహిమయు వచింపఁబడినది.

కాలీఖండే ప్రశంసా చ నానాఖ్యాన శివస్తుతిః
వ్రతానాం విధయస్తత్ర సోద్యాపనవినిర్ణయాః
నదీపంచశతానాంతు సముత్పత్తిః ప్రకీర్తితా

కాలికా ఖండమున ననేకములగు కథలును, శివస్తుతులును, ఉద్యాపనాఖ్యాన ఖండమున వ్రతములు, వాని విధానము, ఉద్యాపనలు చేయుక్రమమును గలవు.

ధర్మాశ్రమ విధిస్తత్ర నియమస్తత్ర కీర్తితః
దేశధర్మానుకథనం తథా దేశవిధి క్రమః
వర్షాణాంద్వీపభేదానాం భువనస్య వినిర్ణయః

నదీ ఖండమున 500 నదుల యుత్పత్తియు, ధర్మ ఖండమున ధర్మాశ్రమవిధులు, వర్ణనియమమును, దేశఖండమున దేశధర్మములును, వర్ష ఖండమున వర్షములు, ద్వీపభేదములు, భువన నిర్ణయము చెప్పఁబడినది.

శ్లో. తత్రఖండేషు కథితాసంహితాయాం ద్విజాశయః
పంచాశచ్చ సహస్రేణ సంహితేయం సమాకృతా
సనత్కుమారీ ప్రథమా పంచవింశతిఖండకైః
ప్రోక్తేయం దశసాహస్రై రధ్యాయైర్వసమ్మితా।

కుమారికాసంహిత- యందు ౧౦౦౧౦ వేల యధ్యాయములు గలవు.

ద్వితీయా సూతసంజ్ఞాహి సంహితా పరికీర్తితా
చతుర్థా ఖండితా సాపి సహస్రా షట్సమ్మితా
శివమాహాత్మ్యఖండాఖ్యః ప్రథమస్తత్ర కీర్తితః.
ద్వితీయో జ్ఞానయోగాఖ్య స్తృతీయో ముక్తిఖండకః
చతుర్థస్తత్రవిఖ్యాతో యజ్ఞవైభవ ఖండకః
బ్రహ్మగీతా సూతగీతా ద్వితయం తత్రకీర్తితం

సప్తషష్టిభి రధ్యాయైః కీర్తితాః ఖండకాః పునః.

3 వది సూత సంహిత. అందు 4 ఖండములు గలవు

1 శివమాహాత్మ్య ఖండము- 2 జ్ఞానయోగ ఖండము

3 ముక్తిఖండము 4 యజ్ఞవైభవ ఖండము

యజ్ఞవైభవ ఖండము- బ్రహ్మగీత- సూతగీత, అని ద్వివిధము, ఇందు 67 అధ్యాయములు గలవు.

శాంకరీ సంహితా ప్రోక్తా త్రింశత్సాహస్రతస్మృతా
ఆసురాఖ్య స్తతః ప్రోక్తో వీరమాహేంద్రసంజ్ఞకః
దేవకాండ స్తతో విప్రా యుద్ధకాండ స్తతో ద్విజాః
దక్షకాండ స్తతః ప్రోక్త ఉపదేశ స్తతః పరః
పూర్వార్థే సంహితాయాస్తు ప్రోక్త మేత న్మునీశ్వరాః.

శంకరసంహిత, 30 వేలు, రెండు భాగములు, పూర్వార్థమున సంభవకాండము, అసురకాండము, వీరమాహేంద్రకాండము, దేవకాండము, దక్షకాండము, ఉపదేశకాండము, అని సప్తకాండములు గలవు.

కాండాఖ్యయా త్ర ఖండోఽపి కీర్తితశ్చ మునీశ్వరాః
ఉపవీతాఖ్యఖండ స్తు స్వరఖండ స్తథైవచ॥
గంగాసాగరఖండశ్చ ఖండ స్సాగరసంజ్ఞకః
వేదసారాఖ్యఖండస్తు సిద్ధఖండ స్తథైవచ
ప్రమేయఖండ స్త్వపర ఉమాఖండ స్తథైవచ
నాగరాఖ్యోఽపి ఖండస్తు ప్రాయశ్చిత్తాఖ్య ఖండకః
విపాకఖండో విఖ్యాతః కర్మణాం ద్విజసత్తమాః
దాన ప్రశంసా ఖండాఖ్యః ఖండః కళ్యాణ సంజ్ఞకః
అగస్త్యఖండో విప్రేంద్రా శ్శాంకర్యాంతు ప్రకీర్తితాః॥
తంత్ర ప్రశంసా కథితా ఖండేష్వేతేషు తత్రహి॥
సూతాఖ్యాయాంతు శాంకర్యాం ఖండాస్తే పంచవింశకాః
ప్రోక్తా ష్షట్త్రింశసాహస్రైస్సంఖ్యయా మునిసత్తమాః॥
త్రిసహస్రవశాధ్యాయై స్కాందేవైసంహితా ద్వయం.

ఉత్తర భాగమున, ఉపవీత ఖండము, స్వరఖండము, గంగా సాగరఖండము, సాగరఖండము, వేదసార ఖండము, సిద్ధఖండము. ప్రమేయ ఖండము. ఉమా ఖండము. నాగర ఖండము. ప్రాయశ్చిత్త ఖండము. కర్మవిపాక ఖండము. [illegible]ప్రశంసా ఖండము. కళ్యాణ ఖండము. అగస్త్య ఖండము అని 14 ఖండము [illegible]ఖండ శబ్దమునకు కాండమని యర్థము. సూతసంహిత యం

డును, శంకర సంహిత యందును కలిసి 25 ఖండములు గలవు. 36 వేల శ్లోకములు గలవు. 2 వేల యధ్యాయములు గలవు.

వైష్ణవీ దశసాహస్రా సంహితేయం ప్రకీర్తితా
విష్ణుధర్మప్రశంసా చ కీర్త్తితా సా శతత్రయైః
అధ్యాయైర్మునయ స్తత్ర బ్రాహ్మీ త్రిసహస్రికా
తత్రోత్తరో మహాఖండః స బ్రహ్మోత్తరసంజ్ఞకః
సౌరీతు సంహితా షష్ఠీ సహస్రశ్లోకకైర్యుతా.

4 వైష్ణవ సంహితయందు, ౧౦ వేల, శ్లోకములు. 300 అధ్యాయములుగలవు. విష్ణు ధర్మము ప్రశంసించఁబడినది.

5 బ్రాహ్మసంహిత, 3 వేలు శ్లోకములు, పూర్వోత్తర భేదమున ద్వివిధము ఉత్తర ఖండము బ్రహ్మోత్తర ఖండము.

6 సౌర సంహిత యందు ౧౦౦౦ శ్లోకములు గలవు.

స్కాంద మేతల్లక్షసూనం స్కందో యత్కథయత్పురా
సనత్కుమార మునయే తస్మాచ్ఛుశ్రావ మే గురుః
తేన సంశ్రుత మేతద్ధి తద్వక్ష్యే మునిసత్తమాః
ఖండస్తు కాలికాఖ్యోయం ధర్మసానమహోదయః
నాభక్తాయా వినీతాయ ప్రదేయోయం విశేషతః
శ్రుణుధ్వం మునయస్సర్వే యథాహ మే గురుః
ఓంతత్సదితి శ్రీమత్స్కాందమహాపురాణే సనత్కుమా
రసంహితాయాం కాలికాఖండే ప్రథమోధ్యాయః.

స్కాందమహా పురాణము. లక్షశ్లోక ప్రమాణము. కుమారుని వలన సనత్కుమారుఁడును, అతనివలన వ్యాసుఁడును, ఆతనివలన, నేనును, నావలనమీరును వింటిరి. అభక్తునికి, అవినీతునికి, జెప్పవలదు. నాగురువు చెప్పిన పగిది చెప్పెదను, వినుఁడు.

స్కాందమహా పురాణ మందలి సనత్కుమార సంహితాంతర్గత
కాలికాఖండము నందు ప్రథమాధ్యాయము ముగిసెను.



శివపూజా ఫలము

లోకము శివస్వరూపము. శివునికంటె నధికుడగు దైవములేడని శైవ సిద్ధాంతము. "సర్వంశివమయం జగత్" "ఏక ఏవరుద్రో నద్వితీయాయ తస్థే" అనువాక్యు లమృతవాక్యులు. వీనివలన పైయర్థమే బోధింపఁబడుచున్నది.

శ్లో. శివోగురు శ్శివో దేవ శ్శివో బంధు శ్శరీరిణాం
శివఆత్మా శివోజీవ శ్శివాదన్యం నకించన. స్కా. మ. బ్ర.

మానవు లందరికి శివుఁడేగురువు. శివుఁడే దైవముశివుఁడే బంధువు. శివుఁడేఆత్మ. శివుఁడే జీవుఁడు. శివునికంటె నన్యమేమియు లేదని భావము.

ఈశ్లోకార్థమును దెలిసికొని యనుభవములోనికి దెచ్చికొనిన మహాత్ములు నూటికొకరు గలరేమో చెప్పసంశయము గలుగుచున్నది. ఇంతియగాక, యీయర్థమే భగవద్గీత యందు,

శ్లో. ఈశ్వరస్సర్వ భూతానాం హృద్దేశేర్జున! తిష్ఠతి
భ్రామయన్సర్వ భూతాని యంత్రారూఢాని మాయయా. భ. అ18

ఓఅర్జునా! సర్వభూతముల యొక్క హృదయ కమలమున నుండి తనమాయచే, సర్వ భూతము లను, ద్రిప్పుచున్న యామహాత్ముఁడు, ఈశ్వరుఁడే సుమీయని శ్రీకృష్ణుఁ డర్జునునకు బోధించెను.

శ్లో. యేయథామాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహం
మమవర్త్మాను వర్తంతేమానుష్యాః పార్థసర్వశః.భగవద్గీత. అ4. శ్లో౧౧.

అర్జునా! ఎవరునన్నే రూపమున బూజింతురో, వారికి నేనారూపమునఁ బ్రసన్నుఁడ నగుదును. మనుష్యు లన్నివిధముల నామార్గమునే యనుసరించుచున్నారని గీతయందు వచింపఁబడినది. ఈయర్థమే, పుష్ప దంత విరచిత మహిమ్నస్తోత్రమున.

శ్లో. త్రయీసాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవమితి
ప్రభిన్నే ప్రస్థానే పరమిదమతః పథ్యమితిచ
రుచీనాం వైచిత్ర్యా దృజుకుటిల నానాపథ జుషాం
నృణామేకో గమ్యస్త్వ మసిపయ సామర్ణవఇవ.

...ఋగ్వేదము, సాంఖ్యము, యోగము, పాశుపత

ము, వైష్ణవ మనుమని యనేకమతములు గలవు.

వానిలో నొకమతముకంటె నొకటి శ్రేష్ఠమనియు, హితకరమనియువచించుచు రు. "లోకోభిన్నరుచిః"యని లోకమున రుచిభేదము గలదు. రుచిభేదమే గాక, మానవుల యందును, కుటిలులు, నిష్కల్మషులు, వంచకులు, మొదలగు నానామార్గముల బోవువారు గలరు. అట్టివారందరికి, ఓశంకరా! నదులకన్నిటికి సముద్రమువలె నీవొకడవే గమ్యస్థాన మని నుడువబడినది.

శా. నిన్నేరూపముగా భజింతు మదిలో, నీరూపుమోకాలో స్త్రీ
సన్నో,కుంచమొ, మేకపెంటికయొ యీసందేహముల్ మాన్పి నా
కన్నారన్భవదీయమూర్తి సగుణాకారంబుగాఁ జూపవే
చిన్నీరేజ విహారమత్త మధుపా! శ్రీకాళహస్తీశ్వరా! ధూర్జటి.

పైననుదహరించిన గీతావాక్యమున కిదిదృష్టాంతము. చూడుడు. ఒకభక్తుఁడు. వేశ్యాస్తనమును, లింగస్వరూపముగా ధ్యానించి ముక్తిఁ బొందెను. మఱియొకఁడు, కుంచమునే శివలింగమునుగా భావించి పూజించినాడు. వేఱొకడు మేకపెంటికనే పరమేశ్వర స్వరూపముగా నర్చించి మోక్షమును జూరగొనినాడు. కావుననే "యేయథామాం ప్రపద్యంతే" అనగా నెవరే రీతిని భగవంతుని పూజించుదురో, వారికారీతిగ భగవంతుడు ప్రత్యక్షమగు నని గీతయందు నుడువబడినది. కాన, ఎట్లైనను, శివారాధనము ప్రతిమానవుని కవశ్య కర్తవ్యము.

శివారాధనమును, లోకము నందందఱును జేయుచునే యున్నారు. తత్త్వజ్ఞులు, ప్రపంచ వాసనను వదిలి సర్వమును, శివమయముగా ధ్యానించుచున్నారు. కొందఱు పార్థివ పూజజేయు చున్నారు. మఱికొందఱు, లింగమును నొక పీఠముమీద నుంచి యర్చించు చున్నారు. కొందఱు లింగమును వక్షస్థలమున ధరించి ధ్యానించుచున్నారు. కొందరు శివాలయములశివుని పూజించుచున్నారు కొందఱునిత్యము శివాలయములకేగి శంకరుని సందర్శించి నుతించు చున్నారు. ఎవరెటుల చేసినను, శివపూజ చేయుచున్నారనియే మనము చెప్పవచ్చును.

నిరంతరము శివనామము జపించనినో రదినోరుగాదు. కోమల ప్రసు మములచే శివుని పూజించని కరములు కరములు గావు. శివక...
నిచెవులు చెవులుకావు. శివాలయములకుఁ జనని కాళ్లు ...

గ్గించని కంఠములు కంఠములుగావు. శివుని యందెల్ల ప్పుడును గలసికొని యుండని మనస్సు మనస్సుగాదు. అని శాస్త్రములు ఘోషించు చున్నవి. కావున, జనులందఱు శివు నిపూజించియే తరించవలయును.

మనభాగ్యములు, భోగ్యములు, మేడలు, మిద్దెలు, సంపదలు, అన్నియు మనము పూర్వజన్మమందుఁ జేసినశివపూజవలన వచ్చినవేగాని, వేరుకాదు. శివ పూజాఫలము, అనంతము, అవాఙ్మానస గోచరము. ఇటుచూడుడు.

శ్లో. యద్ద్వారి మత్త మాతంగా వాయువేగాస్తు రంగమాః
పూర్ణేందు వదనానారీ శివపూజా విధేఃఫలం. కూర్మ. పు.

ఎవని ద్వారమందు, మత్త గజములు ఘీంకారము చేయుచుఁ బ్రకాశించు చుండునో, ఎవనిగృహద్వారము చెంత, వాయువేగముగల గుఱ్ఱములు నివసించు చుండునో, ఎవనిభార్య, పూర్ణ చంద్రుని బోలునెమ్మోము గలదై బంగారమువం టి చాయగలదై సౌందర్య వతియై విరాజిల్లు చుండునో, అదియంతయు, పూర్వ మందు వారుమహా భక్తితో చేసిన శివపూజా ఫలముసుమా?

శ్లో. భవనాని మనోజ్ఞాని విభ్ర మాభరణాస్త్రియః
ధనంచతృప్తి పర్యంతం శివపూజా విధేఃఫలం. కూర్మపు.

సుందరములగు గృహములును, విలాసముల నొప్పారు చక్కనిస్త్రీలును, తనతృప్తి దీరునటుల ధనములభించుటయు, పూర్వమందు దానుజేసిన శివపూజా ఫలితము.

శ్లో. బ్రహ్మణస్సృష్టి కర్తృత్వం విష్ణోర్దాన వమర్దనం
స్వర్గాధి పత్యమింద్రస్య శివపూజా విధేఃఫలం। కూర్మ. పు.

బ్రహ్మదేవునికి, సృష్టిచేయు నధికారమును, విష్ణు మూర్తికి రాక్షసులసం హరించుటకుఁ దగిన సామర్థ్యమును, దేవేంద్రునికి స్వర్గాధి పత్యమును, శివపూ జ చేయుటవలననే వచ్చినవి.

బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు, శివారాధనముచేసివారివారి పదములఁ బొందిరి నటుల, శంకరసంహితయందుఁ జెప్పఁ బడినది.

శ్లో. మల్లింగం మస్తకాద్యంగే ధృత్వాశక్ర పురోగమాః
...దేవంమాంలింగ మధ్యస్థం పార్శ్వస్వంస్వం పదంయయుః.
...లింగం ధృత్వామూర్ధ్ని పితామహః స॥ శే.

శ్రీ...

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౨ { క్రోధన నామసం॥ జ్యేష్ఠ శుద్ధపూర్ణిమ. 6-6-25. } సంచిక. ౯

హెచ్చరిక.

పాఠకమహాశయులారా!

"ధనమూలమిదం జగ"త్తనునార్యోక్తి తామెఱుంగనిది కాదు. ధనము లేనిది యొకటెకార్యమైనను జేయనేరమనుట యనుభవసిద్ధము. మాపత్రికా పాఠకు లిదివరకే చాలమంది తమచందా ధనమును మణి యార్డర్ ద్వారా పంపి యుండిరి. కొందరు మేము చేసిన వీ. పీ. లను స్వీకరించి తమ భాషాభిమానము ను వెల్లడించిరి. ఈసంచికతో తమకు ౯ సంచికలు పంపియుంటిమి. ఇంత వరకు ను చందా నొసగని మాప్రధాన పోషకులు, పోషకులు, అభిమానులు, చందా దారులు, చందా ధనమును బంపఁగోరెదము.

అట్లు పంపుటకు తమ కవకాశము లేనిచో, రాబోవు ౨సం॥ ౧౦వ సంచికవీ.పీ. చేయుదుము. గాన, తాము దయయుంచి తీసికొని, తమభాషాభిమానమును, మతాభిమానమును వెల్లడింతురు గాక.

వ్యవస్థాపకుడు.

ఒకకథ.

కృష్ణదేవ రాయలవారి కాలమున తాతాచార్యులను నొక సుప్రసిద్ధవైష్ణవపండితుఁడు కలఁడు. ఆకాలముననే, దక్షిణ దేశమున శివపరాత్పరత్వమును స్థాపించి, శైవమత ముద్ధరించిన మహానుభావుఁడు- శంకరానారాయణ తొరుఖను శివోత్కృష్టతాబోధకములగు ననేక గ్రంథరాజముల రచించిన కవీంద్రు[illegible] శి- అనేక మహాసభల యందు జయము గాంచిన పండిత[illegible]

అప్పయ దీక్షితుఁడను నొక మహా పురుషుఁ డుండెను. తాతాచార్యులకును, అప్పయ దీక్షితులకును జరిగిన చిత్రచరిత్రములు విశేషముగా గలవు. అందనొక చిన్నకథ నాలింపుఁడు.

కృష్ణదేవరాయ లొకసభఁ జేయించెను. ఆసభయందు దీక్షితాచార్యులకుఁ బరస్పరము "శివపరాత్పరత్వ" విషయమై వివాదము సంభవించెను. అందు దీక్షితులే జయముగాంచెను.

దీక్షితుని విద్యావిషయమును జూచి కొందఱు సహింపక పోయిరి. కొందఱాతనిని వంచింపఁ జేయవలెననిరి. మఱి కొందఱు చంపిన బాగుండునని తలంచిరి. వేరొకరు "యాపీడ" పోవునని సంతసించిరి.

దీక్షితుఁడు, సామాన్యుఁడుగాఁడు. షడ్దర్శన పారంగతుఁడు. సకల కళా విశారదుఁడు. దేవీమంత్రోపాసకుఁడు, అచ్చటి పండిత బృందమున కంతయుఁ గురుస్వరూపుఁడు. రాయలకుఁగూడ మనస్సు వచ్చిన విద్వాంసుఁడు, అట్టివానిని చంపుటయన మాటలేనా?

శత్రువులు చాలసేపు విచారించిరి. ఒకకుట్ర పన్నిరి. ఒక దురాత్మునికి బోధించిరి. ఆతఁడును గురూజీ యగునాచార్యుల మాటతీసి వేయక యంగీకరించెను. ఆహా! పరాజయము గలిగినపుడే పండితుఁడు సహించును? ఆచార్యులంతటి పండితుడు గూడ ఇట్టికుష్కార్యమున కంగీకరింప వలసివచ్చెను. ఏమీ! కాలవైపరీత్యము!!

తాతాచార్యులు తన సేవకునితో జోడుగుండ్ల తుపాకి తయారుచేసి యుంచుమనెను. దీక్షితులు పల్లకినెక్కి యెపుడు వచ్చునో, అపుడే తుపాకిని వదలిచంపి వేయుమని కఠినముగ నాజ్ఞాపించెను. రాయలవారు అప్పయ దీక్షితులకు "బహుమతి నొసంగెదను రమ్మ"ని కబురుపంపెను.

దీక్షితులు వెంటనే బోయలను బిలిపించి పల్లకి మీదనెక్కి, పండితుల స్వస్తి వాచనములతో, వాద్య ఘోషములతో రాయల యాస్థానమున కరుదెంచు చుండెను.

కుతంత్రజ్ఞులచే నిదివరకే సిద్ధము చేయబడిన సేవకుఁడు, అప్పయ దీక్షితులకు సూటిగా గురిపెట్టి తుపాకిని వదిలెను.

అప్పయ దీక్షితులిది యెరుగనేయెరుగడు. రాయలయొద్దబహుమతినొంది య [illegible] వైభవముతో నింటికి జని తన శివపూజను మామూలు

గాం చేసికొన నారంభించెను,

అప్పుడు వాతఁడు తనముందర నొకదివ్యసుందరవిగ్రహమునుజూచినమస్కరించెను.

ఆతనియందు సాక్షాత్కరించినదివ్య విగ్రహము దేవీ విగ్రహము. ఆ మహాని యందు దేవీ యుపాసకుఁ డగుటచేఁ గాఁబోలు నామె ప్రత్యక్షమైనది. అట్టి వి, యేలకో తనపైట చెరగును కరకమలంబుల బట్టికొని దీక్షితునికి నాపి, చూపుచుండెను. ఆదేవిపైట చెరగునకు రెండురంధ్రములు పడియుండెను. అంత దేవి యిట్లు పలికెను.

దీక్షితా! చూచితివా? యీవస్త్రమును. దీనికి రెండురంధ్రములేలఁ గలిగెనో విచారించితివా? యనెను.

దీక్షితుఁడు "తల్లీ! నాకేమియును తెలియదు. నీవే వచింపుమనెను.

అంత దేవి యాతనిజూచి "వత్సా! రాయలసభకు బహుమతికై నీవుపల్లకినెక్కి పోవుచుండగా నీశత్రువులునిన్నుచంపుటకై పల్లకికినిరుప్రక్కల రెండుతుపాకిగుండ్లువిడిచిరి. నాపైటచెరగును నీకడ్డముపట్టితిని. అందువలననీరెండు రంధ్రములు పడినవని వచించి యాశీర్వదించి యదృశ్యురాలాయెను.

దీక్షితులును, జగజ్జననియగు నాపార్వతికి ననేకప్రణామంబు లాచరించి పలువిధముల నుతియించి యీక్రిందిశ్లోకమును నపుడు వచించెనట!

శ్లో. సకలభువన కీర్తిస్సాంబమూర్తిశ్శివశ్చేత్
సకలమపి పురాణం సాగమంచ ప్రమాణం
నిఖిలభువన భాజాం భూతిరుద్రాక్ష భాజాం
కిమితి నమ్మృతిరస్మద్ద్రోహిణ స్స్యాదకాండే. అప్పయ దీక్షితులు.

భూతిరుద్రాక్షధారులైపార్వతీ పరమేశ్వరులను ఆగమములను పురాణములను ప్రమాణముగా నెంచిపూజించు మహాత్ములకేమి భయము?

కావున, ఉపాసనలు, మంత్రములు, దేవతలు వ్యర్థముల నిశ్చయింపక గురువులవలన విని తరింపుడు.

దేవిడీ జమీందారు గారిలేఖ

మైటక్ పలాస్- హరిశ్చంద్ర రస్తా బనారస్.

ఆర్యా! శరణు. ౧౭-౫-౧౯౩౫

తమ ౧౭-౫-౧౯౩౫ తేదిగలలేఖ నాకిక్కడకు చేరినది. శైవులకాపన్నా... హై చాలాకాలమునుండి నాశాస్త్రస్థాపనము జరుగుచున్నను యీసంగతి శైవసమాజ... పరిష్కరించబడి యుండు, నేనేమాత్ర మైనను తెలియుచున్నట్లైనసభనే గాకఅందునివా...

(౧౬ పేజి చూడుడు)

గతసంచికానుబంధము

లింగస్థాన్మాం సమారాధ్య స్వం స్వం పదమవాపతుః. శం॥ సం॥ అ ౧౮ ౩

కుమారా!

ఇంద్రాది దేవతలు- లింగస్వరూపుఁడనగు నన్ను శిరస్సు మొదలగు ప్రదేశములందు ధరించి, పూజించి వారివారి పదములను బొందిరి. విష్ణుమూర్తి- వక్షఃస్థలమున లింగమును ధరించియు- బ్రహ్మదేవుఁడు శిరస్సున లింగమును ధరించియు- లింగమందుండిన నన్ను పూజించి సృష్టికర్తృత్వాద్యధికారములు పొందిరి సుమీ యనిశంకరుఁడుకుమారస్వామికిబోధించెను.

కావున, ముల్లోకములయందును- ఎవనికే యధికారము ప్రాప్తించినను- ఎవనికెట్టి విలువలేని వస్తువులు లభించినను- ఎవనికెట్టి యంతులేని సంపదగలిగినను- ఎవనికెన్ని సుందరములగు భవనంబులులభించినను- ఎవనికెట్టి పేరుప్రతిష్ఠలు- సద్గుణములు- ప్రాప్తించినను- అదియంతయు- అవియన్నియు- తాను పూర్వమందు చేసినశివ పూజా ఫలమే కాని- మఱియొకటి గాదు.

నక్షత్ర దోషములు- గండదోషములు- మొదలగు దోషముల బోట్టునదియేది ? రుద్రాభిషేకమే. రుద్రుఁ డష్టమూర్తి స్వరూపుఁడు. ప్రపంచము పంచభూతాత్మకము. ఒకరుద్రుని పూజించిన ప్రపంచమును పూజించినట్లే. సకాముకుఁడై శివునిపూజించిన- సర్వకామితముల నొసంగును. నిష్కాముకుఁడై చేసిన ముక్తి నిచ్చును. మంత్రములు చెప్పండి. లేకమానండి. నిష్కల్మషమతితో, శివుని పూజించినచాలు. ఆమహాత్ముని పాదకమలమున నొక కోమలమగు పుష్పము పెట్టిన గలుగు పుణ్యము మఱియొక దాని వలన గలుగదు. ఆదేవ దేవుని నెత్తినదొకయుద్ధరిణెడు నీరుపోసి నంత వలన వచ్చుఫలితము నెన్నిదేవతలకు మ్రొక్కినను రానేరదు.

మంత్రములేక పూజించినను ఫలితము వచ్చునా? యనిసంశయ మొందకుఁడు. శంకరాచార్యుల వారేమి చెప్పిరో యాలింపుడు.

శ్లో. మార్గావర్తిత పాదుకా పశుపతే రంగస్య కూర్చాయతే
గండూషాంబు నిషేవణం పురరిపో ర్దివ్యాభి షేచాయతే
కించిద్భక్షిత మాంసశేష కబలం నవ్యోప హారాయతే
భక్తిః కిం న కరోత్యహో! వనచరో భక్తావతంసాయతే.

…గాఁబాల్లో కార్థము నే శివభక్తుఁడగు ధూర్జటి యిట్లు వచించినాఁడు.

…వేదంబు పఠించెలూత, భుజగంబే శాస్త్రముల్ జూచె
…సనంబొనర్చె కరిచెం చేమంత్రి మూహించెబో

భావిర్భావ నిధానముల్ చదువులయ్యా! కాపు మీపాదసం
సేవాసక్తియెగాక జంతుతతికిన్ శ్రీకాళహస్తీశ్వరా.

సాలెపురుగు ఏ వేదము చదివినది? సర్పమే శాస్త్రముల జూచినది? ఏనుగు యేవిద్య నభ్యసించినది. కావున, చదువులెప్పుడు భక్తిసిరి గుల్కాలుప నేరవు? నిర్మలమగు చిత్తము కావలెను. అంతియేకాని యేమాత్రముతో బని యేమి? శివునినమ్మినచో ముక్తిగలుగును. నమ్మకములేనిచో నన్నియు సున్నయే.

శ్లో. మన్త్రేతీర్థే ద్విజేదైవే దైవజ్ఞే భేషజేగురౌ
యాదృశీ భావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ, స్కా, బ్ర, ఖ

మంత్రమునందేమి? తీర్థమునందేమి? బ్రాహ్మణునందేమి? దైవము నందేమి? జ్యోతిష్కు నందేమి? ఔషధమునందేమి? గురువు నందేమి? తనకెట్టి నమ్మకయుండునో అట్టిసిద్ధియే కలుగును.

కావున, భక్తాగ్రేసరులారా! శివుని యందు నమ్మకముంచి పూజింపుడు శివపూజా ఫలమును- చూచితిరా? మనకీజన్మమున గలిగిన- వైభవాదులు- శివపూజ వల్లనే లభించినవని తలంచి దుర్లభమగు యీ నరజన్మ యందును నిరంతరము శివుని పూజించి ధ్యానించి నుతించి తరింపుడు.

శ్రీరామచంద్రుడు- రామేశ్వరమున లింగమును ప్రతిష్ఠచేసి పూజించి నిష్కల్మషుడయ్యెను. విష్ణువుసహస్ర కమలమున శివుని పూజించి చక్రముగైకొనెను. బసవేశ్వరుడు శివునిపూజించి వంకాయలను- లింగకాయలుగను- జొన్నలను ముత్యములుగ జేసెను.

మైధున రాముడను కుట్టువాడు- పార్వతీ పరమేశ్వరులను, అక్కబావలనుగా దలంచి తనగ్రామమునకు దెప్పించెను. శంకరాచార్యులును నిత్యము చంద్రశేఖరుని పూజించువాడు. ఇంతయేల? వ్రాయదలంచిన లెక్కలేనిశివభక్తులు గలరు. శివుని పూజించునొక భక్తుని చిన్నిచరిత్ర నాలకింపుడు.

సర్వేశ్వర శతకమునుగాంచని వారుండరు. ఆశతకమును యథావాక్కుల అన్నమయ్య గారను నొకభక్తుడు రచించినాడు. ఆతడు నిత్యము నిష్కల్మష మతితో శివపూజచేయు మహనీయుడు. ఆతడు- తానురచించిన ప్రతి పద్యమును నొకతాటాకుమీద వ్రాసి- వేగముగా ప్రవహించెడి యొకనదీ తీరమునకుజని- ఆప్రవాహ మందు నాతాటాకును పడవేయువాడు- ఆతాటాకు ప్రవాహమున నెదురీదికొని పోవుచున్న యీశ్వరుని విషయమై తానుజెప్పిన పద్యము సత్యమని దానినొక పుస్తకముమీద వ్రాయుచుండు వాడట ఇటులచే...
మహేశ్వరులంబుప్పులు పిండితై యొసవి తృత్తభ్రాంతితో స...

జగదీశాపాద పద్మోజ పూజనమునన్, దత్యాప్తళతం బప్పియుల్
శగునా సశ్వముబా నసర్ఘ మణులా, కర్పూర మహాహారమా
తరుణీ రత్నములా పటీరతరులా, తథ్యంబు సర్వేశ్వరా. సర్వే... లాప

యిాపై పద్యమునుకూడ నటులే తాటాకునందు వ్రాసినది లోపడ వేయగా- అదియున్ని తాటాకులవలె నెమదుగా నీదుచురాక, జాలునపడి కొట్టుకొని పోవుచుండెనట! అప్పుడా మహనీయుఁడు గండకత్తెర వ్రాతముబూనుట చేత- నేనిపుడు చెప్పినపద్యము నందు దోషమేమియా? యని యాలోచించె నట. కొంత సేపటికి నాతఁడు ఆహా! అసత్యము, అసత్యము, ఈశ్వరుని పూజించినందువలనప చ్చుఫలితము- ఏనుగులు, గుఱ్ఱములు, మణులు, హారములు, స్త్రీలు, మంచిగంధపు తరువులు లభించుటయా? ఆహా! ఎంతతప్పు! లోకేశ్వరుఁడు, మహాదేవుఁడు నగు ఆశంకరుని పూజించుట వలన గలుగుఫలిత మిదియేనా? శంకరా! క్షమింపుము "అనుచు వెంటనే యాక్రింది పద్యముచెప్పి తాటాకుమీద వ్రాసినదీప్రవాహమున బడవేసె నట.

మ. ఒకపువ్వంబు భవత్ప దద్వయముపై, నొప్పార సద్భక్తిరం
జకుఁడై పెట్టిన పుణ్యమూర్తికిఁ బునర్జన్మంబు లేదన్న పా
యక కాలత్రితయోపచారముల నిష్ఠన్ బూజించుచో- బెద్దనై
షిరుఁడై యుండెడివాఁడు నీవగుట చిత్రంబేమి సర్వేశ్వరా.

అంతయా తాటాకు, యిదివరకు నదీవేగమున కొట్టుకొని పోవుచున్న తాటాకును పెనవేసికొని లాగికొని నదీప్రవాహమున కెదురు యీదుచు వచ్చెనట! ఏపద్యము నీటికెదురీదుకొనిరాక పోయినా, గండకత్తెరతో మెడనరుకు కొందునని ప్రతిజ్ఞఁబట్టిన, యాశివభక్తుఁడు తనగండకత్తెరను మెడమీదనుండి తీసి, శంకరునికిఁ దనయందు దయగలిగినదని తలంచి, ఆరెండు పద్యములను, పుస్తకముమీద వ్రాసెనట!

కావున, భక్తాగ్రేసరు లారా! శివపూజ వలనగలుగు ఫలితములు, కాంతా కనకములే యని తలంపకుఁడు, సుందర సౌధములే యని విచార పడకుఁడు, అధికార సందోహములే యని నిరుత్సాహ పడకుఁడు. అనన్యసాధారణము, అవాఙ్మానసగోచరము- అనేకసుకృత లభ్యమునగు ముక్తియుగూడ లభించునని పైకథవలన మనకుదోచుచున్నది. ఐహికభోగంబు లనుభవించి యంతమున శివసాయుజ్యము నొందుటకుఁ దగినయుత్తమ సాధనము, శివపూజయే, గావున నట్టి శివపూజను భక్తితో నాచరించి తత్ఫలితము నందఱు బొందుదురు గాక.

సంపాదకుఁడు.

డు పండితులను గూడ చులకనగ చూచిన వాడ నగుదును. గాన, ఏమాత్రము నూ వెలువడనీయకున్నాను.

లోమును వావలెనె మన శైవ జన సంఘాభి ప్రాయమునే గౌరవించు వారు గాన శైవ సభనుద్బోధించి - మనసంఘము వారినందరికీ భావ్యము సందలి లెక్కల సుబోధకముగు సల్లు వె ల్లడించి॥ వారితో కలసి తీర్మానించిన మన వారందరికి అంగీకారముగ నుండగలదు - బ్ర॥ శ్రీ॥ నాగ లింగశాస్త్రిగారి యెడగాని, శివయ్యశాస్త్రిగారి యెడగాని మనము నమ్మకము లేని వారము గా మునుపరయును - శైవసంఘ తీర్మాన మునకులోబడుట మనధర్మముగాన మున్ముందువారివలెనె మనము ను శైవమహా జన సభయందు నుద్బోధించి - వారి తీర్మానముచే మనయభి ప్రాయములను గౌరవించవలెను.

నేనీ ప్రయాగున ప్రస్తకాన్వేషణ మొనర్చు చున్నాను. ఇటనుండి అలహాబాదునందు కొం దరి పండితుల గ్రంథ మూలం బరిశీలించి - నాశిక భాండాగారమును బరిశీలింప నేగుదును - అ టనుండి లమకునా శ్రీ॥ శ॥ వీరయారాధ్యుల వారికిని, శ్రీరామపత్రికాధి పతులకును శ్రీ ఆకార పు చెన్నయ్య శ్రేష్ఠి వారికిని - ఫలితము విశద పరచుదును - ఈ లేఖ సంగతులు తాము శ్రీవారలు మున్నెరకుం గూడచదివి వినిపింపుడు - అవసరమని తమకు గానివారికింగాని తోచినచో రమపత్రిక యందు ప్రకటించినను నాకేయభ్యన్తరము లేదు. చిత్తగింపుడు.

అప, ఉండి.

మకాం, బనారస్.

శైవమహా జనులారా!

శైవగ్రంథరత్నములలో - శిథిలావస్థననుభవించుచు గొన్నియు, నామ మాత్రావశిష్టము లైకొన్నియు, లలు - లోకలుపూర్చబడి కొన్నియు నిట్లుపలువిధముల గాన్పించుచున్నవి. అట్టిగ్రంథం బుల నన్వేషించుటను, అన్వేషించిన గ్రంథంబుల పరస్పర తారతమ్యము విచారింపించుటయు, ననేకవిధ ములశ్రమ జేయుచున్న శ్రీవారిపరిశ్రమమెంతయుశ్లాఘనీయము. ఇందుకు శైవసంఘమునకు వారియెడ కృతజ్ఞత చూపకతప్పదు. శ్రీవారు, అచిరకాలంబున నేసంపాదించిన శైవగ్రంథముల బ్రకటించి శైవమ హాజన కృతజ్ఞతా పాత్రులగుదురు గాక యని కోరుచున్నారము. సంపాదకుడు,

ఈమాసములో మాకు జేరిన చందాదారులు.

౪౮౩ మ, రా, వనపర్తి నారాయణ గారు, చేరియాల
౪౮౪ మ, రా, కాల్వధర్మారెడ్డి మొఖద్దం కొత్వాలీగారు, చెల్పూరు చెల్పూరు
౪౮౫ మ, రా, కాల్వరాము రెడ్డి మొఖద్దం మాలీ గారు. చెల్పూరు ”
౪౮౬ బ్ర, శ్రీ, మానకొండూరు సాంబయారాధ్యులుగారు చినకోడూరు సిద్దిపేట
౪౮౭ బ్ర, శ్రీ, మల్లంపల్లి నాగభూషణారాధ్యులవారు, చినకోదూరు
౪౮౮ బ్ర, శ్రీ, కాళేశ్వరం రాజయారాధ్యులవారు, ” ”
౪౮౯ మ, రా, మేడిపల్లి సీతారామయ్యగారు, ” ”
౪౯౦ మ, రా, రామచంద్రరావు దేశముఖుగారు, ” ”
౪౯౧ మ, రా, పోచాలపాపయ్య పంతులుగారు, ”
౪౯౨ మ, రా, యాదావీరయ్యగారినరసింహముగారు, ”
౪౯౩ మ, రా, మాడిశెట్టి సోమన్నగారు,

౪౭౪ మ, రా, మాడిశెట్టిశివలింగంగారి రామారాజేశముగారు, " "
౪౭౫ మ, రా, మాడిశెట్టిబక్కయ్యగారి రామచంద్రముగారు, " "
౪౭౬ మ, రా, మాడిశెట్టినాగన్నగారి సాంబయ్యగారు, " "
౪౭౭ మ,రా, చిటిమల్లిశంకరయ్యగారిసంగయ్యగారు, చినగుంటపల్లె "
౪౭౮ బ్ర, శ్రీ, మల్లంపల్లిలింగమూర్తిఅయ్యవాలింగారు, లచ్చుపేట దుశ్శాక

సంబితంబళ్ళ చరిత్ర.

సంబీతంబళుల దేవలకత్వము, సభాసత్కార విహీనత్వము, చండాలత్వము, సప్రమాణముగ నిరూపింపఁ బడినది. ప్రతిమతస్థుడును చదువవలసిన యత్యద్భుత మగు విమర్శగ్రంథము.

కొలదిప్రతులే ముద్రింపఁ బడుచున్నవి. ఇప్పటికే చాల దరఖాస్తులువచ్చియున్నవి. వలయువారు త్వరపడవలెను. వెల ప్రతి ౧ కి రు 0—12—0 పోష్టేజి వేరు.

వైదిక విద్యానికేతనము, బెజవాడ.

రెడ్డిరాణి.

రెడ్డిసంఘముయొక్క ఔన్నత్యమును సాధించుటకు ప్రకటింపఁ బడుచున్న:—

సచిత్ర మాసపత్రిక.

ఆంధ్రదేశమునకు సంబంధించిన సాంఘికవిషయములు, రాజకీయ విషయములు, వాఙ్మయవిషయములు, వ్యవసాయ విషయములును గూడ ఇందుచర్చింపఁ బడుచుండును. చందా రు1-0-0 ఉ.—

వారకాంత (నాటకము) విటులయు, విటకత్తెలయు అద్భుతచర్యలు, బీభత్సవర్ణనచదివితీరవలయును.
వెల రు 0-12-0

మిథునాను రాగము (పెరుగన్న నవల) వెల రు 0-12-0

గర్వ భంగము [గరుడ, బలరామ, అంజనేయ, సత్యభామ, గర్వభంగ కథలుగల నాటకము]
వెల రు 0-10-0

వాసంతిక (ప్రేమనాటకము చక్కనినవలలు) వెల 0. 10. 0

ఆంధ్రనామ సంగ్రహము (సటీక) వెల 0. 4. 0

నరసింహ కారికావృత్తి (ఆపస్తంబ గృహ్యసూత్రములకు శ్లోకరూపమైన వ్యాఖ్యానము. ప్రతిశ్లోకమునకు సులభమగు తెనుగుతాత్పర్యము వ్రాయబడినది. ఈగ్రంథము చేతనున్న స్మార్త కొంత ...డదు.
వెల రు 1. 10. 0 లు(

...శ్లోకము ఇదిస్మార్త గ్రంథము. సవ్యాఖ్యానము పండితుల కత్యంతోపయోగము.

రెడ్డి బ్రదర్సు, రాయవరము, గోదావరి జిల్లా.

శ్రీశివాయ గురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. ౨ { క్రోధన నామసం॥ ఆషాఢ శుద్ధ పూర్ణిమ. 6= 7= 26 } సంచిక. ౧౦

సుభాషితములు.

శ్లో॥ పితా శ్శైవ శ్శైవపితామహో జననీ బంధుసుహృత్
స్నుషా శ్శైవా శ్శైవం కులమాతులా శ్శైవపురోహితో
గురుశ్శైవో శాస్త్రోక్త వచరణ పూజానుసరణం
ముక్తి శ్శైవ వాణీధిపతు భగవన్మే శివకృపా.

ఓశంకరా!

ఏజన్మ మందైనను, నాజనకుండు శైవుండు. నాతల్లి శైవి; నాబంధువులు, మిత్రులు, సుతులు. శైవులు. నామేనమామ శైవుడు. నాక్షేత్రము కులము, శైవము, శైవశాస్త్రమందు నాకభిరుచి, శివార్చనము నకుపురోహితుఁడు నా ఘనుసందు శైవవాణియు గలుగుగాక.

శ్లో॥ ఆసీనానట వస్త్రయాతవ పురస్త్రీసాంద్ర యాభ్యాసికా
న్యోమకాశ భఖాంబరాన్ వసనస్త్రస్థలి యేపాశ్వత
తోస్నంక్రీడ్య యదిప్రసన్న పదనమ్రాత్మార్థితం గోహితే
గోచేత్కృష్ణ హితవాసిమాన యాపున స్త్వేతాస్థితి...
[illegible]

సుల వేషములు వేసి నేటికీ మానవజన్మమెత్తితిని. వీనిని చూచుచున్న నీవు, సం తోషము నొందితివేని, ప్రసన్నుడవై తివేని, నామనోరథము నీడేర్పుము. లేనిచో నీజన్మలను శేషములను పేయించకుము.

పాఠ భేదము.

పాఠక మహాశయా!

మేము ౨ సం॥ ౯ సం 3 వ పేజీయందు "సకల భువనకీర్తి" యను శ్లోకమును గొంత రిపుల వినియట్లు ప్రకటించితిమి. మతికొందరీ క్రిందివిధముగ వచించుచున్నారు. వెనుక యుదహరించి న శ్లోకముకంటె నిదియే సమంజసముగా నుండుటచే యిచట నుదహరించుచున్నారము. కావున మా పాఠకులీ శ్లోకమునే యిచట చదువుకొందురు గాక.

శ్లో. సకల భువనకర్తా సాంబమూర్తి శ్శివశ్చేత్
సకలమపి పురాణా సాగమంచేత్ప్రమాణం
యదిభవతి మహత్వంభూతి రుద్రాక్షభాజాం
కిమితి సమృతి రస్మద్ద్రోహిణాస్స్యాదకాండే. అప్పయ దీక్షితులు.

తా॥ సాంబమూర్తియగు శివుడే సకలభువన కర్తయయినచో, ఆగమముల తోగూడిన సకలపురాణముప్రమాణమయినచో, భూతిరుద్రాక్షధారులకుమహిమ యున్నచో, ఆసమయమందైననునాద్రోహులకుమరణమునెందుకుసంభవింపదు?

రంగవల్లీ విధానము

గౌరీలతా లింగమండలం.

శ్లో. క్షేత్రేవింశ పదీకృతే చలపదై రంభోరుహం మధ్యమే
కుర్యాద్దిక్షుచ వాటివాచప పదైః పట్టించ కుంజంగళం
కంజంపట్టక మేవలింగ మథసన్కోణేషు భూభృత్పదై
ర్వల్లీశ్చా పరమేవ మండలమిదం గౌరీలతాలింగజం.

సీ. పూర్వోత్తరాగ్రిమై, భూమిని వింశతి, కోష్ఠముల్ ముగ్గునంగూర్చినపును.
షట్త్రింశ పదముల, సరసీరుహము, నాల్గుదిక్కుల షడ్వేద కోష్ఠములు మఱి
షడ్వేద పరసంఖ్య, సరసపట్టికకంజ గళకంజపట్టిక కలతిలింగ
షడ్భాగములు దీర్చి, సప్తపదోన్నతి నేత్రాబ్ధిపదములు నెరిగినాల్గు
రంగులనునాల్గు లింగముల్ నాల్గురాకు, పాదిపదములు నేడింటవల్లులుపసు
[illegible]నుగాత్రవాయుంగ దీనిదాగౌరీలతల లింగమండల మనఁనొప్పు, లీలజగతి
సశేషము.

శ్రీమేధా దక్షిణామూర్తయే నమః.

ప్రదోషము.

శ్లో. సంసార సర్పదష్టానాం జంతూనామవివేకినాం
చంద్రశేఖర పాదాబ్జ స్మరణం పరమౌషధం. శంకరాచార్యః.

కాలము సర్వమున కాధారము. కాలగర్భమున విలీనము గాని పదార్థమెచ్చటను లేదు "కాలోహి దురతిక్రమః" యని కాలము నతిక్రమింప నెవ్వకిని దరముగాదు. చతుస్సముద్ర ముద్రితమగు మహీమండలమును బరిపాలించి కీర్తికాయులైన రాజాధిరాజు లెందరో, యీకాల మహోదధియందు దమ యాత్మను సమర్పించినారు.

కవీంద్రు లనేకులు కాలదేవతకు - కోమలపద భూషణములుగ, సుమనో మాలికల సమర్పించినారు. సత్యమునకై రాజ్యమును ధారవోసి, పతివ్రతా లలామయగు తనయర్ధాంగి నమ్ముకొని, తాను కాటికాపరియై కనవిన రానికడగండ్ల బడిన యారాజచంద్రుడు - ఆసత్యమూర్తి - హరిశ్చంద్రు డిపుడేడీ? పరోపకారమునకై దనమాంసమును కోసియిచ్చిన - ఆమహాపురుషుడు శిబిచక్రవర్తి యిపుడేడీ? కృత్రిమ వేషమున - తనకుమారుడగు నర్జునునికి బరాజయము గల్గునను దురూహచే కవచకుండలములు యాచింపవచ్చిన దేవేంద్రునకు వాటినొసంగిన దాత - దానరాధేయ యని పేరుగాంచిన మహాదాత - ఆకర్ణుడిపుడేడీ? లేడు - లేడు - అందరును కాలమృత్యువు యొక్క - భయంకరమగు నాముఖమునందు బడవలసినదే? ఆమృత్యువు యొక్క - యతి తీక్ష్ణములగు క్రూరచూపులకు - భీషణ భాషణములకు కఠిన ప్రహారములకు - బాలుగావలసినదే? దావాగ్నికి - ఆహుతి గావలసినదే? "నిత్యస్సన్నిహితో మృత్యుః" యనినడువవలసినదే? కాని, ఏమానవుడు గాని, ఏజంతువు గాని, అట్లు చెప్ప వలనుపడునా?

కావుననే "సద్యః కాలవశేన నశ్యతి పునః కో నామ పరిత్రాయతే" అంతయు గాలవశమున నశించును. ఎవడు భూమియందు రక్షింపగలడు? అని భోజరాజు పలికెను.

ఈరహస్యమును గుర్తించియే శంకరాచార్యుల వారు, సంసార......ధం అని సంసారమను సర్పముచే కాటువేయబడిన యవివేకులకు, చంద్రశే[...] స్మరణమే పరమౌషధమని వచించినారు. ఇట్లు[...]

సర్వజ్ఞుఁడగు, వ్యాసమహర్షియు నీక్రింది విధముగ వచించినాడు, చూడుడు.

శ్లో. సత్యం బ్రవీ మ్యఖిలలోకహితం బ్రవీమి
సారం బ్రవీ మ్యుపనిషద్ధృదయం బ్రవీమి
సంసార ముల్బణ మసారమ పాస్యజంతో
స్తారోయ మీశ్వర పదాంబు రుహాస్య సేవా. స్కా. బ్ర.

నేను సత్యమును వచించు చున్నాను. మఱియు నఖిలలోకహితకరమును, ఉపనిషత్తుల హృదయమును, సారమునగు మాటపలుకు చుంటిని. అది యేదియన:— సారహీనమగు సంసార సాగరమున బడిన మానవునికి, ఈశ్వరపాదసేవయే తరించుటకు, తెప్పకొయ్యవంటిది. అహా! చూచితిరా? వ్యాసుల వారేమని చెప్పినారో? కానయట్టి సర్వేశ్వరుని పూజించుట విధియై యున్నది.

సర్వేశ్వరుని పూజించుటకు, నందఱును నర్హులే. కాలనియమము లేక యెల్లపుడు సేవించదగిన మహానుభావుడు, సర్వలోకకర్త, యామహాదేవుడే కాని వేరుకాదు. ఇందుకు సందియమేమి?

మనమే పనిచేయ సంకల్పించినను నొక కాలమును నిర్ణయించుకొనవలయును. మహర్షు లందరల్లె తమయనుష్ఠాన కాలమును నిర్ణయించుకొనిరి. లోకబాంధవుఁడగు సూర్యుఁడు పగలు ప్రకాశించునే గాని, రాత్రి ప్రకాశించునా? సూర్యభగవానుఁ డుదయంబుననే యుదయించవలెను. మధ్యాహ్నమునకు గగనమధ్యమునకు రావలెను. సాయంకాలమున నస్తమించవలయునని కాలనియమమేర్పడినది. కానభగవంతుని పూజించుటకును కాలనియమమవసరము.

ఎల్లప్పుడు భగవంతుని ధ్యానించ కూడదా? కూడదని చెప్పుట మాభావము గాదు. నిరంతరము భగవంతుని ధ్యానించు మహాత్ములనేకులు గలరు. వారు కేవలమైహికసుఖముల తుచ్ఛముగా దలంచి పరిత్యజించిన మహానుభావులు. అట్లుమనము భోగముల వదిలిపెట్ట గలమా?

సంసారమొక పూలచెట్టు వంటిది. పూలచెట్టుకు మనము నిత్యము నీరుపోసినగాని నిత్యము పుష్పించదు. శత్రువులైన కీటకములు, జంతువులు, [illegible]పాడు చేయకుండ గాపాడవలెను. కుటుంబములను పాదులయందు కలహముల [illegible]మొలచిన బెరికి వేయవలెను. చోరులవలన గాపాడవలెను. ఇన్ని విధము [illegible]వంతుని యనుగ్రహ ముండవలెను. లేనిచో నొకవ్యత్యయమా

షమును గుచ్చుచున్నా పూవుతీగను గూలిపోవదా?

అటులే యీసంసార లతకు, ధనసంపాదనమను నీరును, నిత్యము పోయవలెను. ఏదినమున రాగిదమ్మిడి లేకపోయిన, నారోజున యుపవాసమూ చరించవలసినదే? "భిక్షాందేహి" యని చంకకు జోలితగిలించ వలసినదే? కాబట్టి "ఉదరనిమిత్తం బహుకృతవేషః" యన్నట్లు యేదోవిధముగ ధనము సంపాదించ వలెనుగదా!

వీనికే కొందఱు "కోటివిద్యలు పొట్టకూటి కొఱకే" యన్నారు. మఱికొందఱు— "ఉద్యోగానుసారిణీలక్ష్మీః" యున్నారు. గనుక, వ్యాపారముచేసియో? వ్యవహారము చేసియో? ప్రతిమానవుఁడు ధనమునార్జింపవలసి యున్నది. అందువలననే కాలనియమేర్పడినది.

సర్వేశ్వరుని సేవింపఁదగిన కాలములుమూడు. ప్రాతఃకాలము— మధ్యాహ్న కాలము. సాయంకాలము. తక్కిన కాలము లందు పూజింప కూడదనిగాని దర్శింప కూడదని గాని, నాయభిప్రాయము కాదు. దేవాలయము నందుండువారలు, నిరంతరము దేవుని సందర్శించుచూనే యున్నారు.

అదియొక లెక్కగాదు. సర్వసాధారణముగా దేవతా పూజా— దర్శనకాలములుమూడు— యని పెద్దలు చెప్పినారు.

ప్రాతర్మధ్యాహ్నకాలములకంటె సాయంకాలమే శివదర్శనమునకు శ్రేష్ఠము. ప్రతిదివసము నందలి సాయంకాలమునకు ప్రదోషమనిపేరు— అన్నిదినముల యందలిప్రదోషము కంటెత్రయోదశీతిథియందలి ప్రదోషమును,సోమవారమునందలి ప్రదోషమునుసత్యుత్తమములు.

అట్టిప్రదోషకాలమునందు= జగద్రక్షకుడగుసాంబుఁడేనమస్కరింపదగినవాడు— ఆమహానుభావుడేసేవింపఁదగినవాడు. చూడుడు—

బ్రాహ్మసంహితోత్తరభాగమగు బ్రహ్మోత్తర ఖండమునందు— వ్యాసమహర్షి యేమివచించినాడో?

శ్లో॥ యేవై ప్రదోషసమయే పరమేశ్వరస్య।
కుర్వంత్యనన్యమనసాంఘ్రిసరోజపూజాం
నిత్యం ప్రవృద్ధ ధనధాన్యకళత్రపుత్రసౌ
భాగ్యసంపదధికాస్త ఇహైవలోకే॥

తా॥ ఎవరు, ప్రదోషకాలమునం దనన్యమానసులై, అనగా సర్వేశ్వరుఁడగు నాయీశ్వరునియందే చిత్తముంచి యామహాదేవుని పాదములఁ బూజింపుచున్నారో, వారలు నిత్యము ధనధాన్య పుత్ర మిత్రక ళత్ర సంపత్తిచే వృద్ధిఁ బొందుదురు

శ్లో॥ యే నార్చయంతి గిరిశం సమయే ప్రదోషే
యే నార్చితం శివమపి ప్రణమంతి నాన్యే
ఏతత్కథాం శ్రుతిపుటైర్న పిబంతి మూఢాః
తే జన్మజన్మసు భవంతి నరా దరిద్రాః॥ స్కా. ప్ర

ఎవరు ప్రదోషకాలమున, శంకరు నర్చించరో., పోనిండు శివాలయములందు, నెవరు పూజింపక పోయినను, పూజింపఁబడిన లింగమూర్తికి నమస్కరింపరో; ఎవరీకథను నాలకింపరో, ఆమూఢులు "జన్మజన్మసు" అనఁగా ప్రతిజన్మ యందు నుదరిద్రులగుదురని భావము.

మఱియు.

శ్లో. అనర్చిత శివా మర్త్యాః ప్రాప్నువంతి దరిద్రతాం. స్కా. ప్ర.

దారిద్ర్యము కలుగుటకు గారణము శివుని పూజింపక పోవుటయే యని చెప్పఁబడినది. కావున శివదర్శనము, శివపూజ సాయంకాలమున తప్పక నాచరించ వలయును.

ఏమీ? అనేకమంది దైవములుండగా శివునినే పూజింప వలయునా? యితర దైవములఁ బూజింపకూడదా? అవును, యితరదైవముల పూజింపకూడదు. శివునే పూజింపవలెను ఆమహానుభావుని దర్శనమునే చేయువలెను. ఏలయన, సాయంకాలమున విష్ణ్వాది సర్వదేవతలు, ఈశ్వరునే సేవించుదురు, కాన శివుఁడొకఁడే పూజనీయుఁడు, అని వ్యాసమహర్షియే వచించినాడు. చూడుఁడు.

శ్లో. కైలాసశైలశిఖరే త్రిజగజ్జనిత్రీం
గౌరీం నివేశ్య కనకాంచిత రత్నపీఠే।
నృత్యం విధాతుమభివాంఛతి శూలపాణౌ
దేవాః ప్రదోషసమయే ను భజంతి సర్వే॥ స్కా. ప్ర

...సపర్వతమునందు, సువర్ణపీఠమున లోకమాతయగు పార్వతినిఁ గూర్చుం... ...డు నృత్యము సేయుచుండ, దేవతలందఱు ప్రదోషకాలమునఁ బ... ...ంతియుగాక గంధర్వాదులందఱు శంకరునిసే

వించుచున్నారు.

శ్లో॥ గంధర్వయక్షపతగోరగసిద్ధసాధ్యా
విద్యాధరామరవరాప్సరసాంగణాశ్చ।
యేన్యేత్రిలోకనిలయాస్సహభూతవర్గాః
ప్రాప్తాఃప్రదోషసమయే హరసేవనార్థం. స్కా ॰ ప్ర

గంధర్వులు,యక్షులు,పతంగములు,ఉరగములు సిద్ధులుసాధ్యులు,విద్యాధరు లు,అమరులు,అప్సరోగణములు, వీరేగాక,త్రిలోకములందుండిన వారందఱుభూత వర్గములతో గూడనేగుదెంచి హరునిసేవించుదురు. బ్రహ్మాదులెటుల పరమేశ్వరు నిసాయంకాలమున గొలుచుదురో.,ఆసేవావిధానమీక్రింది శ్లోకమునందుఁజెప్పఁ బడినది.

శ్లో॥ వాగ్దేవీధృతవల్లకీ శతమఖో వేణుందధత్పద్మజ
స్తాలోన్నిద్రకరో రమాభగవతీగేయప్రయోగాన్వితా।
విష్ణుస్సాంద్రమృదంగతాడనపటుర్దేవాస్సమంతాత్ స్థితాః
సేవంతే తమనుప్రదోషసమయే దేవంమృడానీపతిం. ప్ర.

సరస్వతివల్లకిగైకొనివాయించుచుండును.ఇంద్రుడువీణనువాయించును.బ్ర హ్మదేవుడుతాళములువాయించును.లక్ష్మీదేవిపాటపాడుచుండును.విష్ణువు,మద్దెల వాయించును దేవతలందఱుకూర్చొని, ఈశ్వరనామసంకీర్తనముగావించుచుందురు ఈవిధముగా నృత్యముసేయుసాంబశివుని విష్ణ్వాదిదేవతలందఱు సేవించుచుందుర నిభావము.

శ్లో॰ అతఃప్రదోషే శివఏకఏవ పూజ్యోథనాన్యే హరిపద్మజాద్యాః
తస్మిన్మహేశేవిధినేజ్యమానే సర్వేప్రసీదంతి సురాధినాథాః. స్కా

ఇందువలనఁబ్రదోషకాలమునశివ" ఏకఏవ"అనగాశివుడొకడేపూజింపదగినవాడు. హరిపద్మజాదులు పూజార్హులుకారు

ఏలయన- ఆమహేశ్వరు నొక్కని- యథావిధిగ పూజించిన- సర్వ దేవత లు ప్రసన్నులగుదురు.

కాన ప్రదోష కాలమున నీశ్వర దర్శనము చేయ వలెను. తప్పదు! త ప్పదు!! తప్పదు!!!

శ్లో॰. వృషస్య వృషణౌ స్పృష్ట్వాశృంగమధ్యేవలోకతే
ఈశ్వరంయః పుమాన్తస్య పునర్జన్మనవిద్యతే.

శివాలయమునకేగి పార్వతీ పరమేశ్వరుల నుతించి వృషభేశ్వరుని వృషణస్పర్శనము చేయుచు, శృంగమధ్యనుండి మహేశ్వరుని చూచుచున్నాడో, అతనికి "పునర్జన్మ" అనగా దిరిగిజన్మలేదు.

ఈభావమే యీక్రింది శ్లోకమునందు కూడ చెప్పబడినది.

శ్లో. సాంతంయాంతం త్రివారం ప్రణవక సహితం యోబ్రవీతి ప్రదోషే
పశ్యేద్దేవేశ లింగం వృష.వృషణ కరశ్శృంగ మధ్యేచ భక్త్యా
సర్వేవేదాహ్యధీతాః క్రమపద సహితా స్సప్తకోట్యశ్చ మంత్రాః
త్రైలోక్యం తస్యవశ్యంభవతిహి పురుషో ధూతపాపో విముక్తః

సాంతం" సవర్గాంతమగు నక్షరము "హ" యాంతం" యవర్గాంతమగు నక్షరము "ర" యీరెండక్షరములను ప్రణవముతో గూర్చి "ఓంహర! ఓంహర!! ఓంహర!!! యనిముమ్మా రుచ్చరించుచు, వృషవృషణములస్పృశించుచు, ఆవృషభేశ్వరుని శృంగమధ్యనుండి లింగము నెవరు సందర్శించెదరో, వారికి పదక్రమములతో గూడిన సర్వవేదములు చదివినపుణ్యమును, సర్వమంత్రము లుపాసించిన ఫలమును సంభవించును, సర్వపాపములు నశించును. త్రైలోక్య మట్టివానికి స్వాధీనము కాగలదు.

కాబట్టి యోశివభక్తాగ్రేసరులారా! ప్రదోషకాలమహిమ యనంతము. అందును గూర్చి వచింప నెవరికి శక్యముకాదు. నిత్యము శివాలయములకు సాయంకాలమున జనుడు. ఆసర్వేశ్వరుని, నందికేశ్వరుని శృంగమధ్యమునుండి యవలోకింపుడు అవలోకించునప్పుడు "ఓంహర, ఓంహర! ఓంహర! యనిముమ్మారుచ్చరింపుడు. ఒకబిల్వ దళమును, ఆనందీశ్వరుని శిరస్సున నుంచుడు. అన్ని కాలములలో ప్రదోషకాల మత్యుత్తమము. అట్టి యమూల్యమగు కాలము నంతయు, మీవ్యాపారములను, నటుంచి, మీవృథావాక్ప్రపంచమునకు సెలవిచ్చి మీకలహములకు జోల్వివక, మీగృహపుత్రమిత్రకళత్ర ధనధాన్యాదులందలి మమకారమును. గొంచెము తొలగించి, ఆసర్వేశ్వరుని యందును, ఆలోకరక్షకుని యందును, ఆ విశ్వమాత ప్రదాతయందు, ఆయాపద్బాంధవుని యందును, క్షణకాలము, నిర్మలమ [illegible]చిత్తము నుంచి, దేవాలయమువరకు, మీపాదములకు శ్రమనిచ్చి, ఆమ [illegible]చక్షు, మీహస్తములకు, శిరస్సునకు, తత్ఫలితముల నొంది తరింతురు

పాల్కురికి సోమనాథారాధ్య కృత.

అక్షరస్తుతి

అప్పశివ శృంగార, ఆదిపద విస్తార। ఇహపరసుఖాధార, ఈషణ త్రయదూర। ఉద్ధతగుణోపేత, ఊర్ధ్వరేతోజాత। ఋషభనామఖ్యాత ఋజమాయాతీత। లు సిలాఖ్య సందేశ, ౡజనక సంకాశ। ఏకాంగ వీరేశఐక్య సౌఖ్యావేశ। ఓమితి పదోన్నద్ధ షౌషధేతరసిద్ధ। (అంజా) ధ్యానసుసమృద్ధఅః కలితగుణబద్ధ, కలిమలాపహశౌర్యఖలనిరాసనచర్య। గణలాలిత స్థైర్య ఘనసత్పథాచార్య। జస్ఫురణ ధిక్కార చతురకవితాపూర। ఛద్మేతరాచార। జగదతిశ యోధార। ఝగుణ నిరసననిపుణఞమితిరమతేవరుణ। టక్కాదికాచరణ ఠవణవిహితాదరణ। డమరుగాకృతవిత్త ఢాలానుగతచిత్త। ణప్రతాపోద్వృత్త తత్వసౌఖ్యావేత్త, థవిరహిత గుణలేఖ్యదమితతను. గుణసౌఖ్య ధర్మపాలనముఖ్యననందినాథాఖ్యపరసమయధిక్కార ఫలితజగదుపకార బసవలింగకుమారభక్తిభాండాగారమత్స్యదంతిః కరణ యమిజనార్చితచరణ రదిపమదనిర్వారణలసిత వసితాభరణవరదలీలాసక్త శమిత విషయోద్రిక్త షడ్వర్గనిర్ముక్త సహజజంగమభక్త హారగణసితచ్ఛత్ర ళలితకీర్తి కలత్ర క్షురవిముఖ నిజపాత్ర అక్షరస్తుతిపాత్ర జయదేవా బసవా! బసవా! బసవా!

అన్నదానము.

శ్రీ. సికింద్రాబాదు సమీపము నందుగల శ్రీశంకరారాధ్య స్వామి వారి మఠమునందు, జ్యేష్ఠబ 3 సోమవారము మొదలుకొని శంకరారాధ్యుల వారిపేర మాహేశ్వరు లందరికి నన్నదానము జరుగుచున్నది. మాసమురోజులు జరుగ గలదు.

ఈ 30 రోజులయిన తరువాత ప్రతిదినము 6 గురుమాహేశ్వరుల కన్నదానము శ్రీస్వాములవారిపేర, జరుగనిర్ణయ మైనది. శంకరారాధ్యుల వారు, వారిజీవి తాంతము వరకు నిత్యము నార్గురు లింగధారి బ్రాహ్మణుల కన్నదానము చేయవ్రతముపట్టి నెరవేర్చిరి. కాన, వారిమఠము (శంకరబాగ్) నందు నిత్యమటుల నేర్పరచిరని వినుటకెంతయుచాలసంతసించుచున్నారము.

ఈ సత్కార్య నిర్వాహణ దీక్షా పరతంత్రులైన మహా...
డె రామన్నగారికిని, ... కైలాస శంభు...

వీరన్న గారికిని, మ॥ రా॥ అమ్మనబోలు శరభయ్య గారికిని, ఇట్టిమహాకార్య నిర్వాహణమునకు తమజీవిత సర్వస్వము ధారపోయ నెంచిన బ్ర॥ శ్రీ॥ శివపురపు కోట్లింగారాధ్యులవారికిని, భూతదయాళుఁడగు, ఆశంకరుఁడు సమస్తైశ్వర్యము లొసంగి సంరక్షించు గాక.

స్వ ధ ర్మ ప్ర కా శి ని.

ఇదియొక మాసపత్త్రిక, ఇందుసనాతన ధర్మములకు సంబంధించిన సకల విషయములును సశాస్త్రీయ యుక్త్యనుభవముతో జర్చింపఁ బడుచుండును. ప్రతిసంచికయు 3౽ పుటలు గలిగియుండును. సంవత్సరము చందా పోస్టేజితో ఫహారు. 2-0-0 వలయు వారు. ఎడిటర్ స్వధర్మ ప్రకాశిని. బృందావనం, కీలుపాక పోష్టు, మదరాసు.

విజ్ఞాపన.

అయ్యా!

మా శైవప్రచారిణీ బ్రాంచి యాఫీసు - నొకటి యీమనిలో స్థాపించితిమి. ప్రభిటీషు యిలాకావారందరు తమచందాధనమును నచ్చటికే పంపి రసీదు నొందగోరెదము. వీ. పీ. కూడ నచ్చటినుండియే వచ్చునుగాన, దయయుంచి తీసుకొనవేడెదము. చందాపంపువారికి- యడ్రస్- ముదిగొండ కోటయ్య శాస్త్రిగారు, శైవప్రచారిణీ బ్రాంచి యీమని దుగ్గిరాలపోష్టు గుంటూరు జల్లా.

నంబి తంబళ్ల చరిత్ర.

నంబితంబళుల దేవలకత్వము, సభాసత్కార విహీనత్వము, చండాలత్వము, సప్రమాణముగ నిరూపింపఁ బడినది. ప్రతిమతస్థుఁడు చదువ వలసిన యత్యద్భుత మగు విమర్శగ్రంథము.

...ద్రిపతిలే ముద్రింపఁ బడుచున్నవి. ఇప్పటికేచాల దరఖాస్తులువచ్చియు... ...త్వరపడవలెను. వెల ప్రతి ౧ కి రు 0-12-0 పోస్టేజి వేరు.

వైదిక విద్యాని కేతనము. బెజవాడ.

ఇత్యాది మహారాజశ్రీ వల్లూరి శ్రీపద్మనాభ రాజుబి. ఏ (రిటైర్డ్ డిప్యూటీత హశ్శీలుదారు) గారిచే వ్రాయఁబడినది. ఇందలి పద్యములు. సులభశైలిని బాలికామణులకనీతి దాయకములై యనుభవసిద్ధార్థసముచితములై యలరారుచున్నవి. బాలికా పాఠశాల లందిదిచాల ప్రయోజన కారిగ నుండఁగలదు. వెల 0-2-0 వలయువారు- వి. యస్. పద్మనాభరాజు.బి.ఏ. గారు- ప్రొప్రయిటర్ ది. అల్బర్టు పవర్ ప్రింటింగ్ వర్క్సు. కాకినాడ. అని వ్రాసిన బడయఁగలరు.

చాణక్య నీతి దర్పణము:

వెల 0—8—0

ఇది సంస్కృత భాషయందుఁ జాణక్యమహాకవి విరచితమగు నీతిశాస్త్రమునకుఁ బద్యరూపమగు నాంధ్రీకరణము. అనువాదకులు బ్ర॥ శ్రీ॥ ముదిగొండ, కోటయ్య శాస్త్రిగారు.అనువాద మెంతియు, మనోహరముగను- బాలబోధకముగను నున్నది. నీతిబోధకములగు నిట్టిపుస్తకములపాఠశాలాధికారులు పాఠశాలయందు బాలురకు పాఠ్యగ్రంథములుగా నిర్ణయించిన భాగుండును. ఈదియన్ని పొత్తసుందుకు తగియున్నదని మాయభిప్రాయము

ఇందలి ప్రతిపద్యము రసవంతముగ నున్నది. మచ్చునకొకటి యీక్రింద నుదహరించెద.

గీ॥ కుపితన్ప్రసేవ, లేమియు, గుజనసభయు। శత్రుస్నేహము, ఋణమును, జానపలపు
దనరంబూర్ణావమానము, దనరుఘనిమృతి। కాయమును నిప్పులేకయ, కాల్చివేయు.

చా. పరిభవ బింబము. ప.౨౨

వలయు వారు—

బ్ర॥ శ్రీ॥ ముదిగొండ కోటయ్య శాస్త్రిగారు
ఆంధ్రగ్రంథరత్న భాండాగారము
యామని తెనాలి తాలూకా
మదాసు ప్రెసిడెన్సి.

సకల తత్త్వార్థ దీపిక.

ఇది వచనరూపకమగు నొకవేదాంత గ్రంథము. గురుశిష్యుల ప్రశ్న ప్రతి వచనాత్మకముగ వ్రాయఁబడినది. నిగమాగ మస్మృతి పురాణములనుండి ప్రమాణ శ్లోకము లనేకములుదహరింపఁ బడినవి.

ఇందు నిర్గుణ సగుణ స్వరూపము. పంచకోశములు. చక్రములు- పిండోత్పత్తి - భస్మధారణ, సంతర్పణములు మొదలగు నమూల్యములగు ఠగి విషయములు గలవు. ముముక్షువుల కిది చక్కని మార్గము బోధించగలదు. వెల ౧-0-0వలయువారు బ్ర.శ్రీ కాశీనాథుని సుబ్రహ్మణ్యమయ్యగారు. గవర్నరుపేట - బెజవాడ, యని వ్రాసిన బడయగలరు.

ప్రకృతి.

ఇదియారోగ్య విషయిక మాసపత్రిక. సంపాదకులు. బ్ర. శ్రీ. పుచ్చా వెంకట్రామయ్యగారు. ఇందుకూనే వైద్యవిధానమును (తొట్టివైద్యము) దానిననుసరించి యారోగ్యము పొందిన వారియారోగ్య మార్గములు నెప్పుడవగాఁ బ్రకటింపఁ బడుచుండును. పాంచభౌతికమగు శరీరమునందు గల్గిశబాధలన్నియు పంచభూతాంతర్గత మగునొక జలభూతముచే నివారింపఁ జేసి కొనదగిన మార్గములు విశేషముగా నిందుగలవు. ఇంకను సాయుర్వేద శాస్త్రీయ విషయములును గలవు. పత్రిక, క్రౌన్ సైజు, సం॥ చందా 3-0- తెలుగు నింగ్లీషు కలసినచో 4-8-0 ఆరోగ్యాభి లాషపత్రికను, తెప్పించుకొని, ప్రకృతి వైద్యమును వృద్ధిపరచుదురు గాక.

వలయువారు, మేనేజర్ ప్రకృతి పత్రికాలయము...

శైవప్రచారిణీ గ్రంథభాండాగారము.

లింగపురాణము.	సం.	తా.	వ్యాసుడు.	శ్రీ॥ పండితారాధ్యుల శరభ సాళ్వమయ్య వాగ్లంగారి ॥కొ॥ లింగమూరి గారు	యీమని.
శివగీతావ్యాఖ్యానము శివనామములు.	సం.	తా.	వెంకటేశ్వరసిభుడు.	మానుకొండూరుసాంబయారాధ్యులవారు	కొండూరు.
అనుశాసనిక పర్వము	తె.	”	తిక్కన	”	”
సానందోపాఖ్యానము	”	”	శివరామకవి	”	”
సూతసంహితా వ్యాఖ్యానము.	సం	”	విద్యారణ్యులు	”	”
శివరహస్య ఖండము	తె.	”	వెంకటాచలకవి	”	”
అచలం లేక- వేదాంత విచారణం వచనం-	తె.	”	శివకామవేక్షితులు	మల్లంపల్లి నాగభూషణారాధ్యులు	”
వీరభద్ర విజయము-	తె.	”	పోతనకవి	”	”
శతరుద్రీయ విధానము	సం	”			
సేతుఖండము-	”	వ్రాత-	స్కాంద మహాపురాణాంతర్గతము		”

స శేషము.

రెడ్డిరాణి.

రెడ్డి సంఘముయొక్క ఔన్నత్యమును సాధించుటకు ప్రకటింపఁ బడుచున్నది.—

సచిత్ర మాసపత్రిక.

ఆంధ్రదేశమునకు సంబంధించిన సాంఘికవిషయములు, రాజకీయవిషయములు, వాఙ్మయవిషయములు, వ్యవసాయ విషయములును గూడ ఇందుచర్చింపఁ బడుచుండును. చందా రు 3-0-0- లు.

వారకాంత (నాటకము) విటులయు, విటకత్తెలయు అద్భుతచర్యలు, బీచిర్ణవఁచదివితీరవలయును.

వెల రు 0-12-0

మిథునానురాగము (పేరుగన్న నవల) వెల రు 0-12-0

గర్వ భంగము [గరుడ, బలరామ, అంజనేయ, సత్యభామ, గర్వభంగ కథలుగల నాటకము]

వెల రు 0-10-0

వాసంతిక (చెంచునాటకము చక్కని వసలు) వెల రు 0-10-0

ఆంధ్రనామ సంగ్రహము (సటీక) వెల 0-4-0

నరసింహ కారికావృత్తి ఆపస్తంబ గృహ్య సూత్రములకు శ్లోకరూపమైన వ్యాఖ్యానము. ప్రతిశ్లోకమునకు సులభమగు తెనుగుతాత్పర్యము వ్రాయబడినది. ఈగ్రంథము చేతనున్న స్మార్తుండు [illegible]సదు.

వెల రు 1-10-0 లు.

[illegible]ప్రము ఇదిస్మార్త గ్రంథము. సవ్యాఖ్యానము పండితుల కత్యంతోప యోగము)

[illegible] రెడ్డి బ్రదర్సు. రాయవరము, గోదావరి జిల్లా.

శైవప్రచారిణి.

మాసపత్త్రిక.

సంపుటము. ౨ | క్రోధన నామసం॥ శ్రావణ శుద్ధ పూర్ణిమ. 6—8—26 | సంచిక. ౧౧

—* ప్రాతస్స్మరణపంచరత్నం. *—

శ్లో. ప్రాతఃస్మరామిగణనాయకనందిభృంగిలి రేశముఖ్యగణసంఘనిషేవితాంఘ్రిం।
వాగీశశౌరిబలవైరి నుతాపదానం। గౌరీశ్వరం శశికలాకలితోత్తమాంగం. ౧
ప్రాతఃస్మరామిహిమశైలసుతామనోజ్ఞ।సింహాసనాయితమనోహరవామభాగం
వాతాశనప్రకర కుండలకాంతి శాంతగండోజ్వలంస్మరపురారిమనంతశక్తిం. ౨
ప్రాతః స్మరామి మునిమానసగేహ మధ్యదీపంప్రకల్పితచరాచర జీవజాతం।
గీతం సమస్తనిగమాగ మవాక్యజాలై। ర్ధూతప్రణమ్రజనసక్తసమస్తతాపం. 3
ప్రాతః స్మరామి రవిభేశహుతాశ పృథ్వీ। వాతాత్మ పుష్కర జలోజ్వ లన
వ్యోమమూర్తిం। భూతప్రతాన పరివర్తన సూత్రధారం। దుఃఖైకతాన భవసా
గరకర్ణ ధారం. ౪
ప్రాతః స్మరామిగిరిశేతి పురాంతకేతి గౌరీశ్వరేతి భవరోగ భిషగ్వరేతి।
సౌరాపగాఢ చిరతుంగతరంగసంగగంగోత్తమాంగలలితేతి మహేశ్వరత్వాం.

బి. బసవారాధ్యులు.



శ్రీశంకరాచార్య విరచితవర్ణమాలికాస్తుతి ప్రారంభః.



శ్లో. శంభోమహాదేవ। శంభోమహాదేవ। శంభోమహాదేవ। గంగాధరా।
మృత్యుంజయా పాహి। మృత్యుంజయా పాహి। మృత్యుంజయా పాహి। మృ
త్యుంజయా॥
అద్రీశ జాధీశ। విద్రావితాఘౌఘ। భద్రాకృతే పాహి మృత్యుంజయా॥ ౧
ఆశాశ కేశామరా। ధీశవంద్య త్రిలో। కేశ్వరాపాహి॥ మృత్యుంజయా।
మృత్యుంజయా పాహి। మృత్యుంజయా పాహి। మృత్యుంజయా పాహి।
మృత్యుంజయా॥ ౨
ఇందూపలేందుప్రభోత్ఫుల్లకుందార। విందాకృతేపాహి॥ మృత్యుంజయా। ౩
ఈశాహితానంగ। దాక్షాయణీనాథ। మోక్షప్రదాపాహి ॥మృ॥ ౪
ఉక్షేశ సంచార। యక్షేశ సన్మిత్ర। దక్షార్చితపాహి ॥మృ॥ ౫
ఊహాపథాతీత। మాహాత్మ్య సంయుక్త। మోహాంతకా పాహి ॥మృ॥ ౬
ఋద్ధి ప్రదా శేష। బుద్ధిప్రచారజ్ఞ। సిద్ధేశ్వరా పాహి॥మృ॥ ౭
ౠపర్వ తోత్తుంగ। శృంగాగ్ర సంగాంగ। హేతో సదాపాహి ॥మృ॥ ౮
ఌప్తాత్మ భక్తౌఘ। సంఘాతిసంఘాత కాలప్రహాంపాహి ॥మృ॥ ౯
ౡతీకృతానేక। పారాదికృత్యంత। నీయాధునాపాహి ॥మృ॥ ౧౦
ఏకారశాకార రాకేందుసంకాశ। శోకాంతకా పాహి ॥మృ॥ ౧౧
ఐశ్వర్యధామార్క వైశ్వానరాభాస। విశ్వాధికాపాహి ॥మృ॥ ౧౨
ఓమక్షరధీశాంస భూషాదిపాపౌఘ। మోక్షప్ర దాపాహి ॥మృ॥ ౧౩
ఔద్ధత్య హీసప్రప బుద్ధపరిభావ। ప్రబుద్ధాఖిలా పాహి ॥మృ॥ ౧౪
అంబా సమాశ్లిష్ట లంబోదరాపత్య। బింబాధరా పాహి ॥మృ॥ ౧౫
అస్తోక కారుణ్య దుస్తారసంసార। నిస్తారణాపాహి ॥మృ॥ ౧౬
...ర్పూర గౌరోగ్ర సర్పాఢ్యకందర్ప। దర్పాపహాపాహి ॥మృ॥ ౧౭
...ష్ఠి విద్యుద్ఘనాటోపాది। విద్యోతితాపాహి ॥మృ॥ ౧౮
...సార। సింధుప్రపాపాహి ॥మృ॥ ౧౯

ఘర్మాంశు సంకాశధర్మైక సంప్రాప్య। శర్మప్రదాపాహి ॥మృ॥ ౨౦
జ్ఞోత్పత్తిబీజా। ఖిలోత్పత్తి బీజామరా ధారమాంపాహి ॥మృ॥ ౨౧
చంద్రార్ధచూడామరుస్నేత్రకాంచీ। నగేంద్రాలయాపాహి ॥మృ ౨౨
ఛందశ్శిరోరత్న సందోహ సంవేద్య। మందస్మితా పాహి ॥మృ॥ ౨౩
జన్మక్షయాతీత చిన్మాత్రమూర్తే। భవోన్మూలనా పాహి ॥మృ॥ ౨౪
ఝణచ్చారు ఘంటామణి వ్రాతకాంచీ। గుణశ్రేణికా పాహి॥మృ॥ ౨౫
ఞణిత్యుష్ణ చింతాంగ రంగప్రమోదాట। నానంద హృత్పాహి ॥మృ॥ ౨౬
టంకాత్యుటం కామరుస్నేత్రభంగా। గనాసంగితాసంగ ॥మృ॥ ౨౭
ఠాఠీమహా ఖేళికేళీతిరస్కార।కారాళనాపాహి ॥మృ॥ ౨౮
డోలాయమానంత రంగీకృతానేకలాస్యేశమా పాహి ॥మృ॥ ౨౯
ఢక్కాధ్వనిధ్వాన దాహధ్వనిర్భ్రాంత। శత్రుత్వమాం పాహి॥ మృ॥ ౩౦
ణాకారనేత్రాంత సంతోషితాత్మ। శ్రితానంత మాపాహి ॥మృ॥ ౩౧
తాపత్రయాత్యుగ్రదావానలాసాక్షి। రూపవ్యయాపాహి ॥మృ॥ ౩౨
థానోమురారాతి బాణోల్లసత్పంచ। బాణాంతకా పాహి॥మృ॥ ౩౩
దీనావనాద్యం తహీనాగమాంతైక। మానోదితా పాహి ॥మృ ౩౪
ధాత్రీధరాధీశ పుత్రీపరిష్వంగ। చిత్రాకృతే పాహి ॥మృ॥ ౩౫
నందీశ వాహార విందాస నారాధ్య వందీకృతా పాహి మృత్యుంజయా ౩౬
పాపాంధ కారప్రదీ పాద్వయానంత। రూపప్రభో పాహి ॥మృ॥ ౩౭
ఫాలాంబకా నంతనీలోజ్వలన్నేత్ర। శూలాయుధాపాహి ॥మృ॥ ౩౮
బాలార్క బింబాంశుభాస్వజ్జటాజూటి। కాలంకృతా పాహి ॥మృ॥ ౩౯
భోగీశ్వరా కల్పయోగి ప్రియాభీష్ట। భోగప్రదాపాహి ॥మృ॥ ౪౦
మౌళిద్యునద్యూర్మి మాలాజటాజూట। కాళిప్రియాపాహి ॥మృ॥ ౪౧
యజ్ఞేశ్వరాఖండ తజ్ఞానిభేదక। యజ్ఞాంతకాపాహి ॥మృ॥ ౪౨
రాకేందు కోటి ప్రతీకాశలోకాది। సృడ్వందితా పాహి ॥మృ॥ ౪౩
లంకేశవంద్యాంఘ్రి పంకేరుహాశేష। శంకాపహా పాహి॥మృ॥ ౪౪
వారీశ తూణీర వందారు మందార। శౌరిప్రియాపాహి ॥మృ॥ ౪౫
శర్వాఖిలాధార సర్వేశ గీర్వాణ శర్వాపహాపాహి ॥మృ॥

షడ్వక్త్ర తాతత్రి షడ్గుణ్య లోకాదిస్య। ద్వందితా పాహి॥మృ॥ ౪౭

సోమావ తు సాంతరం గేస్వయంధామ। సామప్రియా పాహి॥మృ ౪౮

హేలాని గీర్వోగ్ర హాలాహలాసహ్య। కాలాంతకా పాహి ॥మృ॥ ౪౯

శాణీధ శాధీశ బాణాసనాపాస్త। శోణాకృతే పాహి ॥మృ॥ ౫౦

క్షిత్యంబు తేజో మరుత్ఖార్కసోమాత్మ। సత్యాకృతే పాహి ॥మృ॥ ౫౧

(ఈశార్చిత తాంక్షేమ హేశాఖిలావాస। కాశీశ తేపాహి మృత్యుంజయా)
మృత్యుంజయా పాహి మృత్యుంజయా పాహి। మృత్యుంజయా పాహి।
మృత్యుంజయా॥

ఇతి, శ్రీమత్పరమహంస పరివ్రాజ కాచార్య శ్రీమచ్ఛంకరా

చార్య విరచితవర్ణ మాలికాస్తుతి

సంపూర్ణా,





ఆ బాలకులే వైరి ?



సుధాకరుఁడు దనశుభ్ర కిరణముల, సుధాధవళిత ప్రాసాద సౌభాగ్యము ను ద్విగుణీకరించు చుండెను. కన్నతల్లివంటి పండు వెన్నెల పిండియారఁ బోసి, న ట్లు గాయుచుండెను. ప్రజలు స్వకార్యముల వదలి యేదియో యత్యద్భుతమగు వి షయమునుగూర్చి సంభాషించు కొనుచుండిరి.

ఏవీధియందుఁ జూచినను బ్రజాస మూహములే! ఏమూలఁ జూచినను "పకపక" నవ్వులే! ఏసందునఁ జూచినను "చెవుల గొరుకుటయే!

ఆవార్త విని ముక్కునఁ జేయి వేయని మూఢుఁడు లేఁడు. నాలుక గొరకని యనాధ లేఁడు. దంతములచేఁ బెదవి నొక్కుకొనని పెద్దమనిషి లేఁడు. చేతనిగా ఝుపరచి చిటికవేయని చిన్నవాఁడు లేఁడు.

ఆహా! ఆనాటి లలితపురి వైభవ మర్ధరాత్రి యయినను దగ్గలేదు. ఆసౌం దర్యము- ఆహావ భావములు, చూచియే తీరవలయును గాని, వర్ణించ నలవి గాదు.

టంగ్ టంగ్, మని పండ్రెండు గంటలు కొట్టఁబడెను. కొందఱు నా గరికులు నివ్వెఱ పాటుతో "ఏమీ! పండ్రెండు గంటలయినదా? యని జేబుయం దలి గడియారములఁ జూచికొని స్వగృహముల కేగ నారంభించిరి. మిగిలిన వా రు ఘంటానాద శ్రవణానంతరమే యిండ్లకేగి యుండిరి.

అరగంటలో నతివైభవమును నూగులాడు లలితపురి, నిశ్శబమై గంభీర మై నిర్జనమై ప్రకాశింపఁ దొడగెను.

రక్షకభటుల ప్రబోధ నాదములు దప్ప, మఱి యొక ధ్వని యెచ్చటను వినవచ్చుట లేదు. కాని, యొక యరుగుమీఁద నిర్వురు యువకులిట్లు సంభాషించు కొనుచుండిరి.

౧

ప్ర. చంద్రసేనా! ఆవారాంగన యొద్దనేమి మంత్రమున్నదో; ఏమి యంత్ర మున్నదో?

చ. ఏదియు లేదిచో? అర్ధరాజ్య మెట్లుల వచ్చును?

వి. అహా! దాని ప్రజ్ఞ యేమని చెప్పుదును? కొమ్ములు తిరిగిన పండితులు- కోట్లకొలది ధనముగల కోటీశ్వరులు- వేలకొలదినక్కజిత్తుల నేర్చి ప్రయోగించు చున్న బుద్ధికుశలులు- శౌర్యసాహస సౌదార్య విరాజితులగు రాజ పుంగవులు-వత్సరముల కొలది ప్రయత్నించిసాధింప నేరని కార్యములు- యుక్తిప్రయుక్తుల ప్రయోగించి సఫలత నొందలేని కార్యమును- ఒకరెండు వత్సరములలో, సాధింతునని ప్రతిజ్ఞజేసి సాధించి యర్ధరాజ్యమును రేపునరాజ సభలో, మనయెదుట, పొందనున్నది గదా?

చం. విక్రమసేనా! ఏమీ? రేపేనా?

వి. అవును. రేపే యా యోగీశ్వరుని దీసికొని వచ్చునట!

చం. విక్రమసేనా? రాజ్యమాసింపక, సౌఖ్యమును గోరక తుచ్ఛమగు నీసంసార లంపటుడుగాక, కేవలమా సర్వేశ్వరుని- అవాఙ్మనోతీతుని-ఆజగదీశ్వరుని నిరతరము హృదయ కమలమున ధ్యానించుచు ఘోరతప మాచరించు చున్న యాశరభాంక మహర్షి యీ వేశ్యారత్నము వలలోనెట్లు పడినాడు.

వి. (పక్కుననవ్వి) బావా! నీవెంత పిచ్చివాఁడవు. వారకాంతా కటాక్ష జాలంబులఁ బడని పురుషపతంగ మెచ్చటనైనఁ గలదా?

చం. లేదు.అయినను శరభాంకుఁ డందఱి వంటివాఁడు కాఁడు గదా? రాజయోగియనియు, రామామణీ విముఖుఁడనియు వినియుండ లేదా?

వి. అవును. ఇప్పుడును రామామణీ వి ముఖుఁడే.

చం. బావా? నాకేమియుఁ దెలియుట లేదు. ఆ వేశ్య, శరభాంకుని నెట్లు తన వశము చేసికొననదో సవిస్తరముగ దానినంతయు వచింపుము.

వి. చంద్రసేనా! వచించెద. వినుము. మనరాజగు కళావంతుని నాస్థానమున నొకనాఁడొక మహాసభ జరిగినది. అందునేక ప్రస్తావములు వచ్చినవి. వానిలోనిది యొకటి. ప్రపంచము నందుఁగల యోగీశ్వరులలో నింద్రియ నిగ్రహముగలిగి కామాది శత్రువుల క్రుంగిటివేసుకొని త్రొక్కివేసిన మహనీయుఁ డెవఁడు? ఈ ప్రశ్నమునకుఁ బలువురు పలువురిని నిర్ణయించిరి. కొందఱీతని వచించిరి.

అంత రాజచంద్రుఁడాతని తన మందిరమునకుఁ బిలిపింప వలయునని యె[illegible]ప్రయత్నము గావించెను. అన్నియు బూఁడిదలో నాజ్యము వోసి న

ట్లయ్యెం. తుదకుఁ బ్రకటనము వ్రాసి యా యోగిని దెచ్చువారికి నర్ధరాజ్య మొసంగెదనని చాటించెను.

అదివిని పలువురు ప్రయత్నించి విఫలులైరి. చిట్టచివరకీ చంద్రరేఖ మన రాజసభయందు రెండువత్సరములలో నాతని తనవలలో వేసికొని తెచ్చెదనని ప్రతిజ్ఞచేసి యరణ్యమున కేగి ఘోరతపం బాచరించు నాశరభాంకుని తపోభంగము నొనర్చి యాతని గుసుమశర కేళివిలాస సాగరనిమగ్నుని గావించి రేపు రాజ సభకుఁ దీసికొని వచ్చెదనని రాజుతో నీరోజున వచ్చి చెప్పిపోయినది.

చం. భావా? అంతటి మహాత్ముని తపోనిష్ఠుని మీ వారాంగన యెట్లు చేయ గలిగినది!

వి. నాతో రహస్యముగాఁ జెప్పినది. ఎవరికిఁ జెప్పకుము. ఆచంద్రరేఖ ఋషితపస్సు చేయు ప్రదేశమున కేగి, లతానికుంజంబుల డాగియుండి యాతఁడు స్నానమునకు వెళ్లినపుడు పర్ణశాలా ద్వారమునొద్ద యొకమిఠాయి యుండను బెట్టిచుర లవెల్లియందు డాగియుండెనట!

ఆముని స్నానముచేసి వచ్చి ద్వారము చెంత ధవళకాంతి పుంజంబునఁ బ్రకాశించు దానిని నోటవేసికొని చప్పరించెను. అదితియ్యగా నుండుటచే దానిని భుజింపుచుఁ బ్రతిదినము నాతఁడు తపం బాచరించుచుండెను.

ఆవేశ్యయుఁ దనవలలోఁ బడినాఁడని మహాసంతోషముఁ జెంది ప్రతిదినము వింతవింత రుచులుగల పదార్థములను, ఫలములను బెట్టెఁ బ్రాయముకుఁ దగు నాతనికిఁ గామము వృద్ధిపరచెను.

ఒకనాఁడాతఁడు స్నాన మొనరించి వచ్చుచుండఁగా నా కాంత సర్వాభరణ భూషితయై యలంకరించుకొని మల్లెపూవుల గోయుచుఁ "జళుక్కు తళుక్కు" నిలతా నికుంబ మధ్యమునుండి వెలయుచుండెను.

శరభాంకుఁడను, విస్మితుఁడై యచ్చటికి వెళ్లి యా స్త్రీరత్నమును గాంచెను. ఆమాయాలాడియు దనక్రేగంటి చూపులచే, ఒయ్యారపు నడకలచే మదనానలమును రగుల్కొలుపు పంచదారవంటి తియ్యని మాటలచే, కులుకు తళుకులు పచరించు శృంగారపు చేష్టలచే, ఆతనిమదన బాణపరంపరలకు [illegible] బరచి కామోద్రేకమునఁ బైకొని గాఢముగ కౌగలించికొని [illegible]

అది మొదలా వేశ్యామధురాధరామృతపా[illegible]

మున కనుష్ఠానవిధుల [illegible] స్వాశ్ర

త్రుఁడై యుండెను. ఇంత గొడవయేల? నేటికిర్వురు పుత్రులును నాతెనికిఁ గలి గినారు?

చ. బావా! ఏమీ? ఇనుపగోచి బిగించికొని, ఆకులలమునిని,యహారహము, త పం బాచరించు, నాపరను యోగికి నిర్వురు కొడుకులా? ఆహా! కాలమైపరీ త్యము.

వి. చంద్రసేనా? రేపు, తనయిద్దరి కొడుకులను రెండు చంకలకు నెత్తికొనఁజేసి యాశరభాంకుని సభకుఁ దీసికొని వచ్చెదనని నాతోఁ జంద్రరేఖ చె ప్పినది.

ఇట్లిరువురు సంభాషించు కొనుచుండగనే సత్యమని సాక్ష్య మిచ్చుచు న్నటుల నింటిలోని గడియారము టంగ్ టంగ్ మని రెండు మారులు గొట్టెను. చం ద్రసేనుఁడాధ్వని నాలకించి "అబ్బా! అప్పుడే రెండు గంటలైనది. యనెను. "ప్రొద్దు పొడవక ముందే రాజునొద్దకు పోవలెను గదా! నిద్రించుము పొమ్మ"ని విక్రమ సేనుఁడు చంద్రసేనునికి నింటివరకు లాంతరు జూపితాను స్వగృహమునకే తెంచి పరుండెను.

3

ప్రభా కరుని యరుణ కాంతులు వృక్షాగ్రముల బంగరుపూత పూ సినటులఁ బ్రకాశించు చుండెను. విహంగ సంతతులు కులాయముల వీడి యాహా రసంపాదన మున్నకై యటునిటు చనుచుండెను. ఒకయువతీ రత్నము బలాజన స హజమగు మందగమనమును వీడిత్వరితముగాఁ బూలు గోసి దొప్పలోనుంచికొ ని యొక యోగీశ్వరుని దగ్గరనుంచెను.

భస్మ ప్లావిత విగ్రహుఁడు రుద్రాక్ష మాలికా లంకృతుఁడు నగు నా యోగి, యపర శంకరునివలెఁ బ్రకాశించు చుండెను. ఆతఁడు వైదిక మంత్రముల చే లింగపూజ నాచరించుచుండెను. ఇంతలో నారమణీమణి వచ్చి "నాథా! త్వ రితముగాఁ గానిమ్ము. ప్రొద్దెక్కుచున్నది. మాయింటికి బోదము. పిల్లకాయలతో నెండలో బోవుట కష్టము"నియెను.

ఆ యోగియు, దనశివ పూజను ముగించి పావుకోళ్లను దొడిగికొని ప్ర యాణమాయెను. ఆకాంతా రత్న మాతని గాంచి "మనోహరా! యిరువురి పిల్ల ...నెత్తి కొని నడిచి రాగలనా? తమరొక పిల్లవానిని జంక నిడు కొనుఁడని ...ని హస్తమున నల్లి తీసికొనెను. వారిరువుర చిరకాలంబుననే

కళావతుని సభ సకల కళా కలిత విద్వన్మణి భూషితమై యలరారు చుండెను. ప్రజలందఱు వీరిరాక కొఱకై ప్రతీక్షించుచుండిరి. అందులో గొంద ఱు "అదిగో చంద్రిరేఖ శరభాంకుని దీసికొని యే వచ్చుచున్నది. ఈనాటితో మన రాజచంద్రుఁ డర్ధ రాజ్యమునకుఁ దిలాంజలి నొసఁగ వలసినదే? ఏమీ దీని చాతుర్య" మను కొనుచుండిరి.

చం. ప్రాణేశ్వరా! ఈరాజపుంగవుఁడు మహాత్ములగు తమను జూడవలయు నని రమ్మని కూడ కబురు పంపి యుండెను. ఈపూట యాతని యాతిథ్యమును గ్రహించి రేపుమన యింటికి వెళ్లుద" మనెను.

శరభాంకుఁడు తలయూఁచెను. చంద్రరేఖయు, సరీగా రాజసభ ముందుకుఁబో యినప్పుడు "హృదయేశ్వరా! యీచంకనొప్పిపుట్టుచున్నది. ఇపుడేతీసికొందును. తమరొకసారి యీచంటివాని తీసికొనుఁడని రెండవచంకకు బిల్లవానినిచ్చెను;

ఇంతలో రాజు నెదురేతెంచి యాతని పూజించి లోనికిఁ దీసికొని పోయి కూర్చుండఁబెట్టి తానునుగూర్చుండి-గోకాభిరామాయణము ముచ్చటింపసాగెను.

చంద్రరేఖ రాజునకుఁ గనుసంజ్ఞ చేసి యర్ధరాజ్య మీయ మనెను. రా జసభ యానాఁడు జనసమూహముచేఁ గ్రిక్కిఱిసి యుండెను. కొందఱు భోగవతి దాని చాతుర్యమునకు మెచ్చుకొనుచుండిరి. కొందఱీ రాజునకీ దుర్బుద్ధి యేమని యనుచుండిరి. మఱికొందఱాపరమయోగి యైన రాగియుఁ బ్రపంచవాస నావిదూరుఁడునగు నీతఁడీ వేశ్యామణితో నెట్లు గ్రీడించెను దానికి దృష్టాంతముగా నీతనికి నిర్వురు పిల్లలా? ఐహిక భోగములకు లొంగి యాముష్మికము సుఖమును విడిచిన యీ యోగి యోగియా? భోగిగాని" అని వచించు కొనుచుండిరి.

ఇంతలో రాజతిలక మాతనికి నమస్కరించి- మహాత్మా! లౌకిక భోగంబు లఁ దృణప్రాయముగాఁ బరిత్యజించినతాము- నిరంతర పరమేశ్వర ధ్యానైక ప్ర వణులగు తాము- నగరసౌభాగ్య లేశమునైనను నెఱుగనితాము- ఒక్కపసుపు కత్తెకు- ఒక్కనారీ రత్నమునకు- ఒక్కవారకాంతకు— నెట్లులోఁబడి యుంటిరి? ఆహా! అందును నిర్వురపుత్రులగని చంకనెత్తికొని సభకు వచ్చుటయా? యని యేమేమియో చెప్పఁబోవు చుండెను.

అంత శరభాంకుఁడు- "రాజా! చాలు, చాలు, చాల సంతసింపి... ట్లుండిన మాకేమి? వినుము.

ఉ. గారుడమంత్రి సిద్ధుఁడుర, గంబుల చేగరఖిల్చు...

ఘోరవిషంబు లంటవట, కుంభినిలో గురు మంత్రసిద్ధులై
సారవినోదులై విషయసంగతి జెందిన చెందుగాకత
ద్దూరి విమోహపాశముల బొందడయా శరభాంక లింగమా?

యని పద్యముజెప్పి తనచంకయందలి పిల్లల నిర్వురను నాకాశమున కెగరవేసెనట. ఆబాలకు లిర్వురు నంతరిక్షమున మాయమై పోయిరి. జనులందరు "రాబాలకు లేమైరి" యని యబ్బురపాటుతోం జూడనారంభించిరి.

రాజు విస్మయము చెంది యామహాత్ముని పాదములం బడి యపరాధము క్షమింపు మనెను. అతండు రాజును లేవదీసి యాశీర్వదించెను. ఆవారకాంతయు నాశ్చర్యమొంది స్వామీ! యీసేవకురాలిని తమ పరిచర్యయందు నియోగింపు డని వేడికొని తదనుమతిని బడసెను. యోగిపూర్వము వలె శివారాధనముం జేయుచుం గాలము వెల్లించి యంతమున శివసాయుజ్యము బొందెను.

ఆహా! చిత్తశుద్ధిగలిగి, సంసారసుఖము ననుభవించుచుం గుమ్మరి పురుషువలె నాచరించిన రాజయోగి, తపోమహిమచే మునీంద్రులనయితము దారసుచుశక్తిగలమహామునీంద్రుడు, రాజసభయందే తనసంతానమునదృశ్యముగాం జేసినయీశరభాంక మహర్షి సామాన్యుడా?. తచ్చరిత్ర శ్రవణమున నోపాఠకా! నీమనస్సు పవిత్రమైనది. నీవాక్కు పునీతమైనది. నీజన్మ ధన్యమైనది.

ఈమహాత్ముడు శరభాంకలింగ శతక" మనియొక శతకమును వ్రాసియుండెను. అందలి ప్రతిపద్యము రసవంతమై లోకోక్తి విలాసమునకుం బావనమైయలరారుచున్నది. అందునొక పద్యమును వచించి విరమించెద.

లోకమున బరమేశ్వరుడు పార్వతికి రామతారకము నుపదేశించినట్లు ప్రతీతి గలదు. దానికి శరభాంకుడు, విష్ణుమూర్తి యంబిక రూపమున నీశ్వరునితో రమింపుచుండగా "ఓయచ్యుత" యట్లు కూడదని వేయినామము లుగ్గడించెనట, అందువలన రామసహస్ర నామమును బార్వతి స్మరించినది, లేనిచో జగజ్జనని యగు నాయంబికకు విష్ణు నామము లుగ్గడింప నవసరమేమి! పిచ్చివాండ్లుచు, అవి వేరులు సకలులయూడు కొందురని యీక్రింది విధముగా నొక పద్యమును జెప్పెనట!

ఉ. అంబిక రూపుబూనిహరి, త్ర్యంబకుం జేరి రమింపుచుండంగా
...క వేయినామములు, యచ్యుత! వద్దు పల్కగాకలో
... కారణము? గ్రమ్మ యచ్యుత నామము లుగ్గడింపగా
...యేమి శ్రీశరభాంక లింగమా. (సం॥ పా॥)

శ్రీ శివాయ గురవే నమః.

శైవప్రచారిణి.

మాస పత్రిక.

సంపుటము. ౨ | క్రోధన నామసం॥ భాద్రపద శుద్ధ పూర్ణిమ. 2—9—27 | సంచిక. ౧౨

(గతసంచికానుబంధము)

రంగవల్లీ విధానము.

గౌరీలతా లింగమండలం

శ్లో॥ క్షేత్రే దిక్పృష్ఠపదేకృతే చతుష్పదైర్మధ్యపదకుర్యాత్క్రమాత్
ద్వారోత్తీర్ణపదైర్వ్యచావరపదైర్లింగాని తత్పార్శ్వయోః
పీఠః పీఠగతాస్త్రిమార్గపదాకోణేషు శైలైర్లతాః
పశ్చాత్ప్రాంతమిదం భపట్టపరకం గౌరీలతాలింగకం.

సీసమాలిక.

పూర్వోక్తరీతి రాగ్రహ్నౌ, భూమి నిద్యావించి, కోష్ఠములు గ్రుగ్గిన, గూర్పనప్పుడు
ఆమ్నాయ వేద భీ, చరుసంఖ్య పదములు, నీటు సమసూత్రములు, నిలిపియుందు
ముప్పదారింటు మధ్యమందుకిం జల్కాన్వసత్రాస్వితము గాను, పద్మమొక్క
కద్యాసశిలను మధ్య పదములు, రసవేద, కరవేదపద్వేప, కలితలింగ
పట్టికాబ్జములు కలత, పద్మపట్టికలింగ, సప్తపదోన్నతి, సరసినొక్క
లింగంబు కరవేద, సంగతి పసుకస, శిశుపదంబుల నిండోసరసముగను,
శ్వేతాఖ్య కాంతిపీఠ, పద్మంబులు, పశ్చిమోత్తరయోపత్య పూర్వదిశల
నాలుగులింగములు, సదయపార్శ్వంబులు, వనపుష్పనలగాను. ...

గీ. నవచతుస్సంఖ్య మూలల, నరసిత్సైల, పదములందున వల్లులు, వసపుల్తోను
గొంపాన్విధంగ దీనిదా, గౌరిలతల, లింగమండల మనవొప్పు, లీలజగతి.

ఉమాకాంతా లతాలింగమండలం.

శ్లో. క్షేత్రే (శే) ఖాస్ని పదీకృతే జలరుహాం మధ్యేత్ర సాకాగ్నిభిః।
పర్యాప్వార అథకృరితాన భస్త్రైలింగా నితత్పాగ్నసోాః।
మధ్యే వాచవరావచైక్చ శశినాదిధీ పాత్రిద్రాగతాః
కోణేవ్యద్రి పద్రైగ్లతా ఇదము మాకాంతాఖ్య మన్యద్భవేత్॥

సీ. పూర్వోత్తరాగాన్రిద్రి, పురరేఖలు ర్వప్రైన త్రింశ పదములా సంఖ్యయగు।
మన్వితి క్షేత్రాబ్జ, సంఖ్య లత్పదములు పదచతుష్కరమధ్య పద్మ కెంప్ప
పద్మాళిలను మధ్య, పదములు మద్వేద శరవేదమద్వేద ఘుటిత లింగ।
మద్భాగముల క్షేత్ర, సాగరచ్ఛదముల, లింగమా శాగుణ సంగతేంచు
మస్వాభవు, శశిశోష్ఠ సరణి ద్వాదశలింగ పదములు వేదాత్ర బాణసంఖ్య
క్వేతావుణాకిత, పీతవర్ణంబులు, పశ్చిమోత్తరయామ్య ప్రాచ్యదిశల

గీ. గూర్చి పార్శ్వంబు వీధులు గూర్చి పసపు, నవచతుస్సంఖ్య మూలలు నరపివసుపు
లతలు వ్రాయంగ నివియుమా కాంతల లతలింగ మండల మన నొప్పులీల జగతి.

లింగమండలం

శ్లో. క్షేత్రే భూపపదీకృతే జలనిధిర్వేదాశ్చ మధ్యేపదే।
పోష్ఠ్వాష్టాపతి సూర్యమాపతి రసకృత్యబ్ధి వేదాస్త్రకాః।
కంఠేవద్దశభాను షోడశ చతుష్క ద్వంద్వ కోష్ఠాన్యతః।
సంకష్ఠో భయ పార్శ్వ సంస్థిత పదాన్యాలోప నాల్లింగకం.

సీ. పూర్వోత్తరాంతమై, భూపకోష్టంబుల, మధ్యాబ్ధి సాగర, మనుజ విధుల
భాను విష్ణు గసాబ్ధి, శాఖోధి నీరధి వార్ధికోణంబుల వరుస వెలిసి
కంఠపద్దశభాను, షణ్ణకరే శార్ణవ సాగర చ్ఛదములు సమతనిలిపి।
యుభయ పార్శ్వంబుల సున్నకోష్ఠంబులు నాటుముప్పది యాఱు గొటుబచ్చి
శిష్టపాదాలు కంఠముల పిష్టతువను, వ్రాసిమాకి సెనిమిట జేసినేని
పంచసూత్ర విఘటితమై పరిధవిల్ల పూర్ణలింగంబు నాగమ నిర్ణయంబు.

గౌరీలతాలింగమండలం

శ్లో. సూర్యైస్సప్త దశార్కకై రుభయతో గౌరీలతే చాహ్వాయుః।
మధ్యేవేద పద్ర్యాదికాః షుపదై ర్యాభతాంబులా విన్యసేత్।
లింగంపట్టు సరోజకం జకమలం పట్ట క్ర మూర్ధ్నిద్రై
ర్వాష్టాభూారి విసైక్చ కోణకలితై ర్యాభైః పదై స్సూక్ష్మతాః॥
పాగురవ్యగ్రమై పదిరేసు రేఖలు, బుతు వాణ శరపద, మితయుదెలసి
...రాత్యా జలములాప్పు పదిచ్చి, తద్విదిస్కగ(తుకు)తుల, తల్లప్ప కార

ముంగవాకిని పూర్వాది, నగపదోన్నతముల, పీతాసితారుణ, శ్వేతములను
మధ్యేద కరవేద, మధ్యేద పదముల, లింగమొక్కొక్కదిక్కు, రంగులరసి
వహ్ని నైరుతి యీశాన, వాయుదిశల, పంచబాణపదంబుల, పసుపులతలు
గౌరివాకిటను నిడియుఁడా, గౌరిలతల, మండలంబని శైవాగ, మతులుబలుకు.

గౌరీతిలకం

శ్లో. రేఖాఃప్రిత్య గథోర్ధ్వగాశ్చ విలిఖేత్ దత్త్వా చతుష్కోణగా।
నేకీకృత్య విదిక్షు మధ్యశరకం చైకం విదధ్యాత్సుధీః
ప్రాగాదిస్థిత మధ్యలింగ సదృశం కుర్యాచ్చతుష్కం త్రివం
స్యాద్గౌరీ తిలకం సుపద్మరచ నామస్యేషు కుర్యాత్పృథం॥

సీ. ప్రాగుదగ్రములైన ఘానల రేఖలుతిర్యక్, గూర్ధ్వంబుగా దీర్చి తధ్య
నిధిసంఖ్య పదముల, నికదావ్ట దళమొప్ప, తద్విదిక్షులయందు, తపనవేద
పదము లొక్కొటిచేసి, ప్రత్యగుదఙ్ముఖ, ప్రాచీయమాశల భానుకోష్ఠ
వేదోన్నతంబులై, విమలార్థ లింగముల్, వసుపదంబులనిండ, వాసగలింగ
పట్టికాకంత పీఠంబు, పటిలపరచి, పీతనీలా రుణాశ్వేత, రీతులరసి
పూర్వ యామ్యసోమ వరుణుల, వాసఁదీర్ప, జేవిసినుకీరి శ్రీగౌరి, తిలకమనగ.

భద్రమండలం.

శ్లో. క్షేత్రేసప్త పదీకృతే వపపణే మధ్యేలిఖేత్ కర్ణికాం।
కింజల్కాన్వితే మష్టపత్ర సహితం పద్మంత దభ్యగ్రగే।
వేదాశాస్థిత కోష్ఠకాని మతిమాన్సంత్యజ్య శిష్టేషు।
సత్కోష్ఠే స్వల్పకో రుహాణి విలిఖేత్ స్యాద్భద్రగం మండలం॥

ఉ. అంచితభద్ర మండలము, యాదటసప్త, పదీకృతంబునై
మించితదీయ మధ్యమున, మెచ్చగబ్రహ్మ పదంబుదాని తె
క్కించి సరోజ మష్టదళ, కేసరయుక్తము, పంచరంగులం
దంచితమొప్పఁ జేసిదిశతేంద్రదికాది, చతుష్పదంబులం
దుంచివికష్టకోష్టములు నొప్పగసూన్యము స్వల్పకంజముల్.

మహాశయా!

ఈ రంగవల్లీ విధాన లక్షణ శ్లోకములును- వానికి పద్యములును- మాకులభించిన తాళపత్ర గ్రంథములలో నొకదాని యందుఁ గలవు.

ఆశ్లోకము లేయాగమము నందు గలవో? వానికిఁ బద్యముల రచించిన కవీంద్రుఁ డెవరో తెలియదు. తెలిసిన మహనీయులు- మాకా విషయమును వ్రాసి పంపించినచో, రాఁబోవు సంచిక యందు ప్రకటించెదము.

సంపాదకుడు.



శైవ మంగళాష్టకం

కల్యాణైకని దాన భూతిరమితా యుత్కీలాగ్ని రుద్రాదిభిః । ప్రఖ్యాతో పనిష త్సంధ్య వసితం విధ్వస్త పాపవ్రజః ॥ భస్మేః స్మృతి మాత్రతో భువిసృణా మా నీంద్ర భోగప్రదః । రుద్రాణీ రమణ ప్రియం తదమితం కుర్యాత్స దామంగళం ॥ ౧ ॥

లోకశ్రీ శిశిర తుషారాధర సుధా కాంతాక్షి పంకేరుహా । స్యంది క్షీరకణో దితం హియదితి ఖ్యాతంపురాణేశ్వతౌ । శ్రేయస్సాధనతాం దధానమసిళం శైవప్రమోదావహం । రుద్రాక్షం శ్రితరక్షకం తదమితం కుర్యాత్స దామంగళం ॥ ౨ ॥

స్వాంత ర్గర్భిత సర్వమంత్రకల నాం బధ్య నానాఫలం । స్వారం స్వారమి హస్మ రారి సదనం పంచాక్షరం పావనం । యచ్చైవాః ప్రతరంతి దుస్తర మహా సంసా రవారాం నిధిం । భూయస్తద్వర మంత్రరత్న మమితం కుర్యాత్స దామంగళం ॥ ౩ ॥

అజ్ఞానాతి శమూర్ధి కాం ధతమసాత్యాం ధస్యపుంసస్సదా । సుజ్ఞానాంజన సాధ నేన మహతా చక్షుస్సము న్మీలితం ॥ యేనస్వాచ్ఛమతుచ్ఛ భూతికరుణా కల్లో లి సిద్వల్లభ । శ్రీమాన్సద్గురు రత్రసైష భగవాన్కుర్యాత్స దామంగళం ॥ ౪ ॥

సంబంధాతిశయం సదావిరచయత్త్యాగాంగయోగాంగస । ద్భోగాంగ ప్రతిభే ద భిన్నతనుమన్ఫ్రుత్యంతి సంఘస్తుతం ॥ లింగాంగద్వయ సామరస్య విలసచ్ఛేతస్స్వ రూపప్రదం । లింగంశ్రీ కరముత్తమం తదమితం కుర్యాత్స దామంగళం ॥ ౫ ॥

జానాతీహాము హుః శ్రితా పతిశయం విశ్వప్రకాశ ప్రభుం । వేదాంతైః ప్రతిపాదితం పరశివం స్వీయ స్వరూపేణయః ॥ నానాఘోరతరాఘపూగతి మిర ప్రధ్వాన నద్యోమణిః । సోయం శ్రీశివజంగమస్స మధికం కుర్యాత్స దామంగళం ॥ ౬ ॥

పీత్వాయత్పర మంపవిత్ర మమలం కైలాస శైలోల్లస । చ్ఛృంగోద్యదగ్ర వరప్ర దేశ పదవీసోపాన భూతం సదా । భక్త్యాభూమితలేసమీ హితతతిం సంప్రాప్నువంత్యాదరా । త్తత్పాదోదక మిష్టదం సమధికం కుర్యాత్స దామంగళం ॥ ౭ ॥

జుష్ట్వాయం శ్రుతిశం సితంపురహర ప్రేమప్రక ర్షాస్పదం । శస్తం ధ్వస్తస మస్త దుష్కృత గణం స్వశ్రేయ సశ్రీపదం । సాంద్రానంద భరాభవాతి పురుషా స్సర్వేపి చోర్వీతలే । హృద్యస్సత్రివిధప్రసాదనిచయః కుర్యాత్స దామంగళం ॥ ౮ ॥

స్వష్టాష్టావరణ ప్రచారచతురశ్శ్రీవీరశైవాగ్రణీః । పంచాచార విచారచా రుచతురస్స్వాచ్ఛాంత రంగస్సదా । సంఖ్యాసజ్జనగీయమాన విలసన్మాహాత్మ్యసం భావితో । భక్తానుగ్రహ కృత్పురాతనగణః కుర్యాత్స దామంగళం ॥ ౯ ॥

లోకే శాంభవ మంగళాష్టక మిదం సర్వేష్టబుద్ధిప్రదం । భక్త్యాయః పఠతి ప్ర ...దయశ్శ్రావ్యం సుధీభిర్మహః । శ్రీనిర్వాణ మఠాష్టమే విరచితం సో ... । పుంసస్తస్య సదాశివస్సమధికం కుర్యాత్స దామంగళం ॥ ౧౦ ॥

బి. బసవారాధ్యులు బెంగుళూరు.

శ్రీ మేధా దక్షిణా మూర్తయే నమః

సింహావలోకనము.

కాలము మారినది, కవిత్వము మారినది. కవులు మారినారు. గ్రంథములు మారినవి. అసలు మతములకు గంటుచున్నవి. క్రొత్త మతములు క్రొంజిగితోఁ బ్రకాశించు చున్నవి.

అనుశ్రుతాచారము లనుసరించుట కసహ్యకరములు గానున్నవి. కులాచారములు గూటికిఁ గొరవచ్చుటలేదు. సాంఘిక నిబంధనలు సన్నగిల్లినవి. మూలగ్రంథములా మూలాగ్రము గాలభించుటలేదు. లభించినవి కల్పితములను కుమతులు, గుంపులు గుంపులుగా బయలు వెడలినారు.

వేదముల యందలి విశ్వాసము, ఆగమముల యందలి ప్రామాణ్యము, పురాణముల యందలి పురాతనత్వము, సంఘము నందలియైకమత్యము, స్వాచారము నందలి రుచి, యపరూపములైనవి.

మతమునకు ధనవంతులు తమ ధనమును ధారవోయ నుంకించుటలేదు. విద్యావంతులు తమ విద్యాశక్తిని వినియోగ పరచుట కూహించుట లేదు. పెద్దలు దురహంకారమునకు దోసిలొగ్గక, పేరుప్రతిష్ఠల కాశింపక స్వార్థత్యాగముఁ జేయుటలేదు.

అట్లు సాత్త్విక వృత్తిచే, స్వార్థత్యాగము చేసిన మహాత్మునికి పేరుప్రతిష్ఠ లేల గల్గవు. ఆమహనీయుని నామాక్షరముల భావి చరిత్ర కారుఁడు సువర్ణాక్షరముల నేల లిఖింపఁడు

శైవమత మనాదియము. అఖిలజన సమ్మతము. అధ్యాత్మ తత్త్వజ్ఞానుల కాలంబము. శివజీవైక్య సంధాన మునకు, ముంగిటికల్పకము అన్నిమతములలో నుత్తమము. శైవమతము నందనేక భేదములు గలవు. వాటియన్నిటిలో శివాద్వైత మతమత్యుత్తమము.

సగుణోపాసనము- నిర్గుణోపాసనమునకు సోపానము. ప్రపంచమంతయు- శివస్వరూపము. ప్రజలు దానినే ధ్యానించు చున్నారు. పృథివ్యాపస్తేజో వాయు- కాశములు- సూర్యచంద్రులు. యాశ్వర తనువులు. అగ్ని-యాశ...

భూమి యాధారము లేక యేపనియుఁ జేయఁజాల...

జాలము వాయువులేనిది వసింపలేము ...

నిగడే? ఆకాశములేనిది నడుగిడలేము- శరీరము పాంచభౌతికము. పంచభూతాత్మకుఁడు పరమేశ్వరుఁడు.

సూర్యచంద్రులు లేనిచో- నేప్రాణి జీవించగలదు? ఏవ్యక్తి చలింపఁగలదు. ప్రతిదినము- ప్రతిమనిషి వారును- అగ్ని యుపాసనఁ జేయుచునే యున్నారు. కావునఁ బ్రపంచ మంతయు నావిశ్వేశ్వర స్వరూపమందు నున్నటులో, నా యీశ్వర స్వరూపము వలననే జీవించుచున్నదని యనుటలో సంశయము గలదా?

మతములలో- శైవమతమే ప్రధానము. తక్కినవి- యంగములు. అనఁగా సర్వ ధర్మములు. [illegible]- విష్ణువు- యీశ్వర భక్తుఁడు- శక్తి- యీశ్వరుని భార్య- గణపతి- భైరవుడు యీశ్వరకుమారులు- సూర్యుం డీశ్వరుని శరీరములలో నొకశరీరము.

అట్టి యత్యుత్తమమగు శైవమతము కట్టా! నేఁడొక్క- గ్రంథ దారిద్ర్యమునకు నోచుకొన వలసిన గతి బట్టి నందుల కెంతయుఁ జింతిల్లవలసి వచ్చినది- అందును శివాద్వైతమత తావలంబకు లగునీ యారాధ్య సంఘ మెంతయు శోచనీ యావస్థ నొంది యున్నది.

దానిని తిలకించిన మేమా గ్రంథ దౌర్లభ్యము శక్తికొలఁది బాపఁదలఁచియే- "శైవ ప్రచారిణి" యను మాస పత్రికను- "శైవప్రచారిణీ గ్రంథమాల" యను నొక గ్రంథ మండలిని- "శైవప్రచారిణీ గ్రంథ భాండార" మనునొక యముద్రిత గ్రంథ భాండారమును- నెలకొల్పి- ౨ వత్సరములనుండి సకాలమునకే పత్రికను బయలుదేర దీయుచు పాటుపడు చున్న విషయము మా పత్రికా పాఠకులకుఁ గరతలామలకమే.

మేమీ కార్యమునకుఁ గడంగుట- కార్య నిర్వాహణ దక్షులమని కాదు. విద్యావంతులమని కాదు- ధనవంతుల మని కాదు. కాని, జననీమ తల్లియగు శైవమత జనయిత్రి యందు మాకుఁగల యభినివేశ లేశమే కారణము.

ఈ సంచికతో మా పత్రికా బాలికా రత్నమునకు రెండు వత్సరములు నిండి మూఁడవ వత్సరము ప్రవేశించు చున్నది. ఈబాలికా పోషణ మెంతయు- [illegible] పోషకుల- ప్రధాన పోషకుల- పోషకుల- అభిమానుల- చందాదా[illegible] యాధారముపై నిలచి యున్నది. గాన- మా బాలిక- యీ [illegible]ని మాటలచే నతిప్రేమతోఁ బోషింపఁ బ్రా

క్షించుచు వత్సర ద్వయము నుండి తానుపాడిన పద్యములను, అను కొనిన యాటలను, నొక మారు వినుపించు చున్నది. ఊరీయూరని యూర -గాయువలె మీకురుచిగ చెనా? ఊ కొట్టుడు. లేనిచో తలబట్టుకొనుడు.

"ముక్తిక్షేత్రమగు కాశీక్షేత్రి మహిమను శరీరముగ కుర్పొడువనటుల బోధించు, "కాశీసార" మను యన్వర్థ నామముగల చిన్ని పొత్తము ప్రకటించి మీకు, తారక మంత్ర ముపదేశించితిని.

"భద్రాయురు పాఖ్యానము"ను నొక నాటకమును ప్రకటించి పండితమండలికి ప్రోత్సాహ మొసగితిని.

"శివాగమ ప్రామాణ్యమును, వేదపురాణ ప్రాశస్త్యమును, మున్నగు విషయముల నుపదేశించు విద్యాస్థాన వినిర్ణయ మ"ను నొక మత గ్రంథము బ్రచురించి మతస్థుల సంశయము బోఁద్రోలితి.

శైవ సభా వృత్తాంతము, శైవమతము, జాతిదోషము, హెచ్చరిక, శివపూజా ఫలము మున్నగు వ్యాస రాజములఁ బ్రచురించి శైవుల కానంతము కల్గించితిని.

నందీశ్వర, చండీశ్వర, భృంగీశ్వర, ఆత్మదేవ,ఉపమన్యు శరభాంకాది మహాత్ముల చరిత్రల బ్రకటించితిని.

"పురాణ మీమాంస" యను నొక చర్చా విమర్శనము వినిపించితిని. నామ స్మరణముననే సర్వపాపముల నాహరింపఁ జేయు మహా దేవస్తోత్రమును, మృత్యుంజయ స్తోత్రము, పంచరత్న ములను బ్రచురించితి.

పత్రికా ప్రశంస, సర్వేశ్వర ప్రశంస, మాతృ పూజ మొదలగు విషయములఁ గూర్చి యమూల్యములగు కొన్ని పద్యములచే సహృదయ హృదయంబుల కానందము గూర్చితి.

సిద్ధవీరనా రాధ్యులు, వీరభద్రా రాధ్యులు మున్నగు, సత్పురుషుల సచ్చరిత్రల బ్రకటింపు చుటచే బునీతనై మిమ్ములఁ బునీతులఁ జేసితి. శైవసిద్ధాంత దర్పణి, స్కాంద మహా పురాణము, ఉపదేశ కాండము, సరస హృదయానురంజనము అనునాలుగు గ్రంథరత్నముల బ్రకటించు చుంటిని. నాయనలారా! నేనుచేసినపనియిది. ఇంకనునావగింజ లోనంతమాత్రముగా లేదు. ఇక మీరెట్టుల రక్షించెదరో? మీదే భారము." యను మాపత్రికా బాలిక పలుకులు మీ మనోదర్పణముల బ్రతిఫలించు చున్నవా? మీచెవుల కింపుగ వినవచ్చు మీ నేత్రములకు గోచరమగు చున్నవా?

పాఠకమహాశయులారా!

మీరింతటి సౌహార్దాపేక్షతో సింహావలోకనముఁ జేసినందులకు మీకు మా బాలికా పత్రిక యెంతయుఁ గృతజ్ఞురాలు.

ఇంకను ప్రకటించ వలసిన గ్రంథ రాజము లనేకములు గలవు. ప్రతివత్సరమునకు సమాప్తములగు గ్రంథములనే ప్రకటింప నెంచితిమి కాని, మేము ప్రారంభించిన గ్రంథములు "కొండవీటి చేంతాళ్లు" లగుటచే యీ వత్సరములో బూర్తిఁ జేయఁ జాలక పోతిమి.

ఈ తృతీయ వత్సరాంతమున కైనను దప్పక ముగింపుఁ జేయుదుము. ఇట్లు ప్రతివత్సర మునకు ముగింపు గానందు వలన మీకును గష్టమే. మాకును గష్టమే. సోదరా!

నీ కేమైనను సందుఁ జేయ వలసిన మార్పులున్న సూచించుము. నీ ధనముకై దిగులు పడకుము. ధనమును నీవు సంపాదించితివా? నిన్ను ధనము సంపాదించెనా? నీవు నిజముగా శైవమతాభిమాని వైనచో, నీకు నీతల్లి యందు గాఢమగు భక్తి యున్నచో, పాపభూయిష్ఠమగు నీశరీర మశాశ్వతమని నమ్మియున్నచో, రేపటి నుండియే - కాదు - యీరోజు నుండియే, కాదు - యీక్షణమునుండియే, నీశరీమును, నీధనమును, నీ సర్వస్వమును నీమతమునకు ధారవోయుము. నీపూర్వ పురుషుల చరిత్రల నన్వేషింపుము. నీమతగ్రంథముల పారఁజూడుము. నీ యింటి యటకపై మసిబట్టి యున్న తాళపత్ర గ్రంథముల, గ్రిందికిదింపి దులిపి పసరుఁబూయుము. నీమత గ్రంథ పఠనమునకై, నీజన్మ సాఫల్యమునకై యుపయోగించు శాస్త్ర జ్ఞానము నార్జించుము. నీసోదరులగు బాలకుల విద్యాభివృద్ధికై విద్యాశాలల, పఠన మందిరముల, పత్రికా నిలయముల నెలకొల్పుము, సంఘముల స్థాపించుము. మతధర్మముల ప్రచారము చేయుము. గ్రంథమాలల, బయలుదీసి మత గ్రంథముల ప్రకటించుము. నీధనమును, నీవిద్యను, నీబుద్ధిని, నీయారోగ్యమును, నీమతమునకై వెచ్చించి, యశోవిభూషితుఁడవు కమ్ము. నిన్ను శైవమత జనయిత్రి యాశీర్వదించుచున్నది. [illegible] మందహాస సుందరమగు నగుమీ వదనారవిందమును, కార్యకరణోత్సుకతా సూచకములగు నీకరుణా కటాక్ష వీక్షణములను, తదేక దీక్షతో మా పత్రికా బాలిక, బేలయై యెదురు చూచుచున్నది.

[illegible]ముఁ జెదవో? సాలముఁ జెదవో? రాఁబోవు వత్సరాంతమునఁ దెలిపెద.

[illegible]జనా స్సుఖినో భవంతు]   సం॥ పా

శ్రీ [illegible]

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. 3 | క్రోధన నామ సం॥ ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ. 2.10.25 | సంచిక. ౧

శ్రీమద్భ్రమరాంబికాష్టకం

మానసాతి వృత్తం.

1 సమదమరీ కచమాల్య గళన్మధు మంజుల పంకజ పాదతలే।
సమరవినిర్జిత శుంభనిశుంభముఖాసురకాసర దైత్యబలే।
సుమశర జీవన దానని దానదృగంచల పాలిత భూమితలే।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాం భ్రమరాంబశివే।

2 సనక సనందన ముఖ్యముని వ్రజమానసహంసి మదేభగతే।
వనజభ వాసవ హరిబలారి ముఖామర కల్పిత రమ్యనుతే।
కనకధరాధర సుందర బంధుర చారుకుచోజ్జ్వల హారయుతే।
భవభయ హారిణి శంభు విహారిణి పాలయ మాం భ్రమరాంబశివే।

3 రణభువి చండసు కాండ హుతాశన భస్మిత యాతుసమూహతతే।
ప్రణత సురాసుర మౌళిమణి ఘృణిరాజి విరాజిత సచ్చరణే।
ఫణిప పురాతన వాక్య దురూహ పురారి మనోహర భవ్యగుణే।
భవభయ హారిణి శంభు విహారిణి పాలయ మాం భ్రమరాంబ[illegible]

4 హరివిధి రుద్రసదాశివ శార్ఙ్గి సమంచిత మంచ విలాసి[illegible]
హరివని తాకర చామర [illegible]

కరసరసీరుహ భాసురపుండ్ర శరాసన సంగత పౌష్పశరే।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాంభ్ర మరాంబశివే॥

5\. సరసిజజాత వధూకర కంకతికాభ్రమని సాధిత నీలకచే।
సురపని తాజన తాసమ లంకృత నూపుర శోభిత పాదరుచే।
సురపసు దృక్కర వారిజ ధారిత చారుమణీ గణ హారకుచే।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాంభ్ర మరాంబ శివే॥

6\. స్ఫుటతర విభ్రమ మదాన హుతాశన దగ్ధపలాశ పలాశనసే।
పటుమణి కింకిణి కాంచి నాంచిత సైకతసన్నిభ సజ్జఘనే।
కుటిలసుకైరవణీ విటమస్తక శాలిని పాలిత భక్తజనే।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాంభ్ర మరాంబశివే॥

7\. పరశివ చుంబన సంభ్రమ సంభృత భస్మపరాగ లసన్నిటలే।
సరసిజ సన్నిభ పన్నఖ భాస్కర ధిక్కృత భక్త తమః పటలే।
నిరవధి సర్వజగత్పరి పాలన సంహృతి సర్గవిధా చటులే।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాంభ్ర మరాంబశివే॥

8\. మదన ధనావని మత్తగృహాంగణ వాసవిదూషిత శీలయుతం।
మదన శరారు శరావళి దారిత కాయమ మేయకు పూయరతం।
సదయ బుధావళి నిందిత చర్య మకార్యమ నార్యమ సాధుహితం।
భవభయ హారిణి శంభువిహారిణి పాలయ మాంభ్రమ రాంబశివే॥

బి. బసవారాధ్యులు. మైసూరు.

ఉచితము.

నిజాము రాష్ట్రము నందలి గ్రంథాల యంబులకును, విద్యార్థులకును,నాచే రచింపఁ బడిన యీ గి పుస్తకములును, ౦-౩-౦ అంగ్రేజి బిళ్లలు, పంపినచో, ఉచితముగా నీయఁబడును, 1 కృష్ణామహాత్మ్యము 2 శైవచింతామణీ శతకము, 3 చాణక్య నీతిదర్పణము, 4 శివగీతా సంగ్రహము, 5 విఘ్నేశ్వర చరిత్రము, వలయు వారీక్రింది యడ్రెస్ కు, అంగ్రేజీ బిళ్లలు పంపవలెను.

అడ్రెస్.

...డ్ల కోటయ్య శాస్త్రిగారు, ఆంధ్రగ్రంథరత్న భాండాగారము
ఈమని, గుంటూరు, జిల్లా.

శ్లో. ప్రసాద శ్శివప్రసాద్వ్యక్తి ర్భక్తి ర్న సంశయః।
అతస్తా ధర్మ్య మేతేషాం ద్వైధర్మ్యం నాస్తి కించన।
ప్రసాదో జనకః ప్రోక్తః జననీ భక్తి రీరితా।
అనయో రైక్య భావేన జనితా ముక్తి కన్యకా. విశే

భూలోకంబున కుశస్థలమను పట్టణంబు గలదు. ఆపట్టణంబున వేదాధ్యయన తత్పరుడును, సమస్త శాస్త్రముల నెఱింగిన వాడును, శివపూజ యందాసక్తిగల వాడును, భస్మలిప్త శరీరుడును, రుద్రాక్ష మాలాభరణుడును, పంచాక్షరీమంత్ర పారాయణుండును, జితేంద్రియుడునునగు శ్వేతుడను పేరుగల ద్విజశ్రేష్ఠుడు గలడు. అతనికి యొక పుత్రుడు గలడు అతడు సకలపాపములకు నిక పట్టును, నిత్యము ప్రాణిహింస నొనర్చు వాడును, కృతఘ్నుడును, సాధువుల నిందించు వాడును, సాధువులైన బ్రాహ్మణులకు విషము బెట్టువాడును, చిన్నవయస్సుగల చక్కని బ్రాహ్మణస్త్రీల నతి బలాత్కారముగా భోగించువాడును, ఫలపుష్పముల తో గూడిన గ్రామమందలి వృక్షములను, ఛేదించెడి వాడును, మార్గమందు సర్వజనులను చంపువాడును, ద్రవ్యమున నటవిటగాయకులకొసంగు వాడును, వేశ్యాపరుడును, శివాలయములను పాడుచేయు వాడును, రుద్రాక్ష మాలాలంకృతులును భస్మలిప్త గాత్రులునగు భక్తుల కుపద్రవముచేయువాడును, వేదదూషకుడును, శివద్రోహియు మధుమాంసాది భక్షకుడునునై చండాలస్త్రీల తో సంభోగించుచు భూమియందు సంచరించు చుండగా, తండ్రియగు శ్వేతుడు, పుత్రునిగూర్చి ఓవత్స! నీవీదురాచారమును, వదలుము బ్రాహ్మణజన్మ దుర్లభమైనది. అట్టిజన్మ నీకు సంభవించినది. పుణ్యకార్యముల నొనర్చి ముక్తి గాంచుము. నాకంటె హితము నెవడు బోధించగలడు? గురుశుశ్రూష నొనరింపుము. ప్రాణిహింసను వదలుము. ముదిమియు, మృతియు రాకముందు ఇంద్రియ పాటవముగల కాలముననె ఈశ్వరారాధన నాచరింపుము. ఎనబది నాలుగు లక్షల జన్మలయందునొకానొక పుణ్యయోగమున మానవజన్మ కలుగు. అనేక జన్మములయందు చేయబడిన పుణ్యవశము చేత బ్రాహ్మణ జన్మ సంభవించును. బ్రాహ్మణ జన్మను పొందియెవడు శివారాధన నొనరించడో; వాడు శివ ద్రోహియగును; గాన నీవిది తెలిసి కొనుము ఆయుష్యమతి చంచలమైనది. యౌవనము స్థిరమైనది కాదు.

ఆయువు రావియాకుకొన నుండినయుదక బిందువు

అవి. ష:బు సవే...

త్యమును జేయుచుండుము, శివపూజింపుము. శివభక్తులస్మరింపుమని యాతనిమన బోధించెను. ఎంతబోధించినను, దురాచారమును వదిలిపెట్టక పోయెను. తండ్రి చే బోధింప బడిన వాక్యము పగిలిపోయిన కుండలో బోసిన నీరు చందమాయె ను. అంతపింగళుడు తనపాపకృత్యములచే రోగ పీడితుడై నిద్రాహారములు లే క తాపమును, బొంది పొరలు చుండెను. అంతశ్వేతుడు, రోగపీడితుడైన తన యునిగని భయమును జెంది, పోయిన ప్రాణములు గలవాడువలెభూమియందుపడి కొంతవరకు తెలివి నొంది, లోకములో సుజనుండు గాని, దుర్జనుండు గాని వి ద్వాంసుడుగాని, అవిద్వాంసుడుగాని పుత్రులెవ్వనికి గలరో వాడు భాగ్యవంతుం డు. వాడుపుణ్యాత్ముండు. నేడునాభాగ్యమీతీరుగానైనదని విలపించు చుండ గా నంతట, నితనిభాగ్యవశమునలన త్రిపుండ్రాంకితఫాలుడును, రుద్రాక్షమాలా లం కృతుడును, సర్వజ్ఞుడునునగుహరప్రియుడను పేరుగలయొక్క మహానుభావుండితని ప్రమోలకరుణెంచి దుఃఖకారణ మడిగెను.

అంతనా శ్వేతుండు తనపుత్రుని వృత్తాంతమును సవిస్తరముగా విన్న వించ, నతనివిన్నపం బాలించి ద్విజవర! నీపుత్రిదుఃఖశాంతి కొరకొక యుపాయ ముం జెప్పెద వినుము.

సర్వభూధరములలో నుత్తమంబును, దేవగంధర్వ విద్యాధరులకు నికిపట్టును, సకల మునిబృందంబున కిరవును, నానామృగ విరాజమానంబును, ఉన్నతశృంగో ల్లిఖిత నభంబును, అనేక బిలద్వారంబులు గలిగి, గుహా సహస్రంబున జేజరి ల్లునట్టి శ్రీశైలంబను పుణ్యక్షేత్రంబు గలదు. దానియందు మల్లికార్జున దే వుం డెల్లప్పుడు వసించియుండు, అద్దేవుని దర్శనంబుననే శ్వపచు లైనను మాతృ స్తన్యంబు పానంబు జేయువారు కారు.

అట్టిశివునిమహిమ గొనియాడుటకు బ్రహ్మవిష్ణ్వాదులకైన శక్యంబుగాదు. నేనెంతవాడ. మఱియు నేపర్వత మందు పసు పక్షిమృగాదులు పంచత్వంబు నొందిన శివసాయుజ్యంబు నొందునో, ఏగిరి యందు శివభక్తులకు నన్నోదకము ...చ్చు వారి ఫలంబు వచించుట కెవనికి శక్యంబు కాదో, అట్టి పర్వతంబు నం ... సర్వాంగుడు, రుద్రాధ్యాయ జపపరుండు, రుద్రాక్షమాలా భ ...క్షోనక్తుండు, జీవన్ముక్తుండునగు సదానందుండనుపేరుగల యొ ... ...ని పుత్రుని గూడ పూజింపుము ఆయ ... ...క్షము మీకగును, పొమ్ము, దీనికం

కు పాపోప శమనము లేదు. ఇంకొక యుపాయమున నీసుతుని కామక్షయము గానేరదు.

ఇటులహరప్రియుఁడు జెప్పఁగా, శ్వేతుఁడు పుత్రునితోడను భార్యాబంధువులతోడను, పర్వతమున కరిగెను అతఁడు పాతాళ గంగయందు స్నానంబు జేసి భక్తిచే మల్లికార్జునుని పూజించి యచట శివభక్తులైన విప్రులకొంకకు పుత్రి భార్యాదులతోఁగూడి,ధన ధాన్యములనిచ్చి, గోదాన భూదానములను చేసి, యుద్దేవుని ప్రసాదంబున, సదానందుని దర్శించి పుత్రునితోఁ గూడ నమస్కరించి పుత్రునివృత్తాంతమును విన్నవింప, నాసదానంద ముని పింగళుని శిష్యునిగా గ్రహించి యతనికి పాదోదకంబు ప్రసాదంబు నొసంగె.

అంత పింగళుఁడును, సత్పురుష ప్రసాదపరిగ్రహమున సర్వరోగవినిర్ముక్తుఁడు, పాదోదకమహిమచే ధర్మమందభిలాషగలవాఁడును, ప్రసాదభోగము వలన శివభక్తిపరుండును నై శివభక్తుని యొక్క ప్రసాద మహిమను దెలిసికొని స్వార్జితమైన సర్వధనంబును సదానందున కర్పితము జేసెను.

అతిడటుల శుశ్రూషల జేయుచుండగా సదానందయోగి సంతసించిపింగళునిబిలచి ఓపింగళుఁడా నీవిదిమొదలు భస్మోద్ధూళన, భస్మలేపన, భస్మ త్రిపుండ్రముల ధరింపుము. షడక్షర మంత్ర మనుష్ఠింపుము. నిత్యము రుద్రమంత్ర పారాయణుఁడవగుము. యావజ్జీవనిరాలింగమునుకరపీఠమునుంచిషట్త్రింశత్తత్త్వపూజోప చారములచే నర్చింపుము. లింగాంగికి పునర్జన్మలేదు. మోక్షము దొరకొనును.

కాన ప్రాణలింగాంగ సంబంధుఁడవు. గమ్మా"అని యీతీరున బోధింపగా, పింగళుఁడు భక్తిపరుండయి సాష్టాంగ నమస్కారం బాచరించి గురుని పూజించి, అన్యులైన శివభక్తులకు ద్రవ్యమును గొల్లబెట్టి కొంతకాలము గడచిన పిమ్మట నాపర్వతమున నే శివైక్యంబు నొందె. పిమ్మట ఇతనిచే భోగింపఁబడిన చండాలస్త్రీయును ముక్తిబొందెను. ఇతని మిత్రులు, బాధువు కైలాసమును బొందిరి. ఇతనితండ్రియగు శ్వేతుఁడును శివభక్తుల బూజించుటచే తీర్థ ప్రసాదముల గ్రహించుటచే శివైక్యమును బొందెను.

గావున, శివభక్తపూజయు ప్రసాదమహిమయునుస్పష్టము శంకరుఁడు దక్క నన్యులకు నలవిగాదనగా నేనెంతవాఁడను ఇంతట విరమించుచున్నా

సీ. ఈప్రసాదంబు చేయిలవాడును ముమ్ము కైలాసమును జెందె, గూ...
ఈప్రసాదంబుచేఁబల్లిములు దొమ్మునులత ...డ నే...
ఈప్రసాదంబు చేనెంతయు కృష్ణుండు ప్ర...

౬

ఈప్రసాదంబుచే నిలపింగ భుజురోగములవీడి, శివుకృపముక్తినొందె

గీ. ఈప్రసాద మహిమ నెంచి వర్ణనచేయ, నలవియగు నతన్ని మొలకనైన
వేయుతల లమరుచు విసబారి తేఁకి, నైచనన్నుతింప నగును, భువిని.

తాడికొండ పూర్ణయ్యశాస్త్రి (యామని.)

ఆరాధ్యులు.


ఈ చరాచర ప్రపంచ సృష్టికర్తయగు నాసర్వేశ్వరునిచేఁ గల్పింపఁబడి నన్నాలుఁగువర్ణములలో బ్రాహ్మణు లగ్రవర్ణమునకుఁ జేరిన వారనువిషయము నిర్వివాదాంశము. వారు పూర్వకాలమున నైహిక భోగములఁ బరిత్యజించి, కేవల మాముష్మికభోగ సామ్రాజ్యమును బొందుటకై తపంబులుచేసి యుండిరి. దానికై పడరాని యిడుములఁ బడినైనను, నాధ్యాత్మిక విద్యనభ్యసించి "తత్వమసి" ఏక ఏవరుద్రో నద్వితీయాయతస్థే " సర్వంఖల్విదం బ్రహ్మ " సర్వోహ్యేషరుద్రః" ఇత్యాది మహా వాక్య విచారణము నిరంతరము చేయుచుఁ దమకు సంసార బాధలు లేకుండు నటుల స్వదేశపు రాజులతోఁసుఖ ప్రోమ చుండ, ఏ మందాకినీతీరము పొంతనో, ఏకృష్ణాస్రవంతీ తీరము చెంతనో, లతాంతకాంతములగు నే నికుంజముల పొంతనో, మనోనైర్మల్య ప్రదాయకంబులగునే పులినతలంబు లందునో, కొందఱు మహానుభావులు తమ జీవిత యాత్రను గడిపి యుండిరి. మఱి కొందఱు సర్వజనులకు ధర్మముల బోధించుచు వారిచేఁ జేయించుచుఁ దాముచేయుచు మార్గదర్శకులై ప్రవర్తిల్లిరి.

అట్టి జగత్పూజ్యులగు బ్రాహ్మణోత్తములలో ననేక శాఖలు గలవు. వీరందఱును నిగమాగమ స్మృతీతిహాస పురాణాదులఁ బ్రమాణములుగ నెంచి తదనుగుణముగ బ్రవర్తించు చున్నారు. అందు నారాధ్యులు సర్వజన పూజ్యులై గురుత్వములు చేయుచు నున్న వారను విషయమా బాలగోపాల మెఱిఁగిన విషయమే. వారు ప్రస్తుతము గుంటూరు గోదావరి గంజాం కృష్ణా జిల్లాలయందును, నిజాము దేశమందును మదరాసు మొన్నగు ప్రదేశము లందును వివిధములగు గృహనామములతో వెలయుచున్నారు. ఇందు గ్రామాధికులు- భూస్వాములు- జమీందారులు- సంచారపరులు- పీఠాధిపులు- మున్నగు వారుగలరు. లోకారాధ్యులగు నారాధ్యుల పూర్వపురుషులు, చాలవఱకుదమపాండిత్య ప్రకర్షతచేతను, తపోబలము చేతను నగ్రహారాదుల సంపాదించి యుండిరి. వారిచరిత్రల [illegible]న్న సక్రమముగా బ్రకటించిన మహోపకారము కల్గునేమో? యనునాశయము [illegible] చరిత్రను బ్రకటింపఁ దలఁచితిమి. ఆరాధ్యబృందము తమతమ చరి[illegible]సిన నీపత్రిక యందు వాటిని ముద్రించుచు "ఆరాధ్యచరిత్ర" [illegible] ముద్రింపఁ దలఁచితిమి. కావున చరిత్ర దెలిసిన [illegible]ర్యము.

సంపాదకుడు.

పుళిందుఁడు.

(కోదండ రామకవులు.)



గీ. ఏమహంసాహ్వయుఁడ నని, యెంచిబోయె, కలకలకుమ్మలఁ గొనినన్ను, గాడ కేమొ
నేమొ! యనుచును భావించి, యేగెననఁగ, జరమగిరినుండి భానుఁడు, జారిపోయె.
సరసిజంబును ముకుళించె, నెఱ్ఱకమొగము, లీల,నానాఁడు తనకేఁక, లేమిభాగ్య
మనుచు నున్నటులన్; గాల, వ్యాపమెట్టె, ఖచరుదేహంబు నాటంగ, ఖగముకేఁకఁ
గారుకత్తము నాసాంధ్య, కాంతివెలసె.
రక్తరాగంబు మారెను, క్రమముదోష, దిక్కులందున జీకట్లు, పిక్కటిల్లె
మీదఁబడి యట్టెతేల్చెడి, మేటిమిత్తి, మిత్తివలెఁ గ్రమ్మెనంతట, మిక్కుటముగ.
పులుఁగుమొత్తంబు లెల్లగూ, గులకుఁజేరెఁ, గలకలధ్వను లందునఁ, గంటుపడిమె
నింక నెటుకేగు నో చూత, మెరుకయనుచుఁ, గాంచఁగోరిక నెత్తిన, గగనలక్ష్మి
చూచుచున్నది యనమింటఁ, జుక్కలమరె.
ఎంతవెదకిన జాడలో, కింతయేనిఁ, గానుపించమి రెత్తినఁ: గాంతివనరు
దివ్వెసావెగ్గు చుందొలి, దిక్కునుండు, గిరినిఁ గనుపట్టెఁ జంద్రుఁడు:- పాపడితిమి,
కాదు! కాఁడిది, తగదిట్టి, కల్పనంబు, దివ్వె గాదిది యాగయుంగ, దీప్తిఁబొల్చు
కాశ్మిరపుశంభు లింగంబు, గానిఁయాయినఁ, గొండనుండుట యేమిటి? కొండగాదు.
పరమపావనమై వొల్చు, మానవట్టు, మైన వెన్నెల, యిదియేమి? యనినలింగ
దీప్తి, యటులేని నాకంను; దెలుపుమేమొ? తోచుచున్నది తెల్లమై, దోసకాత
యనుచు, తెలుపంగ మున్నచ్చి, హన్నమును గాదు, "కలుమూపు సందేహంబు, కలువపూవొ
కాక, నిఱ్ఱ్యదివధిరకా, గంబొయనుచు" కలువలెల్లను వికసించెఁ, గడలిపొంగెఁ
జులువ రాలచు మెల్లన, జలమొలూరె, నలచకోర దంపతులెమ్ము, దంబుమీరె
నిదియదియటంచుఁ జెప్పిన, నెంతయగునొ, సర్వమానందసరసిని జలకమాడు
చుండె; నైనను గానలో, నొక్కరుండుక, బహుళశోకంబు నందుండె, వాడిఁదక్కు
కటకటానిందు సంతోష, కాలమందు, వానివంటను వర్ణింప బాడిగాదె
వానికానాఁడెదుగ గాఁగ, వచ్చినట్టి, తల్లిరేమొలాటి తల్లికొ, తానుపూర్వ
భవమునందున భక్తిమై, పట్టెడోగి, రంబునొకనికిఁ బెట్టెనో, సంబరమున
గదలివచ్చిన బిట్టంపు, ఘటికగుణమొ? వేల్పులెవరేని వానినా, విధిపరీక్ష
చేయఁదలఁచిరొ? కాకున్న, జిన్నిమొగమొ, కటియుఁజేఁజిక్కి కున్ననా, కటుజవంబు
సమసిపోయెఁ, బిపాసప్ర, జ్వరిలె, స్వేద మూరె, సిట్టూర్పులెగసెను, మత్సకంబు
క్రుక్కెనంత నేస్ర్వహమిట్లు, చొత్తునింక, గేహముకేఁగ జెల్లియ, గేలిసేయు
భక్తమునకయి నేడింట, పలలమింత, యయినలేదాయె, "మగవాత, వమ్ముసెద్ది
యయినఁదేలేక వచ్చితె? దీనుపగిదిఁ నముచుసతిసల్కు బిడ్డ, లప్పాయటంచు
నెదురుగావచ్చి జేజాప, నేమిరొమసఁగు, వాడ"నను...

కింపనొక్క హంసముకన, కంపుజలజ, మెుంను చంచుపులందాల్చి, యుడుపథమున నేగుచుండంగ గనిచాప, మెక్కనట్టి, యలఘునిఖంబు నొకచేయు, నదుకుందగిలి జలజముం జక్కమునునేగ, శివలింగ, మునఁబతినైన సంతోష, మునథి పుండు పొన్నచిన్న జాల్లి, విభూషణంబు, ఫణిశేకపాప కాథనే, త్రిశయంబు హాలహాల సంస్కృతాఖిల, కాలకేయు, బ్రహ్మణిసకీల సంయుత, ఫణియూరంబు డమరుకకపాల శూలఖ, ట్వాంగపాణు, లపరబాహ్వతిలోదంబ్ర, త్యక్షుపరమ్యే "ఘనికథవృంగ రాగాయ, ఫాలలోచన, నాయుభదాద్రి చాపాయ, నాగభూష ణాయ, భీకరభవసర, న్నాదికాయ, వామదేవాయ సోమాయ, భావజాంత కాయభర్గాయ మోతుప్ర, దాయతేన, మోశిపంకర సన్గావ, బూనినావు పాతివిరించి సురేశ్వరు, లైనగాని, చూడఁగలువగు నీకైన, శుక్లమూర్తి గాంచఁజేసితి వేదుఁడు, గరళకంఠ" యనుచుశిబపుఁడు గొనియాడ, నాదరమునఁ జేరఁగాఁబిల్చి చెక్కటక్కా, జిమునగవులు, చెంగలింపఁగ కోరికఁ, జెప్పుమొకటి యనఁగిరాతుఁడు జ్ఞానోద, యంబునొంది, దేవభవతీయ పరమలీ, దీనునకును గావుచెఁడింప హంసము, గాదెకనక కంజమునుదెచ్చుట యదిరెు, గాదవిూదు కరుణకుం బాత్రమైనని, కాన, దాని, వాంఛితార్థంబు లీడేర్పఁ, బరగునయ్య యనినరాయంచ రప్పించి, తనముహస్త, పద్మమునమేను మెల్లనఁ, బట్టినిమురఁ హంసనిద్ర పేల్కనుకీతి, నట్టైలేచి, కనులఁదెరచి రెక్కలనాడ్చి, కంఠమెత్తి శివునిఁగొనిచూడి నిలువంగ, శివుకువేడ్క, "నీదుచింతిత ఫలమిూయ, నెమ్మదలచి యాటిఁగోరుము సపకాన్న, నుంటినిపుడె, యనుచుఁహంపము దేవమి, యావరముకు వడయుబాత్రుండు గాకన్న, వ్యాఘుకరయ, ననిత నాయిద్దరన్మెచ్చి, యమిత సౌఖ్య ములనంభువిజెంది, మిూరంత్య మునను నాదు, లోకమునఁ జేరుదురుగాక, మిూకుధరను నిలుపఁగోరి కల్గలనాళ్లు, నిలిచిసౌఖ్య, మందుదురటంచు సంతటు, సుందుదోప కుంరెంజిత్రంబు...................................

వాడుశర్వంబొగడిని, ఛాసములకుఁ జనిరి...........లేళ్ళు, సందియములు.

సమాప్తము.

ఈ మాసములో మాకు జేరిన చందాదారులు.

౫౭౧ బ్ర. శ్రీ శ్రీపతి పండితారాధ్యుల మల్లయ్య అయ్యవార్లంగారు. మున్నంగి

...బ్ర శ్రీ. మల్లంపల్లి మల్లికార్జునం అయ్యవార్లంగారు. తెనాలి

...వంగల సుబ్బయ్య శాస్త్రిగారు. తాడికొండ

...శివయ్య గారు. తాడికొండ

శ్రీ శివాయ గురవే నమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. 3	క్రోధన నామ సం॥ కార్తీక శుద్ధ పూర్ణిమా. 3—10—25	సంచిక. ౨

పాల్కురికి సోమనారాధ్య కృత బసవస్తుతి.

శ్లో. శ్రీమదద్వైత శివబోధకల సద్వీరవ్రత ప్రక్రియా
చర్యాదేశక దేశికాయ భువనస్తుత్యాయ నిత్యాయన
బ్రహ్మాండా గార ధురంధరాయ సుమహా [illegible] నమోస్తుతే।
సాక్షాద్ర్భృ వృషభాధిపాంశ బసవాధీ [illegible] సదా॥
అష్టావరణ [illegible] విభవా భవపాశ [illegible]
[illegible] ధరణీశా ధరణీశ ప్రశరణ్య [illegible]
శరణ [illegible] పద్మ [illegible] ప్రముఖా [illegible]
[illegible] స్ఫురత్ఫాంగా [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] జంగమ [illegible] భక్త జనానాం [illegible] యుక్తా
జయదేవా॥ బసవా బసవా బసవా॥

1 [illegible] శ్రీగురు [illegible]
[illegible]
లంకార [illegible] జ్ఞాన [illegible]
[illegible] సకలలోక ప్రసాదిని [illegible]
జయదేవా బసవా బసవా

2 అజ్ఞాన ధ్వాన దుర్గాంతర్గత మార్గభ్రష్ట నికృష్ట నానా యోని పతితజీవ జన్మజరా మరణా-
క్రాంత వైదిక వైష్ణవ జైనబౌద్ధచార్వాక మాయా వాద దుష్టమత న్యగ్రోధ విశేష వినోద విగ్రహ
బద్ధకాయమాన విక్రమోద్దండ శివసమయ పరిపాల నాద్యాది మాద్యపుష్ట గుణమణి గణకరండ ఖండిత
కందర్ప కుసుమ కోదండ నిజభక్తి దానశౌండ, జయదేవ॥

3 అవికల దివ్యదనుజ మనుజేంద్ర చంద్రో పేంద్ర నాగేంద్ర మునీంద్రాది
పశుగణ పరిమర్ధన సంభావనీ యాగణ్యపుణ్య దూరీకృత త్రైగుణ్య
వీరమాహేశ్వ రాగ్రగణ్యాపతుర్ధ శంభువనవరేణ్య జయదేవా॥ బసవాబసవా

4 నివృత్తి సకలేంద్రియ ప్రచర నిరతిశయ సముచ్ఛ్రయమాన పరమసుఖనివేశ శివయోగ
నిద్రాసమయ సమాగత దౌవారిక నివారిత ప్రత్యాగత జంగమలింగ సంగత గమనాగమ నిజప్రాణ
వీరమహేశ్వరా చార సంతోష ఉరరీకృతానన్య సమయ సంపాదిత తర్కపురాణ యానవరతాభ్యు
దయ పరమకల్యాణ జయదేవ॥

5 సకలవేద వేదాంతోప పాదిత లింగప్రసాద విముఖ సద్యోన్మత్త నిషాద సంవాద బారణకా
రణప్రత్యక్ష లలాటాక్ష దక్షిణ సద్భక్తు వినుత భక్షణ సకల జీవ సంశోధన చతుర సంచితసద్భ
క్తిలక్షణనిగమావతార సంగమేశ్వర లలాట చక్షు రక్షిత రక్షణ జయదేవా॥

6 సమధిగత పాపచేద సంసార సప్త స్వర్గో ద్ఘోషణా భాభిజాత దేశిమార్గసముల్లసితసాలం
కార కలాకలాప నిరూపి తోత్తమ లింగగాయక భక్తి భాండాగార సంపద్విధాయక, సకలజంగ
మాభీష్ట ఫలప్రదాయక ప్రణమిత చెన్నబసవ దండనాయక, జయదేవ॥

7 అఖండభక్తి నిర్వాహ నిర్వికల్ప నిర్వక్రి క్రియా విక్రమ సంపన్నస ముచిత శరీరార్థ ప్రా
ణాభిమాన మానిక్యాభర్ణ్య మణిగణ పురస్సరామూల్య రత్నఖచిత రచితాలంకార హారహార భవ్య ది
వ్యాంబర సుకురగ సుందరాందోళికార ధర్మిరవాది భూతి వ్యసన మద్రాక్ష మాలికా లంకారత
స్ఫుర నికర విశేషలాంఛన వార్తాకథల లింగలజంగమ స్వరూప నిరూప నికేతన నిరవధిక భక్తిప
రితోషిత త్రిలోచన నిఖిల దురిత నిర్మూలన పావన నిస్తరంగాంత రంగనిరాకృత మకరకేతన॥
జయ దేవ॥

సంపాదకులు.

సమాప్తము.



పండిత మణులారా!

ఈశ్లోకము లొకవ్రాత ప్రతియందు గలవు. వాటినిసటీకగాఁ బ్రచురిం చుచుంటిని. కేశవాది చతుర్వింశతి నామములకు- "శైవార్థవైఖరి" యను పేరున శ్రీనివాస పండితునిచే శివపరముగా నర్థము వ్రాయఁ బడినది. ఈపండితుని జీవితమునుగూర్చి నాకేమియు దెలియలేదు. తచ్ఛ్రోత్రజ్ఞులీ పత్రిక యందే దానిని బ్రకటింపఁ బ్రార్థితులు.

౧ కేశవ.

శ్లో. కానామిశో హి కేశోఽబ్ధి స్తంతూణత్వేన పాతి యః।
సోఽయం బుధజనై ర్వాచ్యః కేశవాఖ్యో ఽస్మవంశినః. ౧

తా॥ కేశ- సముద్రమును పాతి,అంబుల పొదిగాగ్రహించిన వాడు గనుక కేశవుఁడన శివుఁడు-

౨ నారాయణ-

శ్లో. అరాస్తు నిర్ధనో జ్ఞేయః నారాః కిలధనాధిపః।
తమునా సల్లపన్ సఖ్యాత్సనై నారాయణస్స్మృతః. ౨

తా॥ నారా- అనగా కుబేరుడు- స్నేహమున సఖ్యుడనితో మాటలాడువాడుగాన నారాయణుడు- అనగాశివుఁడే.

శ్లో. రాయస్త్రతు ఫలద్రవ్య మస్యదక్ష ప్రజాపతేః।
యోఽనాన్నభ్యర్థ యస్మాసీత్సనై నారాయణస్స్మృతః॥ ౩

తా॥ అ- దక్షప్రజాపతి యొక్క-- రాయ- క్రతు ఫలమును- అన- కోరువాడు- న- కాడుగనుక నారాయణుడని చెప్పఁబడుచున్నాఁడు.

శ్లో. రాయస్త్రియం వేదరూపాం యోఽణత్యాఖ్యాతి రాయణః।
అరాయణో హి సనభవేత్సనై నారాయణస్స్మృతః॥ ౪

అరాయణ- వేద ప్రతిపాదకుఁడు కానివాడు (న) కాడుగనుక నారాయణుడనబడును అనగా వేదప్రతిపాదకుడని భావము.

౩ మాధవ.

శ్లో. మకారవాచ్యో రుద్రస్స్యా ద్దాస్యాత్రాం [illegible]
ధవో నామ [illegible] మాధవ

మ- (మనుష్యు) శా- (బ్రహ్మవిష్ణువులును) మావాం - త్రిమూర్తులకు భవః ప్రభువుగాగ మాధవుఁడని చెప్పఁబడుచున్నాఁడు.

౪ గోవింద- ౫- విష్ణు- ౬- మధుసూదన-

శ్లో. గోవిందో నందివాహత్వాత్ - విష్ణుర్గంగోద్వహత్వతః

వసంతేష్ట స్మరఘ్నత్వాత్ - శివో వై మధుసూదనః. ౬

నందివాహనుఁ డగుటవలన- గోవిందుఁడనియు- గంగోద్వహుఁ డగుటవలన-విష్ణువనియు- మధు- వసంత మిత్రుఁడగు మన్మథుని- సూదనః చంపిన వాఁడగుటచే మధుసూదనుఁ డనియు చెప్పఁబడు చున్నాఁడు.

౭ త్రివిక్రమ ౮ వామన- ౯ శ్రీధర.

శ్లో. త్రివిక్రమ స్త్రిపుర జయేద్వామయం స్త్రింహి వామనః।

శ్రియం సమం ధరః కంఠే శ్రీధరాఖ్యో ధ్రువంశివః. ౭

త్రిపుర విజయముచే- త్రివిక్రముఁ డనియు, ( )

కంఠమున విషమును ధరించుటచే శ్రీధరుఁడనియును వచింప బడుచున్నాఁడు.

౧౦ హృషీకేశ.

శ్లో హృషీకాణీం ద్రియాణిస్యు! ర్కకారోక్తస్తు మన్మథః।

తయోర్యశ్శా సకస్సోయం హృషీకేశో ధ్రువశ్శివః. ౮

హృషీక- ఇంద్రియములను- క- మన్మథుని శాస్తి- శాసించువాఁడు కాగా హృషీకేశ యని చెప్పఁబడును.

౧౧ పద్మనాభ.

శ్లో పత్పదం మన్యమానస్య పద్మనస్యాస్య శార్జిణః।

భశ్శ్వేత్ప్ర కాశకస్సోయం పద్మనాభో ధ్రువంశివః. ౯

పాదములు కనుగొనఁ నేగి తెలియనేరక తిరిగివచ్చి యా యీశ్వర పాదముల నే మదిలో ధ్యానించుచున్న విష్ణుమూర్తికి ప్రసన్నుఁడైన వాఁడుగనుక పద్మనాభుఁడని పిలువ బడును.

౧౨ దామోదర.

శ్లో. ఉదరో వాసు కిర్జ్ఞేయః। యస్యోత్క్రుష్టపురం విషం

...నామ యస్యేతి ధ్రువం దామోదర శ్శివః. ౧౦

...ము-పగలది గనుక, ఉదరమన సర్పము. అది

...దామోదరుఁడని యనబడును.

౧౩ సంకర్షణ.

శ్లో. సమ్యక్ కర్షోహి సంకర్ష స్సమాధిస్స్యాత్కల్పకః
యస్యతత్రాస్తిణం సౌఖ్యం శివస్సంకర్షణో ధ్రువం ౧౧

సంకర్ష - సమాధియందు - ణ - సౌఖ్యము గలవాడుగనుక సంకర్షణు డనబ
డును. అనగాసమాధి నిష్ఠాగరిష్ఠుండని భావము.

౧౪ వాసుదేవ.

శ్లో. వసుదస్యాత్మకుబేరోహి। తదీయామింద్రియం సదా।
వాతిపుష్ణాతియః ప్రీత్యా వాసుదేవో ధ్రువంశివః. ౧౨

వసుద, కుబేరునియొక్క, ఈసంపత్తును వాతి పోషించువాడు గాగ వాసు
దేవు డనబడును. అనగా కుబేరసంపద నభివృద్ధి పరచువాడని భావము.

౧౫ ప్రద్యుమ్న

శ్లో. దివంస్వర్గం రోమాసత్మి ద్యుమ్నోదేవ ఇతిస్మృతః।
మహాదేవార్థ కత్వేన ప్రద్యుమ్నాఖ్యో ధ్రువంశివః.

ద్యుమ్న, దేవుడు, ప్రకృష్ట, ద్యుమ్న: ప్రద్యుమ్నః మహాదేవుడని యర్థము

౧౬ అనిరుద్ధ

శ్లో. అనినః ప్రాణినస్సర్వాన్యోరుంధేసోని రుత్స్మరః।
యస్తంహం తిస్మసభవత్వే నిరుద్ధో ధ్రువంశివః. ౧౪

అని, ప్రాణులను, రుత్, బాధించుమదనుని హంతిస్మచంపినవాడు గాన, అని
రుద్ధుడని చెప్పబడును.

౧౭ పురుషోత్తము

శ్లో. యోదేవః పురుషంవిష్ణుం స్త్రీత్వేనోత్తావి యస్సభూత్।
సవిష్ణువల్లభో వాచ్య శ్శివోవై పురుషోత్తమః. ౧౭

పురుష, స్త్రీరూపధారియగు విష్ణుపుత్ర ఉత్తమ, క్రీడించిన వాడుగాన, పు
రుషోత్తము డనబడును.

౧౮ అధోక్షజ ౧౯ నారసింహ,

శ్లో. అక్షజః కామయోయేన కృతోధోధోక్షజోహిసః।
నారాహ్యదోషాయోగీంద్రా నారసింహాధ్రువంశివః.

అక్షజ, కాముని, అధఃకృతః, అనగ లోకువ కావించిన వాడుగాన
నబడును. నార, యోగీంద్రులలో, సింహ ...

నబడును.

౧౦ అచ్యుత, ౧౦ జనార్దన

శ్లో. అస్యధాతు భ్రువోర్మధ్యా ద్యశ్చ్యుతస్సశి వోచ్యుతః।
కపాలపాణి భిక్షుస్సన్ శివఃఖలు జనార్దనః. ౧౭

బ్రహ్మ కపాలాటమున నుద్భవించుటచే, అచ్యుతుడనియు, కపాల పాణియై జనుల
ను భిక్షమెత్తు కొనుటచే జనార్దను డనియు ననబడును.

౧౧ ఉపేంద్ర ౧౧ హరి

శ్లో. దిశమైంద్రీ ముపగతస్స్యాదుపేంద్ర శ్శివోధ్రువం।
అర్థనార్యాత్మకత్వేన హరివర్ణో హరేఃఖలు. ౧౮

ఇంద్ర దిశనుగూర్చి, వెళ్లుటచేత, ఉపేంద్రుడనియు,హరి యే,అర్ధనారిగాగల
వాడగుటచే హరియనియు చెప్పఁబడు చున్నాడు.

౧౨ కృష్ణ ౧౨ రామ.

శ్లో విషేణకంఠే కృష్ణాభః కృష్ణనామా భవేచ్ఛివః।
రమగ్నిదృష్టిం మన్వష్టా రామనామాప్య సౌధ్రువం. ౧౯

నీలకంఠుఁ డగుటచే కృష్ణుడనియు, అగ్నినేత్రుఁ డగుటచే, రాము డనియు వ
చింపఁ బడును.

శ్లో. కేశవాది పదౌఘస్య తదారామ పదస్యచ
శ్రీనివాసోదితా గ్రాహ్యా సద్భిశ్శైవార్థ వైఖరీ.

కేశవాది పద సమూహమునకును, రామ నామమునకును, శ్రీనివాసునిచేర
చింపఁ బడిన శైవార్థవైఖరిని సరసులు చూచి సంతసించుదురు గాత.

శ్లో. శైవార్థవైఖరీ మేనాంత్రి సంధ్యం యః పఠేన్నరః।
ఇహైశ్వర్యా మహద్భుం జన్మంతే శివపదం వ్రజేత్. ౨౦

ఈశైవార్థ వైఖరిని త్రికాలములందు బఠించిన నీలోకమున సమస్త సంపద
లనుభవించి యంతమున శివలోకమున కేగుదురు.

ములుకు లింగయ్యశాస్త్రి
సీనియర్ ఫిజిషియన్ యూనాని.
ఆయుర్వేదాశ్రమము

సమాప్తము.

ఈవిషయమునుగూర్చి బ్ర॥ శ్రీ॥ తాడికొండ గాలిసుబ్రహ్మశాస్త్ర్యులగు ముదిగొండ పృథ్వ్యారాధ్యులవారు నన్ను ప్రశ్నించి యుండిరి. నేను- వెంటనే సకలాగమ శాస్త్రపారగులు - పండిత ప్రకాండులు నిజాంరాష్ట్రమున నద్వితీయ ప్రతిష్ఠా సంపన్నులునగు పల్లంపల్లి నాగలింగారాధ్యులవారికిని, ఆగమశాస్త్ర కోవిదులు- అసమానపాండితీ ధురీణులు- అనేక ప్రతిష్ఠామహోత్సవాదికార్య నిర్వహణ లబ్ధకీర్తులునగు ముదిగొండ- పాపయారాధ్యుల వారికిని- ముదిగొండ- యల్లసుందరయ్య అయ్యవారికిని- నైవిషయమునుగూర్చి ప్రమాణవచనములుండిన- తెలుపవలసినదని- వ్రాసి యుంటిని అందుకువారు- ప్రాచీనతాళ పత్రగ్రంథంబులనుండి యీక్రింది శ్లోకముల వ్రాసిపంపిరి. నానిక్రింద బొందుపరచు చున్నాడ. పత్రికయందు ముద్రింపగలరు.

శ్లో॥ ఆచార్యలక్షణం వక్ష్యే లింగస్య స్థాపనం తతః। గృహస్థస్సాత్త్వికో వాగ్మీ సుశీలః ప్రియదర్శనః॥
నీరోగీ దీక్షితశ్చైవ మంత్రముద్రా క్రియాత్మకః। పదవాక్యప్రమాణజ్ఞః పరశాస్త్ర పరాఙ్ముఖః॥
సర్వావయవ సంపూర్ణ స్సహృదయాచార తత్పరః। వేదధర్మజ్ఞానసిపుణ శ్శివశాస్త్రార్థ తత్పరః॥
లింగధారణ సంయుక్తో లింగార్చనరత స్తథా। శివశాస్త్రోక్త చింతావ్యాత్మా సర్వప్రాణిహితేరతః।
వాస్తువిద్యా కృతన్యాసః సర్వాగమ విశారదః॥ వైదికాచార సంపన్నస్సర్వలక్షణ సంయుతః॥
ఆచార్యః కథ్యతే శైవం ఇతి.............................. ....మకుటాగమే

—* అనర్హులు. *—

శ్లో॥ పింగాక్షోడాంబికః క్రుద్ధో వామనః కునఖీకృశః। వ్యసనీ నిర్దయస్తబ్ధ చపలః పరదారికః॥
వ్రతచ్యుత శ్శఠశ్శ్లేష్మీ దీనో వైపుణ్య వర్జితః। పుణ్యహీనోప జీవీ చకృతఘ్నో నాస్తికస్తథా
గురుద్విజాలి ముఖ్యానాం నిందకో దంత కోఖిమక్। రోగీ చాసత్యవాదీ చసుమాక్షో న్యపాతకః॥
పరిభాషీచ దుష్కర్మో ధూర్తో విగతదంతకః బధిరో వైరక్తా కేశికుష్ఠ శ్విత్రాదిపీడితః
లింగధారణహీనశ్చ శివసంస్కార వర్జితః। అలసో వికలాంగశ్చ లోమపూరశ్చ కుబ్జకః
ఏభిస్తులక్షణైర్యుక్త మాచార్యం పరివర్జయేత్।అప త్నీకస్తు సతతం సర్వకర్మ బహిష్కృతః॥
శివరహస్యే-

ముదిగొండ పాపయ్య అయ్యవారు-

ముదిగొండ యల్లసుందరయ్య అయ్యవారు- ఈమన్ని

ఆచార్య నిర్ణయ లక్షణము.

శ్లో॥ శివప్రతిష్ఠాం కుర్వీత శివదీక్షా పరాయణః। లింగధారణ దీక్షైవ శివదీక్షేతి కథ్యతే।
అలింగి విహితా చాకో లింగస్య పరమేశితుః।వినాశాయభవే ద్రాజ్ఞః దేశేమర్భిక్ష కారణః
శివవేషా వహీనేనకృతం నిత్యకర్మనిష్ఫలం।బ్రహ్మహత్యాదిపాపస్స్యాత్ దానవ
యస్తన్ముఖం నిరీక్షేత మహాపాతక వాన్భవేత్।సచశ్వపచ చాండా
కారణే- చర్యాపాదే-

ఠ

ఆచార్య నిర్ణయ లక్షణము.

శ్లో॥ శైవదీక్షా విహీనస్తు శివలింగం న సంస్పృశేత్। అదీక్షితాచ్ఛివం యస్తు లింగం పూర్వమథాపవత్॥
తల్లింగస్య నమస్కారం ఆయుఃక్షీణం వినాశయేత్। శైవదీక్షాసమాయుక్తః స్వశివో బ్రాహ్మణో గురుః॥
వేదవేదాంగ తత్వజ్ఞో సర్వాగమేషు విద్విజః। లింగస్య స్థాపనం కుర్యాత్ శైవ ప్రోక్షణం సంస్పృశేత్॥
తద్దోషేణ విధినా పుణ్యాహం ప్రోక్ష్య వాచయేత్। ఆగమార్గానురోధేన కృతం యల్లింగము త్తమం॥
తల్లింగస్య ప్రతిష్ఠాతః రాజా రాష్ట్రం వర్ధయేత్। ఆగమార్గవిరుద్ధం చేత్ పరిభగ్నామంవినశ్యతి॥

కామికే- చర్యాపాదే- ఆచార్య నిర్ణయ లక్షణపటల ఏకోనవింశతితమః॥

వల్లంపల్లి నాగలింగా రాధ్యులవారిఅ॥ న వల్లంపల్లి శంకరశాస్త్రి.

పేరూరు యథార్థవాది

వహనీయులారా!

మనసంఘమునందుపండితులు- యిల్లే ప్రతిపయమును గూర్చి ప్రమాణ వచనంబుల బంపకేడెదము. తాళపత్ర గ్రంథంబు లందే లపంబు జేయచుండెను- ప్రామాణిక శ్లోకంబులు గ్రంథంబులు- విషయంబులు- వాటి తపస్సుఫలించి- లింగైక్యము చెందుట నిశ్చయము.

శివాగమములను- శైవగ్రంథంబులను- ఇతరగ్రంథములను- ముద్రించు ముద్రాపకులను-సంస్కర్తలను- ఆరాధ్య బ్రాహ్మణ విషయములు (అనగా లింగధారణాదులు) వచ్చినపుడు నాగరలిపి ముద్రిత లింగపురాణము నందుం బోలెఁదను కనుకూలముగా మార్చియు చేర్చియు ముద్రింప కుండుటకై యనేక వందన శతంబుల నాచరించు చున్నాడ.

సంపా॥

శ్రీ వేంకటేశ్వర గ్రంథ మండలి.

గార్లపై జాం.


వారి గ్రంథములు.

1 ముకుందమాల. నిజాంరాష్ట్రమున దొరికిన యముద్రిత గ్రంథమునగల పైశ్లోకములకు తెనుగు పద్యములు చదివితీర వలెను. వెల రు 0-8-0 మాత్రమే.

2 భర్తృహరి నాటకము. బొంబాయి, పూనా, అలహాబాదు వగైరాలహిమదాబాదు. వగైరా! అనేక పట్టణముల యందనేక పర్యాయములు మెప్పువ [illegible] గుజరాతీ నాటకమున కనువాదము. వెల రు 1—4—0 మాత్రమే!

[illegible] శ్లోపప్లవ మత్స్యము. (అచ్చులో నున్నది.) ఆలసించిన మించి పోవును.

మేనేజరు.



శ్రీశివాయ గురవే నమః.

శైవప్రచారిణీ.

మాసపత్రిక.



సంపుటము 3 { క్రోధన నామ సం॥ మార్గశిర శుద్ధ పూర్ణిమ. 30—12—25 } సంచిక. 3

శ్రీవిశ్వేశ్వర స్తోత్రషట్కం.

ఉద్దండ షట్పదీ.

ఓం నమః ప్రపంచాను హృద్యాయ శోభనా।
యోం నమస్త్ర్యంబకాయ విశేషితాయ స।
త్స్యాం నమో రుద్రయత్త ఇతి మంత్ర ప్రార్థితాయ తే శీఘ్ర్యాయ తే॥
ఓం నమః పర్జన్య ప్రాత్కమల శోభితా।
యోం నమో జలదే వాఞ్చిత పదాంబుజా।
యోం నమోఽష్టాంపుష్పధారిణే గంగాధరాయ విశ్వేశ్వరాయ ॥౧॥

ఓం నమో మృత్యుంజయాను వ్యవస్థితా।
యోం నమో గాయత్ర్యా ణోర్మధ్యా దీపితా।
యోం నమస్సోభ్యాయ సుపుసహాయేతి సామామ్నాయ కీర్తితాయ
ఓం నమస్తే షడంగానుభిన్నం స్ఫుటా।
యోం నమః పంచాక్షరీ మను వ్యాపకా।
యోం నమః ప్రణవ స్వరూపిణే

శ్రీవిశ్వేశ్వర స్తోత్రషట్కం.

ఓం నమో భక్త్యా పవిత్రంత ఇతి నుతా।
మోం నమస్తే రుద్రమన్యవ ఇతీరితా।
మోం నమస్తే అమీశానం పురుషమిత్య థర్వవేదోర్జితాయ।
ఓం నమో నేత్రయోశ్చేషు పువ్వజనకా।
మోం నమో గంగా ప్రవాయసగ రాత్మజా।
మోం నమస్సప్తలావద్దిన్య గంగాధరాయ విశ్వేశ్వరాయ ॥౩॥

ఓమాప ఇతి మంత్ర కల్పితా ర్ఘ్యాదికా।
మోమయం మేహస్త ఇతి మనుస్పృశ్య శో।
భామఘాంగాయ సద్యాది మంత్రార్చితామో మార్ధవిగ్రహాయ।
ఓమస్వాన్యాయ సంవృధ్వనే నమ।
స్సోమాయ చేతి యజురా ఘోషితాయ రు।
ద్రోమహర్షిరితి స్తుతాయ తే గంగాధరాయ విశ్వేశ్వరాయ ॥౪॥

అంతరిచ్ఛాతీతి మంత్రతాస్సర్వ్యది।
తాంతరద్వ్యవిధ పూజాఫలప్రద జాతు।
సంతానజీవన ప్రథమమూర్తే నమస్తుభ్య మర్వర్యాయ తే॥
సంతతమసావోవ సర్వతీత్యణునాపి।
చింతియాదిత్య మధ్యేషువృషృత్త।
మంతరాత్మస్థితామోం నమో గంగాధరాయ విశ్వేశ్వరాయ॥ ౫

భానోర్మరీచి వచ్ఛంభోర నన్యాత్మ।
తానుపమవి భవాను సారిణీం ప్రాణినా।
మానంద కారిణీం మహిమా విహారిణీం విపదర్ణ వోత్తారిణీం॥
స్వాను భూత్యుద్ధ విస్తారిణీ మావృతి వి।
తానాపహారిణీం ఘువదయా పూరిణీం।
జ్ఞానక్రియానంత్య చారిణీ మీశద్వితీయామహం నమామి ॥౬॥

[illegible] షట్పది యనియు పే గలదు- షట్పది అనగా ఆరుపాదములు గలది - సమపాద [illegible] పాదము పెద్దది- ఛందస్సు కర్ణాటక భాషలో తరచుగా ఉపయోగిం

బి. బసవా రాధ్యులు.

కళ్యాణనగర రాజమొకప్పుడు భక్తిమహాసముద్రమున నోలలాడినది. అప్పటియానంద తరంగధ్వనులు నేటివరకు వినఁబడుచున్నవి. కుయుక్తులందు నెన్ని రాళ్లు వేసినను, ఎంతయిసుక పోసినను, ఎన్ని యానకట్టలు కట్టదలచినను, ఒక్క మహాతరంగ ప్రసారమున నన్నియుదరికిఁ జేరుచున్నవి. ఈభక్తి మహోదధి ప్రళయకాలమున విలీనమై పోవలసినదేగాని, ఎందఱెన్నికు తంత్రములు పన్నినను, సమసిపోవునది కానేరదు.

అప్పటికళ్యాణ రాజధాని ప్రభువగు బిజ్జలుఁడు, ధర్మమూర్తి ధన్యుఁడు, ఏలయన:— నందీశ్వ రావతారుఁడగు బసవేశ్వరుఁడాతని యాస్థానమున రత్నము వలెఁ ప్రకాశించుటయే కారణము.

శివభక్త శిరోమణియగు బసవేశ్వరుఁడు జ్ఞానికాని, కర్మలంపటుఁడు గాఁడు. నిరతాన్న ప్రదాత. లక్షాతొంబదియారు వేలమంది, శివలింగార్చనా పరాయణులకు, తనజీవితకాలము, కోరినవస్తువలొసంగి, పోషించి భక్తుల పాదసేవయే, పరమేశ్వర సన్నిధానమును జేర్పగలదను దృఢవిశ్వాసమును ప్రపంచమునకు బోధించిన నొకమతకర్త ఆమహనీయుని చరిత్ర మత్యద్భుతము. బసవ పురాణ ప్రభులింగలీల లాతని చరిత్రమహిమల బోధించును.

అన్నదానము, అన్నిదానములలో నుత్తమము. ఆకలిబాధచే నలమటించుచువచ్చిన యతిథికి, యన్నముపెట్టక, పంపెడి మూర్ఖుడెందేని యుండునా? అతిథిపూజ, పతిపూజకంటె గొప్పదియని భారతమున వచింపఁబడినది. ఒక్కయతిథికే కావలసిన వస్తువులనొసంగి సేవించిన ఫలమునంతముగాఁ జెప్పఁబడినది. అట్టిచో, నిక, నిరంతరము, "గణార్చనల"ను పేరున, భూతతృప్తి, అందునుమాహేశ్వర తృప్తి జేయువారి మహిమాతిశయము వర్ణనీయము.

నిరంతర గణార్చన లాచరించు మహాత్ము లనేకులు గలరు. అందులో, మాసగణార్చనాపరులు, షట్త్రింశత్తత్వోద్యోత కముగా షట్త్రింశత్తత్వ గణార్చనాపరులు, నవరాత్ర గణార్చనా పరులు, మొదలగు భేదములు గలవు. మాసగణార్చనా పరులకు, శివప్రీతికరములు, మంత్రసిద్ధికి హేతుభూతములగు, శ్రావణ కార్తికమాసము లుత్తమములుగా బేర్కొనఁబడినవి. ఆరాధ్యుల లమంది, కార్తికమాసమే నక్తముగా స్వీకరించి, గణార్చనల సమయమున, "శూన్యసింహాసన" మును వే

కంబె నొక ప్రాకారము, హెచ్చుగాకట్టి, సప్తమ ప్రాకారోపరి ప్రకాశమానమగు సింహాసనమున, మహేశ్వర పాదపూజ సేయుదురు. దీనికే శూన్యసింహాసనమందురు. ఆలవలతో సేర్పరుపబడిన, యీసప్త ప్రాకారముల యందును, దీపకాంతులు, మహానందము నొసగూర్చుచు, ప్రకాశించుచుండును, దీనికే ఎత్తుగానుండుటచే, సూర్యమండపమని కొందఱు పాముపలుందురు. గాని, అట్లనకూడదు, శూన్యసింహాసన మనియే యనవలెను.

శూన్యసింహాసన మనగ నేమి?

ఈవిషయమును కనుపెట్టిన మహానుభావుఁడు బసవేశ్వరుఁడు, బసవేశ్వరునికి, గురువు, అల్లమప్రభువు, ఈమహాత్ముఁడు బసవేశ్వరుని భక్తికిమెచ్చి,యాతని తరింపుకై, భక్త, మాహేశ్వర, ప్రసాది, ప్రాణలింగి శరణ, ఐక్యములను షట్స్థలములను, ఆచారలింగ, గురులింగ, శివలింగ, చరలింగ, ప్రసాదలింగ, మహాలింగములను షల్లింగములను, దహరాకాశస్థిత పరశివోపాసన మొదలగు విషయములను, సగుణయోగమున బోధించెను. దానినంతయు సనుభవంబునకు దెచ్చికొని గురునాజ్ఞా ప్రకారము, సహస్రారమున భద్రపీఠమున పరశివుని పూజించుచున్న బసవేశ్వరుఁడొకనాఁడు బాహ్యంబున దానిని గట్టదలచి, నవరత్నంబులచే సప్త ప్రాకారంబుల నిర్మించెను. అందు పనివారలచే, చిత్ర విచిత్రములగు పనులుచేయించెను. నడుమ, రత్నములచే దిమ్మె కట్టించెను.

ద్వి. నారు పోసినరీతి నవరత్నములను, చేరిచి చెక్కించు చెలువంబుతోన నస్య సామాన్య శోభాకరంబగుచు, శూన్యపీఠము చూడ చోద్యంబుగాగ బసవణ్ణ సేయింప, భాసిల్లుచుండె, అసమాన శూన్యసింహాసనంబునకు తొలుతటివాకిళ్లుతొమ్మిది, నడుమ నలువొప్పుచుండును నాలుగువాకిళ్లు ఆలోన గర్భ గృహంబువాకిళ్లు, చాలనొప్పారుచు సంధిల్లురెండు, ఆరెంటి పైవాకి లమరు నొక్కటియు, సారమైనట్టి మోక్షద్వార మనగ,

ప్రభులింగ లీల, ౨౧ గతి

[illegible] సింహాసనమునకు, మొదట, ౯ వాకిళ్లు ప్రకాశించుచుండెను. [illegible]ము, గర్భగృహమునకు ౨ వాకిళ్లును, అందలి పూజా

ద్వి. ఆధారలింగనాభ్యం చితహృదయ బోధకృత్కంఠ ధర భ్రూమధ్యచక్ర । ముఖ నుయథాక్రమమున నిల్వమీదనల బ్రహ్మచక్రంబున నువుగానిల్పి। భూజలాగ్న్యనిలన భోమండలంబుపై జీవపడములంబట్టి యుండగ భక్తాదికైక్యాంతభవ్యస్థలములు। యుక్తమైపీఠ మునుండగ జేసి. ప్ర. లీ. ౨౧

అమంటపమునందు, ఆధార, స్వాధిష్ఠాన మణిపూరక, ఆగ్నేయ, విశుద్ధ చక్రములను షట్చక్రములను నిల్పిదానిమీద బ్రహ్మ చక్రము నిల్పి క్రమముగా పృథివ్యాది పంచభూతము లంమును, జీవాత్మయందును, భక్త మాహేశ్వర ప్రసాది ప్రాణలింగి శరణైక్యస్థలంబుల నిల్పెను.

ద్వి. నేలకాఠిన్యంబు, నీటద్రవంబుకీలి నూష్ణముపరికింప వాయువు నచల నంబు మింటన స్వరూప మాత్మనలరు శూన్యత్వంబు నంచుండజేసి ఇడయు పింగళయును నిలసుషుమ్నయును। నాసులకూడిక నడుచక్కి శశియు హేళియుజరియింప నెఱమనుకుడిని తొలుమూలాంతర ద్వాదశస్థాన మనదగు వీధుల నందుండ బసవ ఘనుడుగావించె నుత్కటసింహా పీఠి. లీల ౨౧ గతి

పంచభూతములగు పృథివ్యాపస్తేజోవాయు రాకాశము లందుగల, కాఠిన్యము, ద్రవత్వము, ఉష్ణము, చంచలత, స్వరూపములు, ఆత్మయందలి శూన్యత్వంబును, నచ్చటనిల్పియిడాపింగళ సుషుమ్నాది మార్గములనే వీధులుగా నేర్పరచెను.

ద్వి. ఆశూన్య పీఠ మధ్యంబున శ్రీసదాశివ వృక్షంబు దనరు దానికిని ప్రణవంబె మూలంబు పంచాక్షరములె గణుతింప దగినశాఖలు వర్ణ పుష్పములు వర్ణములు పదంబులు ఫలావళులుగలిగి. లీల, ౨౧

ఆశూన్య పీఠమధ్యమున ప్రణవమూలమును, పంచాక్షర శాఖలును, వర్ణపుష్పములు పదఫలములు నాదరసమును గలసదాశివ వృక్షము దనరును.

అన్నితత్వముల కవల సింహాసనంబుజేసి యేయే శక్తులు, ఏయే నాడు, నెచ్చట నుండవలయునో, ఆయాస్థానము లింగనాటి నచ్చటనిల్పి తమ అల్లమప్రభు వెప్పుడు వచ్చిదాని నధిష్ఠించునా యని బ చుండెను.

ద్వి. ఆ కాలమున బసవన్నయింటికిని ఆకలిగొనివచ్చు నయ్యలుకొందరా సలి నర్థం
బు లడుగంగవచ్చు వేసదాసులవారు వేశ్యలకొసగ గోకలు సొమ్ములకును వ
చ్చువారు। దీక్షొని బసవన్న దిట్టి గంగాంబ యొడలపై వస్త్రంబు లొలుచుక
పోవ నుడయదేవళ్ల లక్షోపలక్షలును యరుగుదెంతురుగాని యందొక్కరై
నదిరిగియు చూడరా దివ్యపీఠంబు. ప్ర. లీ.

మహానుభావుడగు బసవేశ్వరు నింటికి ద్రవ్యంబుకు, వచ్చువారును, వేశ్యలకొసగ, చీరెలకు వచ్చువారును, సాహసమున, గంగాంబధరించిన వస్త్రమే కావలె ననువారును, గలరు గాని, ఈశూన్య సింహాసనమునుచూచి తద్విషయమై విచారించు మానవు డొక్కడు లేకుండెను. ఇట్లు ౧౨ వత్సరములు గడిచినది.

తరువాత శివపూజసమయమున, గురువురాలేదుగదా? విచారముతోనున్న బసవేశ్వరునికి దనకరకమలమునందు అల్లమప్రభువు భూతిపిడ్యము లోసంగినటుల దోచెను. బసవేశ్వరుడు గురు ననుగ్రహము గలిగినదని సంతసించి పట్టణమలంకారము చేయించెను.

అల్లమప్రభువు, ఒకపిచ్చివాని రూపమున, పురమునకురాగా, బసవేశ్వరుడు గురువీయని తెలిసికొని అయ్యలతో నేదురేగి పూజించి శూన్యసింహాసనము చెంతకు దీసికొని వచ్చెను. వెంటనేగురువగు నల్లమప్రభువు అయ్యలతో శూన్యసింహాసన మెక్కెను.

………………… యల్లమస్వామి షట్స్థలము

ద్వి. లోలయాధార యున్నట్టి శూన్య। మూలపీఠము కీలు మట్టి చూపుచును।
నొక్కొక్క మెట్టున నుండి యుందుండు నిక్కవ లెల్ల తా నెఱింగిచు కొనుచు।
నెక్కె సింహాసనం బెల్లభక్తులును ముక్కులపై వ్రేళ్లుమోపి నుతింప నారు
భూతంబులు నారుచక్రములు నారుస్థలంబులు నారుభక్తులును నారువర్ణంబు
నారుశక్తులును నారుధామంబులు నారంగములును। నెలవులు దప్పక నిలచి
న విధము లలిశివజ్ఞానుల కెరిగించి కొనుచు కుండలి శక్తితో గూడిన చంద్ర
[illegible] వహ్నుల సరణులు విడిచి యాసుషుమ్న ద్వార మగ్ర పథముగ
[illegible]సింహాసనమున నాసీనుడై యుండె.

ప్ర. లీ. ౪ ౨౨

అల్లమ ప్రభువు- భక్తులందరికి, తానొక్కొక్క మెట్టునెక్కుచు అందలి చక్రస్థల శక్తి భక్తాంగాదులను, బోధించుచు చంద్ర సూరాగ్ని మార్గములవీడి, అంతల సుషుమ్న ద్వారమును, నగ్నపథము జేసి కుండలిని ఊర్ధ్వముఖముగ జేసి, శూన్యమగు నాసింహాసనమున గూర్చుండెను.

ప్రస్తుతకాలము నందును, శూన్యసింహాసన మీరీతిగనే కట్టుచుందురు. ఆహా! ఆబసవేశ్వరునికున్న, ఆత్మజ్ఞానము, ఎవరికైన గలదని వ్రేలుపెట్టి చూపింపగల వారెవరు? ఇట్టిశక్తియుండ బట్టియే, వంగకాయలను లింగకాయలుగను, జొన్నలను ముత్యములుగ జేయుట యే గాక యనేక భక్తుల దనసుహిమచే బ్రదికించెను. కావున అట్టి మహనీయుని నామస్మరణమునసే ముక్తిచేకూరున నుట లోసంశయ మేమి?

భక్తాగ్రేసరులారా!

ఇంత వరకును జెప్పిన విషయ మేమిటో విచారించితిరా? అట్టి యాత్మజ్ఞానము సాధింపుకొనుమనియే. శూన్యసింహాసన మనగాఅర్థము తెలిసినదా? సప్తప్రాకారముల నేర్పరచి, తదుపరి భాగమునందు, శూన్యములగు భక్తాదిషట్స్థలములను, మెట్టుగా సాకారముగా నుంచి అందు షల్లింగములు, చక్రములను మొదలగు, వాటిని, నుంచుటయే, శూన్య సింహాసనము. శూన్యసింహాసన మనగా, భక్తాది స్థలములను సోపానములుగ నేర్పరచి, ఆత్మ యందలి శూన్యత్వమును సింహాసనముగా నేర్పరచుటయే, శూన్యసింహాసనము గాని, బాహ్యమునందు సాకారముగా నిల్పుటకు శక్యములు కాని, అనగా, నిరాకారములు, శూన్యములగు స్థల చక్ర లింగాదులను మెట్లుగా నేర్పరుచుట గాని శూన్యసింహాసన మని చెప్పబడును.

ఇట్టి శూన్యసింహాసనమునను, శ్రీమత్ర లోకగురు, మల్లికార్జున పండితారాధ్యుల (కొడిమేల) బసవారాధ్యులవారు జనగాము నగరమున గట్టియుండిరి. అందు కార్తిక బ౧౩ మొదలు మూడుదినములు మహేశ్వర పాదపూజలు మహా వైభవమున జరినవి. శూన్యసింహాసన మంతయు 8 వేల [illegible] తులచే ప్రదోషము మొదకొని ప్రకాశించు చుండెను.

ఆనగరవాసు లనేకులు, మహోత్సా [illegible]

త్కార్య నిర్వాహకులుగా నుండిరి. [illegible]

కల ప్రకాశము, మహానందమును గొల్పుచుండెను. ఆదీపోత్సవము చూచుటకై చుట్టుపట్ల గ్రామముల నుండి యనేకులు, వచ్చి యాయుత్సవమును జూచి ధన్యులగుచుండిరి.


కార్తిక మాసమున నొక్క దీపమును వెలిగించినంత మాత్రముననే గలుగు పుణ్యము గణ్యము, అట్టిచో, అనేక దీపముల వెలగించి సహాయ మొనర్చిన యానగరవాసులు ధన్యులు దీనికంతయు కారణభూతులగు బసవేశ్వరులు ధన్యతములు. వీరిట్టి గణార్చన లనేకము చేసి యుండిరి. శూన్యసింహాసనమను పేరున ఏక శిలానగరమున నొక సింహాసనముకూడ కట్టించిరి. వీరితాతా గారగు రాజలింగారాధ్యుల వారి దగ్గరనుంచి నేటివరకును కూడ, జరుగుచున్న గణార్చనా శూన్య సింహాసనా మహోత్సవ ములకును, అన్నప్రదానమునకు, మితిలేదు. చీమలకు పంచదారయు, కుక్కలకు రొట్టెలను బండ్లమీద పెట్టికొని పంచి పెట్టిరనినచో వీరిపూర్వుల యన్నప్రదాన మెంతని వర్ణింతును?

బసవారాధ్యులవారు, జనగామ నగరు, నిరువురు పండితులకు, ఒకగాయకునకును, సింహ తలాటపు మురుగులు వేసిరనినచో, వీరిత్యాగము విషయమై యింతకన్న చెప్పదగినది యేది?

ఈ పుణ్య పురుషుని చరిత్రము, ప్రత్యేకముగా వ్రాయవలయును గాని యింతటితో గాదు. కాన, ప్రస్తుతము, అపరబసవేశ్వరావతారమని మాత్రము వచించుచు నింతటితో విరమించుచున్నాడ.

సంపాదకులు.

సమాప్తము.



శ్రీశివాయ గురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.

సంపుటము. 3 | క్రోధన నామసం॥ పుష్య శుద్ధ పూర్ణిమ. 29—12—25 | సంచిక. ౪

శ్రీ వీరభద్రాష్టకం.

శ్లో. దక్షాధ్వరధ్వంస నిహారదక్షం । దంభోళి తుల్యాయుధ బాహుదండం
ఘోరోజ్జ్వల న్నేత్రహుతాశనంచ । భస్మానులేపం భజవీరభద్రం. ౧
కంఠాళదండం కఠినోగ్రదంష్ట్రం । కపాలమాలా కమనీయ హారం
కందర్ప దర్పాపహరం త్రిణేత్రం । భస్మానులేపం భజవీరభద్రం. ౨
కాలాంజ నశ్యామల కోమలాంగం । కంఠాంతర వ్యాపిత కాలకూటం
భాగీరథీ చుంబిత మౌళిభాగం । భస్మానులేపం భజవీరభద్రం. 3
పిశాచకోటీ భటసేవ్యమానం । కటీతటీచర్మ పటాభిరామం
కుటీర వాటీవట మూలవాసం । ఫాలాగ్ని నేత్రం భజవీరభద్రం. ౪
మంజీరశింజారవ మంజుపాదం । గుంజోపమారం భోజ మణీంద్రహారం
కంజాత సంజాత వికాసవక్త్రం । భద్రాక్షమాలం భజవీరభద్రం. ౫
భూతేశమీశం భుజగాధినాథం । వినాశితాశేష పురప్రతాపం
ఉన్మీలితాక్షం ఉరగేంద్రభూషం । భావాంతరస్థం భజవీరభద్రం. ౬
జగత్పవిత్రం జగతామధీశం । బాలేందుజూటం ఫణిరాజభూషం
సహస్రబాహుం సనకాదివంద్యం । బ్రహ్మాండమాలం భజవీరభద్రం. ౭
రుద్రం రౌద్రావతారం హుతవహనయనం । చోర్ధ్వకేశం సుదంష్ట్రం
వ్యోమాంగం భీమనేత్రం । కిలికిలిరభస జ్వాలమాలా వృతాంగం.
భూతప్రేతాధి నాథం । కనకమణిమయ ఖడ్గపాత్రే వహ...
పంచైకాస్యైక వీరం త్రిభువన నమితం । ధ్యాయ...

శ్రీ షట్స్థలగతి · కంద

భక్తస్థలం.

(తాలపత్ర గంథంబుల నుండి.)

శ్రీమదనాది విముక్తంభక్తం। ప్రేమకళా సంయుక్తం భక్తం
ఉత్సాహ గుణాసక్తం భక్తం। కుత్సితకర్మ విముక్తం భక్తం
లోకాచార విరక్తం భక్తం। లోకానుగ్రహ శక్తంభక్తం
స్నిగ్ధ వచస్సంపృక్తం భక్తం। వ్యగ్ధఘృణా నత్యుక్తం భక్తం
వేదాంత రహస్యోక్తం భక్తం। బోధాఖ్య శ్రీయుక్తం భక్తం
ధర్మారం భోద్యుక్తం భక్తం। నిర్మలమతి సిద్ధిక్తం భక్తం
ఆర్జితభూరి విరక్తం భక్తం। నిర్జితవేలా (హే)దిక్తం భక్తం
మంగళతర సద్వృత్తం భక్తం। అంగసుసంగ నివృత్తం భక్తం
ఆచారాశ్రిత చిత్తంభక్తం। శ్రీచరంతుష్టి సువిత్తంభక్తం

మహేశ్వరస్థలము.

శ్రీలింగ నిష్ఠాగరిష్ఠ మాహేశ్వరం। శీలవ్రతక్రియా శ్రేష్ఠ మాహేశ్వరం
పారిరబ్ధ పర్యంతకారి మాహేశ్వరం। సారసజ్జన మనోహారి మాహేశ్వరం
ఉక్తగ మనద్వితయవంత మాహేశ్వరం। వ్యక్తగమనద్వితయశాంతమా
హేశ్వరం
వీరవ్రతంమహోదారిమాహేశ్వరం। పారలౌకిక సౌఖ్య(జ్య)కారిమాహేశ్వరం
శ్రద్ధాపరం సత్యశుద్ధ మాహేశ్వరం। సిద్ధగురులింగ సన్నద్ధ మాహేశ్వరం
తృష్ణాతరంగ గుణహీన మాహేశ్వరం। కృష్ణకర్మాదికాదీన మాహేశ్వరం
శస్త్రతరవరబుద్ధి హస్తమాహేశ్వరం। అస్తిభానైకవిశ్వస్త మాహేశ్వరం
అన్యచింతాతీతధన్య మాహేశ్వరం। సన్న్యాయమార్గిజనమాన్య మాహేశ్వరం
ఏకాగ్రసంగతశివాత్మ మాహేశ్వరం। నైకవతిదృక్ప్రపత్యాత్మమాహేశ్వరం

ప్రసాదిస్థలం.

...లింగ సావధాని సుప్రసాది। పాశమోచన క్రియాభిమాని
శివ్య సుప్రసాది

...ప్రసాది

సాంద్రతర విలసదహం సయాత్త సాధక ప్రసాది
దృశ్యమాన సర్వరూప సుఖసమర్ప ణప్రసాది రస్యమాన సర్వసౌఖ్య రస సమర్ప ణప్రసాది
దివ్యతర సుగంధ సుఖసమర్పణ ప్రియప్రసాది, భవ్యతర విశిష్టసర్వగుణ గణాశ్రయప్రసాది
దేశికప్ర సన్నభా వభా జనస్థ లప్రసాది, శ్రీశివాతి శయకృపా సముద్రభూ తల ప్రసాది
చారుతర చరాభి మాన లింగలాలి తప్రసాది, సారసారభూతపాత వారిజాలి తప్రసాది
పావనప్రసాద సౌఖ్యతత్వకోవి దప్రసాది, కేవలావధాన గుణనిరస్త దుర్మద దప్రసాది
శుద్ధసిద్ధ సుప్రసిద్ధ తత్వసుఖమ యప్రసాది, వేద్యమానతను గుణప్రహరణని ర్ద యప్రసాది
సూతకభ్రమావికల్ప జాతనిగ్ర హప్రసాది, వాతపిత్తలక్షణప్ర పీతనిగ్రహప్ర సాది.

ప్రాణ లింగి స్థలం

శ్రీమన్ని రూఢగా,ఢా నుభవదివ్యప్ర, భామయని రాసయ,ప్రాణలింగేశ్వరం
వ్యామోహరూఢ ఫల,కామసంహారివి,శ్రామవిద్యామయ,ప్రాణ లింగేశ్వరం
అంగలింగోద్భవ, స్థలపరి జ్ఞానపా,రంగ తనుసంగ త, ప్రాణ లింగేశ్వరం
అంగస్థలం జీవ,లింగం శివేతి వి,ద్యాంగ నాలింగిత, ప్రాణ లింగేశ్వరం
దేహోహమింద్రియా,ణ్యాహమితివికల్పసం, దోహసంహారక,ప్రాణలింగేశ్వరం
సోహంశివోహం శి,వోహమితినిత్యంస,మాహిత్యోచ్చారక,ప్రాణలింగేశ్వరం
మంగళ మనోహస్త, సవ్యాగ్రధరమహా, లింగ స్వరూపక, ప్రాణ లింగేశ్వరం
భృంగచంపక వతా, త్మజ్ఞానపారవ, త్సంగతాలేపక, ప్రాణ లింగేశ్వరం
హృద్యశివయోగని, ష్ఠాంతరసమాధినిర, వద్యానుభావక, ప్రాణలింగేశ్వరం
భిద్యతే హృదయేతి, బోధితామ్నాయసం, శుద్ధవపురగ్రిస్థి, ...
ద్వైతమిథ్యా శుష్క, వాద గాఢ ధ్వాంత, శీతలాంశు...
స్థితపరమాద్వైత సద్భక్తి ...
సత్యవిజ్ఞాన మయ, సద్గురు కృపా...

కృత్యకర్తా కృత్య, కర్మ పాశచ్ఛేద, నాత్యధిక విద్యక, ప్రాణలింగేశ్వరం
జీవన్ముక్తో భవిష్యతీతి శృతివచో విశేషార్థక, ప్రాణలింగేశ్వరం
వ్యావహారిక దృష్టి,సత్య సద్భావమాయా విలాసాత్యయ, ప్రాణలింగేశ్వరం
నిత్యాంతరలి శోక,మాత్మ విత్స్వాయమితి, శృత్యర్థకీర్తిత, ప్రాణలింగేశ్వరం
ప్రత్యక్షభూత ని, ర్మలజీవలింగ సం విత్తిసహావర్తిత, ప్రాణలింగేశ్వరం


శరణస్థలం.

శ్రీపరమానందోదయశరణం, వ్యాపితగగన మహిమానిధి శరణం
నిజలీలా పరివర్తిత శరణం, త్రిజగజ్జన సంకీర్తిత శరణం
సర్వానుగ్రహ మిత్రం శరణం, సర్వైశ్వైక్య కళత్రం శరణం
నిర్భీత సిరావరణం శరణం, గర్భీకృత పురహరణం శరణం
స్వచ్ఛందాచార పరం శరణం, స్వచ్ఛతరజ్ఞానక శరణం
పరమాకాశ శరీరం శరణం, పరతత్వైకాకారం శరణం
స్వవినోదామృత పిండం శరణం, శివసుఖరత్న కరండం శరణం
భక్తిపిచేష్టిత భోగం శరణం, త్యక్తవిషయసంయోగం శరణం
స్వయమేవ స్వవిలీనం శరణం, జయజయ జయశబ్దాశ్రియ శరణం

ఐక్యస్థలం.

శ్రీమన్నస్సంగం లింగైక్యం, వ్యోమాతీతాంగం లింగైక్యం.
సుమహద్భావ కరం లింగైక్యం, సమరసరూప ధరం లింగైక్యం
పరతర వస్తుబీజం లింగైక్యం, పరిపూర్ణ నిరంజన లింగైక్యం
నష్టాష్టవి ధార్చన లింగైక్యం, షట్స్థల బ్రహ్మార్ణవ లింగైక్యం
నిశ్శేషం నిష్కల లింగైక్యం, నిశ్శబ్దం నిష్కల లింగైక్యం
బహిరంతర శూన్యం లింగైక్యం, ఇహపర లోకాన్యం లింగైక్యం
[illegible]రోదధ వర్తిత లింగైక్యం, హిమకరశిఖ యోగక్రమ లింగైక్యం
[illegible] లింగైక్యం, వినమితగణరాజం లింగైక్యం
సాక్షాద్భైపుటపతి లింగైక్యం.

సంపూర్ణము.



శ్రీశివాయ గురవే నమః

శైవప్రచారిణి.

మాసపత్త్రిక.

సంపుటము. 3 { క్రోధన నామసం॥ మాఘ శుద్ధ పూర్ణిమ. 28—1—26 } సంచిక. ౫

పరశివస్య పంచ వింశతి లీలా నిర్ణయః

శ్లో. మహేశమూర్తే స్సంజాతాః। పంచవింశతి మూర్తయః
తస్యోర్ధ్వ వదనాజ్జాతా। స్సుఖాసీనాదిపంచచ.
సుఖాసీన శ్చంద్రచూడః। వృషారూఢో నటేశ్వరః
ఏకపాదాభిధః పంచమూర్త యస్తస్య కీర్తితాః. ౧

మహేశ్వరుని వలన ౨౫ మూర్తులావిర్భవించినవి. ఆ ౨౫ లీలలును ఏముఖమునుండి యెన్ని వచ్చినవియుం జెప్పం బడుచున్నవి. పరశివునికి నయిదు ముఖములు గలవు. అందు- ఊర్ధ్వమగు నీశాన వదనమునుండి ౧ సుఖాసీన లీల- ౨ చంద్ర శేఖరలీల 3 వృషభ వాహన లీల ౪ నటేశ్వర లీల ౫ ఏకపాదలీల- అనునైదు మూర్తులు (అనగా లీలలు) బయలు వెడలినవి.

శ్లో. తస్యప్రాగ్వద నాజ్జాతా। మహాలింగాది పంచచ।
మహాలింగా కృతిశ్చాధ। జలంధర వధస్తథా
తతశ్చక్ర ప్రదానశ్చ చండేశ్వర వరప్రదః
విఘ్నరాజ ప్రసాదిచ। మూర్తయః

ఆమహేశ్వరుని ప్రాఙ్ముఖమగు తత్పురుష ముఖము నుండి ౧ మహాలింగ స్వరూప లీల- ౨ జలంధ రారిలీల- 3 చక్రప్రదాన లీల ౪ చండీశ్వర వరప్రదాన లీల- ౫ విఘ్నేశ్వర ప్రసాదలీల- అను నైదు మూర్తు లుదయించినవి.

శ్లో. అఘోర వక్త్రాత్సం జాతాః కాలాద్యా స్సప్త మూర్తయః
కాలారిః కామదహనః వీరభద్రో నృసింహాజిత్
అఘోరో భైర వశ్చైవ దక్షిణామూర్తి రేవచ. 3

ఆ శంకరుని దక్షిణమగు అఘోర ముఖము నుండి ౧ కాలారి లీల- ౨ కామారిలీల- 3 వీరభద్రావతార లీల- ౪ శరభావ తారలీల- ౫ అఘోరలీల ౬ భైరవ లీల ౭ దక్షిణా మూర్తిలీల అను నేడుమూర్తు లవతరించినవి.

శ్లో. చతుస్సోమూర్త యస్తస్య వామాంగా దేవనిర్గతాః
అర్ధనారీశ్వర స్సోమస్కందః కల్యాణ సుందరః
ఉమామహేశ్వ రశ్చేతి చతుస్సోమూర్త యఃక్రమాత్. ౪

ఆ మహాదేవుని వామదేవ ముఖమునుండి ౧ అర్ధనారీశ్వర లీల ౨ సోమస్కందలీల 3 కల్యాణ సుందరలీల ౪ ఉమామహేశ్వరలీల అనునాలుగు మూర్తు లుద్భవించినవి.

శ్లో. సద్యోజాత ముఖాజ్జాతా శ్చతుస్సోమూర్త యశ్చతత్.
కాలకూటా పహరణం గజాసుర వధస్తథా
మహాకిరాత వేషశ్చ తథాత్రిపుర సంహరః. ౫

ఆసర్వేశ్వరుని సద్యోజాత ముఖము నుండి ౧ విషధర లీల ౨ గజాసురారిలీల 3 కిరాత లీల ౪ త్రిపురారిలీల అను ౪ మూర్తులు జన్మించినవి. అన్నియుగలిసిమొత్తము౨౫లీలలుమహేశ్వరుని వలనజన్మించినవి. ఈ౨౫ లీలలనుప్రాతఃకాలము నస్మరించిన వారికి సర్వ పాపములు నశించి సకల శ్రేయంబులుచేకూరును.

ములుగు లింగయ్య శాస్త్రి
ఆర్షాయుర్వేద వైద్యశాల
యీామని.

...కు లాతా!

...లీలలను గూర్చి విశదముగా మల్లి కార్జున పండితా రాధ్య చరి...
...సుంధు పాల్కురికి సోమనా రాధ్యులీక్రింది విధముగ

——: పంచవింశతి లీలలు :——

లలితతదీయ్య లీలామహత్వంబు - నిలనెన్నరాదన్న నెట్టులంటేని * యాకులత్వ ముబొందు నమృతాంశుగాంచి - యాకళదాల్చుట యదియాది లీల - దయతో డ నళిదక్షు తనయవరించి - ప్రియుడయియుండుట రెండవలీల - పౌనరద్వితీయ్య శంభుని వృషభేంద్రు - మనువాహనము సేత మూడవలీల - కుటిలు గజాసుర సూలార్చిఁ ద్రచ్చి - నటనకుజొచ్చుట నాల్గవలీల - ప్రియవివాహోత్స వాభిరతి భవాని - నయువరియించుట నైదవలీల - హరిశవంబునుదొంటి యజకపాలంబు నరిగియరిగి దాల్చు టారవలీల - హరిపుత్రుగాము నేత్రానలశిఖల - నెరియించి మించుట యేడవలీల - కడగి శ్వేతున కయికాలునిద్రవేలు - మిడిలోనజాపు టెన్మిడియవలీల - ముక్కంటి చిచ్చునముప్రోళ్ల నేర్చి - మిక్కుటమగుట తొమ్మిదియవలీల - హరిబట్టికిట్టిన యాజలంధరుని - బరిమార్చి పేర్చుట పదియవలీల, యెన్నియహంబ్రహ్మ యన్నదచ్చిరము - గొన్నభాతి పదనకొండవ లీల - ఖండితామరదక్షు ఘనవీరభద్రు - చండశౌర్యంబు పంద్రెండవలీల - యదిగాక శరభమై హరినిహరించి - ముగముబొందుట పదుమూడవలీల - యెలమిమైసర్ధ నారీశ్వరత్వంబు - నలిధరించుట పదునాల్గవలీల - రసికత వెలయ గిరాతావతార - మొనగదాల్చుట పదియేనవలీల - ఘనతరంబగు నట్టికంకాళవేష - మనువు గాల్చుట పదియారవలీల - నచ్చినచండీశు నకుప్రసాదంబు - నిచ్చుటయగుబదియేడవలీల - జగములుగాల్చు విషముదాల్చినకల - మిగులగాచుట పదేన్మిదియవలీల - హరికిచక్రింబు నేత్రాబ్జంబునిచ్చు - చరితమేకోనవింశతియగులీల - విఘ్నేశునతిదయా వృత్తిసర్వాను - భఘ్నుగాజేయు టిర్వదియగు లీల - లలినుమాస్కందాదులకు దమ తత్వ - మొలయజెప్పు టిరువదొకడగు లీల - దయనేకపాదావ తారంబుదాల్పు - క్రియయదియిర్వదిరెండగు లీల - పన్నగా సజహరి ప్రభృతులుగొల్వ - మున్నిక్కియిరువది మూడవలీల - మునులశ్రీ దక్షిణా మూర్తిఁ వేషంబు - నను ప్రోచు టిరువది నాల్గవలీల - కలితవిహార లింగస్వరూపంబు - నలిదాల్చు టిరువదేనవలీల ॥ పండితా - వాద్ర్ప.

భక్తులారా!

ఈవ్విపడ చదివిన ప్రతిమానవునికి పరశివునిలీలలు [illegible] డగట్టక మానవు. అట్టి లీలామయుని సకల [illegible] తరించుదురు గాత.

207 పట్థ్సల విధానము. కన్నడ తా గూఢూరి రాజమల్లయ్యగారు.

208 చిన్మయాదీక్ష. సం తా వీరభద్రా రాధ్యులు ...

209 శివసహస్ర నామములు. సం తా స్కాంద పురాణాంతర్గతం ...

2 0 పూర్వశైవ దీక్షావిధానము. } ... ...

211 మంగళ హారతులు. } ... ...

2'2 ఆశ్వలాయన గృహ్యసూత్రము. తా ఆశ్వలాయనుడు.

213 శివానుభవ సూత్రముసటీక. సం తా మామందలవీరభద్రకవి. కామగున్దుగ్గయ్యగారలచ్చుపేట

214 శివకర్ణామృతము. సం తా అప్పయ్య దీక్షితులు ...

215 శైవధర్మములు. తె సం తురిమల్లరామనకవి ...

216 ఉపదేశ కాండము. తె తా కోడూరివెంకటాచలపతి తాటికొండబంగారయ్యగారు

317 శైవధర్మములు. తె తా

218 శివానుభవసూత్రముసటీక సం తా మామందలవీరభద్రకవి ...

219 సూతసంహిత పద్యం తె మెట్టుసోమనాధుడు ...

220 లింగార్చన- అఘోరకవచం సం తా ... ...

231 సదాచారనిరూపణము. } సం తా ... ...

222 సాంగ్రామనిరూపణము. }

333 వీరభద్ర విజయము- } తే సం పోతన ...

224 నీలకంఠ పురాణము. తే ద్వి మల్లికార్జునశివయోగి స్వంతం

225 వీరశైవ దీక్షాబోధ సం ద్వి పిడుపర్తి బసవనకవి మల్లంపల్లిలింగమూర్తిగారు

226 బసవ విజయము. తా తుమ్మలపల్లి నాగభూషణకవి చెంచల్లనాగయ్య తోట్రాయ

227 అనుభవ సారము. తా —

228 బసవపురాణము. తా ...

229 అమరము. తా ... ...

అమరుడు

230 వివాహ సంకల్పము. తా ...

231 రామాయణము. తా ... ...

రెల్లంకిపరిమళయ్యగారు నెల్లిమఱ్ఱ

232 చమత్కారశ్లోకములు. తా ... ...

233 గోపద్మవ్రతకల్పము, తా భవిష్యోత్తరం ...

234 యమకృష్ణ సంవాదము. తా ... ...

[illegible]5 శంకాసమాహిత రహస్యం తా — ...

[illegible]త ఖండనం తా — —

[illegible]వ్యం తా విద్యార్థులు —

[illegible]తా జ్యోతిశ్శాస్త్రము. పండితారాధ్యుల లింగమూర్తిగారు

యామని. స. శే.

శ్రీ శివాయ గురవే నమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక

సంపుటము. ౩ | అక్షయనామ సం॥ చైత్ర శుద్ధపూర్ణిమలు. 27. 4. 26 | సంచిక. ౭

ఇష్టలింగాష్టకం

శ్లో. శివ లింగ ప్రతీ కాశం శాంకరం దేవ పూజితం
నాదో జ్వాల శిఖా కారం స్వేష్ట లింగ మహం భజే. ౧
శాంభవీముద్రి కాధారం కేవలం కుంభ పూరితం
మారుతం మానసోద్ధారం స్వేష్టలింగ మహం భజే. ౨
నానాంతే లింగ సంచారం భాసురాంతర్వ్య వస్థితం
లోచనాంత సమా యుక్తం స్వేష్టలింగ మహం భజే. ౩
పంచా కాశ మహా రూపం పంచాచార ప్రకాశితం
పంచాక్షర మహా రూపం స్వేష్టలింగ మహం భజే. ౪
తారక బ్రహ్మ సంచారం బహిస్తారక గోచరం
కుందేందు పూర్ణసద్రూపం స్వేష్టలింగ మహం భజే. ౫
చరా చరస్య సంకాశం శివరూపం చిదాత్మకం
దృశ్యాదృశ్య స్వరూపేణ స్వేష్టలింగ మహం భజే. ౬
శ్రీలక్ష్మీ [illegible] మకర [illegible]
క్రియాధారం గుణాకారం స్వేష్టలింగ మహం భజే.
సకలం నిష్కలం యస్య సదా శైవ [illegible]
సర్వమూర్తి [illegible]

ప్రాణలింగాష్టకం

శ్లో. జీవాధారం శివాధారం జ్ఞానాధారం పరాత్పరం
సర్వవ్యాపకమంత్రార్థం ప్రాణలింగ మహం భజే. ౧
ప్రాణానాం గమనోరం గంగు దుర్లింగిం చరాగమం
హంసమంత్ర చిదాకారం ప్రాణలింగ మహం భజే. ౨
సర్వేంద్రియ గుణాతీతం మానసాది మనోలయం
జాగ్రత్స్వప్న సుషుప్త్యతం ప్రాణలింగ మహం భజే. ౩
చైతన్యం శాంతరూపంచ మంత్రార్థం మాతృరాజితం
చిన్నాదం చిత్కళాబిందు ప్రాణలింగ మహం భజే. ౪
సర్వాక్షర మయాధారం బిందురూపం మనోలయం
చంద్ర మండల మధ్యస్థం ప్రాణలింగ మహం భజే. ౫
హ్రీంకార మధ్య సంకాశం ఓంకారం లింగరూపకం
శివశక్త్యై ద్వయాకారరూపం ప్రాణలింగ మహం భజే. ౬
సుషుమ్న కోల రంధ్రస్థం ఘోషణం జ్యోతిరూపకం
బాహ్యాంతరంగ సంబంధం ప్రాణలింగ మహం భజే. ౭
నిష్కళం నిశ్వాసం ధ్యానం శాంతం యోగ విరాజితం
సాంతం సుస్థిర సంభూతం ప్రాణలింగ మహం భజే. ౮

భావలింగాష్టకం

శ్లో. భావాతీతం శుభానందం మండలత్రయ మధ్యగం
లింగత్రయం త్రిలక్ష్యాంతం భావలింగ మహం భజే. ౧
నిర్గుణం నిర్మలం రూపం నిరాకారం నిరంజనం
నిరాధారం చయస్యోక్తం భావలింగ మహం భజే. ౨
వీర భద్రం మహా రుద్రం మంగళం జంగ మోదితం
లోకాలోక సమాక్రాంతం భావలింగ మహం భజే. ౩
శివయోగం చిదానందం శివరూపం చిదాత్మకం
[illegible]సూక్ష్మ కళాధారం భావలింగ మహం భజే. ౪
[illegible] లింగం సోమతత్వ గుణాన్వితం
[illegible] భావలింగ మహం భజే. ౫

చిన్మా శాంతిస్థలం జ్యోతిరమే తత్త్వ పరాత్పరం
మహా నాద కళా బిందుం భావలింగ మహాంభజే ౬
ఆత్మతత్త్వయు సదాశివం లింగత్రయము గుణాన్వితం
శక్తిత్రయము మహా పీఠం భావలింగ మహాంభజే. ౭
ఆత్మజ్యోతి చిదాకాశం త్రివేణీ సంగమోజ్జ్వలం
త్రికూట స్థాన సంకాశం భావలింగ మహాంభజే. ౮

వీరేశ్వరస్తోత్రం

శ్లో. ఆధారాగ్ర త్రికోణగో జ్వలమహా దీపప్రభా భాస్వరం
భాస్వద్భ్రా స్ఫుర వహ్నిచంద్ర సహితం లక్ష్మీయు బిందూర్ధ్వగం
బిందూర్ధ్వా మృతభాః దివ్యనిల సత్త్వాంతాగ్ర సమ్యక్స్థితం
శ్రీవీరేశ్వర పాదపద్మ యుగళం వందే శంకాశ్వితం ౧
ఆధారాగ్ర సుషుమ్న నాళవిల సత్త్వాంతానితే నాశ్రితం
శ్రీమన్మానస బిందుమధ్య వికసత్పద్మ క్రమం చారిణం
పరాపింగళ మధ్యగోపుర సదాకారాగ్ర సంధాయకం
శ్రీవీరేశ్వర పాదపద్మ యుగళం వందే శంకాశ్వరం ౨
ఆధారాంబుజ కర్ణికార గళితా శ్వాసాద బిందాన్వితం
నాసాగ్రస్థిత లోచనోత్సవ కైలాస ధామ కందరోదయం
పాషాణాసన సమానసం యుతగతా రూపా తాను సంధాయకం
శ్రీవీరేశ్వర పాదపద్మ యుగళం వందే శంకాశ్వితం ౩
ఆధారాదిన వాంబుజోజ్జ్వల కళాసం కోణకా గ్రస్థితం
నామాన్యష్ట కళాస మన్మథల సత్త్వాగాది శాస్త్రాంచితం
పంచాశద్వ్య మలచ్ఛ దద్విగుణితం సహస్ర కోట్యుజ్జ్వలం
శ్రీవీరేశ్వర పాదపద్మ యుగళం వందే శంకాశ్వితం ౪
ఆధారాంత సహస్రమధ్య జనితజ్ఞా సూర్యవహ్ని త్రయం
వ్యాప్తం ధ్యానప చాపస స్థిత మహా చిద్బిందు నాదోజ్జ్వలం
సర్వోద్ధోర్ధ్వత కోణషట్కవిసత్త్వాపాద పంచాక్షరం
శ్రీవీరేశ్వర పాదపద్మ యుగళం వందే శంకాశ్వితం
ఆధారాగ్ర యుగాష్ట కోణసగుణ గ్రాహక బిందాం
భ్రూమధ్యాం చితరంధ్ర మందిర కళాకో

సారాశ్లిష్ట విధాన గుహ్యక పరజ్యోతిర్మహాత్మాలా ప్రస్థితం
శ్రీనీకేశ్వర పాదపద్మ యుగళం వందే నిశం శాశ్వతం ౬
ఆధారాకీర మూల వర్ణ విభవ వ్యాప్త్యై క్షేయ మధ్యాంబుజ
ప్రాసాదాగ్నిసు శక్తి సంయుత కళానందోద్య మన్మండితం
మేరోరగ్ర గతంతరంగ విలసచ్చిద్రూప సింధూజ్వలా
శ్రీనీకేశ్వర పాదపద్మ యుగళం వందే నిశం శాశ్వతం ౭
ఆధారాబ్జ కటాహ కంకణాల సత్పంచాన నేత్రాసనం
ధ్యానాధ్య స్ఫటికేందు మంటపగత స్థాణుచ్ఛటా మండితం
చిన్ముద్రాది సమస్త భేద దళకం త్రిద్వాదశాంత స్థితం
శ్రీనీకేశ్వర పాదపద్మ యుగళం వందే నిశం శాశ్వతం ౮

మలుగు లింగయ్యశాస్త్రి. యీమౌని.

గ్రంథ స్వీకారము.

ఈక్రింద నుదహరింప బోవు గ్రంథత్రయమును కార్యాంతర మున ఈమనికి వెళ్లినపుడు, తత్స్థానీయ వాస్తవ్యులగు అత్తలూరి సూర్యనారాయణ గారిచే మాయభిప్రాయ ప్రకటనార్థమై యొసంగ బడినవి. మాయభిప్రాయమును నిట ప్రకటించు చుంటిమి.

పౌండరీక మాహాత్మ్యము — వెల 0-6-0

ఇది తెనాలి రామకృష్ణకవి ప్రణీతమగు పాండురంగమాహాత్మ్యమను పద్య కావ్యమునందలి పుండరీక చరిత్రయు క్షేత్రమహిమయు గద్యరూపమున వ్రాయబడినది. మాతృక యందు క్షేత్రమహిమా ప్రతిపాదకములగు నితిహాసము లింకను ఉన్నను ద్వితీయాశ్వాసము వరకే యనువదించుట గ్రంథకారకుల సంకుచితబుద్ధిని సూచించుచున్నది. శైలి కొంచము ప్రౌఢమైనను బాలురకుగాక పాఠకలోక హృదయా నందకరమై విలసిల్లెడిని.

ఆంధ్ర నైషధ సారము. — వెల 0-12-0

ఇయ్యది మహాకవి శ్రీనాథకృత శృంగార నైషధమునకు గద్యరూపకము. చక్కని యనువాదము గద్యరచన యెంతయు మనోహరమై సలక్షణమై విలసిల్లుచున్నది. అనువాదము మూలానుసారముగా నుండుటయే గాక రసవంతముగా నున్నది. మధ్యమధ్య మూలగ్రంథమందలి పద్యములు చేర్చుట యనువాదమునకు వన్నెదెచ్చు చున్నది.

సుగుణమణి. — వెల 0-6-0

ఇది నవీన సంఘ లోకసాంఘిక నవల. ఇందలి కథాసంవిధానము పాత్ర పోషణము మ [illegible] రచనము శైలిసులభమై బాలబోధకముగా నున్నది.

[illegible] గ్రంథములు వలయువారీ క్రిందిచిరునామాకు వ్రాయవలయును.

అత్తలూరి సూర్యనారాయణ గారు
ఈమని మద్దికాల పోష్టు. గుంటూరు జిల్లా

శైవప్రచారిణి.

మాసపత్రిక.



సంపుటము. 3 | అక్షయ నామ సం॥ వైశాఖ శుద్ధపూర్ణిమ. 27 5-26 | సంచిక. ౮

ములుగు మృత్యుంజయారాధ్యులు

పండిత వంశమని పేర్వాసికెక్కి గాంచి మహారాజ కవి సభాసరోవరంబుల మరాళంబుల గతిమన్నలంది విశేష మాహాత్మ్య సద్గుణ ప్రసక్త మహాపండితులు సయితము గురువుగ సంగీకరింప ప్రచండ యశో విఖ్యాతులై యేతద్వాళ కవి చంద్రుని పాపయారాధ్యుని కాలము దనుక వేమనారాధ్యులు, ప్రస్తుతము ములుగు వారను గృహనామము గల వేమనారాధ్య వంశమందీ మహనీయులగు మృత్యుంజయారాధ్యులు జన్మించిరి. ఈపండిత శిఖామణి వీరమ్మాంబకు, బసవారాధ్యులకు పుత్రుడు. వేదభాగవతాది స్తోత్రప్రబంధమాల శతాధికముగ రచియించిన మహాకవి శిరోమణి యగు పాపయారాధ్యుల సోదరుని పుత్రుడు. ఈమహాకవికృత్యాది పీఠిక యందు,

గీ. ఉభయ భాషా రస జ్ఞుడై యభినవముగ, నిందునందు ప్రబంధంబు లేర్పరిచిన
మత్పితృవ్య మహాకవి, మాన్యచరితు, పాపయారాధ్యు బలుమారు, ప్రస్తుతింతు

అని తన పితృవ్యుని స్తోత్రము చేసి యున్నాడు. వీరు, వేమనారాధ్య వంశోద్భవులును, ఆపస్తంబ సూత్రులును, కౌండిన్య సగోత్రులు నైయుండిరి. వీరు సంస్కృతాంధ్రముల యందు సమానసాహిత్యము గల వారు వీరిచే రచింపబడిన కావ్య రత్నములు. గౌరీ పరిణయము_ మలయాచల ఖండము ను... జిల్లుచున్నవి. మరియు, అగస్త్య లింగ తారావళి, యనెడు ...

అగస్త్యేశ్వర స్వామిపై ౧౭ సీస పద్యముల వ్యాఖ్యానముగ నింపు లొలుకు పలుకులతో విరచించెను- ఈపద్యములు వరంగల్ యందలి ఆంధ్రాభ్యుదయ పత్రిక యందు ప్రకటింప బడినవి. గౌరీపరిణయంబు నిర్వచనంబుగను- శృంగారాది రసవిశేషంబులచే సరస హృదయానురంజకంబుగను మరియు శాంతిపరప్రసాదుడగు మహాకవి కాళిదాస విరచితంబగు కుమార సంభవము ననుసరియుగు నాంధ్రీకరణమై- యుభయ భాషా పద ప్రచారంబులచే బుధజనానందకరమై విరాజిల్లుచున్నది. కుమార స్వామి కరుణచే కవిత్వము గాంచ గల్గిన యిట్టికవి శిఖామణి కవిత్వము మృదుమధురముగ యున్నదని వేరుగ చెప్పవలెనా. ఆంధ్రీకరణమున కొకయుదాహరణ పొందుపరచుచున్నాడ.

కుమార సంభవము.

శ్లో. అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా హిమా
లయో నామ నగాధిరాజః। పూర్వాపరౌ
వారినిధీ విగాహ్య స్థితః పృథివ్యా ఇవ మానదండః॥

గౌరీ పరిణయము.

గీ. వెలయు నుడుదెస యందలి, విబుధమూర్తి। మంచు మల్కయ స్పేరిటి మలలరాజు। తూర్పుబడమర కడలుల, త్రోడ బెరసి। పుడమి గొలిచెడి కోలగఱ్ఱ, పోల్కినిగుల.

మలయాచల ఖండము నాకు లభింపమిచే దానిని గురించేమి యువ్రాయనైతి. అకటా! నూరు సంవత్సరములకు పూర్వమందు కవిత్వమందు ఘనతనొందిన యిట్టికవి శిఖామణి గ్రంథములు కొన్ని ముద్రణావస్థకునోచుకొనకయు మఱికొన్ని పునర్ముద్రణాపేక్షగల్గియు, నుండుట శోచనీయముగదా! పీఠిగ్రంథములే నిప్పురు గప్పిన నిప్పులై యుండ, చారిత్రిక శాంశములు బయలు బడుటెట్లు. ఆహా! కన్నులునిప్పి చూడ మనమత మందలి విద్వాంసుడ చేరచియింప బడిన గ్రంథములు శిథిలావస్థను చెంది,నామ మాత్రావశిష్టమై యున్నవిగదా! కావనో మహాశయులారా! గ్రంథ రాజంబుల నుద్ధరింపుచు గ్రంథకర్తృ చరిత్ర చాత్ర్యముల బయలు పరచుదురు గాక యని విన్నవించుచున్నాడ.

ముదిగొండ. రామలింగం.

(శైవసభా యుగమునుండి.)

శ్రీశివాయగురవేనమః.

శైవప్రచారిణి.

మాసపత్రిక.



సంపుటము. 3 { అక్షయ సం॥ జ్యేష్ఠ శుద్ధపూర్ణిమ. 24-6-26 } సంచిక. ౯

కలిప్రభావము.

సీ. శివ పూజ నొకపూటఁ * జేయ నేరక చల్ది
కూడు భుజించెడి * గుణియొకండు
భస్మంబు నుదుటను * బాగుండదని తిల
కంబు నుదిద్దునా * గరికుఁ డొకడు
రుద్రాక్షల ధరింప * రోతయౌనని హేమ
నిగళంబు ధరియించు * నిపుణుఁడొకడు
లింగంబు జూచి య * లింగులు నగుదురం
చని జందెమున కట్టు * చతురుఁ డొకడు
గీ. సంధ్య వార్చినజపమును * సలుపఁ గలుగు
పుణ్యమేమి? ఫలంబేమి? * ప్రొద్దుబోక
సేయు పనులని దూషించు * శ్రేష్ఠుఁడొకఁడు
బయలు వెడలిరి కలిరాజు * బంటులగుచు

శైవ పండిత మహాసభ

స్వస్తి శ్రీ సుదక్షయ నామ సం॥ర జ్యేష్ఠ శు॥ ౧లు, మొదలుకొని ౫ గురువర కు శైవపండిత మహాసభ సికింద్రాబాదు సమీపమునందుగల [కవాడిగూడెం) లోని శంకర స్వాములవారి మఠమునందు, కీ॥ శే॥ బెలిదె రామన్నగారు కట్టించిన హాలులో జయప్రదముగ జరిగినది.

పలువురు పండితులు మాహేశ్వరులు విచ్చేసిరి. మతవిషయముల నేకము లు చర్చించి తీర్మానింపఁ బడినవి. శంకరారాధ్య స్వాములవారి యనుగ్రహముచే నేమో! గాని, సభ శాంతముగా, ముందుగాబోవు సభలకాదర్శకముగా జరిగినది. ఇజ్జతాసార్ రాజా కందుకూరి బాలసూర్య ప్రసాద రావుగారు, సభికుల ప్రార్థన నుద్రోసి రాజనిక అధ్యక్ష పీఠమ లంకరించి తమయుదార భావముచు వెలిబుచ్చిరి.

శివభక్త శిఖామణి యగు మ. రా. ప్రొద్దుటూరి వీరన్నగారు, పండిత సభా సమావేశమునకై ౩౦౦ రూపాయిలనొసంగిరి. బ్ర॥ శ్రీ॥ ముదిగొండలింగయ్య శాస్త్రిగారు, పండితులకు శాలువల నొసంగిరి. ఈసభా సమావేశ ప్రధాన, కారకులును, శైవమతాభిమానులును, ఆహ్వానసంఘాధ్యక్షులును నగు బ్ర॥ శ్రీ॥ శివపుష్పు రాజయారాధ్యులవారు, శైవులకు(ఆరాధ్యులకు) శ్రమలేకుండునటుల, భోజన ఉపహారాది సౌకర్యంబుల నొసంగి, తమకు మాహేశ్వరు లందు గల యవ్యాజభక్తిని ప్రకటీకరించిరి. మరియు సభాంతమున పండితులకు రానుపోను రైలు ఖర్చు నొసంగి సత్కరించిరి. ప్రతిసంవత్సరము, పండిత మహాసభ జయప్రదముగ నిట్లే జరుగుటకు, శంకరుని కనేక శరణుల సమర్పించు చున్నారము.

సమ దర్శిని.

ద్వైవార పత్రిక.

బ్రాహ్మణే తరుల పురోభి వృద్ధికొరకు.యీపత్రికా కార్యస్థానము యిటీవలనే స్థాపింపఁబడినది. ' ' సమదర్శిని " యను పేరుతో ప్రతి మంగళ శుక్రవారము లందును ప్రకటింప బడు చుండును ప్రత్యేక ప్రాతినిధ్యావశ్యకతను గూర్చియు, బ్రాహ్మణే తరుల సాంఘిక మత రాజకీయాది యధికార సంపాదనమును గూర్చియు, కృషి వాణిజ్య శిల్ప పరిశ్రమలాది చేతిపనుల పెంపొందించుటయును గూర్చియును ఇందు చర్చింప బడుచుండును. ఈపత్రిక వివిధజాతి, మత, కుల, శాఖ, వృత్తులకు చెందిన హిందూ ప్రజలప్రాంతం త్రయము నరికట్టని విధమున దేశమునకు స్వాతంత్ర్య సామ్రాజ్య ప్రాప్తికై కృషిసల్పు చుండును. ప్రతివారికిని సులభముగ నుండునటుల చందాచౌకచేయ బడినది. సం॥రము1- కిపోష్టు ఖర్చులతో రు 5-0-0 లు మాత్రమే. కోరినవారికి మాదిరి పత్రిక ఉచితముగ పంపబడును. మిక్కిలి తక్కువ ధరగల యీపత్రికను దేశాభిమానులెల్ల ఆదరించి చందా చేరిమా యుద్యమమునకు తోడుపడ కోరుచున్నాము.

"...ని " సంపాదకుడు. ఇట్లు విన్నవించు విధేయుడు,

...న దాసు. పింజల సుబ్రహ్మణ్య శెట్టి.

శ్రీ శివాయగురవేనమః.

శైవప్రచారిణీ.

మాసపత్రిక.



సంపుటము. ౩ | అక్షయ సం॥ ఆషాఢ శుద్ధపూర్ణిమ. 25-7-26 | సంచిక. ౧౦.

మానసోల్లాసము



శ్లో. అయే! భ్రాతశ్చేతః పరమము పదేశంశృణుమమ। స్మరారేరర్చాయాంపటుషు కరణేషుస్మర ఫలం। తదైషాం ప్రేష్యాణాము పరతికృతి శ్రాంత మహతి త్వయి కేవలశ్వాస ప్రశమ సమయే కిన్ను సుకరం ॥౧॥

అవ॥ బుద్ధిమనస్సుతో నిటుల చెప్పుచున్నది.

నాసోదరుఁడ వగునో చిత్తమా! ఉత్తమ మగునా యుపదేశము వినుము. ఎందుకుఁ జెడి పోయెదవు. ఈశ్వర పూజ నొనర్ప నీయింద్రియములకు శక్తి యున్నపుడే దాని వలన వచ్చు ఫలంబును విచారించు కొనుము. మరణకాలమున నీకు గలిగిన శ్వాస నీభృత్యులగు నింద్రియంబుల శక్తిని బాపి, తానుశమించి పోవుచుండఁగా, నీయొక్కనిచేఁ జేయఁదగిన దేదియు లేమచని పోవు నపుడందరికి శ్వాస గలుగుటయు ఇంద్రియంబులు శక్తి హీనములై యుండుటయు. ఆశ్వాస,శమించగనే ప్రాణముపోవుటయు లోక ధర్మము. కావునో మిత్రమా! అట్టి సమయమున నీవొక్కని చేత కాదగిన కార్య... దు. సుమా! గానయిపుడే విచారించు కొనుము.

శ్లో. అతిస్ఫీతా స్ఫీతాన పిశిఖరిణః పశ్యచలితాః క్షయాంతం కాలం వాకిసలయ మృదు స్థాస్యతి వపుః। అపా శేస్మిన్ముష్ణ జానుయి హృదయ శంభోర్నకురుషే। కృపే ధృత్తైలభ్యా కథయజడ తాత్రాప కరణం. ॥౨॥

తా. ఓహృదయమా! చూచితివా! పచ్చగా నున్నగొప్పగొప్ప వృక్షములు కూడ కుంగుటి వేరుతో కూలి పోవు చుండగా, చిగురు టాకువలె మిక్కిలి మృదువైన యీశరీర మెంత కాలము నుండగలదు? ఓమూఢుడా! యీజన్మమునసీ వీశ్వరుని పూజింపకచో, తిరిగి నీకు- పరమేశ్వరారాధనముచేసి తరించుట కిట్టి ప్రధాన సాధన మెప్పుడైన లభింప గలదా?.

శ్లో. ఇదం సజ్జీభూతం కృత మిదమిదం కార్యమధు నేత్యయం వ్యర్థారంభ ఃతనబలమ నశ్యామ్యతి కదా। సఖల్వా గంతా తే శివభజన కార్యే ష్యసమయః సముద్యన్ని ఘోమజ్వల దశనిపాత ప్రతినిధిః. ॥౩॥

తా॥ ఇదిసిద్ధిమైనది. ఇదిచేయవలెనని. ఇదిచేయ వలయును. అని యెప్పుడు తలంచు చున్న, నోమనమా! ఈవ్యర్థ ప్రయత్న మెప్పుడు లేకుండ బోవుచున్నది? ఎప్పుడును యేదియో కొంతపని యుండియే యుండును. నీవిటుల శివభజన విషయమై కాలయాపనము చేయు చుండగనే, పిడుగు పడ్డటుల గొప్ప ధ్వనితో ఆ దుష్కాలము అనగా మరణ కాలము రానే వచ్చును గదా! నేనేమి చేయుదును?.

శ్లో. ఇదానీ మత్య ల్పేష్వపి హృదయ కార్యేష్వపి మహా ఇయా న్వ్యాసంగ శ్చైనకలయ సిచిత్త స్మరరిపు। అహోనీ తే వైవస్వత భటచ మైః ప్రాణనికరే (దుష్కర్మ సనచల నార్ధిసమయే।) కియానా గంతా తే శివ. శివ ఇతోస్మైవభవతా॥౪॥

ఓహృదయమా! అత్యల్పములగు కార్యము లందును నీకింతటి వ్యామోహము గలదుగాని, ఆచంద్ర శేఖరుని స్మరణ యనినచో నీకంత తలనొప్పియేమి? అయ్యో!యమ భటులచే ప్రాణములు గొనిపోవు చున్నపుడు నీకు తోడ్పడి నీతో వచ్చువారెవరు లేరు సుమీ!.శివ, శివ, సర్వేశ్వరు డగునా యీశ్వరు స్మరింపుమని చెప్ప లేక నాప్రాణము విసిగి పోవు చున్నది గదా!

శ్లో అమే చేత శ్శాస్త్రా ణ్యధిక మవగాఢా స్యపి ముధా। నయ ద్వావి సజ్జేథాః పశుపతి పదాంభోజ యుగళే। తదిత్థం భోక్తవ్యం ఖలు పునరపి ప్రేత్య ...మనసే మహాదుఃఖం వర్ణగ్రహణ సమయో పక్రమమిదం. ॥౫॥

...మనమా! పశుపతి పాదారవింద స్మరణలేక నీవెన్నిశాస్త్రములు

లనా మూలాగ్రముగా చదిసినినను వ్యర్థమేసుమీ! ఏలయనః- ఎన్నిశాస్త్రము ల నభ్యసించినను- మాటిమాటికి నీవీజగంబున సుకృత దుష్కృత విశేషంబున ననేకజన్మల నొందుచు, ఈరీతిగాఁ బ్రతిజన్మయందును మహాదుఃఖ మనుభవింప వలసినదేగదా!

శ్లో. అమీ చేత్పు త్రాద్యా స్తవభృశ తర ప్రేమ విషయా భవిష్యంతో నస్యుః కిము జడ తథా భావిజననే। స దైవ త్వయ్యేవం సముపజని తక్షేత్ర జగతః కదాశంభో శ్చింతా భవతి భవ భీతి ప్రమథనీ. ॥౬॥

ఓజడమా! నీకీజన్మయందు- కళత్ర పుత్రాదులెల్లు అత్యంత ప్రేమపాత్రులయిరో; అట్లే రాబోవు జన్మయందు వారు కారాయేమి? ఈవిధముగా నెల్లపుడు దారాపుత్రాదుల మోహమును వలయందుజిక్కికొన్న నీకు సంసార మహాభయ వినాశకమగు నీశ్వర చింత యెప్పుడైనను గలుగుట కవకాశము న్నదా?

శ్లో. అనాపృచ్ఛ్యజ్ఞాతీ నవశరుద మోచ్యార్ఘ నయనా న్గతిం కాంవాగంతే త్వ తికరుణన్యగే విలుతితాః।అవశ్యాగం తవ్యాం తవఖలు హితానామపి పురః తదద్యైవ స్నేహం త్యజహృదయతే వ్వర్పగిరి శః. ॥౭॥

ఓ హృదయమా! నేత్రములుబ్బ కన్నీరు మున్నీరుగా గార్చుచుఅయ్యో! మాకేమి దారి చూపించితిమి. నీకెట్టి గతి సంభవించినది" అని యతికరుణముగా రొమ్ము బాదుకొనుచు తలపగులగొట్టుకొనుచు- భూమిమీద పొర్లాడుచు దుఃఖించెడి కళత్ర పుత్ర జ్ఞాతి బంధు, పరివారములతో నొక్కమాటయుఁజెప్ప నవకాశములేక వారు చూచుచుండగనే నీ వవశ్యము వెళ్లవలసి యుండునుగదా? కాన, ఆసమయమున వదిలిపెట్టక తప్పని స్నేహమును ఈరోజుననే వదిలి ఆశంకరుని స్మరించి ముక్తినొందుము.

శ్లో. కియంతో నాభూవన్ హృదయ పరమప్రేమ విషయాః పురాజన్మ స్వద్య క్వ కథమితి జానాసి కిముతాః । వృథా మోహం బంధుష్వహిత పరిణామం త్యజ సుధీః యథా సేవా దోషాత్స్మరసి సకదాచి త్స్మరఃపుం. ॥౮॥

పూర్వజన్మములందు మిక్కిలి ప్రేమించిన విషయము లెన్ని లేవు? వాటిలో నొక్కవిషయమునైనా ఓచిత్తమా? యిప్పుడు ఫలాని స్థలమున నేను పుట్టితిని. ఫలానివారు నాబంధువులని నీవు చెప్పగలవా? ఆ బంధువు లాదు లేని పోని మోహము నేల పొందెదవు. ఇది యంతయు వ్యర్థముసుమా? పూ... మున భ్యస్తమగుటచే నీ జన్మమున బంధుమిత్రాదుల ప్రేమించ...

వా దోష సమాగతము. ఇకనైన నను ఆ గంగాధరుని స్మరింపుము.

శ్లో. త్వయా గర్భే మాతుర్యది హ జని తం చింతిత మభూత్తదా లోకే స్వాంతశ్శ్రయ భవ మకార్యే త్యజ రుచిం । గతో దూరం మూర్ఖః కళవఖలు విత్తార్జనధియా చ రే త్వైరం త్యక్త్వా ప్రభువరమహో (మృశా) దానరసికం. ॥౯॥

ఓ స్వాంతమా? తల్లిగర్భమున నున్నపుడు నీవెట్టి చింతను పొందితివో, దానినైన తలంచి శంకరుని నాశ్రయింపుము. ధనమెంత కావలయుననినను అంతయునొసంగు ప్రభువుండగా విత్త సంపాదనమునకై యేమూర్ఖుడైనను దూరదేశమునకు జనుట కిచ్ఛయించునా?

శ్లో. అపథ్యా హారాదే రపి తవ కియన్మా నస భయం । ముహూర్తావస్థాయి జ్వరజఠర భారాది కరణాత్ । అముష్మా దశ్రాంత ప్రవితత భవవ్యాధి జననా న్మహేశో వైముఖ్యా త్కిమితిన భయం కించిదపి తే. ॥౧౦॥

ఓ మనమా? క్షణకాలముండెడి జ్వరము కడుపుబ్బరము మొదలగు వ్యాధులు గలిగినప్పుడు అపథ్యాహారాదుల వల్లన నీ కెంతటి భయము– నీ కెంతటి విచారము జనించుచున్నదో; అందులో ఆవగింజంత మాత్రముగూడ ఎడతెగని భవ వ్యాధియందు మహేశ్వర నామస్మరణము లేనిచో సంభవించునని తోచుట లేదుగదా?

శ్లో. ఇయంతం కాల తే నియత సహవాసేన జనితా కిమీష న్నాస్త్యంతః కరణ మయి సౌహార్ద కణికా । యథేచ్ఛం భ్రాతస్త్వం విచర విషయారణ్యకుహరే స్మర శ్రీ పాదాబ్జం సకృదపి పురారే రనుదినం ॥౧౧॥

ఓ యంతఃకరణమా? ఇంతకాలమునుండి నీతో సహవాసము చేసినను నాయందు కొంచెమును సౌహార్దము దయించ లేదుగదా? ఓసోదరా? విషయారణ్యకుహరమునందు నీవు యథేచ్ఛగా సంచరింపుము. కాని నేను చెప్పుమాటయొకటి గలదు. ఏదియన– ప్రతిదిన మొకసారియైన యా పురహరుని పాదారవిందముల స్మరింపుము.

శ్లో. స్థితోస్మి త్వద్వశ్య శ్చిరమపి తథైవం తవ కృతే మదర్థాసు స్థాణో ర్హృదయ పరిచర్యాసు విముఖః ఇదానీం నిర్విణ్ణో స్త్వమహ ముపగత స్తేస్య సమయో య ఆత్మన్యవ్యాస్థా జహాతి సుహృదర్థే కృతధియః. ॥౧౨॥

ఓ హృదయమా? ఇంతకాలమునుండి నీకొరకు ఆపరమేశ్వర పరిచర్యా[illegible]నై నీకు దోసిలొగ్గియుంటిని. నీకా? సమయము దగ్గరకు వచ్చినది. నే [illegible]ట్లను నిర్విణ్ణుడనై పోయితిని. బుద్ధిమంతులు– స్నేహితు

ని కొరకై ప్రాణములందు గూడ తీపియుంచుకొనవు గదా?

శ్లో. ఉపాయం తే చేతః పరముపదిశామి స్మరరిపోః పదాంభోజ ద్వంద్వే పరవశత యాఽఽస్వ సువిరం।అవశ్యం గంతవ్యాం స్మర ముహు రతర్క్యాం పరమనాం దశామంత్యా మంత ర్ద్వధుగణయో గస్థిరతరాం. ॥౧౩॥

ఓ చిత్తమా? నీకొక మంచియుపాయము జెప్పెదను ఏమనగా:- నీ వెప్పుడును స్మరహార పదారవింద స్మరణచే బరవశుఁడవై యుండుము. పిడుగు పడిన టుల తలవని తలంపుగానే ముహూర్తమున- ఆయంత్య దశవచ్చునో అపుడవశ్యము విలంబముచేయక జనవలయునని నిశ్చయించుకొనుము.

శ్లో. అనర్థే ష్వర్థేష్వ ప్యధిక చపలా నతృప్తృధుకా నతృప్తానత్యర్థం నహిసమను వర్త స్వస తతం। అశ క్యంతే శంభో ర్భజన మను రుద్ధ్యైవ మనుచిం। కైపేక్షైవో పాయస్తవ హృదయ తేషా ముపశమే ॥౧౪॥

అనర్థకార్యములందును అర్థములందును మిక్కిలి చంచలములై నవియు తృప్తిలేనివియునగు నింద్రియములను బాలకులవెంబడి యోమనమా?, యెల్లపుడు పోకుము. వాటి ననుసరించి పోయినచో నీశ్వరభజనము నీకెప్పటికిని నశక్యమే. ఇంద్రియములు స్వాధీనములైన తరువాతనే యీశ్వరసేవ చేయుదునని తలంచకుము. అవి మరణ సమయమున గాని చలించక శాంతింపనేరవు. ఇంద్రియ శాంతి గలిగినచో నీవును పేక్షించుటయగాని యేమియు చేయజాలవు సుమా?

శ్లో. చిరా త్కశ్చిద్వ్యాధ శ్శివ ఇతివసత్యద్రిశిఖరే సమేమాయీభూత్వామతి మహార దృఢ్ధాం సుఖనిధిం। సలగ్నశ్చే ద్దైవాత్క్వచన పథిపాశై స్స్మృతిమయై స్సఖేతంబధ్నీయా హృదయని భృతం దాస్యతి పునః ॥౧౫॥

ఓ హృదయమా? అద్రి శిఖరమునందు చిరకాలమునుండి శివుఁడను వ్యాధుఁడొకఁడు వసించుచున్నాడు. ఆతఁడు నెమ్మదిగా మాయఁజేసి సుఖనిలయమగు నాబుద్ధిని నపహరించినాడు. నీమార్గములో దైవవశమున నాతడు చిక్కినచో స్మృతిపాశములతో నాతని బంధింపుము. అప్పుడు కాని నీమనోరథము నెఱవేఱదు. అనగా నీవీశ్వరునిస్మరించిననే నిచ్చటనేయుండెదనని భావము.

శ్లో. బహిస్త్వం వైరాగ్యం ప్రకటయ పరంలౌకిక కృతిష్వ వర్జ్యం స్థైర్యం త్వాం భజ పశుపతేః పాద్ధ కమలే। వితే షుస్నిహ్యంతీ। మిహాబ హిరసారై రభినవై ర్ఘనే బద్ధాసంగాం గణయ క్షపణే వార వనితాం. ॥౧౬॥

అవ॥ బుద్ధిచెప్పిన మాటలకు బుద్ధితెచ్చికొని మనస్సు విన యమునను నిటుల చెప్పుచున్నది.

ఓ సుబుద్ధీ నామాటవినినీవిచ్చట నేయుండితరింపవేడెన ఎట్లన లౌకిక కార్యములందు బాహ్యమందును రాగమున్నటుల నటింపుము అంతరంగమునన్, ఆశంకరుని యందస్థిరభక్తినిపొందుము. ఎటుల, వేశ్య - బాహ్యభినయములచే విటులయందెంతో ప్రేమయున్నటుల నటించినను, ధనమిచ్చినగాని, సంభోగ సౌఖ్యము నొసంగదో? ఎటుల వేశ్యకు విటులయందు కపటాను రాగమును — ధనమునందు సత్యానురాగమును గలదో అటులే నీవును లౌకికకార్యములందు కృత్రిమానురాగమును ఈశ్వరునియందు అకృత్రిమాను రాగమును వహించి శివానుగ్రహపాత్రురాలవు గమ్ము నేనును నీమార్గమునే యనుసరించెదను.

శ్లో. మహాదేవ ధ్యానాన్మమ శరణ మన్యం న కలయే భవ గ్రాహ గ్రాహోత్కలిత భయవేగావన పటో। ప్రసీద ప్రావీణ్యం త్వమపి పరి గృహ్యాత్యమహతో భయాత్త్రాణం స్వైరం భగవతి నమస్తేస్తు ధిషణే ॥౧౭॥

ఇతి శ్రీమదప్ప దీక్షిత విరచితో మానసోల్లాసస్సమాప్తః

ఓ బుద్ధి! నేనిక మీదమహాదేవుని కంటె నన్యుని సేవించను నాకుశరణము వేరెవరును లేరు. ఆమహాత్ముని ధ్యానముకన్నమఱియొకటియీ సంసారమను మొసలిచే పట్టుకొనబడిన నన్ను దానినుండి తప్పించ లేదని నిశ్చయించి కొంటిని. గావున మహాదేవు నే నిరంతరము తలంచెద. నీవును ననుగ్రహించి మహాభయమునుండి నన్ను తప్పింపుము. రక్షింపుము. నేనీమాట వినవెద? ఓ మిత్రమా నీకు యిదె నా నమస్కారము.

అప్పయ్య దీక్షిత విరచితమగు మానసోల్లాపము సమాప్తము.


ఇది యప్పయ దీక్షిత విరచితము, ఇందు మనస్సునకును బుద్ధికిని సంవాదము చెప్పంబడినది ఉల్లాపమనగా శోకభీత్యాదులచేఁగలిగిన వికృతధ్వనితో జెప్పబడినమాట. ఇచ్చట, బుద్ధి, మనస్సును చూచి "యముశాసన మైనచో, నీవు నిలువజాలవు. శంకరుని స్తుతించి ముక్తినొందుము. నీసహచరుఁడ నైననాకు నిన్నుచూచిన, నీవ్యాపారము చూచిన దుఃఖమును అసహ్యము గలుగుచున్నది. శంకరు నొకమారేని భజింపుమని బోధింప మనంబును జవదాటి కష్టపడి మహాదేవ నామస్మరణమొనర్చిబుద్ధి తరించెను. ఈవిషయమే యిందు జెప్పబడినది. స్నేహితుఁడగు మనస్సును గూర్చి యది నరకమును బొందునే మోయని శోకభీత్యాదులచే గద్గదస్వరమున బుద్ధి చెప్పినదిగాన, దీనికి మానసో[illegible]ను పేరుసార్థకమైనది. మఱియు, బుద్ధి,బుద్ధి చెప్పినమీదట మనస్సున [illegible]గినది గనుక, మానసోల్లాసమనియు చెప్పవచ్చును.

సంపాదకులు.

శ్రీశివాయగురవేనమః

శైవప్రచారిణి.

మాసపత్రిక.



సంపుటము. 3. { అక్షయ సం॥ శ్రావణ శుద్ధపూర్ణిమ. 23-8-26 } సంచిక. ౧౧

సర్వమధుర ప్రశంస.

గీ. సర్వసుమనః ప్రశంసచే జానుమీరు । ధారయొద్దాని విస్తారు సుదారభావ । మమలభావంబు గాంభీర్య మర్థపుష్టి । సర్వమునుమధురమె భళి సర్వమధుర.

గీ. సర్వమున్మధురంబెందు సర్వమునను । మధురమునయ్యది యగునని తోచి యిడిరె । సర్వమధురాఖ్య నీకునో సర్వమధుర । మా! చిరంజీవివై మన్ను మాబిడ్డాన.

గీ. సర్వమధురమ! నీవలె సర్వమధుర । మునఁదగినకృతి రచియింప నలవియగునె । సరసహృదయానురంజన స్రష్టకన్న । నన్యులకుఁగాన గానరా దన్యమెందు ॥

గీ. మల్లుగు ఘోషయారాధ్యుండు మొదటఁగన్న । గద్దపడి బ్రతికించిన ఘనుడు మ్రాగు । రుండు వెంకటప్పయ్యకవి దండిపాడు । సర్వమధురమ! నీయదృష్టము ఫలించె ॥

క. ఆరాధ్యకులమునీయది । యారాధ్యవు నీవునేను నారాధ్యుడనై । న్నారాధించెదననువిడఁ । గారాదో సర్వమధుర కావ్యమెప్పుడున్ ॥

సాధుజన విధేయుడు,

మల్లంపల్లి మల్లికార్జునా

ములుగు పాపయారాధ్య ప్రశంస.

శా॥ ఆరాధ్యాన్వయ రత్నధి ప్రకట కత్నానీక కత్నంబవై
ధీరాగ్రేసర వెంకటాద్రినృప దేదీప్యత్కిరీటప్రభా
నీరాజన్మృదుపాదపంకజుఁడవై నిత్యంబు మెప్పొందు లో
కారాధ్యుండవు సంగమేశ్వరకవీ! యజ్ఞానభూభృత్పవీ!.

సీ. మాలతీసుమముల మాలనందెడు వేళ, తలిరాకు కెంగేల దాలు వేళ
ద్రాక్షాఫలంబులఁ దగ భుజించెడి వేళ, జుంటి తేనియ రుచిఁ జూచు వేళ
కతనాలయపరంజి రవణంబు గొను వేళ, కాంతను ప్రౌఢను గాంచు వేళ
యలకసంతాగమం బలవరించెడి వేళ, పండు వెన్నెలలలో నుండు వేళ

గీ. కాళిదాసకవిత్వంబు గనెడు వేళ, తిక్కనకవిత్వగరిమను దెలియు వేళ,
నీ కవిత్వంబు వీనుల సోకుచుండు, సరసగుణసాంద్ర! సంగమేశ్వరకవీంద్ర!.

మ. అనఘామీకవితావితానపు మహత్వం బెట్టిదో యెట్టి ధీ
ధుని నైనన్ విలపింపఁ జేయు ముని జారుల్ జేయు కూరాత్ముఁగా
గుణికుల్ జేయును బల్లవుల్ మునినొనర్చు ల్ పందను త్యాగిగా వ
ర్ధను జేయుఁ గాగద సంగమేశ్వరకవీ! రాజన్మనీషాకవీ!.

సీ. వెంకటాద్రినృపేంద్ర విద్వత్సభాంభోధి, కరవింద వైరివై యలరినావు
సకలదిగ్రాజసంస్థానపండితపాళి, నోడించి మన్నన లొందినావు
వాణీలసత్పాణి వీణాస్వనము మీరు, పలుకుల కావ్యముల్ పలికినావు
చాముండికాదేవి చరణాంబుజములపై, నిర్మలంబగు నాత్మ నిలిపినావు.

గీ. కలికులవతంసు లభినవ కాళిదాస, యనుచు బాగడగ కీర్తితోఁ దనరినావు
శైవమతమాత్రుసేవను జరపినావు, సరసగుణసాంద్ర సంగమేశ్వరకవీంద్ర!

ఉ॥ ఆరసపోషణంపు సొగసౌ పదగుంభన జృంభణంపుటొ
య్యారము నాశిరీషకుసు మాతిమృదూక్తుల పొంకమాయలం,
కారపు శైవభావముల కమ్మదనంబులు నీకవిత్వమం
దేరహిఁ గాంచఁగా వలెను హీ శివ చోవ్రజ సంగమేశ్వరా.

సీ. శారద చంద్రికాసారంబు హరియించి శాలిబాలను కన చ్ఛవి నిదుర్చి
పాటీరపరిమళ ప్రాభవంబు నడంచి కల్పవృక్షంబుల ఘనత ద్రెంచి
సురనదీపులిసంపు సొంపు నీటను ముంచి భాసురఘనసార పటిమ నొంచి
శ్రీహారావళిక శోరత్వము నణచి మానసౌకంబుల మదముద్రుంచి
కీర్తి నిదిశలందు విస్తరించి, వెలిగియస్త్రాద్రి జేరు రే వెల్గువోలె
... శ్వరాత్మయందు సరసగుణసాంద్ర! సంగమేశ్వర కవీంద్ర!

ముదిగొండ వీరభద్రకవి మాద.ల.

శ్రీ రాజేశ్వరాయనమః.

శైవప్రచారిణీ.

మాసపత్రిక.

అక్షయ సం॥
సంపుటము 3 { భాద్రపద ఆశ్వీజ శుద్ధ పౌర్ణమిలు. } సంచిక ౧౨

విజ్ఞాపన

పాఠక మహాశయులారా!

ఈమాసపత్రిక ఇదివరలోనే బయలుదేర వలసియున్నను,అనివార్యముల గు కారణములచే వెలువడమికి మాపాఠకులు మన్నింతురు గాత.

మేమాశ్వీజశుద్ధ దశమికి పత్రిక బయలు వెడలునని యిదివరలో ప్రకటించియుంటిమి కాని నైజాము గవర్నమెంటు వారిహుకుము రాకపోవుటచేప త్రికను మాచందాదారుల కందజేయమికి విచారపడుచున్నారము.సర్వేశ్వ రానుగ్రహమున నదిత్వరలో తమ కరకమలముల నలంకరింపఁ గలదని మనవి చేయు చున్నారము.

మాపత్రిక ఈమూడు వత్సరములనుండిచేసినభాషాసేవ యేమి!మతసేవ యేమి! అనితరసాధారణము. ఎన్నివత్సరములనుండియో తాలపత్రంబులతమశరీ రంబునుగూడ క్రిమికీటకముల కాహార మొసగుచు నిశ్చల మనంబున తపంబుచే యుచున్న అతిదీర్ఘములు అత్యంత రసపోషక ములు- అఖిలధర్మ బోధకములు అమూల్యములునగు ప్రాచీన నవీన గ్రంథరత్నముల తొమ్మిదింటిని బ్రకటించి నది.

అవియేవియన 1 కాశీసారము 2భద్రాయురుపాఖ్యానము 3విద్యాస్థానవి నిర్ణయము 4 ఉపదేశ కాండము 5 శైవసిద్ధాంత దర్పణి 6 స్కాంద మహా పురా ణము 7 సరసహృదయాను రంజనము 8శ్రీశైలము 9ఆరోగ్య మార్గము- అను నవి.ఇవిగాక కొన్ని రమణీయములగు వ్యాసముల ప్రకటించి- మతసేవయు జేసి ది. ఇది మొదలు గ్రంథమాలగా బయలుదేరి మాచందాదారుల [illegible] చినది. కానమీమనోభి ప్రాయమును దెలియ గోరుచున్నది; [illegible] నిరంతరభాషా దేవతారాధకులును రసికులునగు [illegible]

తమ ముఖ కమలమును జూచుచు నవ్వుచున్నతనను నేలవిడిచి పెట్టుదురు.

ఇది వరలో నైజాము నుండి పత్రికలన్నియు పంపినతరువాత చందావసూలు చేయుచుంటిమి. అందువలనమాకు చాలచిక్కులు గలుగుచున్నవి. కాన యికముందునుండి మా గ్రంథమాలా పక్షపత్రిక చందాదారులచందాను, పక్షపత్రిక 3-4- సంచికలతోడను- గ్రంథమాలా చందాను మా గ్రంథ మండలి మొదటి గ్రంథముతోడను చందా వసూలు చేయ దలచితిమి. కానతాము తమధనము నటుల చెల్లింప గోరెదము.

మేమీపత్రికను స్థాపించి మూడు వత్సరము లయినది. ఈపత్రికతో మూడవ వత్సరమంత మగుచున్నది. మధ్యమధ్య యనేకములగును పద్రవములు సంభవించినను సర్వేశ్వ రానుగ్రహమున నిరంతరాయముగ నియ్యది కొనసాగినది. ఇట్లు నిర్విఘ్నముగా కొనసాగుటకు మేము కారణము గాదు సజ్జనులగు మా చందాదారులే కారణము. ఇకముందునుండియు ఇదిపక్షపత్రికగా మారి భాషాసేవ నింతకంటె ద్విగుణముగ చేయదలంచినది. కానమాచందాదారులు తమముద్దుబిడ్డ మురిపెముల దీర్చుటకై తాముసువర్ణా భరణముల సమర్పించుటయే గాక తమబంధు మిత్రాదుల సహితము ప్రోత్సాహ పరచెదరుగాత. సంపాదకులు.

పత్రికా స్వీకారము.

సమదర్శిని

ఇది బ్రాహ్మణేతరులపురోభి వృద్ధికొఱకు జూలై నెలది 2వతారీఖు నుండి సక్రమముగావారమునకు రెండు పర్యాయములు బయలు వెడలు చున్న పత్రికా రత్నము. ఇందు మనోహరములగు చిన్నిచిన్ని కధలును- భాషా విషయక విమర్శ నము లును- రాజకీయ చర్చలును బ్రకటింప బడుచుండును.

పత్రికా సంపాదకులు- పింజల సుబ్రహ్మణ్య శెట్టిగారు. వీరిదివరలో ఆంధ్ర ప్రకాశికా- న్యాయ దీపికల కధిపతులుగా నుండితత్పత్రికాకార్యముచక్కగా నిర్వహించి యుండిరి. అట్టిలోక విఖ్యాతుల విజ్ఞానమును- సామర్థ్యమును గూర్చి వ్రాయుట చర్విత చర్వణము. పత్రిక సర్వాంగ సుందరమని వయతి శయోక్తి కా ... ఇట్టి అమూల్యమగు పత్రికను ప్రప్రథమమునుండియు మాకంపుచున్నందు ...ము. వారికికృతజ్ఞులము సర్వేశ్వరుని యనుగ్రహమున పత్రిక చిర...

... చందా. 5-0-0 వలయు వారు.

సంపాదకులు, సమదర్శిని, మదరాస్.

శ్రీగణేశాయ నమః.

ఉపోద్ఘాతము

ఆరోగ్యాభిలాషులారా! లెండు లెండు మేల్కొనుడు. కాలమెంత విపరీతమౌచున్నదో గాంచుడు, రోగార్ణవము పొంగిపొరలుచు క్షణభంగురంబగు నీమానవ శరీరమును మునుగునటుల చేయుచున్నది. గాన, శ్లో. దుర్లభో మానుషో దేహః. దేహినాం క్షణభంగురః॥ అనువచన ప్రకారము యెనుబదినాలుగు లక్షల భేదములుగల ప్రాణులలో, మానవదేహము లభించుట కతికష్టము. అటులపూర్వజన్మ సుకృత విశేషమున, లభించినచో, నది క్షణభంగురము గావుననే దానిని, కాపాడుకొనుటకు ఆరోగ్యసాధన సంపత్తులను, దెలిసికొనుట అత్యావసరము. అట్టి ఆరోగ్యముగు శరీరమే, పాపములంత మొందించుటకును, పవిత్రమైన పుణ్యకార్యముల నొనర్చుటకును, ముక్తి జెందుటకును సహాయపడును.

కాబట్టి, ఈమానుష శరీరమును అతిజాగ్రత్తతో కాపాడుకొన వలయును. యిందుల కాయుర్వేదము ప్రధానము. ఈవిషయమున ఆయుర్వేదమునకన్న నెక్కువగ మరేమియు మనకు సాయపడజాలదు. కావున, ఆయుర్వేదజ్ఞానము మానవజన్మమెత్తినవారికెల్ల అత్యావశ్యకము, ఆయుర్వేద మభ్యసించుకొనినచో ఆరోగ్యమును కాపాడుకొనగల సమర్థత కుదురును. అటులగాదేని, సదా, రోగములచే పీడింపబడుచు ధర్మార్థ కామమోక్షాదులకు దూరుడై తుదకు లోక భయంకరమగు, మృత్యువ పాలగును.

శ్లో. రోగాః కార్శ్యకరాః బలక్షయకరాః। దేహస్య చేష్టాహరాః।
దృష్టా ఇన్ద్రియ శక్తి సంక్షయకరాః। సర్వాంగ పీడాకరాః।
ధర్మార్థాఖిల కామముక్తిషు మహా విఘ్నస్వరూపా బలాత్।
ప్రాణానాశు హరన్తి సన్తి యది తే క్షేమం కుతః ప్రాణినామ్॥

సోదరులారా! రోగము ప్రాణులనెట్లు హింసజేయుచున్నదో, చూచితిరా, రోగముచే శరీరము క్షీణించుట బలముతగ్గుట. ఇన్ద్రియముల శక్తి తగ్గుట, శరీరమున, సర్వాంగములయందు పీడగలుగుట, ధర్మార్థ కామములను జేయుటకు వీలులేకుండుట, ఈ మొదలగు, కార్యములును, గలుగజేయుచున్నది. గావున
రు నీరోగానలమున, దహించుటకంటె, ఆయుర్వేదాధ్యయనమ [illegible]
గ్యమార్గావలంబకులై, నాయుర్వేదమందు దెల్పిన [illegible]
కీరారోగ్య ధనాఢ్యుల కాపాడుకొనవలయును.

ఉపోద్ఘాతము.

కావుననో, ఆయుష్కాములారా! నిటుల ఆచరించుట ప్రతి మనుష్యులకును సాధ్యముకాదు, అందువల్ల, వ్యాధులు రావచ్చును, ఆవ్యాధులు పశమించుటకు, నౌషధమావశ్యకము, అట్టి యౌషధము, ద్రవ్యాధీనము, అద్రవ్యము ప్రతిమానవునకు, లభించుటకతి కష్టము "ధనమూల మిదం జగత్తు" అను నార్యోక్తి ననుసరించి, ద్రవ్యము లేక, నెట్టి పని జేయుటకు, వీలుగాదు, గాన, "ధర్మమే జయం" అను నార్యుల వాక్యాను రీతి, ధనికు లందరు, ధనములేని వారలకు గలుగు, రోగనివారణ కొరకు ఆయుర్వేద మతానుసరణి ధర్మవైద్య శాలల స్థాపించి. ధర్మార్థముగ వారలకౌషధముల నిప్పించుచు, రోగ నివారణ జేసి, ఇహమున కీర్తి కాములై, పరమున, స్వర్గవాసు లగుదురు, మరియు, ఇట్టి చికిత్సా ఫలము వలన అనేక సుఖములు గలుగును, నిందుకు, ఆయుర్వేదమున.

(అప్యేకం నీరుజం కృత్వా జంతుం యాదృశ తాదృశం। ఆయుర్వేద ప్రసాదేన, కింనదత్తం భవేద్భువి। కపిలా కోటి దానాద్ధి। యత్ఫలం పరికీర్తితం। ఫలం తత్కోటి గుణితం, మేకాతురం, చికిత్సయా.) అనగా, యెటువంటి రోగినైనా నొకనిస్వస్థునిగ, జేసిన వారికి సకల దానముల జేసినంతటి ఫలము ప్రాప్తించును, కోటి, కపిలగోవులను, దానము జేసినంత ఫలము గలుగును, మరియు,

(అప్యేకం నీరుజీకృత్వా। వ్యాధితం భేషజైర్నరః। ధర్మార్థ కామ మోక్షాణామారోగ్యం కారణం యతః, తస్మాదారోగ్యదానేన, నరో భవతి సర్వదః। ప్రయాతి బ్రహ్మ సదనం, కులసప్తక సంయుతః.) అనగా, రోగికి, ధర్మార్థ కామ మోక్షములకు గారణమైన ఆరోగ్యము, నిచ్చిన వాడగును, గావున, ఆరోగ్య దానముచే, నరుండు, ఎల్లప్పుడు, బ్రహ్మలోకమున, యేడుతరముల దాకా యుండును, అని తెలియు చున్నది, అందువల్ల, ధనము గల ధర్మాత్ము లెల్లరు, ఆయుర్వేద, వైద్యులకు ప్రోత్సాహము చేసి దేశీయ యౌషధముల సశాస్త్రీయముగా తయారు చేయించి, వాటిని ధర్మవైద్య శాలలకిచ్చి, వాటిచే రోగుల రోగముల, నివారింపజేసి, వారలనారోగ్య వంతులుగా జేసి, దానిచే, మీరెల్లరు, దేశోద్ధారకులవుదురని శ్రీధన్వంతరికృపచే, దేశీయ సోదరులెల్లరు సురక్షితముగ యుండగలరని కోరుచున్నాను "సర్వేజనా స్సుఖినోభవంతు.

ఇట్లు

సర్వజనారోగ్యాభిలాషి,

వైద్య" ముదిగొండ చినవీరభద్రయ్య

...ర్వేదా స్థానము. వరంగల్, గిరిమాజిపేట.

శ్రీధన్వంతర యేనమః.

ఆరోగ్య మార్గము.

మొదటి భాగము.

శ్లో. శంఖంచక్రము పయ్యధశ్చ కరయో। దివ్యౌషధం దక్షిణే
వామేనాన్య కరేణ. సంభృతసుధా కుండజ్వ లత్కాపిలం
విభ్రాణః కరుణాకర శ్శుభకర సర్వామయధ్వం సక॥
సర్వం మేదురితం ధినత్తుభగవాన్ ధన్వంతరి స్సంతతః॥

భగవంతునిచే, సృష్టింపంబడిన, పాంచభౌతిక, శరీర, ధారులు, తరించుటకు, ధర్మాది రూపపురుషార్థచతుష్టయంబులాదిమూలంబులు, వానిలోసేవినాచరింపుటకును, దీర్ఘకాల జీవనము, శరీరారోగ్యము, మొదలగు నవి, సాధనంబులు. కావున, ధరను జన్మించిన దేహధారికి, శరీర రక్షణ ముఖ్యకర్తవ్యము.

(ధర్మార్థ కామ మోక్షాణాం శరీరం సాధనం యతః) అనునట్లు, ధర్మార్థకామమోక్షసంపాదనకు, శరీరము, ముఖ్య సాధనము అట్టి శరీరము, త్వగ్మాంసాస్థి శిరా, స్నాయు, రుధిర, శుక్ల, రస, యుక్తంబైయున్న యది, కావున, నీశరీరమును, ప్రయత్నముచే, కాపాడుట మనవిధి, యై యున్నది, యేమన,

(అతో రుగ్భ్యస్తు సంరక్షే నరఃకర్మవి పాకవిత్.) శరీరము రోగములంటకుండ రక్షించుకొనుట మానవులకు విధియై యున్నది, గావున, నెంతటి ధనికుడైన నేమి, నెంత సుందరుడైన నేమి, యెట్టి విద్యాధికుడైన, నేమి, శరీరారోగ్యము లేకున్న, నా ధన సౌందర్య విద్యాయోగములు గాల్పనా, కావున, సకల ధర్మముల చేయ గోరువారు, నారోగ్యము ననుష్టించుట ముఖ్య కర్తవ్యము, అటుగాక, మిథ్యాహార విహారములచే, వాత, పిత్త, శ్లేష్మములు, దూష్యములై ననేక రోగములను, గలుగు నటుల జేయును, నిందుకు,

[మిథ్యాహార విహారాభ్యాం దోషాహ్య మాశయా శ్రయాః। బహిర్నిరస్య కోష్ఠాగ్నిం, జ్వరదాస్స్యుర సానుగాః.] వ్యత్యస్త నాహార, విహారములచే నామాశయగత, దోషములు ప్రకోపించి, రసాది ధాతువులలో చేరి, కోష్ఠాగ్నిని బహిర్గతము చేసి జ్వరమును గలుగజేయు చున్నవి. ఆజ్వరమే, అరోగ్య మునకు భంగము చేయుచున్నవి. మరియు,అట్టిమిథ్యాహార విహారములే, సామాన్య రోగములను కలుగజేయుటయె గాక, దేశకాల ప్రకృత్యాదులచే, భేదము... మనుష్యుల, కొక్కసారి, యొకేవిధమైన వ్యాధులగు, విషమ... కలరా, మసూచకము, నీమొదలగు వ్యాధులను...

ఆయుర్వేద విధి ననుసరించక, దేశకాల ఋతుతత్వమునకు, విరుద్ధముగా, చేయు కార్యములే, రోగము గలుగజేయు, (నారోగ్యమునకు) మూలకారణము, అందుచే, శరీరమునకు, హానిగలుగు చున్నది. గాన, నిక్కలి యుగమున, నన్న పానీయములచే, నీశరము వృద్ధినొందుచున్నది. నిందుకు.

(కృతేయుగే హ్యస్థిగతశ్చజీవ స్త్రేతాయుగే మజ్జగతో విధేయః। ద్వాపరగే మాంసగతశ్చ జీవః। కలౌయుగే త్వ్రిషతి, చాన్నపానే। అనుయుగ ధర్మకీతి.) కృతయుగమున నెము కలునశించు వరకు నుజీవు డుండెను, త్రేతాయుగమున,మజ్జాధాతువ నశించు వరకును, జీవుడుండెను, ద్వాపార యుగమున,మాంసము క్షీణత్వ మొందు వరకు ప్రాణముండెను, యిటుల గాక, నిక్కలి యుగమున,సప్త ధాతువులగు, రసరక్త మేదాస్తిమజ్జాశుక్లములు నశింపు నొందకున్నను,జీవుడుండక, అన్నపానాశ్రితముగ నుండును, అందుచే, అన్న పానీయ ములను, విధ్యుక్తముగా కాపాడు కొనవలయును, అట్లు కాపాడనిచో

(అన్నాచ్చ పానాచ్చ పురీషమూత్రం, పురీష మూత్రాత్ప్రభవంతిరోగాః।) అనురీతి, తత్వమునకువిరుద్ధములగు, అన్న పానములచే, మలమూత్రములు దూషించి రోగమును గలుగజేయు చున్నవి. మఱియు, (యత్పోమం దాగ్న యోగ్రహాసా. హీననత్వానరాః కలౌ.) అనువాక్యానురీతి నిక్కలియుగమున నరులు మందాగ్ని గలవారలై బలహీనులై యుందురు.అందుచే,మిధ్యాహారముచేవ్యాధిగలుగుచున్న

(మిధ్యాహారమన) (అకాలేచాతిమాత్రంచ, అసాత్మ్యంయచ్చభోజనం। విషమంచాపి యద్భుక్తం. మిధ్యాహారస్స వుచ్యతే.) అనగా, అకాలమున అధికముగా, ఆహారము పుచ్చుకొనుటవల్ల, అతిఅసాధ్యమై అట్టిఆహారము విషముహూటచే, నది మిధ్యాహారమన బడును. ఇటులగాకశరీర తత్వమునకు, విరుద్ధముగాని కాలమునందుఅనగా మలమూత్రాదులు బాగుగబైలువెడలివాతాదిధాతువులు, సముతమమార్గములయందుసంచరించుట, తేనుపులు,రాకుండుట నాశీముఖములు శుద్ధంబై బాగుగనాకలిగలుగుట,వాతము అనులోమముగ సంచరించుచు,జాఠరాగ్ని,అన్నాదులనుపాకముచేయుటకుమిగుల సమర్ధంబై దేహము మిగులచులకనగ యుండు నప్పుడు ఆయా ఋతుధర్మరీతిగా యాహారమును భుజించవలయును యిటుల భుజించిన రోగములు దరిచేరనేరవు. యిడియాహారమునకు ముఖ్యమగు కాలము, ఇటులగాక, ఈకాలమునకు నతిక్రమించినది. అకాలమనబడు ...మున భుజించిన యాహారము, పాచకాగ్నికి సకాలమున నందక, ...చినచో, నదివాతముచే దూషింపబడి, అతికష్టముమీద, జీ... ...భుజించినచో సరియైనరీతి ఆహారముజీర్ణించక వి

షమాగ్ని గలుగును. ఇందుకు (అత్యాంబు పానాద్విష మాశనాచ్చ। సంధార ణాత్స్వప్న విపర్యయాచ్చ। కాలేపిసాత్మ్యం లఘుచాపి, భుక్తం అన్నం నపాకం భజతేనరస్య) అనునట్లు విశేషముగా నీరుద్రావుట, ప్రమాణ మునకు హెచ్చు తగ్గులుగను, అకాలమునందు భుజించుట, మలమూత్రాది వేగములను నిరోధిం చుట, రాత్రియందు నిదురించక, పగలునిద్రపోవుట నీకారణముల చేత, సకాల మునందు, సాత్మ్యంబగున, యన్నము లఘువుగ భుజించినను, జీర్ణంబుకాదు. అం దునది రసధాతువుగా పరిణమించక, ఆమస్వరూపమై, నగ్నిమాంద్యమును గలు గజేయుచున్నది. ఆయగ్నిమాంద్యమే, సకలరోగములకు ప్రథమకారణము. ఎం దువల్ల ననగా (అవిపక్వోగ్నిమాంద్యేన, ఘోరసః సనిగద్యతే। రోగాణాం ప్ర థమోహేతుః। సర్వేషామామ సంజ్ఞయా) అనునట్లు అగ్ని మాంద్యము చేత, పక్వముగా నట్టిరసము, ఆమమనెడి పేరు చేతను, సర్వ రోగములకు మొదటికా రణముగ చెప్పబడుచున్నది. గావున, ఈఅగ్నిమాంద్యమే, ఆరోగ్యమునకు భంగ ముగలుగజేయుచున్నది. ఆటులగాక, పైన వివరించునటుల, దేశకాలఋతుతత్వా నుగుణ్యముగా నాహారమును గ్రహించినయెడ అమృతప్రాయమగును. ఎట్లనిన,

(ప్రాణాఃప్రాణ భృతామన్నం తదయుక్త్యా హినస్త్యసూన్। విషంప్రా ణ హరంతచ్చ, యుక్తియుక్తం రసాయనం.) సర్వప్రాణులయొక్క ప్రాణమన్నా శ్రయంబగు యుండుటచే, నన్నమేప్రాణ స్వరూప ... అయినను అట్టి యన్నము ను అకాలమున గాని ప్రమాణాతీతమునగాని భుజించిన ప్రాణములనశింపజే యును. అటులగాక కాలానుసరణిభుజించినయెడ అమృతస్వరూపమగును.మఱియు

(విషంప్రాణ హరంతచ్చ, యుక్తియుక్తం రసాయనమ్) అనునట్లు విష ముభక్షించుటచే ప్రాణములు తొలగును. అయినను అట్టివిషమును శాస్త్రోక్తప్ర కారము సేవించినయెడల నది ఆయుర్బలముల వృద్ధిఁబొందించు నదియై శరీరమునుకా పాడును. అందువల్ల ప్రతి మనుష్యులు (విధినామాత్ర యాకాలె, హితైరన్నైర్య థా బలమ్) అనునట్లు విధిగా ప్రమాణాను గుణ్యముగ, యథా కాలమునందు తత్వాను గుణముగ సేవింపబడిన యన్నము శరీరమునకు బలము గలుగ ... చున్నది. అట్లుగాక, ఆకలి గలిగి నప్పుడు అన్నము భుజించ ... నప్పుడు నీరు ద్రావ కున్నను, వ్యాధి గలుగును. ...

నభుంజీత, తృష్ణార్తోపి ...

గంధరీ.) అనగ, ఆకలిగలిగి నప్పు...

ము గల్గును, దప్పిక గల్గినప్పుడు జలము పానము చేయకుండిన, యెడల, గుల్మ రోగము, జనించును గానవ్యస్త్యస్తా హారములవలననే వ్యాధిగల్గుననినిశ్చయింప బడినది. అటులగాక, ప్రతిదినము, భుజించిన యన్నము, బాగుగ జీర్ణంబై శరీరారోగ్యముగలుగు నిమిత్తము, కొన్ని యాచారములను నాచరించవలయును. (భుక్త్వాశతపదం గచ్ఛే ద్వామ పార్శ్వేనసం విశేత్। శబ్దరూప రసస్పర్శ గంధాంశ్చమనసః ప్రియాన్। భుక్తవానుప సేవేత, తేనాన్నం సాధు తిష్ఠతి.) అనగా, భుజించిన తదనంతరము ౧౦౦ అడుగులు నడచుటయెడమ పార్శ్వమున పరుండినిద్రించుట, మనస్సుకు ప్రియకరమగు, సంగీతము, నేత్రానంద కరమగు, వస్తువుల చూచుట, పరిమళమగు సుగంధ ద్రవ్యాదుల, వాసన చూచుట, నీమొదలగు వీనిచే, శరీరారోగ్యముచే కూరును.

మఱియు, విరుద్ధాహారము వల్లను, కొన్నివ్యాధులు గలుగుచున్నవి.

శ్లో. విరుద్ధ మపిచాహారం విద్యాద్విష గరోపమమ్. అనగా విరుద్ధ మైనట్టి యాహారము. వ్యాధిగలుగుటకును మరణమునకును, హేతువగును. గాన విరుద్ధ మగు ఆహారములను నెట్టిసమయము నందును భుజించ వలదు.

విరుద్ధాహారవిధి.

పాలను పుల్లగనుండు వస్తువుల తోడ, భుజించిన విరోధించు నిందుకు.

శ్లో. సర్వంచామ్లం పయసాసహైక్యం తదుత్తరం వావిరుద్ధమ్.

అను వచనానురీతి నెట్టిసమయ మందైనను పాలుపుచ్చుకొని వెంటనేగాని, లేక పుల్లనివస్తువులను, పుచ్చుకొనిన పిదప, పాలు పుచ్చుకొనుట గాని, విరుద్ధాహార మనబడును మఱియు, మామిడిపండ్లు, రేగుపండ్లు, వెలగపండ్లు, చింతకాయ, పనసకాయ, దాడిమ్మపండ్లు, ఉశిరేకపండ్లు, నారికేళము నీమొదలగుఫలములును, మినుములు. అనుమును కొర్రలు, వరిగెలు, ఉలవలు, నివిపాలతోఁ జేర్చి భుజించిన, విరుద్ధమగును.

మఱియు, పందిమాంసముతో నుడుముమాంసమును పెరుగుతో, దుప్పిలేడి, మాంసములను, బెల్లము, పాలు, నెయ్యి, పెరుగు, వీటిలో దేనితోనైన, ... పెరుగుతోగాని, బెల్లముతోగాని, అరటిపండును భుజింపఁజనదు.

...మందు, పదార్థములను యేకకాలమునందు, భుజింపఁరా...

...నీరు, వీటినిసమాన భాగములుగ గలిపిపుచ్చు...

...రోగములు గలుగ జేయును. ఇందు

కు శ్లో. విస్ఫోటగుల్మమద విద్రధిమేహ యక్ష్మ తేజో బలస్మృతి మతీంద్రియ చిత్తనాశం। కుర్యాద్విరుద్ధ మశనం జ్వరమస్ర పిత్త మష్టాగదాం శ్చమహాతో విష మంచ భుక్తం.

అనగా విరుద్ధమైన యాహారము (విషము తీరుగా) విస్ఫోటకము, గుల్మరోగము, మదము, విద్రధి మేహరోగము, క్షయ రోగములను, గలుగ జేయుట యేగాక, తేజస్సు, బలము, స్మృతి, బుద్ధి యింద్రియమును, చిత్తమువీటిని నశింప జేయును. మఱియు, జ్వరమును రక్తపిత్తమును నుత్పన్నంబు జేయును. మఱియు.

శ్లో. వాతవ్యాధ్య శ్మరీకుష్ఠ మేహోదర భగంధరాః। అర్శాంసి గ్రహణీత్యష్టౌమహారోగాః ప్రకీర్తితా.

అను వచనానురీతి వాతరోగము అశ్మరీరోగము, [మూత్ర మందున రాయిగలుగు రోగము] కుష్టువ్యాధి, మహావ్యాధి ఉదరరోగము భగంధరము, మొలలరోగము, గ్రహణిరోగము, ఈయెనిమిది విధములగు మహా వ్యాధులు గలుగును. గావున, ఇటులపరస్పర విరుద్ధముగల యాహారమును భుజించిన ద్వారమగు మహావ్యాధులకు లోనైతుదకు ప్రాణమును హరించునటుల జేయును.

ఎల్లప్పుడు వర్జించ వలసిన యాహారము.

గడ్డికలసి నదియును, వెట్రుకలు, యున్నదియును, ఈగె మొదలగు జంతువులు, కలసిన దియును, వండిన తరువాత, చల్లారిన, మరల నుష్ణముగ జేయునదియును, విస్తారముగ ఆవకూరలు, మినుములు, నీ మొదలగు వాటిలో జేరినవియును, అతి వేడిగలిగి నదియు, అధికమగు, నుప్పుకలసి నదియు, నగు, నన్నమును, నెల్లప్పుడు, భుజించక, వర్జించనయును, నివి వర్జనీయా హారము లనబడును.

మఱియు, ఋతుధర్మ రీతిగా భుజించక ఆయా ఋతువుల యందు వ్యత్యస్తముగ భుజించిన, ఋతువిరుద్ధమగు, ఆ హారమగుట చేతను వ్యాధిగలుగును,

హేమంత ఋతువు. (మార్గశిర, పుష్యమాసములు.)

ఈఋతువున, మెల్లవారలు, పుష్టిగలుగ జేయు పదార్థములను, గోధుమలు, మినుములు, మాంసము, పాలు, చెరకు రసము, వీటిచే తయారు చే... పదార్థములను, నూతనమైన అన్నమును పాద ప్రక్షాళనాదుల య... నూనె, అరటి, కాయ, కంద, పెండలము, పెరుగు త్రో...

ర ఉల్లిగడ్డ, చింతకాయ, వుశిరికాయ, నిమ్మకాయ, మామిడికాయ, మొదలగు పచ్చళ్లు పాత చింతపండు పులుసు, సంత్రాలు, బత్తై నారింజ పండ్లు, ద్రాక్షపండ్లు, ఆవుమజ్జిగ పెరుగు, నీ మొదలగు వాటిని, జీర్ణశక్తి ననుసరించి పుచ్చుకొన వలయును.

శిశిర ఋతువు. (మాఘ, ఫాల్గుణ మాసములు)

ఈ ఋతువున, గోధుమలు, పాత బియ్యము, పొట్లకాయ, దోసకాయ, పాత చింత పండు, పులుసు, పగలు, చల్ల, రాత్రి, పాలు, కారముతో చేయు పిండి వంటలు, గారెలు గోధుమ పిండితో చేయు పూరీలు, ఫలములు, ఈ మొదలగు వాటిని అగ్నిబలము రీతి పుచ్చుకొన వలయును.

వసంత ఋతువు. (చైత్ర, వైశాఖ మాసములు.)

వసంత ఋతువున, పాతయవలు, గోధుమలు, తేనె, శూలముచే గుచ్చి కాల్చబడిన, జాంగల మాంసము, తియ్య మామిడి పండ్లరసము, మద్యము కాకరకాయ, పొట్లకాయ, నక్కదోసకాయ, వంకాయ, కందిపప్పు, వుశిరికె పచ్చడి, కమలా ఫలములు, ఆవుమజ్జిగ పూరీలు, మొదలగు, నవి భుజించ వచ్చును.

గ్రీష్మ ఋతువు. (జేష్ఠాషాఢ మాసములు.)

ఇందు, మధురమైన యన్నము, జొన్నలు. కందిపప్పు, పూరీలు, గారెలు, సొరకాయ, పండు గుమ్మడి కాయ, దోసకాయ, నిమ్మ కాయ, లేతవంకాయ, పొన్నగంటి కూర, పుచ్చకాయ, వుల్లిగడ్డలు. తియ్య మామిడిపండ్లు, మట్టి ముత్తలోనున్న, చల్లనినీరును పుచ్చుకొన వలయును. వుప్పు, కారము, పులుసు,నీ ఋతువున తగ్గించ వలయును. మరియు లఘువుగ మధురముగ శీతలముగ ద్రవముగ నుండువస్తువులను విశేషముగ భుజించవలయును.

వర్షరుతువు. (శ్రావణ భాద్రపద మాసములు.)

దీనియందు పాతబియ్యము జాంగలజంతువుల మాంసములు కాకరకాయ పొట్లకాయ, చింతకాయ పచ్చడి నిమ్మకాయ దబ్బ కాయ కంద, పెసర కట్టు, ఆవుపాలు, కారపుపిండివంటలు, మజ్జిగ, మామిడికాయ వూరగాయపు [illegible] మరియు నదీజలము త్రాగవలదు. పగలు నిద్రించ కూడదు. [illegible]గత్యము చేయవలయును.

శరదృతువు (ఆశ్వీజ కార్తీకమాసములు)

వర్షాకాలమందగు ఆహారములచేత పిత్తము క్రమముగా వృద్ధిపొందును. అది యీ శరత్కాలమున ప్రకోపించును. అందుచే నీ ఋతువున షాష్టికధాన్యము గోధుమలు, మినుములు, పెసలు, పెద్దజొన్నలు, తమిదలు మొదలగు ధాన్యములును పొట్లకాయ, బీరకాయ దోసకాయ అరటియూచ సొరకాయ బూడిదె గుమ్మడికాయ, మెంతికూర పెరుగు తోటకూర మొదలగు కూరలను చింతకాయ పచ్చడి. వుసిరికె పచ్చడి పాతచింతపండు బఱ్ఱెచల్ల రాత్రిపూట ఆవుపాలు లేకమజ్జిగ(చల్ల) యును, మఱియుగారెలు పూరీలుసిమ్మపండు రసముద్రాక్షపండ్లు బత్తైనారింజపండ్లు సేపుపండ్లు పుచ్చుకొనవలెను. పగలు కొంచము పెరుగును నుపయోగించవచ్చును. మఱియు నీ ఋతువు ప్రారంభమునందు చేదువస్తువులు చేర్చి కాచబడిన ఘృతమును పానముచేయవలయును. తదుపరి శరీరమందు చమటదీసి తదుపరి విరేచనమునకు పుచ్చుకొనవలయును. మఱియు లావుకపిట్ట కపింజలములు జింకలు పొట్టేల్లు శరభమృగములు కుందేళ్లు వీటి మాంసములను ఆహారముగా నుపయోగించవచ్చును.

శరత్కాలమున వర్జనీయములు.

క్రొవ్వు, నూనె, మంచుగడ్డ, వుంగ్రాళ్లు జలచరముల మాంసము తడిప్రదేశములో వసించునట్టి జాతువుల మాంసము ఉప్పుగలపదార్థము విశేషముగ పెరుగుదాగుట పగలు నిద్రించుట తూర్పుగాలి ఎండలో తిరుగుట వీటిని నీఋతువున వర్జించనలయును. మఱియు నాల్గురోజుల కొకసారి నూనె నెయ్యి కలిపి అభ్యంగనము చేసికొనవలయును. మఱియు స్త్రీసంపర్కము ఆరోగ్యవంతులు మూడుదినములకొకసారి చేయవచ్చును. ఉదయము సాయంత్రము శరీర సౌఖ్యము కొఱకు నడవవలయును. సాయంకాలమునందు వెన్నెలను సేవించవలయును. రాత్రియందు శీత మధికముగ నుండును. గనుక రాత్రికాలమందు వెన్నెలను సేవించుట తగదు గాని ప్రదోషసమయమునందలి చంద్రకిరణముల సేవించ వచ్చును.

ఈఋతువునందు ఉదకసేవనక్రమము.

ఈకాలమునందు పగలుసూర్యకిరణముచే తపించబడి [illegible]
ములవలన చల్లనై కాలస్వభావముచేత దోషరహిత[illegible]

న, నిర్విషమైనదియు పరిశుద్ధమ్ముగా నుండునట్టి యుదకమును శరదృతువు నందు "హంసోదకమని" వచించెదరు. అట్టియుదకమును స్నానమునకును పానమునకు నుపయోగించవలెను, ఇయ్యది పిత్త శ్లేష్మములను భంజనము చేయును. సరస్సు తటాకము మొదలగు వాని యందలి జలమ్మును శరదృతువునందు నుపయోగించవచ్చును. (హంసోదకమున) నిర్మలముగా నాకసము వలె తెల్లగా నుండుట వల్లను హంసలకు పానయోగ్యమగుట వల్లను సూర్యచంద్ర కిరణములచే తపించబడి నదగుట వల్లను హంసోదకమని పేరు.

షడృతువులలో షడ్రససేవన క్రమము.

హేమంత, శిశిర వర్ష ఋతులయందు తీపి పులుపు ఉప్పుగల రసములను వసంత ఋతువునందు గాఢమగు చేదు కారము వగరు గల రసములను గ్రీష్మ ఋతువునందు మధుర చేదు వగరు గల రసములను సేవించవలయును.

ఈ ఆరు ఋతువులలో అన్నపానవిధి.

శరద్వసంత ఋతువులలో రూక్షకరమైన అన్న పానములను తరుచుగా పుచ్చుకొనవలయును. గ్రీష్మ శరదృతువుల యందు చల్లదనము గల అన్న పానీయములను గ్రహించవలయును. హేమంత శిశిర గ్రీష్మ వర్ష ఋతువుల యందు స్నిగ్ధమైన (జిడ్డుగల్గిన) అన్నపానీయములను సేవించవలయును. హేమంత శిశిర, వర్ష, వసంత ఋతువుల యందు వేడిగలిగిన అన్న పానాదులను పుచ్చుకొనవలయును.

మరియు సర్వ ఋతువుల యందును పైన వివరించిన ఆరు రసములను పుచ్చుకొనవలయును. అయినను ఆయా ఋతువులలో ప్రాముఖ్యముగా చెప్పిన రసములను విశేషించి పుచ్చుకొనుట విధియై యున్నది.

మరియు (ప్రమాణానుగుణ్యముగ) యే యే ఋతువుల యందెంతయనుకూలమగునో యంతయాహారమును భుజించుటచే మనుజునికి ఆరోగ్యము గలిగి దానిచే బలవర్ణ సుఖాయుష్యములు వృద్ధినగును.

ప్రమాణానుగుణ్యమనగా ఒకడు భుజించుటకెంత ఆహారము వాని శరీరమునకు బాధగలుగజేయక క్రమమైన కాలములోన జీర్ణించునో అంతయే ఆహారమునకు పరిమాణమని తెలుసికొనవలయును.

కావున యెల్లవారలు నే పదార్థముచేత నారోగ్యము చెడక యుండునో ఏది [illegible] పుట్టించక యుండునో అట్టియాహారము నేయుపయోగించవలయును.

[illegible]ముకొరకు విరుద్ధాహారములను వివరించుచున్నాడు.

ఆరోగ్యమార్గము.

అవియేవియన- దేశ, కాల, అగ్ని, సాత్మ్య, అసాత్మ్య, అనిలాదులు, వీటికి విరుద్ధముగా. నాచరించు చుండుటచేతను, వ్యాధిగలుగుచున్నది. వాటినివివరించుచున్నాడను.

(1) దేశ విరోధము

రూక్షముగాను తీక్ష్ణముగా నుండునట్టి పదార్థములనుగలిపిజలములేనట్టి దేశమునందు పుచ్చుకొనుటయును స్నిగ్ధములును (జిగట) శీతవములగు ద్రవ్యములనొకటిగాగూర్చి యనూపదేశము నందుప యోగించుట దేశవిరుద్ధ మనబడును.

(2) కాలవిరోధము.

శీతకాలము నందు చల్లటి గుణముగల వస్తువులును రూక్షముగల వస్తువులను గలిపి పుచ్చు కొనుటయును ఉష్ణ కాలమునందు కారముగల పదార్థ ములను ఉష్ణ పదార్థములను చేర్చి తినుటయును కాలవిరుద్ధ మనబడును.

(3) అగ్నివిరుద్ధము.

జఠరాగ్నికి విరుద్ధములుగా నుండునాహారము భుజించుట యగ్నివిరుద్ధమనబడును. జఠరాగ్ని మందాగ్ని తీక్ష్ణాగ్ని విషమాగ్ని సమాగ్ని యనినాలుగు విధములు వీటిలో దేనికి విరుద్ధముగానాహారముభుజించిననుఅగ్నివిరుద్ధమనబడును.

(4) మాత్రా విరుద్ధము.

తేనెనెయ్యి సమానముగా గలిపి గ్రహించిననది పరిమాణ విరుద్ధ మగుటచేమాత్రా విరుద్ధ మనబడును.

(5) సాత్మ్యవిరుద్ధము.

ఎవనికి కారము ఉష్ణముగా నుండు నాహారాదులుహితముగా నుండునో వాడు చలువగల పదార్థములను తీపు పదార్థములను దినుటసాత్మ్య విరుద్ధమనబడును.

(6) వీర్యవిరుద్ధము.

శీతవీర్యముగల పదార్థమును ఉష్ణవీర్యముగలపదార్థముతోచేర్చి పుచ్చుకొనుటయే వీర్యవిరుద్ధమని గ్రహించ వలయును.

(7) పాకవిరుద్ధము.

విషగుణముగలకాష్ఠములతోపక్వపరచినవస్తువులను, పక్వముగా నట్టి బియ్యమును విస్తారముగా పక్వమై నటువంటి మాడినట్టిన్ని వంటకములు మొదలగునవి పాకవిరుద్ధము.

సంస్కార విరుద్ధము.

ఏవస్తువులని చేర్చివండుటచేత విరోధగుణమును కలుగ జేయుచున్నవోఅవిసంస్కార విరుద్ధమన బడును. అనగా ఆముదము కట్టెకు నెమలి మాంసమా గ్రుచ్చి ఆముదపుకట్టెల అగ్నిచే పక్వపరచిన విషతుల్యమగును. ఇది[illegible] ర విరుద్ధ మనబడును.

పరిహార విరుద్ధము.

పందిమాంసము మొదలగు వాటిని భుజించి

పరిహార విరుద్ధమనబడును. ఉపచార విరుద్ధము.

నెయ్యిని పుచ్చుకొని తదుపరి చల్లనినీళ్లు మొదలగు వానిని త్రాగుట ఉపచార విరుద్ధమనబడును. కోష్ఠ విరుద్ధము.

క్రూరకోష్ఠముగల మనుజునికి మందవీర్యమైనట్టియు భేదనీయగుణము లేనట్టియుమందునతి స్వల్పముగా నిచ్చుటయును అటువలెనె మృదుకోష్ఠముగలవానికత్యంతభేదనీయ గుణము గల్గినట్టి యౌషధము నధికముగా నిచ్చుటయు కోష్ఠవిరుద్ధ మనబడును. అవస్థా విరుద్ధము.

నిదురచే సొక్కుచుండు మనుజునికిని సోమరితనముగా నుండు మనుష్యునకును శ్లేష్మవృద్ధిని జేయు వస్తువుల నిచ్చుటయును శరీర పరిశ్రమ స్త్రీసంగమము అలసట గలమనుజునికివాతమును ప్రకోపింప జేయుపదార్థములనిచ్చుటయును అవస్థా విరుద్ధమనబడును. క్రమ విరుద్ధము.

ఏమనుష్యుడు మల మూత్రములు వచ్చినప్పుడు విడువకను ఆకలి కలిగినప్పు డన్నమును భక్షించక యును నుండునో అదియు క్రమ విరుద్ధ మనబడును.

సంయోగ విరుద్ధము.

పాలుపులుసుగల పదార్థములను కలిపి భుజించుట సంయోగవిరుద్ధ మనబడును. హృద్విరోధము

మనస్సున కిష్టముగానిదంతయు హృద్విరుద్ధ మనబడును.

సంపద్విరుద్ధము.

ఏపదార్థమునందు రసముగలుగక నుండునో రసముగలిగి యుండి పిమ్మట లేక యుండునో కుళ్లి రసము చెడియుండునో అదిసంపద్విరుద్ధ మనబడును.

విధి విరుద్ధము.

భుజించి ఎక్కసముగా నున్నప్పుడేది తినబడునో దానినివిధివిరుద్ధమనబడును

గావున విరుద్ధాహారము ఈప్రకారముగా నుండినందున అతి జాగ్రత్తతో పైనవివరించినటుల, ఆయాదేశ కాలఋతు తత్వాను గుణ్యముగా ఆహారమును గ్రహించిశరీర వృక్షమును గాపాడు కొనవలయును.

శరీరారోగ్యము లేక పోయినచో జీవితముపైయసహ్యపడుచుండుదుముప [illegible]ప్తని జేయలేము. పొట్టపోసి కొనుటకు గూడనశక్తుల మగుదుము. కావుననో ఆరో[illegible]భిలాషులారా! ఆహారవిహారములందు సక్రమ పద్ధతితో ప్రవర్తించి యా[illegible] బొందుదుమ గాత. ఇట్లు

వైద్యవర ముదిగొండ చినవీరభద్రయ్య

[illegible]ఘుకేదాస్థానం గిర్మాజి పేట వరంగల్.

శ్రీశివాయ గురవే నమః

శైవప్రచారిణి.

మాసపత్రిక

సంపుటము. ౩	క్రోధన నామ సం॥ ఫాల్గుణ శుద్ధపూర్ణిమ. 27—౩—2౬	సంచిక. ౬

శ్రీశైలము.

శ్రీశైలం శిఖరేశ్వరం గణపతిం శ్రీహాటకేశం పునస్సారంగేశ్వర బిందుతీర్థ మమలం ఘంటార్క సిద్ధేశ్వరం గంగాం శ్రీభ్రమరాంబికాం గిరిసుతాం ఆరామ వీరేశ్వరం శంఖంచక్ర వరాహ తీర్థమనిశం శ్రీశైలనాథం భజే.

శ్రీశైలము- పురాతన పుణ్యక్షేత్రము. యోగులకావాసము. పుణ్యనదుల కాటపట్టు. త్రింశత్కోటి దేవతలకాలవాలము. మనోహరములగు బహువిధ వనంబులకు జన్మభూమి. లతాసంతాన వేల్లితంబులగు ననేకనికుంజ పుంజములకు నివాసము. క్రూరజంతు సందోహాస్పదంబులగు కారడవులకు నికిపట్టు. ముముక్షువులకు కొంగుబంగారము. ఐహిక భోగంబులగాని, కామితంబులగాని, అభ్యర్థించు నభ్యర్థులకు కల్పభూరుహము. దర్శన మాత్రంబుననే ముక్తి నొసంగు శిఖర రాజమునకు నిలయము.

శిఖరేశ్వర- హాటకేశ్వరాది- దివ్యక్షేత్రములకు కన్నతల్లి. సర్వాభీష్టముల నొసంగు భ్రమరాంబా మల్లికార్జునులకు జన్మస్థానము. స్నానమాత్రంబు[illegible] కల పాపంబుల భస్మంబుజేయు- పరమపవిత్రమైన పాతాళగంగాను [illegible] గొమ్మ. అహా! అట్టిపరమ పుణ్యక్షేత్రమగు శ్రీశైలక్షేత్ర[illegible] భూలోకంబున నేక్షేత్రమునకైన గలదా? [illegible]

శ్రీశైలము.

శ్రీశైలమునకు నాలుగు సింహద్వారములు గలవు. ౧ త్రిపురాంతకము. ౨ సిద్ధవటము. ౩ అలంపురి. ౪ ఉమామహేశ్వరము. ఈద్వారములుగాక ఉపద్వారములు గలవు. ౩౦ యోజనముల పొడవును ౩౦ యోజనముల వెడల్పును మొత్తము ౧౦౦ యోజనముల విస్తీర్ణముగలదై శ్రీశైలక్షేత్రము ప్రకాశించుచున్నది.

దీనికి ౪ శిఖరములు గలవు. ప్రతిశిఖరమందును అనేకలింగములు. అనేకతీర్థములు గలవు. ఇవిస్వర్ణ మయములు. ప్రాక్శిఖరం బఖిలదేవతా వర్గంబునకాలయంబై గాంగేయమయంబై హేమకూటంబన వెలయు. దక్షిణశిఖరం బహోబలంబన మరకత రత్న స్థిరంబై నారాయణున కాలయంబై యుండు. పశ్చిమశృంగంబునంది మండలంబన వజ్రమయంబై నందీశ్వరుని కాలయంబగు. ఉత్తరగోపురంబు సోమేశ్వరంబన గలధౌతమయంబై కుమారస్వామికి నివాసయోగ్యంబై యుండు.

కృతయుగంబున శిలాదుండను నొకమహర్షి శంకరుని గూర్చి ఘోరతపంబాచరించెను. అతని తపంబునకు మెచ్చి పరమశివుడు సాక్షాత్కరించెను. అపుత్రకుండగుటచే శిలాదుండు పుత్రభిక్ష పెట్టుమని యడుగ శంకరుండటులేయని వరంబొసంగి యంతర్హితుండయ్యెను.

శిలాదునకు నందికేశ్వరుండు పర్వతుండు అనునిరువురు కుమార రత్నములు గలిగిరి. వారుదినదినాభివృద్ధినొందిరి. వారిలో ప్రథముండగు నందికేశ్వరుండతి ఘోరమగు తపం బాచరించి శంకరుని ప్రత్యక్షము చేసికొని, ప్రమథగణాధిపత్యమును ఈశ్వరవాహనత్వమును నాతనివలన వరంబులుగా గైకొనెను.

శిలాదుని ద్వితీయ పుత్రుండు నందీశ్వరునివలె పర్వతుండును నతిఘోరమగుతపం బాచరించెను. పాషాణభక్షణమునుగాని, పర్ణభక్షణమునుగాని, శాకాహారమునుగాని, జలాహారమునుగాని, గైకొనక నిరాహారియై తపంబొనర్చెను.

త్రిలోకములాతని తపోగ్నిజ్వాలలచే దహింపబడుచుండెను. త్రిదశులు శంకరునికడకేగి మొఱపెట్టికొనఁ శివుండు పర్వతునెదుట ప్రత్యక్షమయ్యెను. వరంబు వేడుకొనుమనెను.

[illegible]తుండు ధనంబునుగాని, రాజ్యంబునుగాని, యాచించలేదు. కీర్తినిగోర[illegible]నుగోరలేదు. కానియిటులవరంబడిగెను. మహేశా! నేనుపర్వ[illegible]కారంబున నీవుత్రింశత్కోటి దేవతలతోడను ప్ర

మధులతోడను.. సమస్తతీర్థక్షేత్రములతోడను- స్వయంభూలింగ రూపంబున నవత రింపవలయు. సర్వ స్వయంభూ లింగములు- సిద్ధలింగములు- దేవప్రతిష్ఠతలింగం బులు నన్నియు. నాయందేయుండవలెను. మదీయశిఖర దర్శన మాత్రంబుననే జ నులకుముక్తినొసంగవలయును. ఇదియేనాప్రార్థన మనవిపుండక్లే వరంబొసంగె. అది మొదలు పర్వతుండు పర్వతాకారంబుధరించె పార్వతీపరమేశ్వరులు నందే వె లసిరి. అప్పటినుండియె శ్రీశైలమునకు మహిమగలిగినది.

శ్రీశైలమని పేరెట్లు వచ్చినది?

కృతయుగాంతమున సుమతియను పేరుగల మునీంద్రుం డొకడుండెను. అ తనికి " శ్రీ " యనునొక కుమారీరత్నము గలదు. ఆ బాలిక పురాకృత సుకృత ప రిపాకవశమున- అత్యుగ్రమగు తపంబాచరించి పరమేశ్వరుని సాక్షాత్కారము నర్పుకొనెను. శంకరుండు వరంబొసంగెద, అడుగుమనెను. ఆ బాలిక పరమేశ్వరు నిజూచి, భక్తమందారుండనగు నోమహేశ్వరా ! ఈపర్వతమునకు ఎల్ల కాలము నాపేరు ముందునిడి ప్రజలుపిలుచునట్లు వరమనుగ్రహింపు మనెను. శివుం డట్లనే వరంబొసంగి యంతర్హితుం డయ్యెను. అదిమొదలు- పర్వతమును శ్రీపర్వత మ నియు- శ్రీశైలమనియు, జనులువ్యవహరించు చున్నారు.

మల్లికార్జున నామధేయ మెట్లుగల్గినది?

పూర్వకాలమున శ్రీశైల సమీపమున మల్లికాపురంబను నొకనగరరాజ ముకలదు. దానిని చంద్రగుప్తుడను రాజు పరిపాలించు చుండెను. అతనికిభోగము లకు గొదువలేదు. సంపదలకు కొఱంతలేదు. కానిసంతానమునకు మాత్రముకొ అంత గన్పట్టు చుండెను.

అతండీశుని గూర్చి తపమొనర్చెను పుత్రభిక్షనర్థించెను. కాని, శంకరుం డు నీకుపుత్రసంతానము గల్గదనియు, కొన్నిదినంబులకొక సుగుణఖనియగు నొ కపుత్రిక జన్మించుననియు, ఆమెచే నీకుకీర్తిమూలమైనను, నీవంశమునకు కంపయు, గీ ర్తివచ్చుననియు, వచించి యదృశ్యుండయ్యెను.

చంద్రగుప్తుడు పుత్రపత్న్యాలాభమునకై విచారపడెను. కాని ... ము? అతండు శైవసంపాదనమునకై విదేశమునకు జనెను.

చంద్రగుప్తుని సతీతిలకము చంద్రగుప్తుడు దేశాటనమున కేగునపుడు గర్భవతిగా నుండెను. ఆమె నవమాసములు నిండిన వెనుక యొకచక్కని కన్నియ గనెను. పురోహితులు బాలికకు జాతకర్మాది కృత్యములు నిర్వర్తించి చంద్రమతియని పేరు పెట్టిరి.

చంద్రమతి శుక్లపక్ష చంద్రునివలె దినదినాభివృద్ధి గాంచుచుండెను. యౌవనము అంకురించెను, లావణ్యవతియగు నాబాలిక సౌందర్యము రతీదేవిని తిరస్కరించుచుండెను. సకలవిద్యల నభ్యసించెను.

చంద్రగుప్తుడు విదేశములనుండి తిరిగివచ్చునప్పటికి ౧౨ వత్సరము లయినవి. శత్రువులజయించి సైన్య సమేతుడై చంద్రగుప్తుడు స్వనగరమున కరుదెంచెను.

చంద్రమతి తనసఖులతో జని చంద్రగుప్తునకు దనకోమలకంఠమున మధురముగ పాటలు పాడుచు కర్పూరహారతి యొసంగెను. చంద్రగుప్తుడు, తనకూతురని మంత్రిపురోహితులచే బోధింపబడినను, ఆబాలిక సౌందర్యాది విభ్రమంబులగాంచి మన్మథబాణ హతుడయ్యెను. మోహమునిల్ప జాలకపోయెను. నాకు సంతానమే లేదనెను. వారిమాటల పెడచెవినిబెట్టెను. శివునిగూర్చి తానుచేసిన తపంబుమరచెను. ఇదియంతయు కాలమాసన్న మగుటచే పుట్టినదుర్బుద్ధి

తనసతీ తిలకముగాని, మంత్రిపురోహితులుగాని, యెనరెన్నివిధముల బోధించినను చంద్రగుప్తుడు వినలేదు. కామబాధా పరవశుడగు వానినియెవరు నివారింపగలరు. ఆతడు, తనకూతురని హితముకాదని యెంతయుపదేశించినను, వేడికొనినను వినలేదు పలుకరాని మాటలెన్నియో పలికి యాబాలిక నాతడు కౌగిలించుకొనపోయెను.

ఆబాలికారత్నము కన్నీరుమున్నీరుగా గార్చుచు "జనకా! కూడనిపని యని యెంతచెప్పినను వినుచున్నవాడవు కావు. ఇదిగో శంకరునిగూర్చి తపంబుజేసి నీమదమణంగిచెదనని" పలికి కృష్ణానదిదాటి శ్రీశైలమున కేగి శ్రీశైలేశుచే మల్లికాకుసుమంబుల బూజింపుచు నుగ్రతపంబాచరింప శంకరుడు ప్రత్యక్షమై నీకేమికావలయునని యడిగెను.

అంతచంద్రమతి శంకరుని ననేకవిధముల పూజించి నుతించి శంకరా [illegible] గానక పగ్గవయు నోరె చేయుచు నాజనకుడెంత జెప్పిన వినడయ్యె! [illegible] సుఖమ్లేకున్నను ... ప్రవేశించకుండునట్లు జనకునికి శిక్ష

వుము సాతంద్రి పురము నిర్మూలము జేయుము అనిపలుక శివుండు గృహాంబున హరిద్ర గ్రావరూపంబున పచ్చబండై పాతాళ గంగయందు బహునటుల చంద్రగుప్తుని శపించె. శాపగ్రస్తమై యాతనిపురంబును పాడుబడియె.

ఆబాలికమహాసంతోషంబున నీసునసేక విధంబుల నుతింప నీశ్వరుండు సంతోషాంతరంగుడై మతియొక వరము కోరుకొనుమనెను. ఆబాలిక మహేశ్వరా యెల్లప్పుడు నశింపని దృఢమగుభక్తి నీయందునాకు గలుగు నటుల పర్వతంబున నేను సర్వజన భజనీయమై యంబారూపంబున నుండులాగునను మున్నా నేను మల్లికాకుసుమంబులం బూజించితినిగాన మల్లికార్జునాఖ్యచే నీవు వెలయు నటులను వరంబులం బ్రసాదింపుమన, శంకరుం డట్లనే యొసంగి యంతర్ధానమాయెను.

అదిమొదలుకొని పర్వతేశ్వరునకు మల్లికార్జునుండను పేరువచ్చెను. చంద్రవతియు, భ్రమరకీట న్యాయమువ అంబాస్వరూపముగా భ్రమరాంబ నామమున సర్వలోకభజనీయమై ప్రకాశించుచున్నది. కావుననే భ్రమరాంబాలయము మల్లికార్జునాలయము పార్శ్వమున లేక, దూరముగానున్నది. పాతాళగంగ కావలియొడ్డున చంద్రగుప్తనగరమగు మల్లికాపురము పాడుపడియున్నది. పాతాళగంగయందు నిర్మలముగను స్వచ్ఛముగ నుండవలసిన జలము శాపవశమునను పచ్చగా గాన్పించుచున్నది. నేటికిని ఆప్రదేశములన్నియు పూర్వపుగాథ [illegible] జేయుచు వెలయుచున్నది.

శ్రీశైలము నందలి విశేషములు

శ్రీశైలమున అనేక బిలములు అనేకగుహలు అనేకకుండలములు అనేకవిచిత్రములుగలవు. అవియన్నియు శ్రీశైల ఖండమున జెప్పబడియున్నవి. వాటిమహిమలు ఫలితములు వచింపనలవిగాదు.

సూర్యతాల చంద్రతాళ నక్షత్రతాలములను మూడుతాళ్లుగలవందురు బిలములందును గుహాలయందును కల్పోక్తవిధానమున జనియచ్చటిలింగములకు బూజించినను అచ్చట మునీశ్వరుల దర్శనము గలిగినను మనోవాంఛితములు సిద్ధింపగలవు. అచ్చటి ఓషధులను కనుగొనుటదుర్లభము.

అదృశ్యకరణి ఇదియొక చెట్టువేరు ఏవృక్షముపర్ణసమేతమై దట్టముగా పీయు ఆకులనీడ లేకుండునో అదియే అదృశ్యకరణి వేరునోసంగు ను ఇట్లే ఏకశల్యకరణి సంధానకరణి సంజీవకరణ్యాదులు గలవు

పాలధార పంచ (దార) ధార యను రెండు ఊటలు హాటకేశ్వరము సమీపమున వచ్చుచుండును. పాలధార అనుచోట ఉదకము గ్రహించిన పాలవాసన కొట్టుచుండును పంచదార అనుచోట గంజలము తియ్యగా నుండును ఇవిగాక యింకననేకధారలు గలవు అవియెచ్చటిచ్చట నున్నది తెలియదు.

శ్రీశైల ద్వారములో - ఉత్తరద్వారమునందు విచిత్రములగు రెండుతీర్థములుగలవు. అవిజన్మమెత్తిన ప్రతిమానవుఁడు పరీక్షింపఁదగిన తీర్థములు. ఆ రెంటిలో మొదటిది సర్వేశతీర్థము. ఈతీర్థమునందు స్నానమాడినచో పాపులగువారికి ఒడలనిండ పంకము (బురద) అంటుకొనును. పుణ్యులగు వారలకు నీరు స్వచ్ఛముగా నగును.

రెండవది పుష్కరతీర్థము. ఇదిపైనుండి పడునట్టిజలధార. క్రిందనొకశిలామధ్యమున జనులుగూర్చుండినచో వారిశిరంబులపై నీధారపడి పవిత్రులనుగాఁ జేయును. అట్లుచేయుటలో నొకయద్భుతము గలదు. పాపలేశము గల మానవులు శిలామధ్యమున నిలచినయెడల- ఆజలధార వారితలపైపడక యటునిటుపడును. లేదా కలుషితమై పడును. పుణ్యాత్ములకు సరిగాశిరమునఁబడును. నిర్మలముగానుండును ఇట్టివనేకములు గలవు. యాత్రికులు సత్యముపరీక్షింప వలయును.

ఒకబ్రాహ్మణుఁడు సకుటుంబముగా గ్రామవాసులతో శ్రీశైలమునకు మాఘమాసమున వెళ్లెను. అతనికియొక్కడే కుమారుఁడు. పుత్రికాసంతానము లేదు. అందఱు అన్నివృక్షములక్రింద శ్రీశైలమున బసజేసిరి ఈబ్రాహ్మణుఁడు నొకవృక్షముక్రింద బసచేసెను.

భార్యపాకము సిద్ధముచేసెను. బ్రాహ్మణుఁడు స్నానముచేసి యనుష్ఠానము చేసికొనుచు కుమారునిజూచి "నాయనా! నాలుగు విస్తరాకులు తీసికొని రారా" యనిపలికెను. ఆబాలకుఁ డతిత్వరితముగానేగి యొక చెట్టు నెక్కెను. వడిగట్టి విస్తరాకులు కోయుచుండెను. చెట్టునడిచి పోవుచుండెను. ఆసంగతి పిల్లవానికి దెలియదు. వృక్షముసంచరించునపు డాతఁడు మనస్మృతిలో లేఁడు.

తండ్రి చాలవరకు నిరీక్షించెను పుత్రుఁడు రాలేదు. మైలపడి వెతుకసాగెను. అతఁడు కన్పడలేదు. గుండెపగిలి నేడ్వసాగెను. గ్రామవాసులందరు వెత[illegible]కానిలాభము లేకపోయెను. ఆజననీజనకులు శ్రీశైలమల్లేశ్వరుని చూడకుండ [illegible]శాస్త్రులెంత చెప్పినను వినక వెనుకకుదిరిగి మహాదుఃఖమున వెళ్లిరి [illegible] [illegible]నేసిరి.

సంవత్సరము గడచినది. మరలశివరాత్రి వచ్చుచున్నది తిరిగిగ్రామస్థులు శ్రీశైలమునకేగుచు మనబ్రాహ్మణ దంపతుల బ్రోత్సాహపరచిరి. వారును మల్లికార్జున స్వామినైన సందర్శించి పాపవిముక్తులమగుదుమని దలంచితిరిగి శ్రీశైలమునకు బ్రయాణమైరి; గానిపుత్రదుఃఖము మాత్రమాగలేదు.

సహచరులయొక్కయు బంధువులయొక్కయు విరక్తి వచనముల చేతను ఊరడింపు పల్కులచేతను దుఃఖమునుమ్రింగి శివధ్యానము సేయుచు శ్రీశైలము జేరిరి. పూర్వమువిశ్రమించిన స్థలమునందే ఆదంపతులు మరలదిగిరి. ఆప్రదేశమును జూచినవెంటనే అచ్చటి సంగతులన్నియు నొక్కసారి జ్ఞప్తికివచ్చి దుఃఖసాగరమున నాదంపతులముంచి వేసినవి.

వారుకొంతవడికి యూరడిల్లి వంటచేసికొనిరి బ్రాహ్మణుడు జపము చేసికొనుచుండెను. ఇంతలోనే వెనుకనుండి. నాయనా! ఇవిగో ఆకులు. నేనువిస్తరికుట్టెదను. నీయనుష్ఠానము కానిమ్ము. చాలవేళయయినది. అనుశబ్దములు వినఁబడెను. ఆ దంపతులు వెనుదిరిగిచూచినప్పటికి తమముద్దుకుమారుడే. అతనిజూచివారు విషాదవిస్మయములనొందిరి.

ఆబాలకుఁడెక్కిన చెట్టుసంవత్సరముదిరిగిమరలస్వస్థానము జేరెను. దానియందున్నంతవరకాకలిదప్పులా బాలకునకి లేవు. చెట్టునిలచిన వెంటనే యాకలిస్మృతివచ్చిచాలసేపయినదని క్రిందికిచప్పునదిగెను. ఆతఁడుదిగినకొంచెముసేటికేమరలనాచెట్టునడచి పోవుచుండెను. ఆబాలకుఁడదిచూచి యద్భుతమునొందెను. తన జనకునికివిఘ్నవింపఁ బరుగిడివచ్చెను. నచ్చటజరిగిన సంగతులన్నియు తండ్రిచెప్పెను ఆబాలకుఁడుతన వృత్తాంతము విన్పించెను. ఆదంపతులుమల్లికార్జునస్వామిప్రసాదమని సంతసించిరి. ఆదంపతులు సపుత్రికముగా స్వామికినభిషేకాదులఁ జేసియనేకవిధములనుతించి. అచ్చటితీర్థక్షేత్రాదులమహిమలనవలోకించి సుఖంబుగా గృహంబు జేరిరి.

కావున నిట్టిచిత్రవిచిత్రములగు వృత్తాంతము శ్రీశైలమున ననేకములుపురాణప్రసిద్ధములై యున్నవి. పంచపాండవులు ప్రతిష్ఠించిన నైదు లింగములును, దేవలములును, మల్లికార్జునస్వామిగారాలయమునందేగలవు మల్లికార్జునస్వామిగాక వృద్ధమల్లికార్జునస్వామి మఱొకడుగలడు. అతఁడుస్వయంభూలింగస్వరూపుడు; అనగాబ్రతిష్ఠించిన మూర్తిగాఁడు అతని పార్శ్వమునందే పార్వతీ... గలదు. ఈవృద్ధమల్లికార్జునుడే ఆవిర్భవించినమూర్తి. ఏయూ... యీస్వామియాలయమునొద్దచాలసేపు

యాపురంబు, లోనికి వెళ్ళి నమస్కార ఘంటానాదముల జేయుటయు, నీమూర్తియొక్క పురాతనత్వమును బోధించు చున్నది.

శ్రీశైలమునందు సహస్రలింగములుగల లింగముగలదు. తెల్ల పక్షములుగా చెక్కబడిన నలువ రాతిపైన. పక్షమునకు నలువది లింగముల వంతున వేయి లింగములు చెక్కబడియున్నవి. లింగము మొదట మూడుతలల నాగుబాము చుట్టుకొని యున్నట్టుల చెక్కబడియున్నది. ఈలింగము సొగసైన రాతిపానపట్టముపై గలదు. ఇంకనుజాల విగ్రహము లచ్చటచ్చట గలవు. అనేక లింగములు, తలలు లేకను, పానపట్టములు లేకను, ఆలయములు లేకను నున్నవి. శ్రీశైల దేవాలయము, గోడలమీద, అనేక చిత్రములు గలవు. అందు, శ్రీశైల గాథలును, కిరాతార్జునీయమును, కావ్యములును, ఏనుగులు, అశ్వములును, చంద్రవతి లింగపూజ జేయుటయు, మన్మథ దహనమును, మొదలుగాగల చిత్రములు గలవు. ఆ వియాయా పురాణకథలను స్మృతికి దెచ్చుచున్నవి.

శ్రీశైలమునకు జనుమార్గమున సాక్షిగణపతి గలడు ఆతని దర్శనము చేయక శ్రీశైలమున కేగకూడదు. ఏలయనగా ఆగణపతియే శ్రీశైలమున కెవరెన్ని మారులువచ్చినదియు ఎన్నిసారులు రాదలచినదియు వచ్చినవారినందరిని లెక్క వ్రాసి శంకరునియొద్దకు ముందుగా బోయి చెప్పునట! అందువలననే యాతనికి సాక్షిగణపతియని పేరువచ్చినదట!

హాటకేశ్వరమునకును నొక చరిత్రగలదు. అటకలో నీశ్వరుడు ధ్వనించుటచే హాటకేశ్వరమని పేరువచ్చినటుల వచింతురు.

శిఖరేశ్వరము మార్గములో గలదు. అందుగల విభూతి కుండములో స్నానము చేసి స్వామిని దర్శించి శిఖరముమీద కెక్కుదురు. అక్కడ ఆశిఖరము రుబ్బురు పాత్రములాగుండును. అందు యాత్రికులు కొబ్బెరయు నువ్వులును వేసి త్రిప్పుదురు. ఆధారక్రిందనున్న స్వామిశిరంబు పైబడును. అట్లు త్రిప్పుచు శ్రీశైలశిఖరమును వ్రేలితో జూపించి కనబడిన వెంటనే శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే యని పఠించుచుందురు.

మార్గాంతరమున శ్రీశైలమున కేగునపుడు భీమునికొలను. అనునొక ప్రదే[illegible]లోనికి ౧-౭ తాళ్ళ ప్రమాణము క్రిందికి దిగునట్లు దిగవలయును లేక [illegible]సప్పుడు పెద్దకొండ సాంతముగా పైనచాల యెత్తున అవగించి [illegible] మోయను భయంబులుగని యాత్రికుడుండేను

నాగులేటి కూపనామార్గమునందే గలదు. అచట కూపమందలి ముఖములో నుండి నీరు వచ్చుచుండును అచటి వీరభద్రుడు మహాభయంకరుఁడై చాల సౌందర్యమున నొప్పారుచుండును. నాగులేటి వీరభద్రుఁడని యాతని మహిమను జెప్పుకొనని వారులేరు.

శ్రీశైలమున-పాతాలగంగ యాత్రికులకు యాత్రల యందుగల భక్తిశ్రద్ధలను బరీక్షించుచుండు. ఇట్లే దీనికి రెండు క్రోసుల దూరమున గల లింగాల ఘట్టు-మరింత పరీక్షించును. లింగాలఘట్టునకు పోవుమార్గ మొకచోటయగును-మఱొకచోట-జాఱెడును గలదు. యాత్రికులందఱు శాస్త్రోక్తమున భక్తిపరవశత్వమున, మహాదేవ-మహాదేవ-యనిశివనామస్మరణము చేయుచు నడచుచుందురు. ఒకవైపున నగాధమగు పాతాలగంగయు-మఱొక వైపున నాకాశమునంటు పర్వతమును గలదు. ఏమాత్రము కాలు జారినను గంగామతల్లికి ప్రాణములర్పించ వలసి వచ్చును. లింగాలఘట్టున లింగములు విశేషములుగా గలవు. పాతాలగంగ-అనగా-కృష్ణానది యచ్చటి నుండి యుత్తరముగా ప్రవహించును. చాల లోతున నుండుటచే కృష్ణానదికే పాతాలగంగయని పేరువచ్చినది. ఇది మూడు కొండల మధ్యయందుగలదు. ఆకొండలకు బ్రహ్మగిరి-విష్ణుగిరి-రుద్రగిరి యుని పేరు.

లింగాల ఘట్టునకు బోవుమార్గము నందే నార సింహ బిలము గలదు. అందు శ్రీశైల నాసులు తపంబులు చేసికొను చిహ్నములు గలవు.

శ్రీశైల ప్రాకార ప్రాంతము నందు ఘంటా సిద్ధేశ్వర మఠము గలదు. అదియొక సిద్ధుని మఠము. పూర్వమున నెంతవరకో సిద్ధుడు శ్రీశైల మల్లికార్జునస్వామిని బూజింపుచుండునో; అంత వరకా మఠమున ఘంటానాదము ప్రయత్నముగా మ్రోగుచుండు నట! కావుననే దానికి ఘంటా సిద్ధేశ్వర మఠమని పేరుగల్గినటుల కొందఱు వచింతురు. ఇప్పుడా మఠమున" వీరభద్రయ్య" యనునొక భక్తుడు మఠాధిపతియై తపము చేసికొను చున్నాడు. కొంచు లును-సన్యాసులును-చాలమంది యాతనికి శిష్యులై యాతని యాజ్ఞా ప్రకారము నడచుకొను చుందురు. అతని మహిమలను-అచ్చట విశేషముగా జెప్పుకొందురు.

దేవాలయమునకునొక క్రోసుదూరమున పంచ మఠములు గలవు. ఆ మఠములిపుడు జనరహితములై వెలయుచున్నవి. అందు లింగంబులు ప్రతిష్ఠించబడి యున్నవి. ఆమఠములలో పండిత మఠమని యొక మఠము [illegible] దు శ్రీపతి పండితులు-మల్లికార్జున పండితులు-మున్నగు [illegible] ఛ్ఛి తపంబులు చేసికొని నటుల యుపాఖ్యానములు [illegible]

శ్రీశైల దేవాలయమునకు సమీపమునందే అంబ చెరువు ఆవలనొకం డప్ప గలదు. దేవాలయము నందు నొక గొప్ప నంది గలదు. ఆనంది కేశ్వరునికి శనగల బసవన్న యని పేరు. యాత్రికులా నంది మొదలో శనగలు కుటగట్టి కొట్టుదురు దీనితో సమానమగు నంది. పాతాళ గంగకు బోవు మార్గమున సగము బండలో నూరుకొని యుండెను. ఆనంది కేశ్వరుని ఉబ్బలిలో దిగ బడుటచే గా బోలు ఉబ్బలి బసవన్న యని యందురు.

పార్వతీ పరమేశ్వరులే భ్రమరాంబా మల్లికార్జున స్వరూపమున నవతరించిరని కొందరు చెల్లుదురు, కొందరు చంద్రమతి ఈశ్వరునిగూర్చి తపంబుచేసి ప్రత్యక్షము చేసికొని అంబాస్వరూపమున తాను సర్వలోక భజనీయము గనట్లును మల్లికాకుసుమములచేతను దాను చేతను పూజింపబడు వలన మల్లికార్జునుడను పేరు యీశ్వరుడు ధరించు నట్లును వరంబుకొన్నది కనుక భ్రమరాంబ యనగ చంద్రమతియే యని కొందరందురు. ఈరెండభిప్రాయాలకును విశేష భేద మేమియు లేదు. అంబా రూపంబున భ్రమరకీట న్యాయంబున ధరించుటచే భ్రమరాంబ రూపము చంద్రమతి ధరించినటుల చరిత్ర దెలుపు చున్నది. కావున మల్లికార్జునుడు పరమేశ్వరుడనియును పార్వతి భ్రమరాంబ యనియుం జెప్పవచ్చును.

శ్రీశైలమున గల విశేషముల సంతతులు గాగలవు వాటినన్నిటిని వివరించుటచే గ్రంథవిస్తర మగునని సంక్షేపముతో వివరించు చున్నాము.

శ్రీశైల క్షేత్రము - మాసమహిమ.

౧ చైత్రమాసమున శ్రీశైలమునకుపోవువారికి. కోటిగృహదానఫలములభించును.
౨ వైశాఖమాసమున … … … … …… కోట్యశ్వ దానఫలము లభించును.
3 జ్యేష్ఠమాసమున … … … … కోటిసువర్ణ భూదాన ఫలము లభించును.
౪ ఆషాఢమాసమున … … … … … గోటి గోదాన ఫలము లభించును.
౫ శ్రావణ మాసమున పండితులకుపండిత చేనుదానముచేసిన ఫలితములభించును.
౬ భాద్రపదమున … … … … … … అనంత భూదాన ఫలములభించును.
[illegible] ఆశ్వీజ మాసమున … … … … … కోటికన్యాదాన ఫలము లభించును.
[illegible] కార్తీకమాసమున … … … … కోటివాజపేయయాగఫలము లభించును
[illegible] మాసమున … … … కోటిపౌండరీక యాగ ఫలము లభించును.
[illegible] … … … … … కోటి యజ్ఞ ఫలం లభించును.
[illegible] … … ఫలమునకంతు లేదు.
[illegible] మహోత్సవ ఫలము లభించును

పైవిధమున మనము వివరించినగా శ్రీశైలమున కర్పూరము వెల్గించు ఫలిత ము గలదు. వానిలో ముఖ్యమైన మహాత్మ్యమును అందును శివరాత్రియం దు లభించు ఫల విశేషమున కింతని మేర లేదు. గాననే చాలమంది శివ రాత్రికి జనుట మనము గాంచు చున్నారము.

శ్రీశైలమున నొక్క నిశాకర మెత్తుకిసిన యావ్యక్తి యనంత ఫలప్రద మగు ను. ఒక్క దీపము వెలిగించిన యనంత దీపములు వెలిగించిన ఫలము సంభవించును. ఆహా! అచ్చట యేకార్యమైనను శివప్రీతిగా నల్పముగా జేసినను మహానల్పలక ఖం డఫలము సమకూరును. ననుటలో సంశయము లేదు.

చారిత్రికాంశములు

శ్రీశైలక్షేత్రమును గూర్చి స్కాందమహాపురాణ మందలి సనత్కుమార సం హితయందు శ్రీశైల ఖండమను యొక భాగము ప్రత్యేకముగా చెప్పబడినది. మహాభారత రామాయణాది గ్రంథంబుల శ్రీశైల ప్రశంస గలదు.

గోరక్ష స్వామియు నవనాథ సిద్ధులును శ్రీశైలము నవసించి నట్లు లక్ష్యా న్ని యాఖ్యాయికలు గలవు. బౌద్ధమత వ్యాపన మునకు శ్రీశైలము తోడ్పడి నది. శాలివాహన శకమునకు బూర్వమే ఓషధీ తత్వవేత్తయగు నాగార్జునుడు శ్రీశైలమునుని వాసముగ గైకొని యనేక దివ్యౌషధుల ప్రకాశము చేసినట్లు ల బౌద్ధ గ్రంథములు వాకొను చున్నవి. అతని కాలమున శ్రీశైలము బౌద్ధారామ ముగ విలసిల్లెను

కానేపట్టి శ్రీగిరి మల్లికార్జున మహాలింగ శివాలింగితా ప్నని శంకరా చార్యు లు శివానందలహరియందు శ్రీశైలేశుని నుతించెను. 6వ శతాబ్దమున శ్రీశైల స ద్వారమును కాదంబ రాజు మయూరవర్మయు స్వాధీనము చేసికొనెను. 14వ శతాబ్దప్రా రంభంబున వేమారెడ్డి పాతాల గంగకు సోపానములు గట్టించెను. ఈ శతాబ్దాంత మున కాదంబరాణి విఠలాంబ యీసోపానములను బాగు చేయించెను.

అనవేమారెడ్డి, తండ్రి యనంతరము వీరశిరోమండపము నిర్మించెను. ౧౪౦౫ వ సంవత్సరమున రెండవహరిహరరాయుడు ముఖమండపము కట్టించెను. ప్ర[illegible] తాప ప్రౌఢదేవ మహారాజును, కృష్ణదేవ రాయలును, అతని సో[illegible] రసింహ రాయలును మల్లికార్జున స్వామిని సందర్శించి ధన[illegible]

కృష్ణదేవ రాయలు మల్లికార్జునస్వామికి [illegible]

యందు మహాశ్వనుల [illegible]

ధనుగ్రహముచే నిచ్చియు. మహాదానము కారణమునయ్యెను. కృష్ణదేవ రాయలసామంతుఁడు చంద్రశేఖర రాయఁడు సువర్ణమయములగు నందీశ్వర భృంగీశ్వర విగ్రహములను స్వామికి సమర్పించెను.

ఆ సమయమునందే శాంత లింగమను శివభక్తుఁడు స్వామికి రథమును గట్టించియు- యాత్రికుల సౌఖ్యమునకై నీటి కాలువల త్రవ్వించియు- గోపురముల గట్టించియు- శిథిలములైన మంటపాదుల బాగు చేయించియు- ముఖమంటప- తోరణంబులకు బంగారు పూతబూయించియు- మల్లికార్జున స్వామి కనేకములైన యమూల్యాభరణంబుల నిచ్చియు- పలువిధముల నాక్షేత్రము విషయమై పాటుబడెను. జంగమ లింగధారి బ్రాహ్మణులకు- అగ్రహారంబుల నిచ్చెను. రెడ్డి ప్రభువులును- అక్కన్న మాదన్న మంత్రులును మల్లికార్జున స్వామి వారి దేవలంబునకు బంగారు పూత బూయించిరి. పలువైపుల సోపానము గట్టించిరి. విజయనగర రాజ్యములో శ్రీశైలమొక భాగము. సామంత రాజుల పాలన మందుండెడిది.

తాళికోట యుద్ధముతో విజయ నగర సామ్రాజ్య మస్తమించినది. శ్రీశైల సౌభాగ్యము క్షీణించినది.

కదంపడి శ్రీశైలము మహమ్మదీయుల హస్తగతమైనది. మహమ్మదీయుల క్రోధ జ్వాలలు శ్రీశైలము విధ్వంసమ్యముగ జేసినవి. మహారాష్ట్రులు- రోహిలాలు- చెంచులయును కొల్లగొట్టుటకు నారంభించిరి. నాయకరహితమైన శ్రీశైలము చెంచు నాయకుల వశమైనది. అప్పటినుండి చెంచులే స్వాధీనము చేసికొని దేవళ్ళ నగలను బంగారు పురేకులను- విగ్రహములను దొంగిలించి అన్యాకారముననే వి క్రయించి జీవించుచుండిరి.

అప్పటి దేవాలయ విచారణ కర్త మిగిలిన ఇత్తడి రాగి బంగారు రేకులను నూడదీయించి కర్నూలులో బహిరంగముగా వేలము వేయించగా ప్రభుత్వాధికారులు వాటిని స్వాధీనము చేసికొనిరి. వానిలో 7 రేకులు చెన్నపురి ప్రదర్శన శాల (మ్యూజియమ్) యందుగలవు.

అనంతరము బ్రిటీషు ప్రభుత్వాధికారులు 1841 సంవత్సరమున పుష్పగిరి స్వాములను శ్రీశైల క్షేత్ర ధర్మకర్తలుగ నియమించిరి. ఆపుష్పగిరి స్వాముల నాఁడు ధర్మకర్తృత్వమును వహించి శ్రీశైలము నభివృద్ధిలోనికి నెంతవఱకు దెచ్చినది [illegible] ప్రదేశములే చెప్పుచున్నవి.

[illegible]ను పుష్పగిరి స్వాములకును జంగములకును ధర్మకర్తృత్వమైన వి[illegible] తన్యాన పరిష్కారమునకు శ్రీశైలము -ప్రభుత్వము [illegible]నబడినది. భావి పరిణామమును కాలమే తెలుప

* శ్లో. కేదారే చోదకం పీత్వా। కాశ్యాంతు మరణం గతః

1 శ్రీశైలే శిఖరం దృష్ట్వా। పునర్జన్మ నవిందతి॥ అభియుక్తోక్తి.

కేదారమున జలపానము చేసినను, కాశియందు మరణించినను, శ్రీశైలమున శిఖరమును జూచినను, మానవునికి తిరిగి జన్మలేదు. అనివచించుదురు. ఇచ్చట శ్రీశైల శిఖర మనగా నేది? యని ప్రశ్న జనించు చున్నది.

కొందఱు శ్రీశైల మల్లికార్జున దేవాలయ శిఖరమే శ్రీశైల శిఖర మనియు- అదియే చూడవలయునని యనుచున్నారు. మఱి కొందఱు శ్రీశైలము నకు శిఖరేశ్వరము శిఖర మనియు- అది యన్నిటికంటె యెత్తైనదనియు- చాలదూరము వరకు గన్పించు ననియు- కావుననే శిఖరేశ్వరమును గాంచిన ముక్తి చేకూరు ననియు వచించుచున్నారు. ఈ రెండర్థములును, "శ్రీశైల శిఖర" అను పదము వలన స్ఫురించు చున్నవి.

వేరొకరు. " శ్రీశైలశిఖరే దృష్ట్వా" యను పాఠము నాధారము చేసి కొని శిఖరమనగా శిఖరేశ్వర శిఖర మనియు" శిఖరే" శిఖరేశ్వర శిఖరము నుండి- శ్రీశైలం" శ్రీశైల మునుగాని, శ్రీశైల శిఖరమును గాని- దృష్ట్వా చూచి- పునర్జన్మ- తిరిగి జన్మను- నవిందతి- పొందడు" అని యర్థము చెప్పుచున్నారు.

ఈమూడు పక్షములలో మూడవ పక్షమే బాగున్నది. శ్రీశైల యాత్రికు లందఱు శిఖరేశ్వరము నుండియే శ్రీశైల శిఖర మును జూచుచున్నారు.

ఇంతియు గాక నాల్గవ పక్షము కూడ గలదు. అదియే ప్రకృత శ్లోక మున వచింపఁబడినది. అదియేదియన- శ్రీశైలే శిఖరం దృష్ట్వా" అను వచనము. అనఁగా శ్రీశైలమున శిఖరమును జూచి యని యర్థము.

కాని; శ్రీశైలమున శిఖరము నెచ్చట నుండి గాంచవలెనను ప్రశ్నయీ లాగే యుండలేదా? అని యడుగుదురా! అవును. అలాగేయున్నది. ఇట్టిప్రశ్నలు శ్లోకము నందంతటను గలవు. చూడుడు.

కేదారమునను దకము పానము చేయవలెను. అని చెప్పఁబడినది గదా! ఉదక పానము- తటాక మందునా? కూప మందునా? లేక నది యందునా? అది కేదారము నందే గలదా? సమీపము నందు గలదా? లేక దూరము నందు గలదా? ఎంత యుదకము త్రాగవలెను? ఉద్ధరిణెడా లేక యొక చెంబెడా? ఇట్లే

---

* శ్లో. కేదార స్యోదకంపీత్వా। కాశ్యాంతు మరణంగతః।
శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే॥ పాఠాంతరములు.

1 శ్రీశైల శిఖరం. శ్రీశైలం శిఖరే దృష్ట్వా-

కాశీ యందు చావవలయు ననిన- విశ్వేశ్వర సమీపము నందా? నగరము నందా? గంగాతీరము నందా? లేక పంచక్రోశమధ్యము నందా?

శ్రీశైలమున శిఖరమును చూడ వలయుననిన, శిఖరమనగా నేది? ముప్పది యోజనముల పరిమితిగల శ్రీశైలము నందు నెచ్చటి నుండి శిఖరమును గాంచవలెను? శిఖరేశ్వరము నుండియా? లేక మల్లేశ్వరాల యమునందుండియా?

విమర్శింపగాఁబై విషయములకు సమాధానములా శ్లోకము నందు గన్పింపవు. పోగా- ప్రతివారికి నందు విషయమై సంశయమే గల్గుచున్నది. శ్రీశైలే-శిఖరం దృష్ట్వా" అనుపాఠము నాధారము చేసి కొనిన- ప్రక్రమ భంగ దోషము లేదు.

ఇట్టిస్థలములు అసంతృప్త సంశయమును నివారింపఁ జేయుటకు రెండు పద్ధతులు గలవు. ౧ తత్త్వవిషయ బోధక గ్రంథములు. ౨ వృద్ధాచారము. ఈరెంటిలోను- పెద్దలాచరించిన యాచరణ మార్గమే శ్రేష్ఠము.

శ్రీశైలమున. శిఖరమును జూడవలయుననిన. శిఖరేశ్వ రమునుండియె పెద్దలు చూచుటచే అచ్చటినుండియే మనమును జూడవలయునని నిశ్చయించుకొనవలయును.

మఱియు- కొబ్బరిని- నువ్వులనుబోసి శిఖరేశ్వరమున జనులా శిఖరము పై బ్రిప్పుచు- శ్రీశైలశిఖరమును గాంచుదురు. అట్లుగాంచినముక్తి వచ్చునని యాత్రికుల విశ్వాసము. కావున- ఇంతవరకు దెలిసిన సారాంశమేమనగా- ౧ శిఖరమునగా మల్లికార్జునాలయ శిఖరమేయనియు శిఖరేశ్వరమునుండియే నువ్వులు-కొబ్బరిని వేసిచూచుచు శ్రీశైల మల్లికార్జునస్వామి శిఖరమును జూడవలయుననియు తేలినది. ఈవిషయమును శ్రీశైలఖండమును, వృద్ధాచారమునుబోధించుచున్నవి. ఇందును- "శ్రీశైలంశిఖరేదృష్ట్వా" అనుపాఠమును శ్రీశైలే శిఖరందృష్ట్వా" అనుపాఠమును సాధకములు. ఇంకను విమర్శించి పండితులు సత్యమును కనుగొందురుగాక.

కావునను శ్రీశైల యాత్రికులారా! మనకు దెలియనంతమాత్రమున- వృద్ధాచారములు- అసత్యములని తలంపకుడు వాటియందలి విశ్వాసమును వదల[illegible]డు. ఏశిఖర దర్శనమైనను- నిష్కల్మషమతితో- నిశ్చల మతితో- మనః [illegible] ముండైక్యముచేసి చేయవలయును. లేనిచో నిష్ప్రయోజనము. ఈ [illegible] ధృవపరచుచున్నది.

శంకరుఁడొకప్పుడు కైలాసమునఁ బార్వతితోఁ గొలువుదీర్చియుండెను. పార్వతీదేవి శంకరునిఁజూచి నాథా! నాకొక సందేహము గల్గినది. ప్రతి సంవత్సరమును తమనివాస స్థానమగు శ్రీశైలమునకు యాత్రికులనేకులు వచ్చుచుండిరి గదా! వీరందరు నుశిఖరమును గాంచుచుండిరి గదా? అందరికి ముక్తి లభించునా?" యని ప్రశ్నింప మహాదేవుఁడు దేవీ! సత్యమును జూపింతును. నాతోరమ్మని శ్రీశైలమార్గమధ్యమున రొమ్ములలోతుబురదగల నొకగుంట యొద్దకుఁ దీసికొనిపోయి యిట్లనెను.

మనోహారిణీ! నేనొక వృద్ధబ్రాహ్మణుడనై యీ గుంటలో రొమ్ములలోతు దిగబడియుందును. నీవు ముసలిదానవుగా నుండి దుఃఖముతో శ్రీశైలయాత్రికులనందరితో గ్రమక్రమముగా నిట్లనుము. నాయనలారా! ఈతఁడు నాభర్త ముసలివాఁడు నేను ముసలిదానిని. తెలియక యీబురదలో కూరుకొనిపోయినాఁడు. నేను ఒక చేయిపట్టుకొందును. ఈ రెండవ చేయి కొంచెము పట్టుకొని లేవదీయుఁడని చెప్పుము. వారుదగ్గరకు వచ్చి యెప్పుడునన్ను లేవదీయ ప్రయత్నించుదురో. అప్పుడు ఓమహానుభావా! నీవు కొంచెమైనను పాపము చేయకుండిన నే నాభర్త చేయి పట్టుకొనుము. రవ్వంత యయిన పాపముచేసిన నాభర్త శిరస్సు పగిలిపోవును. కానినీవు పుణ్యాత్ముడవైనచో లేవదీయుము. లేనిచో మరొకరిని ప్రయత్నింపుమనుము అనుచు వచింపుమని చెప్పి బ్రాహ్మణ వేషమును ధరించెను పార్వతియు బ్రాహ్మణియయ్యెను.

శ్రీశైలయాత్రచేసికొని లక్షలకొలఁది యాత్రికులరుదెంచుచుండిరి. వారినందరినిజూచి పార్వతి శంకరుఁడు పలికినట్లే పలుకగా ప్రతివారును పాపముని దగ్గరకు వచ్చుచుండిరి కాని, ఆమె- అయ్యా! రవ్వంతయేని పాపముచేయక పుణ్యము చేసినట్లయినచో నామనోహరుని స్పృశింపుము లేనిచో శిరంబు పగులునని వచింప, వారు భయపడి, నాజన్మలో నేనుచేసినదంతయు పాపమే గదా యని యందరు వెళ్లుచుండిరి. కొందరుకొంచమైన లేకుండునా? పుణ్యమెటుండ నీతని చంపి నపాపమెందుకని పోవుచుండిరి. శ్రీశైలయాత్రికులందరు నాతముగావచ్చిరి. నాలుగు రోజులయినవి. పార్వతి విస్మయపడుచుండెను ప్రతివారును పాపభీతిచే భయపడుచుండిరి. ఇంతలో నొక వేశ్యారత్నము యాత్రచేసికొని వచ్చుచుండెను. లేవదీ… దగ్గరకు రాగానే పార్వతి, అమ్మా! పుణ్యురాలవైనచో లేవదీ… చాలు, చాలు. నాకిక పాపమేమి కలదు. శ్రీశైల…

ద్యల్తె, యను వాక్యమున, నేను శిఖరమును సందర్శించి వచ్చుచుంటిని. నాకేమిటి పాపమేమిటికి పట్టు, పట్టుమని లేవయ్యా! బాపడా? యని చేయిపట్టుకొని పైకిలాగెను.

అప్పుడీశ్వరుడు పార్వతికిఁ బ్రత్యక్షమై మనోహారిణీ! చూచితివా? అందరు శ్రీశైలయాత్ర చేసిరి. పాపములకు జన్మభూమియగు నీవేశ్యయు యాత్ర చేసినది. దీనికున్న మనశ్శుద్ధి యితరులకు లేక పోయెను. మనశ్శుద్ధి గలవారలకు గాని యేదియు సంభవింపదనుచు నావేశ్యకు బొందెతో కైలాస మొసంగెను. కావున ఓ ముముక్షువులారా! ప్రతి కార్యమును మనశ్శుద్ధిగలిగి చేసి పరలోక సౌఖ్యమును నుభవింపుడు.

శ్రీశైలమార్గములు

శ్రీశైల క్షేత్రము నకుఁ బోవుటకు యాత్రికులకు ౪ మార్గములు గలవు. అందు మొదటి మార్గము చుక్కల పర్వతపు త్రోవ. ఈమార్గము మీదుగా జన దలచిన యాత్రికులు- గుండ్ల కమ్మ యందు గాని- వినుకొండ యందు గాని దిగ వలయును. అచ్చట స్నానము చేసి భుజించి సాయంకాలము నకు నడిచిగాని, లేక బండి యెక్కిగాని, శివపురము నకుఁ జేరుదురు.

ఆరాత్రి యచ్చట గడపి తెల్లవారు జామున లేచి జాముప్రొద్దెక్కునప్పటికిఁ ద్రిపురాంతకము చేరుదురు. అటఁ బెద్ద చెరువులో స్నానముచేసి త్రిపురాంతకేశ్వరుని తటాకమందలి త్రిపుర సుందరిని సందర్శించి భుజించి సాయంత్రమునకు దిగువ మెట్ట యనుగ్రామము ప్రవేశించి నిద్రించుదురు.

తిరిగి వేకువఁ జామున లేచి పదిగడియల ప్రొద్దెక్కునప్పటికిఏవసుకాము చేరుదురు. భోజనానంతరము- బయలు వెడలి సాయంకాలము నకు జంగాలపల్లిలోని చింతల తోపులో బస చేయ వలయును. ఇంతవరకు నడచిగాని బండ్లమీద గాని పోవచ్చును. ఇచ్చట నుండి డోలీలను కట్టించి కొని గాని, నడిచి గాని వెళ్ల వలసియుండును. తినుబండారము శ్రీశైలము వరకును నిచ్చటనే కొన వలయును గాని, మార్గ మధ్యమున నేమియు దొరకదు.

జంగాల పల్లినుండి లేచి పెతము బావియను మకామునకు వెళ్ల వలయును. బావికి వెళ్లునప్పటికి పదిగడియల ప్రొద్దెక్కును. బావి యొకటి యేయగుట [illegible] కష్టముగా నుండును. అచ్చట భుజించి సాయంత్రము నకు కొత్త [illegible] కాము చేయుదురు.

తిరిగి వేకువ లేచి నిత్య కృత్యంబుల దీర్చుకొని చుక్కల పర్వత మెక్కుదురు. పర్వత మెక్కుటకు 2 గంటలు పట్టును. పర్వతము మీద మంచినీరు గాని ఏమియు దొరకదు.

ఈపర్వతము (నల్లమలకొండలు) యెత్తు ౩౨౦౦ అడుగు లుండుట చేతను, మెట్లు యెత్తుగను ఏటవాలుగ నుండుట చేతను పర్వతారోహణము చాలకష్టముగా నుండును. పర్వత మెక్కు వరకు జనులు అలసి యుందురు.

చుక్కల పర్వతము నకు, నీటివసతి గల యరట్లకోన నకును 2 క్రోసులు గలవు. ఏడెనిమిది గడియల ప్రొద్దెక్కునకి అరట్లకోన చేరి వంట చేసికొని భుజించి యాత్రికులు కొంచెము విశ్రమించుదురు.

మరల లేచి సాయంత్రము నకు శిఖరేశ్వరమును జనులు సులభముగా ప్రవేశించుదురు. అట నుండి హాటకేశ్వర మును- దానినుండి శ్రీశైలము నకును యాత్రికులొకటి రెండు మకాములతో జేరి మల్లికార్జున స్వామిని ధూళి దర్శనము చేయుదురు. ఇదియే పూర్వద్వార మార్గము.

ప్రాగ్ద్వార మార్గము.

బెజవాడ	మెట్టచెరువు
|	|
గుండ్ల కమ్మ రేవు	పతేము బావి
|	|
వినుకొండ	చుక్కలపర్వతము.
|	|
శివపురం	అరట్లకోన
|	|
త్రిపురాంతకము.(పూర్వద్వారము)	శిఖరేశ్వరము
|	|
దిగువ మెట్ట	హాటకేశ్వరము
|	|
జంగాలపల్లి	శ్రీశై[illegible]
|	

శ్రీశైలము నకు దక్షిణ ద్వార మార్గము[illegible]

ల్లి. రైలునంద్యాల స్టేషను లలో దిగ వలయును. అచ్చటి నుండి నడిచిగాని బండిచే సికొని గాని మహానంది- ఓంకారము వెళ్ళ్ గను. ఆత్మకూరు- కృష్ణాపురముమీా నుగా నాగలూటి చేరుదురు. అక్కడ నుండి పెద చెరువు- భీముని కొలను మీా నుగా శ్రీశైలమున కేగుదురు

దక్షిణ ద్వార మార్గము.

నంద్యాల
రేక
|
గాజులపల్లి
|
మహానంది
|
ఓంకారము
|

నెల్లోరు
|
ఆత్మకూరు
|
నాగులేరు
|
పెద చెరువు
|
భీమునికొలను
|

పశ్చిమ మార్గము.

శ్రీశైలము నకు పశ్చిమద్వార మార్గమున వెళ్లుయాత్రికులు కర్నూలు నుండి యాత్మకూరునకు బోయి అటనుండి నాగులేటి మీాదుగా శ్రీశైలమున కే గుదురు. ఇది దక్షిణ ద్వార మార్గమున కలియుటచే దీనిగి వ్రాయుట యనవసరము

ఉత్తరద్వార మార్గము.

ఈమార్గమున వెళ్లువారలు నైజాము రాష్ట్రము నుండి వచ్చువారు. వీరు హైదరాబాదు నుండి కనకర్తి మీాదుగా బోయి మదనా పురం స్టేషను వద్ద రైలుదిగ వలయును. అటనుగడి కొండనాగులు- ఋషుల చెరువు- పాప వినా [illegible] కాశీబుగ్గ, సర్వేశ్వర తీర్థము, అంబ చెరువు మేడి మొలకలు మీాదిగా కృ[illegible] నాసని దాటి శ్రీశైలమునకు వచ్చుదురు. ఈదారిన జనులు విశే

హైదరాబాదు
|
మదనాపురంస్టేషను
|
కొండనాగులు
|
ఋషులచెరువు
|
పాపవిమోచనము
|

కాశీబుగ్గ
|
సర్వేశ్వరతీర్థము
|
అంబచెరువు
|
మేడిమొలకలు
|
కృష్ణానది
శ్రీశైలము

ఈనాలుగు మార్గములు గాక ౫వ మార్గ మొకటి గలదు. అది అన్ని మార్గముల కన్న సులభము. పూర్వ దక్షిణ ద్వార మార్గమధ్య యున్నది. మార్కాపురమం దుదిగవలయును అచటబండిచేసికొని సాని కారం, తోకల పల్లి. తోరనాల, చింతల, జంగంమిద్దెలు, పెదఅరట్ల, చినఅరట్ల, శిఖరేశ్వరం, హాటకేశ్వరం మీదుగా శ్రీశైలమునకు వెళ్లవలయును, చుక్కలపర్వతారోహణము వంటి కష్టముగాని భీముని కొలను వంటి భయంకర రారోహణావరోహణములుగాని యీమార్గము లేదు.

పూర్వదక్షిణ ద్వార మధ్యమార్గము.

బెజవాడ
|
మార్కాపురం
|
సానికారం
|
తోకలపల్లి
|
తోరనాల
|
చింతల
|

జంగంమిద్దెలు
|
పెదఅరట్ల
|
చినఅరట్ల
|
శిఖరేశ్వరం
|
హాటకేశ్వరం
|
శ్రీశైలము.

ఇంతవరకును శ్రీశైలమునకు జనుయాత్రికుల మార...

ప్రస్తుతము శ్రీశైలమున చేయవలసిన కొన్నిపనుల ననుగూర్చి ముచ్చటింతును.

ప్రస్తుత మొనర్పఁదగిన కార్యములు

జంగమమిద్దెలు- ఇచ్చట బావి యొకటిగలదు. ఈ బావి పూడిక తీయించి చుట్టు పక్కల బాగుచేయించ వలయును. యాత్రికులీ స్థలము నందు పడుకష్టము వర్ణింప నలవిగాదు. నీరు- ఆరోగ్యము గాలేక పోయినను- అనారోగ్యముగానైనను దొరకక, ఇచ్చటు బురద నీరు త్రాగి కొందరును- అదియులేక కొందరును- అవస్థపడు చున్నారు. మిక్కిలి ఆకలి దప్పులు గొన్న మనుష్యుని ప్రాణములు హఠాత్తుగా బోవలసిన వేగాని నిలుచునని మానవమాత్రుఁడనుటకు వీలులేదు. కానయిది యవశ్యము బాగుచేయించ వలయును. ఏపుణ్యాత్ముని హృదయమున మల్లేశ్వరుఁడు జొరబడునో? ఎవరికా ఫలితము చేకూరనున్నదో ఎవరు చెప్పగలరు?.

తోకలపల్లి- ఇది చింతలకుఁబోవు మార్గ మధ్యమున కలదు. ఇచ్చట వండు కొనుట కొక చెట్టుగాని, త్రాగుటకు నిర్మలమగు నొక బావి గాని లేవు. అయినను చిన్నవాగు ఒకటికలదు. ఇక్కడ యొక తోటయును- ఒక బావి యు తీయించవలసి యున్నది.

పిల్లలు జెల్లలు- గొడ్లుగోదలు- పురుషులు- స్త్రీలు- అచ్చటనున్న నాగజెముడు కంపలోఁజెట్లని యొడలోబడి చావవలసినదేగాని, గత్యంతరము లేదు.

శీతలసాంద్ర చ్ఛాయల నొసంగు నొకచిన్న చెట్టైనను లేక పోవుటకు కారణము యాత్రికుల దౌర్భాగ్యమే కాని వేరేమియు లేదు. ఇచ్చట దొంగలభయ మధికము. రాత్రియుండుటకు వీలులేదు. పోలీసులు త్వరపెట్టుచుందురు. వంట చేసికొనుటకుగాని, వండుకొనునది కడుపునిండ తినుటకుగాని మిక్కిలి యవకాశము లేదు. పుణ్యాత్ము లిచ్చటయొక తోట నేర్పరచియు- ప్రభుత్వమువారు. రక్షకభటాధివేశనము నేర్పరచి యాత్రికు లుండుటకు దగునవకాశముగల్పించియు- ప్రజలకు ప్రాణ మానములు దక్కింపఁ బ్రార్థితులు.

చుక్కలపర్వతము. దీనిమీద నొక పానీయశాల- నేర్పరచుట ముఖ్యము- శిఖరేశ్వర- హాటకేశ్వర- శ్రీశైలము నందలి యాలయములు జీర్ణములగు చున్నవి. అయినవి. అట్టివాని బాగుచేయుంచుటయు- విభూతి కుడాది కుండముల పూడికలు దీయుంచుటయు నవశ్య కర్తవ్యములు.

యాత్రికులు నడుచు మార్గము లచ్చటచ్చట కత్తెర రాళ్లతోను- నిండి [illegible]వాటినన్నిటిని బాగుచేయించుట ప్రధానవిషయము. ఇట్టిసత్కార్యము

లాచరించి శివానుగ్రహము సంపాదించుట సామాన్యము గాదు. సత్పురుషులు వానినిర్వహింతురుగాత.

* ప్రస్తుత స్థితి. *

శ్రీశైలము ప్రస్తుతము దీనావస్థననుభవించుచున్నది. పూర్వకాలమున శ్రీశైల మార్గములు సుఖకరములుగ నుండినను– ప్రస్తుతము దుఃఖకరములుగా నున్నవి. రెడ్డిరాజులు- కట్టించిన సోపానములేమి- ఇతరములేమి మరమ్మతును కోరుచున్నవి. పూర్వమున- మహాప్రతిభాసమేతులు– చాతుర్వర్ణ్యగురుత్వపదవిరాజితులునగు నారాధ్యులకును– యోగులకును– సిద్ధులకును- తాపసులకును- జంగములకును- బౌద్ధులకును– రాజులకును- నివాసమగు శ్రీశైలము- నేడుకట్టా! ఘూకములకును- గబ్బిలములకును- క్రూరమృగములకును- పాదపసమూహమునకును, శారదపులకునుస్థానమైనది.

నిరంతరము జ్యోతిర్లింగానుసంధానము చేయు, మహాత్ముల కుదావలములైన మఠములు, నేడునిర్మానుష్యములై భయము గొల్పుచున్నవి. శ్రీశైలఖండమున తీర్థములుగ- క్షేత్రములుగ, పుణ్యస్థలములుగ చెప్పబడిన ప్రదేశములు ప్రస్తుతము నామమాత్రావశిష్టములై కొన్నియు, అజ్ఞాతకులగోత్రస్థలములై మరికొన్నియు, జూపట్టుచున్నవి.

ఒకప్పుడు మహావైభవమున దులదూగిన చంద్రగుప్తుని పట్టణము, నేడు, పాడుపడుటయగాక, క్రూర, ఘాతుక, జంతు సంతానమున కాకరమైనది అకటా! తొల్లి వైభవమున వెలింగిన దేవాలయములు నేడులింగశూన్యములైశిథిలములై ప్రకాశించుచున్నవి.

కొన్నిలింగము, పీఠవిహీనములుగ నెలయుచున్నవి కొన్నిలింగములు శిథిలములైనవి. మరికొన్ని పీఠాంతర్భాగమున సువర్ణముండుననునూహచే దుర్జనులచే పెకలింపఁబడినవి.

అహా యెచ్చట చూచినను, లింగములు లేని దేవలములు, దేవలములు లేని లింగములు, పీఠములు లేనిలింగములు, లింగములు లేనిపీఠములు పూడిపోయిన తీర్థములు, పేరుతెలియని కుండములు, శిథిలములగు గుళ్లు, గలిగి యాత్రికుల నేత్రములనుండి యశ్రుబిందువుల వర్షింపుచున్నవి.

శ్రీశైల దేవాలయము గోడల యందలి శిల్పములును, అచ్చటి మహాస్థలములును భ్రమరాంబామల్లేశ్వర దేవాలయములును, పాతాలగం[illegible] సోపానములును బాగుచేయించగల మహాత్ములెన్నడు బయలు వెడలు[illegible] యని యాత్రికులమనంబులు పరితపించుచున్నవి.

పొల్లింబాగారు కేతులతో కన్నులకువిందుగా నిట్లు గొల్పిన శ్రీశైల శిఖరము, లేమి? దేవాలయము లేమి! నేమొకట్టా! గోరంత సున్నమునకు నోచికొన లేనిస్థితి యందున్నవి. ఇదియది యన నేల? శ్రీశైలమంతయు దిరిగి బాగుచే యించవలసియున్నది. అట్టిసత్కార్యమును ప్రభుత్వము వారుగాని, లేక ప్రజలుగాని స్వదేశ సంస్థానాధీశులుగాని, జమీందారులుగాని నిర్వహించి శాశ్వతమోక్ష సామ్రాజ్యమును జూఱగొందురుగాక.

మనోరథము.

ఏనగర శాజము శిఖరదర్శన మాత్రముననే సమస్తజనులకు ముక్తినొసంగునో; ఏపర్వత శ్రేష్ఠము సకలపాపముల సంహరించు పాతాలగంగా మతల్లి ప్రవాహా పరంపరచే బరమ పావనమై ప్రకాశింపు చున్నదో; ఏది, మల్లికార్జున పండిత, సోమనాథాది మహానుభావులకు లింగమయముగా దృగ్గోచర మైనదో, ఎందు, నిర్మలములగు కుండములు, మనోహర ములగు గుహలు, గంభీర ములగు బిలములు శ్రావ్యములగు విహంగ కూజితములు, పరిణత ఫలసమేతంబులగు వనపంక్తులు తపస్విజన సంకులములగు నాశ్రమములు, గలిగిచూపరుల దృష్టినాకర్షించుచున్నదో; ఏశైలమున త్రింశత్కోటి దేవతా సమేతుడై పరమేశ్వరుఁడు స్వయంభూ లింగరూపమున విలసిల్లెనో; అట్టిపరమ పవిత్రమగు పుణ్యక్షేత్రము, నగరాజము, దక్షిణకాశీ నాఁ జెప్పఁదగిన మహాక్షేత్రమునగు, శ్రీశైలమును స్మరింపని మూఢుఁడు గాని, దర్శింపని భక్త శిఖామణి గాని, సేవింప నుత్సహింపని లోకజ్ఞుఁడుగాని, యెవ్వడైనను౦డునా? పర్వదినములు, తీర్థములు వచ్చుటకుముందే నెలరోజులనుండి ప్రజలు యీశివరాత్రికి యేక్షేత్రము వెళ్ళెదము ఈకార్తీకశుద్ధ పూర్ణిమకు యేయాత్ర వెళ్ళెదము కాశికి వెళ్ళెదమా లేక రామేశ్వరమా గోకర్ణమా శ్రీశైలమా యని పలువురు పలువిధముల సంతోషముగా సంభాషించుకొనుచుందురు.

గతమాఘ మాసారంభమున వరంగల్లునగరమున నాగబండి కట్టమల్లయ్యయను నొక భక్తుని గృహమునకు శ్రీ లో॥ కొడిమేల రాజలింగారాధ్యులవారు కార్యాంతరమున వెళ్ళియుండిరి అంతవెడ వెల్లి వీరయ్యయను నొక [illegible]శిఖామణి కట్టమల్లయ్యగారు నేనుయీశివరాత్రికి శ్రీశైలమునకు వెల్లదల[illegible] తాము ప్రయాణము గావలయును మీకు యేవిధమైన శ్రమకలుగకు[illegible] వెళ్ళుదునని ఆరాధ్యులవారికి శరణాలు చేసి అయ్యగారు శ్రీశైలమున [illegible] మాకుతోడరాన లెనని మా ప్రార్థన. అనగ ఆరాధ్యులవారు

నేనిక్కడనువచ్చుటకు శక్తుఁడను లేను. నూర్గురు మాహేశ్వరుల వాస్తవ శుశ్రూష దీసికొనిపోఁ దలచితిని. అదియెప్పుడు నెరవేరునో, ఆశంకరుని సంకల్ప మెట్లున్నదో; తెలియదు. అట్లుగాని నేనురాను ఇదియే నామనోరథమనిరి.

అంత నచ్చటి భక్తమండలిలో నొకభక్తుఁడు, అయ్యా! మీ కట్టి మనోరథమున్న కానిండు. నేను సహాయము చేసెదను. ఉత్తరములు వ్రాసిపిలిపి పుంపెదను. అంత వారానంద సాగరమున మునిఁగి" మల్లేశ్వరుఁడీ నాటికి నామనోరథమీడేర్పఁ దలఁచెగదా? యని యుప్పొంగుచు, వారిచే స్థాపింపఁబడిన శైవప్రచారిణి పాఠశాలలోనికి వచ్చినన్నాలోచించ గల విషయముల నాలోచించి గృహంబునకేతెంచి యాహ్వాన పత్రికలచ్చుకొట్టించి, ప్రాక్పశ్చిమదేశము లందు గల నారాధ్యమండలికంతయుఁ బంపించితిరి. ఆపత్రిక యీక్రింద విధమున ముద్రితమైనది.

శ్రీశైలయాత్రా మహోత్సవాహ్వాన పత్రిక.

శ్లో. శ్రీశైలం శిఖరేశ్వరం గణపతిం శ్రీహాటకేశం పునస్సారంగేశ్వర బిందుతీర్థ
మమలం ఘంటార్క సిద్ధేశ్వరం। గంగాం శ్రీభ్రమరాంబికాం గిరిసుతా మారా
మ వీరేశ్వరం శంఖం చక్రవరాహతీర్థ మనిశం శ్రీశైల నాథం భజే.

శ్లో. కేదారేచోదకం పీత్వా। వారాణస్యాంతు మరణంతథా॥ శ్రీశైలశిఖరందృష్ట్వా పునర్జన్మ నవిందతి

శ్రీమన్నిత్యాది బిరుదాంకితులును- శ్రీలోకారాధ్యులును నగు........................ గార్కి శరణులు.

భక్తాగ్రేసరులారా!

శ్రీశైల యాత్రతాను జన్మించి సందుకుఁ జేయవలసిన యాత్రలలో నొకగొప్పయాత్ర. కాశి, రామేశ్వరాది యాత్రల కున్నమార్గ సౌకర్యములు శ్రీశైల యాత్రకు జాల తక్కువ. (కష్టీషట్) అనుసటువయాత్రల యందెంత కష్టముండునో యంతఫలిత ముండునని వేరుగా చెప్పనవసరము లేదు.

ఆహా! శిఖర దర్శన మాత్రమున నే ముక్తి నొసంగు నట్టి శ్రీశైలమునకు సదృశ మగు క్షేత్రమ మఱొక్కటి గలదా? అందును శైవ పూర్వాచార్యులలో జాలమందికి నివాసస్థలము. శైవమహాజనసభా ప్రథమ సమావేశము గూడ నందే జరుప వచ్చును. కావున తప్పక భక్తమాహేశ్వరు లందరు రావేడు చున్నారము.

శ్రీశైలమునందలి మల్లికాకుండ- మనోహరకుండ విభూతి కుండాది కుండములనుగాని, విశల్య కరణి- సంధాన కరణి- సంజీవ కరణ్యాది దివ్యమూలికలనుగాని, అదృశ్యాదృశ్య పరకాయప్రవేశాది దివ్యౌషధులనుగాని; అందలి మనోహరములగు గుహలనుగాని, స్నానమాత్రంబున నేమహా పాపంబులనైనను భస్మంబుగాఁజేయు పరమపవిత్ర యగు పాతాళగంగనుగాని, సర్వాభీష్టంబుల నొసంగు భ్రమరాంబా మల్లికార్జునులనుగాని, చూచుటకై యేమానవుని మానస ముత్సాహ స[illegible]
భక్తుని హృదయము ఆనంద సాగరంబున మునుంగదు? ఎవనిపాదములు ముందు [illegible]
కాలొడ్డినటుల శిఖర దర్శనమున నే ముక్తి సంభవించు చుండ, ఏభక్తుని [illegible]
కాశీఖండమునఅగస్త్యమహర్షిని శ్రీశైల మహిమనుగూర్చిలోపాముద్ర[illegible]

గీ॥ శిఖరమీక్షించు నంతనే చేరునట్టిముక్తి జనులకు జీవన, ముండు దొలంగ
చచ్చినప్పుడుగాని మోక్షంబులేని, కాశికయుగంగ నేటికి, కాళ్లు జాలి.

ఆహా! చచ్చినగాని; ముక్తి యొసంగ లేని కాశికంటె శిఖర దర్శనముననే ముక్తి నొసంగు శ్రీశైల మహిమ వర్ణనాతీతము గదా? శంకరాచార్యులు కాశీసారమున, కాశీనగరము మోక్షభిక్షమే పెట్టుననియు, శ్రీశైలము భిక్షమే కాక సత్రమునుగూడ పెట్టు ననియు వచించెను.

ఆరాధ్యులారా! ఉత్తరద్వారము మనపూర్వుల నివాసమునకై పరిజలువదిలిపెట్టుటకు శలినవారి మహిమను స్మరించి యైనను, మనలో ఏమాహేశ్వరుడును ప్రయాణోన్ముఖుం డగుటకు నుత్సాహపడడు. కావున మీరందరు వెంటనే ప్రయాణముగండు. ఆలసింపకుడు.

మాహేశ్వరు లారా!

మేము సకుటుంబముగా మాఘ బ 3 ఆదివారమున వరంగల్లునుండి ౧౨ ఘంటల ప్యాసింజరులో భక్తమాహేశ్వర బృందముతో శ్రీశైలమునకు వెళ్లదలచితిమి. కావున నిజాము రాష్ట్రమునందుండు శ్రద్ధ నందునుగల మాహేశ్వరు లందఱు దంపతియుక్తముగా గాని, కేవలము మాహేశ్వరులుగా గాని మాతో రా బ్రార్థితులు.

వచ్చిన మాహేశ్వరుల కందఱికి భోజనమును రైలు చార్జీలను మేమే యొసంగెదము. రాదలచిన మాహేశ్వరు లందఱుదమాఘకు ౧౫ లోపలనే మాకు యేగ్రామము నుండి తాందరు వచ్చునది యు మొత్తముగా గాని, లేక, ప్రత్యేకముగా గాని తెలియఁ జేయ వలయును.

నిజాం దేశము నందలి మాహేశ్వరులు మాఘ బ ౨ శనివారముసాయంకాలమునకు వరంగల్లునకు రావలయును. బ్రిటీషు యిలాకా వారు మాఘ బ 3 ఆదివారము సాయంకాలమునకు బెజవాడలోని రామ గోపాలు సత్రమునందు మాతో గలిసి కొనగోరెదను. ఈ యుత్తరముపోస్టు మిసాడే చేరిన యెడల తాము శనివారము సాయంకాలము నకు వరంగల్లు నందుగాని ఆదివారము నాడు బెజవాడ యందుగాని కలిసికొన వలయును. ఇంతమంది మాహేశ్వరుల నొక్కసారి దర్శించుట యుత్సాహకరముగా నుండునుగదా! తమకందఱికి ప్రత్యేకముగా వ్రాయుటకు శక్తి యున్నను మాతో వచ్చుచున్న దానికి మమ్ము క్షమింపఁ జేయఁ బ్రార్థించుచున్నారము.

ఇట్లు

వరంగల్. విధేయుఁడు

22- 1- 26

కొడిమేల బసవారాధ్యులవారి
కొ॥ రాజలింగారాధ్యులు.

ఆరాధ్యులవారు స్వగృహము నుండి బ్యాండు వాయిద్యముతో భక్త మాహేశ్వర మండలితో స్టేషనుకేగి నియమితమగు మాప్రత్యేక పుకైలు పెట్టెలో ... పత్రికానుసారముగాఁ జాలమంది సకాలంబునకే మాతో గలిసికొ... వాడయందుఁ గలిసిరి. రామగోపాలు సత్రమానాడు, ఆరా... ... ము. ఆనాటి సంతోషమునకు మేర లేదు.

కొడిమేల బసవారాధ్యుల వారు, వారాకైక చంద్ర చకోర ప్రాయముగా నిరీక్షించుచున్న మాహేశ్వర మండలితోడను, భక్త మండలితోడను మాల్యాక పురమున నెదిరికొని తమ సజ్జన సంఘముతో వారి నానంద సాగరమున ముంచివేసిరి.

సుఖముగానే యింతవరకును ప్రత్యేకముగా మేము రైలులో ప్రయాణము చేసియుంటిమి. అచటినుండి బండ్లమీద చింతలకుం జనితిమి. ఈమార్గ మధ్యమున తోరణాల, అన్నగ్రామమునకును, సానికారము అను గ్రామమునకును మధ్యనాగ జెముడు కంపలో వంకు కొనుటను శ్రమచాలను భవించుట యగాక, మాహేశ్వర మండలికి గూడ గొంత శ్రమ యివ్వ వలసిన వారైరి. అటుకులు బొరుగులు, మొదలగు నుపహారంబుల నొసంగి కొంతతృప్తి నొందింపం గల్గిరి. అంత మేమందరము సాయంకాలమున తోరణాలయందు, కోవాకో, పాలగడ్డ మొదలగుపదార్థముల సుఖముగా భుజించినిద్రించి మరునాడుచింతల కేగితిమి.

అటనుండి చెంచుల సహాయమున మరు నాడు జాగంవిద్దెలు ప్రవేశించితిమి. అక్కడ మంచినీరు దొరుకుట దుర్లభమైనది యెట్టకేలకు గొంతవరకు సప్లయి చేయగల్గిరి.

ఆరాత్రి నటగడిపి- చినయురట్లకు మరుదినమున జేరితిమి. అచ్చట నాదినము వసించి యుదయమున లేచి శిఖరేశ్వరమున కేగి విభూతికుండమున దానమాడి శిఖరేశ్వరుని సందర్శించి నువ్వులు- కొబ్బరి- వేసిరుబ్బుచు- శిఖర సందర్శనముచేసి పాలధార పంచధార అను దివ్యస్థలముల నుసేవించి హాటకేశ్వరమునకరిగి దేవునికి నమస్కరించి సాక్షిగణపతి నిసేవించి శ్రీశైలమున ప్రవేశించితిమి

శ్రీశైలమున కేగిన వెంటనే" ధూళిదర్శన మని" కాళ్లు కడుగుకొనకుండగనే మల్లికార్జున స్వామిని జూడవలయును. స్వామిని సందర్శించుటకు రు1-4-0 టికెట్టుకొన వలయును. ఆటికెట్టు ధూళిదర్శనమునకును- తిరిగి శివ రాత్రినాడు స్వామికి నభిషేకం బొనర్చుటకును నుపయోగించును.

శ్రీశైలమున కారాధ్యులు జనినచో- వారికిటికెట్టు లేదనియు- ఉత్తరగాలి గోపురద్వారమున గలరాగి చెట్టుదగ్గర ప్రదేశమును నారాధ్యుల కొఱకు విడిచిపెట్టుదురనియు- ఇంతకుం బూర్వ మొకిరింటటి వత్సరము వరకు వెళ్లి వచ్చిన యారాధ్యులును తదితరులును వేలకొలంది చెప్పగా మేము వినియుంటిమి ఆ కారణమున టికెట్టుకొనకుండగనే స్వామి దర్శనము చేయవలెనని సంకల్పి... రాధ్యుల మందరము కలిసి నీవరుయగుకే. రామచంద్రా రావ... గిమా విన్నపము విన్నవించితిమి. కానివారు- మీకట్టి సన...

న్న చోఁ దెలిసికొనిరండనియు లేనిచో టికెట్టుదీసికొనవలసినదియే యనియు సెలవిచ్చిరి.

అట్టి కాగితములున్నను- ఇట్లుజరుగునని తలంపక పోవుటచేత దీసికొని పోయినవారు లేరు. పుష్పగిరి వారియధీన ముందును- బొమ్మలాపురం జమీందారు వారియధీన ముందును నున్నంత వరకు నారాధ్యులు లుచితముగా స్వామికి నభిషేకము చేయుట కభ్యంతర మేమియు లేకుండెను. ప్రస్తుతముప్రభుత్వమువారి వశమున నుండుటచే- మన విన్నపములు- బుట్టదాఖలు- అయినవి. పూజ్యులగునో యారాధ్య శిఖామణులారా! అట్టి యాధారములు తమయొద్ద నేవియేని యున్నచో- బంపగోరుచున్నారము ఆరాధ్యులలో కొందరు టికెట్లుకొనిరి. మఱికొందఱు టికెట్టులేకనే శివరాత్రి యగుదు ౧౧ ఘంటకు స్వామికి నభిషేకముచేసి ధూళిదర్శనమును బయట నుండియే చేసిరి.

శివరాత్రి రోజున బ్ర॥ శ్రీ॥ కొడిమేల బసవారాధ్యులవారు మాహేశ్వరుల కందరికి రూపాయి- రూపాయి సంభావన యొసగిరి. లడ్డూలతోను పాలగిడ్డ మొదలగు పదార్థముల సంభావనల తోడను- మాహేశ్వరులు సత్కరింపఁబడిరి. పాతాళ గంగా ప్రయాణము- లింగాల ఘట్టుపై కేగుటయు. మాహేశ్వరుల భక్తిని పరీక్షించినవి. పంచ మఠములు ఘంటా సిద్ధేశ్వర మఠముసందర్శించి- అందున్న -వీరభద్రయ్యయను నొకభక్తుని తో సంభాషించితిమి.

తొండపి వాస్తవ్యులు- సరససాహితీ సమలంకృతులు- ఆగమ శాస్త్రజ్ఞలును నగుముదిగొండ వీరభద్ర శాస్త్రిగారు, భ్రమరాంబా మల్లికార్జునులకళ్యాణోత్సవము చేయించిరి.

చెంచులకు చింతలలో భోజనమును, శ్రీశైలమున లడ్డూలును నొసఁగబడినవి శ్రీశైలమున ౫ దినములుంటిమి. శ్రీశైలమున అధికారులు పుష్పగిరి వారిచేఁ బెట్టబడు, అన్నసత్రము. బందుచేసిరి. అందువలన బ్రాహ్మణులు గూడ కొ॥బసవారాధ్యుల వారి సత్రమునకే వచ్చిరి. వారు తెచ్చిన సామగ్రి శ్రీశైలము వరకే వచ్చుటచే అచ్చట విపరీత మగు ధరలకు పదార్థములు కొనవలసి వచ్చెను. రూపాయ యుప్పును, 2 శేర్లబియ్యమును అర వీసెను నెయ్యిని కొనిరని వచించినచో వస్తువుల ధర లెట్లుండినవో మాపాఠకులే నిర్ణయించికొందురు గాక.

౬ వదినము సాయంకాలమున శ్రీశైలము నుండి బయలుదేరి భీమునికొ[illegible] పెదచెరువు మీఁదుగా నాగులేటిని ప్రవేశించితిమి. పర్వతమున డోలీ[illegible]సగ్గించి పోవుటచేతను, మేమువస్తు ప్రేషణవ్యవహారము నుండి [illegible] బసవారాధ్యులవారు కొంతనడిచిముందుపోయిరి.

మాతో వచ్చుపోలీసులు_పుణ్యాత్ములగుటచే బసవారాధ్యులవారి నికపాల ద్వారము వరకు మోసికొని వచ్చిరి. రక్షక భటులు_ మాకు మార్కాపురము నుండి నాగులేటి వరకు బాగుగా సప్లయి చేసియుండిరి. వారు శాంత శీలురును_ వివేకులును_ సాధువులును నైయుండిరి.

నాగులేటి నందలి పోలీసులు గాని, బండి మనుష్యులు గాని_ అంత విశ్వాస పాత్రులుగా గన్పించ లేదు. వారి మాటయు_ బండ్ల మనుష్యుల మాటయు నొకటి_ వారందరు_ చౌర్యమున నిపుణులగా మాకు తోచిరి. పెదచెరువు నందుచలి మంచు యింతని చెప్పనలవి కాదు. రెండుజాముల వరకు శరీరముస్వాధీనమే లేదు. చేతులు కాళ్లుకొంకలు బోపుట తగ్గనేలేదు.

నాగులేటి నుండి మహానందికే ప్రయాణము చేయదలచితిమిగాని_ అచ్చటిరక్షక భటులును_ బండ్లమనుష్యులును. అవిశ్వాసపాత్రులుగా గన్పించుటచే మహానంది పోక సరిగా నంద్యాలకే వెళ్లితిమి.

అచ్చటయుండి నంత వరకు, మాహేశ్వర మండలిని, భక్తులను ఫుటోగ్రాఫ్ దీయించితిమి. కొంతమంది మాహేశ్వరులు గృహంబులకే గత్వర పడుట చేతను, కాలగాంతరము చేతను వారు మాహేశ్వరులకు రైలుఖర్చులు నందాలనుండి యియ్యవలసిన వారైరి. త్వరగల మాహేశ్వరులు వెళ్లిరి. వారు వెంటనున్న మాహేశ్వరులతో మహానందికి జని 3 రోజులుండిరి.

మహానంది దివ్యక్షేత్రము. నందిముఖములోనుండివచ్చు నీరెచ్చటనుండివచ్చుచున్నదో యెవరికి దెలియదు. ఈక్షేత్రముకొరకై తనజీవిత సర్వస్వమును ధారపోయుచున్న, నంద్యాల వాస్తవ్యులు మహానందయ్య గారు ధన్యులు వారి ప్రయత్నములలో నసామాన్యములు. అసాధారణములు. ప్రతిజాతికి, తగినవసతులుగలవు. అచ్చటగల వృక్ష సమూహములు, ఆపాదపముల శీతలచ్ఛాయలు, అవర్ణనీయములు. అచ్చటగల స్థితులనుజూచి సంతసించ వలసిన దేగాని వ్రాయుటకు, శక్యముగాదు.

అక్కడ నుండి బెజవాడకు వచ్చి రెండుమూడు రోజు లుండి వరంగల్లు ప్రవేశించి తిమి.

— (*) నిజాం రాష్ట్రీయ ప్రథమ శైవమహాజన సభ (*) —

"మేము శైవమహాజన సభా ప్రథమ సమావేశము గూడనందే జరుపవచ్చున"ని వ్రాసితిమి. ఇదివరకు శైవమహాజ సభ లేదని మాయభిప్రాయ కాదు. కాని, యిదివరలో నిజాంరాష్ట్రీయ శైవ మహా జనసభ ... చి కొని యుంటిమి. అదియింత వరకును జరిగియుండ లేదు ...

ముఖులందరు దయచేసినచో జరుప దలచి యుంటిమి. అందఱును రాక కొందఱే వచ్చుటచే సభ జరుగలేదు. కాని కొంతమంది ప్రముఖులతో సంభాషించి పైసంకల్పమును ధృవపరచితిమి. షోలాపూరు బీషేట విశ్వనాథ శాస్త్రి గారు- నిజాంరాష్ట్రసభకు సర్వ విధముల సహాయము చేయుదు మని వాగ్దానము చేసియభయ మిచ్చిరి.

— (*) శైవ మహా జన సభ. [*] —

శ్రీశైలము దివ్యక్షేత్రము. అందునా శాఖ్యల సభ యొకటి జరుగుటముఖ్యమని తలంచి యొక సభను- భ్రమరాంబా మల్లికార్జునుల కళ్యాణదినమున సమావేశ పరచితిమి. శైవులును- స్మార్తులును- భక్తులును దాదాపు ౨౦౦ వందలమంది సభికులుండిరి.

— (*) సభా కార్య క్రమము. (*) —

సభకు ప్రారంభమున- బ్ర॥ శ్రీ॥ గూడూరు మల్లయ్య గారును- ముదిగొండ కుమార స్వామి యు- చాగంటి భాస్కర లింగమును (శైవ ప్రచారిణీ విద్యాశాలా విద్యార్థులు) పరమేశ్వరునిగూర్చి మధురముగా భక్తిరసముప్పతిల్లునటుల ప్రార్థన లొనర్చిరి.

— (*) అధ్యక్షుని యెన్నిక. (*) —

అనంతరము ముదిగొండ రామలింగం శాస్త్రిగారు-(శైవప్రచారిణీవిద్యార్థి) తాత్కాలస్థితి నివర్ణించుచు, చిన్నకథనొకటి చెప్పి సైన్యాధిపతి లేనిది సైన్యమెట్లు చెల్లాచెదరై పోయి పరాజయము నొందునో- అట్లే యధ్యక్షుని లేనిసభవిశాల్లిల్లదనుచు సహృదయాహ్లాదకముగా వచించి- మల్లికార్జున పండితవంశ సంభూతులు- నిరంతరాన్నదాన- ప్రదాతలు- అఖండగణార్చనాభక్తి పరవశులు నగు బ్ర॥ శ్రీ॥ కోడిమేల బసవారాధ్యులవారిని నగ్రాసనాధిపత్యము వహింపు నుపపాదించిరి.

శివదేవుని వీరభద్ర శాస్త్రిగారు (శైవప్రచారిణీ విద్యాశాలవిద్యార్థి) పై విషయమును ధృవపరచుచు దమయామోదమును దెలిపిరి. సభికు లందరు నేకగ్రీవముగా నంగీకరించిన పిదప వారగ్రాసన మలంకరించిరి.

శైవ ప్రచారిణీ సంపాదకులగు ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు- ప్రస్తుత మతస్థితిని- మత గ్రంథములను- సభాసమావేశాదుల గూర్చిసంగ్రహముగ [illegible]చ్చుటించిరి.

[illegible] ౨డ నందికేశ్వర శాస్త్రిగారు- శైవమతాభివృద్ధిని గూర్చియు- [illegible]యు సంగ్రహముగాను పన్యసించిరి.

సంస్కృత సాహితీ ధురీణులు- తర్క- వ్యాకరణ సర్వశాస్త్ర పారంగతులగు నునగు వేంకటాచార్యగారు (కంభం) త్రిమతముల గూర్చియు పన్యసించెద మని యంతకు బూర్వము పన్యసించినవారు శైవమత మొకటానినే చెప్పుటచే తక్కి- నమతముల దిరస్కరించినారనియు- త్రిమతము (ద్వైత- ద్వైతవిశిష్టాద్వైతములు) లేమతములనియు- అవిచ్ఛేయనాది సిద్ధములనియు యుక్తియుక్తముగ నుపన్యసించిరి.

అంత, విద్వాన్ ముదిగొండ వీరేశలింగ శాస్త్రిగారు- వారు శైవ మతమును గూర్చియు పన్యసింప నిశ్చయించి కొనుట చేత శైవ మతాభివృద్ధిని గూర్చి చెప్పిరనియు; అంత మాత్రమునని తరమతదూషణ మేమియు రాదనియు శైవులందరు సభలో నేకమత్యము నపుడు- శైవ మతాభివృద్ధిని గూర్చి యుపన్యాసకుండు పన్యసింప నిశ్చయించికొని నపుడు- నందికేశ్వర శాస్త్రిగారటుల చెప్పుట సత్యమేయనియు- దూషణ మేమియు లేదనియు సమర్థించిరి.

తరువాత బ్ర॥ శ్రీ॥ పండిత, పులిపాక మహానంది శాస్త్రి గారు త్రిమతములు- మతములు గావనియు- షణ్మతము లేమత ములనియు- స్వప్రమాణాముగా సయుక్తికముగా సభారంజక మగునటుల నుపన్యసించిరి.

పెద్దప నిజాం శ్యాష్టవాస్తులు- భీపేట విశ్వనాథ శాస్త్రిగారు పురుషార్థము- మానవజన్మ- అను విషయమును గూర్చి చక్కగా నుపన్యసించిరి. అనంతర మధ్యక్షులకు ధన్య వాదములతో- సభికులకు కృతజ్ఞతలతో భ్రమరాంబా మల్లేశ్వరులకు వందనములతో సభ ముగింపబడినది.

మధ్యాహ్నము సభచేయ సంకల్పించితిమి. విద్వాన్. ములుగు సంత్రపాళి శాస్త్రిగారు- ముదిగొండ కోటయ్య శాస్త్రిగారు ములుగు లింగయ్యశాస్త్రిగారు మొదలగు కొందరు పన్యసింప తలంచిరి. కారణాంతరమున సభజరుగమిచే వారిమధురవాక్కుల వినుటతటస్థించ లేదు.

ముగింపు.

పూజ్యులగునో శ్రీశైలయాత్రికులారా!

మీరు ధన్యులు. ధన్యతములు. మీపాద పయోజ సంస్పర్శచే
మేము పవిత్రుల మైతిమి. ఓ భక్త మాహేశ్వరులారా! మీరందఱు
ప్రత్యేకముగా పోవుట యేగాక యాత్రలకు మీతోటి భక్తమా
శ్వర మండలిని దీసికొని పోవదగుదురు. ప్రతిభాశాలురు. మా...
త వశంబున భ్రమరాంబా మల్లేశ్వరానుగ్రహమున మా...
లై మాతో వచ్చి కష్టపడి యుండిరి. మేము మీ...

దు. పలుప్రదేశములందు మిమ్మాహ్వానదయాంబుజములు కంటకప్రహారములై గుచ్చుకొని పోయినవి. మీ నిర్మలాంతఃకరణమహాశాంతుల క్రోధజ్వాలలు రగుల్కొనినవి. అసూయా స్ఫులింగములు దుష్టచిత్త ప్రసరమున మిన్నంట సాగినవి. అన్నియు- మా లోపముల వలననే సంప్రాప్తమయినవని మేమెరుగుదుము.

నిర్మల సౌధరాజంబులలో సుఖంబుగా మెలంగెడి మిమ్ముకు శ్రీశైలయాత్రా వ్యాజమున శ్రమియించినాదుల క్షమింప గోరెదము. జన్మస్థానము బయలుదేరినది మొదలుకొని తిరిగి జన్మభూమిని ప్రవేశించునంతవరకు మావలన నేమియేని లోపములున్న అపరాధములున్న ఓ మహేశ్వరులారా! క్షమింప ననేక శరణులర్పించు చున్నారము.

శ్రీశైలయాత్రలో- మాకు సహాయ మొనర్చిన వరంగల్ వాసుల ఋణము దీర్చుకొనజాలము. తదితరులును మాకు సహాయము చేసి యాత్ర చేసిరి. వారికి మా కృతజ్ఞతలు.

శ్రీశైలమున చెంచులకు- లడ్డూలు పంచిపెట్టిన సహాయ మొనర్చిన మా రా॥ అల్వె ఉన్ను నారాయణసింగు నకును- పదార్థముల నేవియేని తెచ్చి నప్లై చేసిన జగన్నాథము నకును- తగిన విధమున సలహాల నొసంగి కార్యమును కంటిని రెప్పవోలె గాపాడుకొనుచు వచ్చిన కొత్త రాములకును- మఱియు అడ్డగూడూరి నాగయ్య. అల్లాడి కేదారికిని- సూత్రధారుడై యీ శ్రీశైలయాత్రా నాటకరంగము నంతయు యుగంధరుని వలె నడిపింపజేసిన మ రా. నాగబండి కట్టమల్లుకును- కర్ణునితో భారతమును నటుల మహా ధైర్యసాహసౌదార్య గుణములచే నలరారుచు- శ్రీశైలయాత్రా యాగమునకు సంకల్పము చేసి మాసము రోజులు- నిద్రాహారము లేక- మాతోబాటు శరీర కష్టమునొందును- పలువిధముల సహాయ మొనర్చిన- యడవల్లి వీరయ్యకును- మా ప్రశంసా పూర్వక కృతజ్ఞతా శతంబుల నర్పించు చున్నారము.

ఇంకను మాకు ననేక విధముల సహాయము చేసిన మాహేశ్వర మండలికి మా శరణులను- భక్తమండలికి కృతజ్ఞతలను నర్పింపుచు నింతటితో విరమించు చున్నారము.

సంపాదకులు.



